
బ్రహ్మోత్సవ
ఉపనిషత్తు
రచన
కలియుగ
నారద
తిరుమల - తిరుపతి

BRAHMOSTAVA UPANISHATHU - by Kaliyuga Narada, Tirumala - Tirupati.

pages :139

ఓం నమో వేంకటేశాయ

# బ్రహ్మోత్సవ ఉపనిషత్తు


రచన:

కలియుగ నారద, తిరుపతి



© 2016 రచయితవి.



mail id: kaliyuganarada@yahoo.in



విజ్ఞప్తి : ఈ పుస్తకంలో ఏ భాగాన్నయినా పూర్తిగా కానీ, కొంతకానీ కాపీరైట్ హోల్డర్ మరియు రచయిత నుంచి ముందుగా రాత పూర్వకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం.

- రచయిత

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# ఉత్సవాల తత్వసారం - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఖాళీ రథం నుంచి మహారథం వరకు...బాల్యం నుంచి నిష్క్రమణ వరకు... సకలమతసారం బ్రహ్మోత్సవం | 1 |
| 2. | దేవుడు... జీవుడి మధ్య సంబంధమే పెద్ద శేషవాహనం... | 2 |
| 3. | బాలాత్మే...బాలశేషుడు...ఎలా వచ్చామో గుర్తుచేసేబాలశేషవాహనం | 3 |
| 4. | నిత్య ఆత్మశోధనకు ప్రతీక హంస వాహనం | 3 |
| 5. | జంతుగుణం పోగొట్టమని ప్రార్థించేందుకే... సింహ వాహనం | 4 |
| 6. | ఆత్మతత్వాన్ని ఇవ్వమని ప్రార్థించేందుకే...ముత్యపు పందిరివాహనం.. | 5 |
| 7. | ప్రార్థనతో... నిర్ణయం...మనోసందేశం.. గుణాల్లో మార్పు నేర్పేదే కల్పవృక్షం | 6 |
| 8. | విగ్రహారాధన అంటే ఏమిటో తెలిపే సర్వభూపాల వాహనం | 6 |
| 9. | ఆత్మకు.. పరమాత్మకు... స్త్రీ... పురుషభేధం లేదని చెప్పేదే 'పల్లకి ఉత్సవం' | 6 |
| 10 | ఆత్మ శరణాగతితో శరీరం.. ఇంద్రియాలపై పట్టు అని నేర్పే 'గరుడోత్సవం" | 7 |
| 11. | ఏకదైవ ప్రార్థనలో చపలత్వం వద్దని చెప్పే హనుమంతవాహనం... | 8 |
| 12. | ప్రకృతి ఆధ్యాత్మిక ప్రగతికి వాహకం మాత్రమే... ప్రకృతి దైవం కాదు... అని చెప్పే గజవాహనం | 9 |
| 13. | నిష్కామకర్మలతోనే పూర్వజన్మ పాపం దూరమని చెప్పే సూర్యప్రభ వాహనం | 10 |
| 14. | ఆత్మలాగా ప్రేమను పొందాలని నేర్పేదే...చంద్రప్రభ వాహనం | 10 |
| 15. | నేను అనే అహంకారం వదలి... మనం అనే భావన పెంపొందించుకోవాలి అదే మహారథ సందేశం | 11 |
| 16. | స్థితప్రజ్ఞతతో...జీవన్ముక్తి...ఏ క్షణం నిష్క్రమించటానికి సిద్ధంగా ఆత్మానందంతో జీవించటం నేర్పే అశ్వవాహనం... | 12 |
| 17. | అంటరానితనం లేదని చాటిచెప్పే... సామూహిక చక్రస్నానం... ఆత్మతత్వంతో పాపప్రక్షాళన | 12 |

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# హిందుమతం - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | దేవుడు ఒక్కరే... | 13 |
| 2. | రెండు సిద్ధాంతాల పోరుతో అనేక వక్రీకరణలు.. | 15 |
| 3. | అన్యమత భావన ఓ మానసిక జబ్బు | 15 |
| 4. | హిందుమతం అంటే... | 17 |
| 5. | వైదికం అంటే వేద మతం | 18 |
| 6. | "యజ్ఞాలు కాదు.. గుణాలను మెరుగుపరుచుకోవాలి" ఉపనిషత్తులు | 21 |
| 7. | అవతారాల కథలతో ఉపనిషత్‌లపై దాడి... | 28 |
| 8. | ఇంద్రస్తుతి వున్న వేదాలను విష్ణువు రక్షించటం అంటే విష్ణువును అవమానించటానికే మత్స్య అవతారం | 29 |
| 9. | విష్ణువును అవమానించాలి... అమృతం తాగాలి... ఇందుకే..కూర్మావతారం | 31 |
| 10. | ఉపనిషత్ చింతనను దెబ్బతీసేందుకే వరాహ అవతారం | 32 |
| 11. | ఆత్మకు మరణం లేదంటే నమ్మలేకే నరసింహావతారం | 32 |
| 12. | వేద యజ్ఞాలు... దానాలు ఇస్తే పాతాళానికి... 'వామనావతారం'లో వైదికంపై దాడి | 33 |
| 13. | పరశురాముడి కథకు విష్ణువుకు సంబంధం లేదు | 34 |
| 14. | వేదాలపైన దాడికోసమే...మహాభారతం | 35 |
| 15. | వేదదేవుళ్లు 'పంచ' పాండవులకు.. 13 సంవత్సరాలు... అరణ్యవాసం ఉపనిషత్తు దేవుడు విష్ణువుకు ... 14 సంవత్సరాలు...అరణ్యవాసం వైష్ణవాన్ని అవమానించేందుకే రామాయణం | 37 |
| 16. | శ్రీవారిని తన్నిన కథరాసి కక్ష తీర్చుకున్న ఇంద్రభక్తులు తిరుమల దేవుడికీ తప్పని 'కథల' తిప్పలు | 44 |
| 17. | బిడ్డలను సన్యాసం నుంచి కాపాడుకోవటానికే కృష్ణుడికి అష్టసఖులు... | 46 |
| 18. | వైదికాన్ని... తాత్వికతను ఏకం చేసిన హిందూ ఆలయాలు | 49 |
| 19. | అంటరానితనం ఓ మానసిక జబ్బు....వెలివేయబడ్డ మన బంధువులే వారు... | 55 |

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# బైబిల్ - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బైబిల్ అంటే ఏసు బోధ మాత్రమే కాదు... | 57 |
| 2. | యజ్ఞాలు - బలుల పాత నిబంధన | 58 |
| 3. | కొత్త నిబంధన గురించి... | 68 |
| 4. | బైబిల్‌లో దేవుడు ఎవరు? | 70 |
| 5. | బాప్తిస్మం ఎందుకు? | 72 |
| 6. | కర్త... కర్మ... క్రియ.. అంతా దేవుడే దేవుడు చేస్తున్నదాన్ని చెప్పింది మాత్రమే... ఏసు | 75 |
| 7. | ఏసు బూత వైద్యుడా? దయ్యాలను వదలగొట్టడం...ఏసు క్రియలా? | 79 |
| 8. | ఏసు "గొర్రె పిల్ల"..! | 81 |
| 9. | భారతీయ తాత్వికమతంలో అందరికీ నిత్య జీవం. ఆత్మనాశనం లేనిది క్రైస్తవంలో ఆత్మకు నిత్యజీవం కావాలంటే... | 84 |
| 10. | జాతుల మధ్య పోరు కాదు...సిద్ధాంతాల మధ్య పోరు... | 86 |
| 11. | వేద బలికి... ఏసు బలి... బలి ఇచ్చిన కోడి.. మళ్లీ బతికి వస్తే...బలి ఇచ్చినట్టా...? ఇవ్వనట్టా? | 96 |
| 12. | మోషే చనిపోయాక ఏమయ్యారు? | 101 |
| 13. | ఏసు శిష్యుల మధ్య పరస్పర ప్రేమ లేదా? | 105 |
| 14. | బైబిల్లో విష్వక్సేనుల వారి ప్రస్తావన.. లోకానికి కనిపించని సత్యస్వరూపి ద్వారా జ్ఞానబోధ | 108 |

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# ఖురాన్ - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఖురాన్‌లోనూ నమోదైన తాత్వికం... యజ్ఞబలి.. మధ్య పోరు... | 109 |
| 2. | పాత నిబంధనలో యెహోవానే అల్లా... | |
| | - దేవుడి పేరు స్థిరీకరణ | 111 |
| 3. | బైబిల్‌లో మోషే 10 ఆజ్ఞలు... ఖురాన్‌లో ఎందుకు తగ్గాయి...? | |
| | - ఖురాన్‌లో మోషే ఆజ్ఞలు 9 | 113 |
| 4. | ఏసు గురించి...ఆరు కీలక ప్రశ్నలు... | 119 |
| 5. | పాప క్షమాపణ దేవుడికే సాధ్యం... మధ్యవర్తి వల్ల కాదు | 124 |
| 6. | చంద్రుడు... సూర్యుడు ఏకమైన రోజే... తీర్పు రోజు .భూమిలో చనిపోయిన | |
| | మొదటి మనిషి నుంచి... చనిపోయే అఖరి మనిషి వరకు ... మనుషులందరూ | |
| | ఆ ఒకే ఒక్కరోజే... ఏసులా...సశరీరంగా... పైకి... | |
| | అప్పటి వరకు... చనిపోయిన వారందరూ భూమిపైనే... | 126 |
| 7. | సశరీరంతో ... శాశ్వత స్వర్గంలో... | 128 |
| 8. | మీ.. మా... ఆరాధ్య దేవుడు ఒక్కడే ... జీహాద్ ఎవరిపైన...? | 131 |
| 9. | ప్రవక్తపైన ఖురాన్ లేఖకులకు ప్రేమ వుందా? | 135 |
| 10. | ప్రవక్త కల్కి అవతారమా? | 139 |

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# ఉత్సవాల తత్వసారం - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఖాళీ రథం నుంచి మహారథం వరకు...బాల్యం నుంచి నిష్క్రమణ వరకు... సకలమతసారం బ్రహ్మోత్సవం | 1 |
| 2. | దేవుడు... జీవుడి మధ్య సంబంధమే పెద్ద శేషవాహనం... | 2 |
| 3. | బాలాత్మే...బాలశేషుడు...ఎలా వచ్చామో గుర్తుచేసేబాలశేషవాహనం | 3 |
| 4. | నిత్య ఆత్మశోధనకు ప్రతీక హంస వాహనం | 3 |
| 5. | జంతుగుణం పోగొట్టమని ప్రార్థించేందుకే... సింహ వాహనం | 4 |
| 6. | ఆత్మతత్వాన్ని ఇవ్వమని ప్రార్థించేందుకే...ముత్యపు పందిరివాహనం.. | 5 |
| 7. | ప్రార్థనతో... నిర్ణయం...మనోసందేశం.. గుణాల్లో మార్పు నేర్పేదే కల్పవృక్షం | 6 |
| 8. | విగ్రహారాధన అంటే ఏమిటో తెలిపే సర్వభూపాల వాహనం | 6 |
| 9. | ఆత్మకు.. పరమాత్మకు... స్త్రీ... పురుషబేధం లేదని చెప్పేదే 'పల్లకి ఉత్సవం' | 6 |
| 10 | ఆత్మ శరణాగతితో శరీరం.. ఇంద్రియాలపై పట్టు అని నేర్పే 'గరుడోత్సవం" | 7 |
| 11. | ఏకదైవ ప్రార్థనలో చపలత్వం వద్దని చెప్పే హనుమంతవాహనం... | 8 |
| 12. | ప్రకృతి ఆధ్యాత్మిక ప్రగతికి వాహకం మాత్రమే... ప్రకృతి దైవం కాదు... అని చెప్పే గజవాహనం | 9 |
| 13. | నిష్కామకర్మలతోనే పూర్వజన్మ పాపం దూరమని చెప్పే సూర్యప్రభ వాహనం | 10 |
| 14. | ఆత్మలాగా ప్రేమను పొందాలని నేర్పేదే...చంద్రప్రభ వాహనం | 10 |
| 15. | నేను అనే అహంకారం వదలి... మనం అనే భావన పెంపొందించుకోవాలి అదే మహారథ సందేశం | 11 |
| 16. | స్థితప్రజ్ఞతతో...జీవన్ముక్తి...ఏ క్షణం నిష్క్రమించటానికి సిద్ధంగా ఆత్మానందంతో జీవించటం నేర్పే అశ్వవాహనం... | 12 |
| 17. | అంటరానితనం లేదని చాటిచెప్పే... సామూహిక చక్రస్నానం... ఆత్మతత్వంతో పాపప్రక్షాళన | 12 |

## ఖాళీ రథం నుంచి మహారథం వరకు...

## బాల్యం నుంచి నిష్క్రమణ వరకు...

# సకలమతసారం బ్రహ్మోత్సవం

బ్రహ్మోత్సవాలల్లో  ప్రతివాహనం ముందు చిన్న రథం నడుస్తుంటుంది.

ఆ రథాన్ని బ్రహ్మరథం అని పిలుస్తారు. అయితే బ్రహ్మ విద్య నేర్చుకునేందుకు తిరుమలకు వచ్చే విశ్వమానవుడికి ప్రతిరూపమైన ఓ విద్యార్థి ఆ చిన్న రథం. బ్రహ్మోత్సవాల్లో నిత్యం శ్రీవారి వాహనానికి ముందు నడిచే ఆ రథం బ్రహ్మోత్సవాల చివరి రోజు నిర్వహించే శ్రీవారి మహారథం రోజు మాత్రం వుండదు.

### మహారథం రోజు ఖాళీ రథం ఎందుకు వుండదు? ఈ ప్రశ్న కీలకం

బ్రహ్మవిద్యను నేర్చుకోవటం ప్రారంభించిన రథమే... బ్రహ్మ విద్య పూర్తి అయిన తరువాత మహారథం అవుతోంది. ఒక్కో వాహనం వెనుక తాత్విక చింతనను అర్థం చేసుకుంటూ... మహారథం వెనుక వున్న అర్థం ఏమిటో తెలుసుకుంటూ వెళదాం.

దేవుడితో అనుబంధం మొదలయ్యేది మొక్కులతోనే....

ప్రదక్షిణలు చేయటం

గుండు కొట్టడం

కొండపైకి నడవటం

స్తుతించటం

కానుకలు సమర్పించటం

సంకీర్తనలు పాడటం

అంగ ప్రదిక్షణ చేయటం

ప్రార్థన చేయటం

భజన చేయటం

జాగరణ చేయటం

జపం చేయటం

దానం చేయటం

ఇలా ఎన్నో మొక్కులు మొక్కుకుని ప్రాథమికంగా ప్రతివారి జీవితంలో ఇలా దేవుడితో అనుబంధం మొదలవుతుంది. అయితే ఇలా ఎన్ని చేసినా ఏదో కొరత. ఆధ్యాత్మిక దాహం వుంటుంది. ఎందుకు కంటే శరీర లక్ష్యం కోసమే మనిషి  ఈ మొక్కులు మొక్కుకుంటారు తప్ప. ఆత్మ కోసం మొక్కుకున్నవి కావు. ఇంతకూ ఆత్మకు.... దేవుడికి వున్న సంబంధం ఏమి?

### విశ్వగురువు విశ్వక్సేనుల వారి ఆధ్వర్యంలో...

### "బ్రహ్మ విద్యా ఉత్సవాలు"

బ్రహ్మోత్సవాల నిర్వహణ సారథ్యం వహించేది విశ్వగురువు శ్రీ విష్వక్సేనుల వారు. బ్రహ్మ విద్య నేర్చుకునేందుకు వచ్చే వారికి జ్ఞానభీజాలు బాగా అంకురించాలని ''అంకురార్పణ''తో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం జరుగుతుంది.

అంకురార్పణకు "పుట్టమన్నును'' వినియోగిస్తారు.

ఆత్మస్వరూడైన జీవుడికి... బ్రహ్మవిద్య  అందిస్తున్నందున "పుట్టమన్ను''ను అంకురార్పణకు వినియోగిస్తారు.

బ్రహ్మ విద్యను నేర్చుకునేందుకు తిరుమలకు వచ్చే భక్తులకు ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయని విష్వక్సేనుల వారు పరిశీలిస్తారు. అలా ఆయన మాడవీధుల్లో ఊరేగింపు అంకురార్పణ రోజు జరుగుతుంది. బ్రహ్మోత్సవాల్లో తిరుమలకు వచ్చే వారికి గానీ, ఉత్సవాల సమయంలో ఆధ్యాత్మిక ప్రగతికి కృషి చేసే వారికి గానీ, విశ్వగురువు విష్వక్సేనుల వారు గానీ, వారి ఆధ్వర్యంలో దేవదూతలు గానీ  సాయపడతారు. ఇందులో ఏ సందేహం లేదు. <u>ఈ గ్రంథం "బ్రహ్మోత్సవ ఉపనిషత్తు" పూర్తిగా విశ్వగురువు శ్రీ విష్వక్సేనుల వారి ప్రసాదం.</u>

### విష్వక్సేనుల వారి ఆధ్వర్యంలోనే....

మామూలుగా బ్రహ్మ నిర్వహించే ఉత్సవాలు అని ప్రచారం జరిగింది. బ్రహ్మ, విష్ణువు ఒక్కరే. ఇదే గ్రంథంలో హిందుమతం గురించి ఇచ్చిన పుస్తకంలో ఆ విషయాలున్నాయి. బ్రహ్మ విద్య ఉత్సవాలు... విష్వక్సేనుల వారి ఆధ్వర్యంలో జరుగుతాయి.

### అన్ని మతాల్లో వివిధ పేర్లతో విష్వక్సేనుల వారు...

వైష్ణవులకు మాత్రమేనా విష్వక్సేనుల వారు... మనకు లేదా... అని శైవులు అనుకోనక్కరలేదు. గురు దక్షిణామూర్తి పేరుతో వారు కొలుస్తున్నది విష్వక్సేనుల వారినే.

వారే కాదు... ప్రపంచ వ్యాప్తంగా వున్న అన్ని మతాల వారు వివిధ పేర్లతో విశ్వగురువు విష్వక్సేనుల వారి అనుగ్రహం పొందారు. పొందుతున్నారు. కాకపోతే... తెల్సుకోలేక పోతున్నారు.

దేవుడు... జీవుడి మధ్య సంబంధమే

# పెద్ద శేషవాహనం...

హిందుమతంలో శేషుడికి విశిష్టస్థానం వుంది. **<u>పాము ఆత్మకు ప్రతిరూపం.</u>**
పాము జీవించే విధానం ఆత్మకు ప్రతిరూపంగా చెప్పటానికి వినియోగించారు.
పాము... తనకంటూ శాశ్వత నివాసం పెట్టుకోదు.
చీమలు పెట్టన పుట్టలో వుంటుంది.
ఏకాంతంగా వుంటుంది. ఇలా అనేక ఆత్మగుణాలతో వున్నందున పామును ఆత్మకు ప్రతీకగా ఋషులు చెప్పారు.
పెద్ద శేషవాహనంలో శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించటం అంటే... ఆత్మకు... పరమాత్మకు వున్న అనుబంధాన్ని తెలుసుకోవటమే. ఇంతకూ ఆత్మకు... పరమాత్మకు వున్న అనుబంధం ఏమి? తెలుసుకోవాలంటే.. దేవుడి గుణాలు... దేవుడు ఎవరో తెలుసుకోవాలి.

## పరమాత్మ గుణాలు :

నిత్యుడు, అనంతుడు. ఆదిమధ్యాంతాలు లేనివాడు. అమరుడు. గుణాతీతుడు. అగోచరుడు. సచ్చిదానంద స్వరూపం.
మనలోనూ, వెలుపల వున్నవాడు
కాలాలకు అతీతుడు.
జాగృత అవస్థ, స్వప్నావస్థ, సుషుప్తిలకు అతీతుడు. తురీయావస్థలో బ్రహ్మానందరూపుడు.
మనోమయుడు, ప్రాణ శరీరుడు
మహాకాంతి స్వరూపుడు, సత్య సంకల్పుడు
మనిషి ఆత్మ వడ్లగింజ - పరమాత్మ అన్ని లోకాలకంటే పెద్దది
హృదయకమలంలో నివశించేది వాడు
పాప రహితుడు, మరణం, దు:ఖం, ఆకలి, దప్పిక లేని వాడు
దగ్గరవుంటారు.. దూరంలోనూ వుంటారు
అంతటా వుంటాడు.
అంతటి లోపలా వుంటాడు.
అంతటి వెలుపలా వుంటారు.
స్వయంభూ, సర్వవ్యాపి
అశరీరి, కళంక రహితుడు
ఉజ్వలుడు, పరిపూర్ణుడు
స్వచ్ఛమైన వారు
సర్వదర్శి, సర్వోత్తముడు
సర్వవాక్కులకు ప్రభువు
సర్వచక్షువులకు ప్రభువు
సర్వశ్రోతలకు ప్రభువు
సర్వ విజ్ఞానానికి ప్రభువు
మరణం లేని పరబ్రహ్మ స్వరూపం
అప్రమేయం, నిత్యం
మాలిన్యరహితం, ఆకాశం కంటే సూక్ష్మం
సమస్తాన్ని శాశించేవాడు
భూతాధిపతి
భూతపాలకుడు
లోకం స్థిరంగా వుండటానికి ఆధారంగా వున్నవాడు
కర్మేంద్రియాలచే పట్టుబడేవాడు కాదు
ఆసక్తుడు కాదు
పాప పుణ్యాలకు అతీతుడు
శాంతుడు,సర్వజ్ఞుడు
సమస్తానికి మూలం
సమస్తం లీనం అయ్యేది
అదృష్టం
భూత భవిష్యత్ కాలానికి ప్రభువు
కనబడనిది
గ్రహింపబడనిది
వర్ణములు లేనిది
సర్వభూతాలకు కారణం
చర్మచక్షువులకు అగోచరం
హృదయ కుహరంలో గుప్తం
అన్నిటికంటే గొప్పది
సమస్తప్రాణుల్లో నిగూఢం
ఆద్యంతరహితం
దోషరహితుడు

## ఆత్మ గుణాలు : శేషుడు

ప్రతి మనిషి ఆత్మ ఎప్పుడు ఉనికిలోకి వచ్చిందో పరమాత్మకే తెలియాలి.
నాశనం లేనిది.
ఆత్మకు బాల్యం, యవ్వనం, ముసలితనం లేదు.
కొత్తగా పుట్టదు. అనాధిగా ఆత్మ వుంది.
ఇంద్రియాల వల్ల కలిగే సుఖ దు:ఖాలు, వాతావరణంలో మార్పులు ఆత్మను ఏమీ చేయలేవు.
ఆత్మను ఏ ఆయుధాలు ఏమీ చేయలేవు.
నీరు, నిప్పు, గాలి, భూమి, ఆకాశం వంటి పంచభూతాలు కూడా ఏమీ చేయలేవు.
ఇంత ఉన్నతమైన ఆత్మ ప్రతి మనిషిలోనూ వుంది. అలాంటి ఆత్మ... శరీరం చెప్పినట్టు వింటోంది. శరీరం ఆత్మ చెప్పినట్టు వినాలి. ఎందుకు ఈ మార్పు... ఈ ప్రశ్నకు సమాధానం వెతుక్కోవటానికే తిరుమలకు బ్రహ్మవిద్య నేర్చుకోవటానికి భక్తుడు వచ్చేది. భూమిపైకి వచ్చిన లక్ష్యం... ఆత్మోన్నతి సాధించటం.
ఆత్మోన్నతి అనే స్పష్టమైన లక్ష్యంతో భూమిపైకి వచ్చాక ఎందుకు ఆ లక్ష్యం తప్పుతున్నారు? లక్ష్యం సాధించాలంటే ఏం చేయాలి? చిన్నశేషవాహనంలో ఆ విషయాల్లో కొంత తెలుసుకుందాం.

బాల ఆత్మే... బాలశేషుడు... ఎలా వచ్చామో గుర్తుచేసే...

# బాలశేషవాహనం

మనిషి బాల్యానికి ప్రతిరూపమే బాలశేషవాహనం (ఒక్కపుడే ఇలాగే పిలిచేవారు. ఇప్పుడు చిన్నశేషవాహనం అంటున్నారు)

ఆత్మోన్నతి కోసమే ఈ లోకంలోకి వచ్చామనే విషయం బాల్యంలో ఆత్మతో అనుసంధానం అయివుండటం వల్ల గుర్తు వుంటుంది.

బాల్యంలో...

1. నిర్భయం,
2. స్వచ్ఛత,
3. ప్రేమ,
4. అమాయకత్వం,
5. భగవంతుడితో పెద్దలకూ అర్థం గానీ అనుబంధం,
6. నిరంతరం నవ్వు... ఆనందం... దయ...
7. ఉత్సాహం... కుతూహలం...
8. ఈ క్షణంలో జీవించటం... గతం గురించి బాధలేక పోవటం...
9. క్షణాలు మాత్రమే వుండే కోపం... క్షమించేగుణం...
10. అహంకారం లేక పోవటం...
11. భవిష్యత్తు గురించి బెంగలేక పోవటం...
12. ఓటమి... గెలుపులను పట్టించుకోక పోవటం...
13. చెప్పినమాట వినటం...
13. తెలియంది అడిగి తెలుసుకోవటం...
14. సరదాగా వుండటం..
15. భయం లేకపోవటం... ఇలాంటి ఎన్నో మంచి గుణాలుంటాయి.

దేహత్యాగం తరువాత ఆత్మభూమి నుంచి తిరిగి వెళ్లేపుడు... పుట్టినపుడు వున్న బాల్యపు సద్గుణాలతో అయినా... వెళ్తోందా?

**బాల్యపు సద్గుణాలు సయితం ఎందుకు దూరం అయిపోతున్నాయి?** అని ప్రశ్నించేదే శ్రీవారి బాల శేషవాహనం.

హంసవాహనంలో ఇదే విషయం ఇంకాస్త తెలుసుకుందాం.



నిత్య ఆత్మశోధనకు ప్రతీక

# హంస వాహనం

మనిషి బాల్యం నుంచే పూర్వవాసనలు... ఇప్పటి సామాజిక పరిస్థితులు... ప్రభావం చూపటం మొదలవుతుంది.

ఈ రెండింటి నుంచి బిడ్డలను రక్షించాల్సిన బాధ్యత పెద్దలదే.

బిడ్డల పూర్వవాసనలను అర్థం చేసుకుని.. వారి ఆత్మోన్నతికి చిన్న చిన్నగా దోహదపడటం తల్లిదండ్రుల బాధ్యత.

హంస పాలను, నీళ్లను వేరు చేసినట్టు...

తల్లిదండ్రులు పిల్లలను సరైన దారిలో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇచ్చి నడిపించాలి. కనీసం పరమాత్మను ఏం కోరాలి? ఎలా ప్రార్థించాలి అనేవైనా నేర్పాలి. పిల్లలను వారి తల్లిదండ్రి సరైన ఆధ్యాత్మికదారిలో నడిపించకపోవటంతో ఏమవుతుందో సింహవాహనంలో తెలుసుకుందాం.

పోనీ పెద్దయ్యాక మనిషి ఎందుకు బాల్యపు గుణాలను తిరిగి తెచ్చుకోలేక పోతున్నాడు అంటే... దానికి కారణం.. ఆత్మ విమర్శ చేసుకోక పోవటం.నిత్యం... ఎలా జీవించామనే ఆత్మ విమర్శ చేసుకుంటే... ఈ రోజు కంటే రేపు మరింత ఉన్నతంగా జీవించటానికి అవకాశం వుంటుంది. కనీసం మరింత దిగజారకుండా అయినా జాగ్రత్త పడటానికి వీలవుతుంది.

హంస పాలను, నీళ్లను వేరు చేసినట్టు... ఎవరికి వారు తమ జీవితాన్ని ఆత్మ విమర్శ చేసుకుంటూ సాగించాలని నేర్పేదే హంసవాహనం.

### ఆచరించటం ముఖ్యం...

ఏ విద్యనైనా... చదవటం... రాయటం... వినటం సులభం. ఆచరించటం కష్టసాధ్యం. అదే పరమాత్ముడు పెట్టే పరీక్ష. మామూలు పరీక్షలు చదివింది రాయటంతో ముగుస్తుంది. ఆత్మవిద్యకు పరీక్ష... దాన్ని ఆచరించటంలో కలిగే సాధకబాధకాలను తట్టుకుని ధృడంగా నిలబడాలి.

**ఆచరణలో ధృఢంగా నిలబడటం... నిలబడలేక పోవటమే దైవ పరీక్షల్లో సఫలం.. విఫలాన్ని నిర్ణయించేది** అని చెప్పేదే హంసవాహనం.

జంతుగుణం పోగొట్టమని ప్రార్థించేందుకే...

# సింహ వాహనం

బాల్యంలో ఆత్మతోనే అనుసంధానం అయివుండటం వల్ల ఎంతో ఆదర్శంగా వున్నా... పెరిగే కొద్దీ ఇంట్లో తల్లిదండ్రుల్లో... కుటుంబ సభ్యుల్లో... తరగతుల్లో జంతుగుణంతో మనుషులతో కలిసి జీవించటం వల్ల శరీరం చెప్పినట్టే ఆత్మ వినేలా అయిపోతున్నారు. శరీరం చెప్పినట్టు మాత్రం నడుచుకునే మనిషిలో జంతువుల్లో కన్పించే మంచి, చెడ్డ గుణాలన్నీ కన్పిస్తాయి. ప్రతి వ్యక్తి తనలో జంతుగుణాలున్నాయా? లేదా? తెలుసుకోవచ్చు.

## జంతుగుణాలున్న మనిషి :

**1. ఆత్మ గురించి తెలియదు** : జంతువులాంటి మనిషికి తనలో ఆత్మ ఒకటి వుంటుందని తెలియదు. ఆత్మ చింతనలేని వారు జంతువుల్లానే వ్యవహరిస్తుంటారు. కంటికి కనిపించేదే ప్రపంచం అనుకుంటారు. పరలోక చింతన వుండదు.

**2. గుంపు తత్వం** : మంచి చెడ్డ ఆలోచన కూడా చేయకుండా అందరూ ఆచరిస్తే... మనమూ ఆచరించేస్తామనే ధోరణి.

**3. సృజనాత్మకత** : వుండదు.

**4. కోరిక** : అవసరం వరకే పరిమితం

**5. కోపం,బాధలను తట్టుకోలేక పోవటం** : జంతులక్షణాలున్న వారికి కోపం... బాధ.. ఆ క్షణం జీవితానికి పరిమితం అయినా... అవి కలిగినపుడు ఎలా ప్రవర్తిస్తారో తెలియదు. కోపం, బాధల్లో తట్టుకుని హుందాగా లేక పోవటం... పిచ్చి పిచ్చిగా వ్యవహరించటం జంతుగుణానికి అద్దం పడుతుంది.

**6. మాట వినక పోవటం:** జంతువులాంటి మనిషి లక్షణం. క్యూలో నిలబడమంటే నిలబడరు. ట్రాఫిక్ రూల్స్ పాటించరు. ప్రభుత్వం చెప్పింది.. చట్టం చెప్పింది... భయం పెడితే తప్ప ఆచరించారు. ఇలా ఏదైనా సరే... చెప్పిన మాట వినక పోవటం.

**7. స్వీయ నియంత్రణ వుండదు** : జంతు లక్షణాలున్న వ్యక్తులు... ఏ బాధ్యతనైనా ఉన్నతాధికారులు హెచ్చరిస్తూనే వుండాలి. విద్యార్థికైతే... టీచర్లు అడుగుతూ వుండాలి. స్వీయనియంత్రణతో పనులు చేయలేరు. ఎప్పుడూ ఎవరో ఒకరు చెప్పిందే చేసే గుణం.

**8. ప్రేమ** : తీసుకోవటం వచ్చు. పరిమితులకు లోబడే ఇచ్చే గుణం వుంటుంది.

**9. గౌరవం:** ఇచ్చేది.. తీసుకునేది రెండూ వుండదు.

**10. అర్థం చేసుకునే గుణం వుండదు** : దేన్నీ అర్థం చేసుకునే గుణం వుండదు. దేన్నీ అర్థం చేసుకోకపోయినా.. కోపం సహజం. ఒకరిని చూసి ఒకరికి కోపం వచ్చే పరిస్థితి కూడా వుంటుంది. అయినా జంతువు కోపం తాత్కాలికమే.

**11. క్షమాపణ:** క్షమాపణ కోరటం తెలియదు. క్షమించటం తెలియదు.

**12. నేర్చుకోవటం** : నేర్చుకునే గుణం వుండదు.

**13. తార్కిక ఆలోచన:** వుండదు

**14. స్వేచ్ఛను దుర్వినియోగం చేయటం** : జంతువుల్లాంటి మనిషుల్లో వుండే కీలకమైన లక్షణం ఇది. వారిని నమ్మి స్వేచ్ఛ ఇస్తే మోసం చేయటం, నాశనం చేయటం చేస్తారు.

**15. మనసు విప్పి మాట్లాడలేరు** : అత్యవసరమైనపుడు కూడా మనసులో వున్నది వ్యక్తం చేయలేని వారు జంతువులే. మనసులో వున్నది చెప్పటం తెలియక... తిక తికగా ఏదో చెప్పటం... వినటం కూడా రాదు. (వింటే మాట్లాడటం వస్తుంది)

**16. నిర్ణయాలు** : అవసరాలు ప్రభావం చూపిస్తాయి.

**17. దయ** : జంతువుల్లాంటి మనుషుల్లో దయ ఓ నటన

**18. క్రూరత్వం** : తన అవసరాల కోసం మాత్రం వాడే ఆయుధం. దయగుణం వుండదు.

**19. ఉద్వేగం** : లాజికల్ గా ఆలోచించే గుణం వుండదు.

**20.నమ్మకం** : జంతువుల్లాంటి మనుషులను నమ్మలేము. నమ్మకూడదు.

**21. ఓపిక** : జంతువుల్లాంటి మనుషుల్లో ఓపిక అస్సలు వుండదు. దేనిపై కుదురుగా మనసు పెట్టలేరు. ఒక చోట ఓపికగా వుండలేరు.

**22. స్నేహం** : జంతుగుణాలున్నవారితో స్నేహం చేస్తే... స్నేహం చేసిన వారు... మరో జంతువు కాకుండా జాగ్రత్తగా వుండాలి.

**23. శత్రుత్వం** : జంతువుల్లాంటి మనుషుల్తో శత్రుత్వం ఏర్పడితే... మరో జంతువులా వారితో పోట్లాడుతూనే వుండిపోయే ప్రమాదం వుంది. జాగ్రత్తగా వుండాలి.

**24. ప్రసంశించటం** : జంతుగుణాలున్న మనిషి ఎవ్వరినీ ప్రసంశించలేరు. అలా ప్రసంశించాలని జంతువుకు తెలియదు కదా!

**25. సహాయపడటం** : జంతువుల్లాంటి మనుషుల్లో సహాయపడే గుణం వుండదు.

**26. కామం** : జంతువుల్లో కామం పునరుత్పత్తికి మాత్రమే పరిమితం. పక్షుల్లో కూడా పునరుత్తికే పరిమితం. పునరుత్పత్తి స్థితికి ఆడ జంతువు..పక్షి వస్తేనే స్పందన వుంటుంది.

**27. బంధం** : జంతువులాంటి మనిషికి బంధాలు, అనుబంధాలు తాత్కాలికం. స్వార్థమే ప్రధానం. మరేం పట్టవు. ఇలాంటి వారే తల్లి.. తండ్రిని.. చంపే బిడ్డలు... ఇలా జంతువుల్లానే వ్యవహరిస్తుంటారు.

**28. దేవుడు** : బంధాలే లేనపుడు... దేవుడితో కూడా బంధం వుండదు.

కోరిక కోరటం తీర్చుకోవటం. ఇలాంటి వారికి దైవం ఓ తాత్కాలిక అవసరం మాత్రమే.

## జంతుగుణాలుంటే...

పూర్వ జన్మవాసనల వల్ల కూడా ఆత్మలో జంతుగుణాలు వుండవచ్చు. చిన్న అగ్ని రేణువు అడివిని కాల్చినట్టు.. జీవితం మొత్తం శరీరం చెప్పినట్టు వినటం ఆత్మధర్మం కాదు. జంతుగుణాలున్న వారు ఆధ్యాత్మికంగా ఎదగటం కూడా సులభం.

దైవ అనుగ్రహం కూడా జంతుగుణాలున్న వారికి ఎక్కువ. ఆధ్యాత్మిక ఎదుగుదల సాధ్యం కాదు అనే ఆలోచన సరి కాదు. ఎవరికైనా తమలో "జంతువు గుణాలున్నాయి" అని తెలిస్తే చాలు. మార్పు మొదలవుతుంది. పరమాత్మ ఆశీస్సులు అందుకుంటే ఆత్మస్థితికి చేరటం జంతుగుణంతో వున్న వారికీ సాధ్యమే.

### జంతు గుణాలు పోగొట్టమని ప్రార్థించటం నేర్పేదే సింహవాహనం

ఇలాంటి జంతుగుణాలున్నవారు.. ఆధ్యాత్మికంగా ఎదగాలంటే మొదట తమలోని జంతుల గుణాన్ని పోగొట్టమని దేవుడిని ప్రార్థించాలని చెప్పేదే సింహవాహనం.

### జంతుగుణాలతో ఎన్ని గంటలు ధ్యానం చేసినా వృథా...

జంతుగుణాలను పోగొట్టమని దేవుడిని ప్రార్థిస్తే తప్ప... జంతుగుణాలు పోవు. జంతుగుణాలు పోనిదే ఆధ్యాత్మిక ఉన్నతి అసాధ్యం. ఇలాంటి జంతు గుణాలను పోగొట్టమని **ప్రార్థించకుండా...** ఎన్ని గంటలు ధ్యానం.. భజనలు చేసినా... నిరుపయోగం. **ప్రార్థన మాత్రమే జంతుగుణాలను పోగొడుతుంది.**

ఆత్మతత్వాన్ని ఇవ్వమని ప్రార్థించేందుకే...

# ముత్యపు పందిరివాహనం..

ముత్యాలు ఎలా తయారవుతాయో చాలా మందికి తెలిసే వుంటుంది. ఆల్చిప్ప అనే ప్రాణి లోపలకు ఏదైనా బయటి పదార్థాలు ప్రవేశించినపుడు, తన రెండు ద్వచాలను మూసుకుని, తనను తాను కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది. ఇసుక రేణువు గానీ మరేదైనా గానీ ఇలా ఆల్చిప్ప లోపలకు వెళ్తే అది అలాగే లోపలే వుండిపోతుంది. అలా ఆల్చిప్పలోపల బందింపబడిన ఇసుక రేణువు చుట్టు నెకర్ (మెరిసే పదార్థం) చేరటం వల్ల ముత్యాలు ఏర్పడుతాయి. అలాగే ఈ శరీరంలోకి వచ్చిన ఆత్మకు.. బాల్యంలో అనుసంధానం వున్నా... ఆ తరువాత ఆత్మకు... శరీరానికి మధ్య సమన్వయం లేక పోవటం వల్ల ఎలా జీవిస్తున్నాడు తెలిపి... ఆత్మోన్నతితో జీవించాలనే భీజం వేసేదే శ్రీవారి ముత్యపు పందిరివాహనసేవ.

5

1. **గోడమీద పిల్లి** : ఆత్మకు, శరీరానికి మధ్య సమన్వయం లేనపుడు ఇలా గోడమీద పిల్లిలా మనిషి జీవిస్తాడు. కొన్ని విషయాల్లో జంతువుగా. కొన్ని అంశాల్లో ఆత్మతత్వంతో గోడమీద పిల్లలా జీవించే విచిత్రస్థితి.

2. **దేహాభిమానం** : ఆత్మచింతన వున్నా లేకున్నా... దేహాభిమానం తీవ్రం.

3. **ఇంద్రియాలపై పట్టులేక పోవటం** : శరీరానికే మొత్తం వదిలేసి.. ఆత్మ కూడా శరీరానికి లొంగిపోతే... ఆత్మ, శరీరం రెండూ చెడుదారి పడతాయి. ఎప్పుడూ ఇంద్రియాలను సంతృప్తి పరచాలనే చూస్తుండటం వల్ల ఇంద్రియ నిగ్రహం వుండదూ, ఇంద్రియాలకూ తృప్తి కూడా వుండదు. "ఇంద్రియనిగ్రహం"పై మనం అందించిన భగవద్గీతలో ఇచ్చిన ప్రత్యేక అధ్యాయం చదవటం అవసరం.

4. **కోరిక** : అసంతృప్తి వల్ల... అనంతం

5. **కోపం** : అహంకారానికి ప్రతిరూపం. కోపం ఎన్ని రోజులు ఎంత తీవ్రంగా వుంటుందంటే... ఎంత అహంకారం వుంటే అంత తీవ్రంగా వుంటుంది.

6. **క్రోదం, కృరత్వం** : అహంకారాన్ని సంతృప్తిపరుచుకునే ఓ ఆయుధం.

7. **దయ** : తన వారికే పరిమితం. స్వార్థంలో ఓ భాగం.

8. **ప్రేమ** : తీసుకునే గుణం బాగా వుంటుంది

9. **గౌరవం** : వీరికి ఇస్తూనే వుండాలి. ఎవరైనా ఇవ్వకపోతే కోపం, ఆత్మన్యూనత వచ్చేస్తాయి. వారి ఇగో హర్ట్ అవుతుంది. ఎంత చెడు చేయటానికి కూడా వెనుకాడరు. అన్నీ కావాలి... అందురూ ఇవ్వాలి అనే గుణం.

10. **నిర్ణయాలు** : అహంకారం, ఈర్ష్య, ద్వేషం, అసూయ, డంబం, అధికారం, భయం ఇలాంటి గుణాలు నిర్ణయంపై ప్రభావం చూపుతుంటాయి.

11. **వినటం** : మాట్లాడుతారు. ఎదుటివారు వినాలి. వీళ్లు ఏదీ వినరు.

12. **ఆలోచనలు** : ఎప్పుడు గతంలో జరిగిపోయిన వాటిపైన, జరగబోయేవాటిపైన వుంటుంది తప్ప వర్తమానంలో వుండదు.

13. **మాటతీరు** : కపటం... వినయం... కఠినం గోడమీద పిల్లిలాగే అవసరానికి తగ్గట్టు

14. **క్షమాపణ** : జంతువు.... ఆత్మ... రెండు గుణాల మధ్య వుండే మనిషి... కక్ష, అహంకారం, స్వార్థం వంటివాటితో నిండి వున్న మనిషి... క్షమించలేడు.

15. **సోమరితనం, బద్ధకం:** స్వార్థమే మనిషి గుణాల్లో అత్యంత ప్రధానమైంది. సోమరితనం, బద్ధకం ఇలాంటివన్నీ అందులోనించి వచ్చేవే.

16. **స్నేహం** : ఆధ్యాత్మిక విషయాల్లో గోడమీద పిల్లిలాంటి మనిషి గుణాలతో వున్న వారితో స్నేహం. ఈ లోకంలో ఉన్నతికో, అదోగతికో పరిమితం అవుతుంది.

17. **కుల, మత ఉన్మాదం..** : రెండిటికి చెడిన మనిషిలోనే కుల, మత ఉన్మాదం వుండేది.

జంతుగుణాలతో వున్నవారైనా సరైన గురువు ఆధ్వర్యంలో నేరుగా ఆత్మగుణాలను వంటబట్టించుకుంటారు గానీ, మనిషి గుణాలున్న వారు ఆధ్యాత్మికంగా ఎదగటానికి. ఆత్మతత్వం అలపరుచు కోవటానికి ఎవరికి వారు ఎంతో కృషి చేయాలి.

### జంతువుకు... మనిషికి పెళ్లి చేస్తే....

ఇద్దరు జంతువులకైతే సరిపోతుంది. గానీ... జంతుతత్వం వున్న మనిషి, మనిషి తత్వం వున్న మనిషి వివాహం చేసుకుంటే ఏం పరిస్థితి. పోనీ ఇద్దరు మనుషులు చేసుకుంటే పరిస్థితి ఏమిటి. అలాంటి వారితో కలిసి పని చేస్తే ఏం అవుతుంది? ప్రతీది నాది... నాకు మాత్రమే సొంతం... అనే భావన... ఆఫీసులో అయినా... పదవిలో అయినా... కుటుంబంలో అయినా.. అదే ఇప్పుడు జరుగుతున్నది. చాలా మంది ఇలాంటి జంటలు వల్ల వారి బిడ్డలు కూడా ఆధ్యాత్మికంగా ఎదగలేకపోతున్నారు. బాల్యం నుంచి ఇలాంటి వారిని చూసి... వారు తాము వచ్చిన లక్ష్యం మరచిపోతున్నారు. కాబట్టి నిత్యజీవితంలో ఆనందంగా వుండాలన్నా... ఆధ్యాత్మికంగా ఎదగాలన్నా... ఆత్మతత్వం చాలా అవసరం. తమను ఆత్మతత్వంతో జీవించేలా చేయమని ప్రతి ఒక్కరు దేవుడిని ప్రార్థించాలి.

### మనిషి లక్ష్యం నిర్దేశించే... ముత్యపు పందిరి వాహనం

మనిషి ఆధ్యాత్మిక ఎదుగుదలకు... ఆత్మతత్వాన్ని అందించమని భగవంతుని ప్రార్థించమని చెప్పేదే శ్రీవారి ముత్యపు పందిరివాహనం.

## ప్రార్థనతో... నిర్ణయం... మనోసందేశంతో... గుణాల్లో మార్పు నేర్పేదే

# కల్పవృక్షం..

దేవుడితో అనుబంధం మూడు ప్రధానమైనవి.
1. గుణాలను మార్చేందుకు దోహదపడేలా ప్రార్థించటం
2. నిర్ణయాలు తీసుకునే ముందు దేవుడిని ప్రార్థించటం
3. సరైన మనోసందేశాన్ని ఇవ్వమని ప్రార్థించటం (సెల్ఫ్‌టాక్)
ఈ మూడింటిని దైవ ప్రార్థనతో తీసుకోగలిగితే...
ఆధ్యాత్మిక ఉన్నతి, ఈ లోకంలో విజయం రెండూ సాధ్యమే. జన్మరాహిత్యానికి ప్రాథమికంగా అవసరమైన ప్రశాంతతవైపు కూడా అడుగులు పడినట్టే...

### దైవాన్ని ఏమని ప్రార్థించాలి...

తమకు ఏఏ కోరికలు తీర్చాలో పెద్ద లిస్ట్ తో దేవుడి వద్దకు వెళ్లటం కంటే...
1. గుణాన్ని మార్చమని కోరటం,
2. తీసుకునే ఏ నిర్ణయంలోనైనా దైవ అనుగ్రహం... అనుమతి.... వుండేలా చూసుకోవటం.
3. సరైన మనోసందేశం (సెల్ఫ్‌టాక్) ఇవ్వమని కోరటం. ఈ మూడు ఇవ్వమని ప్రార్థించటం నేర్పించేదే కల్పవృక్షవాహనం.
గుణాల్లో మార్పు, నిర్ణయంలో దైవ కృప, సరైన సెల్ఫ్‌టాక్ వుంటే కల్పవృక్షం తమలోనే వుందని తెలిసిపోతుంది. మనిషి తీసుకునే నిర్ణయాలు... స్పందనలు.. లక్ష్యాలు.... సమయపాలన, మంచి అలవాట్లు, చెడు అలవాట్లకు దూరం ఇవి అన్నీ చేకూరుతాయి. **మరో గ్రంథంగా అందించిన భగవద్గీతలోని స్థిత ప్రజ్ఞత అధ్యాయం** చదివితే మరింత స్పష్టంగా దీని అవసరం అర్థం అవుతుంది.

### విగ్రహారాధన అంటే ఏమిటో తెలిపే...

### సర్వభూపాల వాహనం...

చరాచర సృష్టి మొత్తమే “సర్వభూపాలం”. అలాంటి సర్వభూపాల వాహనసేవలో శ్రీవారు మనకు దర్శనం ఇస్తున్నారు. అంటే ఈ భూపాలం మొత్తంలో తాను అగోచరంగా వున్నానని తన భక్తులకు సులభంగా అర్థమయ్యేలా సర్వభూపాల వాహనంలో శ్రీవారు దర్శనం ఇస్తున్నారు. ఈ వాహనం అర్థమైతే దాదాపు ఉపనిషత్ తత్వసారం మొత్తం అర్థం అయిపోనట్టే. హిందుమతంలోని విగ్రహారాధనలోని శోభ అర్థం చేసుకోవటానికి సర్వభూపాల వాహనం అద్దంపడుతుంది. ఈ **చరాచర సృష్టిలో అగోచరంగా వున్న స్వామిని, అంతపెద్ద విశ్వాన్ని సయితం ఓ వాహనంగా తిరుమల మాడవీథుల్లో ఊరేగించటం అంటే... మాటలా....!** ఊహకు అందని రూపం. శ్రీవారి విశ్వరూపాన్ని చూడటమే సర్వభూపాల వాహనం వెనుక వున్న తత్వసారం.



## ఆత్మకు.. పరమాత్మకు... స్త్రీ... పురుషబేధం లేదని చెప్పేదే

# ‘పల్లకి ఉత్సవం’

దేవుడు... స్త్రీయా... పురుషుడా?
మనిషిలోని ఆత్మ... స్త్రీనా? పురుషుడా?
ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేదే... పల్లకి ఉత్సవం
గోదాదేవి నుంచి వచ్చిన పూలమాలను పల్లకి ఉత్సవంలో అలంకరిస్తారు.
గోదాదేవి శ్రీరంగనాథుడిని తన భర్తగా భావించారు.
తన భక్తిని భరించగల శక్తి ఆ పరమాత్మకే వుందని గోదాదేవి మహావిష్ణువును అలా భావించారు.
ఒక స్త్రీ, పురుషుడికి సంబంధించిన విషయం కాదు.
ఆత్మకు.. పరమాత్మకు వున్న బంధం.
ఆత్మకు... స్త్రీ... పురుష బేధం లేదు.
పరమాత్మకు కూడా స్త్రీ, పురుషబేధం లేదు.

### మరుజన్మలో స్త్రీగా జన్మిస్తే...

ఆత్మకు జెండర్ లేదు. పూర్వజన్మలో స్త్రీగా పుట్టారో.. పురుషుగా పొట్టారో తెలియదు. ఇప్పుడు పురుషుడుగా వున్న వ్యక్తి.. రానున్న జన్మలో స్త్రీపుడితే.. ఏమవుతుంది. శరీరంలో మార్పు వస్తుంది. ఆత్మకు కూడా జెండర్ వుంటుందా? వుండదు. శరీరానికి మాత్రమే స్త్రీ, పురుషబేధం. ఆత్మకు ఏలాంటి బేధం లేదు. రూఢీగా ఈ విషయాన్ని తెలియజేసేదే పల్లకి ఉత్సవం.

### ఇంత మంది దేవుళ్లు ఎందుకు వున్నారు?

ఈ ప్రశ్న కూడా అందరికీ ఉదయిస్తుంది. భారతదేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా వున్న అన్ని మతాలు రెండు ఆధ్యాత్మిక సిద్ధాంతాల మధ్య పోరు వల్ల ఇన్ని రకాలుగా రూపొందాయి. ఆ రెండు ఆధ్యాత్మిక సిద్ధాంతాలు ఏవి? అసలు ఏం జరిగిందో ఇదే గ్రంథంలో...
**1. హిందుమతం**
**2. బైబిల్**
**3. ఖురాన్‌లలో** ఏం జరిగిందో ఇచ్చాం. చూస్తే స్పష్టత వస్తుంది. అది తెలుసుకుంటే... ఆధ్యాత్మిక ఉన్నతి సులభతరం అవుతుంది.

## ఆత్మ శరణాగతితో.. శరీరం.. ఇంద్రియాలపై పట్టు అని నేర్పే..

# “గరుడోత్సవం”

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి గరుడోత్సవంలో గరుడుడిని నెత్తిన పడగవిప్పిన పాము కన్పిస్తుంది. గరుడుడు కూడా ఆత్మకు ప్రతిరూపం. ఊర్ధ్వలోకం వుంది. అక్కడికి చేరుకోవటమే ఆత్మలక్ష్యం అని చెప్పటమే గరుడోత్సవం చెప్పేది. ఇందుకు దేవుడి పట్ల సంపూర్ణ విశ్వాసం, కృతజ్ఞతతో ఆత్మ శరణాగతి అవసరం. గరుడుడే కాదు పశువును కూడా ఆత్మకు ప్రతీకగానే ఋషులు దర్శించారు.

### శివుడి ముందు పశువు కూడా ఆత్మే...

పూర్వకాలంలో ఇప్పుడున్నంత సౌకర్యాలు లేవు. తాళపత్రాలపైన, రాగిరేకులపైన రాయటం వుండేది. ఇప్పటిలా అచ్చుచేసి సాహిత్యాన్ని అందించే పరిస్థితి లేదు. చదువుకున్న వారు.. పాఠశాలలు... వృత్తిగతంగానే వుండేవి. ఈ నేపథ్యంలో సత్యాన్ని తెలుసుకున్న వారు... సులభంగా వాటిని జనానికి తెలియజేందుకు ఏదో ఒక అంశాన్ని ప్రతీకగా చూపించేవారు. శివుడు ముందు పశువును చూపటం కూడా అలాంటి ప్రతీకే.శివుడు ముందు పశువు. దేవుడి ముందు ఆత్మ.ఆత్మ... అలా పరమాత్మను తనలోలోనూ, బయట చూడాలి అని చెప్పటానికే. గోపాలుడు అంటే ఆత్మలను కాచేవాడు అని అర్థం. గోవింద అంటే ఆవును దేవుడికి సమర్పించటం కాదు.

### గోవింద అంటే - ఆత్మను స్వీకరించు

ఆత్మ సమర్పణ. భగవంతుడికి శరీరాన్ని వినయంగా సమర్పింటం కాదు. ఆత్మను సమర్పించాలి.

గోవింద అని చెప్పే ప్రతిసారి ఆత్మను సమర్పిస్తున్నాను అని ప్రకటించటం. దీన్నే శరణాగతి అంటారు. ప్రతి ఆత్మకు పరమాత్మ నుంచి శక్తి వస్తోంది కాబట్టే మనిషి ఆత్మద్వారా జీవిస్తున్నాడు. ప్రకృతి ద్వారా వచ్చే శక్తిద్వారా శరీరం. రెండింటి అనుసంధానం ముఖ్యం.

### శరీరం... ఆత్మకు... ఆత్మ పరమాత్మకు శరణాగతి...

సింహవాహనంలో శరీరం ఆత్మపై ప్రభావం చూపటం వల్ల మనిషి ఎలా జంతుస్వభావంతో వున్నాడో తెలుసుకున్నాం.

గోడమీద పిల్లిల... వుండటం వల్ల ఎలా జీవిస్తున్నాడో ముత్యపుపందిరి వాహనం ద్వారా తెలుసుకున్నాం. మనిషి ఎలా జీవించాలో గరుడవాహనం ద్వారా స్పష్టంగా తెలుసుకుంటున్నాం. దైవశక్తిని ప్రకృతి ద్వారా గ్రహిస్తున్న శరీరం... తన ఇష్టానుసారం నడుచుకునేలా... ఆత్మ... ఆ శరీరానికి శరణాగతి అయిపోకూడదు. శరీరం ఆత్మకు శరణు కావాలి. ఆత్మ... తన వల్లే శరీరం నడుస్తోందని భ్రమను వదిలి... పరమాత్మ వల్లే తాను, తన శరీరం ఉనికిలో వుందని గ్రహించి... పరమాత్మకు శరణాగతి కావాలి అని చెప్పేదే గరుడసేవ.

### దేవుడికి ఆత్మను ఎందుకు సమర్పిస్తున్నాం ?

గుణాలను మార్చటానికి...

ఆత్మలోని గుణాలను మార్చాలంటే భగవంతుడికి ఆత్మను సమర్పిస్తున్నట్టు, భావించటం సులభ మార్గం.

ఆలయానికో... ఓ స్వచ్ఛంద సేవా సంస్థకో తోచినంత డబ్బు ఇస్తే... వారు ఆ డబ్బును సద్వినియోగం చేస్తారు. అవునా? కాదా?

అలాగే ఆత్మను భగవంతుడికి సమర్పించటం అంటే...

మన ఆత్మను కూడా భగవంతుడు... ఈ సమాజసేవకు... వినియోగింపజేస్తారు. ఆ అవకాశం ఇస్తారు.

ఎంత సంపూర్ణంగా ఆత్మను పరమాత్మకు సమర్పిస్తే...

అంత ఎక్కువగా పరమాత్మ మన ఆత్మను సమాజహితానికి వినియోగిస్తారు. ఈ క్రమంలో... గుణాల్లో మార్పు కూడా భగవంతుడే అనుగ్రహిస్తారు. జంతువులాంటి గుణాలున్న ఆత్మ అయినా...గోడమీద పిల్లిలా... ఒక క్షణం జంతువుగా... మరో క్షణం ఆత్మలా ఇలా వుండే ఆత్మ అయినా...సంపూర్ణశరణాగతితో ఆత్మగుణాలను సంతరించుకుంటుంది.ఇది ఒక క్షణంలో అయిపోదు...కాస్త సమయం పడుతుంది. ఎన్నో జన్మలు... ఎన్నో సంవత్సరాల వాసనలను పోగొట్టి ఆ తరువాత ఆత్మోన్నతి కల్పిస్తూ భగవంతుడు ఆత్మకు సేవ చేసే అవకాశం కల్పిస్తారు ఇది నేర్పేదే గరుడోత్సవం. ఆత్మగుణాలు పొందటం అనే లక్ష్యం కూడా ఇందులో భాగం.

### ఆత్మగుణాలున్న మనిషి ఎలా వుంటారు

1. **కోరిక - సంతృప్తి :** తృప్తి పడేగుణం వుండటంతో కోరికకు అంతం వుంటుంది.
2. **కోపం :** పరుల క్షేమం కోసం వాడే ఓ ఆయుధం
3. **దయ :** లోపల, బయట కూడా సంపూర్ణంగా వుంటుంది. ఓ ఆభరణం
4. **మాటతీరు :** సాత్వికమైన మాటతీరు.. అబద్ధాలు చెప్పక పోవటం
5. **వినయం :** నటన కాదు. దేవుడి వద్ద అయినా.. సామాన్యుడితో అయినా ఒకేలా వుంటారు.
6. **ప్రశ్నించటం :** దుర్మార్గాన్ని ప్రశ్నించటం ఆత్మ లక్షణం
7. **క్షమించటం :** ఆత్మగుణంతో జీవించే వ్యక్తికి... క్షమించటం ఓ అలవాటు. అహంకారం, ద్వేషం లేనపుడే క్షమించగలరు. అహంకారం లేకుంటే పాపం చేయటం కూడా కష్టసాధ్యమే.
8. **సాయపడటం :** సేవ చేయటంలో ఆనందం పొందుతుంటారు.
9. **ప్రేమ :** అక్కర చూపటం.. అక్కర చూపుతున్న వారి ప్రేమను గుర్తించటం రెండు తెలిసి వుంటుంది. ఎదుటివారి తరపున ఆలోచించటం వుంటుంది.
10. **గౌరవం ఇవ్వటం :** ఇవ్వటం తీసుకోవటం రెండు తెలుసు.
11. **ధైర్యం - వినయం :** నటన కాదు.
12. **లక్ష్యం - నిర్ణయం :** దైవ అనుగ్రహంతో వుంటుంది.
13. **అహంకారం :** ఆత్మ విమర్శ చేసుకోవటం ద్వారా నిత్యం దూరం చేసుకోవటం.
14. **నేర్చుకోవటం :** పెంపొందించుకోవటం చేస్తారు.
15. **సమర్థత :** జంతు గుణాలున్న వారితో, గోడమీద పిల్లుల్లాంటి మనుషులతో సమర్థవంతంగా ఆట ఆడగల సామర్థ్యం

వుంటుంది. ఇంకా... నిబద్ధత, బాధ్యతగా వుండటం, స్వీయ నియంత్రణ, అర్థం చేసుకునే గుణం, స్వేచ్ఛను దుర్వినియోగం చేయకపోవటం ఇలాంటివి ఆత్మగుణాలు. అలాగే.. ఆత్మోన్నతికి ఇంద్రియ నిగ్రహం : తాత్విక మతం ఇంద్రియ నిగ్రహానికి కూడా చాలా ప్రాముఖ్యతను ఇస్తుంది.

**బంధం :** ఆత్మగుణాలతో వున్న వారికి విశ్వంతో వున్న బంధం పని చేస్తుంటుంది. సున్నిత హృదయులు అయిపోతారు.

## స్వర్గం... నరకం కాదు... పూర్తి స్వేచ్ఛ ఇదే గరుడోత్సవ సారం...

శరణాగతితో... ఆత్మగుణాలతో ఆత్మోన్నతి పొందే జీవి... లక్ష్యం... స్వర్గంకు వెళ్లటం... నరకానికి దూరం కావటం కాదు. స్వర్గం, నరకం వీటిని దాటి.. పూర్తి స్వేచ్ఛను పొందటం. దాన్ని గరుడుడిని ప్రతీకగాచూపించిచెప్పారు.గరుడుడికివున్నంతస్వేచ్ఛ... భగవంతుడితో అనుబంధం... ప్రతి ఆత్మ పొందాలి అనేది గరుడసేవలోని తత్వసారం.

## సులభంగా అర్థమయ్యేలా మీ కోసం... భగవద్గీత

భగవద్గీతను చదివి... ఆచరణలో పెట్టడం గరుడసేవ లక్ష్యాన్ని నిజం చేసుకోవానికి దోహదకారి అవుతుంది. ప్రతి ఒక్కరూ సులభంగా అర్థం చేసుకునేలా భగవద్గీతను కూడా అందించాం.

ఏకదైవ ప్రార్థనలో... చపలత్వం వద్దని చెప్పే

# హనుమంత వాహనం...

హనుమంతువాహనం రెండు విషయాలు నేర్పుతుంది.

1. చపలత్వం వుండకూడదు
2. ఆత్మోన్నతి సాధించాక సిద్ధులను ప్రదర్శించటమో. సిద్ధుల కోసం తాపత్రయ పడటమో మంచిది కాదు.

శరణాగతిలో గానీ, ఆత్మ ఉన్నతిలో గానీ, దేవుడి విషయంలో గానీ క్షణానికి ఒక నిర్ణయం తీసుకునే చంచలత్వాన్ని దూరం చేసుకోవటం అవసరం.కష్టాలు... కోరికలు.. వీటిని తీర్చుకోవానికే దేవుడితో పని అనే విధంగా మనిషి జీవిస్తుంటారు.

ఆత్మలా జీవించాలని తెలుసుకున్నాం..

కొద్ది రోజులే...మళ్లీ మామూలుగా అయిపోకూడదు. అలాంటి చపలత్వం పనికి రాదు. కోరికలతో... వాటిని తీర్చుకోవటానికి ఎలా జీవించాలనే జ్ఞానంతో కాకుండా..పది మంది పోతున్నారు కదా అని..రోజుకో కొత్త దేవుడివైపు పరుగు పెట్టడం సబబు కాదు.

## దేవుడి గురించి చంచలత్వం ఎందుకు వుంది?

ఏది సత్యమో తెలియజేయక పోవటం వల్ల. మనం అందించిన భగవద్గీతలో 'మాయ'ను ప్రత్యేక అధ్యాయంగా ఇచ్చాం. అది చదివితే దేవుడి విషయంలో ఎందుకు చపలత్వం వుందో స్పష్టంగా అర్థం అవుతుంది. భగవంతుడి గురించి అప్పటికే విన్న అసత్యాలు... అర్థసత్యాలు.. దేహాభిమానం, దేవుడి గురించి నాకు తెలిసిందే సరైనది అనే అహంకారం ఇవ్వన్నీ చిత్త విక్షిప్తికి కారణం అవుతోంది. ఏదీ సత్యమో తెలుసుకోవాలంటే... ఏదీ అసత్యమో తెలుసుకోవాలి. అప్పుడే ఆధ్యాత్మిక విషయాల్లో మనస్సు శుద్ధమవుతుంది. ఇలాంటి చిత్తచాంపల్యం వుండదు. ఇదే గ్రంథంలో మతం గురించి ఇచ్చిన పుస్తకాలు చదివితే చంచలత్వం పోతుంది.

## దేవుడితో మనిషి ఎలా వుంటాడనేదే గీటురాయి...

నీ స్నేహితుడు ఎవరో చెప్పు నీవు ఎవరో చెపుతానని సామెత వుంది. ఎంత మంది దేవుళ్లను నమ్ముతున్నావో చెప్పు... నీ గురించి చెపుతానని ఋషులు చెపుతారు.

మనిషి దేవుడితో ఎలా వుంటాడో.. సమాజంతో అలా వుంటాడు...

దేవుడి విషయంలో చపలత్వం... అన్నిటిలోనూ అదే చపలత్వం వుంటుంది.

## దేవుడంటే... భయమా? ప్రేమనా?

దేవుడిని చూసి భయపడాలా? ప్రేమతో వుండాలా? ఇది చాలా కీలకం. చపలత్వం వున్న వారు కట్టుకథలతో ఏర్పడిన దేవుళ్ల విగ్రహాలకు కూడా భయపడతారు.

తామే దైవం అని చెప్పుకునే దొంగస్వాములకూ భయపడతారు. ఆత్మతత్వంతో వున్న వారు ఒకే దేవుడిని ప్రేమిస్తారు. ఎందుకంటే వారు దేవుడి ప్రేమను రుచిచూస్తారు.

## తప్పులు చేసేవారు దేవుడికి భయపడతారు...

భయపడాలి కూడా. దారిలో పెట్టేందుకు దైవం భయాన్ని కలిగిస్తారు. తప్పులు చేయనంత... ఆత్మోన్నతి స్థితికి చేరుకున్న వారు... దేవుడిని ప్రేమిస్తారు.

దేవుడిని ప్రేమించాలా? భయపడాలా? అనేది వ్యక్తి ఎలా జీవిస్తున్నారనే దాన్ని బట్టి వుంటుంది.

## సిద్ధుల వైపు వెళ్లకూడదు...

ఆత్మోన్నతి సాధించే స్థితిలో సిద్ధులు వస్తాయి.

వాటిని జోలికి వెళ్లకూడదు. వాటిని ప్రదర్శించకూడదు.

వాటిని ప్రదర్శించి జనాన్ని దైవానికి దూరం చేయకూడదు.

## ఆత్మోన్నతితో శాపాలు పెట్టకూడదు...

ఆత్మోన్నతి సాధిస్తున్న క్రమంలో అందరి మంచినే కోరాలి.

శాపాలు పెట్టడం వల్ల ఆత్మఉన్నతి దెబ్బతింటుంది.

సిద్ధుల ప్రదర్శన వల్ల జరిగే నష్టం... శాపాలు పెట్టడం వల్ల కూడా జరుగుతుంది. చపలత్వం పోతేనే... సిద్ధుల గురించి.. శాపాల జోలికి వెళ్లకుండా వుంటారని నేర్పేదే హనుమంతవాహనం.

ప్రకృతి ఆధ్యాత్మిక ప్రగతికి వాహకం మాత్రమే... ప్రకృతి దైవం కాదు... అని చెప్పే

# గజవాహనం

ప్రకృతి దేవుడా? కాదా?
ప్రకృతిదేవుడుకాదు. దైవానికి దగ్గరయ్యేందుకు ఉపయుక్తమయ్యే వాహకం మాత్రమే. ఇది తెలియజేసేదే గజవాహనం.
కీలకమైన వాహనం. పంచభూతాలకు ప్రతీక.. ఏనుగు.

## పంచభూతాలకు ప్రతీక ఏనుగు...

ఏనుగు ఎలా పంచభూతాలకు ప్రతీక అనే సందేహం వస్తోందా?
ఏనుగు తొండం వాయువుకు ప్రతీక
మిగిలిన నాలుగు కాళ్లు... పంచభూతాల్లో మిగిలిన నాలుగు.
పంచభూతాలూ ఓ వాహనంగా వేంకటేశ్వరస్వామి దర్శనమిచ్చేదే గజవాహనం.
మనుషులకు పంచభూతాలు దేవుళ్లు అని చెపుతుంటారు.
పంచభూతాలు దేవుళ్లా? దేవుడిని తెలుసుకునేందుకు ఉపయుక్తమయ్యే వాహకాలా? ఇప్పుడు ఆ వివరాలు చూద్దాం.

## ప్రకృతి దేవుడు ఎందుకు కాదు...?
## నీటిని తాకినపుడు దేవుడిని తాకినట్టు భావించారా?

నీరు, గాలి, అగ్గి, భూమి, ఆకాశం ఇదే కదా పంచభూతాలంటే...
గంగమ్మ గుడికి వెళ్తారు. గంగ అంటే నీరే కదా!
100 శాతం నీటిని ఎప్పుడైనా దైవంగా భావించామా? లేదు.
నీరు తాగే ప్రతిసారి దైవం నా కడుపులోకి వెళ్తున్నారు అని భావించామా? లేదు.
నీటి స్పర్శించేపుడు... దేవుడికి స్పర్శిస్తున్నాను అనుకున్నామా?

## వాయువు దేవుడైతే... గాలిని పీల్చిన
## ప్రతిసారి దేవుడుగా భావిస్తున్నారా?

నిత్యం శ్వాసిస్తుంటాం. వాయువు దేవుడైతే... శ్వాస పీల్చిన ప్రతిసారి వాయు దేవుడు లోపలకు వెళ్లాడు అని భావించామా? బయట వాయువుగా వున్న గాలిని... తాకి దేవుడిగా భావించామా?

## భూమి దేవుడైతే...
## శరీరాన్ని దేవుడిగా భావించారా?

భూమిలో వున్న వస్తువులతోనే శరీరం ఏర్పడింది. శరీరం భూమిలో కలిసి పోతుంది. భూమిని దేవుడని భావిస్తే..
శరీరాన్ని దేవుడుగా భావించారా?
ఎదుటివారి శరీరాన్ని దేవుడిగా భావించారా?
ఇప్పటికీ ప్రకృతి దేవుడు అని నమ్మితే... అలా జీవించాల్సిందే.

## పంచభూతాలను దేవుడిగా భావిస్తే "శరీరం దేవుడు"
## శరీరం చేసే తప్పులకు ఆత్మ ఎలా కారణం?
## అంతా "మాయ" అవుతుంది...

వేదంలో ప్రకృతిని దేవుడిగా భావించి పూజిస్తుంటే...
ప్రకృతి దేవుడైతే... ఏమవుతుంది?
ప్రతి మనిషిలోని నీరు.. గాలి... నిప్పు, భూమి ఇలా అన్ని దేవుడు అయిపోతుంది.
ప్రతి మనిషి 'శరీరం' దేవుడు అవుతుంది.
మనిషి శరీరం దేవుడు అయితే ప్రతి మనిషిని దేవుడిగా పూజిస్తున్నామా? లేదు.

## ప్రకృతిని దైవంగా తాత్వికం అంగీకరించదు...

శరీరం దేవుడు అయితే... శరీరంలోని ఇంద్రియాలు.. తప్పు చేస్తే ఆ తప్పు దేవుడు చేసినట్టు అవుతుంది.
శరీరం చేసే తప్పులకు ఆత్మ ఎలా కారణం అవుతుంది?
పాపాలకు ఆత్మ కారణం అవుతుంది కాబట్టి... శరీరం దేవుడు కాదు.
ప్రకృతి దేవుడు కాదు. ప్రకృతి ద్వారా అందే శక్తి మాత్రమే దైవ వాహకం అవుతుంది. ప్రకృతిని దేవుడుగా తాత్వికమతం అంగీకరించదు.
వేదం... ఉపనిషత్తులు వీటి మధ్య ప్రధానమైన సైద్ధాంతికమైన తేడా ఇదే.

## దేవుడికి నాశనం లేదు కదా...!

దైవ గుణాల్లో దేవుడికి నాశనం లేదు అని తెలుసుకున్నాం. శరీరాన్ని... ప్రకృతిని దేవుడుగా భావిస్తే... శరీరం నాశనం అవుతోంది. దేవుడికి ఆ గుణం ఎలా చెప్పగలం?
కాబట్టి అన్ని విధాల ప్రకృతి దేవుడు కాదు.
**ఒకవేళ ప్రకృతిని దేవుడు అనుకుంటే.. అంతా మాయ అయిపోతుంది. కాబట్టి ప్రకృతి దేవుడు కాదు.** ఈ విషయం చెప్పేదే... గజవాహనం.

## శైవానికి... వైష్ణవానికి బేధం ఇక్కడే...

ప్రకృతి దేవుడు కాదు... ఆత్మతత్వం గొప్పదంటుంది వైష్ణవం... తాత్వికం...
ప్రకృతి కూడా దేవుడే... యజ్ఞాలు.. బలులు గొప్పదంటుంది. వైదికం... శైవం..
(ఇదే గ్రంథంలో హిందుమతం పుస్తకంలో వేదాలు, ఉపనిషత్తుల గురించి వున్న అధ్యాయాల్లో చూడవచ్చు)

నిష్కామకర్మలతోనే పూర్వజన్మ పాపం దూరమని చెప్పే...

# సూర్యప్రభ వాహనం

ఒక్కో విషయం చెప్పటానికి ఏదో ఒకదాన్ని ప్రతీకగా తీసుకుని చెప్పటం ఋషుల తత్వం. ఇవ్వటానికి సూర్యుడు ప్రతీక. సూర్యుడికి అందరూ సమానమే. గుర్తింపు ఆశించకుండా చేసే నిస్వార్థసేవకు ప్రతిరూపం. కొందరు ఇస్తుంటే కూడా తీసుకోవాలని అనిపించదు. వారి గుణం అలా వుంటుంది. కొందరి సాయం కూడా కోరాలని అనిపించదు. వారి ప్రవర్తన అలా వుంటుంది.

### ఏమి ఇవ్వాలి...?

మనిషి ఆత్మస్వరూడిగా తాను ఏమి ఇవ్వాలో, ఎలా ఇవ్వాలో సూర్యుడి నుంచి నేర్చుకోవాలి.
ఎదుటి వారి నుంచి గౌరవాన్ని, గుర్తింపును పొందటం కంటే.. వారికి అవి ఇవ్వటం ఆత్మస్వరూపుడు చేసే పని.
ప్రేమను ఇవ్వటం. సహాయపడటం.
సేవను అందించటం...కుటుంబానికి ఏమి అందివ్వాలో అందివ్వటం... పని చేసే సంస్థకు పూర్తి స్థాయిలో సేవను అందించటం... సమాజ శ్రేయస్సుకు ఇతిదోకంగా సేవ చేయటం... దానం చేయటం ద్వారా ఆర్థిక వనరులు అందించటం... నిష్కామకర్మ చేయటం వల్ల మాత్రమే పూర్వజన్మ పాపం పోతుంది. భగవద్గీతలో దీని గురించి వివరంగా తెలుసుకుందాం.
ఇలా తనకు, తన కుటుంబానికి ఇబ్బంది రానంత వరకు ఇవ్వటం నేర్చుకోవాలని చెప్పేదే సూర్యప్రభ వాహనం.

### సూర్యుడు దేవుడు కాదు...
### సూర్యుడిలో అంతర్యామి "విష్ణువు"

సూర్యుడు దేవుడు కాదు. సూర్యుడు కూడా ఓ వాహకం మాత్రమే...సూర్యుడిలో కూడా అంతర్యామిగా విష్ణువే వుంటారని చాటి చెప్పేదే సూర్యప్రభవాహనం. సూర్యుడిలో అంతర్యామిగా వుంటాడని చెప్పామని **సూర్యుడికి నమస్కారం చేయటం కూడా తగదు. భగవద్గీతలో ఆ వివరాలు తెలుసుకుందాం.** (దేవుడి పేరును ఏమైనా పెట్టుకోండి.)



ఆత్మలాగా ప్రేమను పొందాలని నేర్పేదే..

# చంద్రప్రభ వాహనం

ఇవ్వటం తెలియని వారికి తీసుకునే అర్హతలేదు.
కేవలం ఇవ్వటం మాత్రమే జీవితం కాదు..
అది అహంకారం అవుతుంది.
తీసుకోవటం కూడా తెలియాలి.

### ఎలా తీసుకోవాలి... ?

ప్రేమనైనా..
గౌరవాన్ని అయినా...
సహాయాన్నైనా...
సవ్యంగా తీసుకోగలిగినపుడు మనిషి ఎదిగినట్టు.
ఇచ్చేవారిలోని ప్రేమను గుర్తించే శక్తి చాలా మందిలో వుండటం లేదు.
కొందరు జంతువుల్లా తీసుకుంటారు (గుంజుకుంటారు)
కొందరు మనుషుల్లా కపటంగా తీసుకుంటారు.
కొందరు ఆత్మల్లా హుందాగా తీసుకుంటారు.
చంద్రుడు... సూర్యుడి నుంచి <u>తీవ్రమైన</u> <u>అగ్నిని</u> <u>తీసుకుని</u>...
<u>**భూమిలోని**</u> <u>**ప్రాణులకు**</u> <u>**వెన్నెలను**</u> <u>**ఇస్తున్నారు.**</u>

<u>**తీసుకోకపోతే...**</u> <u>**ఇవ్వటం**</u> <u>**సాధ్యమా?**</u> ఈ స్ఫూర్తి పొందాలని నేర్పేదే...
చంద్రప్రభ వాహనం.
తీసుకోవటం తెలియకపోతే...
ఏదీ సాధించలేరు.
ఏదీ సాధించలేకపోతే... ఏదీ ఇవ్వలేరు.
చివరికి గురువు నుంచి, దేవుడి నుంచి కూడా ఏమీ తీసుకోలేరు.

"బ్రహ్మోత్సవ ఉపనిషత్తు" మీ ఆధ్యాత్మిక ఉన్నతికి దోహదపడితే... ధర్మ ప్రచారంలో భాగస్వాములు కండి.
మీరు ఆర్థికంగా స్థితి మంతులైతే... ఈ పుస్తకాన్ని ముద్రించేందుకు అనుమతి తీసుకుని, తక్కువ ధరకు ప్రజలకు అందించాలని మనవి. తల్లిదండ్రుల పేరుతో కూడా ముద్రించి ఆధ్యాత్మికంగా ఎదగాలనుకునే వారికి అందించవచ్చు.
ఈ పుస్తకం గురించి మీ అభిప్రాయాలను తెలిపితే వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు తుది కాపీని విడుదల చేస్తాం.

**mail id:** kaliyuganarada@yahoo.in

### "నేను" అనే అహంకారం వదిలి... "మనం" అనే భావన పెంపొందించుకోవాలి

# అదే మహారథం సందేశం

శ్రీవారి మహారథం విశ్వమానవుడికి ప్రతీక. మనిషి ఎలా జీవించాలి? చాలా మందిలో ఈ ప్రశ్న ఉదయిస్తుంది. ఉత్తములను ఆదర్శంగా తీసుకుని జీవించమంటుంది భగవద్గీత. మహారథాన్ని నిత్యం గుర్తు పెట్టుకుని, మహారథం వెనుక వున్న ఆధ్యాత్మిక తత్వాన్ని జీర్ణం చేసుకుని జీవించమంటున్నారు విశ్వగురువు విష్వక్సేనుల వారు.

## ఎలా జీవించాలో నేర్పే మహారథం

విశ్వమానవుడికి ప్రతీకైన మహారథంలో దేవుడున్న ప్పటికీ, ఆ రథం తనంతట తానుగా కదలటం సాధ్యం కాదు.

<u>మానవుడి తుది గమ్య మోక్షం కావచ్చు. అయితే ఈ భూమిపైన అతని గమనం మాత్రం మిగిలిన మానవులపైన ఆధారపడి వుంటుంది. శ్రీవారి మహారథం తన గమనాన్ని గమ్యం వైపు నడిపించాలంటే తమలోనే దేవ దేవుడిని కల్గివున్న వేలాది మంది భక్తులు ఆ రథాన్ని లాగాల్సిందే.</u>

నిత్య జీవితంలో ప్రతివారూ ఉదయం నిద్రలేచింది మొదలు, విశ్రమించే వరకు అణుక్షణం ఏదో విధంగా అనేక మందిపైన ఆదారపడాల్సిందే. మన ప్రతి అవసరాన్ని తీర్చేందుకు ఎంతో మంది కష్టపడుతుంటారు. ఎంతో మంది శ్రమతోనే ప్రతివారి జీవితగమనం వుంటుంది.

## "నేను" అనుకుంటే... అది పెద్ద అమాయకత్వమే...

ఈ సృష్టిలో ఏ మనిషి ఏమి సాధించినా 'నేను' సాధించాను అని అనుకుంటే అంతకంటే అమాయకత్వం వుండదు. విశ్వంలోని ఏ మానవుడు కూడా మిగిలిన వారి సహాయం, సహకారం లేకుండా ఒకే ఒక్కక్షణం కూడా మనలేడు. ప్రతి మనిషి ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పేదే శ్రీవారి మహారథం.

<u>కుటుంబాన్ని మాత్రమే ప్రేమించి... వారి కోసం ఇతరులను మోసం చేయటం... ఆత్మతత్వానికి పూర్తి విరుద్ధం.</u>
<u>మన కోసం ఇతరులు శ్రమిస్తున్నట్లే... మనం కూడా అందరికోసం శ్రమచేయాలి.</u>

రథోత్సవం వెనుక వున్న సత్యాన్ని తెలుసున్న వారికి అహంకారం వుండదు. సర్వజనుల శ్రేయస్సును కోరి, అందుకు అవసరమైన చర్యలు చేపట్టేవారే జీవితంలో కూడా ఉన్నతస్థితికి చేరుకుంటారు. ఇదే శ్రీవారి మహారథం మనకు ఇస్తున్న ఒక సందేశం. మరో సందేశం తాత్వికమైంది. అదేమంటే...

## ఇంద్రియాలను జయించటం...

ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారథి, మనసుపగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఇంద్రియాలనే గుర్రాలను విచ్చలవిడిగా విషయవాంఛలనే వీధుల్లోకి వదిలేయకుండా మనసు అనే పగ్గంతో బుద్ధి అనే సారథి నడపాలి. అప్పుడే శరీరమనే రథం... అందులోని ఆత్మ అనే రథికుడు ముక్తిమార్గంలో సురక్షితంగా ప్రయాణం చేయగలరు. ఇది "ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు" అనే కఠోపనిషత్తు శ్లోకం సారాంశం.

<u>***రథోత్సవాన్ని చూసే దృష్టిమారితే ఆ ఉత్సవం కంటే ఆనందాన్ని ఇచ్చే ఉత్సవం మరొకటి వుండదు. జీవితానికి నూతన ఉత్సాహాన్ని ఇచ్చే ఉత్సవం మహా రథోత్సవం.***</u>

## మాడవీధుల్లో మలుపులే పరీక్షలు...

మనిషి ఆధ్యాత్మికంగా.. సామాజికంగా ఎదగాలంటే నిత్య జీవితంలో ఒడిదుడుకులు వుంటాయి. రథ గమనంలో మలుపులు... ఓటమి, వేదన, కష్టాలు, అవమానాలు...ఎదగటానికి సోపానాలుగా... తప్పులు సరిదిద్దుకునే అవకాశాలు... వాటికి జడిసిపోకూడదు. అప్రమత్తంగా వుండాలి. నేర్చుకోవాలి.
ఆత్మతత్వం అంటే పాములా ఒంటరి జీవితం మాత్రమే... కాదు.. మహారథాన్ని లాగే భక్త సమూహంలాంటి సదాత్మలతో కలవాలి.
ఏ మనిషి ఒంటరికాదు. సహకారం పొందటం, కృషి చేయటం, లక్ష్యసాధనలో అదుపులో పెట్టుకోవాల్సిన వాటిని పెట్టుకోవటం... గమ్యం చేరటం. అది లౌకిక జీవితంలోనైనా... ఆధ్యాత్మిక జీవితంలో నైనా.. ఇదే సూత్రం అని చెపుతోంది... మహారథ గమనం.
మొదట తన శరీరం, ఆత్మను తాను అర్థం చేసుకుంటే... తన సహచరుల ఆత్మను, శరీరాలను, వారిలోని జంతుగుణాలను, గోడమీద పిల్లిలాంటి మనిషి గుణాలను అర్థం చేసుకుని.. ముందుకు వెళ్లే సామర్థ్యం వస్తుంది. ఆ సామర్థ్యం కీలకం.

## శరీరం.. ఆత్మ.. పరమాత్మలతో సమన్వయం..

జీవితం అంటే.. శరీరం... ఆత్మ...పరమాత్మల మధ్య సమన్వయం సాధించటం. శరణాగతి ద్వారా ఒకే దారిలోకి శరీరం, ఆత్మ రావటం గురించి గరుడోత్సవంలో తెలుసుకున్నాం.
రథోత్సవం... మరింత ముందుకు వెళ్లి... పరమాత్మతో అనుసంధానం అయిన అన్ని శరీరాలు.. అన్ని ఆత్మల వల్లే ప్రతి మనిషి జీవితం ముందుకు నడుస్తోందని అర్థం అవుతోంది.

## పరమాత్మ అగోచరం లాగే....
## నిత్యజీవితంలో సాయపడే కోట్ల మంది అగోచరంగానే...

పరమాత్మ అగోచరం. ప్రతి వ్యక్తి జీవితంలోనూ తనకు తెలియకుండా ఎంతో మంది అగోచరంగా సాయపడుతున్నారు. మనిషి ప్రతిక్షణం వినియోగించుకునే ప్రతి వస్తువు వెనుక అగోచరంగా వేలాది మంది కులాలకు, మతాలకు అతీతంగా పని చేసి వుంటారు. ఇప్పుడున్న వారే కాదు.. దేహత్యాగం చేసిన వారు కూడా అగోచరంగా తోడుపడుతుంటారు. "నేను" అనే అహంకారం ఓ మాయ. అన్ని శరీరాలతో... ఆత్మలతో సమన్వయం చేసుకుని జీవించటం నేర్పేదే మహారథ గమనం. ఇదే భగవద్గీత తత్వసారం.

### ప్రార్థనతోనే... ఇంద్రియనిగ్రహం... జీవన్ముక్తి...

### ఏ క్షణం నిష్క్రమించటానికి సిద్ధంగా.. ఆత్మానందంతో జీవించటం నేర్పే

# అశ్వవాహనం...

ఇంద్రియాలకు ప్రతిరూపం అశ్వం. ఈ జన్మ పూర్తి చేసుకుని వెళ్లేపుడు ఆత్మతో పాటు వచ్చేది మనస్సు మాత్రమే. తిరిగి వెళ్లేపుడు ఇంద్రియాల ప్రభావంతో మనస్సు కల్మశంగా లేకుండా చేయమని శ్రీవారిని ప్రార్థించాలని నేర్పేదే అశ్వవాహనం. బాలశేషవాహనంలో **ఈ లోకానికి వచ్చినపుడు ఎలాంటి గుణాలతో వుంటారో తెలుసుకున్నాం. వచ్చినపుడు వున్న గుణాలతోనైనా తిరిగి వెళు_న్నామా? మరింత దిగజారుతున్నామా? మరింత ఉన్నతంగా ఎదిగి వెళ్తున్నామా? అనేది ముఖ్యం.** ప్రతివారూ ఇంద్రియాలను అదుపులో పెట్టుకోలేక జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటుంటారు. ఇంద్రియాలను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఇంద్రియాలను అదుపులో పెట్టుకోవాలంటే శ్రీవారిని ప్రార్థన చేయాలి. ఇంద్రియనిగ్రహం గురించి భగవద్గీతలో ప్రత్యేక అధ్యాయంలో చూడగలరు.

## మరణం ఎప్పుడు వస్తుందో తెలియదు

దేహత్యాగం ఎప్పుడైనా జరగవచ్చు. ఎప్పుడు దేహత్యాగం జరిగినా... ఇక్కడ నుంచి తిరిగి వెళ్లేందుకు ఆత్మను జీవన్ముక్తి దశకు చేర్చాలి. అంటే జీవించి వున్నపుడే... పరమాత్మను కచ్చితంగా చేరుతామని ఎవరికి వారికి తెలియవచ్చే దశకు చేరుకుని... ఉన్నతగా వెళ్లేందుకు సిద్ధంగా వుండాలని నేర్పేదే అశ్వవాహనం.

జీవన్ముక్తి దశలో పరలోకంలోనే కాదు... ఈ లోకంలో నిత్య జీవితంలో ఆత్మనందం కూడా ఎప్పుడూ వుంటుంది. ఇంతకాలం ఇలా ఎందుకు లేదు అనిపిస్తుంది. ఏ వయస్సులో చిరు కోరికలు ఆ వయస్సులో తీరని వారిలో వయస్సు పెరిగేకొద్దీ పర్వర్షన్ కన్పిస్తుంది. అలాకాకుండా యుక్తవయస్సు నుంచే ఇంద్రియాలపై ఆత్మపట్టువుండేలా చూసుకుని, చిన్న చిన్న కోరికలు తీరుస్తూ కొద్ది కొద్దిగా ఇంద్రియనిగ్రహం పెంచుకుంటూ ఆనందంగా జీవించటం. ఉత్తమ పురుషులు ఏదీ ఆచరిస్తే అదే ఇతరులకు ఆదర్శమవు తుందని చెప్పిన విధంగా ఆదర్శప్రాయులుగా జీవించటం నేర్పేదే అశ్వవాహన సందేశం.

## జంతుస్థితిలో జీవన్ముక్తి అసాధ్యం...

"బ్రహ్మోత్సవ ఉపనిషత్తు" ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఓ గీటూరాయి. చాలా మంది తమను తాము చెడ్డవారుగా భావిస్తుంటారు.ఎవరికి వారికి.. తాము ఏ స్థితిలో వున్నారనే స్పష్టతో వస్తే... ఆధ్యాత్మిక ఎదుగుదలపై నమ్మకం పెరుగుతుంది. ఓ అపోహ వుంది. పేదవారు జంతుగుణాలతో వ్యవహరిస్తారని. నిజానికి పేదవారిలోనే ఆత్మగుణాలే వుంటాయి. ఇంద్రియనిగ్రహం సాధించని జంతు, మనిషి స్థితిల్లో ఆత్మసాక్షాత్కారం, జీవన్ముక్తి అసాధ్యం.

---

### "సుదర్శనం"తో అంటరానితనం లేదని చాటిచెప్పే... సామూహిక చక్రస్నానం...

# ఆత్మతత్వంతో పాపప్రక్షాళన

బ్రహ్మోత్సవ తత్వసారం సంపూర్ణంగా అర్థం చేసుకుని... జంతుతత్వాన్ని, గోడమీద పిల్లిలాంటి మనిషి తత్వాన్ని వదుకుని ఆత్మతత్వాన్ని జీవించాలని అర్థం అవుతుంది.

## ఆత్మ విద్యతో... పాప ప్రక్షాళన...

పూర్వజన్మలోనూ... ఈ జన్మలోనూ పాపం పోవాలంటే ఏం చేయాలి? ఆత్మ విద్య నేర్చుకుంటే చాలు. పరమాత్మ వ్యాసుల వారి ద్వారా స్పష్టంగా చెప్పిన మాట ఇది. మనం అందించిన భగవద్గీతలో "పాప ప్రక్షాళన"గురించి వున్న అధ్యాయంలో ఈ విషయాలు చూడవచ్చు.

ఆత్మకు కులం లేదు. ఈ జన్మలో ఒక కులంలో పుట్టిన వారు... తాము నీచంగా చూసిన కులంలో గానీ, మతంలో గానీ మరుజన్మలో పుట్టము అని చెప్పగలరా?

రథోత్సవంలోని తత్వం తెలిసిన తరువాత తో "నేను" అనే భావన పోయి మేమూ, మనమూ అనే భావన వచ్చిన వారికి... అంటరానితనం... ఎక్కువ తక్కువ అనే భావన వుండదు. వుండకూడదు.

## సమాజంపట్ల "సుదర్శనం"

సమత్వభావం వస్తేనే భగవంతుడి దర్శనం సాధ్యం. భగవద్గీతలో పదే పదే చెప్పిన మాట ఇది.

సకలజీవుల్లో తనను... తనలో సకల జీవులను చూసిన వారు తనను చూడకుండా వుండరని, తాను వారిని చూడకుండా వుండనని పరమాత్మ భగవద్గీత ద్వారా జ్ఞానాన్ని అందించారు.

ఆత్మజ్ఞానంతో, సమత్వబుద్ధితో జీవించాలని సంకల్పంతో "సుదర్శనం"తో జీవించమే చక్రస్నానం.

## సామూహిక స్నానంతో అంటరానితనానికి దూరంగా...

సామూహిక స్నానం చేయటం ద్వారా అంటరాని తనం అనే మానసిక జబ్బు ఆత్మోన్నతి దారిలోని తమకు లేదు అని చాటిచెప్పటమే... బ్రహ్మోత్సవాల చక్రస్నానంలో పుష్కరిణిలో అంతీతంగా అందరూ కలసి స్నానం చేసే దృశ్యంలో అదే కన్పిస్తుంది. అంటరానితనాన్ని పోగొట్టేందుకు సహపంక్తి భోజనాలనే ప్రతిపాదన రావటానికి వందల సంవత్సరాల క్రితమే సామూహిక స్నానాలు తిరుమలలో జరుగుతున్నాయి. అన్నదానంలో నిత్యమూ సహపంక్తి భోజనాలే...

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# హిందుమతం - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | దేవుడు ఒక్కరే... | 13 |
| 2. | రెండు సిద్ధాంతాల పోరుతో అనేక వక్రీకరణలు.. | 15 |
| 3. | అన్యమత భావన ఓ మానసిక జబ్బు | 15 |
| 4. | హిందుమతం అంటే... | 17 |
| 5. | వైదికం అంటే వేద మతం | 18 |
| 6. | "యజ్ఞాలు కాదు.. గుణాలను మెరుగుపరుచుకోవాలి" ఉపనిషత్తులు | 21 |
| 7. | అవతారాల కథలతో ఉపనిషత్‌లపై దాడి... | 28 |
| 8. | ఇంద్రస్తుతి వున్న వేదాలను విష్ణువు రక్షించటం అంటే విష్ణువును అవమానించటానికే మత్స్య అవతారం | 29 |
| 9. | విష్ణువును అవమానించాలి... అమృతం తాగాలి... ఇందుకే..కూర్మావతారం | 31 |
| 10. | ఉపనిషత్ చింతనను దెబ్బతీసేందుకే వరాహ అవతారం | 32 |
| 11. | ఆత్మకు మరణం లేదంటే నమ్మలేకే నరసింహావతారం | 32 |
| 12. | వేద యజ్ఞాలు... దానాలు ఇస్తే పాతాళానికి... 'వామనావతారం'లో వైదికంపై దాడి | 33 |
| 13. | పరశురాముడి కథకు విష్ణువుకు సంబంధం లేదు | 34 |
| 14. | వేదాలపైన దాడికోసమే...మహాభారతం | 35 |
| 15. | వేదదేవుళ్లు 'పంచ' పాండవులకు.. 13 సంవత్సరాలు... అరణ్యవాసం ఉపనిషత్తు దేవుడు విష్ణువుకు ... 14 సంవత్సరాలు...అరణ్యవాసం వైష్ణవాన్ని అవమానించేందుకే రామాయణం | 37 |
| 16. | శ్రీవారిని తన్నిన కథరాసి కక్ష తీర్చుకున్న ఇంద్రభక్తులు తిరుమల దేవుడికీ తప్పని 'కథల' తిప్పలు | 44 |
| 17. | బిడ్డలను సన్యాసం నుంచి కాపాడుకోవటానికే కృష్ణుడికి అష్టసఖులు... | 46 |
| 18. | వైదికాన్ని... తాత్వికతను ఏకం చేసిన హిందూ ఆలయాలు | 49 |
| 19. | అంటరానితనం ఓ మానసిక జబ్బు....వెలివేయబడ్డ మన బంధువులే వారు... | 55 |

# దేవుడు ఒక్కరే...

### హిందుమతంలో వున్నది రెండు సిద్ధాంతాలు.

**1. వైదికం :** పరలోకం మొదట అంగీకారం కాదు. బలులు ఇవ్వాలి. ఆచారాలు పాటించాలి. ఆత్మలేదు. పునర్జన్మ లేదు.

వైదికమతం దేవుడు ఇంద్రుడు, ఇంకా చాలా మంది ప్రకృతి దేవుళ్లు.

**2.తాత్వికం :** ఆత్మ సమర్పణతో ఆత్మోన్నతితో ఉన్నత గుణాలు పొంది జీవించాలి. మడి ఆచారం, అంటరానితనం లేదు. పాప పరిహారం కోసం ఇతర జీవాలను బలి ఇవ్వకూడదు. ఆత్మ వుంది. పునర్జన్మ వుంది.

ప్రకృతి దేవుడు కాదు... పరలోకం వుంది. తాత్వికమతం దేవుడు బ్రహ్మ. ఇప్పుడు బ్రహ్మ అంటే ఎవరో తెలుసుకుందాం.

### బ్రహ్మ అంటే నాలుగు తలల బ్రహ్మకాదు

పురాణాల ప్రభావం, సినిమాల ప్రభావంతో బ్రహ్మ అంటే నాలుగు తలల ఒక వ్యక్తిగా భావిస్తాం. అయితే ఉపనిషత్ చింతనలో బ్రహ్మ అంటే ...

ఎనిమిది దిక్కులు వ్యాపించినవాడు

ప్రతి దిక్కులోనూ భక్తుల మొరలను ఆలకించే వాడు..

సామాన్యులకు అర్థం కావటానికి ఎనిమిది చెవులు వున్న వాడుగా చెప్పారు.

ఎనిమిది చెవులు వుండాలంటే నాలుగు తలలు వుండాలి కదా!

ఇది అర్థం కావటానికి మాత్రమే...

ఆ పరబ్రహ్మకు నాలుగు తలలు లేదు.

### బ్రహ్మనే విష్ణువుగా...

వేదాల్లో బ్రహ్మను కించపరచటం వల్ల... ఉపనిషత్ ఋషులు తమ దైవంను కాల క్రమంలో విష్ణువుగా కొలవటం మొదలుపెట్టారు.

బైబిల్ పాత నిబంధనలోని యెహొవా (జోహొవా) పేరును కొత్త నిబంధనలో కూడా ఇలాగే కించపరచటం వల్ల ఖురాన్ లో "అల్లా"గా కొలవటం మొదలుపెట్టారు. ఆ వివరాలను ఇదే గ్రంథంలోని బైబిల్.. ఖురాన్ పుస్తకాలలో తెలుసుకోగలరు.

వ్యాప్తి నారాయణుడు...

### విష్ణువు నాభిలో బ్రహ్మ అందుకే...

విష్ణువు... బ్రహ్మ వేరు వేరు కాదు అని ఎప్పటికైనా తెలుసుకోనేందుకే విష్ణువు నాభిలో బ్రహ్మను చూపించారు.

ఇదే పుస్తకంలోని ఉపనిషత్తుల్లో చెప్పిన దేవుడి వర్ణన ఓ సారి చూడండి.

ఆ వర్ణనే విష్ణువు...

### గోవిందరాజస్వామి... వేంకటేశ్వరుడు ఒక్కటే...

తిరుపతిలోని గోవిందరాజస్వామి, శ్రీరంగంలోని రంగనాథుడు తిరుమలలోని వేంకటేశర్వస్వామికి అన్న అని చెప్పేస్తుంటారు. అది తప్పు.

వేంకటేశ్వరుడైనా... గోవిందరాజస్వామి అయినా... అలగర్ పెరుమాల్ అయినా... శ్రీరంగనాథుడైనా... విష్ణువైనా... నారాయణుడైనా... 108 దివ్యదేశాల్లోని విష్ణురూపాలైనా... అంతా ఉపనిషత్ చింతనలోని బ్రహ్మనే.

### గోవిందరాజ స్వామిని దర్శించండి...

ఏతస్మాజ్జాయతే ప్రాణో మన: సర్వేంద్రియాణి చ!

ఖం వాయుర్జ్యోతిరాప: పృథివీ విశ్వస్యధారణీ॥

అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ

దిశ: శ్రోత్రే వాగ్వివృతాశ్చవేదా:।

వాయు: ప్రాణో హృదయం విశ్వమస్య

పద్భ్యాం పృథివీ హ్యేష సర్వభూతాంతరాత్మా॥ (2-3,4)

మాండుక్యోపనిషత్తు

ఆ తత్వంనుండే జీవం, మనస్సు సకలేంద్రి యాలు గాలి ఆకాశం నిప్పు నీళ్లు సకలాధారమైన భూమి అన్నీ పుడతాయి. ఆ తత్వానికి దేవలోకం శిరస్సు. సూర్య చంద్రులు కళ్లు. దిక్కులు చెవులు. ప్రసిద్ధాలైన వేదాలు తెరచి వున్న నోళ్లు: గాలి (అతనికి, దానికి) ఊపిరి. జగత్తు గుండె. ఈ భూమి పుట్టుక (దాని) పాదాల నుండే. ఈ తత్వమే సర్వభూతాలలోనూ వున్న ఆత్మకూడా.

(ఈ శ్లోకాన్ని ఓ సారి ఊహించి చూడండి. మీకు శేషసాయి అయిన విష్ణువు, ఆయన పాదల వద్ద భూదేవి కన్పిస్తాయి. తమిళనాడులోని శ్రీరంగంలో శ్రీరంగనాథుడి విగ్రహ సృష్టి ఈ వర్ణన కూడా ఇదే)

### శ్రీరంగనాథుడి విశ్వరూపం

భూమిపైన దేవుడి పాదాలున్నాయి. అని భావించారు. (దాదాపు ఇలాంటి భావనే ఖురాన్‌లోనూ వుంది), విశ్వాత్మకు కళ్లు సూర్యుడిగా ఊహించారు. ఈ పరిస్థితిలో భూమికి దూరంగా సూర్యుడు న్నాడు కాబట్టి విశ్వాత్మ పడుకుని వున్నాడన్నారు. ఇది ముండకోపనిషత్‌లో వుంది. తద్వారా శ్రీరంగనాథుడి రూపంలో విశ్వాత్మ వున్నాడని గ్రహించారు.

### బ్రహ్మకు గుడి లేనిది అందుకే...

విష్ణువు.. బ్రహ్మ ఒక్కటే కాబట్టి బ్రహ్మకు ప్రత్యేకంగా గుడి లేదు.

### బ్రహ్మ ఉత్సవాలు అంటే...

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంటే... బ్రహ్మ నిర్వహించే ఉత్సవాలు కాదు. ఉపనిషత్తులోని బ్రహ్మ విద్యను సులభంగా

నేర్వేదే బ్రహ్మోత్సవాలు. వైదికులు దాన్నే బ్రహ్మాండంగా నిర్వహించే ఉత్సవాలు కాబట్టి బ్రహ్మోత్సవాలు అంటారు.
మరో సారి ఇదే గ్రంథంలోని బ్రహ్మోత్సవాల తత్వ విశ్లేషణ ఓ సారి చదవండి.

## శివలింగం రూపంలోనే విశ్వాత్మదర్శనం...

శివలింగంలోనే విశ్వాత్మను దర్శించే శక్తిని, వారికి ఆ విశ్వాత్మే ప్రసాదించాడేమో అనిపిస్తుంది. ఎంత సులభంగా శివలింగాన్ని, విశ్వాత్మ చేశారంటే...ఈ చరాచర సృష్టినే శివుడిగా సులభంగా చెప్పాలనుకున్నారు. ఓ రూపాన్ని ఇవ్వాలనుకున్నారు. ఆ రూపం చరాచర సృష్టే దేవుడు అని సామాన్యుడికి.. నిరక్షరాశ్యుడికి కూడా అర్థం కావాలని భావించారు.
అందుకు ఏం చేశారు. ఓ రూపాన్ని చెప్పారు.
ఎలా చెప్పారు?
1. శివుడి **శిరస్సు పైన చంద్రుడి వున్నారు. అన్నారు..**
అంటే ఎక్కడ శివుడు చంద్రుడి వరకు వ్యాపించి వున్నారు.
2. అప్పటి వరకు వరుణుడిగా వున్న వర్షాన్ని (నీటిని) కూడా భూమిపైన పారుతున్న గంగకు ప్రతిరూపం చేశారు. **శివుడి నెత్తిన వర్షపు గంగ** వుండేలా చేశారు.
అంటే పై నుంచి వర్షం పడుతోంది.
అంటే... శివుడు భూమి నుంచి పై వరకు అంటే వర్షం వచ్చే మేఘం వరకు వ్యాపించి వున్నాడు. (ఇప్పుడు సైన్స్ దృష్టితో చూడవద్దు. వేలాది సంవత్సరాల క్రితం దేవుడిని సులభంగా చెప్పాలనుకున్నారు. దీన్ని అర్థం చేసుకోవాలి.)
3. వైష్ణవులు సూర్యుడి వద్ద వరకు దేవుడి తల వ్యాపించి వుందని చెప్పారు.
శైవులు **సూర్యుడిని, తమ శివుడి మూడోకన్ను** చేశారు. సూర్యుడు వరకు శివుడు వ్యాపించి వున్నారు అని చెప్పారు.
4. బాగా అర్థం చేసుకోవాలి :
ఎ) చంద్రుడి వరకు శివుడు వ్యాపించి వున్నారు.
బి) మేఘాల వరకు శివుడు వ్యాపించి వున్నారు.
సి) సూర్యుడి వరకు శివుడు వ్యాపించి వున్నారు.
అంటే ఏమని అర్థం...ఈ మొత్తం శివుడు వ్యాపించి వున్నారు అనే చెప్పారు.ఒకసారి శివుడిని గుడిలోని విగ్రహంగా కాకుండా....
విగ్రహంలోని రూపాలను ఈ ప్రకృతిలో దర్శిస్తే...
శివుడు ఎవరు?భూమి నుంచి ఆకాశం మొత్తం వ్యాప్తి చెందిన రూపమే శివుడు...

## వ్యాప్తి నారాయణుడు అంటేనూ ఇదే...

మహావిష్ణువును కూడా ఇలాగే చెప్పారు. చరా చర సృష్టి మొత్తం అగోచరంగా వ్యాపించి వున్న వారే విష్ణువు.

## దీన్ని బట్టి ఏమి అర్థం అయ్యింది?

శివుడు... అన్నా...
విష్ణువు అని చెప్పినా ఒక్కటే...
**ఒకటే దేవుడు అయినపుడు**
**తేడాలు ఎందుకు వచ్చింది?**
**ఇంత కథలు ఎందుకు రాశారు?**
ఇది ముందు ముందు చెప్పే ఉపనిషత్తులు... వేదాలు... ఇతి హాసాలు.. పురాణాలు వీటి గురించి చదివినపుడు అర్థం అవుతుంది. తేడాలు ఏమంటే...
1. దేవుడు ఎవరనే విషయంలో తేడాలు..
2. పూజా విధానంలో తేడా...
3. జీవించే విధానంలో తేడా...
4. మూల గ్రంథాల్లో తేడా..
వీటి వల్లే ఇన్ని కథలకు కారణం.

## దేవుడి విషయంలో తేడాలు ఏమి?

వైష్ణవం (తాత్వికం) ప్రకృతిని దైవంగా అంగీకరించదు.
శైవం (వైదికం) ప్రకృతిని కూడా దైవంగా అంగీకరిస్తుంది.

## పూజా విధానంలో తేడా ఏమి?

ఇది కూడా ముందు ముందు తెలుస్తుంది. ఒక ఉధాహరణ చెప్పాలంటే.. దేవుడికి బలి ఇవ్వాలా? లేదా? ఇది ఒక ప్రధానమైన విషయం.

## జీవించే విధానంలో తేడా... అంటే..?

జంతువులా జీవించాలా?
ఆత్మలా జీవించాలా? జీవించే విధానం ఎలా వుంటే ముక్తి లభిస్తుంది? లాంటి వాటితో వాదోపవాదాలు... చర్చలు... దీని వల్ల అనేక అనేక కథలు.. అవన్నీ ముందు ముందు ఇదే పుస్తకంలో వివరించాం.

## మూల గ్రంథాల్లో తేడా అంటే...?

తాత్వికానికి ఉపనిషత్తులు వంటి ఆత్మతత్వం చెప్పేవి ప్రధాన గ్రంథాలు
వైదికానికి వేదం ప్రధానం. వీటి గురించి ముందు ముందు తెలుసుకుంటాం.

రెండు సిద్ధాంతాల పోరుతో అనేక వక్రీకరణలు..

# అన్యమత భావన ఓ మానసిక జబ్బు

వైదికం, తాత్విక మతాల మధ్య దేవుడికి దగ్గరయ్యేందుకు ఏది సరైన దారి అనే పోరులో... పరస్పర దేవుళ్లను... కించపరచటం.. వారికి ప్రజల్లో చెడ్డపేరు వచ్చేలా కథలు రాయటం అన్ని మతాల్లో వుంది.

ఇలా రాసిన రాతలు ఎంతో మంది మనసులను బాధపెడుతోంది.

అన్ని మతాల్లో ఇప్పటికీ గత కాలంలో చేసిన తప్పునే చేస్తున్నారు.

పరస్పర దూషణలకు పాల్పడుతున్నారు.

ఇంటర్ నెట్‌లో చూస్తే ఒక్కోమతం ఆచరిస్తున్న వారు.. తమ పోటీమతంపై దుమ్మెత్తి పోస్తున్నారు.

## ఈ గ్రంథాన్ని బ్యాన్ చేయవచ్చా?

హిందుమతం

బైబిల్

ఇస్లాం

వీటి గురించి ఈ గ్రంథంలో చాలా కీలకమైన విషయాలున్నాయి. ఈ గ్రంథాన్ని బ్యాన్ చేయాలంటే ముందుగా...

1. హిందుమతంలో పరస్పరం విమర్శ చేసుకున్న గ్రంథాలను బ్యాన్ చేయాలి.

2. పాత నిబంధనని విమర్శించిన కొత్త నిబంధనలోని ఆ మాటలను తీసివేయాలి.

3. ప్రవక్త చెప్పక పోయినా.. పరస్పర విరుద్ధంగా ఖురాన్ లో రాసిన అంశాలను తొలగించాలి.

ప్రతిమతంలో వందలాది సంవత్సరాల క్రితం ఎలాంటి ఆధ్యాత్మిక క్రీడ జరిగిందో "విష్వక్సేనుల"వారి దయతో సమాజహితం కోసమే... ఇచ్చాం.

## ఇదంతా ఇప్పుడు వెలుగుచూడటం అవసరమా?

ఈ గ్రంథం సమాజంలో ఎలాంటి ప్రభావం చూపిస్తుందో.. ఇదే ప్రశ్న మమ్మల్నీ తొలిచింది. అవసరమా? రాయాలా? సమాజానికి దీనివల్ల మంచి జరుగుతుందా? చెడు జరుగుతుందా? అనేది అంతర్ సంఘర్షణ.

ఇదే మా గురువు శ్రీ విష్వక్సేనుల వారిని అడిగాం.

మూడు మతాల్లో ఏం జరిగిందో నీకు చెప్పాం. ఇదంతా తెలిసిన తరువాత నీ మనోస్థితి ఎలా వుందో అలాగే అందరి స్థితి అవుతుంది. నీ మనోస్థితి ఎలా వుంది? అని విష్వక్సేనుల వారు అడిగారు. అందుకు మేము...

"అన్ని మతాలు ఒక్కటే....

ఈ రోజు ఒక మనిషి ఉనికి కోట్ల కోట్ల మంది ఎలా అవసరమో...

ఇద్దరు మనుషుల నుంచి లెక్కేస్తే ఎలా ఈ రోజు ఇన్ని కోట్ల మంది వున్నామో...

## ప్రపంచం మొత్తం ఈ రెండు ఆధ్యాత్మిక సిద్ధాంతాలే

అలాగే రెండు మత సిద్ధాంతాలే ప్రపంచం మొత్తం ఈ రోజు వుండేది.

హిందుమతంలోని వేద క్రియలు, బలులు వంటివి... కాస్త తేడాతో పాత నిబంధనలో కన్పిస్తోంది.

హిందుమతంలోని ఉపనిషత్తుల్లోని తాత్వికచింతన... కొత్త నిబంధనలో కన్పిస్తోంది.

హిందుమతంలో ఆలయాల వల్ల ఘర్షణ పోయి రెండు మతాలు కలిసిపోయాయి. (ఆలయ సంస్కృతి గురించి ఇదే పుస్తకం చివరలో వివరంగా ఇచ్చాం.)

బైబిల్‌లోనూ గతంలో ఎలా వున్నా.. ఇప్పుడు ఈ రెండు సిద్ధాంతాలనూ కొంత భిన్నంగా గౌరవిస్తున్నారు. పాతరోజుల్లో అక్కడ వున్న తీవ్రమైన బేధభావం లేదు.

ఖురాన్ ఆచరణపై దృష్టి పెట్టింది.

## అన్యమత భావన మానసిక జబ్బు

ఇప్పటి వరకు చదివింది నమ్మలేనట్టే వుండవచ్చు. ఈ గ్రంథంలో ఈ అధ్యాయం తరువాత ఇచ్చిన అధ్యాయాలు పూర్తి చేసి, బైబిల్, ఖురాన్‌ల గురించి ఇచ్చిన పుస్తకాలను చదివితే... ఎవరికైనా అన్యమతం ఓ మానసిక జబ్బు అని అర్థం అయిపోతుంది.

<u>అంటరాని తనం ఎలా ఓ మానసిక జబ్బో...</u>

<u>అన్యమతం అనే భావన కూడా ఓ మానసిక జబ్బు.</u>

## అన్ని మతాలు వదులుకోవాల్సింది వదులు కోవాల్సిందే...

అయిపోతుంది. ప్రతి మత పవిత్ర గ్రంథాలు వందలాది సంవత్సరాల క్రితం అప్పుడున్న వారిలో వున్న రెండు రకాల సిద్ధాంతాల మధ్య వైరుధ్యం కన్పిస్తోంది. ఎవరికి వారు తమ సిద్ధాంతమే సరైనది రాతలతో చేతలతో చాలా చేసినట్టు ఈ గ్రంథం మీకు ఎత్తి చూపుతుంది.

**భారతదేశంలోని హిందుమతం వదులుకోవాల్సింది కచ్చితంగా వదులుకుంటే అందరికీ సరైన దైవమార్గం చూపించగలదు.**

**మిగిలిన మతాలు కూడా వదులుకోవాల్సినవి.. వదులుకుంటే అందరిదీ ఒకేదారి అవుతుంది.**

**ప్రతిమతానికి తాము వదులుకోవాల్సినది ఏదో తెలియాల్సిన అవసరం వుంది. వదులుకోవాల్సింది వదులుకుంటే... సరైనది నేర్చుకోవటం సాధ్యం అవుతుంది.**

### పూర్వీకులు తమ రాతలతో...
### ఇప్పటికీ ఆడుకుంటున్నారు...

వేల సంవత్సరాల క్రితం పూర్వీకులు **తమ రాతలతో ఆడిన ఆధ్యాత్మిక ఆట వల్లే ఇదంతా...వారి రాతల మాయలో పడటం వల్లే...'అన్యమతం అనే మానసిక జబ్బును' వదిలించుకోవాలి...** అని చెప్పాం."

"ఈ రహస్యాలు అందరికీ తెలిస్తే... ఇదే స్థితి అందరికీ కలుగుతుంది. సందేశాన్ని అందించు" అన్నారు. అందుకే ఈ గ్రంథాన్ని మీ ముందుకు తెస్తున్నాం.

## మత దూషణలు అవసరం లేదు....

హిందుమతంలో రెండు సిద్ధాంతాల మధ్య జరిగిన వైషమ్యం వల్ల ఇన్ని వక్రీకరణలు జరిగాయి. ఇది తెలిసిన తరువాత కూడా ఇక ఆ గ్రంథాలను పట్టుకుని, హిందుమతాన్ని ఎవ్వరూ కించపరచాల్సిన పనిలేదు.

అలాగే క్రైస్తవ మతాన్ని, ఇస్లాంను కించపరచాల్సిన పని లేదు.

అన్యమతమే లేనప్పుడు... మతాలకు అతీతంగా ఆత్మస్వరూపులుగా జీవిద్దాం.

ఈ గ్రంథాన్ని సరిగ్గా అర్థం చేసుకోకుండా... తప్పుగా అర్థం చేసుకుని.. దైవం పట్ల అపనమ్మకం తగదు. అలాంటివారికి... విశ్వగురువు విష్వక్సేనుల వారి ఆధ్వర్యంలోని దేవదూతలు సహాయపడి... సరైన దారిలో పెడతారు.

### మీ ఆధ్యాత్మిక ఉన్నతికి కారణమైతే...
### ఈ గ్రంథాన్ని ప్రచారం చేయండి..

ఈ గ్రంథాన్ని విశ్వగురువుకు ఓ అటెండర్‌గా మాత్రమే మా బాధ్యతను నిర్వర్తించాం.

ఈ గ్రంథం చదివిన తరువాత... ఆధ్యాత్మిక ఉన్నతి కలిగితే... ఈ గ్రంథం భవిష్యత్తు తరాలకు... ప్రపంచంలోని అందరికీ అందాల్సిన అవసరం వుందనిపిస్తే... ఈ గ్రంథాన్ని వివిధ భాషల్లో అందుబాటులో తెచ్చేందుకు మీ వంతు కృషి చేయాలని విన్నపం.

### ప్రపంచ శాంతికి యత్నించేవారికి
### ఊతకర్రగా ఈ గ్రంథం...

మత పరమైన వైషమ్యాలు పోయి... ప్రపంచ శాంతి కోసం ప్రయత్నించేవారికి ఈ గ్రంథం సిద్ధాంతపరంగా ఉపయుక్తం అవుతుంది.

### నిష్టూర సత్యాలు లేకుండా..
### మత సామరస్యం కోసం... మరిన్ని గ్రంథాలు...

ప్రపంచ శాంతి కోసమే.. ఆయా మతాల్లో ఏమి వదులుకోవాల్సి వుందో తెలపటానికే కొన్ని నిష్టూర సత్యాలను ఈ గ్రంథంలో అందించాం. ఇకపై రాసే గ్రంథాల్లో అన్ని మతాల్లోని గొప్ప విషయాలను ఇవ్వాలని ఆదేశం.

మత పరమైన అన్యభావం లేదు... కాబట్టే... రాబోయే రోజుల్లో ముఖ్య గ్రంథాలను అందించనున్నాం. ఆ గ్రంథాలను చదివితే... అన్ని మతాల మధ్య సమన్వయం... హృదయంలో నుంచి పరస్పర ప్రేమ, గౌరవం, నమ్మకం వస్తాయి. బుద్ధుడుపైన, ఏసుపైన, ప్రవక్తపైన అదే విధమైన గౌరవ, ప్రేమ కలుగుతాయి.

అందించనున్న గ్రంథాలు...

### విశ్వగురువు విష్వక్సేనుల వారి దయతో త్వరలో అందించనున్న గ్రంథాలు

1. భగవద్గీత
2. ఏసు బోధ
3. ఇస్లాం ఆచరణ
4. బుద్ధ జీవిత సూత్రాలు..
5. వివేకానందుడి నుంచి ఇప్పటి వరకు జన్మించిన భారతీయతత్వవేత్తల బోధలు
6. వేదమార్గం
7. తిరుమల - ఆధ్యాత్మిక ఉన్నతి
8. అష్టాదశ పురాణాల తత్వసారం
9. విష్వక్సేన సందేశం - ఆత్మోన్నతికి మార్గం

**విశ్వగురువు శ్రీ విష్వక్సేనుల ఆదేశాలు పాటించే ఓ సాధారణ అటెండర్‌గా మాత్రమే ఈ గ్రంథాలను అందిస్తాం.**

# హిందుమతం అంటే...

మన దేవుళ్ల గురించి తెలుసుకునే ముందు "హిందు" అనే పదం గురించి తెలుసుకోవాలి. హిందు అనే పదం సింధు నుంచి పుట్టింది. సింధూ నదీ పరివాహక ప్రాంతాల్లో జీవిస్తున్న ప్రజలు అని చెప్పటానికి గ్రీకులు వాడిన పదం రాను రాను హిందుగా మారింది అని చరిత్ర కారులు అంటున్నారు.

అంటే హిందుమతం అంటే... భారతదేశంలో పుట్టిన అన్ని మతాల ఐక్య భావం. **<u>భారతీయులే కాదు. ఏ దేశం లోని వారైనా హిందుమతస్తులే. అదే హిందుమత తత్వసారం.</u>** ఈ గ్రంథాన్ని పూర్తిగా చదివిన తర్వాత మీకు కూడా ఈ విషయం బోధ పడుతుంది.

భారతీయ హిందుమతం అంటే ఒక మతం కాదు...
రెండు మతాల కలయిక
1. వైదిక మతం, 2. తాత్విక మతం
ఈ రెండు మతాలు వేరు వేరు ప్రతిపాదనలు చేశాయి. తమదే సరైన దారి అనే ధోరణి ఈ రెండు మతాల్లోనూ వుండటం వల్ల... జరిగిన ఆధ్యాత్మిక ఆట... ఆధ్యాత్మిక రాజకీయం... వల్ల ఇప్పుడు అనేక గందరగోళాలు ఏర్పడ్డాయి.

## ప్రపంచ వ్యాప్తంగా.. ఆధ్యాత్మిక ఆట

వైదికం,
తాత్వికం
ఈ రెండు మతాల మధ్య వైరం.. ఆధ్యాత్మిక ఆట... ఆధ్యాత్మిక రాజకీయం భారతదేశంలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా వున్న అన్ని మతాల్లోనూ వుంది. ఇంతకూ ఈ రెండు సిద్ధాంతాలు ఏం చెపుతున్నాయి.

## 1. వైదిక మతం : దేవుళ్లు 33 మంది

గ్రంథాలు : వేదాలు,
భారతీయ వేద దేవుళ్ల (ఆదిలో):

అప్పట్లో ఆలయ నిర్మాణం కూడా లేదు. యజ్ఞాలు మాత్రమే చేశేవారు. వేదాల్లో దేవుళ్లు ఎవరంటే..?

**ఇంద్రుడు** : యుద్ధాల్లో జయానికి ఈయనే దేవుడు. వేదాల్లో అత్యంత ముఖ్యమైన దేవుడు ఈయనే. వందలాది సూక్తాల్లో ఈయన ప్రస్తావన ఉంది.

**అగ్ని** : ఇంద్రుడి తర్వాత స్థానం అగ్ని దేవుడిది. 200 సూక్తాల్లో అగ్నిదేవుడి ప్రస్తావన ఉంది. మానవులకు, దేవతలకు మధ్యవర్తి స్థానం అగ్నిదిగా వేద సూక్తాల్లో పేర్కొన్నారు. అగ్ని ద్వారా దేవుడికి వినిపించటం, సమర్పించటం చేస్తారు.

**సోముడు** : చంద్రుడినే సోముడు అంటారని తెలుస్తోంది. సోమరసానికి ఈయన ప్రతినిధిగా, మనస్సుకు ప్రతినిధిగా భావిస్తారు. ఈయన పేరుతో 100 సూక్తాలపైనే వున్నాయి.

**విశ్వదేవతలు** : వీరి పేరుతో 60 సూక్తాలకుపైగా వున్నాయి.

అశ్వినిదేవతలు (ఆరోగ్యదేవతలు), యమ - యమి, మిత్రా - వరుణులు, సవిత (సవితకు పోటీగా ఉపనిషత్తుల్లో గాయత్రి), ఆప (జలం, నది), వాయువు, గ్రాప (రుబ్బురోలు,పాత్రం)

పూషుడు, మరుత్తులు, ద్వావా పృథ్యులు, అదితి (స్త్రీ దేవత), త్వష్ట, విశ్వకర్మ, పూష, అంగీరస,

సూర్యుడు,ఉషస్సు (ఉదయ సంధ్య), పహమానుడు ఇలా 33 మంది.

***రుద్రుడు : 3 సూక్తాలు మాత్రమే ఉన్నారు.***

ఒక్కో కోరికకు ఒక్కో దేవుడు వుంటారని భావించారు. తమ కోరికలను, తాము చేస్తున్న యజ్ఞ విధానాన్నే మంత్రాలుగా చేసి యజ్ఞాల సమయం లో రాగయుక్తంగా, చందోబద్ధంగా పాడటం ప్రారంభించారు.

భారతీయ వేద దేవుడు (ఆధ్యాత్మిక ఆట తరువాత) : శివుడు, ఇతర పరివార దేవతలు
విదేశాల్లో వైదికం వైపు వున్నది : బైబిల్ పాత నిబంధన
ఏం చెప్పింది : ఇహలోక సుఖాలు, కోరికలు తీర్చుకోవటానికి.

## 2. తాత్విక మతం : దేవుడు ఒక్కడే

గ్రంథాలు : ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత
భారతీయ తాత్వికమత దేవుడు (ఆదిలో) : ఒక్కడే (బ్రహ్మ)
భారతీయ తాత్వికమత దేవుడు (ఆధ్యాత్మిక ఆట తరువాత) : విష్ణువు (ఒక్కడే)
విదేశాల్లో తాత్వికమతం వైపు వున్నది : బైబిల్ కొత్త నిబంధన

## భారతదేశంలో ఏం జరిగింది?

ఈ రెండు సిద్ధాంతాల మధ్య వైరుధ్యం.. వల్ల భారతదేశంలో ఏం జరిగింది? మళ్లీ ఈ రెండు ఎలా ఒకటయ్యాయో క్లుప్తంగా ఈ పుస్తకంలో తెలుసుకుందాం. ఇదే గ్రంథంలోని క్రైస్తవం.. ఇస్లాం మతాల పుస్తకాల్లో అక్కడ ఏం జరిగిందో కూడా తెలుసుకుందాం.

# వైదికం అంటే వేద మతం

వేదాలను శృతులు (వినబడినవి) అనీ, "విద్" అనే ధాతువుకు "తెలియుట" అన్న అర్థాన్నిబట్టి వేదాలు భగవంతుని ద్వారా "తెలుపబడినవి" అనీ విశ్వాసము. కనుకనే వేదాలను అపౌరుషేయములు అంటారు. వేదములను తెలిసికొన్న ఋషులను ద్రష్టలు అని అంటారు. ద్రష్ట అంటే దర్శించినవాడు అని అర్థం.
వేదాలను ఏసుకు పూర్వం 1700 నుండి ఏసుకు పూర్వం 1100 మధ్య ఆర్యులు, ఇండో-ఆర్యులు, ఇండో-యూరోపియనుల దర్శించారు.

## భారతీయ వేదాలు...

ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఐహిక సంపత్తిని సంపాదించి పెట్టేవి యజ్ఞాలు. యజ్ఞ "కర్మకాండ"కు ఉపయుక్తమయ్యే మంత్రాలు, స్తోత్రాలు, ఆవాహనలు వేదంలో ఉంటాయి. అవి నాలుగు
1. ఋగ్వేదం 2. యజుర్వేదం
3. సామవేదం 4. అథర్వణవేదం

## ఇంద్రుడు.. అగ్ని స్తుతితో... ఋగ్వేదం



ఋక్కులు అన్నింటిని ఋక్సంహిత (ఋగ్వేదము) అంటారు. ఇందులో వేద క్రియ మంత్రాలున్నాయి. దేవతలనూ, తమలోని వారిని పరస్పరంగా మరీ ఎక్కువగా పొగడటం (స్తుతించటం) వుంది.
- సోమరసాన్ని (మత్తుపానీయాన్ని) ఇంద్రుడికి... ఇతర దేవతలకు యజ్ఞం ద్వారా సమర్పించి తమ కోరికలు తీర్చమని ఋక్కులతో కోరటం.
- తమ శత్రువులను నాశనం చేయమని కోరటం. వారి పేరు చెప్పి... వారిని చంపేయాలని... వారిని నాశనం చేయమని కోరటం.
- అనార్యులను తరిమి కొట్టమని అగ్నిని ప్రార్థించటం
- నగరాలను నాశనం చేసిన దేవుడిగా ఇంద్రుడిని స్తుతించటం (విదేశాల్లోవైదిక మతాల్లోనూ ఇదే స్తుతి వుంది)
- గుర్రాన్ని, దున్నపోతును బలి ఇవ్వటం
- అశ్వమేధయాగం
- వర్షాలు పడాలంటే పర్జన్య పఠించటం
- ప్రథమ మండలంలోని అశ్వనిసూక్తంలో అశ్వనిదేవతలు చేసిన చికిత్సలు వర్ణించబడ్డాయి.
- జూదం ఆడకూడదని, జూదమాడిన వ్యక్తి వర్ణన వున్నాయి.

## ఉపనిషత్తు ఋషులను ఋగ్వేదంలో అవమానించటం

- ఉపనిషత్తు ఋషులు అగస్త్యున్ని, వశిష్టుడిని అవమానించటం
- యజ్ఞాలు చేయని వారిని ఇంద్రుడు నాశనం చేశాడు (1-84-8)
- యజ్ఞాలను ద్వేషించే క్రూరులను, శత్రువులను చంపేశాడు (1-133-2)
- అగ్నిని దేవుడిగా నమ్మని వారికి, యజ్ఞాల్లో దక్షిణ ఇవ్వని వారికి ధనం ఇవ్వకు (1-150-2)

## యజుర్వేదము

యజ్ అన్న మూల పదం నుంచి ఈ పేరు వచ్చింది. దీనికి బలి/నైవేద్యం అని అర్థం. తమ కోర్కెలు తీర్చుకోడానికి దేవతలకు బలియిచ్చే కార్యక్రమమే యజ్ఞం.
యజుర్వే దంలో తిరిగి క ృష్ణ యజుర్వేదమూ, శుక్ల యజుర్వేదమూ అని రెండు భాగాలు ఉన్నాయి.
యజస్సులు అన్నింటిని యజుస్సంహిత(యజుర్వేదము) అంటారు. యజుర్వేదసంహిత ఎక్కువగా వచనరూపంలో ఉంది. దీనిని అధ్వర్యులు, అనగా యజ్ఞాలు నిర్వహించేవారు ప్రధానంగా ఉపయోగిస్తారు.
ఋగ్వేద మంత్రాలకు అనుబంధంగా క్రియాభాగంగా ఇది ఉంటుంది.
మనుషుల కోరికలు తీర్చుకోవటానికి సంబంధించిన కామేష్టి యాగాలుండేదే యజుర్వేదం.
యజ్ఞసాధనాల వివరాలు,
సోమవినియోగం, హవిస్సుల సమర్పణ, పురుషమేధం, రాజసూయయాగ నిర్వహణ వుంది.

## యజుర్వేదంలో దేవుళ్లు :

మిత్ర, వరుణులకు కూడా ఈ వేదంలో స్థానం వుంది.

## సామవేదము

సామలన్నింటినీ సామసంహిత(సామవేదము) అంటారు. ఇందులో పురోహితులచే గానం చేయబడే భగవస్తుతి వుంటుంది. యజుర్వేదం లాగే యజ్ఞాలు చెయ్యటంలో బాగా ఉపకరిస్తుంది. సోమయాగంలో ఇందులోని మంత్రాలను ఉద్గాతలు గానం చేస్తారు.
- సంగీత శాస్త్రానికి సామవేదం ప్రారంభంగా పరిగణిస్తారు.
- ఋగ్వేదంలో చెప్పినవే. మధురంగా, శ్రావ్యంగా పాడుకోడానికి వీలుగా తిరిగి రాయబడ్డాయి.

## సామవేదంలో దేవుళ్లు :

అగ్ని, ఇంద్రుడు, పూష, అంగీరస, సవిత, వరుణుడు, అశ్వినులు, సూర్యుడు, ఆదిత్యుడు, విశ్వేదేవతలు, సోముడు, పహమానుడు, వాయువు.

## బ్రహ్మను అవమానించిన అధర్వణవేదం

అధర్వణ వేదానికి యజ్ఞాల్లో ప్రాముఖ్యత లేదు.
అయితే ఓ కీలక విషయం ఇందులో వుంది.
యజ్ఞం చెయ్యటానికి నలుగురు ఋత్వికులు కావాలి.
1. బ్రహ్మ
2. ఆధ్వర్యుడు
3.హోత
4. ఉద్గాత
ఇందులో హోత ఋగ్వేద పండితుడై ఉండాలి.
ఆధ్వర్యుడు యజుర్వేద పండితుడు.
ఉద్గాత సామవేద పండితుడు.
ఇక బ్రహ్మ అథర్వ వేదపండితుడై, మిగిలిన మూడు వేదాలు బాగా తెలిసి ఉంటాలి. మిగిలిన ముగ్గురు ఋత్విక్కులు చేసిన తప్పులు ఎక్కడిక్కడ దిద్దుకుంటూ, యజ్ఞానికి ఏ విధమైన అంతరాయం కలగకుండా చూడాలి.

### విశ్లేషణ :

ఉపనిషత్తుల్లో దేవుడు బ్రహ్మ.
బ్రహ్మ ఎవరో ఉపనిషత్తుల్లో తెలుసుకుందాం.
అలాంటి బ్రహ్మ...
వేద దేవతలను... ఇంద్రుడిని బలులతో, సోమరసంతో...
స్తుతులతో పూజిస్తుంటే అన్ని సవ్యంగా వుందా? లేదా? బ్రహ్మ చూడాలా?
వేదంలో ఆధ్యాత్మిక క్రీడ ఇలా బ్రహ్మను అనేక రకాలుగా అవమానించటం ద్వారా మొదలైంది.

**అథర్వణ వేదంలో ఏముంది?**

- శారీరక చికిత్సలు, రోగాల విముక్తి (సుఖ ప్రసవం, జ్వరం పోగొట్టడం వంటి) శూక్తాలు
- రాజ్యానికి, రాజధర్మానికి సంబంధించిన సూక్తాలు అంటే శత్రు నాశనం, యుద్ధంలో గెలుపు కోసం చేసే యాగాలు, యుద్ధవిద్యలు
- ఆడ, మగ వశీకరణాలు
- తంత్రాలు ఇతర విషయాలు.
- ఆరోజుల్లో సమాజ స్వరూపం తెలిపే సూక్తాలు

### బ్రాహ్మణము :

సంహితకు వివరణే బ్రాహ్మణము. సంహిత పూర్తిగా మంత్రభాగము. ఆ మంత్రాలతో యజ్ఞయాగాది క్రియలు ఎలా చెయ్యాలో వివరిస్తుంది బ్రాహ్మణము. యజ్ఞానికీ, యాగానికీ మధ్య గల తేడా ఏమిటి? లౌకిక ప్రయోజనాల కోసం చేసేది యాగము. అశ్వమేధము, రాజసూయము, వాజపేయము, పుత్రకామేష్టి మొదలైనవి. ఈ యాగఫలం యజమానికి చెందుతుంది.
యజ్ఞము అంటే సంహితలో చెప్పిన మంత్రాలన్నీ చదువుతూ, ఫలాపేక్ష లేకుండా, దేవతలకు, దేవుళ్లకు అగ్నిలో ఆహుతులు సమర్పించటం. యజ్ఞఫలం వేద దేవుళ్లకు.. లేదా దేశానికి చెందుతుంది. అంతేకాని యజ్ఞకర్తకు మాత్రం చెందదు. ఈ రకంగా యజ్ఞయాగాది క్రతువుల గురించి చెప్పేవి బ్రాహ్మణాలు.
వేదాలలో చెప్పిన మంత్రభాగాన్ని అర్థం చేసుకోవాలంటే వేదాంగాలు కావాలి. వేదాంగాలుగా...
1) శిక్ష, 2) వ్యాకరణము, 3) ఛందస్సు, 4) నిరుక్తము, 5) జ్యోతిష్యము, 6) కల్పము ఈ ఆరింటిని వేదాంగాలుగా నిర్ణయించారు.
ఇందులో 'శిక్ష' పదాల ఉచ్చారణను బోధిస్తుంది.
వ్యాకరణం సాధు-అసాధు స్వరూపాన్ని తెలియజేస్తుంది.
ఛందస్సు మంత్ర స్వరూపాన్ని నిర్ణయిస్తుంది.
నిరుక్త అర్థాన్ని తెలుపుతుంది.
జ్యోతిష్యం శుభాశుభ కాలాన్ని వివరిస్తుంది.
కల్పం ఆచరణ విధానాన్ని చెబుతుంది.

## వేదాలకు...ఉపనిషత్తుల మధ్య అరణ్యకాలు

వేదాల్లో... యజ్ఞాలు చేయని వారు నాశనం అయిపోతారని, ఇంద్రుడు, అగ్ని వారిని నాశనం చేశారని వుంది. అలాగే ఉపనిషత్తు ఋషులను అవమానించారు. అంతేకాదు.. ఏకంగా బ్రహ్మను యజ్ఞాలను చేసే బాధ్యతల్లో చూపించారు.
యజ్ఞ మంత్రాల్లో బ్రహ్మను యజ్ఞ పశువుగా కూడా రాశారు. ఇలా వేదాల్లో ఉపనిషత్తులను అవమానించే ధోరణి మొదలైంది.
ఉపనిషత్తులోనూ ఇదే తీరు.
రెండు సిద్ధాంతాల మధ్య రాజీ కుదిరాక... ఏర్పడిందే అరణ్యకాలు.
అరణ్యకాలు.. వేదాలకు... ఉపనిషత్తులకు మధ్య వారధిలా వుండేందుకు రూపొందించారు. అయితే అది వారధిలాగ కాకుండా.. ఓ అతుకులాగా వుంటుంది. ఉపనిషత్ చింతనతో జీవించేవారికి అరణ్యకాలు ఏ మాత్రం మిగుడు పడవు.
నాలుగు వేదాలకు ఉపనిషత్తులకు ముందు..
అరణ్యకాలున్నాయి. అవి:

| | |
|---|---|
| 1. ఐతరేయారణ్యకం | - ఋగ్వేదము |
| 2. కౌషీతకీ అరణ్యకం | - ఋగ్వేదము |
| 3. మైత్రాయణీ అరణ్యకం | - కృష్ణయజుర్వేదము |
| 4. తైత్తిరీయారణ్యకం | - కృష్ణయజుర్వేదము |
| 5. బృహదారణ్యకం | - శుక్లయజుర్వేదము |
| 6. తలవకార అరణ్యకం | - సామవేదము |

ఆ రోజుల్లో యజ్ఞాల సమయంలో కొందరు నరబలి ఇవ్వటం... గుర్రం వంటి జంతువులను బలి ఇవ్వటం చేసేవారు.

దేవుడు అంటే... మన లౌకికమైన కోరికలు తీర్చేందుకు మాత్రమే వున్నాడనే తలంపుతో వుండేవారు. ముక్తి గురించి గానీ, దేవుడిని నిజంగా చూడాలనే తత్వం గానీ ఏ మాత్రం వుండేది కాదు.

ఆయన్ను ఏదో రకంగా సంతృప్తి పరిచి తమ నిత్యజీవితంలో విజయం సాధించాలనే ఆలోచన వేలాది సంవత్సరాల క్రితం వుండేది.

ఉదాహరణకు యజ్ఞం చేయిస్తున్న రాజుకు ఏదైతే బాధ వుందో ఆ బాధను చందోబద్ధంగా మంత్ర రూపంలో యజ్ఞం గుండం వద్ద, అందుకు సంబంధించిన దేవతకు విన్నిస్తుందనే భావనతో

చదివేవారు. మొత్తం మీద మనకు వెలుపల మాత్రమే దేవుడు వుంటాడనే నమ్మకం వేదకాలంలో వుండేది.

### యజ్ఞ విధి తప్పనిసరి...సన్యాసం పట్ల వ్యతిరేకత....

వేద అధ్యయనం, వివాహం, బిడ్డలు, యజ్ఞవిధిలను వైదికం తన స్మృతులనే చట్టాలతో తప్పనిసరి చేసింది. వీటిని పూర్తి చేయకుండా సన్యాసం (తాత్వికుల ప్రేరణతో) తీసుకుంటే అధ్యాత్మిక అద: పాతాళంలోకి పోతారని వైదికం చెపుతుంది. జీవితంలో అన్నీ దశలు దాటి... వృద్ధాప్యంలో సన్యాసం తీసుకోవటానికి వైదికం అంగీకరిస్తుంది. బిడ్డలపైన ప్రేమ... దేవుడిపేరుతో బాల్యంలోనే సన్యాసంవైపుకు వెళ్లిపోవటం... తట్టుకోలేక పోవటం ఇందులో కన్పిస్తుంది. ఖురాన్ కూడా సన్యాసాన్ని అంగీకరించదు. క్రైస్తవం పాత నిబంధనలో సన్యాసం ప్రస్తావనే లేదు.

### అగ్ని ఎంతో విలువైంది...

వేలాది సంవత్సరాల క్రితం అగ్ని ఎంతో విలువైంది. నిప్పురవ్వను పుట్టించటానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చేది. అందుకే యజ్ఞాల్లో జంతువుల కొవ్వును కూడా వినియోగించేవారు. ఆఖరుకు చితికి నిప్పు పెట్టేందుకు ఎవరి ఇంట్లో అగ్గి పుట్టదు కాబట్టి... ఇంటి నుంచే నిప్పురవ్వలను మోసుకుపోయే 'చితిపెట్టే' సంప్రదాయం ఏర్పరచారు. ఇదే ఆ రోజుల్లో నిప్పుకు పడిన ఇబ్బందికి సాక్షి. ప్రకృతిలో మిగిలిన అన్నీ భూ ఆకర్షణతో కిందికి పయనిస్తుంటే అగ్నికీలలు పైకి పయనిస్తుండటం వంటి అనేక కారణాలు వేద యజ్ఞాల వెనుక వున్నాయి.

### బైబిల్‌లో పాత నిబంధనకు...కొత్త నిబంధన కలిపినట్టు..

### వేదంలో... "జ్ఞాన కాండ"గా ఉపనిషత్తులు...

వేదంలో ఉపనిషత్తులూ భాగంగా చెపుతారు. అయితే వేదం వేరు... ఉపనిషత్తు వేరు...
వేదం ఎలాగైతే ఉపనిషత్ ను కాస్త విమర్శించిందో..
అంతకంటే తీవ్రంగా ఉపనిషత్తులు వేదాన్ని తూర్పురపట్టింది.
ఇప్పుడు వేదాల్లో చివరన వున్నందున వేదాంతం అంటున్నారు. అది ఓ రాజీ మాత్రమే...
వేదాలు వేరు. ఉపనిషత్తులు వేరు. రెండూ రెండు వేరు వేరు మార్గాలు.ఏఏ ఉపనిషత్తులు వేదాన్ని ఎలా విమర్శించాయో "యజ్ఞాలు చేయటం కాదు.. మనిషి గుణాలను పెంచుకోవాలి" అనే అధ్యాయంలో తెలుసుకుందాం.వైదిక సిద్ధాంతానికి.. తాత్విక సిద్ధాంతానికి.. మధ్య ఆధ్యాత్మిక యుద్ధం.. ఆట భారతీయ గ్రంథాల్లోనే కాదు..
బైబిల్ లో కూడా వుంది. బైబిల్ పాత నిబందనను ధర్మశాస్త్రం అంటారు. ధర్మశాస్త్రాన్ని ఏసు తరువాత రూపొందించిన కొత్త నిబంధనలో తీవ్రంగా విమర్శించారు. ఆ వివరాలను బైబిల్ గురించి రాసిన పుస్తకంలో చదువుకుందాం. అయితే వేదంలో.. వేదాంత పేరుతో తాత్విక చింతన వున్నట్టే... బైబిల్‌లో పాత నిబంధన... కొత్త నిబంధన కలిసి ఒకే పుస్తకంగా వుండటం దైవలీలలో భాగమే.

“యజ్ఞాలు కాదు..  గుణాలను మెరుగుపరుచుకోవాలి”

# ఉపనిషత్తులు

*ఈ ప్రపంచం, మానవ సృష్టి ఎలా జరిగాయి?*
*వర్షాలు, రాత్రి - పగలు వచ్చేలా చేసింది ఎవరు?*
*సూర్యుడిని నిరంతరంగా వెలిగిస్తున్నది ఎవరు?*
*భూమిలోని మనుషులకు చంద్రుడిని బహుమతిగా ఇచ్చింది ఎవరు?*
*సముద్రపు నీటిని ఉప్పగా చేసింది ఎవరు?*
**దు:ఖానికి కారణం ఏమి?**
**మనిషి ఎక్కడ నుంచి వచ్చారు?**
**మరణం తరువాత కూడా జీవితం వుందా?  పునర్జన్మ వుందా? ముక్తి వుందా?**
**జనన మరణాల మధ్య జీవిత గమ్యం ఏమిటి?**
**ఎవరి ఆనతి వల్ల ఈ మనస్సు ఆలోచిస్తోంది?**
**ఎవరి వల్ల ఈ ప్రాణం ప్రేరణ పొందుతోంది?**
**ఎవరి ప్రేరణ వల్ల వాక్కు, చక్షువులు, శ్రవణేంద్రియం, ఇవన్నీ పని చేస్తున్నాయి?**
**జాగృదావస్థలో రాని కలలు... నిద్రలో ఎందుకు వస్తాయి?**
**కోరికలు తీర్చమని కోరటం కోసమేనా దేవుడు?**
**మనిషి ఎలా జీవించాలనేది దేవుడి ఆదేశం..!**
**ఈ భూమిపైకి ఎందుకు వచ్చాం?**
ఇలాంటి అనేక ప్రశ్నలతో తపస్సుల్లో కూర్చున్న వారికి అయిన జ్ఞానోదయంతో ఉదయించినవే ఉపనిషత్తులు.



## దేవుడు ఒక్కడే అని దర్శించి చెప్పిన ఉపనిషత్ ఋషులు

కోరికలు తీర్చుకోవటానికి ఇంద్రుడిని,  ప్రకృతిని దేవతలగా భావించి యజ్ఞాలు - యాగాలు చేస్తే ఉపయోగం లేదు. గుణాలను ఉన్నతీకరించుకుని, ఆత్మశుద్ధితో భగవసాక్షాత్కారం పొందటానికి, భగవంతుడి అనుగ్రహాన్ని పొందటాన్ని నేర్పేవి ఉపనిషత్తులు.

అనంత కోటి జీవరాశులకు కారణభూతుడవుతున్న దైవం కోసం అన్వేషణ చేశాయి.

సృష్టి ఎలా మొదలైంది అనే అన్వేషణ నుంచి మనిషిలో దేవుడు ఎక్కడ వున్నాడు. ఎలా వున్నాడు. ఇలా ఏకైక దైవానికి సంబంధించిన తీవ్రమైన అన్వేషణకు ఉపనిషత్ ఋషులు శ్రీకారం చుట్టారు. చివరకు దేవుడంటే ఎవరో దర్శించారు. ఉపనిషత్తు ఋషులు తాము దర్శించిన దేవుడు...ఎలా వుంటారో ఇలా చెప్పారు.

**భగవంతుని గురించి చాందోగ్యోపనిషత్తులో...**

సృష్టి.. స్థితి... లయ కారకుడు బ్రహ్మ (చాందోగ్యం 3-14)
మనోమయుడు
ప్రాణ శరీరుడు
మహాకాంతి స్వరూపుడు
సత్య సంకల్పుడు
మనిషి ఆత్మ వడ్లగింజ - పరమాత్మ అన్ని లోకాలకంటే పెద్దది
హృదయకమలంలో నివశించేది బ్రహ్మ
పాప రహితుడు
మరణం, దు:ఖం, ఆకలి, దప్పిక లేని వారు బ్రహ్మ

**భగవంతుడి గురించి ఈశావాస్య ఉపనిషత్తులో...**

దగ్గరవుంటారు.. దూరంలోనూ వుంటారు
అంతటా వుంటాడు.
అంతటి లోపలా వుంటాడు.
అంతటి వెలుపలా వుంటారు.
స్వయంభూ
సర్వవ్యాపి
అశరీరి
కళంకరహితుడు
ఉజ్వలుడు
పరిపూర్ణుడు
స్వచ్ఛమైన వారు
సర్వదర్శి
సర్వోత్తముడు

**భగవంతుడి గురించి తైత్తిరీయ ఉపనిషత్తులో...**

సర్వవాక్కులకు ప్రభువు
సర్వచక్షువులకు ప్రభువు
సర్వశ్రోతలకు ప్రభువు
సర్వ  విజ్ఞానానికి ప్రభువు
మరణం లేని పరబ్రహ్మ స్వరూపం

**భగవంతుడి గురించి బృహదారణ్యక ఉపనిషత్తులో...**

అప్రమేయం
నిత్యం
మాలిన్యరహితం
ఆకాశం కంటే సూక్ష్మం
సమస్తాన్ని శాశించేవాడు
భూతాధిపతి
భూతపాలకుడు
లోకం స్థిరంగా వుండటానికి ఆధారంగా వున్నవాడు
కర్మేంద్రియాలచే పట్టుబడేవాడు కాదు
నాశనం అయ్యేవారు కాదు
ఆసక్తుడు కాదు

బద్దుడు కాదు
పాప పుణ్యాలకు అతీతుడు
శాంతుడు

**భగవంతుడి గురించి ముండక ఉపనిషత్తులో...**
త్రికాలాతీతం
సర్వజ్ఞుడు
సమస్తానికి మూలం
సమస్తం లీనం అయ్యేది
అదృష్టం
అగ్రాహ్యం
అలక్షణం
అవినాశి
ఆంద్యంతరహితం
భూత భవిష్యత్ కాలానికి ప్రభువు
కనబడనిది
గ్రహింపబడనిది
వర్ణములు లేనిది
సర్వభూతాలకు కారణం
ఇలా ఉపనిషత్తులు

**భగవంతుడి గురించి కఠ ఉపనిషత్తు.**
చర్మచక్షువులకు అగోచరం
హృదయ కుహరంలో గుప్తం
అన్నిటికంటే గొప్పది
సమస్తప్రాణుల్లో నిగూఢం
ఆద్యంతరహితం
దోషరహితుడు



## ఎన్ని ఉపనిషత్తులు

**ఉపనిషత్తులు ఎన్ని? ఒక లెక్క ప్రకారం 223. అయితే, వాటిలో చాలా భాగం ఇటీవలి కాలంలో వెలువడినవి. ఆఖరికి అక్బర్ కాలంలో ఆయన ఆదేశానుసారం ఒక "అల్లోపనిషత్" కూడా వెలువడింది.**

**ముక్తికోపనిషత్తు అష్టోత్తర (108) ఉపనిషత్తు లను పేరు పేరునా పేర్కొంది. కాని అందులో అత్యధిక భాగం సగుణోపాసనకు, వివిధ దేవతా కంగా వినిర్మితమైనవే. అందుచేత అవి కూడా అర్వాచీనమైనవి, అప్రధానమైనవి, అసలైన ఉపనిషద్వాఙ్మయంగా పేర్కొనబడదగనవి.**

మరి ఏది సాధికారమైన, ప్రాచీనమైన, అసలు సిసలైన ఉపనిషద్వాణి? అంటే, ఆది శంకరా చార్యులు భాష్యం వ్రాయడానికి అర్హమైనవిగా ఎంచుకున్న పది ఉపనిషత్తులను అసలైనవిగా పండితులు పేర్కొంటారు. అవి..

1. ఐతరేయోనిషత్తు
2. కేనోపనిషత్తు
3. ఛాందోగ్యోపనిషత్తు
4. బృహదారణ్యకోపనిషత్తు
5. ఈశావాస్యోపనిషత్తు
6. తైత్తిరీయోపనిషత్తు
7. ప్రశ్నోపనిషత్తు
8. మాండుక్యోపనిషత్తు
9. ముండకోపనిషత్తు
10. కఠోపనిషత్తు

కొందరు కౌషీతకి, శ్వేతాశ్వతరం కూడా చేర్చి అసలైనవి ద్వాదశో పనిషత్తులని పేర్కొంటారు. నిజానికి ఈ రెండూ కూడా చాలా గొప్ప ఉపనిషత్తులే. ముఖ్యంగా శ్వేతాశ్వతరోపనిషత్తులో గొప్ప మంత్రాలున్నాయి. అలాగే మాయ అనే శబ్దం మొదటిసారిగా ఆ ఉపనిషత్తులోనే కనిపిస్తుంది. శంకరాచార్యులు భాష్య రాయటానికి అర్హమైనవిగా ఎంచుకున్న వాటిలో ఈ గ్రంథానికి అవసరమైన వాటిని తెలుసుకుందాం.

## ఉపనిషత్తు బోధ ఎప్పుడు జరిగింది?

ఉపనిషత్ అనే శబ్దం ఉప-ని-సద్ అనే పదాల కలయికతో ఏర్పడింది. అంటే సమీపంలో కూర్చోవడం. మూన్యాశ్రమ వాతావరణంలో గురు వు సమీపాన శిష్యులు కూర్చొని విధ్యాభ్యాసం చేయడం. ఆ విద్యాభ్యాసకాలంలో తయారైన వాఙ్మయమే ఉపనిషత్తులు. దీని నుంచే ఉపదేశం అనే సంప్రదాయం వచ్చింది.

ఉపనిషత్ చరిత్రను అధ్యయనం చేసిన వారు వాటిని వివిధ ఋషులు, వివిధ కాలాల్లో రాసినట్టు ఆయా ఉపనిషత్తులలో పేర్కొన్న రాజుల పేర్లను బట్టి, ఆయా రాజుల చరిత్ర కాలాన్ని బట్టి ఏసుకు పూర్వం వెయ్యి సంవత్సరాల క్రితం ఉపనిషత్‌కర్తలు, ఆత్మచింతనతో వాటిని దర్శించినట్టు చరిత్రకారులు నిర్ధారించారు. నిజానికి అంతకు ముందు నుంచే ఉపనిషత్తు చింతన భారతదేశంలో వుంది.

## వేదాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఉపనిషత్తులు

దీనికి ముందు అధ్యాయంలో ఉపనిషత్ ఋషులను, ఉపనిషత్ దైవమైన బ్రహ్మను... వేదంలో ఎలా అవమానించి రాశారో చదివాం. అంతకంటే ఎక్కువగా ఉపనిషత్తులు... వేదాన్ని... వేద దేవుళ్లను తీవ్రంగానే

అయితే అప్పటికే వున్న యజ్ఞాలు చేయించే వైదిక మతానికి ఉపనిషత్ మతానికి వైషమ్యాలు తీవ్రంగానే వున్నట్టు ఉపనిషత్తుల్లో వున్న అంశాలే తేటతెల్లం చేస్తున్నాయి.

## కత్తిని కాదు.. కలాన్ని తీసుకున్నారు?

**ఇతర దేశాల మత చరిత్రను చూస్తే ఈ రెండు ఆధ్యాత్మిక మార్గాలను అనుసరించే వారి మధ్య యుద్ధాలు జరిగాయి. తీవ్రమైన రక్తపాతం జరిగింది. తాము అనుసరించేదే సరైన దైవ మార్గం అని... ఒకరిపైన ఒకరు కత్తికట్టారు.**

**భారతదేశంలో కత్తిని కాకుండా.. కలాలను పట్టుకున్నారు. దాని వల్ల ఏం జరిగిందో.. ఉపనిషత్తుల్లో వేదాలపై వున్న విమర్శలు.. ఆ తరువాత ఇతిహాసాలు, పురణాల్లో ఏం జరిగిందో ఇదే పుస్తకంలో తెలుసుకుందాం.**

ఏఏ ఉపనిషత్తులు వేదాన్ని వ్యతిరేకిస్తూ ఏం చెప్పాయో ఇప్పుడు చూద్దాం.

## వేద దేవుళ్లు.. బ్రహ్మకు అవయవాలు
## - ఐతరేయ ఉపనిషత్తు

విశ్వసృష్టికి సంబంధించిన భావాలను దర్శించింది మహీదాస ఐతరేయుడు. అందుకే ఈయన పేరుతో ఐతిరేయ ఉపనిషత్తు ఏర్పడింది.

"ఆదిలో ఇదంతా ఆత్మ మాత్రమే. అది తప్ప ఇంకేమీ లేదు. అప్పుడు అది లోకాలను సృజించాలనుకున్నది (ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్, నాన్యత్ కించనమిషత్, స ఈక్షత లోకాన్ను సృజాఇతి) అని ఈ ఉపనిషత్తు సృష్టి క్రమాన్ని వివరిస్తుంది.

ప్రథమంలో ఆత్మ ఒక్కటే జీవాన్ని కలిగి వుండేది. అప్పట్లో ఈ సమస్త విశ్వమూ నిర్జీవంగా వుండేది. ఆ ఆత్మలోకాలను సృష్టించాలనుకుంది. నీటినీ, కిరణాలనూ, సృష్టించింది. నీటి నుంచి పురుషుణ్ణి (జీవుణ్ణి) సృష్టించింది. క్రమంగా, అతడికి ముఖాన్ని, వాణినీ, కండ్లనూ - పంచేంద్రియాలనూ ఏర్పరచింది.

అతడే అనాది పురుషుడు అతడే మహాబ్రహ్మ స్వరూపుడు." అతడి అవయవాల నుంచి విశ్వపదార్థాలు పుట్టుకొచ్చినట్టు ఐతరేయ ఉపనిషత్కారుడు దర్శించాడు

"అతడి ముక్కుల్లోంచి గాలి, కళ్ళలోంచి సూర్యుడు, చెవుల్లోంచి దిశలు" పుట్టుకొచ్చినట్లు చెప్పాడు. ఆ అనంత స్వరూపుడైన అనాది పురుషుడి మనస్సు లోంచి చంద్రుడు పుట్టినట్టు చెప్పాడు.

అంటే విశ్వంలో కనిపిస్తున్న వివిధ పదార్థాలకూ కనిపించని ఒకానొక పురుషుడి కారణమని చెప్తున్నాడు.

**విశ్లేషణ :**

ఈ ఉపనిషత్ కారుడు అప్పటికే వైదికులు పేర్కొంటున్న రకరకాల దేవుళ్లను కాదని, ఒకే ఒక దేవుడని చెప్పారు. అంతేకాదు... వేదాల్లో కీలకమైన నీరు(వరుణుడు), గాలి(వాయువు), సూర్యుడు, చంద్రుడు వీరందరూ వేరు వేరు దేవుళ్లు కాదు. పరమాత్మ అవయవాల నుంచి ఇవ్వన్నీ పుట్టుకొచ్చాయి అని చెప్పారు. ఇది వేదాన్ని తిట్టినట్టు కాదు. అయితే వైదికులు ఉపనిషత్తు ఋషులు కావాలనే చెపుతున్నారని భావించారు.

## ఇంద్రుడిని ఓ మెట్టుదింపిన కేనోపనిషత్తు

కేనోపనిషత్తు బోధించేసమయంలో యజ్ఞ దేవుడు ఇంద్రుడు. ఆయనకు భయపడి రాజులు నానా చెత్తపనులు చేస్తుండేవారు. ఇంద్రుడే సర్వం అని ఆయన దయలేక పోతే ఇంతే సంగతులని భయపడిపోతుండే వారు. ఈ పరిస్థితిలో ఈ ఉపనిషత్కారుడు ఏం చెప్పారంటే "అగ్ని, వాయువు, ఇంద్రుడు మనలోని ఆత్మను ఏమీ చేయలేరు. నిజానికి ఆత్మ దయవల్లే ఇంద్రుడికి కూడా విజయం కలుగుతుంది." అంటాడు.

## గడ్డిపోచను ఏమీ చేయలేని
## వేద దేవుడైన ఇంద్రపరివారం

ఇందుకు ఓ కథను కూడా చెపుతాడు. మనలోని ఆత్మస్వరూపుడైన బ్రహ్మ రాక్షసులపైన విజయం సాధిస్తుంది. అయితే ఇంద్రుడు, అగ్ని, వాయువు వంటి వారు బ్రహ్మ విజయం సాధిం చింది తమ వల్లే అని భావిస్తారు. దీంతో ఆత్మ స్వరూపుడైన బ్రహ్మ తన శక్తితో గడ్డిపోచను వుంచి అగ్నిని కాల్చమంటాడు. అగ్నివల్ల ఏమీ కాదు. వాయు దేవుడు కూడా ఆత్మస్వరూడైన బ్రహ్మ వుంచిన గడ్డిపోచని ఎగరగొట్టలేక పోతాడు. దీంతో ఆత్మ స్వరూపుడైన బ్రహ్మ శక్తి ఏమిటో దేవతలకు తెలిసివస్తుంది.

(కేనోపనిషత్తు 3: 4-10)

- భక్తులకు అండగా వుండటంలో భగవంతుడి విజయాన్ని అగ్ని, వాయువు, ఇంద్రుడు తమ విజయంగా భావిస్తున్నాయి.(కేన 4:1)

- అగ్ని, వాయువు, ఇంద్రుడు భగవంతుని ప్రపథమంగా తెలుసుకున్నవారు (కేన 4:2,3)

- మెరుపులు మెరిసేది ఆయన వల్లే... రెప్పలు ఆర్పటం బ్రహ్మ వల్లే (4:4)

**విశ్లేషణ:** అంటే అగ్ని, వాయువు, ఇంద్రుడు దేవుళ్లు కారు. వర్షాలు వరుణుడు వల్ల వల్ల కాదు. పరబ్రహ్మ వల్లే. బ్రహ్మ ఓ గడ్డిపోచను నిలబెడితే వేద దేవుళ్లు ఏమీ చేయలేరు.

ఆధ్యాత్మిక ఆట. ఆధ్యాత్మిక రాజకీయంలో భాగంగా ఇలా రాశారు. ఉపనిషత్ దేవుడు బ్రహ్మను వేదాల్లో అవమానించినందుకు ప్రతిగా.. ఉపనిషత్ ఋషులు తమ శిష్యులకు వేద దేవుళ్ల గురించి ఇలా బోధించారు.

## బ్రహ్మ విద్య నేర్చుకునేందుకు
## 101 సంవత్సరాలు ఇంద్రుడి తపస్సు
## - ఛాందోగ్యోపనిషత్తు

వేదాల్లో దేవుడు ఇంద్రుడు... స్వర్గాధిపతి. యుద్ధాల్లో విజయాలను ప్రసాదించే దేవుడు. ఆయన చేతిలో వజ్రాయుధం వుంటుందని నమ్మినకాలం. పుణ్యాలు చేసిన వారు ఇంద్రలోకానికి పోతారని నమ్మినకాలం. ఎవరైనా తపస్సు చేస్తే వారిపైన ఇంద్రుడు రకరకాలైన చర్యలు తీసుకుంటాడని నమ్మినకాలం.

ఈ పరిస్థితిలో ఈ ఛాందోగ్యోపనిషత్కారుడు ఇంద్రుడి నుంచి ఏకంగా స్వర్గాన్నే లాక్కుని బ్రహ్మ విద్య నేర్పించేందుకు ఇంద్రుడిని 101 సంవత్సరాల పాటు తిప్పించుకున్నాడు.

12 సంవత్సరాలు వేద విద్యను అభ్యసించినా... బ్రహ్మోపదేశం లేక పోతే.. అది "వాచారంభణం" మాత్రమే. (చాందోగ్యం 6:1,2)

చతుర్వేదాలు భౌతికం మాత్రమే (చాందోగ్యం 7:1)

## బ్రహ్మ సమక్షంలో వేదదేవుడైన ఇంద్రుడి తపస్సు

విరోచనడు అనే రాక్షసుడితో కలిసి వేద దేవుడైన ఇంద్రుడు.. బ్రహ్మ సమక్షంలో 32 సంవత్సరాలు బ్రహ్మచర్య తపస్సు చేసి పాపరహితం, జరామరణ రాహిత్యం, దు:ఖ రాహిత్యం ఇచ్చే

బ్రహ్మ తత్వాన్ని తెలుసుకునేందుకు వచ్చానని బ్రహ్మకు విన్నవిస్తారు. నీలో, అద్దంలో ఎవరు కన్పిస్తున్నారని వేద దేవుడైన ఇంద్రుడిని... బ్రహ్మ అడుగుతారు. అందుకు ఇంద్రుడు నాలో వున్నది "బ్రహ్మ" అంటారు. వేద దేవుడైన ఇంద్రుడిని గుండు కొట్టుకుని, ఆ తరువాత మళ్లీ ఓ సారి తన ప్రతిభింబాన్ని చూసుకోమని చెపుతారు. అప్పుడు ఎవరు కన్పిస్తున్నారు అని వేద దేవుడైన ఇంద్రుడిని అడిగితే 'నేను ఎలా గుండు కొట్టుకున్న అలంకారంలో వున్నానో అలాగే కన్పిస్తున్నాను' అంటారు.

ఇలా చెప్పి వెళిపోతుంటే బ్రహ్మ విద్య పూర్తిగా నేర్చుకోని వారు రాక్షసులైనా, దేవతలైనా నశించిపోతారు అని బ్రహ్మ భావిస్తారు.

అంతే వెంటనే అద్దంలో తాను ఆత్మను చూడలేదు కాబట్టి తనకు బ్రహ్మ విద్యనేర్పమని **వేద దేవుడైన** ఇంద్రుడు అడిగితే... మరో 32 సంవత్సరాలు బ్రహ్మచర్య తపస్సు చేయమని బ్రహ్మ... వేద దేవుడైన ఇంద్రుడిని ఆదేశిస్తారు.

వేద దేవుడైన ఇంద్రుడు అలాగే చేస్తారు.స్వప్నావస్తలోని ఆత్మతత్వాన్ని ఇంద్రుడు తెలుసుకుంటారు. వెళ్లిపోతారు.

అయితే సగం దారికి వెళ్లిన తరువాత స్వప్నంలోని ఆత్మకు... శరీరంతో వున్న చర్య... ప్రతిచర్యలపై సందేహం వస్తుంది. దీంతో మళ్లీ బ్రహ్మ వద్దకు ఇంద్రుడు వస్తారు. సందేహం అడుగుతారు. మళ్లీ మరో 32 సంవత్సరాలు తన సమక్షంలోనే వేద దేవుడైన ఇంద్రుడిని, ఉపనిషత్ దేవుడైన బ్రహ్మ తపస్సు చేయమంటారు. ఇంద్రుడు అలాగే చేస్తారు. అప్పుడు.. కాస్త చెపుతారు. ఇంద్రుడు వెళ్లిపోతుంటే సుషుప్త్యాత్మపై ఇంద్రుడికి సందేహం వస్తుంది. మళ్లీ బ్రహ్మవద్దకు వస్తే ఈసారి 5 సంవత్సరాలు తపస్సు చేయమంటారు. ఇంద్రుడు అలాగే తపస్సు చేస్తారు. అప్పుడు సుషుప్త్యాత్మ గురించి తెలుసుకుంటారు. ఇలా మొత్తం 101 సంవత్సరాలు వేద దేవుడైన ఇంద్రుడు... ఉపనిషత్తుల్లోని దేవుడైన బ్రహ్మ సమక్షంలో తపస్సు చేసి బ్రహ్మ విద్యను నేర్చుకున్నారు. అని చాందోగ్యం 8:7, 8:8, 8:9, 8:10, 8:11లో వున్నాయి.

## బ్రహ్మ వద్ద ఇంద్రుడు తపస్సు చేయటం నిజమా?

**విశ్లేషణ** : బ్రహ్మ వద్ద ఇంద్రుడు తపస్సు చేయటం అబద్దం. వేదాల్లో ఇంద్రుడికి చేసే యజ్ఞాలు సంక్రమంగా జరుగుతున్నాయో లేదో పర్యవేక్షించే బాధ్యత బ్రహ్మకు ఇచ్చినట్టు రాసి ఎలా వేదాల్లో అబద్దాలతో బ్రహ్మను అవమానించారో... అలాగే చాందోగ్యంలో కూడా వేద దేవుడు ఇంద్రుడిని అవమానించారు.

ఆధ్యాత్మిక ఆట. రెండు సిద్ధాంతాల మధ్య పోరుతో పరస్పర దూషణలు చేసుకున్నారు. ఒక వర్గం దేవుడిని.. ఇంకో వర్గం వారు కించపరిచారు. ఇదంతా నిజాలు కాదు. ఆధ్యాత్మిక ఆట ముగిసి, సత్యంవైపు అడుగులు వేయాలంటే ఇందతా తెలుసుకోవాలి. ఉన్నది ఒకటే దేవుడు... ఇదంతా అసాధ్యం.

## మనలోపలా మరో విశ్వం

ఉపనిషత్తుల్లో ఇంద్రుడిని కించపరచటమే మాత్రమే కాదు. ఆ ఋషులు దర్శించిన మంచి విషయాలు, ఇప్పుడే సైంటిస్టులు తెలుకుంటున్నవి వేలాది సంవత్సరాల క్రితం ఉపనిషత్ ఋషులు దర్శించారు. అవి కూడా ఈ ఉపనిషత్తులో వున్నాయి. ముఖ్యంగా... శరీరాన్ని బ్రహ్మపురానికి పోల్చాడు. హృదయాన్ని కమలంతో పోల్చాడు. కమలం లోపల ఓ గృహం ఉంటుంది. ఆ గృహం లో క్షుద్రమైన ఆకాశం ఉంది. ఆ ఆకాశానికి కూడా అవతల ఏదైతే ఉన్నదో దాన్ని సంభావిం చమంటున్నాడు, మరి ఇలాకూడా అంటున్నాడు. 'బాహ్యంగా మనకు కనిపిస్తున్న ఆకాశం కంటే కూడా ఈ శరీరంలో ఉన్న ఆకాశం చాలా పెద్దది. నక్షత్ర లోకమూ భూమి కలిసి ఈ శరీరం లోపలే ఉన్నాయి. ఈ అగ్ని ఈ వాయువు, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఇవన్నీ ఈ శరీరంలో ఉన్నాయి ఇవే కాక భౌతిక ప్రపంచంలో లేనివి కూడా ఈ శరీరంలో ఉన్నాయి!' అన్నారు.

## శరీర అధ్యయనంతో ఆత్మాన్వేషణ

### బృహదారణ్యకోపనిషత్తు

చాందోగ్యోపనిషత్‌లాగానే ఇది కూడా పెద్ద ఉపనిషత్. ఈ ఉపనిషత్తులో కూడా వేద దేవుడిపైన, వేద ఋత్వికులపైన వ్యంగ్యాస్త్రాలు సందించారు.

మధు విద్య(బ్రహ్మవిద్య) నేర్పితే తలతీసేస్తానని ఇంద్రుడు చెప్పాడని అధర్వణుడికి భయం. అశ్వినీదేవతు(వేద వైద్యదేవతలు) గుర్రం తల పెట్టి మధు విద్య నేర్చుకుంటాం. ఒకవేళ ఈ లోపు ఇంద్రుడు వచ్చి తలతీసేస్తే... ఆ తరువాత నీ తల నీకు మళ్లీ పెట్టాస్తాం అని అధర్వణుడి మిత్రుడు దదజ్‌తో చెపుతారు. (బృహద 4-4-16)

బ్రహ్మ విద్య నేర్చుకుంటే వారిని పూజించరని ఇంద్రాది దేవతలకు అప్రియంగా వుంది. బ్రహ్మవిద్య నేర్చుకోవటం వారు ఇష్టపడటం లేదు. (బృహద 4-3-10)

ఇంద్రలోకం... ప్రజాపతి... బ్రహ్మలోకాలకంటే దిగువ వుంటుంది.(బృహద 5-6-1)

భూమి, నీరు, అగ్ని, అంతరిక్షం, వాయువు, ద్యూలకం, సూర్యుడు, దిక్కులు, చంద్రుడు, నక్షత్రాలు, తమస్సు, తేజస్సు, సకలభూతాలు దేనిని ఇవ్వన్నీ తెలుసుకోలేవో ఏది వీటిని వ్యాపించి వున్నదో అవే అంతర్యామి స్వరూపమైన ఆత్మ.

(బృహద 5-7-3 నుంచి12)

**విశ్లేషణ :** వేదాల్లో దేవుళైన నీరు (వరుణుడు), అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు వీటన్నిటినీ వ్యాపించి వున్నదే ఆ పరమాత్మ. ఇది వేద విమర్శకాదు. అయితే వైదికులు ఇదంతా కావాలనే ఉపనిషత్ ఋషులు చెపుతున్నారని భావించటం వల్ల సమస్యలొచ్చాయి.

అక్షర పరబ్రహ్మను తెలుసుకోకుండా హోమం, యాగం, తపస్సులను అనేక సంవత్సరాలు చేస్తున్నారో అదంతా వృధా. అక్షర పరబ్రహ్మను తెలుసుకోని వారు జన మరణ చక్రంలో చిక్కుకుంటారు. తెలుసుకుని మరణించిన వారు అక్షర పరబ్రహ్మ అవుతున్నఆరు. (బృహద 5-8-10)

వేద విద్యను (అవిద్య) ఉపాసించువారు అంధకార బంధురమైన తమస్సును, సంసారాన్ని పొందుతున్నారు. వేదంలో ఆసక్తిగలవారు తమకు వున్న పూర్వ జ్ఞానం కంటే మిక్కిలి అధికమైన అజ్ఞానమును పొందుతున్నారు. (బృహద 6-4-10)

విజ్ఞానియైన బ్రహ్మవిధుడు ఆత్మతత్వాన్ని తెలుసుకుని తన్నిష్టావంతుడు కావాలి. అనాత్మ విషయాలు అభ్యసించకూడదు. అలాంటివి ఎన్ని నేర్చుకున్నా వృధా అవటమే కాదు శ్రమను

కలిగిస్తాయి. (బృహద 6-4-21)

అగ్నిహోత్రాన్ని కర్మలచేత **దూమదేవతను** పొందుతున్నారు. జ్ఞాన కర్మ మార్గాలు తెలియనివారు కీటకాలుగా, పురుగులుగా, దోమలుగా పుట్టుచున్నారు. (బృహద 8-2-16)

పంచాగ్ని విద్య పేరుతో అయిదు రకాలైన అగ్ని విద్యల ప్రస్తావన చాందోగ్యంలోనూ, బృహదారణ్యకంలోనూ వుంది. పర్జన్యాగ్ని, లోకాగ్ని, పురుషుడి అగ్ని, స్త్రీయే అగ్ని, మరణాహుతి అగ్ని ఇవే పంచాగ్నులు. ఇలా "పంచాగ్ని విద్య"ను చెప్పటం అంటే... వేద యజ్ఞాన్ని కించపరచటమే.

## ప్రకృతిని ఉపాసిస్తే... గాఢాంధకారంలోకి...

## ఈశావాస్యోపనిషత్తు

ఉపనిషత్తుల్లో ఆధ్యాత్మిక చింతనను చక్కగా... క్లుప్తంగా చెప్పిన ఉపనిషత్తు ఇది. అయితే ఇందులో కూడా వైదికమత వ్యతిరేకత కన్పిస్తోంది.

యజ్ఞకర్మలతో ఆరాధించే వారు గాడాంధకారంలో ప్రవేశిస్తారు. (ఈశావాస్య 9)

ప్రకృతిని ఉపాసించేవారు గాఢాంధకారంలో ప్రవేశిస్తారు. (ఈశావాస్య 12)

**విశ్లేషణ** : నేరుగా వేదంపై దాడి ప్రారంభమైంది ఈ ఉపనిషత్తులోనే. దైవానికి సంబంధించిన సత్యం చెపుతూనే... తమ వద్దకు వచ్చే శిష్యులకు వైదికం సరైన మార్గం కాదని చెప్పి.. ఆత్మ విద్య నేర్పేయత్నం ఇలా చేశారు.

## బ్రహ్మోపాసనతోనే... ఇంద్రుడికి జ్ఞానైశ్వర్యం...

## తైత్తిరీయ ఉపనిషత్తు

మిగిలిన ఉపనిషత్తుల కంటే ఈ ఉపనిషత్ చాలా గమ్మత్తుగా వుంటుంది. ఈ ఉపనిషత్ కారుడు ఆత్మతత్వాన్ని అంగీకరిస్తూనే, వేదాన్ని కూడా అంగీకరిస్తాడు. అయితే ఒకే వల్లితో చెప్పదలచుకున్నదంతా చెప్పేశాడు.

**విజ్ఞానాన్ని ఇంద్రాది దేవతలు బ్రహ్మస్వరూపంగా ధ్యానిస్తున్నారు. బ్రహ్మను ఉపాసన చేయటం వల్లనే ఇంద్రాది దేవతలు జ్ఞానైశ్వర్యం గలవారు అవుతున్నారు.** (తైత్తిరీయ 2-5)

## సృష్టిని.. శరీరాన్ని ప్రకాశింపజేస్తున్నది...

## అగ్ని.. ఇంద్రుడు... వాయువు... కాదు... ఆ పరమాత్మే

## ప్రశ్నోపనిషత్తు

పరబ్రహ్మతత్వం గురించి తెలుసుకోవాలనే కుతూహలంతో ఆరుగురు జిజ్ఞాసువులు పిప్పిలాదుడనే మహర్షి వద్దకు వెళ్లారు. తమకు కొన్ని సందేహాలున్నాయని, వాటిని తీర్చమని అడి గారు. "మీరొక ఏడాది పాటు తపస్సు, బ్రహ్మచర్యం, శ్రద్ధ అవలంబించి రండి. అప్పుడు మీరు అవగా హనకు తగిన అధికారం పొంది వుంటారు" అన్నాడు పిప్పిలాదుడు. వారు అలాగే ఒక సంవత్సరం నిష్ఠతో గడిపి తిరిగి ఆయనను ప్రశ్నలు అడిగారు. వారు అడిగిన ప్రశ్నలకు యథోచితంగా సమాధానాలు చెప్పి వారి సందేహ నివృత్తి చేశాడు. వారు అతడిని అర్చించి, "మమ్మల్ని అవిద్య అవతలి తీరానికి చేర్చావు. తండ్రీ! నీకు మా నమస్సులు" అని సెలవు తీసుకున్నారు.

ఆ ప్రశ్నలూ - సమాధానాలే ఇందులో వున్నాయి.

"భగవాన్! ప్రజలను ఎందరు దేవతలు భరిస్తూన్నారు? ఏ దేవుడు ప్రకటిస్తూన్నాడు? వారిలో సర్వశ్రేష్టుడు ఎవడు?"

పై ప్రశ్నకు పిప్పిలాదుడిలా సమాధానం ఇస్తూన్నాడు.

"ప్రజలను భరిస్తూన్న దేవుళ్ళు చాలామంది వున్నారు. ఈ ఆకాశం ఒక దేవుడు వాయువు, అగ్ని, జలం, పృథ్వి, వాక్కు, మనస్సు, కళ్ళు, చెవులు - ఇవన్నీ శరీరాన్ని ప్రకాశింపజేసి, తామే దాన్ని భరిస్తున్నామని విర్రవీగాయి.- అప్పుడు అన్నిటిలోకి శ్రేష్ఠమైన ప్రాణం "మీరు పొర బడుతున్నారు. నేనే నన్ను అయిదు భాగాలుగా (ప్రాణోదాన వ్యానోపాన సమానాలు) విభజిం చుకుని ఈ శరీరాన్ని భరిస్తున్నాను" అన్నది. కాని, అవి దాని మాటలు వినలేదు. అప్పుడు ప్రాణం కోపగించి పైకి వెళ్ళిపోయింది. ప్రాణదేవుడు వెళ్ళడంతో మిగిలిన ఇంద్రియా లన్నీ శిథిలమ య్యాయి. అతడు వుంటే అన్ని ఇంద్రియాలూ సవ్యమైన స్థితిలో వుంటాయి ఎలాగంటే రాణీ ఈగ ఎగిరిపోగానే మిగిలిన తేనెటీగలన్నీ ఎగిరి పోతాయి. రాణి ఈగ వుంటే - మిగిలిన ఈగలన్నీ వుంటాయి! అప్పుడు ఇంద్రియాలన్నీ అగ్నివి! సూర్యుడివి! పర్జన్యుడివి! ఇంద్రుడివి నువ్వే! వాయువు, పృథ్వి, రయా- అన్నీ నువ్వే! <u>సత్తు - అసత్తు - అమృ తమూ నువ్వే! శరీరంలో ,వచనంలో, కర్మలో, మనస్సులో వ్యాపించివున్న ఓ ప్రాణమా శాంతించు! శరీరం నుంచి వెళ్ళిపోకు! అని తమ తప్పిదం తెలుసుకుని, ప్రాణాన్ని స్తుతించాయి.</u>'

పైన చెప్పినట్టు పిప్పలాదుడు ప్రాణం - జీవం (ఆత్మ) సర్వ శ్రేష్టమైంది అనటం ద్వారా పరబ్రహ్మ గొప్పతనాన్ని చెప్పారు.

## ఆధ్యాత్మిక ఆట. రాజకీయం లేని ఉపనిషత్తు

## మాండుక్యోపనిషత్తు

మండూక మహర్షి ప్రోక్తమైనందున దీనికి మాండుక్యోపనిషత్తు అని పేరు వచ్చిందని ప్రతీతి. ఇది అన్నింటిలోకి చిన్న ఉపనిషత్తు. ఇందులో పన్నెండు మంత్రాలు వున్నాయి.

తాను చెప్పదలచుకున్నది మాత్రమే చెప్పిన ఉపనిషత్తు ఇది. ఇందులో వేదాలను సమర్ధించటం గానీ, విమర్శింటం గానీ లేదు. ఇలాగే అన్ని ఉపనిషత్తులు వుండి వుంటే ఇన్ని రకాలైన ఆధ్యాత్మిక గందరగోళాలు ఏర్పడి వుండేవి కావు.

అ, ఉ, మకారాలు ఒక దానిలో ఒకటి కలిసిపోవడం వల్ల ఓంకారం ఏర్పడింది. ఆకారం జాగ్రదవస్థకు, ఉకారం స్వప్నావస్థకు, మకారం సుషుప్త్యవస్థకు శబ్ద రూప ప్రతీకలు. ఈ మూడింటికీ అతీతమైన తురీయావస్థకు ప్రతీక "శబ్దరహితమైన" ఓంకారం. తురీయస్థితికి చేరుకోవటమనే లక్ష్యాన్ని నిర్దేశించిన ఉపనిషత్తు ఇది.

## వేదజ్ఞానం అధమం ముండకోపనిషత్తు

సృష్టి ఎలా జరిగింది అనే అంశంలో ఆధునిక పాశ్చాత్య శాస్త్రవేత్తల ఆలోచనా ధోరణిలోనే ఏసుకు పూర్వం వందలాది సంవత్సరాల క్రితమే ఉపనిషత్ ఋషులు సృష్టి మొత్తం ఒక పరమాత్మ నుంచి ఉద్భవించింది అని చెప్పారు. ఆ విషయాలు ఈ ముండకోపనిషత్తులో వుంది. ఇందులో జగత్తు సృష్టిని వర్ణించే శ్లోకాలు ఇలా వున్నాయి :

***యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులింగా***
*సహస్రశః ప్రభవన్తే సరూపాః*
***తథాక్షరా ద్వివిధా స్సోమ్యభావాః***
*ప్రజాయన్తే తత్రచైవాపియన్తి (2-1-1)*

***<u>బాగా ప్రజ్వలిస్తున్న అగ్ని నుంచి దాని మాదిరివే అయిన విస్ఫులింగాలు వేలాదిగా ఎలా ప్రభవి స్తున్నాయో, అలాగే అక్షరమైన పరమాత్మ నుంచి వివిధ జీవులు పుడుతున్నాయి. తిరిగి ఆయనలో లీనమవుతున్నాయి.</u>***

***"బిగ్‌బ్యాంగ్" సమయంలో ఏ అజ్ఞాత కారణం వల్లనో ప్రేలిపోయిన విశ్వ బిందువు నుంచి అణుభాగాలు, అణువులు వాటి నుంచి విశ్వానికి మూలమైన ఎలిమెంట్స్, నక్షత్రాలు, గ్యాలక్సీలు, ఇవన్నీ ఏర్పడి విశ్వం సమస్తం విస్తరిస్తున్నదని, ఆధునిక శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. దీన్ని విశ్వ విస్తరణ - థియరీ ఆఫ్ యూనివర్సల్ ఎక్స్‌పాన్షన్ - అంటారు. కొన్ని వందల కోట్ల సంవత్సరాల తర్వాత గ్యాలక్సీలు, నక్షత్రాలు, మొత్తం విశ్వ పదార్థం అంతా గురుత్వాకర్షణ కారణంగా తిరిగి ఒకచోటికి విశ్వబిందువు (బ్లాక్‌హోల్)లో విలీన మవుతుందట.***

యథోర్ణ నాభిః సృజతే గృహ్ణతేచ
యథా పృథి వ్యామోషధయః సంభవన్తి
యథా సతః పురుషాత్ కేశ లోమాని
తథాక్షరాత్ సంభవతీహ విశ్వమ్ (1-1-7)

***<u>సాలె పురుగు తన శరీరంనుంచే సన్నని దారాలను ఎలా సృజిస్తోందో, వాటిని ఎలా తిరిగి లోనికి లాగుకొంటోందో, ఈ పృథ్వి మీద ఓషధులు ఎలా ఉద్భవిస్తున్నాయో, వ్యక్తి శరీరం మీద రోమాలు ఎలా పుడుతున్నాయో అలాగే పరమాత్మ నుంచి ఈ నిఖిల విశ్వం ఉద్భవిస్తున్నది.</u>***

*ఊహకు కూడా అందనంతగా, అనంతంగా విస్తరించివున్న ఈ సమస్త విశ్వం ఒకానొక కాలంలో - నిజానికి కాలంగాని, స్థలంగాని ఇంకా ఏర్పడనప్పుడు ఒక బ్లాక్ హోల్ రూపంలో వుండేదని, అది విస్ఫోటం చెందగా - అంటే పేలి పోగా - ఆ విస్ఫోట శకలాలు పదార్థంగా ఘనీ భవించగా, ఈ సమస్త విశ్వంలోని సమస్తమూ కుంచించుకుపోయి బ్లాక్ హోల్‌గా పరిసమాప్తం అవుతుందట. అంటే పై మంత్రంలోని సాలెపురుగు లాంటి దన్నమాట ఆధునిక శాస్త్రవేత్తల బ్లాక్ హోల్ దీన్నే బిగ్ బ్యాంగ్ థియరీ అంటారు.*

జాగ్రదవస్థ, స్వప్నవస్థ, సుషుప్త్యవస్థ, తురియం ఈ నాలుగు అవస్థల గురించి మాండుక్కోపనిషత్తు ఓంకారంతో అనుసంధానిచ్చి చెపితే.. ముండకోపనిషత్తు మరింత శాస్త్రీయంగా ఈ నాలుగు అవస్థల గురించి చెప్పింది.

## వాయువును, అగ్నినీ, జలాన్ని ఈ సమస్త విశ్వాన్ని రచించింది అతడే...

సృష్టి: "దివ్యుడు, నిరాకారుడు, జననమరణ రహితుడు - ఐన పురుషుడు ఒకడున్నాడు. అతడు ప్రకృతికి దూరంగా ఎక్కడో వున్నాడు. అతడే ప్రాణాన్నీ, మనసునూ, ఇంద్రియాలనూ సృష్టించాడు, అతడే ఆకాశాన్ని, వాయువును, అగ్నినీ, జలాన్ని - ఈ సమస్త విశ్వాన్ని రచించాడు! ఈ మహావిశ్వాన్ని భరిస్తూన్న పృథ్విని అతడే సృజించాడు. అతడి నుంచే అనేక రకాల దేవతలు ఉద్భవించారు. సాధ్యులు, దేవతలు, మనుషులు, పశువులు, పక్షులు, ధాన్యాలు - అన్నీ అతడి నుండే పుట్టుకొచ్చాయి. అతడి నుండే తపం, శ్రద్ధ, బ్రహ్మచక్రం, సత్యం, పనివిధానం, సముద్రాలు, నదులు, పర్వతాలు - పుట్టాయి !" (2-1-6, 7,8,9)

## యజ్ఞాలు ఓటిపడవలు

"యజ్ఞాలనేవి కేవలం ఓటిపడవలు. అవి ఒడ్డుచేరడానికి ఏవిధంగానూ పనికిరావు. ఈ యజ్ఞాలనే గొప్పవనుకునే మూర్ఖులు మళ్ళీ - మళ్ళీ పుడుతూ - గిడుతూ జనన మరణాల క్రమంలో కొట్టుమిట్టాడుతుంటారు. అజ్ఞానం కారణంగా తాము ధీరులమనీ పండితులమనీ - అనుకునే వీరు గుడ్డివాడిచేత నడిపించబడే గుడ్డివాళ్ళలా దు:ఖాన్ని పొందుతూ గృమ్మరు తూంటారు! అజ్ఞానం కారణంగానే తాము కృతార్థులమైనామని గర్విస్తారు. కర్మకాండలో మునిగిన వీరు 'రోగ' కారణాల్ని తెలుసుకోలేరు.

పుణ్యలోకాల్ని పొందలేరు. కర్మకాండను వదలి, శ్రద్ధాళువై తపస్సును ఆచరిస్తూ అరణ్యావాసం చేసినవాడు పాపరహితుడవుతాడు. పుణ్యలోకాల్ని పొందుతాడు. సూర్యయానాన్ని అధిరోహించి అమరుడు, అక్షయుడు అయిన ఆత్మ పురుషుడి దగ్గరకు (బ్రహ్మ వద్దకు) వెడతాడు."(1-2-11)

**ముండకోపనిషత్‌కారుడు యజ్ఞయాగాదుల్ని వేదాధ్యయనాన్ని చాలా హీనమైనవిగా భావించాడు. వాటి స్థానంలో ఆత్మను దర్శించమన్నాడు. శరీరంలో విడిగా ఆత్మ వుంటుందనీ దాన్ని దర్శించడమే మానవజీవితానికి పరమలక్ష్యమనీ అన్నాడు.**

**ముక్తి సాధనలు** : యజ్ఞం, వేదాధ్యయనం వీటిని ఈఉపనిషత్‌కారుడు బాగా కించపరిచాడు . సత్యం, తపం, బ్రహ్మచర్యం ద్వారా ముక్తిని పొందమని చెప్పాడు.

## పరా విద్య ఉపనిషత్తు.. అపరా విద్య యజ్ఞాలు

9. ముండకోపనాషత్తులో శౌనకుడు విద్యాభ్యాసం పూర్తి చేసి, ఓ గురుదేవా! నాకు వివాహం చేసుకోవాలని లేదు. కాబట్టి మోక్షమార్గాన్ని ఉపదేశించండి అంటాడు. అప్పుడు గురువ శౌనకుడితో రెండు రకాల విద్యలున్నాయి.

1. అపరావిద్య
2. పరావిద్య.

అపరావిద్య అంటే లౌకిక ప్రయోజనాలకు ఉపయోగించేది. ఈ లోకంలో సిరిసంపదలు భోగభాగ్యాలు, పదవులు, స్త్రీ సుఖము, రాజ్యము, దాసదాసీలు ఇవన్నీ పొందటానికి ఉపయోగించేది

అపరావిద్య.
ఇక రెండవది పరావిద్య. ఇదే మోక్షవిద్య. అంటూ మోక్షమార్గాన్ని ఉపదేశిస్తాడు.

**విశ్లేషణ :**
వేదాల్లోని బలులు ఇతర "కర్మకాండ" అపరావిద్య. అది ఈ భూమికి పరిమితమైంది. "జ్ఞానకాండ" అయిన పరావిద్య ఇదే గొప్పది అని చెప్పటం.

### గుడ్డివాడికి మరో గుడ్డివాడు దారిచూపటం లాంటిది

ముండకోపనిషత్తు వేదాన్ని తీవ్రంగా విమర్శించింది. ఆ వివరాలు...

ఏడు తరాలనను నశింపజేస్తాయి (1-2-3)

నమ్మదగినది కాదు. మూఢులే ఆచరిస్తారు. మళ్లీ మళ్లీ జనన మరణాలు. (1-2-7)

గుడ్డివాడికి మరో గుడ్డివాడు దారిచూపటం లాంటిది. సంసారమనే అడవిలో పరిభ్రమణ (1-2-8)

మోహరాగాలతో దిగజారి.. పోతున్నా... తాము ఏదో ఆధ్యాత్మికంగా ఎదుగుతున్నట్టు చిన్నపిల్లల్లా భావిస్తున్నారు. అయితే వారు అధోగతి పాలవుతున్నారు. (1-2-9)

యజ్ఞయాగాలే ముఖ్యమైందని అనుకుని... మూఢులైన ఈ మనుషులు ఆత్మానందాన్ని పొందలేకపోతున్నారు (1-2-10)

అధోలోకాలకు చేరుకున్న సత్యాన్వేషి యజ్ఞకర్మల వల్ల ఉపయోగం లేదని తెలుసుకుంటాడు (1-2-12)



వాయువు, అగ్ని, జలం, భూమి ఆయన నుంచే ఉద్భవించాయి (2-1-3)

సూర్యచంద్రుల ప్రకాశమే ఆయన వల్ల.. ఇక ఈ అగ్ని విషయం చెప్పాల్సిన పని లేదు (2-2-10)

వేదోక్త కర్మలచేత ఆత్మను తెలుసుకోలేవు (3-1-8)

**విశ్లేషణ:** బైబిల్ కొత్త నిబంధనలో... పాత నిబంధన గురించి ఏసు కూడా "గుడ్డి వాడికి మరో గుడ్డివాడు దారి చూపించలేడు" అంటారు. ఇదే గ్రంథంలోని బైబిల్ గురించి పుస్తకంలో ఆ వివరాలను చూడగలరు.

## బ్రహ్మ... ఇంద్ర... కలిసి.. విష్ణువు

### కఠోపనిషత్

కఠోపనిషత్తులో విష్ణువు గురించి వుంది.

"విజ్ఞానమే , బుద్ధే సారథిగా గలవాడూ మనస్సే చాకచక్యంతో పట్టుకోబడిన కళ్ళెమైన వాడూ అయిన మానవుడు ప్రయాణపు గమ్యమైన విష్ణువు పరమపదాన్ని చేరుకుంటాడు. (1-3-9)

మిగిలిన ఉపనిషత్తులు ఆత్మతత్వాన్ని చెప్పి వేదక్రియల వల్ల ఉపయోగం లేదని విమర్శించినట్టే... ఈ ఉపనిషత్తు ఋషి కూడా చెప్పారు.

తన తండ్రి వాజశ్రవణుడు యజ్ఞాలు చేసి సర్వాన్ని దానంగా సమర్పించుకోవటం చూసి నచికేతుడు కలవరపడటం
(1-1-1)

విద్య(ఆత్మతత్వం), అవిద్య(యజ్ఞక్రియలు) దూర దూరాలు. భిన్న ప్రయోజనాలు.
(కఠ 1-2-4)

అవిద్యలో వుంటూ... తామే పండితులమని గర్వం... అయితే వారి చూపే దారి అడ్డదారి. గుడ్డివాడు చూపేదారి.. జనన మరణ సుడిగుండంలోకి తోసేసేదారి (కఠ 1-2-5)

ప్రాపంచికతో నిండివారు చెప్పేమార్గం ద్వారా ఆత్మను తెలుసుకోలేము. (కఠ 1-2-8)

భగవంతుడి పట్ల భయంతో వుండటం వల్లే ఇంద్రుడు, వాయువు తమ కర్తవ్య నిర్వహణలో పరుగులు పెడుతున్నారు. (కఠ 2-6-3.... కొన్ని పుస్తకాల్లో 2-3-3)

అవతారాల కథలతో

# ఉపనిషత్‌లపై దాడి...

వేదాలను... ఉపనిషత్తులు ఎంత తీవ్రంగా తప్పుపట్టాయో ఇది వరకు అధ్యాయంలో తెలుసుకున్నాం.

రెండు సిద్ధాంతాల మధ్య పోరు అక్కడితో ఆగిపోలేదు.

అది ఇతిహాసాల్లోనూ, పురాణాల్లోనూ కొనసాగింది.

ఇంద్రుడు సాధారణ జనానికి ఇప్పుడు చాలా చిన్న దేవుడు. ఎనిమిది దిక్కుల్లో ఓ దిక్కుకు అధిపతి మాత్రమే. అయితే అదే ఇంద్రుడు ఇప్పటి నుంచి 3500 సంవత్సరాల కిందట వైదికులకు ముఖ్యమైన దేవుడని మొదటి అధ్యాయంలో తెలుసుకున్నాం. ఇంద్రుడిని పొగిడే వేద సూక్తాలను యజ్ఞగుండం వద్ద చదివేవారు.

ఇంద్రుడు అంతలా ఎందుకు తన స్థానం కోల్పోయాడు. అందుకు కారణం ఇతిహాసాల్లోనూ, పురాణాల రచనలోనూ ఈ రెండు వర్గాలు ఎదుటి వర్గంను కించపరిచేలా కథలు రాయటం వల్లే.

ఆత్మసాక్షాత్కారం ద్వారా తాము ఏ అనుభూతిని పొందింది, ఆత్మసాక్షాత్కారం ఎలా పొందాలి? ఏం చేయాలో తెలిపేది బ్రహ్మ విద్య.

మన వెలుపలే దేవుడున్నాడనే అపోహతో ఇంద్రుడికి యజ్ఞాలు చేస్తున్న వారు కూడా ఆత్మసాక్షాత్కారం పొందాలంటే, వారి ఆలోచన మారాలి. యజ్ఞాలు చేసేవారిలో మార్పు రావాలన్నా, యజ్ఞాలు చేయిస్తున్న వారిలో మార్పు రావాలన్నా ఏం చేయాలి?

ఇందుకు ఆత్మసాక్షాత్కారం పొందిన వారు ఎన్నుకున్న మార్గం. ఇంద్రుడిని, ఆయన బృందాన్ని కించపరచటం.

### వజ్రాయుధం ఓ ముని వెన్నుపాము...!

ఇంద్రుడి చేతిలో వున్న వజ్రాయుధం దధీచి ముని వెన్నుపాము అనే కథ అందరికీ తెలిసే వుంటుంది.

దీని వెనుక కూడా ఇంద్రుడిని కించపరచటం, ఆత్మతత్వం రెండూ వున్నాయి.

ప్రతి మనిషిలోనూ వెన్నుపాము చివరి భాగం నుంచి మెదడుపై భాగం వరకు జీవాత్మ రూపు డుగా దేవుడు వుంటాడని, ఆత్మసాక్షాత్కారం పొందిన వారు చెప్పిన సత్యం.

మనిషి బతికి వుండాలంటే, సూక్ష్మశరీరంతో జీవుడు మనిషిలో వుండాలి.

సూక్ష్మశరీరంతో జీవుడు వెన్నుపాములో వున్నపుడు, ఆ సూక్ష్మ శరీరంలో జీవాత్మగా దేవుడు కొలువై వుంటాడు అనేది ఆత్మసాక్షాత్కారం పొందిన వారు చెప్పిన సత్యం.

తపోబలంలో దధీచి ముని తనలోని జీవాత్మను దర్శించారు. తపోబలంతో మునులు తమలోని జీవాత్మ శక్తితో అద్భుతాలు చేస్తారు.

### ఇంద్రుడి చేతిలోని వజ్రాయుధాన్ని ఎంతగా దిగజార్చారంటే...

ఓ ముని వెన్నుముకను ఇంద్రుడు తన వజ్రాయుధంగా తీసుకున్నాడంటే... ఇంద్రుడు ఆత్మసాక్షాత్కారం పొందలేక ఓ ముని చనిపోయిన తర్వాత ఖాళీ వెన్నుపామును పట్టుకుని తన ఆయుధంగా చేసుకుని తిరుగుతున్నాడని తీవ్రమైన హేళన చేయటమే. అయితే ఇప్పటి వరకు అందులోని హేళనను గుర్తించక, అందరూ ఇంద్రుడి వజ్రాయుధాన్ని చాలా గొప్పగా చెప్పుకుంటుంటారు. ఇలా ఇంద్రభక్తులను, ఆత్మవైపుకు తిప్పటానికి ఉపనిషత్‌కారులు చాలా చాలా విధాలుగా ప్రయత్నించారు. ఇందుకోసం ఇంద్రుడిని తీవ్రంగానే కించపరిచారు.

### ఇంద్రభక్తులను బాధపెట్టడం న్యాయమా?

ఇంద్రుడిని ఇంతలా కించపరచటం ద్వారా, ఉపనిషత్‌కారులు తప్పు చేశారు కదా! అని అనిపించవచ్చు. ఇలా ఎందుకు చేశారో అర్థం కావాలంటే ఇప్పుడు మన గంగమ్మ దేవాలయాల వద్ద కోళ్లను, మేకలను కోస్తున్న వారిని ఓ సారి గుర్తు చేసుకోవాలి.

ఇప్పటికి ఎన్నో విధాలుగా అమ్మవారి ముందు బలి ఇవ్వటం తప్పు అని ఎంత చెప్పినా కొందరు వినటం లేదు. గత ఏడాది మొక్కుకున్నాం... ఈ ఏడాది బలి ఇవ్వకుంటే ఏమో అయిపోతుందనే భయం. అంటే దేవుళ్లను విలన్లుగా భావించటం తప్ప, దేవుళ్లను నవవిధ భక్తి విధానంతో ప్రేమిం చాలనే తలంపు అలా బలులు ఇచ్చేవారిలో వుండదు.

ఇలాంటి మూర్ఖులకు, ఆయా అమ్మవారి ఆలయ పూజారులే వచ్చి బలులు ఇవ్వటం తప్పు అని తీవ్రంగా హెచ్చరిస్తే వారు బలులు ఇవ్వటం మానతారు. అయితే అమ్మవారి ఆలయంలోని పూజారులు చెప్పరు.

సరిగ్గా ఇలాంటి పరిస్థితే వేదకాలంలో వుండేది. దీంతో ఉపనిషత్‌కారులు ఇంద్రుడిని కించపర చటం అనే ప్రక్రియను ఎన్నుకున్నారు.

### అవతారాల కథలతో విష్ణువును కించపరిచిన ఇంద్రభక్తులు

వేదాలను... వేద దేవుళ్లను ఉపనిషత్ ఋషులు తమ ఉపనిషత్తుల్లో కించపరించి ఇప్పటికే చదివాం. వైదికులు ఉపనిషత్తు ఋషుల దేవుడిని అదే రీతిలో కించపరిచేందుకు ఇతిహాసాలను, పురాణాలను ఎంచుకున్నారు. ఉపనిషత్ ఋషులు కూడా వైదికకర్మలను కించపరచటానికి.. తరువాత ఇతిహాసాలను, పురాణాలను మార్గంగా ఎంచుకున్నారు. ఇరు వర్గాలు పోటా పోటీగా ఈ పని చేశారు. ఎలా ఈ ఆధ్యాత్మిక ఆట సాగిందో ఇప్పుడు చూద్దాం.

## ఇంద్రస్తుతి వున్న వేదాలను విష్ణువు రక్షించటం అంటే విష్ణువును అవమానించటానికే

# మత్స్య అవతారం

### వేదాల్లో ఏముంది?

ఇంద్రస్తుతి... ఇతర దేవుళ్ల స్తుతి వుంది.

యజ్ఞకర్మల గురించి వుంది.

ఇప్పటికీ అందుబాటులో వున్న వేదాల్లో అవే వున్నాయి.

దీని ముందు మూడు అధ్యాయాల్లో వేదాల గురించి...

### ఉపనిషత్తుల గురించి...

వాటి మధ్య సైద్ధాంతికమైన విభేదాల గురించి తెలుసుకున్నాం.

ఉపనిషత్తు ఋషులు తమ దేవుడిని.. నాలుగు తలల బ్రహ్మగా కాకుండా... విష్ణువుగా స్మరించటం మొదలు పెట్టింది కూడా తెలుసుకున్నాం.

వేదాల్లో విష్ణుస్తుతి లేదు. అలాంటి వేదాలను విష్ణువు కాపాడారు అంటే ఏమని అర్థం?

ఈ విషయాన్ని ఆలోచించటానికి ముందు మత్స్య అవతారం కథను క్లుప్తంగా తెల్సుకుంటే వేదాలను కాపాడటానికి విష్ణువు మత్స్య అవతారం ఎత్తారని ఇప్పటి వరకు చెపుతున్న దారుణమైన కథలోని సత్యం ఎంతో మీకే తెలుస్తుంది.

### మత్స్యా అవతారం కథ :

సోమకాసురుడు అనే రాక్షసుడు వేదాలను దొంగిలిస్తాడు. వేదాలను తిరిగి తీసుకురావటానికి శ్రీమన్నారాయణుడు చేప రూపం ఎత్తుతాడు. సత్యవ్రతుడనే "రాజర్షి" నదిలో అర్ఘ్యం వదిలేటపుడు ఆయన దోసిలిలోకి చిన్న చేపగా దొరుకుతాడు నారాయణుడు.

ఆయన సమక్షంలోనే చేప రోజు రోజుకు పెద్దది అవుతుంది. ఆ చేప నారాయణుడు అని "రాజర్షి" గ్రహిస్తాడు. చివరకు మత్స్యవతారంలోని నారాయణుడు సముద్రం చేరుకుంటాడు. వేదాలు దొంగలించుకుపోయిన సోమకాసురుడిని సంహరిస్తాడు. వేదాలను తెచ్చి బ్రహ్మకు ఇస్తాడు. బ్రహ్మ సృష్టిని ప్రారంభిస్తాడు. ఇది అనేక పుస్తకాల్లో వున్న మత్స్య అవతారం కథకు క్లుప్తమైన రూపం.

### ఆలోచించాల్సిన అంశాలు:

1.ఈ కథలో నారాయణుడు చేపగా "రాజర్షి"కి ఎందుకు దొరికారు?

2. బ్రహ్మ సృష్టి చేయటానికి యజ్ఞకర్మలు చేసే వేదాలకు సంబంధం ఏమి?

3. ఇంద్రుడిని వీరుడు - శూరుడు అని స్తుతించిన పుస్తకాలను విష్ణువు కాపాడారు అని కథ రాస్తే ఏమని అర్థం?

4. సూర్యుడిని ఈ చరాచర సృష్టిని తన మనసుతోనే సృష్టించిన విష్ణువు, నాలుగు వేద పుస్తకాలను రక్షించటానికి ఓ అవతారం ఎత్తాలా?

5. ఒక ఉధాహరణతో మత్స్యావతారాన్ని అర్థం చేసుకునే యత్నం చేస్తాం. ఒకరు మాంసాహారం తినవద్దని ప్రచారం చేస్తున్నారు. అలాంటి ఆయన మాంసహారం ఎలా వండాలి? అనే పుస్తకాన్ని నెత్తిన పెట్టుకుని తిరిగాడు అంటే ఏమని అర్థం? ఆయన మాంసాహారం తినమని చెప్పినట్టా? వద్దని చెప్పినట్టా?

6. ఒక అగ్రరాజ్యాన్ని పొగుడుతూ రాసిన పుస్తకం నీళ్లలో పడిపోతే... మరో అగ్రరాజ్యాధిపతి స్వయంగా నీళ్లలో దూకి ఆ పుస్తకాలను తీసుకువస్తే ఏమని అర్థం?

అంటే మత్స్యావతరం కథ ద్వారా వేదాల గొప్పతనాన్ని ఉపనిషత్ దేవుడైన విష్ణువు అంగీకరించినట్టు!

ఇది ఆత్మతత్వాన్ని అనుసరించే వారు అంగీకరించకూడని కథ. ఇప్పటికైనా దీన్ని ఖండించాలి. విష్ణువుకు ఇది అవమానం.

### సృష్టి వుంటేనే కదా... చేప వుంటుంది? సృష్టికి... వేదాలకు ఏం సంబంధం..?

విష్ణుమూర్తి వేదాలను బ్రహ్మకు తెచ్చి ఇస్తే బ్రహ్మ సృష్టిని ప్రారంభించాడు అనే కదా..! మత్స్య అవతారం చివర చెప్పింది?

దీన్ని ఇప్పుడు విశ్లేషిద్దాం.

చేపనీళ్లలో పడింది. అంటే అప్పటికే నీళ్ల వంటి సృష్టి వుందా? లేదా?

రాజర్షి వున్నాడు. అంటే మనిషి సృష్టి కూడా జరిగి వుందా? లేదా?

చేప వుంది. అంటే అలాంటి ప్రాణుల సృష్టి కూడా అప్పటికే జరిగి పోయిందా? లేదా?

ఇంత సృష్టి జరిగిపోయివున్నపుడు... కొత్తగా సృష్టి చేయటానికి విష్ణువు... బ్రహ్మకు వేదాలను తెచ్చి ఇవ్వాల్సిన అవసరం ఏమి?

యజ్ఞాలు చేసే వేదాలను పెట్టుకుని బ్రహ్మ ఎలా సృష్టి చేస్తాడు?

ఉపనిషత్ దేవుడైన బ్రహ్మ చేతిలో... పశువులను బలి ఇచ్చి... ఇంద్రస్తుతి చేసే వేదాలను పెడితే... ఆ వేదాలతో బ్రహ్మ సృష్టి చేశాడంటే ఎలా?

పోనీ ఇప్పుడున్న వేదాలను కూడా చూస్తే సృష్టి గురించి వేదాల్లో ఏమీ లేదు.

బ్రహ్మ - విష్ణువు ఒకటే అయినప్పుడు వేదాలను కాపాడటం.. తనకు తాను... బ్రహ్మ కూడా తానే కాబట్టి ఇచ్చుకోవాల్సిన అవసరం విష్ణువుకు ఏముంది?

పోనీ మాటవరుసకు... ఒకవేళ బ్రహ్మ వేరు... విష్ణువు వేరు అని భావిస్తే...

బ్రహ్మ కంటే ఉన్నతుడిగా కొలిచే విష్ణువుకు ఓ దిక్కుకు అధిపతిగా కొలవబడుతున్న ఇంద్రుడిని, ఆయన పరివారాన్ని

స్తుతించ వేదాలను కాపాడాల్సిన అవసరం ఏముంది?

ఇలాంటి నాలుగు పుస్తకాలను ఎవరో దొంగ దొంలించుకుని పోయాడు.

## వాటిని విష్ణుమూర్తి కాపాడాలా?

వేదాలనే పుస్తకాలను ఎవరో దొంగ దొంగిలించుకుని పోతే... వాడిని చంపి ఆ వేదాలను తీసుకురావాలా?

పోనీ దొంగ వేదాలను తీసుకుపోతే... నిజంగా వేదాల్లో అంత విలువైన సమాచారం వుంటే...

మరో నాలుగు వేద పుస్తకాలను చిటికెలో విశ్వాత్మ (విష్ణువు) సృష్టిస్తారు.

ఇంత పెద్ద చరాచర సృష్టిని సృష్టించిన దేవుడికి నాలుగు పుస్తకాలను కాపాడటానికి అన్ని అవస్తలు అవసరమా?

ఒక వేళ రాక్షసుడికి వేదాలు కావాలంటే... చదువుకోపోరా అని వాడికి ఓ నాలుగు పుస్తకాలు సృష్టించి ఇస్తాడు.

వేదాలను పెట్టుకుని రాక్షసుడు ఏం చేసుకుంటాడు?

యజ్ఞం చేసుకుంటాడు.

అంతేకదా...!

వేదాలు చదవాలనుకునే ప్రతివారికీ ఓ నాలుగు వేద పుస్తకాలు ఇస్తారు.

మొత్తంపైన మత్స్యావతారం అబద్ధం.

బ్రహ్మ వేదాలను దగ్గర పెట్టుకుని సృష్టి చేస్తాడని రాయటం ద్వారా.. ఉపనిషత్ దేవుడైన విష్ణువు (బ్రహ్మ)ను అవమానించటమే.

బ్రహ్మకంటే... ఇంద్రుడు గొప్పఅని...

యజ్ఞ క్రియలు గొప్ప అని చాటి చెప్పే యత్నం మాత్రమే.

## మత్స్య అవతారం నిజమా?

దేవుడంటే ఎంతో భక్తి శ్రద్ధలున్న మనకు మన దేవుడు ఎన్ని అవతారాలు ఎత్తాడో అనే ఆనందం తప్ప, దాని వెనుక దాగి వున్న కుట్రను, ఆధ్యాత్మిక ఆటను అర్థం చేసుకునే శక్తి లేకుండా పోయింది.

## బైబిల్‌లోనూ ఇలాంటి ఆధ్యాత్మిక ఆటే...

రెండు సిద్ధాంతాల మధ్య స్పర్ధ వల్ల ఇలాంటి కథలు హిందుమతంలోనే వుందనుకోకూడదు. బైబిల్‌లోనూ ఇలాగే జరిగింది. యజ్ఞాలు చేసిన పాత నిబంధన రాసిన మోషేని కొత్త నిబంధనలో అవమానిస్తే... కొత్త నిబంధనలోనే... దేవుడి గురించి ఆత్మ బోధ చేసిన ఏసును అవమానించారు. బలులను ఈసడించుకున్న ఏసునే దేవుడికి బలి ఇచ్చినట్టు రాసి అవమానించారు.

ఆ వివరాలు బైబిల్ గురించి ఇదే గ్రంథంలోని పుస్తకంలో చూడగలరు. పాతనిబంధన రాసిన మోషేకి జరిగిన అవమానంకు ఖురాన్‌లో సమాధానం చెప్పారు.

## విష్ణువును అవమానించాలి... అమృతం తాగాలి... ఇందుకే..

# కూర్మావతారం

**తాబేలుపైన పెద్ద పర్వతం పెట్టి... దాన్ని కవ్వంగా చేసుకుని... పాలకడలిలో చిలకటం...విష్ణువు స్థానంలో మీ బిడ్డనో, తండ్రినో, స్నేహితుడినో ఊహించుకోండి. ఎవరైనా విష్ణువును ఉపయోగించుకున్నట్టే... మీ వాళ్లను కూడా ఉపయోగించుకుంటే మీ మనసు అంగీకరిస్తుందా? మన కుటుంబ సభ్యులపైన - స్నేహితుడిపైన వున్నంత ప్రేమ, దేవుడిపైన కూడా వుంటే కుర్మావతారంలో వున్న కుట్ర కూడా తెలిసి వస్తుంది. దిగువ కథనం చదివితే దుర్మార్గులైన ఇంద్ర భక్తులు, విష్ణుభక్తులను తీవ్రాతి తీవ్రంగా అవమానపరిచేందుకే ఈ అబద్ధపు అవతార కథను సృష్టించారనే సత్యం మీకూ తెలిసివస్తుంది.**

**"పాలకడలిపై శేష శయనమునా... పవళించే నా దేవా"** అనే భక్తిగీతం గుర్తుండే వుంటుంది.

పరమపదంగా మన పూర్వులు ఊహించిన పాలకడలి విష్ణుమూర్తి నివాస స్థానం అని విష్ణుభక్తుల విశ్వాసం.

పాలకడలి గురించి ఈ విషయాన్ని మాత్రం గుర్తు పెట్టుకుని, దిగువ ఇచ్చిన కుర్మావతరం కథ చదివితే... దేవుడు మనలో వుండడనే ఇంద్ర భక్తులు, విశ్వాత్మ స్వరూపుడైన విష్ణుమూర్తిని ఎంత దారుణంగా అవమానించారో తెలుస్తుంది.



### కూర్మావతరం కథ :

దేవతలకు రాజు ఇంద్రుడు. ఆయన మూడు లోకాలకు అధిపతి. దేవతలు సంపదలతో తులతూగేవారు. దేవతలను చూస్తే రాక్షసులకు ద్వేషం. రాక్షసులు, దేవతలపైన దాడి చేసి వారిని ఓడించేస్తుంటారు. బ్రహ్మ,విష్ణు, మహేశ్వరుల అండతో దేవతలు రక్షణపొందేవారు.

ఓ రోజు దేవేంద్రుడు తన ఐరావతంపైన పోతుంటే... దుర్వాసుడు అనే మహాముని ఇంద్రుడికి తాను వేసుకుని వున్న పూలమాలను ప్రేమతో ఇస్తాడు. అయితే ఇంద్రుడు ఆ మాలను తీసుకోకుండా తాను ప్రయాణిస్తున్న ఐరవతమనే ఏనుగు కుంభస్థలంపైన వేస్తాడు. ఏనుగు ఆ పూలమాలను తన కాళ్లకింద వేసుకుని తొక్కేస్తుంది. తాను ఇచ్చిన మాలకు ఇంత అవమానం జరగటంతో "ఇంద్రపదవి, సిరిసంపదలు పోతాయి" అని ఇంద్రుడికి శాపం పెడతాడు దుర్వాసముని. దీంతో ఇంద్రుడు తన దేవలోక ఆధిపత్యాన్ని కోల్పోతాడు. రాక్షశులు చంపేస్తారని భయపడి... అందరూ కలిసి విష్ణువు వద్దకు వస్తారు. అప్పుడు సమస్య పరిష్కారానికి దేవతలు "అమృతం సేవించటమే మార్గం" అని విష్ణువు సలహా ఇస్తాడు. ఇందుకు గాను మందరగిరిని, వాసుకిని రాక్షసుల సాయంతో పరమపదంలోకి తీసుకురావాలని విష్ణువు సూచిస్తారు. అందరూ పోయి పర్వాతాన్ని తీసుకు వచ్చి వాసుకిని పర్వాతానికి చుడతారు. అమృతం కోసం పాలసముద్రాన్ని చిలకటం ప్రారంభిస్తారు. మందర పర్వతం పాలసముద్రంలో మునిగిపో తుంటుంది. అప్పుడు విష్ణుమూర్తి తాబేలు అవతారం ఎత్తి. ఆ పర్వతాన్ని తన వీపు మీద మోస్తారు. అందరు కలిసి పాలసముద్రాన్ని చిలుకుతుంటే... పాలకడలి నుంచి చాలా ఉద్భవిస్తాయి. చివరకు అమృతం కూడా వస్తుంది. అమృతాన్ని రాక్షసులు ఎత్తుకుపోతారు. అమృతాన్ని రాక్షసుల నుంచి తీసి దేవతలకు ఇచ్చి వారికి తిరిగి దేవలోకాన్ని కట్టబెడతారు.

ఇది చాలా క్లుప్తంగా కూర్మా అవతారం కథ.

ఈ కథలో కీలకమైన ఒక అంశం ఇప్పుడు చర్చిద్దాం.

### ఆలోచించాల్సిన ప్రశ్నలు...

ఎందుకు పాలకడలిని చిలికారు?

**సమాధానం:** అమృతం కోసం. అమృతం అంటే మరణం లేని స్థితిని ఇచ్చేది.

అమృతం ఎక్కడ నుంచి వచ్చింది?

**సమాధానం:** పాలకడలి నుంచి...

పాలకడలి నుంచి ఇంకా ఏమైనా ఉద్భవించాయా?

**సమాధానం:** చాలా.

### ప్రతి ఆత్మశాశ్వతం అయినపుడు దేవతల అమరత్వానికి 'అమృతం' అవసరమా?

ఉపనిషత్తులు... భగవద్గీత ఏం చెపుతోంది?

ఆత్మకు మరణం లేదు. దేవుడిలో ఐక్యం కావటం తప్ప.

దేవతలకు... ఇంద్రుడికి... వారి అమరత్వానికి అమృతంతో పని ఏమి?

సాధారణ మనిషి ఆత్మశాశ్వతం... దేవతల ఆత్మ మరింత ఉన్నతం..

వారు ఓ ద్రవాన్ని తాగితేనే వారు శాశ్వతత్వమా?

ఆత్మకైనా... దేవతకైనా శాశ్వతత్వం ప్రసాదించింది ఎవరు? దేవుడా? పాలకడలి నుంచి వచ్చిన అమృతమా?

పాలకడలి నుంచి చాలా వచ్చాయి కదా? వాటికి కారణం పాలకడలా? దేవుడా?

ఈ కథలో దేవుడిని అవమానిస్తున్నారా?

దేవుడి గొప్పతనాన్ని కీర్తిస్తున్నారా? ఇంకా ఇలా చాలా విష్ణువును అవమానించటానికి రాసిన కథ ఇది అని చెప్పటానికి.

ఇంద్రుడికి అమృతం వెనుక ఆంతర్యం రాస్తే ఇప్పుడున్న వైదికులు బాధపడతారు. అందువల్ల రాయటం లేదు.

### ఉపనిషత్ చింతనను దెబ్బతీసేందుకే

# వరాహ అవతారం

ఈ విశ్వం ఎలా ఏర్పడింది? ఈ ప్రశ్న మనిషికి అంతుపట్టని విషయాల్లో అతి ముఖ్యమైంది. ఈ ప్రశ్న ద్వారానే దేవుడిపైన నమ్మకం మొదలైంది. అంతు చిక్కని ఈ ప్రశ్న వల్లే ఇప్పటికీ దేవుడి గురించిన చింతన పెరుగుతోంది.

భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచి ఈ చింతన తీవ్రాతి తీవ్రంగా వుంది. సృష్టికి మూలం ఎవరు? అనే ప్రశ్న ప్రధానంగా ఉపనిషత్తుల్లోనే తీవ్రంగా కన్పిస్తోంది.

ఉపనిషత్తుల్లోని సృష్టిమూలానికి సంబంధించిన చింతన గురించి వున్న అనేక అంశాలను ఇదే పుస్తకంలో ఉపనిషత్తుల గురించి వున్న అధ్యాయంలో చూడవచ్చు.

ఉపనిషత్ ఋషులు ''బిగ్ బ్యాంగ్''నే ఆ రోజుల్లో దర్శించగలిగారు. ఉపనిషత్తుల్లో వున్న సృష్టి మూలానికి దేవుడికి వున్న సంబంధానికి... పోటీగా చెప్పిన కథనమే వరాహ అవతారం.

ముఖ్యంగా వేదంలో అన్నీ నీటి నుంచే ఉద్భవించిందనే ఋక్కులు చాలా వున్నాయి. తమ ''నీటి వాదాన్ని'' సమర్థించుకోవటానికే ఈ కథ రాశారు.

వరాహ అవతారాన్ని అంగీకరిస్తే ఉపనిషత్తులను అవమానించినట్టే.

### ఆత్మకు మరణం లేదంటే నమ్మలేకే

# నరసింహావతారం



ఉపనిషత్తుల్లో ఆత్మను అగ్ని ఏమీ చేయలేందు. వాయువు ఏమీ చేయలేందు. నీరు ఏమీ చేయలేందు.. ఆత్మశాశ్వతం... ఇలా సాగుతుంది.

ఆత్మ ఒకటి వుంటుందంటే నమ్మలేకపోయేవారు.

నరసింహావతారం కథ ఏమి... హిరణ్య కశిపుడికి మరణం లేని వరం బ్రహ్మ ఇస్తాడు. తనకు నరుల వల్లగానీ, జంతువుల వల్లగానీ, ఎలాంటి ఆయుధాల వల్ల గానీ, పగలు గానీ, రాత్రి గానీ, లోపల గానీ, బయట గానీ మరణం వుండకూడదని బ్రహ్మ వద్ద వరం పొందుతాడు.

విష్ణువు నరమృగ శరీరంతో గడపపైన హిరణ్యకశిపుడిని చంపుతాడు.

''ఇందుగలడందులేడని సందేహం వలదు.. చక్రి సర్వోపగతుండు'' అని ప్రహ్లాదుడి వద్ద చెప్పించటం బాగున్నా...

**సిద్ధాంతపరంగా... రెండు విషయాలు**

బ్రహ్మ... విష్ణువు...

ఆధ్యాత్మిక ఉన్నతి సాధించిన వారు...

ఆత్మసాక్షాత్కారం పొందిన వారు

బ్రహ్మ... విష్ణువు వేరు వేరు అనే భావనను అంగీకరించరు.

ఇక రెండో విషయం..

ఆత్మ చింతన ఆ రోజుల్లో వైదికులకు ఓ విచిత్ర విషయం.

ఆత్మను, పునర్జన్మను సయితం వేదం అంగీకరించదు.

ఉపనిషత్తులు ఆత్మతత్వాన్ని, పునర్జన్మను చెపుతుంది.

ఆత్మకు చావులేదని చెపితే... గడపపైన పెట్టి చంపినట్టు కథ రాస్తారా?

విష్ణువుకు... నరసింహ అవతారానికి సంబంధం లేదు.

వేద యజ్ఞాలు... దానాలు ఇస్తే పాతాళానికి...

# 'వామనావతారం'లో వైదికంపై దాడి

కఠోపనిషత్తులో దానధర్మాలు ఇచ్చేస్తున్న తండ్రిని చూసి బాధపడిన నచికేతుడి కథ చదివాం. యజ్ఞాలు చేస్తే ఆధ్యాత్మికంగా అధ: పాతాళమే శరణ్యం అని ఉపనిషత్తు మాట కూడా తెలుసు. తాత్త్వికమతం కూడా అవతారాల కథలు రాయటం మొదలు పెట్టింది ఈ అవతారంతోనే... అప్పటి వరకు వైదికులు... ఉపనిషత్తు దేవుడిని ఓ జంతువుతో సమానంగా చిత్రీకరించి... కథలు రాస్తే...

తాత్త్వికులు బాలుడి రూపంలో రాశారు.

దశవతారాల్లో వామనావతారం... ఒకటి.

### యజ్ఞ "బలి" చక్రవర్తి వద్దకు... వామనుడు...!

విష్ణువు వటుడుగా "బలి" చక్రవర్తి వద్దకు వెళ్తారు. యజ్ఞసమయంలో బలిని దానంగా మూడు అడుగులు అడుగుతారు. బలి ఇస్తారు. రెండు అడుగుల్లో వ్యాపించి మూడో అడుగు ఎక్కడ పెట్టమంటావు అని వామనుడు 'బలి'ని అడుగుతాడు. తన నెత్తి చూపిస్తే.. పాతాళానికి పంపుతాడు.

### ఈ కథలో కొన్ని విషయాలు...

యజ్ఞాలు చేసే 'బలి' చక్రవర్తిని రాక్షసుడు అన్నారు. అంటే యజ్ఞాలు చేసే వారందరూ రాక్షసులు అని అర్థం.

### 'బలి' సంప్రదాయాన్ని పాతాళానికి తొక్కటానికి...

దేవుడికి తృప్తిని... ఆనందాన్ని కలిగించేందుకు పశువులను బలి ఇచ్చే యజ్ఞ సంప్రదాయాన్ని తాత్త్వికం అంగీకరించలేదు. 'బలి'ని పాతాళంలోకి తొక్కటం అంటే ఒక వ్యక్తిని తొక్కటం కాదు.

జంతు 'బలి' అనే దుర్మార్గాన్ని తొక్కటం.

### గంగమ్మ ఆలయం వద్ద 'బలి' ఇస్తే తాత్త్వికులు కాదు...

ఇప్పటికీ జాతర సమయాల్లో బలులు ఇస్తున్నారు. దున్నపోతులు, మేకలు, కోళ్లు ఇలా అనేక బలులు ఇస్తున్నారు. ఇలా ఇప్పటికీ 'బలి' ఇస్తున్నారు అంటే తాత్త్వికులు కానట్టే... బలులు ఇవ్వటం అపచారం. భగవత్ సమ్మతం కాదు.

### వైదికులకు... తపస్సులు చేసేవారు రాక్షసులు
### తాత్త్వికులకు... యజ్ఞాలు చేసేవారు రాక్షసులు

సాధారణంగా విష్ణువును జంతువుగా చూపించి వైదికులు రాసిన కథల్లో... తపస్సులు చేసే వారిని రాక్షసులుగా చూపించారు. తపస్సు చేసి వరం పొందినట్టు... అంటే ఉపనిషత్ చింతనతో తపస్సు చేసే వారు రాక్షసులుగా వైదికులు చెప్పారు. దానికి భిన్నంగా... యజ్ఞాలు చేసేవారు రాక్షసులుగా వామనావతారంలో చూపించారు. కాబట్టి ఇది తాత్త్వికులు రాసిన కథ.

### బైబిల్... ఖురాన్‌లలో... "షైతాన్"
### భారతదేశంలో అయితే రాక్షసులు

తాత్త్వికమతస్తులు... వైదిక మతస్తులు పరస్పరం భారతదేశంలో రాక్షసులుగా చిత్రీకరించుకుంటే... పాశ్చాత్యదేశాల్లో అదే తాత్త్వికమతస్తులు.. వైదికమతస్తులు.. పరస్పరం "షైతాన్" అని చిత్రీకరించారు.

పాత నిబంధనలో షైతాన్ ప్రస్తావన చాలా స్వల్పం. కొత్త నిబంధనలో ఏసు తన శిష్యుడు పేతురుపైన కోపం వస్తే... ఆయన్నూ షైతాన్ అంటారు. పాత నిబంధనలోని యజ్ఞాలను, బలులను పాటించే వైదికులను కొత్త నిబంధనలో షైతాన్ అంటారు. అందుకు ప్రతీకారంగా ఖురాన్‌లో 'కొత్త నిబంధన' బోధకులను షైతాన్ అని పిలిచారు. ఆ వివరాలు బైబిల్, ఖురాన్ పుస్తకాల్లో చదువుకుందాం. మొత్తంపైన రాక్షసులు అనేది నిజం కాదు. షైతాన్ నిజం కాదు. వైదికులు... తాత్త్వికులు తమమతం కాని వారిని అలా పిలుచుకున్నారు.

### యజ్ఞదానాలకు వ్యతిరేకంగా...
### ఇప్పుడు మళ్లీ వామనావతరం కథలోకి వస్తే...

యజ్ఞాలకు... ఉపనిషత్తులకు అసలు పడనపుడు.. ఉపనిషత్ దేవుడైన విష్ణువు.. యజ్ఞాల వద్దకు... వెళ్లి దానం అడిగినట్టు రాయటం వెనుక ఆంతర్యం?

కఠోపనిషత్తు మొదటి శ్లోకంలోనే యజ్ఞదానాలతో సర్వకోల్పోయిన తండ్రిని చూసి బిడ్డ ఆవేదన.. ఇలా యజ్ఞాలలో పశువులు... గుర్రాలు.. ఇతర దానాలను ఉపనిషత్తులు వ్యతిరేకిస్తాయి. యజ్ఞదానాల మాయలోపడి సర్వపోగొట్టుకోవద్దు అని చెప్పటం.

### పాతాళానికి.. యజ్ఞ "బలి" చక్రవర్తి

యజ్ఞాలు చేసుకునే బలి చక్రవర్తిని ఈ కథలో పాతాళానికి పంపటం ద్వారా... యజ్ఞాలు చేస్తే ఆధ్యాత్మికంగా పాతాళానికే... ఆత్మోన్నతి ముఖ్యం అని చెప్పటం ఉద్దేశం.

"బలి" ఈ పేరులోనే మర్మం మొత్తం దాగివుంది.

వేదాల్లోని "బలి" ఈ పేరును ఇప్పుడు ఎవరైనా పెట్టుకుంటారా?

వామన అవతారాన్ని అంగీకరిస్తే యజ్ఞాలను తీవ్రంగా వ్యతిరేకించినట్టు.

## పరశురాముడి కథకు

# విష్ణువుకు సంబంధం లేదు

భగవంతుడికి ఎవరిపైన కోపం... ద్వేషము... అనురాగం వుండదు అని భగవద్గీతలో చెప్పారు. ఉపనిషత్తుల్లో భగవంతుడి గుణాలను సయితం స్పష్టంగా చెప్పారు. ఇదే పుస్తకంలోని ఉపనిషత్తుల అధ్యాయంలో దేవుడి గురించి ఒక్కో ఉపనిషత్తు ఏం చెప్పిందో వుంది.

అలాంటపుడు ఒక వర్ణం వారిపైన కోపంతో గొడ్డలి ఎత్తుకున్న పరశురాముడి కథ విష్ణువుకు సంబంధించింది ఎలా అవుతుంది? కాదు.

ఇంతకు పరశురాముడి గురించి కథ ఏమిటో క్లుప్తంగా చూద్దాం. పరశురాముడి తండ్రి జమదగ్ని. ఆయన వద్ద వున్న కామధేనువును కార్తవీర్యార్జునుడనే రాజు దొంగలించుకుని పోతాడు. తండ్రి ఆదేశంతో కార్తవీర్యార్జునుడిని పరశురాముడు హతమారుస్తాడు.

తండ్రి ఆనతితో తన తల్లిని (రేణుకాదేవి) కూడా హతమారుస్తాడు. తన తండ్రిని హత్య చేసిన క్షత్రియులపైన కోపంతో ఎక్కడ క్షత్రియులు కన్పిస్తే అక్కడే వారిని హతమారుస్తూ దేశమంతా తిరుగుతుంటాడు.

ఇది చాలా క్లుప్తంగా పరశురాముడి కథ.

ఇందులో తల్లిని చంపటం విష్ణువుపైన వేసిన పెద్ద అపవాదు.

పైగా ఓ వర్ణంపైన (క్షత్రియులపైన) కక్ష గట్టాల్సిన పని విష్ణువుకు ఎందుకు వుంటుంది?

నిజానికి పూర్వం రెండు అగ్రవర్ణాల మధ్య ఎంత తీవ్రమైన వైషమ్యం వుండేది. యుద్ధాలు కూడా జరిగేవి. భారతదేశ చరిత్రను చూస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. 2500 సంవత్సరాల క్రితం క్షత్రియులకు ధీటుగా బ్రాహ్మణులు కూడా రాజ్యపాలన చేశారు. వందలాది సంవత్సరాలు చక్రవర్తులుగా వున్నారు.

అలాగే ఉపనిషత్తుల్లో బ్రహ్మ విద్య నేర్పే విషయంలో కూడా రెండు వర్ణాలకు మధ్య తీవ్రమైన వాదనలున్నాయి. అంటే అది వర్ణాల మధ్య కాదు. అక్కడ కూడా వైదికం.. తాత్విక మతాలను అనుసరిస్తున్న క్రమంలో సైద్ధాంతికమైన స్పర్థమాత్రమే.

వేదాలను సమరించిన వారికి..

ఉపనిషత్తులను సమర్థించిన వారికి మధ్యస్పర్థ.

విశ్వామిత్రుడి కథ...త్రిశంఖు స్వర్గం తదితరాలు ఆ గొడవలోనివే.

ఇలా ఆధ్యాత్మికంగా ఆ రోజుల్లో ఇరు వర్గాలకు వుంది. ఓ వర్గంపైన దేవుడికి కోపం అని రాయటం దేవుడిని... గుణాలను అవమానించటమే. పరశురాముడి అవతారానికి ఉపనిషత్తుల దేవుడైన విష్ణువుకు ఎలాంటి సంబంధం లేదు.

## వేదాలపైన దాడికోసమే...

# మహాభారతం

అవతారాల కథలతో ఉపనిషత్తుల దేవుడైన విష్ణువును ఎలా కథలు రాసి... అవమానించారో ఇప్పటి వరకు వున్న అవతారాల్లో తెలుసుకున్నాం.

దానికి సమాధానంగా ఉపనిషత్ ఋషులు రాసిన ఇతిహాసమే "మహాభారతం"

### ఉపనిషత్తుల దేవుడైన విష్ణువు ముందు పంచపాండవులుగా...వేద దేవుళ్లు ...

మహాభారతంలో పాండవులు ఎంత మంది... అయిదు మంది. ఎవరు వారు?

అర్జునుడు : ఇంద్రుడి అంశ

ధర్మరాజు : యముడి అంశ

భీముడు : వాయువు అంశ

నకుల, సహదేవులు : అశ్వినిదేవతలు

ద్రౌపది(యజ్ఞసేన) : యజ్ఞగుండానికి ప్రతిరూపం

వేదాల్లో దేవుళ్ల ప్రతిరూపాలనే పంచ పాండవులుగా తీసుకున్నారు.

వారు ఉపనిషత్ దేవుడైన విష్ణువు (కృష్ణుడు) లేకుంటే నిరుపయోగులుగా చెప్పటానికే మహాభారతం రచించారు.

### ద్రౌపదికి అయిదు మంది భర్తలు నిజం కాదు.. ద్రౌపది యజ్ఞగుండానికి ప్రతిరూపం...

విశ్లేషణ : ద్రౌపదికి అయిదుగురు భర్తలు అనేది నిజం కాదు.

ఒకే యజ్ఞగుండంలో అందరి దేవుళ్లకు వైదికమతం సమర్పణలు చేస్తుంది. స్తుతిస్తుంది. అందుకే భార్యగా వ్యగ్యంగా చూపటానికి

మహాభారతంలో ద్రౌపది పాత్రను రూపొందించారు.

### ద్రౌపదిని కాపాడటంలో... వేద అపహాస్యం... !

వేద మంత్రాల్లో జూదం గురించి వుంది.

పాండవులు... అంటే వేదదేవుళ్లు... జూదంలో ద్రౌపదిని కోల్పోవటం... ఆమెను కృష్ణుడు వస్త్రాపహరణ నుంచి కాపాడటం అంటే వేదదేవుళ్ల యజ్ఞాగుండాన్ని కూడా సవ్యంగా కాపాడుకోలేకుంటే... ఉపనిషత్ దేవుడైన విష్ణువు కాపాడాడు అని అర్థం. ద్రౌపదికి వస్త్రాపహరణ నిజం కాదు.

### యజ్ఞం.. జూదం.. కాదు.... ఆత్మగుణం ముఖ్యం...

పాండవులు... జూదరులు, జూదంలో రాజ్యాన్ని కోల్పోయి అడువుల పాలవుతారు. అక్కడ 12 సంవత్సరాలు వనవాసం చేస్తారు. ఒక సంవత్సరం అజ్ఞాత వాసం చేస్తారు. ఆత్మోన్నతితో ఉన్నత గుణాలను సాధించకుంటే జూదం... సురాపానంతో నాశనం తప్పదు... ఎన్ని యజ్ఞాలు... చేసినా... గుణాలు ముఖ్యం ఇదే సారం.

### భగవద్గీత... అర్జునుడికే ఎందుకు?

భగవద్గీతను అర్జునుడికి మాత్రమే ఎందుకు చెప్పినట్టు? ఈ ప్రశ్నకు ఎవ్వరూ ఇప్పటి వరకు సరైన సమాధానం చెప్పలేదు. భగవద్గీతను విమర్శ చేసిన వారు సయితం భగవద్గీతను యుద్ధంలో చెప్పటంపైనే తమ దృష్టిని పెట్టారు.

### వేద దేవుడికి చెప్పిందే భగవద్గీత

కృష్ణుడు ముందు... మోకాళ్లపైన అర్జునుడు కూర్చుని భగవద్గీత వింటూ వుంటారు. దీనికి అర్థం... ఇప్పుడు చూద్దాం..

***1. అర్జునుడు ఎవరు?***

ఇంద్రుడి అంశతో పుట్టిన వాడు.

***2. ఇంద్రుడు ఎవరు?***

వేదాల్లో దేవుడు.

***3. భగవద్గీతలో ఏమి వుంది?***

ఉపనిషత్ సారం వుంది.

యజ్ఞాల ఖండన వుంది.

***4. ఉపనిషత్ సారాన్ని వేదదేవుడి బిడ్డకు చెపితే ఏమని అర్థం?***

వేదాలు పనికి మాలినవి. ఉపనిషత్తులే ముఖ్యం. ఆత్మ విశ్వాసం లేక పోతే ఎన్ని దివ్య ఆయుధాలు వున్నా వాటిని ఉపయోగించే శక్తి వుండదు. పనికిమాలిన వారుగా తయారై. యుద్ధం చేయక నానా పాట్లు పడతారు. అనే అర్థం గోచరిస్తోంది. నేరుగా విషయాన్ని చెప్పాల్సిన వారికే చెప్పటానికే అర్జునుడిని ఎన్నుకున్నది.

**వేద దేవుడైన ఇంద్రుడు... ఉపనిషత్తుల దేవుడైన విష్ణువు ముందు మోకాళ్లపైన కూర్చుని ఆత్మతత్వాన్ని వింటున్నారు. ఇదే ఆ దృశ్యానికి అర్థం.**

### భగవద్గీత... మహాభారతంలో భాగం కాదు..

మహాభారతం రాయకముందు నుంచే భగవద్గీత వుంది. ఉపనిషత్తులు... వేదాల మధ్య సైద్ధాతిక పోరు తరువాత భగవద్గీతలో కొన్ని మార్పులు చేసి, అర్జునుడికి యుద్ధంలో చెప్పినట్టు నమ్మించారు.

### వేదం కంటే... తాత్వికులకు... భగవద్గీతే గొప్ప

మహాభారతంలో భగవద్గీత భాగం కాదు.

ఇతిహాసాలు గొప్పవా? వేదం గొప్పదా? అనే ప్రశ్న అడిగి...

ఇతి హాసం కంటే వేదం... గొప్పదని చెప్పించి...

ఇతి హాసంలో భగవద్గీత వుంది కాబట్టి...

వేదం.. భగవద్గీత కంటే గొప్పదని కొందరు చెప్పించే యత్నం చేస్తున్నారు.

వైదికులకు వేదం ఎలాగో...

తాత్వికులకు భగవద్గీత అలాగ...

వేదం గొప్పదా? భగవద్గీత గొప్పదా? అంటే

తాత్వికులకు భగవద్గీతే మార్గదర్శి. గొప్పది.

## త్వరలో భగవద్గీత...

మహాభారతంలో కలపక ముందు వున్న భగవద్గీతను అందించాల్సిన అవసరం వుంది. తాత్వికం, వైదికం వైషమ్యాల ఛాయలు లేని విధంగా అందిస్తున్నాం.

## విష్ణువు వాహనం గరుడుడి... ఈక కూడా పీకలేక పోయిన వజ్రాయుధం

ఇంద్రుడిని భారతం మొదటి పర్వంలోనే తీవ్రంగా అవమానించారు. గరుడుడు తన తల్లి శాప విముక్తికి అమృతం తేవటానికి ఇంద్రుడి వద్దకు ప్రయాణం అవుతాడు. స్వర్గంలోని అమృత కలశాన్ని ఎత్తుకుని వచ్చేస్తాడు. అప్పుడు విష్ణువు ఎదురుపడి గరుడుడిని తన వాహనంగా వుండటానికి అనుమతిస్తాడు. ఈ పరిస్థితిలో ఇంద్రుడు అమృత కలశాన్ని తీసుకుపోతున్న గరుడుడిపైకి వజ్రాయుధాన్ని వేస్తాడు. వజ్రాయుధానికి మర్యాద ఇవ్వక పోతే బాగుండదు కాబట్టి...! గరుడుడు తన రెక్కలోని ఓ ఈకను తీసి వజ్రాయుధానికి అడ్డువేస్తాడు.అంతేవజ్రాయుధంపనిఅయిపోతుంది.అలా ఇంద్రుడి గాలి తీయటానికే సర్పయాగం పేరుతో భారతాన్ని ప్రారంభించారు.

## వేదదేవుళ్లు పంచ పాండవులకు.. 13 సంవత్సరాలు... అరణ్యవాసం
## ఉపనిషత్తు దేవుడు విష్ణువుకు ... 14 సంవత్సరాలు...అరణ్యవాసం

# వైష్ణవాన్ని అవమానించేందుకే రామాయణం

**రామాయణం నిజంగా జరిగినట్టుగానూ, విష్ణు మూర్తి అవతారాల్లో శ్రీరామ అవతారం ఒకటిగా అంగీకరిస్తే వైష్ణవులకు అంతకు మించిన అవమానం మరొకటి వుండదు. మహాభారతంలో అర్జునుడికి భగవద్గీతను చెప్పటాన్ని, ద్రౌపది వస్త్రాపహరణను, ఆ సమయంలో ద్రౌపదిని(యజ్ఞగుండాన్ని) కృష్ణుడు కాపాడటాన్ని తీవ్రమైన అవమానంగా భావించిన వైదికులు, ఉపనిషత్తుల దేవుడిని కూడా అదే రీతిలో అవమానించాలని రాసిందే రామాయణం.**

### ఎవరి దయ వల్ల రాముడు పుట్టినట్టు? రాముడు ఎలా పుట్టాడో తెలుసా?

దశరథుడు ఓ సంవత్సరం రోజులు యజ్ఞం చేయటం వల్ల, యజ్ఞంలో ఓ దివ్యపురుషుడు వచ్చి ఇచ్చిన పాయసాన్ని కౌసల్య, సుమిత్ర, కైకేయిలకు ఇస్తాడు. ఇచ్చిన పాయసాన్ని రాణులకు పంచి పెట్టడంలోనే ఆధ్యాత్మిక ఆట వుంది.



పాయసంలో సగం కంటే ఎక్కువ కౌసల్య తాగతే ఆమెకు రాముడు జన్మించారు. మిగిలిన భాగం తాగటం వల్ల తక్కువ ఆధ్యాత్మిక శక్తితో లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు జన్మించారు.

### నలుగురు నాలుగు వేదాలకు ప్రతీకలు...

రాముడు, లక్ష్మణుడు, భారతుడు, శతృఘ్నుడు ఇలా నలుగురు దశరథుడికి బిడ్డలు. నలుగురు నాలుగు వేదాలకు ప్రతీకలు. "దశరథుడు" ఈ పేరుతోనే ఉపనిషత్‌లను కించపరిచారు.

"రథంతో ఉపనిషత్ తాత్విక చింతన మొత్తాన్ని క్లుప్తంగా చెప్పారు. "రథికుడు ఆత్మ, శరీరం రథం, గుర్రాలు ఇంద్రియాలు. వీటిని అహంకారం నడపకుండా... మనస్సు అనే కళ్ళెంతో బుద్ధి అనే సారథితో నడపాలి"

### ఆత్మవాదుల దేవుడు... యజ్ఞాల వల్ల పుట్టడమా?

దశరథుడు యజ్ఞం ద్వారా పొందిన పాయసం వల్ల రాముడు పుట్టి వుంటే, ఎవరి దయ వల్ల రాముడు పుట్టినట్టు? వేదాలకు, ఉపనిషత్తులకు సిద్ధాంత పరంగా భేదం, వైషమ్యం వుందని ఇప్పటి వరకు తెలుసుకున్నాం.

ఈ పరిస్థితిలో ఆత్మవాదుల దేవుడైన విష్ణువు, యజ్ఞాల వల్ల జన్మించాడని రాస్తే అది అవమానించటమే.

రాముడిని అంగీకరించటం అంటే.. వైష్ణవానికి తీవ్రమైన అవమానం. రాముడి పుట్టుకతో ఈ అవమానం ఆగలేదు.

### రాముడు యజ్ఞాలకు కాపలానా?

రామాయణ బాలకాండలో యజ్ఞానికి రాముడిని కాపలాగా పంపాలని విశ్వామిత్రుడు కోరతాడు. దశరథుడు రాముడిని పంపుతాడు. యజ్ఞం వద్ద రాముడు తాటకి, సుభాహులను వధిస్తాడు. మారీచుడిని తరిమి కొడతాడు.

ఈ ఒక్క సంఘటనే రామాయణం అబద్ధం అని చెప్పేయవచ్చు. ఎలాగో చూడండి.

1. ఎవరిని ప్రత్యక్షం చేసుకోవటానికి యజ్ఞం చేశారు?
2. యజ్ఞానికి రాముడు కాపలా వున్నాడు అంటే, ఏమని అర్థం?

ఇప్పుడు ఒక్కో అంశం చర్చిద్దాం.

### విశ్వామిత్రుడు ఎవరు? ఆయన యజ్ఞం చేస్తారా?

విశ్వామిత్రుడు ఇంద్రపదవి కోసం తపస్సు చేస్తుంటే మేనక వచ్చి విశ్వామిత్రుడితో సంసారం చేసి శకుంతలను కని విశ్వామిత్రుడి చేతిలో పెట్టి పోయిందని ఓ వ్యగ్యమైన కథ ప్రచారం వుంది.

ఆ కథ సంగతి తరువాత... విశ్వామిత్రుడు ఉపనిషత్తుల ఋషి. తపస్సు చేసే వారు తమలో ఆత్మ స్వరూపుడిగా దేవుడిని చూస్తారు. యజ్ఞాలకు తపస్సు చేసే వారు వ్యతిరేకం. అయితే రామాయణంలో విశ్వామిత్రుడు లోకక్షేమం కోసం యజ్ఞం చేసినట్టు కథ రాసి పెట్టారు.

### ఎవరి కోసం యజ్ఞం చేసినట్టు?

లోకం క్షేమంగా వుండాలని, ఎవరిని శాంతింప జేయటానికి యజ్ఞం చేసినట్టు? ఈ విషయంలో రామాయణంలో ఎక్కడ సమాధానం లేదు.

యజ్ఞం చేసింది ఇంద్రుడికి అయితే, అలాంటి యజ్ఞానికి కాపలా కాయాల్సిన దారుణమైన స్థితి రాముడికి ఏం పట్టింది?

ఇలా రాముడిని యజ్ఞాలకు కాపలా కాసినట్టు కథ రాయటం వైష్ణవానికి తీవ్రమైన అవమానం. ఇంద్రభక్తులు, విష్ణువును ఆవమానించటానికి రాసిన కథ రామాయణం.

### మహా భారతానికి రామాయణం పోటీ

వైష్ణవ సిద్ధాంతాన్ని ప్రజలకు దగ్గర చేసింది మహా భారతం, భాగవతం వంటి పవిత్ర గ్రంథాలే. ఉపనిషత్తులను చదవటం కాస్త కష్టంగానూ, బోర్‌గానూ వుంటుంది. అదే ఉపనిషత్తులను కథల రూపంలో ఇవ్వటం ద్వారా వైష్ణవత్వాన్ని, ఉపనిషత్ తత్వ చింతనను సులభంగా ప్రజల్లోకి తీసుకుపోయారు. ఈ పరిస్థితిలో ఇంద్రభక్తులు, అదే విష్ణువును అవమానించటం ద్వారా తమ అజెండాను కథల రూపంలో ప్రజల్లోకి తీసుకు పోవాలని రామాయణాన్ని రాయించారు. మహా భారతానికి, రామాయణం పోటీగా రాసింది అని తెలియటానికి అందులోని ఒక్కో అంశాన్ని

తీసుకుని, దానికి సరిగ్గా పోటీగా రామాయణంలో ఎలాంటి పాత్రను సృష్టించారో తెల్సుకుందాం.

## అక్కడ శకుని - ఇక్కడ మందర

మహాభారతంలో శకుని పాత్ర తెలిసిందే. అదే పద్ధతిలో రామాయణంలో రాణికి దాశీగా మందరను అలాంటి దుష్ట బుద్ధులతోనే సృష్టించారు. ఓ రాజ్యం అల్లకల్లోలం కావటానికి పురుషుడు చెప్పుడు మాటలు వినటమే కాదు, స్త్రీ తన దాసిల చెప్పుడు మాటలు వింటే కూడా అదే పరిస్థితి వస్తుందనే విధంగా మందర పాత్రను సృష్టించారు.

## పాండురాజుకు - దశరథుడికి శాపం

జింకల జంటలో ఓ జింకను వేటాడటంతో, ఏ స్త్రీని కామదృష్టితో దగ్గరకు తీసుకున్నా ప్రాణం పోతుందని పాండురాజుకు జింక శాపం పెడుతుంది. అదే విధంగా శ్రవణుడిని బాణంతో కొట్టి, వారి తల్లిదండ్రుల ద్వారా వృద్ధాప్యంలో పుత్రశోకంతో మరణిస్తావని శాపాన్ని దశరథుడు పొందుతాడు.

## అక్కడ తల్లి మాట - ఇక్కడ తండ్రి మాట

భారతంలో ద్రౌపదిని ఐదుగురికి భార్యగా చేసుకోమని తల్లి ఆజ్ఞ ఇస్తుంది. దాన్ని పాండవులు ఆచరిస్తారు. పాండవులకు అక్కడ తల్లి ఆజ్ఞ ప్రధానం కాగా, రామాయణంలో రాముడికి ఆయన తమ్ముళ్లకు పితృవాక్య పరిపాలన ముఖ్యంగా రాశారు.

## గోరక్షణ చేశాడనే కోపంతో....రాముడు మాంసాహర భక్షణ

కృష్ణావతారంలో విష్ణువు గో సంరక్షణ చేసినట్టు రాశారనే కోపంతో రామావతారంలో రాముడు అన్ని రకాల మాంసాహారాలు తీసుకున్నట్టు, మద్యం పుచ్చుకున్నట్టు ఇంద్ర భక్తులు రాసుకున్నారు. టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణంలో చాలా చోట్ల రాముడి మాంసాహార భక్షణ గురించి వస్తుంది.

## రాముడికి ఒకే భార్య ఎందుకు?

రామాయణం రాసిందే, విష్ణువు భార్యను కి డ్నాప్ చేసినట్టు కథ రాయటానికి. అందువల్ల రాముడికి ఒకే భార్య వుండేలా చేశారు. పైగా వనవాసంలో రాముడితో పాటు వెళ్లిన లక్ష్మణుడితో ఆయన భార్య లేకుండా చేసింది కూడా సీతను కిడ్నాప్ చేసేపుడు లక్ష్మణుడి భార్య అడ్డం వుండకూడదు కాబట్టే.

## గరుడిడిపైన కోపం జటాయువుపై తీర్చుకున్నారు

మహాభారతం మొదటి పర్వంలోనే గరుడుడు, ఇంద్రుడిని అవమానిస్తాడు. రెక్కలోని ఒక ఈకతో ఇంద్రుడి వజ్రాయుధాన్ని కొట్టిపారేస్తాడు. దీన్ని మనసులో పెట్టుకుని సీతను ఎత్తుకుపోయేటపుడు అడ్డుపడ్డ జటాయువు రెక్క నరికినట్టు కథ రాసి ఆనందించారు. జటాయువు, గరుడుడికి అన్న అని కూడా రాశారు. అందువల్ల జటాయువుకు కథలో స్థానం ఇచ్చారు.

## అక్కడ పాచికలు..ఇక్కడ బంగారు జింక

సీతను అపహరించటానికి ఎంచుకున్న బంగారు జింక కథ చాలా విచిత్రమైంది. మహా భారతంలో పాచికలు ఆడటం వల్ల రాజ్యాన్ని కోల్పోతే... రామాయణంలో బంగారు జింకపైన ఆశ పడటం వల్ల సీతారాముల వియోగం ప్రారంభమవుతుంది.
రామాయణం మొత్తం చదివితే రావణుడిని చాలా పెద్ద వీరుడిగా చూపిస్తారు. అయితే బంగారు జింకను అడ్డం పెట్టుకుని రాముడిని, లక్ష్మణుడికి సీతకు దూరం చేసి సీతను ఎత్తుకు పోవాల్సిన అవసరం రాక్షసుడికి ఏముంది?
ప్రీప్లాన్డ్ కథ. ఎలాగైనా సీతను, రాముడిని ఓ సంవత్సరం విడదీసి కథ రాసి ఆడుకోవాలి అని ఇంద్ర భక్తులు భావించారు. రాసినారు.

## ఆత్మవాదులంతా కోతులా?

రామాయణంలో ఎన్ని విధాలుగా వైష్ణవులను కించపరచాలో అన్ని విధాలుగా కించపరిచారు. సుగ్రీవుడు, హనుమంతుడు వున్న పర్వతంగా పేర్కొన్న **ఋష్యమూక పర్వతం** అనే పేరులోనే తపస్సులు చేసే రుషులను కోతులతో పోల్చరనే సత్యం కన్పిస్తోంది. ఆత్మవాదులందరూ శూద్రులు, అంతకంటే తక్కువ కులాల వారుగా చెప్పకనే చెప్పారు.

## శబరి కథ ఎందుకో తెలుసా?

మనం విన్న శబరి కథ వేరు. వాల్మికి రామాయణంలో శబరి కథ వేరు. మాతంగ మహర్షి గొప్పతనం ఏమిటో రాముడికి చూపటానికే శబరి పాత్రను సృష్టించారు. యజ్ఞాలు చేసే మాతంగ మహర్షి గొప్పతనాన్ని, ఆయన వెలిగించిన అగ్ని గుండం సంవత్సరాలైనా వెలుగుతూనే వుందని ఇలా ఏవేవో కొలిచి కొలిచి చెపుతుంది శబరి. అయితే మనకు కాలక్రమంలో పండ్లు తినిపించిన శబరి కథ చెప్పారు. **(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 166 చూడండి)**

**స్నేహం కూడా అగ్ని సాక్షి**

రాముడికి, సుగ్రీవుడికి స్నేహ సంబంధం కూడా అగ్నిసాక్షిగా ఏర్పాటు జరిగినట్టు రామాయణంలో రాశారు. అంటే వైదికుల జీవన విధానం అగ్నిపైన ఎంత తీవ్రంగా ఆధారపడి వుండేదో అర్థం చేసుకోవచ్చు. ఉపనిషత్ దేవుడైన విష్ణువు చేత... వైదిక విధానాన్ని అవలంభింపజేయటం ఈ "అగ్నిసాక్షి" వెనుక వున్న రహస్యం.

## అర్జునుడు భీష్ముడిని చంపినందుకు ప్రతిగా.... వాలిని చాటుగా రాముడి చేత చంపించటం...

భారతంలో అర్జునుడు, భీముడులను వీరాధివీరులుగానే చెప్పినా, వారు తమ శత్రువులపైన విజయం సాధించింది మాత్రం దొంగదారిలోనే. శిఖండిని అడ్డం పెట్టుకుని అర్జునుడు... బీష్ముడిని దెబ్బతీస్తారు.
ద్రోణాచార్యులను ఓ అబద్ధం చెప్పి మట్టు పెడతారు. కర్ణుడిని, రథం భూమిలో దిగబడిపోయినపుడు చంపారు. దుర్యోధనుడిని కూడా తొడలపై అధర్మంగా కొట్టి చంపుతారు.
ఇవ్వన్నీ ఇంద్రభక్తులకు మహాభారతంలో జరిగిన అవమానం.

అందుకే వారు రామాయణంలో, రాముడి వాలిని చెట్టు చాటు నుంచి కొట్టినట్టు కథ రాశారు. అంతే రామ, రావణ యుద్ధంలో కూడా రాముడిని, లక్ష్మణుడిని అనేక రకాలుగా అవమానించారు. అదేలాగో చూడండి..

## మూడు సార్లు చచ్చిబతికిన లక్ష్మణుడు

వాల్మికి రామాయణంలో లక్ష్మణుడు మూడు సార్లు చనిపోతాడు. రెండుసార్లు ఇంద్రజిత్తు చేతిలో, ఒక సారి రావణుడి చేతిలో ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది.

## లక్ష్మణుడిని కాపాడిన గరుడిని గోళ్లు....

మొదటి సారి ఇంద్రజిత్తు దెబ్బకు రాముడు, లక్ష్మణుడు ఇద్దరూ పడిపోతారు. అయితే వారి చనిపోయినట్టు రాయరు. అప్పుడు గరుడుడు వచ్చి తన గోళ్లను రాముడికి, లక్ష్మణుడికి తాకించటం వల్ల వారిరురువురూ బతుకుతారు.

## గరుడిడి గోళ్లకు ఆ శక్తి ఎక్కడిది?

గరుడుడు లక్ష్మణుని తన గోళ్లతో తాకగానే లక్ష్మణుడిలో ప్రాణం తిరిగి వస్తుంది. **(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 309 చూడండి)** గరుడుడి గోళ్ళ స్పర్శ వల్ల వారి గాయాలు మటు మాయమైపోతాయి.
దీని వెనుక మర్మం అర్థం కావాలంటే మీరు భారతం చదివి వుండాలి. భారతం మొదట్లో గరుడుడు అమృత కలశాన్ని ఎత్తుకు వచ్చినట్టు రాశారు. అలా ఎత్తుకు వచ్చినందుకు వల్ల గరుడుడి గోళ్లకు అమృతతత్వం సిద్ధించినట్టు గొప్పలు పోతూ... రామాయణంలో ఈ సంఘటనను రాసి పెట్టుకున్నారు.

## తర్వాత కాపాడిన ఆంజనేయుడు

లక్ష్మణుడు, రామాయణంలో మూడు సార్లు దెబ్బతింటాడు. మొదటి సారి గరుడుడు కాపాడ తాడు. రెండోసారి, మూడోసారి ఆంజనేయుడు సంజీవిని పర్వతాన్ని తెచ్చి లక్ష్మణుడిని కాపాడతాడు.

## ఇలా సంజీవినితో కాపాడటం ఆత్మతత్వానికి వ్యతిరేకం కాదా?

లక్ష్మణుడిని సంజీవిని పర్వతాన్ని తెచ్చి కాపాడినట్టు రాసినా, గరుడుడు తన గోళ్లతో కాపాడినట్టు రాసినా దాని వెనుక వున్న అసలు కుట్రను ఎవ్వరూ పట్టించుకోక పోవటం ఆశ్చర్యం కల్గించే అంశం. మనిషిలో ఆత్మ వుంటుందనే వాదన వైష్ణవానిది.
అలా కాదు పంచభూతాలే ప్రధానం. ప్రాణం అంటూ ప్రత్యేకంగా వుండదు అనేది ఇంద్రవాదుల వాదన. ఇప్పుడు సంజీవినితో బతికిస్తే... పంచభూతాలు తిరిగి పని చేయటం ప్రారంభమై మనిషి బతికినట్టా? లేదూ శరీరాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయిన ఆత్మ సంజీవిని వల్ల తిరిగి వచ్చినట్టు భావించాలా? రామాయణంలోని ఈ సంఘటనను మనం ఏ విధంగా తీసుకోవాలి అనే దాన్ని బట్టి ఆత్మతత్వమా? ఇంద్రవాదమా? అనేది తెలుతుంది. కాబట్టి రామాయణం అబద్ధాలతో, వైష్ణవ ద్వేషంతో రాసిన కథగా గ్రహించటం ఉత్తమం. అలాకాక ఇలాంటి వన్నీ జరిగాయని నమ్మితే సైద్ధాంతికంగా వైష్ణవం తన సిద్ధాంతాన్ని తానే దెబ్బకొట్టుకున్నట్టు అవుతుంది.

## రావణ సంహారంలో ఇంద్రుడి సహాయం

రామాయణంలో వైష్ణవంపై జరిగిన దాడిలో అత్యంత దారుణమైనది ఇంద్రుడు రాముడికి రథం పంపటం. రావణుడితో చివరి సంగ్రామం జరిగే సమయంలో రావణుడు రథంపై నుంచి రాముడు నేలపై నుంచి యుద్ధం చేస్తుంటారు. అప్పుడు దేవగణాలు ఇది అసమ సంగ్రామం అని చెపితే ఇంద్రుడు, మాతల్లితో రాముడికి తన రథాన్ని తీసుకుపొమ్మని చెపుతాడు. మాతల్లి ఇంద్ర రథాన్ని రాముడి వద్దకు తీసుకుపోతే, ఆ రథానికి రాముడు పూజలు చేసి, అందులో ఎక్కి రావణుడిని సంహరిస్తాడు. **(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 346 చూడండి)**

## రాముడి నోట ఆత్మహత్య మాట

బంధువులను సంహరించలేక యుద్ధం చేయలేక పోయిన అర్జునుడికి హితబోధ చేసి, కర్తవ్య దీక్ష ఇచ్చిన విష్ణువు - రామాయణంలో చిన్న చిన్న సంఘటనలకే కుంగిపోయి ఆత్మ హత్య చేసుకుంటాను అని పదే పదే చెప్పేలా కథ రాసి పెట్టారు. సుగ్రీవుడిపైన దాడి జరుగుతుంది. సుగ్రీవుడు చనిపోయాడేమో అనే అభిప్రాయంలో ఒక సారి ఇలాగే అంటాడు. అలాగే లక్ష్మణుడికి ప్రాణా పాయం సమయంలోనూ, విభీషణుడికి ఇబ్బంది కల్గినప్పుడు కూడా ఇలాగే అంటాడు.
**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 304 - 308 చూడండి)**

## రావణుడు వినే సుప్రభాతం : వేదం

ఇంద్రుడికి - రావణాసుడికి వున్న సంబంధం చాలా విచిత్రమైంది. ఒకానొక చోట రావణాసురుడి కుమారుడు ఇంద్రజిత్తు తాను ఇంద్రుడిని బంధించినట్టు చెప్పుకుంటాడు.
రావణాసురుడు కూడా తాను ఇంద్రుడిని జయించినట్టు చెప్పుకుంటాడు. అయితే రావణాసుడిని నిద్ర లేపటానికి పాడే సుప్రభాతం ఏమిటో తెలుసా?
వేదం, ఇంద్రస్తుతి వున్న వేదాన్ని రావణాసురుడు ఎందుకు సుప్రభాతంగా వినాలి?
**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 247 చూడండి)**
దీనిని బట్టి రామాయణంలో విష్ణువును అవమానించేందుకు కథ రాసిన మెయిన్ విలన్లు ఇంద్రభక్తులే అని చాలా స్పష్టంగా అర్థం అయిపోతోంది.

## రామునినోట ఆదిత్యహృదయం అనంగీకారం....

రాముడి చేత సూర్యుడి పూజ చేయించటం కూడా వైదికుల కుట్రలో భాగమే. మనం రాముడు పూజ చేశాడు కాబట్టి సూర్యుడిని ప్రత్యక్ష దైవంగా భావించాలి అని భావిస్తాం. అయితే ఆత్మతత్వానికి ఇది విరుద్ధం.
ఉపనిషత్తులు సూర్యుడిలో అంతర్యామి విష్ణువు (బ్రహ్మ) అని చెపుతుంది. అంటే సూర్యుడిలో, చంద్రుడిలో, సకల చరాచర

సృష్టిలో అంతర్యామిగా విష్ణువు వుంటాడు. అలాంపుడు... తాను అంతర్యామిగా వున్న సూర్యుడికి... రాముడు పూజించటం అంటే ఏమని అర్థం?
వేదాల్లో ఇంద్రుడి పరివార దేవత అగ్ని, సూర్యుడు తదితరులు. సూర్యుని పూజించినా వేదాలకు మర్యాద ఇచ్చినట్టే. అందుకే రాముడు సూర్యపూజ చేసినట్టు కథ రాసుకున్నారు. ఇది కూడా కుట్ర. ఇది వైష్ణవానికి అభ్యంతరకరం. అంగీకారం కాదు.

## లంకావారథి కట్టింది ఎవరు?

రామాయణం జరిగిందా? లేదా? అనే విషయంలో అత్యంత ప్రముఖమైన పాత్ర పోషించేది లంకకు కట్టిన వారధి. రామాయణంలో వారధి గురించి ఏమని వుందో తెలుసు కుని, తర్వాత నిజా నిజాల గురించి చర్చిద్దాం.

## 5 రోజుల్లో బ్రిడ్జి

లంకకు వారధిని నిర్మించటానికి కపి సైన్యానికి అయిదు రోజుల సమయం పట్టింది.
మొదటి రోజు : 14 యోజనాలు
రెండవ రోజు : 20 యోజనాలు
మూడవ రోజు : 21 యోజనాలు
నాల్గవ రోజు : 22 యోజనాలు
అయిదవ రోజు : 23 యోజనాలు
మొత్తం : 100యోజనాలను, అయిదు రోజుల్లో నిర్మించినట్టు రామాయణంలో వుంది.
వారధి పొడవు : వంద యోజనాలు
వెడల్పు : 10 యోజనాలు

## చరిత్ర ఏం చెపుతోంది?

తమిళ సాహిత్యంలో చాలా కీలకమైన స్థానం "కన్నగి" కథకు వుంది. కన్నగి తన పాతివ్రత్యాన్ని నిరూపించుకుని మధుర నగరాన్ని తగల బెట్టేస్తుంది. ఆ తర్వాత ఆమె తమిళనాడు నుంచి లంకకు నడిచి వెళ్లినట్టు తమిళ సాహిత్యాన్ని బట్టి తెలుస్తోంది. అందుకు తగ్గట్టు కన్నగి ఆలయాలు లంకలో కూడా నిర్మితమై వున్నాయి.
పైగా మన దేశ చరిత్రను పరిశీలిస్తే క్రీ॥శ॥2కు పూర్వం శ్రీలంక రాజులు - తమిళరాజులు ఒక్కరే. లంకరాజుల ఏలుబడిలోనే తమిళనాడు, కేరళ, కర్నాటకల్లోని పలు ప్రాంతాలు వున్నట్టు తెలుస్తోంది. అంటే వారి రాకపోకలకు అనువుగా ప్రకృతి సిద్ధమైన వారధి వుంది.

## భూగోళ శాస్త్రం ఏం చెపుతోంది?

ఒక్కప్పట్లో లంక భారతదేశానికి అతుక్కునే వుండేది. కాలక్రమంలో విడిపోయింది. పైగా భారతదేశం కూడా ద్వీపంలా వుండేది. భారతదేశం ద్వీపకల్పం అయిన సమయంలోనే హిమాలయ పర్వతాలు ఏర్పడ్డాయి. భారతదేశం మొత్తం ఉత్తరం వైపు ప్రయాణించి ఢీ కొనటంతో, ఆ ఒత్తిడి వల్ల హిమాలయ పర్వతాలు ఏర్పడినట్టు పరిశోధకులు చెపుతున్నారు. దీని బట్టి చూస్తే కూడా కోట్లాది సంవత్సరాల క్రితం ప్రత్యేకంగా శ్రీలంక లేనట్టు కన్పిస్తోంది. దీన్ని బట్టి కూడా లంకకు వారధి కట్టడం అబద్ధం.
వైష్ణవాన్ని అవమానపరచటానికి వైదికులు దేశమంతా తిరిగి ఎలాంటి ఆధారాలతో కథ చెపితే చెల్లుబాటవుతుందో ఊహించి రామాయణాన్ని చెప్పినట్టు కన్పిస్తోంది.
పక్క పేజీ నుంచి సీతకు - రామాయణంలో జరిగిన అవమానాలు ఇచ్చాం. వాటిని చదివిన తర్వాత అయినా రామాయణం వైష్ణవాన్ని అవమానించటానికి రాసిన కథ అని కచ్చితంగా గ్రహిస్తారు. రామాయణాన్ని నమ్మితే... ఉపనిషత్తుల్లోని ఆత్మతత్వాన్ని.... అవమానించినట్టే. భారతదేశంలోని తాత్వికమతం... వైదికమతంలలో వైదికమతం వైపు వున్నట్టే.

## పాండవులకు.. 13 సంవత్సరాలు... అరణ్యావాసం
## రాముడికి... 14 సంవత్సరాలు...అరణ్యావాసం
### అరణ్యావాసంలోనూ విష్ణువుపైన
### కక్ష తీర్చుకుని కథరాసిన ఇంద్ర భక్తులు

మహాభారతంలో పాండవులకు 12 సంవత్సరాల అరణ్యావాసం, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం విధించి తాత్వికులు... మహాభారత కథ రాశారు.
ఆ కోపంతో వైదికులు... రామాయణంలో విష్ణువుకు అందుకు అదనంగా ఓ సంవత్సరం కలిపి 14 సంవత్సరాల అరణ్యావాసం విధించారు.

## వైదిక దేవుళ్లే పాండవులు...

వైదికులు పాండవులను, వేదాల్లోని తమ దేవుళ్లకు ప్రతి రూపంగానే భావించారు. వారిని అరణ్యావాసం పంపితే... అందుకు కక్షగా రాముడిని అరణ్యావాసం పంపాలని కక్ష కట్టి రామాయణ కథలో ఓ సంవత్సరం అధికంగా పెట్టి మరీ అడవికి అరణ్యావాసంకు పంపారు.
పైగా వైదిక మతస్తులు... తాత్విక మతస్తులు... ఒకరిపై ఒకరు కక్ష కట్టి రాసుకున్నవే రామాయణం.. మహాభారతం.

## బైబిల్‌లో పాతనిబంధనకు జరిగిన అవమానానికి... ఖురాన్‌లో జవాబు...

వైదిక మతానికి... తాత్విక మతానికి జరిగిన ఈ సైద్ధాంతిక పరమైన యుద్ధం భారతదేశంలోనే కాదు. పాశ్చాత్యదేశాల్లో కూడా జరిగింది.
బైబిల్‌లోని పాత నిబంధన వైదికమతం.
వైదిక మతాన్ని బైబిల్‌లోని కొత్త నిబంధన అవమానించింది.
కొత్త నిబంధనలో... పాత నిబంధనకు జరిగిన అవమానానికి ఖురాన్‌లో సమాధానం లభిస్తుంది.
ఆ వివరాలు ఇదే గ్రంథంలోని బైబిల్, ఖురాన్ పుస్తకాల్లో చూడండి.

## ద్రౌపది చీరలాగినందుకు...
## సీతను అపహరణ కథ వెనుక...

మహాభారతంలో ద్రౌపది చీర లాగినట్టు కథ రాశారు.
ఆమెను కృష్ణుడు రక్షించాడు.
రామాయణంలో సీతను ఏకంగా కిడ్నాప్ చేసినట్టు కథరాశారు.
అంతేకాదు.. సీతను ఎత్తుకు పోవటం నుంచి తిరిగి అయోధ్యకు

**చేరుకోవటం, ఆ తర్వాత మళ్ళీఅడవికి పంపటం... నానా మాటలు మాట్లాడేలా చేసి, ఏడిపించి, హింసించి నానా బాధలు పెట్టినట్టు... చివరకు వైదికుల "అగ్ని" పరీక్ష కూడా చేశారు. ఇవ్వన్నీ వైదికుల (ఇంద్రభక్తుల) కక్షసాధింపు కథే.**

మహాభారతంలో పాండవులకు, ద్రౌపదికి ఏం జరిగినట్టు కథలో రాసి వున్నా... వైదిక మతస్తులైన ఇంద్ర భక్తులు సీరియస్‌గా తీసుకుంటారని ఇది వరకే చెప్పాం.

సీత విషయంలో అదే జరిగింది.

ద్రౌపదిని, దుశ్శాశనుడు సభలో కొంగుపట్టి, జుట్టు పట్టిలాగి అవమానిస్తాడు.

యజ్ఞ గుండానికి జరిగిన అవమానం అది.

యజ్ఞగుండానికి (ద్రౌపది)కి జరిగిన అవమానాన్నుంచి కాపాడింది... శూద్రుడైన కృష్ణుడు. వైదికులకు ఇది తీవ్రమైన అవమానం.

వైదికుల దేవుళ్లైన పాండవుల భార్యకు జరిగిన అవమానం...

తాత్వికుల దేవుడి భార్యకు కూడా అంతకంటే ఎక్కువ అవమానం చేసి కథరాయాలి.

ఎలా ఎలా అవమానించారో తెలుసుకోవటానికి... నేరుగా రామాయణంలో సీత అపహరణ ఘట్టానికి పోద్దాం.

## మాయలేడి కోసం లక్ష్మణుడికి అనరాని మాటలు అనే సీత

సీత ఎలాగైనా కిడ్నాప్ కావాలి. ఇందుకు రావణుడు వచ్చే సమయానికి ఎవరూ లేని వాతావరణం కావాలి. ఇందుకోసం ఇంద్రవాదులు లక్ష్మణుడి భార్య అరణ్యవాసానికి రాకుండా చూసుకున్నారు.

మాయలేడి కోసం మొదట రాముడు కాకుండా, లక్ష్మణుడు పోయి వుంటే కథ వేరేగా వుండేది. అలాకాకుండా మొదట రాముడు వెళ్లేలా చేసి, ఆ తర్వాత మారీచుడి అరుపులకు లక్ష్మణుడు వెళ్లేలా చేయటానికి సీతతో అనరాని మాటలు అనిపించారు.

## శివదనస్సుతో ఆడుకున్న సీత శివదనస్సును ఎత్తలేక పోయిన రావణాసుడిని చంపేయవచ్చు కదా!

ఇక్కడ మరో గమ్మత్తైన ఆలోచన వస్తుంది. రావణాసురుడు వచ్చినప్పుడు సీతే - రావణాసురుడిని స్పాట్‌లో ఎందుకు చంపేయలేదు?

శివదనస్సును ఆడుకుంటూ జరిపిన సీతకు.. శివదనస్సును ఎత్తలేక పోయిన రావణుడు ఒకలెక్కా. ఈ విషయానికి రామాయణంలో సమాధానం లేదు.

## నరకాసుడిని చంపిన సత్యభామ...

అందుకే వైష్ణవులు సత్యభామతో ఆ పని చేయించారు. సీతాపహరణను సమ్మతించకనే సత్యభామతో నరకాసురుడిని చంపించారు.

## అపహరణకు ముందు సీత అంగంగా వర్ణన చేసే రావణాసురుడు

సీతను ఎత్తుకు పోవటానికి రావణాసురుడు వచ్చే సమయానికి సీత మాయలేడి కోసం వెళ్ళిన రాముడు ఏమయ్యాడో అనే టెన్షన్‌లో వుంటుంది. అయితే ఆ సమయంలో వచ్చిన రావణుడు, వాల్మికి రామాయణంలో సీతతోనే సీత అంగాంగాలను వర్ణించి... ఇంత అందంగా వున్నావు ఇక్కడ ఏం చేస్తున్నావు అని అడిగిస్తారు. రాక్షసుడు తన అంగాలను అలా వర్ణిస్తుంటే సీత ఏమి అనదు. "కూర్చోండి మా వారు వస్తారు" అని ఆసనం చూపిస్తారు. ఎంత దారుణమైన కథ.

**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 148 చూడండి)**

## భారతంలో ద్రౌపదిని లాక్కొచ్చినట్టు... సీతను ఎత్తుకుపోయిన రావణుడు...

రావణాసురుడు, సీతను ఎత్తుకుపోయేటపుడు ఆమెను తాకకుండా భూమితో సహా పెకిలించకుపోయినట్టు మనం కథ చదువుతాం. అలా తీసుకుపోవటానికి కారణంగా ఓ కథను చదువుతాం. అయితే మూల రామాయణంలో అలాలేదు.

సీతతో అప్పటికి నానా రకాల మాటలు మాట్లాడి "ఎడం చేత్తో ఆమె సిగపట్టి, కుడిచేత్తో ఊరు భాగాన్ని బిగించి ఒక్క అంగలో లేవనెత్తి రథం మీద ఒడిలో కూర్చోబెట్టుకున్నాడు. రథం గగన మార్గాన సాగింది"

ఇది సీతమ్మను ఎత్తుకు పోయినప్పుడు వున్న వర్ణన.

మహాభారతంలో ద్రౌపదిని దుశ్శాసనుడు ఇలాగే లాక్కుని వస్తాడు కదా! అక్కడ అలా రాయటం కూడా తప్పే కదా! ఆనాటి వైదికుల బాధను కూడా అర్థం చేసుకోవాలి కదా!

**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 150 చూడండి)**

## ఎంత అరచినా ఎవ్వరూ కాపాడరు..?

ద్రౌపది తన వస్త్రాలను లాగేస్తుంటే, ఆర్తనాదం చేస్తే శ్రీకృష్ణుడు వచ్చి కాపాడినట్టు భారతంలో వుంది. అయితే సీతను ఎత్తుకుపోయేటపుడు ఎంత అరిచినా ఏ దేవత కాపాడదు. జటాయువు వచ్చి కాపాడే ప్రయత్నం చేస్తాడు. దాని వెనుక వున్న కుట్ర ఇది వరకే చర్చిచ్చాం.

## జటాయువును నరికిన తర్వాత సీతను భుజాన వేసుకుని....

సీతను కాపాడటానికి జటాయువు రావటంతో రావణుడు ఆ పక్షిని నరుకుతాడు. పక్షి స్పృహ కోల్పోతుంది. సీత పరుగున జటాయువు వద్దకు పోయి గోలుగోలున ఏడుస్తుంది.

రావణుడు ఆమెను సమీపించబోగా తప్పించుకో బోతుంది. కాని రావణుడు వదలలేదు. భుజం మీద వేసుకుని గగనవీధికి ఎగిరాడు. లంకానగరాభిముఖంగా సాగుతున్నాడు. సీత రోదిస్తున్నది. ఆమె సిగలో పూలు రాలి పోతున్నాయి. మెడలోని హారాలు తెగి రత్నాలు మణులు నేలకు జారుతున్నాయి. కన్నీరు ధారగా పడుతున్నాయి." ఇది సీత అపహరణ గురించి వాల్మికి రామాయణంలో వున్న వర్ణన. **(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 151 చూడండి)**

## సీతకు ఇంద్రుడి పాయసం

సీతాపహరణ కథ ఇంద్రభక్తుల కుట్రలో భాగమే అనేందుకు సాక్ష్యం. సీతకు ప్రతి రోజు ఇంద్రుడు పాయసం ఇవ్వటం. సీత,

రావణాసురుడు ఇచ్చే తిండి తినదు. ఈ పరిస్థితిలో ఇంద్రుడు రోజు సీతకు పాయసం పంపినట్టు రామాయణంలో రాసుకున్నారు. ఆ పాయసాన్ని సీత... రామలక్ష్మణులకు నివేదన చేసి... మిగిలిన దానితో జీవిస్తుంటారట.

దేవుడిని ప్రేమిస్తే... వైదికులు.. తాత్వికుల మహాభారత కథకు రెచ్చిపోయి ఎలా రామాయణ కథ రాశారో అర్థం అవుతుంది.

ఇరు వర్గాలు ఏ మాత్రం భయం, భక్తి లేకుండా... రెచ్చిపోయి ఎలా పరమత దేవుళ్లను అవమానించుకున్నారో అర్థం అవుతుంది. బాధకలుగుతుంది.

**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 222 చూడండి)**

## సీతను క్షణ క్షణం ఏడిపించిన శాడిస్టులు

రాసింది కథ. అలాంటపుడు ఇంత శాడిజంతో కథ రాయటం ఏమైన న్యాయమా? సీతను ఎంతలా ఏడిపిస్తారంటే...

రాముడు లంకలోకి వచ్చేస్తాడు. ఈ పరిస్థితిలో ఎలాగైనా సీతను ఒప్పించి తనదాన్ని చేసేసు కుంటే యుద్ధగండం తప్పుతుందనే ఆలోచనతో రాముడి తలకాయను నరికి సీత ముందుకు తీసుకుపోయి విసిరి వేస్తాడు. ఆ తలకాయను చూసిన సీత విలవిలలాడిపోతుంది. మూర్ఛ పోతుంది. తన తల నరికేయమని రావణాసురుడిని వేడుకుంటుంది. ఎవరో పిలిస్తే రావణుడు అటుపోతాడు. రాముడి తల మాయం అవుతుంది. రాక్షసులు ఇదంతా రావణుడి మాయ అని సర్ది చెపుతారు. ఇలా సీతను ఏడిపించి వైదికులు (ఇంద్ర భక్తులు) ఏం సంతోషపడినట్టు? ఇలా ఒకసారి కాదు.

ఇంద్రజిత్తు వల్ల రామలక్ష్మణులు స్పృహ కోల్పోతే వారు చనిపోయారు కాబట్టి సీతను పుష్పక విమానంలో వెళ్లి చూపించి రమ్మని రావణుడు రాక్షసస్త్రీలను ఆదేశిస్తాడు. అప్పుడు సీత పడే బాధను చదవలేము. ఆ విధంగా రాశారు.

**(టిటిడి ముద్రించిన ఉషశ్రీ రామాయణం పేజీ : 300 మరియు 307లలో చూడండి)**

## ఒక సంవత్సరం అజ్ఞాతవాసానికి... ఒక సంవత్సరం వియోగవాసం...

మహాభారతంలో ఇంద్రుడికి.. ఆయన పరివారానికి ఒక సంవత్సరం అజ్ఞాతవాసం...

రామాయణంలో... రాముడికి... అజ్ఞాతవాసం కంటే కఠినమైన సీతారాముల వియోగవాసాన్ని ఓ సంవత్సరం విధించారు.

సంవత్సరం రోజుల్లో వియోగవాసం ముగించాలని ఏం చేశారంటే...

## రాముడు ఓ సంవత్సరం రాకుంటే రావణుడితో పెళ్లి

పాండవులు అజ్ఞాతవాసంలో ఎవరికంటికైనా కన్పిస్తే మళ్లీ అరణ్యవాసం అని మహాభారతంలో రాశారు తాత్వికులు.. అందుకు కోపంతో వైదికులు... రాముడి వియోగవాసంలో అంతకంటే దారుణమైన అంశం రాశారు. ఓ సంవత్సరంలో రాముడు తనను తీసుకుపోయేందుకు రాక పోతే, సీత రావణాసురుడిని పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చిందని రావణాసురుడు తన మంత్రులకు వివరిస్తాడు. సీతతో నేరుగా ఆ మాట చెప్పించకుండా... రావణుడితో చెప్పినట్టు... ఆయన మంత్రులకు ఆ విషయం తెలిపినట్టు.. రాసి... ఇంద్రభక్తులు ఏం సాధించుకున్నట్టు? పాండవుల అజ్ఞాతవాసంలో ఒక ఏడాది ఎవరికి కనబడకుండా తంటాలు పడ్డారు కదా! అందుకు ఈ కక్ష. ఏడాది వియోగవాసంలో ఇంత దారుణమైన కథ రాశారు.

## 'యజ్ఞగుండం' ద్రౌపదితో పంచపాండువులను తిట్టించారని సీతతో రాముడిని తిట్టించారు...

భారతంలో ద్రౌపదితో గొప్ప గొప్ప మాటలు చెప్పించారు. ఒక రకంగా చెప్పాలంటే భీముడు, ద్రౌపది మాత్రం ఆత్మవాదాన్ని భుజన వేసుకుని మాట్లాడుతారు. అయితే రామాయణంలో వైదికులు (ఇంద్ర భక్తులు) సీతతో బలహీనమైన మాటలు మాట్లాడించి సీతను కించపరిచారు.

1. హనుమంతుడిపైన ఎక్కి వెళ్లిపోయి వుంటే పోయేది (రావణాసురుడు సీతను చంపటానికి వస్తున్నపుడు)
2. రాముడిని తిట్టించటం
3. జీవితంలో బాధలు పడలేక చింత పడి మాట్లాడటం ఇలా వుంటుంది సీత పాత్ర.

ఎందుకు ఇది...? ద్రౌపది కూడా పంచపాండవులను కించపరుస్తారు. వైదిక దేవుళ్లను యజ్ఞగుండానికి ప్రతిరూపమైన ద్రౌపదితో కించపరిచారు. అందుకే సీతచేత రాముడిని అలా అనిపించారు.

## సీతకు వేద"అగ్ని"తో శీలపరీక్ష...

రావణ సంహారం తర్వాత సీతను చూడటానికి రాముడు పోడు. విభీషణుడికి పంపి పిలుచుకు రమ్మంటాడు.

"నేను నా ప్రతీకారం తీర్చుకున్నాను. నీ కోసం ఇదంతా చేయలేదు. నా వంశ గౌరవం కోసం చేశారు. ఇప్పుడు నీ శీలాన్ని విశ్వసించలేను. రోగగ్రస్త నేత్రాలకు దీపం ఎలా వుంటుందో అలా వున్నావు నువ్వు నాకు, నీ యిష్టం వచ్చిన చోటికి వెళ్లు అంటాడు. రావణుడి ఇంట వున్న నిన్ను, ఆ కామాంధుని ఒడిలో కూర్చుని వచ్చిన నిన్ను గ్రహిస్తే నా వంశ గౌరవం ఏమవుతుంది. ఇదిగో లక్ష్మణుడువున్నాడు, భరత శత్రుఘ్నులున్నారు. సుగ్రీవుడు, విభీషణుడు వీళ్లతో ఎవరితో పోతావో పోనీ మనసు ఎవరిక ఈమ వుండే వారితో వెళ్ళు" అని రాముడు సీతతో అంటాడు.

రామాయణం మొత్తంలో ఇది వైష్ణవులకు దారుణమైన అవమానం. దీనికంటే దారుణమైన విషయం వేదాల్లో దేవుడైన అగ్నితో - సీతకు శీల పరీక్ష చేయటం.

వైదికులు రాసిన ఈ పిచ్చి కథను నమ్మటం అంటే తాత్వికమతాన్ని చాలా తీవ్రాతి తీవ్రంగా అవమానించటం.

## బైబిల్‌లో ఏసును వైదిక బలికి బలి ఇచ్చినట్టు...

ఏసు ఆత్మతత్వాన్ని... తాత్విక మతాన్ని... దేవుడికి పేరు పెట్టకుండా... 'తండ్రి' అని చెప్పి ప్రచారం చేశారు. అయితే ఏసు శిష్యులు... ఏసు తరువాత బైబిల్‌లో తమ రాతలు రాస్తూ ఏకంగా ఏసునే వైదిక బలికి బలి ఇచ్చేశారు.

భారతదేశంలో రామాయణాన్ని నమ్మితే... తాత్వికమతానికి ఎంత అవమానమో... బైబిల్‌లో... ఏసును ప్రతి ఆదివారం వైదిక బలికి బలి ఇవ్వటానికి సమ్మతిస్తే... తాత్వికమతానికి అంతకంటే ఎక్కువ అవమానం. ఈ విషయాలు బైబిల్ పుస్తకంలో చూడండి.

## ఉడయవర్లే... రామానుజాచార్యులు కాదు...!

హిందుమతంలో త్రిమతాచార్యులున్నారు. అందులో శంకరా చార్యులు ఒకరు. ఆయన అద్వైతం చెప్పారు. రెండవ వారు విశిష్టద్వైతం చెప్పారు. ఆయన ఉడయవర్ .ఈయన్నే ఇప్పుడు రామానుజాచార్యలు అని పిలుస్తున్నారు. మూడవ వారు మద్వాచార్యులు. ఉడయవర్ ను రామానుజాచార్యులు అని పిలవటం తగదు. రాముడికి అనుజుడు అంటే తమ్ముడు... లక్ష్మణుడిగా.. అలా పిలుస్తారు. తాత్విక సిద్ధాంతాన్ని చెప్పిన ఉడయవర్లను...(శ్రీరంగంలో.. కంచిలో ఆయన మొదటిపేరు ఇదే) రామానుజా చార్యులు అని పిలవటం ఆయన్ను అవమానించటమే అవుతుంది. ఉడయవర్లు అనేది ఆయన పేరు. పైగా ఉడయవర్లు తిరుపతికి వచ్చినపుడు అలిపిరి వద్ద రామాయణ పాఠాలు విన్నారు.

## వాల్మీకి రామయణం యదాతథంలోనూ చూడవచ్చు

**(నోట్ : రామాయణం రెఫరెన్సుగా వాల్మీకి రామాయణాన్ని కూడా టీటీడీ ఇటీవల యదాతథంగా ముద్రించింది. దానిలో కూడా ఇవే అంశాలున్నాయి. వైదికులు... తాత్వీక మతాన్ని అవమానించాలని రాముడి పైన, సీతపైన రాసిన పిచ్చి రాతలు ఇంకా ఎన్నో దారుణంగా వున్నాయి. ఈ పుస్తకం చదివేవారికి క్లుప్తంగా వుంటుందని ఉషశ్రీగారి రామాయణాన్ని రెఫర్ చేస్తున్నాం. సందేహం వున్న వారు... వాల్మీకి పూర్తి రామాయణంలో కూడా ఇదే అంశాలను చూసుకోగలరు)**

## పురాణాల్లోనూ వైష్ణవానికి.. శైవానికి మధ్య ఇదే పోరు...

భారతీయ ఆధ్యాత్మిక సాహిత్యంలో మిగిలిన పురాణాల పాత్ర కూడా కీలకం. ఇతిహాసాలు, భాగవతంలోనే కాదు. మిగిలిన పురాణాల్లో కూడా వైదిక మతానికి, తాత్విక మతానికి ఇదే గొడవ. వేదాల్లో, ఉపనిషత్తుల్లో, ఇతిహాసాల్లో, భాగవతంలో వున్న ఆధ్యాత్మిక ఆట... మిగిలిన పురాణాల్లో కూడా కొనసాగింది. కాకుంటే అక్కడ ఇంద్రుడి స్థానంలోకి శివుడిని పేర్కొన్నారు. ఆట ఎందుకు మొదలైందో కూడా మరచిపోయి, పోటా పోటీగా రాస్తూనే వున్నారు. వీళ్లు కొట్టుకోవటమే కాకుండా... రాజుల మధ్య కూడా ఇదే అంశంలో తగువులు...

స్వమతం.. అన్యమతం... అనే ధోరణి...

హిందు పండుగలు కూడా వైదిక... తాత్వీక మతాల మధ్య పోటీతోనే ఏర్పడ్డాయి.

వైదికానికి.. తాత్వికానికి మధ్య కొనసాగింది. అందుకే పరస్పర దేవుళ్ల కథలను వక్రీకరించారు. పురాణాల్లో కేవలం ఈ రెండు వర్గాల మధ్య వైషమ్యాలే కాదు. ఆధ్యాత్మిక రహస్యాలు కూడా వున్నాయి.

### శ్రీవారిని తన్నిన కథరాసి కక్ష తీర్చుకున్న ఇంద్రభక్తులు

# తిరుమల దేవుడికీ తప్పని 'కథల' తిప్పలు

రామాయణంలోనూ, మిగిలిన అవతారాల్లోనూ వైదికులు ఎలాగైతే తాత్విక మతాన్ని, తాత్విక మత దేవుడిని కించపరచి కథలు రాశారో అలాగే తిరుమల వేంకటేశ్వరస్వామిని కూడా తీవ్రాతి తీవ్రంగా కించపరచి కథ రాశారు. ఆ కథను మొదట తెలుసుకుని... ఆ తరువాత ఎలా అవమానం జరిగిందో తెలుసుకుందాం.

## యజ్ఞ అర్హతకు పరీక్ష....

వేంకటేశ్వర కళ్యాణం పేరుతో మనకు లభించే శ్రీవారిచరిత్ర పుస్తకం... "కలియుగంలో యజ్ఞాలు ఎవరికిచేయాలి" అనేఆలోచనతో మొదలవుతుంది.

1. యజ్ఞ అర్హత ఎవరికి వుందో నిర్ణయించాల్సిందిగా భృగువు అనే రుషికి బాధ్యత అప్పగిస్తారు.

## సంగీతం విన్నందుకు బ్రహ్మకు శాపం...

భృగువు మొదట సత్యలోకంలోని బ్రహ్మ దగ్గరకు పోతాడు! అప్పుడు బ్రహ్మ - సరస్వతీ దేవి పాడుతున్న సంగీతాన్ని వింటూ వుంటాడట.

పాటలు వింటూ వుండటంతో భృగువుకు కోపం వచ్చేస్తుంది. వెంటనే ఆయన బ్రహ్మకు ఆలయమే వుండదు అని శాపం పెడతాడు.

## పార్వతిని ప్రేమించినందుకు లింగ రూపానికి శివుడు పరిమితం..?

సత్యలోకం నుంచి భృగువు కైలాసగిరికి పోతాడు. అక్కడ శివుడు, తన భార్య పార్వతితో ప్రేమగా వుంటాడట. దీంతో భృగువుకు కోపం వస్తుంది. శివుడికి, కలియుగంలో లింగపూజే అని శపిస్తాడు.

## ఉత్తిపుణ్యానికి విష్ణువుకు వక్షస్థలంపైన తన్నులు...

కైలాసం నుంచి వైకుంఠానికి వస్తాడు భృగువు. అక్కడ పాలకడలిపైన శేషతల్పంలో విష్ణువు పవళించి వుంటాడు. లక్ష్మి, విష్ణువు కాళ్లు వొత్తుతూ వుంటుంది.

భృగువు రాకను పట్టించుకోలేదని... విష్ణువు వక్షస్థలంపైన తంతాడు. విష్ణువు వెంటనే భృగువు కాళ్లు పట్టుకుని, ముని అరికాళ్లలోని కంటిని చిదుముతాడు. లక్ష్మి తన నివాసస్థానాన్ని ముని తన్నాడని అలిగి భూలోకం లోకి వచ్చేస్తుంది. లక్ష్మి తనను వదిలి వచ్చేసిందని, విష్ణువు భూలోకంలోకి వచ్చి నానా అవస్థలు పడి చివరికి లక్ష్మిదేవితో ఏకం అవుతారు. ఇది క్లుప్తంగా వేంకటేశ్వరస్వామి వారి గురించి వైదికులు రాసిన కథ.

## వైష్ణవానికి ఎంత అవమానం...

విష్ణు అవతారం విషయంలో మొదటి నుంచి వైదికులు (ఇంద్రవాదులు), వైష్ణవాన్ని ఎంత తీవ్రంగా అవమాన పరిచింది ఇప్పటి వరకు చర్చిస్తూనే వచ్చాం. వేంకటేశ్వరస్వామి విషయంలో అయినా వైష్ణవుల దారిలో వైష్ణవులను వదిలేయకుండా, ఇక్కడ కూడా వైదికులు వాళ్ల కక్షను వాళ్లు తీర్చుకున్నారు.

శ్రీవారి వక్షస్థలంపైన తన్నినట్టు కథరాసుకున్నారు.

## యజ్ఞదేవుడు ఎవరో నిర్ణయించేందుకు తన్నారు... వేద ఋక్కులను విష్ణువుపేరుతో తిరగరాశారా?

శ్రీవారిని తన్నినట్టు కథ రాశారు. ఎందుకు తన్నినట్టు రాశారు? యజ్ఞానికి ఎవరు అర్హులో తేల్చటానికి. సరే! యజ్ఞం చేయటానికి అర్హత నిర్ణయించటానికి మాత్రం కథ రాసుకున్నారు. మరి వేద మంత్రాలతోనే కదా యజ్ఞాలు చేసేది.

ఇంద్రుడిపేరుతో ఇప్పటికీ వున్న వేద ఋక్కులను.. విష్ణువు కోసం తిరగరాశారా? రాయలేదు.

ఇప్పటికీ వారు చదివే వేద మంత్రాలు వేలాది సంవత్సరాల క్రితం వున్నట్టు ఇంద్రుడి పేరుతోనే వున్నాయి. అలాంటపుడు యజ్ఞ దేవుడి అర్హత నిర్ణయిస్తామని శ్రీవారిని తన్నినట్టు మాత్రం కథ ఎందుకు రాసుకున్నట్టు?

## తిరుమల దేవుడు... శివుడా? విష్ణువా? అనే వాదన కథ వుందా? లేదా?

తిరుమలలో స్వయంభూగా వెలసింది... శివుడా? విష్ణువా? కుమారస్వామా? శక్తినా? అనే వివాదం జరిగినట్టు చరిత్ర చెపుతోంది.

అపుడు ఏం జరిగిందో 'హిందుమతం' పుస్తకంలో ఆలయాల గురించి రాసిన అధ్యాయంలో చూడవచ్చు.

ఇప్పుడు తన్నినకథ వరకే చర్చిద్దాం.

ఉడయవర్లు వచ్చి ఈ సమస్యను పరిష్కరించి తిరుమలలో వున్నది ఉపనిషత్తుల దేవుడు విష్ణువు అని తేల్చిచెప్పారు. ఈ వివాదానికి సంబంధించి గ్రంథం వుంది.

## తన్నిన కథ నిజమైతే ఇలాంటి వివాదం జరిగేదా?

కొన్ని కీలకమైన ప్రశ్నలు వేసుకుందాం.

ఉడయవర్లు తిరుమలకు రాక మునుపే, భృగు మహర్షి తన్నిన కథ వుండేదా?

ఒకవేళ ఇప్పుడు ప్రచారంలో వున్న భృగుమహర్షి తన్నినకథ అప్పట్లోనే వుండి వుంటే.. తిరుమల దేవుడు విష్ణువా? శివుడా? వంటి ప్రశ్నలు ఉదయించేవా?

తిరుమల దేవుడు ఎవరు? అనే వివాదం జరిగేదా? ఏ పరిస్థితిలోనూ జరిగేది కాదు. ఒకవేళ ఈ కథే అందుబాటులో వున్న విషయం ఉడయవర్లకు తెలిసి వుంటే... ఈ వివాదం జరిగేది

కాదు.
అంతేకాదు... ఇలాంటి కథ రాసిన వారి సంగతి ఉడవర్లు చూసేవారు. ఉడయవర్ల దృష్టిలో ఈ కథ వెళ్లలేదంటే... ఆయన తిరుమలకు వచ్చినపుడు "శ్రీవారిని భృగువు తన్నినట్టు" వున్న కథ లేదు.
దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటి.. ఉడయవర్లు తిరుమలకు వచ్చి వెళ్లిన తర్వాత శ్రీవారిని తన్నినట్టు కథ రాసి పెట్టారు.

## తన్నిన కథ గురించి అన్నమయ్య కీర్తనల్లో లేవు

బ్రహ్మకడిని పాదము అని కీర్తన రాసి... సత్యం తెలిసిన తరువాత బ్రహ్మమొక్కటే అని రాసి తనను తాను సరిచేసుకుని చాటిన అన్నమయ్య... వున్నపుడు ఈ తన్నుడు కథ వుందా?
అన్నమయ్య రాసిన కీర్తనల్లో సయితం ఎక్కడా శ్రీవారిని తన్నినట్టు వున్న ఈ కథలోని అంశాలు లేవు. అంటే అన్నమయ్య కాలంలో కూడా ఈ కథ తిరుమలలో ప్రచారంలో లేదు. అంటే అన్నమయ్య తరువాత ఎవరో ఈ కథ రాసిపెట్టారు.

## సుప్రభాతం అంగీకారం కాదు...

తిరుమల శ్రీవారి ఆలయంలో వేకుల జామున ఇప్పుడు పాడుతున్న సుప్రభాతం.. "కౌసల్యా సుప్రజారామా" కూడా అంగీకారం కాదు. తిరుమల ఆలయంలో మొదట ఆళ్వారుల పాశురాలను తమిళంలో పాడేవారు. తమిళులను దెబ్బకొట్టాలని... వైదికులు... ఈ సుప్రభాతాన్ని తెచ్చి పెట్టారు.



## రాములవారి మేడకే పరిమితం...

తిరుమలలో రాములవారి ఉత్సవ విగ్రహాన్ని మహంతులు ఇచ్చారు. రాములవారి విగ్రహాలను చేసి మూలవర్ల సన్నిధిలో పెట్టమంటే... వైఖానస ఆగమం తెలిసిన పండితులు అంగీకరించలేదు. ప్రత్యేకంగా రాములవారి మేడ కట్టి అక్కడ పెట్టించారు. ఇటీవల వరకు మూలవర్ల వద్దకు రాములవారికి స్థానం లేదు.

## జయవిజయులకు స్థానం లేదు కాబట్టే... మహాలఘు శాస్త్ర సమ్మతం

విష్ణువు అవతాలకు మూలకారణం జయవిజయులు. జయవిజయులకు వైఖానస ఆగమంలో స్థానం లేదు. జయవిజయులను దాటి లోపలకు సనకసనందులను పంపక పోవటం వల్లే కదా అవతారాల కథ ఏర్పడింది. అంటే తిరుమల ఆలయంలో కూడా జయవిజయుల కంటే బయట నుంచి శ్రీవారిని దర్శనం చేసుకోవచ్చా? అనే ఆగమ ప్రశ్న ఉదయిస్తే... జయవిజయులే లేదు కాబట్టి మహాలఘు శాస్త్ర సమ్మతమే అన్నారు. అలాంపుడు రాముడి పేరుతో ఉదయమే సుప్రభాతం పాడి శ్రీవారిని మేల్కొల్పటం ఆగమోక్తమా? సుప్రభాతాన్ని ఎప్పటికైనా మార్చాలి.

## తన్నిన కథ వల్ల శ్రీవారిభక్తులకు మనోగాయం...

యజ్ఞ అర్హత పేరుతో శ్రీవారిని తన్నినట్టు రాసిన కథ ఏ మాత్రం సమ్మతం కాదు. తాత్వికుల మనసులను చాలా తీవ్రంగా గాయపరటానికి రాసిన కథ. అంటే అవతారాల కథల్లో మొదలైన పరస్పర విమర్శ... శ్రీవారి వరకు కూడా వచ్చింది. ఇక చాలు ఈ ఆధ్యాత్మిక ఆట. ఇప్పటికైనా ఈ కథను ప్రచారం చేయటం అందరూ మానాలి. కూర్మావతారం గురించి రాసేటపుడు కూడా చెప్పాం. శ్రీవారిని మీ తండ్రిగానో, స్నేహితుడి గానో, బిడ్డగానో భావించండి. అప్పుడే ఆ అవతార కథలోని నొప్పి మనకు తెలుస్తుంది అని. అదే విధంగా తిరుమల స్థలపురాణంలోని ఈ కథ విషయంలోనూ పెద్ద మనసుతో ఆలోచించాలి. లేదంటే ఈ కథ శ్రీవారి భక్తుల మనసు నొచ్చుకునేలా చేస్తుంటుంది.

బిడ్డలను సన్యాసం నుంచి కాపాడుకోవటానికే

# కృష్ణుడికి అష్టసఖులు... నాస్తికత్వానికి ప్రోత్సహం

రాముడి కథను వైదికులే రాశారు కాబట్టి... అక్కడే రాముడి గురించి ఎంత రాయాలో అంతరాసి మొత్తం ముగించేశారు. కృష్ణుడిని గురించి పురాణాల్లో లేనిపోని వక్రీకరణలు చేశారు. ముఖ్యంగా శృంగారపరమైన అంశాలను ఎక్కువగా రాశారు. కృష్ణుడికి అనేక మంది భార్యలని, వేల వేల మందితో రాసక్రీడలు సాగించినట్టు కావాలనే రాశారు. రాసక్రీడల మచ్చ బుద్ధుడికి కూడా ఆపాదించారు. పురణాల్లో బుద్ధుడు బోధచేసేందుకు వెళ్లి... మహిళలను నగ్నంగా జలకాలాడమనటం ఇలా ఏవో రాసి పెట్టారు.

### కృష్ణుడి అష్టశఖుల వెనుక... వాత్స్యాయన కామసూత్రాలు

ఇలా రాసలీలలు సాగించినట్టు రాయటానికి కూడా కారణం వుంది. కృష్ణుడి అష్టశఖుల వెనుక ఆంతర్యం తెలుసుకోవాలంటే వాత్స్యాయన కామసూత్రాలను అర్థం చేసుకోవాలి. అంతకంటే ముందు సన్యాసంపై పోరాటానికి నాస్తికత్వాన్ని కూడా ఎలా ఓ ఆయుధం చేసుకున్నారో తెలుసుకుందాం.

46

### నాస్తికులు కూడా వైదికులే...

ఆత్మలేదు. ఈ సృష్టి అంతా కణాల సముదాయం. లేదా వివిధ రకాలైన పదార్థాల సముదాయమే శరీరం. పంచభూతాల ద్వారానే ఈ సృష్టి జరుగుతోంది. ఆయా పదార్థాల కలయిక వల్ల మనిషి పుడుతున్నాడు. మరణం తర్వాత ఆయా పదార్థాలు తిరిగి ఆయా పదార్థాలతో కలిసి పోతాయి. ఈ వాదాన్ని చూసి వారంతా నాస్తికులు అనుకుంటే పొరపాటే. వారంతా సన్యాసాన్ని ద్వేషించే వైదికులే. నాస్తికత్వం కూడా ఎలా వైదికమో తెలుసుకుందాం.

### పదార్థాలంటే పంచభూతాలే కదా!

యజ్ఞకాలంలో ఇంద్రుడితో పాటు పూజలు అందుకున్న వారు ఎవరు?

వాయువు, వరుణుడు, అగ్ని, ఆకాశం, పృథ్వి తదితరులు. ఇవే కదా కణాలైన, పదార్థాలైనా?

ఇంద్రుడి మిత్ర బృందంగా వేదాలు భావించిన ఈ పంచభూతాలు లేకుండా కణాలైనా, పదార్థాలైనా ఏర్పడటం సాధ్యమా?

ఇంద్రసైన్యంలో కీలకపదవుల్లో వున్న వారిని, రెండు అర్థాలతో వాడటం ద్వారా ఆత్మవాదాన్ని అణచివేయటానికి రాజులు - అందుకు సంబంధించిన వాదోపవాదాలను బాగా ప్రోత్సహించారు. తద్వారా సన్యాసం వైపు... పిల్లలు పోకుండా వుండాలనే ఇదంతా చేశారు.

అయినా తాత్వికమతస్తుల వాదోపవాదాల ముందు... వైదికుల నాస్తికవాదం సరిగ్గా నిలబడలేదు.

ఈ పరిస్థితిలో రాజులు ప్రోత్సహించిన అతి పెద్ద వాదం శృంగారవాదం. నేరుగా ఆత్మవాదుల మోక్షంపైనే శృంగారంతో యుద్ధాన్ని ప్రకటించారు. దేశంలో పెరిగిపోతున్న సన్యాసాన్ని తుద ముట్టించేందుకు శృంగారాన్ని పెద్ద అస్త్రంగా ఉపయోగించారు.

ఈ యుద్ధంలో చివరి దశలో జైనులు - బౌద్ధులు కూడా తమ వైషమ్యాలను వదిలి పెట్టి, శృంగార ఆలయ నిర్మాణాలకు పూనుకోవటమే ఆశ్చర్యకరమైన విషయం. ఏం చేశారో ఒక్కొక్కటి తెల్సుకుందాం.

### వైదికమతం అండతోనే వాత్స్యాయన కామసూత్రాలు

వాత్స్యాయన కామసూత్రాలను సంసార జీవితంలో ఉపయోగపడే విషయాలను తెల్సుకోవాలనే దృష్టితో కాకుండా ఇంద్రభక్తులు - సన్యాసుల మధ్య జరిగిన యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకుని ఓ సారి చదవండి.

వాత్స్యాయన సూత్రాల ప్రారంభంలో ఆ రచయిత నాస్తికత్వాన్ని సమర్థిస్తాడు. పురుషార్థా లైన ధర్మ, అర్థ, కామ, మోక్షాల్లో ఒకటికి ఒకటి ఏ పరిస్థితిలోనూ అడ్డుగా వుండకూడదని వాదిస్తాడు. అలా ఏదైనా వుంటే అడ్డుగా వున్నదాన్ని వదిలే యాలంటాడు. గౌతమ మహర్షి ద్వారా ఇంద్రుడు పొందిన శాపాన్ని కూడా వాత్స్యాయనుడు ఖండిస్తాడు. అదంతా కావాలనే చెపుతారంటాడు.

చనిపోయిన తర్వాత వచ్చే స్వర్గాన్ని ఇక్కడికి తెద్దాం అని పరోక్షంగా ఇంద్రరాజ్యాన్ని గుర్తు చేస్తాడు. భారతదేశంలో పుట్టిన అనేక వాదాలను అర్థం చేసుకోవటానికి వాత్సాయనుడి సూత్రాలు చాలా కీలకమైనవి. ఇప్పటి వరకు పాశ్చాత్య దేశాలకు చెందిన వారు మనదేశంలోని అనేక వాదాలను పరిశీలించి, వారి దృష్టికోణం లోనే ఆలోచించారు. తప్ప వైదిక మతం, తాత్వికమతం మధ్య యుద్ధం దృష్టితో చూడలేదు. మన దేశంలోని తత్వశాస్త్రవేత్తలు కూడా అదే పొరపాటు చేశారు. కొన్ని కీలకమైన విషయాలు చర్చించి, కామసూత్రాల వద్దకు పోదాం.

### కామసూత్ర చెప్పటం అంటే... మనుస్మృతిని ధిక్కరించినట్టు కాదా?

ఆ రోజుల్లో మనుస్మృతి అమలులో వుంది.

1. మనుస్మృతిలో సెక్స్‌నేరాలకు తీవ్రమైన శిక్షలు వేసేవారు.

2. ఈ పరిస్థితిలో రాజుల అండలేకుండా శృంగారంపైన ఓ శాస్త్రాన్ని తయారు చేయటం సాధ్యమా?

3. అప్పటికే వున్న మనుస్మృతిని బట్టి ఇలాంటి శాస్త్రం రాయటం నేరం. ఎందుకంటే ఇందులో వ్యభిచారానికి సలహాలున్నాయి.

4. మరి వాత్సాయనుడిని ఎందుకు శిక్షించలేదు? ఒకరు రాసిన పుస్తకం కాదు కాబట్టి. ఆ పుస్తకం రాయటం వెనుక ఓ సదుద్దేశం...! వుంది కాబట్టి.

5. వాత్సాయన కామసూత్రాలు ఏసుకు పూర్వం రాశారు. అప్పుడు ఉత్తరభారత దేశంలో చాలా భాగం వైదిక రాజులు ఏలుబడిలోనే వుంది.

## శృంగార శాస్త్రం ఎందుకు తయారు చేయించినట్టు?

వాత్సాయనుడు పేరుతో రాసిన కామశాస్త్రానికి పెద్ద చరిత్ర చెప్పుకొచ్చారు. ప్రజాపతి లక్ష అధ్యాయాలు రాస్తే ఆ తర్వాత వైవస్వత మనువు, బృహస్పతి, శ్వేతకేతువు, బాభ్రవ్యుడు ఇలా అంత క్రితం ఎవరెవరో దాన్ని కొనసాగిస్తూ వచ్చారని, తన వద్దకు వచ్చేటప్పటికీ శ్లోకాల సంఖ్య తగ్గిందని ఆమేరకు తాను రాస్తున్నట్టు చెప్పుకున్నాడు.

కానీ అది వరకు ఇలాంటి గ్రంథం వున్న దాఖలాలు లేవు. ఏదైతేమి ఓ శాస్త్రాన్ని తయారు చేశారు. అది ఎందుకు తయారు చేయించారనేదే ప్రధానంగా ఆలోచిం చాల్సిన విషయం.

ఆ పుస్తకాన్ని తయారుచేయటానికి ఆ రోజుల్లో ఎంత మంది కృషి చేసి వుండాలి? ఎలాంటి ఉద్దేశంతో అంత పట్టుదలతో ఆ శాస్త్రాన్ని తయారు చేసివుంటారు? అనే అంశాన్ని ఓ సారి ఊహించండి. చాలా పట్టుదల వుంటే తప్ప ఒకే ఒక విషయంపైన అంత శాస్త్రీయమైన గ్రంథం తయారు చేయటం అసాధ్యం.

కేవలం శాస్త్రాన్ని తయారు చేయటమే కాదు. దాన్ని బహిరంగ పరిచేందుకు కూడా వెనుకాడ లేదు. ఎన్నో వేల సంవత్సరాలుగా సృష్టిక్రియ గురించి ఎవరు, ఎవరికి నేర్పలేదే?

**పైగా ఆ రోజుల్లో ఏ రచనమనుగడ సాగించాలన్నా రాజు మద్ధతు వుండాలి.**

**పూర్వ కవుల చరిత్రను చూసినా..** రాజ ఆశ్రయం పొందిన వారి రచనలే జగత్ ప్రసిద్ధం అయ్యాయి. ఈ శాస్త్రం పుట్టుక వెనుక రాజుల అనుమతి వుంది. లేదంటే అలాంటి శాస్త్రం తయారు కాదు. ప్రజల వరకు వెళ్లదు.



## శృంగారం గురించి బహిరంగ చర్చ

**కామశాస్త్రం రాయటమే కాదు.. శృంగారం గురించి సహేతుకంగా, "సశాస్త్రీయంగా" బహిరంగ ప్రదేశాల్లో చర్చించే వారు.**

**స్త్రీ, పురుషుల లైంగిక సంబంధమైన విషయాలపై గోష్ఠులు నిర్వహించేవారు.**

**కామకళా ప్రదర్శనలూ, సభలూ, ఏర్పాటు చేసేవారు.**

**ఈ క్రమంలోనే దేవదాశి వ్యవస్థను కూడా ప్రవేశపెట్టారు.**

**దేవదాశీలకు నృత్యం, సంగీతం వంటి వాటిలో శిక్షణ ఇచ్చి శృంగార శాస్త్రంలో వారికి కీలకపాత్ర ఇచ్చారు. ఆ తరువాత దేవదాశి వ్యవస్థ గాడితప్పింది. మొత్తంపైన ఆ రోజుల్లో శృంగారం విస్తృతంగా ప్రచారం కావాలి. సన్యాసం వైపు యువత పోకూడదు. అదే లక్ష్యం.**

## 8 రకాల మనస్తత్వాలున్న మహిళలు

కామశాస్త్రంలో ఎనిమిది విధాలైన మనస్తత్వాలున్న మహిళలు వుంటారని రాశాడు. ఎన్ని రకాల మనస్తత్వాలున్న మహిళలున్నారో మనకు తెలియదు గానీ, ఇందులోని ఈ 8 సంఖ్య దేనికి సంకేతమో అర్థం చేసుకోవాలి.

అలాగే కామసూత్రాలో...
సవతులు ఎలా వుండాలి
చెలికత్తెలు ఎలా వుండాలి
చెలికత్తెలతో పురుషుడు ఎలా వుండాలి
వారి ద్వారా రాబట్టాల్సిన విషయాలు
ఆమెను ఏ మాటలతో ఎలా సంతోషపెట్టాలి.

స్త్రీని సంతోష పెట్టడానికి వేణునాదం వంటి సంగీత సాధనలను వాడటం తెలిసి వుండాలి. వంటి అనేక సలహాలు వున్నాయి.

స్త్రీని శారీరక దృష్టితో కాకుండా, మానసికంగా 8 విధాలుగా విభజించారు. దురదృష్టవశాత్తూ ఈ రోజు వాత్సాయన కామసూత్రాలను కామదృష్టితోనే చదవడం వల్ల ఈ విషయాలను అర్థం చేసుకోలేకపోతున్నారు.

## దుస్తులు దాచటం.. వస్త్రగోపనం...

ఈ గ్రంథంలో కళలను శృంగారంలో ఎలా ఉపయోగించాలో చెపుతూ "వస్త్రగోపనం" అనే కళను చెపుతాడు. వస్త్రగోపనం అంటే దుస్తులను దాచిపెట్టేయటం. ఇది భాగవతంలో కన్పిస్తుంది. ఈ 8 సంఖ్యను వదిలిపెట్టలేకనే 16100 మంది గోపికలను సృష్టించారు. కూడితే 8 సంఖ్యే వస్తుంది.

## ఖజురహోలో సెక్స్ ఆలయాలు

ఖజురహోలో నిర్మించిన ఆలయాల సమూహం ఇప్పటికీ చరిత్రకారులకు అంతుబట్టని విషయం. భారతదేశం లాంటి సంప్రదాయక దేశంలో ఇంత విచ్చలవిడి శృంగారపు బొమ్మలతో ఆలయాల సమూహం నిర్మించటం గందరగోళానికి గురి చేసే అంశం. పైగా ఈ ఆలయాలను జైనులు - వైదికులు, బౌద్ధులు అందరూ కలిసి నిర్మించినట్టు వుండటం మరో విశేషం. ఖజురహోలోనే కాదు. దేశంలో వివిధ ప్రాంతాల్లో అదే కాలంలో అలాంటి ఆలయాలను నిర్మించారు.

## సన్యాసాన్ని దెబ్బకొట్టేందుకే

వేదాల్లోని ఉపనిషత్తుల ఆధారంగా ఆత్మతత్వం బోధించే ఆత్మ వాదులు, 16 శాఖలుగా విడి పోయిన బౌద్ధులు, అహింసను బోధించే జైన సన్యాసులు ఈ దేశంలో మరింత మంచి సన్యాసులను తయారు చేయకుండా వుండేందుకు ఇలాంటి శృంగారపరమైన చర్యలకు అదే పనిగా పూనుకున్నారు.

సన్యాసంపైన ఓ యుద్ధం చేసినట్టు చేశారు. బిడ్డలను సన్యాసం నుంచి కాపాడుకోవటానికి...! ఆ రోజుల్లో మధనోత్సవం అని శృంగారోత్సవాలను వేడుకగా నిర్వహించేవారు.

## బాల్యంలోనే శంకరాచార్యుడి సన్యాసం

ఆ రోజుల్లో సన్యాసం ప్రభావం ఎంత తీవ్రంగా వుండేదనేందుకు ప్రత్యక్ష ఉదాహరణ శంకరాచార్యులే. ఆయన తన ఏడేళ్ల వయస్సులో సన్యాసి అయిపోయారు. తల్లి బాధపడింది. తల్లికి ఆ వయస్సులో తత్వం ఉపదేశించి దేశాటన వెళ్లిపోయాడు. ఇలా సన్యాసులు అయిపోయి బిడ్డలు దేశాటనకు వెళ్లిపోతుంటే ఆ బిడ్డల తల్లిదండ్రులు ఏం కావాలి?

తాత్వికమతమే కాదు, బౌద్ధం, జైనం కూడా సన్యాసాన్ని ప్రోత్సహిస్తున్నాయి. ఆడ, మగ బిడ్డలని తేడా లేకుండా సన్యాసం తీసేసుకుంటుంటే ఏం చేయగలరు?

మీ బిడ్డ సన్యాసం తీసుకుంటాను అంటే అంగీకరిస్తారా?

ఈ పరిస్థితిలో ఉపనిషత్తులు చెప్పిన నిజమైన దేవుడి గురించి తెలుసుకోవటం, బౌద్ధంలో సన్యాసం తీసుకోవటం కన్నా ఎవరి బిడ్డ వారితో వుండటమే అందరికీ ప్రధానమైన విషయంగా తోచింది. బిడ్డలు సన్యాసులు అవుతున్న ఈ దు:ఖానికి నివారణ మార్గం ఏమి? దు:ఖ కారణం తెలిస్తే... దు:ఖ నివారణకు మార్గం తెలిసేది. ఆ సూత్రం ప్రకారం ఇంద్ర భక్తులైన వైదికులు, ఓ

బౌద్ధశాఖ, కనుగొన్న రకరకాల పరిష్కారాలు రెండు..

1. 'శృంగారం' - శృంగారాన్ని - సన్యాస దు:ఖనివారణకు మందుగా సుకున్నారు. 2. నాస్తికత్వం... దీన్ని కూడా సన్యాసాన్ని దూరం చేసేందుకు మందుగా చేసుకున్నారు.

## శంకరాచారాచార్యునికి తప్పని తిప్పలు

ఆ రోజుల్లో ఆత్మవాదులపైన శృంగారాన్ని ఆయుధంగా వాడుకున్నారనేందుకు బలమైన సాక్ష్యం శంకరాచార్యులు జీవిత చరిత్రలో కూడా కనిపిస్తుంది. తాత్విక చర్చల్లో శంకరాచార్యులు అన్ని వాదాలను నెగ్గుతాడు. అయితే ఒక పండితుడి భార్య తనతో కూడా వాదనలో నెగ్గితేనే తన భర్తను నెగ్గినట్టు అని మడతపేచీ పెడుతుంది. ఆమె మోక్షానికి, కామానికి వున్న సంబంధం గురించి వాదన చేస్తుంది. శంకరాచార్యులు సన్యాసి. దాంతో వాదనకు సమయం తీసుకుంటాడు.

ఈ లోపు ఓ రాజు చనిపోతే ఆయన శరీరంలో పరకాయ ప్రవేశం చేసి, కామవిద్యపైన పట్టు సంపాదించి ఆ తర్వాత ఆమెపైన విజయం సాధించాడు అనేది ఆ కథ సారాంశం. ఈ కథ ఆ రోజుల్లో ఆత్మవాదులపైన కూడా శృంగార అస్త్రాన్ని ఉపయోగించారనేందుకు సాక్ష్యంగా నిలుస్తోంది.

## కృష్ణుడి అష్టశఖులు ఎవరో అర్థమైందా? శృంగారీకరించటం ఎందుకో తెలిసిందా?

భారతీయ ఆధ్యాత్మిక లోతులు తెలియకుండా... కృష్ణుడికి ఎనిమిది మంది భార్యలట అని విమర్శ చేస్తుంటారు. అది కరెక్టుకాదు. వేల వేల మంది శఖులు అనేది కూడా అబద్ధం. సన్యాసం నుంచి దూరం చేయటానికే కృష్ణుడి చరిత్రలో ఇలాంటి ప్రక్షిప్తాలు చేశారు. కృష్ణుడే శృంగారపురుషుడు అంటే ఇక సన్యాసం జోలికి ఎందుకు పోతారు?

బైబిల్ పాత నిబంధనలో కూడా స్త్రీ పురుషుల సబంధాల గురించి ఇలాంటి దోరణే కన్పిస్తుంది. కొత్త నిబంధనలో సన్యాసం పుంజుకోవటంతో... వైదికమతంలోలా ఖురాన్ సన్యాసాన్ని అంగీకరించకుండా.. వివాహాన్ని తపనిసరి చేసింది.

## ఆలయాల్లో కల్యాణోత్సవాలూ అందుకే...

ఆలయ వ్యవస్థ ఇలాంటి అనేక సమస్యలకు పరిష్కార మార్గమైంది. దేవుళ్లకు పెళ్లి చేసే ఆర్జిత సేవలు ఆలయాల్లో నిర్వహిస్తుంటారు. అది కూడా సన్యాసం అనే ఆలోచనను దూరం చేసేందుకే. ఆలయాలు "తాత్వికం.. వైదికం" మధ్య పోరును ఎలా శాశ్వతంగా ఆపిందో ఇప్పుడు తెలుసుకుందాం.

## వైదికాన్ని... తాత్వికతను ఏకం చేసిన

# హిందూ ఆలయాలు

ఇప్పటి వరకు వైదికమతం... విష్ణుమూర్తిని ఎలా అవమానించింది చదుకున్నాం. అవతారాల వెనుక వున్న ఆధ్యాత్మిక ఆటను తెలుసుకున్నాం. అలాగే యజ్ఞ దేవుడైన ఇంద్రుడిని నామరూపాలు లేకుండా చేయటానికి కలంతో తాత్వికులు ఏమేమి చేశారో తెలుసుకున్నాం.

వీటిని చదివిన తరువాత వైదికులకైతే... ఉపనిషత్తులపైన కోపం వస్తుంది. తాత్వికులైతే... వైదికులు రాసిన కథలపైన కోపం వస్తుంది. లేదూ ఇదంతా రాస్తున్న ఈ గ్రంథరచయిత మీద కోపం వస్తుంది.

### ఈ అధ్యాయం చదివితే

### ఆలయాలపై గౌరవం పెరుగుతుంది

ఇలా ఎవరిపైన కోపం వచ్చిన ఈ అధ్యాయం చదవటం పూర్తి అయితే... హిందు ఆలయాలు ఏం చేశాయో తెలిస్తే... ఇప్పటి వరకు వున్న అధ్యాయాలు చదివినపుడు ఏ మాత్రం కోపం వచ్చి వున్నా... మొత్తం పోతుంది. ఆలయాలపైన నమ్మకం గౌరవం పెరుగుతుంది. హిందు ఆలయం అంటే ఏమిటో ప్రపంచంలోని అందరికీ ఎలుగెత్తి మీకూ చాటాలనిపిస్తుంది.

### క్రైస్తవులు... ముస్లీములు

### ఒకే చోట తప్పనిసరిగా ప్రార్థన చేస్తే...

భారతదేశంలోని ఆలయాలు ఏం చేశాయో అర్థం కావాలంటే ఒకే ఒక్క ఉదాహరణ చాలు. క్రైస్తవులకు... ముస్లీములకు ఇప్పుడు వేరు వేరు ప్రార్థనమందిరాలున్నాయి. అలాకాకుండా వారు తప్పకుండా ఒకే ప్రార్థనమందిరంలోనే దేవుడికి ప్రార్థన చేయాలనే కచ్చితమైన నిబంధన పెడితే ఏమవుతుంది. ఒకటి, రెండు తరాలకైనా... రెండు వర్గాలు ఒకటైపోయేవి.

### భారతదేశంలో ఆలయంతోనే ఐఖ్యత....

భారతదేశంలో ఉప్పు... నిప్పులా వున్న తాత్వికమతం... వైదికమతం... రెండు ఆలయ వ్యవస్థలో ఏకమైపోయాయి. అందుకే హిందువుల్లో గతంలో వున్న పరస్పర వైషమ్యాలు లేవు. తిరునామాల గొడవ వంటి అంశాలున్నా.. అవి కొందరికే పరిమితం అయిపోతోంది. ఆలయాలకు వచ్చే భక్తుల్లో ఏకీభావం వుంటోంది. తిరునామాల నామాల గొడవ వంటి వైషమ్యం భక్తుల వరకు రావటం లేదు. గతంలో అలా కాదు... ఇరు వర్గాల ప్రజల మధ్య కూడా వైషమ్యాలు వుండేది.

### ఈ ఐక్యంత ఎలా సాధ్యమైంది...

### ఆలయాలు నిర్మించినంత మాత్రనా జరిగిపోయిందా?

ఆలయ వ్యవస్థ వెనుక ఏమి వుంది? ఇది ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి అర్థం కావటానికి ఈ అధ్యాయంలో దిగువ అంశాలను చర్చించనున్నాం.

1. తాత్వికం... వైదికం దృష్టిలో ఆలయం అంటే...
2. తాత్వికం... వైదికం దృష్టిలో దేవుడు అంటే...
3. తాత్వికం... వైదికం దృష్టిలో విగ్రహారాధన
4. తాత్వికం... వైదిక ఆగమాలు
5. ఆగమ అనుబంధ శాస్త్రాలు
6. తాత్వికం... వైదికం దృష్టిలో అర్చకుడు... వానప్రస్తం వరకు..
7. పూజ... క్రియభాగం...
8. భక్తులు... ఫలితాలు.. భవిష్యత్తు
9. తాత్వికం... వైదికం దృష్టిలో ఉత్సవాలు

### ఆలయాలు - అయిదు రకాలు

### ఆగమాలు - శిల్పశాస్త్రంతో సమతాస్థితి...

గుహ ఆలయాలుగా ఆలయ నిర్మాణం మొదలైంది. విగ్రహారాధనకు, ఆలయ నిర్మాణానికి కీలకమైన కారణాలున్నాయి. అవి ప్రస్తుతానికి అప్రస్తుతం. ఆలయాలను ఐదు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. స్వయంవ్యక్త స్థలం : పరమాత్మ స్వయంగా అవతరించినవి.
2. దివ్యస్థలం : దేవతలు ప్రతిష్ఠించినవి
3. ఆర్షం - సిద్ధస్థలం : మహర్షులు తపోసిద్ధితో ప్రతిష్ఠించినవి
4. పౌరాణస్థలం : పురాణాలలో పేర్కొని, ప్రసిద్ధి గాంచినవి
5. మానుష స్థలము : రాజులుగానీ, భక్తులుగానీ ప్రతిష్ఠించినవి

ఆలయ నిర్మాణంలోనూ మొదట ఇరు వర్గాల వైషమ్యాలున్నా.... ఆలయాల్లో ఇన్ని రకాలున్నా... అన్నిటినీ.. ఆగమాలు, శిల్పశాస్త్రం వంటి అనుబంధ శాస్త్రాలు... ఉన్నతం చేయటమే కాక... వైదికమతాన్ని, తాత్వికమతాన్ని ఒకటి చేశాయి. ఆలయాలు ప్రధానంగా నదీ, సముద్ర తీరాల్లో, కొండశిఖరాల్లో, గ్రామం నడిబొడ్డున నిర్మించవ చ్చునని శాస్త్రం చెబుతోంది. తాత్విక మతం దృష్టిలో ఆలయం అంటే ఏమిటో మొదట తెలుసుకుందాం.

### తాత్విక మతం దృష్టిలో దేహమే దేవాలయం...

రుషులు తమ ఆరాధనలో తను అంతఃకరణ చైతన్యానికి, విశ్వవ్యాపియైన చైతన్యానికి గల సామ్యాన్ని తెలుసుకొన్నారు. ఈ విశ్వమంతా విష్ణు నిలయమైతే, అంతర్యామికి దేహమే మందిరంగా భావించారు. దేహమే దేవాలయమని, జీవుడే దేవుడని అనుభవపూర్వకంగా గ్రహించి ఆత్మానందాన్ని అనుభవించిన

రుషులు, స్వానుభవంతో తృప్తి చెంది, ఇతరులకు కూడా ఆ దివ్యానందాన్ని కలుగచేయాలని వారిని కూడా తరింపజేయాలని ప్రయత్నించారు.
ఉపనిషత్తుల ప్రమాణరీత్య , దేహమే దేవాలయం జీవుడే సనాతన ధర్మం అని చెబుతాయి.

**దేహోదేవాలయ : ప్రోక్త : జీవోదేవస్యనాతన:**

గర్భగుహము శిరస్సుగా, గర్భగేహం గజముగా, మండపం ఉదరభాగంగా, ప్రాకరం తొడలుగా పాదాలు గోపురంగా, గోపురంలోని కలశాలు పాదాల వేళ్లగా పోల్చారు.

**శ్లో ॥ శిఖరం శీర్ష మిత్యాహు:**
**గర్భగేహం గళంతథా**
**మండపం కుక్షి రిత్యాహు**
**ప్రాకరం జాను జంఘయో ॥**
**గోపురం పాద మిత్యాహ**
**ధ్వజో జీవస్సముచ్యతే ॥**
(ఆధారం - విశ్వకర్మయ వాస్తు శాస్త్రం)

## తాత్వికులు ఆలయాన్ని ఏ దృష్టితో ... ఎలా నిర్మిస్తారు..

ఆలయం మనిషి శరీరానికి ప్రతి రూపం. విశ్వాత్మకు ఆలయాన్ని నిర్మించేటపుడు ఉప నిషత్ చింతన దెబ్బతినకుండా, ప్రజలకు సులభంగా ఆత్మతత్వం బోధపడేందుకే ఇలా మూడు రకాలైన ఆలయాలను నిర్మించారు.
1. నుంచున్న మనిషిలాగా
2. కూర్చుని వున్న మనిషిలాగా
2. పడుకుని వున్న మనిషిలాగా

నిజానికి ఆలయ నిర్మాణం ప్రారంభంలో నిల్చుని వున్న మనిషి రూపంలోనే ఆలయాలు నిర్మించారు. అయితే కాలక్రమంలో ఇప్పటికే వున్న విగ్రహాలను, స్థలాలను దృష్టిలో వుంచుకుని పడుకుని వున్న మనిషిలాగా కూడా ఆలయాలను నిర్మించటం ప్రారంభించారు. తిరుమలలో వున్న ఆలయం పడుకుని వున్న మనిషి ఆకారంలో వున్న ఆలయం.

## వైదికం దృష్టిలో ఆలయం "యజ్ఞశాల"

వైదికం... తాత్వికం రెండు వేరు వేరు మార్గాలు. తాత్వికం ఆలయాన్ని మనిషికి ప్రతిరూపంగా చూస్తే... వైదికం... తాము యజ్ఞాలు చేసే యజ్ఞశాలగా ఆలయాన్ని దర్శిస్తుంది. యజ్ఞశాలగా ఎందుకు చూస్తుందో అర్థం కావాలంటే... వైదికం ఆలయంలోని విగ్రహాలను ఎలా చూస్తుందో అర్థం కావాలి. తాత్వికులు నిల్చున్న మనిషిలా ఆలయాన్ని నిర్మించినా.. పడుకున్న ఆలయంగా ఆలయాన్ని నిర్మించినా వైదికానికి అభ్యంతరం లేదు. ఎలా వున్నా... "యజ్ఞశాలే" అలా ఓ ఐక్యభావనకు వచ్చారు.

## తాత్వికుల దృష్టిలో ఆలయంలోని విగ్రహం...

ఉపనిషత్తుల్లో భగవంతుడికి ఏఏ లక్షణాలు చెప్పారు...ఆ రూపం అంటే అగోచరంగా ఈ విశ్వం మొత్తం వ్యాపించి వున్న "వ్యాప్తి తత్వం"
"ఆస్యం అగ్ని, మూర్ధము లేదా శిరస్సు ద్యులోకం, నాభి, ఆకాశం, పాదాలు భూమి, కనులు సూర్యచంద్రులు, చెవులు దిశలు, ఆభరణాలు జ్యోతులు, వస్త్రాలు సముద్రాలు, ఇంద్రియాలు పంచభూతములు. ఇలాంటి అనేక భావనలు ఉపనిషత్తుల్లో వుంది. దీన్నే కొన్ని ఆగమాలు స్వీకరించాయి.
ఇదే గ్రంథంలోని ఉపనిషత్తుల్లో దేవుడు గురించి వున్న అనేక అంశాలకు ప్రతిరూపమే... ఆలయంలోని విగ్రహం. ఆ విగ్రహాన్ని చూసేపుడు మదిలో మెదిలేది ఉపనిషత్ చెప్పిన పరబ్రహ్మ స్వరూపం.

## అర్చావతారం అంటే.... సన్యాసంకు దూరంగా... విగ్రహారాధనతో...

వైదికానికి... తాత్వికానికి మధ్య వున్న స్పర్థంలో బిడ్డలు సన్యాసం తీసుకవటాన్ని భరించలేక పోవటం ఒకటి. ఆలయ వ్యవస్థ సన్యాసం తీసుకునే తలంపును కూడా దూరం చేసి... అటు తాత్విక చింతనతో వుంటూ భగవంతుడిని ఎలా పూజించాలో నేర్పింది. తాత్వికం సన్యాసం నుంచి ఓ మెట్టు దిగి... సర్వుల కోసం... ఆలయాలను... విగ్రహారాధనను సమర్థించింది. భగవంతుడిని ఎలా ప్రేమించాలో నేర్పింది. భగవంతుడు ఐదు విధాలుగా వ్యవస్థితుడై వున్నాడని, అర్చావతారాన్ని తాత్వికమతం ఓ వయస్సు వరకు సమ్మతించింది.
1. పర : సర్వసృష్టికి మూలకారణమగు స్థితి
2. వ్యూహ : సృష్టి జరిపించుతూ ప్రకృతిలోనే ఉండు స్థితి
3. విభవ : ఆవతారమూర్తిగా అవతరించి, మన మధ్య సంచరించే స్థితి
4. అంతర్యామి :మన లోపల నుంచి, ధరించి, నియమించి పనిచేయించు స్థితి
5. అర్చామూర్తి : మనకంటికి కనపడుతూ ఆలయాలలో, పూజా మందిరాలలో ఆరాధానలను, పూజలను ప్రత్యక్షంగా అందుకొనే స్థితి.

## సర్వులకూ.... అర్చామూర్తి

భగవంతుని చూడటానికి, ఉపాసించటానికి సాధనం కావాలి. పరమ పదంలో ఉండే స్వరూపాన్ని , నిత్యముక్తులు మాత్రమే ఎప్పుడైనా సేవించగలరు.
వ్యూహంలోని అగోచర భగవత్ స్వరూపం ఇంద్రియాలకు గోచరం కాదు. దేవతలు మాత్రమే సేవించగలరు.
అవతారముల స్వరూపాలను ఆయా సమకాలికులు మాత్రమే సేవించుతారు. ఇప్పుడున్న వారు సేవించలేరు.
అందిరిలో ఉండే అంతర్యామి స్వరూపాన్ని యమ, నాయమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యహార, ధారణ, ధ్యానములనే అష్టాంగ యోగాన్ని ఆచరించగల తపస్సంపన్నులయిన మహర్షులు మాత్రమే సేవించగలరు.
సామాన్యులకు ఏమిటి మార్గం? సామాన్యులకు కూడా భగవంతుడు కావాలి. ఆయన ద్వారా శాంతిని, సౌఖ్యాన్ని పొందాలి. దీనికి సాధనం ఏమంటే - "విగ్రహమే". విగ్రహారాధనే సులభం,

స్పష్టం, శీఘ్రఫలదాయిని. విగ్రహ రూపంలోని భగవంతుడే అర్చావతారం.

## వైదికులకు విగ్రహమే "యజ్ఞం"

ఇప్పటి వరకు తాత్వికులు విగ్రహంలోనే ఈ చరాచర సృష్టిలో అగోచరంగా వున్న పరమాత్మను ఎలా చూడాలని నిర్ణయించుకున్నారో తెలుసుకున్నాం. ఇప్పుడు వైదికులు ఆలయంలోని విగ్రహాన్ని ఎలా దర్శిస్తారో తెలుసుకుందాం.

యజ్ఞానానికి పత్యామ్నాయంగా విగ్రహారాధన ఏర్పాటు చేశారు. విగ్రహారాధన కూడా యజ్ఞం వంటిదే. యజ్ఞానికి ఏం చేస్తారో అవన్నీ విగ్రహారాధనలోనూ వున్నాయి.

## ఒకే పరమాత్మగా భావించేవారూ.... పరివార దేవతలనూ అంగీకరించేవారు...

విగ్రహారాధనలో రెండు రకాల తాత్విక చింతనను తెచ్చారు. ఉపనిషత్తుల చింతనతో యజ్ఞాన్ని కూడా ఒకే పరమాత్మకు నిర్వహించినట్టే... ఒకే విగ్రహానికి పూజలు చేయటం.

అలాకాకుండా... వైదికమతం నమ్మిన విధంగా... పరివారదేవతలూ వున్నట్టు భావించి మూలవర్లతో పాటు పరివారదేవతలను ఏర్పాటు చేసుకోవటం. వీరు తమ యజ్ఞాల్లో ఆరుహోమ గుండాలు ఏర్పాటు చేసేవారు. వీటిల్లో దేవుడిరూపంగా ఓ పెద్దదైన ప్రత్యేకమైన హోమం వుంటుంది. ఈ పెద్ద హోమగుండాన్నే మూలవిరాట్‌గా భావిస్తారు. మిగిలిన హోమగుండాలను పరివారదేవతలుగా భావిస్తారు. ఒకో దేవుడికి ఒకో హోమగుండం వుంటుంది. ఇదే తీరులో విగ్రహారాధనను కూడా అంగీకరించారు.

## తిరుమలలో ఒకే పరమాత్మకే "పంచాగ్నులు"

వైదిక కాలంలో ప్రతిమానవుడు దేవ - పితృ - భూత - మనుష్య - బ్రహ్మ అనే పంచ మహా యజ్ఞాలను ఆచరించేవాడు. మరి కొందరు...పూర్వపు పంచాగ్నులు సభ్య, ఆహవనీయ, అన్వాహార్య, గార్హపత్య, ఆవసథ్య అనే అయిదు అగ్నుల యజ్ఞాలను నిర్వహించేవారు. వాటికి ప్రతీకలే ఆలయాలలో ప్రతిష్ఠించే ధృవ - కౌతుక - స్నపన - ఉత్సవ - బలి అనే బింబాలు. ఆగమ గ్రంథాలలో చెప్పిన అంశాలన్నీ క్రియారూపంలో ఉంటాయి. ఇవి ఆలయాలలోనే ఆచరిస్తారు. ఇవి వైదిక జ్ఞాపికలు. ఈ అయిదూ కూడా తిరుమల ఆలయంలో వివిధ మూర్తులుగా వున్నాయి.

## పంచ యజ్ఞాలకు ప్రతీక...పంచభేరాలు.... యజ్ఞంలో 'సభ్యం' బదులు... ఆలయంలో మూలమూర్తి...

'సభ్యం'ని ఒక ప్రత్యేక స్థలంలో ఆవాహనం చేసి, అది నిత్యం అక్కడనే జ్వలించేటట్టు చేస్తారు. యజ్ఞం చేశాక భగవంతుడు సభ్యం నుంచి ప్రత్యక్షమవుతాడు. ఇదే ఇప్పుడు 'ధ్రువబేరం'. (మూలవిరాట్). ఆగమోక్తంగా దేవాలయం లో జరిగే విగ్రహస్థాపన, నిత్య ఆరాధన వంటి వల్ల మూలవిరాట్‌లో కూడా భగవంతుడు ప్రతిక్షణం ప్రత్యక్షమై వుంటాడు. అంటే మూలవిరాట్ భగవంతుడి ప్రత్యక్షరూపం. యజ్ఞకర్మకు, విగ్రహారాధనకు మధ్యగల పోలికలను ఆగమ గ్రంథాలు తెలియజేశాయి. వైఖానసాగమం విగ్రహారాధనను యజ్ఞంగా అంగీకరించి, వేద విహితమైన యజ్ఞకర్మకు ఒక కొత్తరూపం ఇచ్చింది. యజ్ఞవిధి లోని ఆయా అంశాలు దేవాలయ విగ్రహారాధనలో పొందు పరిచారు.

## యజ్ఞంలో 'అహవనీయం' బదులు... ఆలయంలో కౌతుకబేరం...

సభ్యం నుంచి వెలిగించబడి, దైనందినకర్మలకు ఉపయుక్తమయ్యే 'ఆహవనీయాగ్ని' నిత్యార్చనకు ఉపయుక్తమయ్యే 'కౌతుకబేరం' వంటిది.

## యజ్ఞంలో 'దక్షిణాగ్ని' బదులు... ఆలయంలో ఉత్సవబేరం...

ఇక మూడవదైన 'దక్షిణాగ్ని' 'అన్వాహార్య' ఊరేగింపునకు ఉపయుక్తమయ్యే'ఔత్సవబేరం' వంటిది (ఉత్సవ మూర్తి),

ఇక గార్హపత్యాగ్నికి బదులు స్నపనబేరం. ఇది ప్రత్యేక సమయాలలో విశేషార్చనకు ఉపయుక్తమవుతుంది. ఆవసథ్యగ్ని బదులు బలిబేరంను ఏర్పాటు చేశారు.

ఇలా వేదవిహితమైన యజ్ఞకర్మకు ఒక కొత్త రూపం కల్పించారు. యజ్ఞవిధిలోని ఆయా అంశాలు దేవాలయంలోని విగ్రహారాధనలో పొందుపర్చారు.

## తాత్వికుల పర్యవేక్షణలో... వైదిక క్రియ

తిరుమల ఆలయంలో స్వయంభూగా మూలమూర్తి వేంకటేశ్వర స్వామి ఆవిర్భవించారు. తాత్వికం.. వైదికం... ఏకమయ్యాక... ఆగమోక్తంగా పంచ యజ్ఞాలకు ప్రతీకలుగా మరో నాలుగు మూర్తులను ఏర్పాటు చేశారు.

తాత్వికమతానికి చెందిన పాంచరాత్ర ఆగమ జీయర్ స్వామి పర్యవేక్షణలో... వేదాంగంలోని కల్పసూత్రాలతో వేదవిహితంగా రూపొందించిన వైఖానస ఆగమానికి చెందిన అర్చకుడు స్వామికి సేవ చేసేలా ఉడయవర్లు సమన్వయం చేశారు. ఇది అద్భుతమైన సమన్వయం. రెండు సిద్ధాంతాలను ఒకేతాటిపైకి తేవటం. అలా ఇప్పుడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలోని పంచమూర్తులు...

1. స్వయంభూ మూర్తి (ధ్రువబేరం)
2. భోగ శ్రీనివాసమూర్తి (కౌతుకబేరం)
3. శ్రీ మలయప్పన్ (ఉత్సవబేరం)
4. ఉగ్ర శ్రీనివాసమూర్తి (స్నపన బేరం)
5. కొలువు శ్రీనివాసమూర్తి (బలిబేరం)

## యజ్ఞం కంటే... ప్రతిమార్చన ఉత్తమం
దేవార్చన రెండు విధాలు-అమూర్తం, సమూర్తం. అగ్నియందు (దేవత నావాహనం చేసి) పూజించటం అమూర్తం, బేర (విగ్రహ) పూజ సమూర్తం. అమూర్త పూజ యజమాని లేకపోతే నాశం పొందుతుంది(సాధ్యం కాదు) అని
ప్రతిమారాధన అవిచ్ఛిన్నం, శాశ్వతం, నిత్యం, విశిష్టం. అగ్నిష్టోమాది యజనకర్మలు అవిచేసే అగ్నిహోత్రికి(యజమానికి) జీవిత పర్యంతమే ఫలవంతమవుతాయి. కానీ, దేవాలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ అనేవి దాతకు, అర్చకునకు మాత్రమేకాక ఆ దేవాలయాన్ని సందర్శించిన వారికి, ఆ విగ్రహాన్ని పూజించిన వారికి - అంటే అందరికీ సత్ఫలితాలను కలుగజేస్తాయి అని ఆగమం చెపుతోంది.

## సర్వకామప్రదం
ప్రతియజ్ఞం యజమానికి ఒకొక్క ఫలితం ఇవ్వటానికి మాత్రమే. నిర్దిష్టమైంది, తదితర ఫలితాలను ఇచ్చే శక్తి దానికి ఉండదు. కానీ, దేవాలయంలో విగ్రహపూజ భక్తులకు 'సర్వకామప్రదం' అవుతుంది.

## విష్ణు ఆరాధన...యజ్ఞ ఫలంతో సమానం...
వేదవిహితములైన యజ్ఞములు పాపసమూహాలను క్షాళనంచేసి, కోరికలనన్నింటిని తీర్చేవి. అయితే విష్ణుపూజ కూడా అటువంటి ఫలమునే ఇస్తుంది-కారణం హరి సర్వయజ్ఞ స్వరూపుడు కావటమే. విష్ణాలయంలో దీపదానం చేసిన మానవుడు, దక్షిణ ఇచ్చి చేయించు కొన్న యజ్ఞం ఇచ్చే ఫలాన్ని నిస్సంశయంగా పొందుతాడు.
ఏ నరుడు భక్తితో విష్ణాలయం చుట్టూనిత్యం ప్రదక్షిణ చేస్తాడో లేదా సాయంకాలం ప్రాతఃకాలం దేవేశుని ధ్యానిస్తూ ప్రణమిల్లుతాడో,అతడు యజ్ఞఫలాన్ని తప్పకపొందుతాడు అని శాస్త్రం చెపుతోంది.

## తాత్వికం... వైదికం మధ్య మళ్లీ స్పర్థ వుండకూడదనే...
ఆగమాల్లో వేదవిహితమైనవి... అలా కానివి కూడా వున్నాయి. విగ్రహాన్నే యజ్ఞంగా భావించే వేదవిహిత ఆగమం సయితం.. యజ్ఞం కంటే విగ్రహారాధన ఉత్తమని చెప్పటానికి కారణం... యజ్ఞాన్ని కించపరచటానికి కాదు. భక్తుడి ఆధ్యాత్మిక ఉన్నతికి తాత్వికచింతన కచ్చితంగా అవసరం. దాంతో పాటు... మళ్లీ యజ్ఞం... తాత్వికం అనే బేధభావం రాకుండా.. రెండింటిని ఐక్యంగానే వుంచాలనే ఈ మాటను ఆగమాలు చాలా గట్టిగా చెపుతాయి.

## ఆగమశాస్త్రం అంటే..
'ఆగమ' పదానికి సత్యము, సమగ్రమైన విషయ పరిజ్ఞానం కలిగించేదని అర్థం.
భగవంతుని నివాసం ఆలయం. ఆలయంలో భగవంతునికి జరిపే అర్చనావిధానాలను ఉపదేశించే గ్రంథాలను ఆగమశాస్త్రగ్రంథాలు అంటారు. ప్రతినిత్యం సూర్యోదయం నుంచి సూర్యస్తమయం వరకు గానీ అర్థరాత్రి కాలంలోగానీ జరిగే ఆరాధనా పద్ధతులనన్నింటినీ ఒక క్రమ పద్ధతిలో ఉపదేశించే శాస్త్రాన్ని ఆగమశాస్త్రమన్నారు.

## ఆలయం క్రియలు - ఆగమాలు
వైష్ణవ ఆగమాల్లో వైఖానసం, పాంచరాత్రం అనే రెండు, అలాగే శైవ ఆగమం ఈ మూడు ఆగమాల్లో కీలకమైనవి. ఆగమాల్లో కింది విషయాలు విపులంగా చర్చించారు. ఆలయనిర్మాణం, ఆలయ భేదాలు, ఆలయసంప్రోక్షణ (శుద్ధిక్రమం), ప్రతిమాప్రతిష్ఠ, నిత్యార్చనావిధి, అందుకు కావలసిన సామాగ్రి, ఆయావిధులకు సంబంధించిన మంత్రాలు, నైమిత్తికవిధులు, అసాధారణ పరిస్థితులలో నిర్వహించాల్సిన విధులు, ఆయాలోపాలకు ప్రాయశ్చిత్తాలు. ఆలయ నిర్మాణానికి పూర్వం ఆచరించాల్సిన సంప్రదాయాలు, బాలాలయ, బాలబేర నిర్మాణం, ప్రతిష్టావిధి, శంకు స్థాపనము, దిజ్నిర్ణయం, ద్వార స్థల కల్పనం, ముఖమంటపం, ప్రాకారలక్షణం, ఆస్థాన మంటప లక్షణం, తటాక లక్షణం, గోపురలక్షణం మొదలైన విషయాలు వైఖానస గ్రంథాలలో చర్చించారు. అనంతరం బేరార్థము శిలాగ్రహణం, శిలాబేర స్థాపన విధి, ప్రతిష్టా ప్రయోగం, బేరార్థం దారు సంగ్రహణం, ఉత్సవాది బేర నిర్మాణ నియమాలు, ఆభరణ విశేషాలు, పాదుకా సంస్కారము, అంకు రార్పణవిధి, భగవత్ప్రతిష్ఠా విధి, యాగశాల నిర్మాణం, అగ్ని కుండ లక్షణాలు ప్రధానహోమ విశేషాలు, మూర్తి ప్రతిష్ఠా విశేషాలు, విమాన ప్రతిష్ఠావిధి, నిత్యార్చన విధి, పుష్పన్యాసం, అర్చనా సంభారాలు, బలిదానం, నిత్యోత్సవ ఫలం, అర్చనాంగోపచారాలు, అర్చనార్హ పుష్పాలు, పంచ మూర్త్యర్చనం, వివిధ మాసార్చనలు, దీపోత్సవం, డోలోత్సవం, ధ్వజా రోహణం, అంకురార్పణ కాలం, ఉత్సవ ప్రధాన హోమం, ఉత్సవ భ్రమణం, ఉత్సవ దర్శన ఫలం, ధ్వజావరోహణం, పుష్పయాగం, ప్రాయశ్చిత్తాలు, భగవతత్త్వస్వరూప వర్ణనం మొదలైన విషయాలు ప్రతిపాదించారు. ఆయా ఆగమాల్లో శాఖలు, వర్గాలు ఏర్పడటం వల్ల ప్రధాన-పరివారదేవతలకు సంబంధించిన విషయాలలో, క్రియ విషయాల్లో కాస్త విభిన్న అభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. కానీ ప్రధానదృక్పథం ఆగమాలన్నింటికీ సమానమే. ఏవర్గానికి చెందిన ఆగమంలో అయినా అర్చకుడు, భక్తుడు ఎలాంటి గుణాలతో వుండాలని చెప్పటంతో పాటు... ప్రధానవిషయం భగవంతునిమీద అచంచలభక్తి.

## ఆగమ అనుబంధ శాస్త్రాలు...
భారతీయ ఆలయ వ్యవస్థపై ఇతర దేశాల్లోని వైదికులకు, తాత్వికులకు ప్రాథమిక అవగాహన రావాలికాబట్టే క్లుప్తంగా ఆగమాలకు అనుబంధంగా వున్న శాస్త్రాలను గురించి ఇస్తున్నాం.

## ఇతర దేశాల్లోని వైదికులు.. తాత్వికులు...!

విశ్లేషణ : విదేశాల్లోని ఇతర మతాల వారికి అనే పదం వాడకుండా... విదేశాల్లోని తాత్వికులు... వైదికులు అనే మాటనే వినియోగిస్తున్నాం. ఇదే గ్రంథంలోని బైబిల్, ఖురాన్ పుస్తకాలను కూడా చదివితే... అన్యమతస్తులు అనే పదం వాడటం సబబు కాదు అనే స్పష్టత వస్తుంది.

## ఆలయ నిర్వహణకు అవసరమయ్యే శాస్త్రాలు...

జ్యోతిష్య శాస్త్రం, వాస్తుశాస్త్రం, శిల్పశాస్త్రం, మంత్రశాస్త్రం, యోగం, తత్త్వం మొదలైనవన్నీ ఆగమశాస్త్రాలకు అనుబంధాలు. ఆలయ నిర్మాణంతో పాటు మానవ మేధస్సును నాగరికతను పెంపొందించే క్రమనిర్మాణ పద్ధతికి మూలమైన ఈ అనుబంధ శాస్త్రాలు ఆవిర్భవించాయి.

కాశ్యప శిల్ప శాస్త్రం, మయమత శిల్పశాస్త్రం చమానసార శిల్పశాస్త్రం, విశ్వకర్మయ శిల్పశాస్త్రం, శ్రీతత్వనిధి, సకలాధికోశం, మనుసారం, శిల్ప రత్నం, తదితర గ్రంధాలు. అలాగే ఆగమాలు కూడా శిల్పశాస్త్రం గురించి వివరిస్తాయి.

పూర్వకారణాగమము, అజితాగమము, సుప్రభేదాగమము, కుమార తంత్రంలాంటివి ఉన్నాయి. అలాగే వైష్ణవ ఆగమాలైన విమానార్చనాకల్పం, కౌశ్యప జ్ఞాన కాండ, క్రియాధికారం, ప్రకీర్ణాధికారం, యాజ్ఞధికారం, ఖిలాదికారం అనే గ్రంధాలు కూడా శిల్ప శాస్త్రాన్ని వివరిస్తాయి.

ప్రధానంగా ఒక ఆలయం నిర్మించేటపుడు కొన్ని విషయాలు పరిశీలిస్తారు. స్వామి జన్మనక్షత్రం, గ్రామ నక్షత్రం కర్త జన్మనక్షత్రం, తీసుకుని వాటికి తారాబలం (జన్మతార, సంపత్తార, విపత్తార, క్షేమతార, ప్రక్తార, సాధన తార నైదన తార, మైత్రి, పరమమైత్రి) లెక్కిస్తారు. వీటిని సరిచూసుకుని మంచి తారలు కుదిరాక నిర్మాణం ప్రారంభిస్తారు. ఆలయం చుట్టుకొలత ప్రమాణం తీసుకుని, దానికి షడాయాధి లేక దశాయాధి లేక షోడశయాధి సరిచూసి మంచి ప్రమాణం కుదిరేటట్టు ఆలయం నిర్మించాలి.

ఆలయ నిర్మాణానికి ముందు ముఖ్యంగా భూమిని పరీక్షించాలి. భూమి రంగు, వాసన, ఆకారం, దిక్కు రుచి, స్పర్శ, శబ్దం మొదలైన లక్షణాలు పరీక్షించాలి. అవి సక్రమంగా ఉంటేనే ఆ స్థలాన్ని ఎంపిక చేసుకోవాలి.

స్థలం ఎంచుకున్నాక భూమిని బాగా దున్నించాలి.భూమిని తడిపి నవధాన్యాలు చల్లాలి. నవధాన్యాలు మొలకెత్తి ఏపుగా పెరిగిన తర్వాత ఒక శుభముహూర్తం చూసి వాటిని గోవులకు ఆహారంగా సమర్పించాలి. గోవులను ఆ రాత్రి ఆస్థలంలోనే పడుకునేటట్టు చేయాలి. దీంతో ఆస్థలం గోమయాదులతో పవిత్రంగా మారుతుంది. ఆ తర్వాత ఆస్థలంలో దిక్‌నిర్ణయం చేయాలి. దిక్కును నిర్ణయించి తరువాత ప్రధమ కామేష్టికన్యాసము నిర్వహించి ఆలయనిర్మాణం సాగించవలసి ఉంటుంది. ఇలా ఎన్నో విషయాలు వివరంగా ఆయా శాస్త్రాల్లో వున్నాయి.

## ఉత్సవాల్లోనూ వైదికం... తాత్వికం...

వైదికమతంలో సంవత్సరానికి ఒక సారి శ్రద్ధతో వైభవోపేతంగా చాలా రోజుల పాటు సోమయాగం నిర్వహించేవారు. ఇప్పుడు ఆలయంలో సంవత్సరానికి ఒకసారి 9 లేదా 10 రోజులపాటు కాలోత్సవం లేదా బ్రహ్మోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగుతోంది. వైదిక దృష్టితోనే కాదు... తాత్విక దృష్టితో కూడా బ్రహ్మోత్సవాలవెనుక తత్వ చింతన ఇదే గ్రంథంలోని మొదటి పుస్తకంలో సవివరంగా ఇచ్చాం ఓ సారి చూస్తే బ్రహ్మోత్సల తత్వసారం సకలమత సారం అని అర్థం అవుతుంది.

## ఉత్సవంలో పాల్గొనటం.. అశ్వమేధం కంటే గొప్పది...

ఉత్ అనగా ఉత్కృష్టం, సవం అనగా యజ్ఞం, దేవోత్సవమనేది ఉత్తమయజ్ఞమని భావం. కాబట్టి అశ్వమేధం చివరగా గల గొప్పయాగాలకంటె దైవో త్సవ నిర్వహణమనే యజ్ఞం శ్రేష్ఠమైనది. వేయి అశ్వ మేధయాగాలు చేసినందువల్ల ఏ ఫలం లభిస్తుందో, దానితో తుల్యమైనఫలం ఉత్సవ పూర్వకంగా అర్చించటం వల్ల లభిస్తుందని శాస్త్రం చెపుతోంది.

ఆలయం నిర్మాణం - పాపక్షయం

ప్రతిరోజు యజ్ఞం చేయడంవల్ల ఏ మహాఫలం లభిస్తుందో, అది విష్ణువు మందిరనిర్మాణం వల్ల లభిస్తుంది. విష్ణువుకు ఆలయం నిర్మించాలని సంకల్పించి ఆలయనిర్మాణం ప్రారంభించినంతనే ఏడు జన్మల పాపాలు అవి చిన్నవి కానీ, పెద్దవికానీ తప్పక నశిస్తాయని శాస్త్రం చెపుతోంది. సలక్షణవతిగా కేశవుని ప్రతిమ చేయించిన మానవుడు, అక్షయలోకాలను పొందుతాడు. బేరపూజ పూజలన్నింటిలోనూ ఉత్తమోత్తమని చెప్పబడినది. యజమాని గతించినప్పటికీ, ఈ బేరపూజ చిరకాలం కొనసాగుతుంది **(ఖిలాధికారం 1,30-31తో సరిచూడవచ్చు).**

## హిందుమతం మళ్లీ రెండు కాకూడదనే ఆలయం... విగ్రహారాధన

హిందుమతంలో వైదికం.. తాత్వికం రెండూ ఆలయం విషయంలో ఒకేదారిలోకి వచ్చాయి. అందువల్ల విగ్రహారాధనపైన, ఆలయాలపైన ఏ మాత్రం తక్కువ భావం అవసరం లేదు. రెండు సిద్ధాంతాలను ఏకం చేసే... ఇలాంటి ఆధ్యాత్మిక ఏకీకరణ క్రైస్తవంలో జరగలేదు. పాత నిబంధన. కొత్త నిబంధన మధ్య వైషమ్యాలను పోగొట్టి... ఒక్కటి చేయటంలో వైఫల్యం కన్పిస్తోంది. ఈ వాస్తవాన్ని గ్రహించాలి.

## విశ్వాత్మను తనివితీర ప్రేమించేందుకు మార్గం... ఆలయం... విగ్రహారాధన..

ఆగమాల్లో విగ్రహాలను రూపొందించడంలో సృష్టికి మూలాన్ని వెతకటం అనేది ముఖ్యం. ఉపనిషత్ కారులు దర్శించిన విశ్వాత్మకు విగ్రహరూపాన్ని ఇచ్చారు.

పరమాత్మను ప్రేమించటానికి విగ్రహారాధనలో గొప్ప సంతృప్తి వుంటుంది. నిరాకార పరబ్రహ్మను ఉపాశిస్తున్నా... విగ్రహంలోనూ పరబ్రహ్మను చూడటం..

విశ్వాత్మకు ప్రతిరూపాన్ని గౌరవం ఇవ్వటం... పూలను సమర్పించుకోవటం... అంలకరణ చేయటం... హారతి ఇవ్వటం... నైవేద్యం పెట్టడం.. కీర్తించటం... విశ్వాత్మ ప్రతిరూపానికి

ఉత్సవాలు నిర్వహించటం ఇవ్వన్నీ దేవుడిని ప్రేమించటానికి గొప్ప అవకాశాలు. పరలోకంలో కూడా ఇలా ప్రేమించే అవకాశం వుండదు.

### భారతీయ ఆధ్యాత్మిక ఐక్యతకు ఆలయాలే మూలాలు...

విగ్రహారాధన, ఆలయ వ్యవస్థలు ఏర్పండింది... తాత్వికమతం, వైదికమతం.. ఈ రెండిటిని ఏకతాటిపైకి తేవటానికే. ఆలయ వ్యవస్థే భారతదేశ ఆధ్యాత్మిక ఉన్నతికి... ఐక్యతకు మూలం.

ఆత్మసాక్షాత్కారం పొందిన వారు సయితం ఆలయ వ్యవస్థను, విగ్రహారాధనను ప్రోత్సహించారు. తాము విగ్రహాలకు నమస్కరించారు. భవిష్యత్తులో కూడా విగ్రహారాధనను ప్రోత్సహిస్తారు.

ఆత్మసాక్షాత్కారం పొందిన గురువులు... తమ వద్ద శిష్యరికం చేసే వారు... విగ్రహాన్ని తక్కువ భావనతో చూస్తే అంగీకరించలేదు. అలాంటి శిష్యులపై కాస్త ఆగ్రహం వ్యక్తం చేసి, ఆలోచనలను సరి చేసిన గురువులు కూడా ఎంతో మంది వున్నారు.

వారి ఈ చర్య వెనుక వున్న మర్మం రెండు సిద్ధాంతాలు... ఒకటిగా వుండాలనే...

### విగ్రహం మాత్రం దేవుడనే స్థితి సరైనది కాదు... ఋషులను అవమానించటమే...



తనలో, బయట అగోచరంగా వున్న భగవంతుడినే విగ్రహంగా దర్శించి... నమస్కరిస్తున్నాం అనే సత్యం అందరికీ తెలియాలి. అలాంటి తాత్విక చింతన తప్పనిసరి. తాము విగ్రహంలో ఏం చూడాలి? ఎందుకు చూడాలి? దాని వెనుక వున్న తాత్విక చింతన ఏమి? ఇలాంటివి తెలియకుండా... విగ్రహం మాత్రమే దేవుడు అనే స్థితి వుండటం మాత్రం సరైనది కాదు. ఇలా జనాన్ని అజ్ఞానులను చేయటం... ఋషులను అవమానించటమే.

మనుషులు ఆత్మోన్నతి చెందకుండా... జంతుస్థితిలోనే వుంచేయటం కరెక్టు కాదు.

మనిషి పూర్వవాసనలను జయించి... జంతుస్థితిని వదులుకోవాలి. మనిషిగా ఎదగాలి... మనిషి నుంచి ఆత్మగా ఎదగాలి.. ఇందుకు.. ఇదే గ్రంథంలోని బ్రహ్మోత్సవం చూడగలరు.

### ధర్మదీక్ష - తాత్వికచింతన రెండూ మనిషి.. దేహాలయానికీ అవసరం...

హిందు దేవాలయంలో వైదికం.. తాత్వికం ఏకమై ఎలా ఆలయ వ్యవస్థ ఏర్పడిందో... అలాగే ఆధ్యాత్మిక ఉన్నతికి... ఆత్మోన్నతికి... ఇహలోక ఆనందానికి... విజయానికి... భగవంతుడికోసం తపిస్తూ దీక్ష తీసుకోవటం, సేవ చేయటం, ఉపవాసాలు, ప్రదక్షిణలు చేయటం.. వంటి క్రియలు అవసరం. అలాగే తాత్విక చింతన కూడా సంసార జీవితంలోనూ కచ్చితంగా అవసరం. ఏ ధర్మాచరణ లేకుండా కేవలం తాత్విక చింతన సరికాదు... తాత్విక చింతన లేకుండా కేవలం ధర్మాచరణ మాత్రమే పాటించటమూ సరికాదు. ఆలయంలో రెండూ వున్నట్టు మనిషి దేహాలయానికీ రెండూ అవసరం.

## విగ్రహారాధనకు వేంకటేశ్వరస్వామి అనుగ్రహ ముద్ర

ఏ పనైనా చేయాలా? వద్దా? అంటే అధికారులో... రాజులో అనుమతి ఇవ్వాలి. అధికారి అనుమతి ఇస్తే అధికార ముద్ర అంటారు. రాజు అనుమతిస్తే... రాజముద్ర పడిందంటారు. ఈ భూమిపైన విగ్రహారాధన చేయాలా? వద్దా? అనే ప్రశ్నకు స్వయంభూ విగ్రహంగా... తనను తాను భక్తులకు ప్రసాదించారు.

### పిలిస్తే పలికేందుకు... అన్ని దిక్కులు చెవులుగా...

తిరుమలలో వెలసిన శ్రీవారు అన్ని విధాల భక్తులకు పిలిస్తే పలికే దైవంగా... అన్ని దిక్కుల్లో భక్తుల మొరలను స్వామి వారు ఆలకిస్తూ.... దిక్కులే... పరమాత్మకు చెవులనే ఉపనిషత్ మాటను నిజం చేస్తున్నారు.

భక్తులను ఆదుకోవటమే కాదు... విగ్రహారాధనకు కూడా వేంకటేశ్వరస్వామి తన అనుగ్రహ ముద్రవేశారు.

తన తాత్విక రూపం... జీవులు నా నుంచే వస్తాయి. నా వద్దకే చేరుకోవాలనే లక్ష్యాన్ని నిర్దేశిస్తూ... చరాచర వ్యాప్తి రూపాన్ని... అనుగ్రహించారు.

తిరుమలలోనే కాదు... భారతదేశంలో చాలా చోట్ల ఇలా స్వామివారు శివుడుగా... విష్ణువుగా భక్తులు భావించేలా స్వయంభూగా అభయం ఇస్తున్నారు.

భక్తుడు ఎంత తాత్వికంగా ఎదిగినా... సాక్షాత్కారం పొందినా... విగ్రహారాధన ద్వారా తనను ప్రేమించటానికి స్వామి అవకాశం కల్పించారు. పరలోకంలో కూడా ఇంతలా ప్రేమించలేని అవకాశం. కాబట్టి విగ్రహారాధనపై సందేహాలు అవసరం లేదు.

### బైబిల్... ఖురాన్‌లలో... విగ్రహారాధన గురించి...

బైబిల్‌లో... ఖురాన్‌లో విగ్రహారాధన గురించి ఏమి వుంది. ఇదే గ్రంథంలోని ఆయా పుస్తకాల్లో వాటి గురించి ఇచ్చాం అక్కడ చూడగలరు.

అంతరానితనం ఓ మానసిక జబ్బు....

# వెలివేయబడ్డ మన బంధువులే వారు...

కులం నుంచి వెలివేయటం... ఊరి నుంచి వెలివేయటం.. వెలి శిక్షలు.. ఒక్కపుడు తీవ్రమైన శిక్షల్లో ఒకటి.

మనకు ఈ విషయం అర్థం కావాలంటే పెద్దరాయుడు సినిమానే **ఉదాహరణగా తీసుకో వచ్చు. ఆ సినిమాలో ఓ వ్యక్తి తప్పు చేసినందుకు వెలిని శిక్షగా పెద్దరాయుడు తీర్పు చెపుతాడు. ఊరు మొత్తం ఈ తీర్పును శిరసావహిస్తుంది.**

ప్రాణం పోతున్నా తప్పుచేసిన వ్యక్తి తల్లికి కూడా ఆ గ్రామంలోని ప్రజలు నీళ్లు పోయారు. కొడుకు చేసిన తప్పుకు తల్లి ఏం పాపం చేసినట్టు? **అచ్చంగా అలాగే పుట్టింది వెలివాడల సంస్కృతి.**

నాలుగు వర్ణాలు మాత్రమే వుండేవి. అయిదవ వర్ణం ఎలా వచ్చింది? ఈ ప్రశ్నకు సమాధానం వెతికితే...

గతంలో అంటరానితనం శూద్రులకు మాత్రమే వర్తించేది. ఇప్పుడు గ్రామాల్లో వున్న దళితుల వివక్షకు మూలాలు మాత్రం వెలి నుంచి, పెదరాయుళ్ల తీర్పు నుంచి పుట్టినవే.

## వెలి ఏయేతప్పులకు వేసేవారంటే...

1. **బ్రాహ్మణులు పశుమాంసం తినటం మానేసిన తర్వాత కూడా పశుమాంసం తింటున్న వారికి**

(ఈ శిక్షలు కొన్ని వందల సంవత్సరాల ముందు వేసినవి, అంటే సుమారు ఏసుతరువాత 400 సంవత్సరంలో ఈశిక్షలు అమలైవుండవచ్చు అని తెలుస్తోంది)

కాలక్రమంలో వెలి శిక్షగా పరిగణించిన నేరాలు.

2. వర్ణాంతర వివాహాలు చేసుకున్న వారికి
3. రుణాలు తీసుకుని చెల్లించలేక బానిసలు అయిన వారికి **(హరిశ్చంద్రుడి కథ గుర్తుందా?)**
4. యుద్ధంలో పట్టుబడిన వారికి
5. వివాహేతర సంబంధాలు కల్గివున్న వారికి
6. వివాహేతర సంబంధాల వల్ల పుట్టిన పిల్లలకు
7. కొన్ని తప్పులకు నీచమైన వృత్తులు చేయటమే శిక్షగా విధించి, తద్వారా వెలివేయటం.

## వెలి శాశ్వతం కావటానికి కారణాలు

వెలి తీర్పును ఎదిరించే పరిస్థితి లేక పోవటం. వెలి శిక్షకు ఆధ్యాత్మికత అంటగట్టడం వల్ల మిగిలిన వారు ఈ తీర్పులను ఎదిరించలేక పోయారు. పైగా **వెలి శిక్షను అనుభవిస్తున్న వారితో ఎవరైనా మాట్లాడినా, వారికి సహాయపడినా వారికి కూడా వెలిని శిక్షగా వేస్తామని బెదిరించటం** వల్ల ఎవరికి వారు వెలి శిక్షను అనుభవిస్తున్న వారితో కనీసం మాట్లాడానికి కూడా భయపడే పరిస్థితి వుండేది. వెలి శాశ్వతమైపోయింది.

వెలి వేసిన వారికి ఎలాంటి వృత్తుల్లోనూ ప్రవేశం లేక పోవటంతో **ఆకలికి తట్టుకోలేక అనివార్యంగా వారు నీచ వృత్తులను చేయాల్సి వచ్చేది. దీంతో ఒకసారి నీచవృత్తి చేస్తే ఇక శాశ్వతంగా వెలి అమలయ్యేది.**

తీర్పు చెప్పే పెద్ద వెలి ఎన్ని సంవత్సరాలో చెప్పక పోవటం కూడా వెలి శాశ్వతం అయిన సందర్భాలు వున్నాయి. వెలి అనుభవిస్తున్న వారు వెలివాడల్లోనే కొన్ని తరాలు గడవటంతో తమ పూర్వుల చరిత్ర తెలియక పోవటం, తాము ఎందుకు పంచమజాతి అయ్యింది తెలియక పోవటం.

మిగిలిన కులాలలాగా తమ కుల వృత్తే నీచమైందిగా భావించటం. మిగిలిన ప్రపంచం మొత్తం తమను ముట్టుకుంటే పాపం అంటుంటే ఎవరికి వారికి తమపై ఏహ్యాభావం వచ్చేసి, అత్మన్యూనతకు గురై అనాగరికంగా తయారైపోయారు.

చావుతప్ప తమను ఈ కూపం నుంచి బయటకు లాగే శక్తి ఏదీ లేదనే నిర్ణయానికి వచ్చేయటంతో వారికి జీవితంపైన ఆశలుగానీ, ప్లానింగ్ గానీ లేకుండా పోయింది. దాంతో తాగటం, తినటం వంటి వాటిలోనే ఆనందాన్ని వెతుక్కున్నారు. ఇలాంటి నిరాశావాద పరిస్థితిలోని దళితుల పరిస్థితికి కారణాలు వెతకని పరాయి దేశ ప్రభుత్వం **కూడా అంటరానితనానికి తాను చూపిన కారణాలలో లేనిపోనివి రాసిపెట్టింది.** ఇలా పలు కారణాల వల్ల శాశ్వత వెలిని అనుభవిస్తూ, దళితులుగానే మిగిలి పోయారు.

**సమాజంలో ఏహ్యాభావం రావటానికి కారణం**

చీకటికి భయపడటం, బల్లిని **చూసి** భయపడటం, **బొద్దింకను చూసి భయపడటానికి ఎలాంటి ఫోబియా కారణమో, అలాగే దళితుల పై చూపిస్తున్న వివక్ష కూడా** ఈ దేశ ప్రజలకు **పట్టిన పెద్ద మానసిక జబ్బు.** భారతదేశం విదేశాల్లో నవ్వులపాలు అవటానికి కారణమైన ఈ మానసిక జబ్బుకు కారణం ఎవరు? దేవుడా? మతమా? బ్రాహ్మణులా? పరిపాలన చేతకాని రాజులా? ఈ కథనం మొత్తం చదివిన మీరే అర్థం చేసుకోండి.

## దళితులు మన బంధువులే...

ఏసుకు పూర్వం 600 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు మన మతం చరిత్రను, మన రాజుల చేతకాని పాలనా చరిత్రను తెల్సుకుంటే మనకు తెలిసివచ్చింది ప్రస్తుతం **దళితవాడల్లో** వున్న **వారంతా** మన **బంధువులే.** ఇందులో ఎలాంటి సందేహం లేదు.

## జీర్ణించుకోలేకున్నారా?

ఇంత చెప్పిన తర్వాత కూడా దళితులు మన బంధువులనే మాటను జీర్ణించుకోలేని వారో, నమ్మలేని వారో వుంటే... భారతదేశంలోని ప్రతివారూ... తమ పుట్టుకకు కారణాన్ని అన్వేషిస్తే దళితులు మన బంధువులు అవునో? కాదో? మనకే అర్థం అవుతుంది. అంతేకాదు ఇప్పుడు ఎన్నో కులాలుగా వున్న మనమందరం కూడా బంధువులమా? కాదా? అనే సత్యం కూడా బోధపడుతుంది.

### ఇప్పుడు మన పుట్టుకకు కారణాన్ని విశ్లేషిద్దాం

మన పుట్టుకకు కారణం మొట్టమొదట మన తల్లిదండ్రి, మన తల్లిదండ్రుల పుట్టుకకు కారణం వారి తల్లిదండ్రులు అంటే...

| | |
|---|---|
| మీ తల్లి తండ్రి | ఇద్దరు |
| వారి తల్లిదండ్రులు | 4 గురు |
| 3వ తరానికి కారణం | 8 మంది |
| 4వ తరానికి | 16 మంది |
| 5వ తరానికి | 32 మంది |
| 6వ తరానికి | 64 మంది |
| 7వ తరానికి | 128 మంది |
| 8వ తరానికి | 256 మంది |
| 9వ తరానికి | 512 మంది |
| 10వ తరానికి | 1024 మంది |
| 11వ తరానికి | 2048 మంది |
| 12వ తరానికి | 4096 మంది |
| 13వ తరానికి | 8192 మంది |
| 14వ తరానికి | 16,284 మంది |
| 15వ తరానికి | 32,568 మంది |
| 16వ తరానికి | 65,136 మంది |
| 17వ తరానికి | 1,30,272 మంది |
| 18వ తరానికి | 2,60,644 మంది |
| 19వ తరం | 5,21,2888 మంది |
| 20వ తరానికి | 10,42,576 మంది |
| 21వ తరానికి | 20,85,152 మంది |
| 22వ తరానికి | 41,70,304 మంది |
| 23వ తరానికి | 83,40,608 మంది |
| 24వ తరానికి | 1,66,81,216 మంది |
| 25వ తరానికి | 3,33,62,432 మంది |
| 26వ తరానికి | 6,67,24,864 మంది |
| 27వ తరానికి | 13,34,49,728 మంది |
| 28వ తరానికి | 26,68,99,456 మంది |
| 29వ తరానికి | 53,37,98,912 మంది |
| 30వ తరానికి | 106,75,97,824 మంది |

అంటే 30 తరాలకు వెనుక్కు వెళితే ఇప్పుడు మీరు ఒక్కరు పుట్టడానికి 106 కోట్ల మంది కావాల్సి వచ్చింది.

### మీ బిడ్డ పుట్టడానికి ఎంత మంది కారణమో తెలుసా?

మీరు పుట్టడానికి మాత్రం 106 కోట్ల మంది కారణం
అయితే మీరు పెళ్లి చేసుకుని, బిడ్డను కంటే మీ బిడ్డ పుట్టడానికి ఎంతమంది కారణం అవుతారో తెలుసా?

**మీకు కారణమైన 106 కోట్ల మంది**
**మీ భార్య పుట్టడానికి కారణమైన 106 కోట్ల మంది**
**మీ బిడ్డ పుట్టడానికి కారణం 212 కోట్ల మంది**

వావి వరసలు అన్నీ లెక్కలు వేసుకుంటే ఇంత మంది మీ బిడ్డ జన్మకు కారణం అయితే మీ బిడ్డకు ఈ సమాజం మొత్తం బంధువులు అయివుంటారా? లేదా? మూఢనమ్మకంతో కాకుండా, శాస్త్రీయంగా ఆలోచించాలి.

మరి మన దేశానికి పట్టిన దళితులపై వివక్ష అనే ఈ మానసికజబ్బును పోగొట్టుకోవాలి. అందరూ బంధువులమే అనే భావనతో వుండటం ఉత్తమం. కనీసం కనీసం మనతో పాటు జీవించే మనుషులుగా చూడటం సరైన ధర్మం. అలాలేకుంటే... కచ్చితంగా "అంటరానితనం" అనే మానసిక జబ్బుతో వున్నట్టే.

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# బైబిల్ - విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బైబిల్ అంటే ఏసు బోధ మాత్రమే కాదు... | 57 |
| 2. | యజ్ఞాలు - బలుల పాత నిబంధన | 58 |
| 3. | కొత్త నిబంధన గురించి... | 68 |
| 4. | బైబిల్‌లో దేవుడు ఎవరు? | 70 |
| 5. | బాప్తిస్మం ఎందుకు? | 72 |
| 6. | కర్త... కర్మ... క్రియ.. అంతా దేవుడే దేవుడు చేస్తున్నదాన్ని చెప్పింది మాత్రమే... ఏసు | 75 |
| 7. | ఏసు బూత వైద్యుడా? దయ్యాలను వదలగొట్టడం...ఏసు క్రియలా? | 79 |
| 8. | ఏసు "గొర్రె పిల్ల"..! | 81 |
| 9. | భారతీయ తాత్వికమతంలోఅందరికీ నిత్య జీవం. ఆత్మనాశనం లేనిది క్రైస్తవంలో ఆత్మకు నిత్యజీవం కావాలంటే... | 84 |
| 10. | జాతుల మధ్య పోరు కాదు...సిద్ధాంతాల మధ్య పోరు... | 86 |
| 11. | వేద బలికి... ఏసు బలి... బలి ఇచ్చిన కోడి.. మళ్లీ బతికి వస్తే...బలి ఇచ్చినట్టా...? ఇవ్వనట్టా? | 96 |
| 12. | మోషే చనిపోయాక ఏమయ్యారు? | 101 |
| 13. | ఏసు శిష్యుల మధ్య పరస్పర ప్రేమ లేదా? | 105 |
| 14. | బైబిల్‌లో విష్వక్సేనుల వారి ప్రస్తావన.. లోకానికి కనిపించని సత్యస్వరూపి ద్వారా జ్ఞానబోధ | 108 |

# బైబిల్ అంటే ఏసు బోధ మాత్రమే కాదు...

బైబిల్ అంటే... చాలా మంది అది
ఏసు బోధించిన బోధలతోనే పూర్తిగా నిండి వుండే గ్రంథంగా భావిస్తారు.

భగవద్గీతను వ్యాసమహర్షికి పరమాత్మ బోధించటం... ఆయన ద్వారా అందటం.. ఒకరే గ్రంథం మొత్తం బోధించటం గురించి మాత్రమే... తెలిసిన ప్రభావంతో బైబిల్ కూడా ఎవరో ఒకరు చేసిన బోధగా చాలా మంది భావిస్తారు.

కానీ బైబిల్ ఒకరు చెప్పిందో... ఒకరు రాసిన గ్రంథామో కాదు.

అంతే కాదు... బైబిల్ ఒక సిద్ధాంతం కాదు. రెండు సిద్ధాంతాలు.

ప్రచారంలో వున్న భాషలో చెప్పాలంటే

1. పాత నిబంధన (ధర్మశాస్త్రం) (దీన్నే తౌరత్ గ్రంథం అంటారు)
2. కొత్త నిబంధన (దీన్నే ఇంజిల్ గ్రంథం అంటారు)

పాత నిబంధనలో 39 గ్రంథాలు (ప్రొటెస్టెంట్ బైబిల్‌లో),
కేథోలిక్ బైబిల్ లో పాత నిబంధనలో 46 గ్రంథాలున్నాయి.
కొత్త నిబంధనలో రెండింటిలోనూ 27 పుస్తకాలున్నాయి.
అంటే మొత్తం 66 లేదా 73 పుస్తకాల కలయిక బైబిల్

## పాత నిబంధన ఎంత మంది రాశారు?

బైబిల్ ను మొత్తంగా 42 మంది రాశారు. పాత నిబంధనలో మొదటి అయిదు గ్రంథాలను మోషే రాశారు.

ఆ తరువాత మిగిలిన వాటిలో చరిత్ర గ్రంథాలు, రాజుల గ్రంథాలు, ప్రవక్తల గ్రంథాలు వున్నాయి. ఈ పుస్తకాల రచన ఏసుకు పూర్వం 1445 సంవత్సరాల క్రితం నుంచి రాయటం మొదలు పెట్టి... ఏసు జననానికి 200 సంవత్సరాల ముందు వరకు కొనసాగించారు.

## కొత్త నిబంధన అంటే...?

ఏసు చనిపోయిన తరువాత ఆయనతో జీవించిన శిష్యులు, ఆ తరువాత ఆయనను స్ఫూర్తిగా... ఆయన దర్శనం అయినట్టుగా భావించి కొందరు చాలా సంవత్సరాల తరువాత రాశారు. ఏసు స్వయంగా రాసిన గ్రంథం కాదు. హిబ్రూ భాషలోని కొత్త నిబంధనను 1611 కింగ్ జేమ్స్ క్రోడీకరింపజేసి... ఇంగ్లీషులోకి అనువదింపజేశారు. అయినా వేలాది తప్పులు దొర్లినట్టు చెపుతారు.

## 27 పుస్తకాలు... 8 మంది రచయితలు

కొత్త నిబంధనలో 27 పుస్తకాలు వుంటే అందులో 14 పుస్తకాలు పౌల్ ఒక్కడే రాశారు. మిగిలిన 13 పుస్తకాలను 7 మంది రాశారు. మొత్తం 8 మంది రచయితలు.

## వందలాది తెగలుగా... క్రైస్తవులు

భారతదేశానికి చెందిన వైదికులకు గానీ, తాత్వికులకు గానీ, మహ్మదీయులకు గానీ క్రైస్తవ మతం అంటే ఒకటే అనే భావన వుంటుంది. అయితే సిద్ధాంతపరమైన వ్యత్యాసాలతో క్రైస్తవం 3000 శాఖలుగా, వేలకు వేలు ఫెలోషిప్‌లుగా ముక్కలైపోయింది. ఎందుకు ఇన్ని ముక్కలుగా...?

ఆచరణలో గానీ, సిద్ధాంతపరంగా గానీ బైబిల్ ను ఎవరికి వారు వారిష్టం వచ్చినట్టు అర్థం చేసుకుంటున్నారు.

ఎందుకంటే... బైబిల్‌లోని రెండు గ్రంథాలలోని భారతీయ మూలాలు తెలియకపోవటం వల్ల వారు ఇలా ఇబ్బందులు పడుతున్నారు? బైబిల్‌లో భారతీయ మూలాలా? అని ఆశ్చర్యపోతున్నారు కదా!

ఈ గ్రంథంలో పాత నిబంధనను వేరుగా... కొత్త నిబంధనను వేరుగా అర్థం చేసుకునే యత్నం చేద్దాం. అప్పుడు ఇప్పటి భారతీయ చింతనలోని ఆధ్యాత్మిక స్పర్థ బైబిల్‌లో కూడా ఎలా వుందో మరింత స్పష్టంగా అర్థం అవుతుంది.

# యజ్ఞాలు - బలుల పాత నిబంధన

భారతీయ ఆధ్యాత్మిక చింతన గురించి చర్చించినపుడు
1. దేవుడిని ప్రసన్నం చేసుకునే క్రియా మత విధానం
2. ఆత్మ చింతనతో గుణాలను పెంచుకునే మత విధానం
వీటి గురించి చాలా వివరంగా ఇప్పటి వరకు తెలుకున్నాం. బైబిల్‌లోని పాత నిబంధన గురించి ఇప్పుడు తెలుసుకోబోతున్నాం.

## బైబిల్ పాత నిబంధన ఏ వైపు వుంటుంది?

1. క్రియలవైపా?
2. ఆత్మ చింతనతో గుణాలను పెంచుకునే వైపా?

పాత నిబంధనలో ఏముందో ఒక్కో పుస్తకాన్ని గురించి తెలుసుకుంటే... మీకే పాత నిబంధన ఏవైపు వుందో అర్థంఅయిపోతుంది.

## బైబిల్‌లోని పాత నిబంధన అంటే యజ్ఞాలు... బలులు..

1. యజ్ఞం - యాగం
2. బలులు తదితర క్రియలు
3. పూజలు, క్రియల జీవన విధానం - చట్టం
4. స్తుతులు

ఇవ్వన్నీ బైబిల్ పాత నిబంధన (తౌరుత్)లోనూ వుంటాయి.

## అవి కాకుండా... బైబిల్‌లో పాత నిబంధనలో అదనంగా

ఎ) సృష్టి ప్రారంభం గురించి చర్చ
బి) దేవుడి ఆజ్ఞలు
సి) దేవుడు రక్షించటం వంటి అనుభవాలు
డి) దేవుడి పేరుతో ఏర్పడిన చట్టం
ఇ) యుద్ధాలు - వలసలు - చరిత్ర - ఇలాంటి అంశాలు కూడా వున్నాయి.

## మోషే రాసిన మొదటి అయిదు గ్రంథాలు...

భారతీయ వైదిక మతంలో ఒక వ్యక్తి అంటూ ప్రాధాన్యత వుండదు. వేద మంత్రాలు అపౌరుషేయాలు (దేవుడు ఇచ్చినవి)గా మనం భావిస్తాం. బైబిల్‌లోని పాత నిబంధనలో కీలకమైన పుస్తకాలను రాసింది మోషే... ఆయన తనకు పూర్వం అంటే ఆదాము నుంచి తనకు పూర్వం వరకు వున్న చాలా మంది ప్రవక్తల ఆధ్యాత్మిక అనుభూతులను తన ఈ అయిదు గ్రంథంలో నమోదు చేశారు.

1. ఆదికాండం
2. నిర్గమకాండం
3. లేవీకాండం
4. సంఖ్యాకాండం
5. ద్వితీయోపదేశ కాండం

ఈ అయిదు గ్రంథాల గురించి చాలా చాలా క్లుప్తంగా, అవసరమైన మేరకు మాత్రం తెలుసుకుందాం.

**ఖురాన్ ను అర్థం చేసుకోవాలంటే...**
**పాత నిబంధనను...**
**కొత్త నిబంధననూ అర్థం చేసుకోవాలి....**

ముఖ్యంగా... కొత్త నిబంధనను అర్థం చేసుకోవటానికి, ఖురాన్‌నూ అర్థం చేసుకోవటానికీ, భారతదేశంలోని వైదిక మతం.. తాత్వత మతం మధ్య వున్న ఆధ్యాత్మిక స్పర్థ ప్రభావం ఎలా విశ్వవ్యాప్తమైందో అర్థం చేసుకోవటానికి కూడా పాతన నిబంధన గురించి ఈ గ్రంథంలో ఇస్తున్న ఈ అంశాలు చాలా ఉపయుక్తం అవుతాయి.

కాబట్టి ఈ పుస్తకంలోని ప్రతి అంశాన్ని జాగ్రత్తగా తప్పకుండా చదవాలి. అలాగే "మోషే" ఈ పేరును బాగా గుర్తు పెట్టుకోవాలి. కొత్త నిబంధనలో ఏసు ఎంత కీలకమో... పాత నిబంధనలో మోషే అంతకంటే ఎక్కువ కీలకం. ఖురాన్ లో ఈయన పేరును "మూసా" అని పేర్కొన్నారు. ఖురాన్‌లో అత్యదికసార్లు ఈయన పేరు మనకు వస్తూ వుంటుంది.

## ఆదికాండం - ఆరు రోజుల్లో సృష్టి ఒక రోజు సెలవు

1. పాత నిబంధన ప్రకారం దేవుడు సృష్టిని ఆరు రోజుల్లో పూర్తి చేసి, ఏడవ రోజు సెలవు తీసుకుంటారు. (ఆదికాండం 1:1 -25 వరకు)
2. **విశ్లేషణ** : సెలవు విషయం చాలా కీలకం. దీన్నే సబ్బాత్ అంటారు. సబ్బాత్ పాటించకపోతే మోషే పదిఆజ్ఞల ప్రకారం తీవ్రమైన నేరం. ఈ విషయంలో ఏసు విభేదిస్తారు. ఆ వివరాలు కొత్త నిబంధనలో చదువుకుందాం. అలాగే ఖురాన్‌లోనూ ఈ విషయం చర్చకు వస్తుంది.

## ఆదాం ఎక్కడ పుట్టాడు?

ఆదాం అంటే తెలియనివారు వుండవచ్చు. బైబిల్ పాత నిబంధనలో మోషే... భూమిపైన పుట్టిన మొట్టమొదటి మానవుడిగా భావించిన వ్యక్తి పేరు ఆదాం. ఆదాం పుట్టుక.. మరణం అన్నీ చాలా ముఖ్యమైనవి. కొత్త నిబంధనలోనూ, ఖురాన్‌లోనూ ఆదాం పుట్టుక గురించిన అంశాలపై పలు వివాధాలున్నాయి. కాబట్టి ఆదాం గురించి క్లుపంగా...

3. దేవుడి స్వరూపంలోనే మనిషిని రూపొందించాలని దేవుడి నిర్ణయం (ఆదికాండం 1-26)
4. **'భూమిలో'** నేల **మట్టితో మనిషిని** రూపొందించి ముక్కులో జీవాన్ని ఊదాడు (ఆదికాండం 1: 7)
5. ఆదాము నిద్రిస్తుంటే అతని పక్కటెముక నుంచి స్త్రీని తయారు చేస్తారు. (ఆదికాండం 2:21-24)

## ఆదాం తప్పుకు అందరూ మూల్యం చెల్లించాలా?
6. ఒక మామూలు పాము చెప్పిన మాట విని... తినరాని పండును ఆదాం దంపతులు "భూమిపై" తింటారు. అలా మొదటి పాపం దైవ ధిక్కారణ మొదలైంది. దీంతో యెహోవ దేవుడు మనిషిని శపిస్తారు. పాముకు స్త్రీకి శత్రుత్వం, మగవాడికి శరీర కష్టం మొదలవుతుంది. (ఆదికాండం 2:21-24)

7. **విశ్లేషణ** : ఆదాం పుట్టుక, తప్పుదారి పట్టడం ఇవ్వన్నీ కొత్త నిబంధనలోనూ, ఖురాన్ లోనూ చర్చకు వస్తాయి.

బైబిల్ కొత్త నిబంధనలో ఆదాంను, ఆయన పుట్టుకను అవమానించారు. మట్టితో రూపొందించటం... భూమిలో పుట్టాడనటం వీటిని కొత్త నిబంధనలో జరిగిన చర్చను ఇదే గ్రంథంలోని " పాతన నిబంధన చనిపోయిందా?" అనే అధ్యాయంలో తెలుసుకుందా. అందుకే ఇక్కడ "భూమిలో" "మట్టిలో" అని ప్రత్యేకంగా కనబరచటం జరిగింది. వీటికి ఖురాన్ ఎలా సమాధానం చెప్పిందో ఇదే గ్రంథంలోని ఖురాన్ గురించిన పుస్తకంలో తెలుసుకుందాం.

## రక్తమే ప్రాణం అనే భావన...
8. ఆదాం కుమారులు హెబెలును చంపిన మరో కుమారుడు కయీను హత్య చేస్తాడు. అప్పుడు హత్య చేసిన కయీనుతో యెహోవ దేవుడు మాట్లాడుతూ " హెబెలురక్తం యొక్క స్వరం నేలలో నుండి నాకు మొర పెట్టుకొనుచున్నది" అంటారు. (ఆదికాండం 4:10)



9. **విశ్లేషణ** : పాత నిబంధన కాలంలో రక్తాన్నే ప్రాణం అనుకునేవారు. ఆత్మ వుందని తెలియదు. ఈ విషయం కొత్త నిబంధనను అర్థం చేసుకోవటంలోనూ, ఖురానును అర్థం చేసుకోవటంలోనూ కీలకం.

## జల ప్రళయం - నోవహుకు ఓడ
10. మానవ జాతిపైన యెహోవ దేవుడికి కోపం వస్తుంది. భూమిని మొత్తాన్ని నీటితో ముంచాలని భావించిన దేవుడు... నోవహు అనే వ్యక్తి మంచి తనం వల్ల ఆయనకు ఓ ఓడను ఇచ్చి ఆయన మనుషులను, అన్ని రకాల జంతువుల్లో ఆడమగ జంట, పక్షుల జతలను అందులో ఎక్కించుకోమని నోవహుకు చెపుతాడు. అలా కాపాడుకున్న వారు మినహా మిగిలిన వారు చనిపోయినట్టు పాత నిబంధనలో రాశారు. (ఆదికాండం 6,7,8 అధ్యాయాలు)

## దహనబలులు ప్రారంభం - ప్రళయం రాదని దేవుడి హామీ
## ప్రళయం రాదని ఇంద్ర దనస్సు సాక్ష్యం
11. నోవహు ఓడ నుంచి దిగి దహనబలులు ఇస్తాడు. భారతీయ వైదికమతం గురించి తెలిసిన వారికి అర్థమయ్యేలా చెప్పాలంటే యజ్ఞం చేసి, జంతువులను బలి ఇచ్చి... బలి ఇచ్చిన జంతువును, పక్షిని యజ్ఞంలో వేయటం. అలా వేసినపుడు వచ్చిన "సువాసనను" పీల్చిన యెహోవ దేవుడు ఇకపై ఇలా జల ప్రళయంతో గానీ, మరే రీతిలో గానీ జీవులను సంహరించను అని మాట ఇస్తారు. అందుకు ఆకాశంలోని రంగుల దనస్సును (ఇంద్ర దనస్సు) సాక్ష్యంగా యెహోవా దేవుడు చెపుతారు. (ఆదికాండం 8: 21, 9: 11-17)

12. **విశ్లేషణ**: క్రైస్తవులు, ముస్లీములు మళ్లీ ఏదో ప్రళయం వస్తుందని బలంగా ఇప్పటికీ నమ్ముతున్నారు. జల ప్రళయంతో అందర్నీ నాశనం చేసిన తరహాలో ఇక ప్రాణనష్టం చేయను అని పాత నిబంధనలో రాసి వున్న ఈ మాటను ఎవ్వరూ పట్టించుకోవటం లేదు.

కొత్త నిబంధనలోనూ, ఖురాన్ లోనూ వున్న ప్రళయం వెనుక వున్న "ఆంతర్యం"ను కొత్త నిబంధనలోనూ, ఖురాన్‌లోనూ ఆ విషయం చర్చించేపుడు తెలుసుకుందాం.

## అబ్రాహాముతో దేవుడి... సున్నతి ఒప్పందం
13. క్రైస్తవులకు, ఇస్లాంకు అబ్రాహాము మూల పురుషుడు. ఆయనతో యెహోవ దేవుడు సున్నతి ఒప్పందం చేసుకుంటారు. ఆయన వంశంలో పుట్టిన మగపిల్లలు సున్నతి చేసుకోవాలి. (ఆదికాండం 17:11)

14. **విశ్లేషణ**: సున్నతిపై కొత్త నిబంధనలో పెద్ద చర్చే వుంది. అయితే సున్నతి ప్రస్తావన లేదు. అయితే ఆచరణలో వుంది.

## పితురుల వద్దకు అబ్రాహాము
15. అబ్రాహాము వృద్ధాప్యంతో చనిపోయి, తన పితురుల వద్దకు చేర్చబడతారు. (ఆదికాండం 25.8)

16. **విశ్లేషణ**: మరణం తరువాత? అనే విషయంలో కొత్త నిబంధనకు, ఖురాన్ కు మధ్య ఎత్తులు పై ఎత్తులు నడుస్తుంది. అందువల్ల ఈ రెండు మతాలకు కీలకమైన అబ్రాహాము చనిపోయిన తరువాత ఏమయ్యారు? అనే ప్రశ్నకు సమాధానం కీలకం. ఆ విషయాలు ముందు ముందు చర్చించుకుందాం.

17. ఆదికాండంలో అనేక వంశాల జీవితాల చర్చ వుంది. వారు తర తరాలు వైదిక మతంలోని విధంగానే యజ్ఞాలు చేయటం, బలులు ఇవ్వటం చేస్తారు.

18. ఇప్పుడు మనకు సబబుగా అనిపించని విధమైన ఇతర నమ్మకాలు కూడా వున్నాయి. ఆసక్తి వున్న వారు చదువుకోవచ్చు. ఆదికాండంలో ఇవి మనకు ముఖ్యమైన అంశాలు.

## నిర్గమకాండం
1.హెబ్రీయుడైన మోషే జన్మించిన మూడో నెలకు ఓ పెట్టెలో పెట్టి ఆయన తల్లి నీళ్లలో వదిలేస్తారు. నదిలో కొట్టుకొచ్చిన బిడ్డను ఐగుప్తుడైన ఫరో కుమార్తె ఎత్తుకుని సాకుతుంది. (నిర్గమకాండం 2 : 1-10)

2. మోషే పెద్దవాడయ్యేటప్పటికి అనుకోని పరిస్థితిలో హెబ్రీయుడిని రక్షించటానికి హత్యచేసి.. పారిపోతాడు. మోషే ఫరో నుంచి పారిపోయి... మిద్యా అనే దేశానికి చేరుకుని, అక్కడ రగూయేలు అనే వ్యక్తి ఆశ్రయం పొంది... ఆయన కుమార్తెను పెళ్లి చేసుకుంటాడు. (నిర్గమకాండం 2 : 11-22)

3. ఓ రోజు మోషే మేకల మందను మేపుతూ దేవుడి పర్వతమైన

హోరేబుకు చేరుకుంటాడు. అక్కడ "అగ్ని జ్వాలతో యెహోవా దూత" అతనికి ప్రత్యక్షమవుతారు. జ్వాల వున్న పొందవైపు మోషే రావటాన్ని యెహోవా దేవుడు చూసి... మోషే అని పేరు పెట్టి పిలిచి... చెప్పులు వేసుకుని దగ్గరకు రావద్దు. దేవుడి పర్వతమైన పరిశుద్ధ ప్రదేశంలోకి అలా వద్దని సూచిస్తారు. తాను (యెహోవా), మీ పూర్వీకులకు అంటే అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు దేవుడను అని మోషేకు యెహోవా దేవుడు చెపుతారు. ఐ గుప్త దేశంలో బానిసలుగా వున్న వారిని విడిపించాలని, తాను తోడుగా వుంటానని మోషేకు యెహోవా దేవుడు మాట ఇస్తారు. బానిసలుగా, బంధీలుగా ఐ గుప్త దేశంలో వున్న ఇశ్రాయేలీయులను పాలు, తేనెలు ప్రవహించే దేశంలోకి రప్పిస్తానని కూడా యెహోవా దేవుడు మాట ఇస్తారు. (నిర్గమకాండం 3 : 1-22)

4. **విశ్లేషణ** : బైబిల్ మొత్తానికి, ఖురాన్ కు ఈ సంఘటన చాలా కీలకం. "పాలు తేనెలు" ప్రవహించే దేశంలోకి రప్పిస్తాను అని దేవుడు మాట ఇవ్వటం చాలా చాలా కీలకం.

అగ్ని జ్వాలతో మోషేకి కన్పించింది "యెహోవా దూతా? యెహోవానా?" ఇదో మరో కీలక అంశం. ఈ రెండింటిని బాగా గుర్తు పెట్టుకోవాలి.

5. యెహోవా దేవుడు మోషేకు కన్పించారు అనేందుకు సాక్ష్యంగా ఓకర్రను దేవుడు మోషేకి ఇస్తారు. ఐ గుప్తరాజసభలో ఈ కర్రను నేలపైన వేస్తే... అది పాముగా మారిపోతుంది. మళ్లీ మోషే చేతికి కర్రగా వచ్చేస్తుంది. అంతేకాకుండా నీళ్లను పొడినేలపైన వేస్తే అది రక్తంలా కన్పించేలా అవుతుంది. ఈ రెండు మోషేకి సూచక క్రియలుగా దేవుడు ఇస్తారు. ఈ సూచక క్రియలను ప్రదర్శించటం ద్వారా దేవుడు మోషేకు నిజంగా కన్పించారు అని మోషే ఐ గుప్త రాజుకు సయితం చూపిస్తారు. మోషేకు నత్తి, అందువల్ల మోషే అన్న అహరోను తోడుగా పెట్టుకోమంటాడు దేవుడు. అహరో కు మోషే దేవుడుగా వుంటాడని, యెహోవా దేవుడు మోషేకి చెపుతారు. (నిర్గమకాండం 4 : 1-17)

6. **విశ్లేషణ** : ఖురాన్ లో ఈ సన్నివేశాలను గుర్తు చేసి... ప్రవక్త ఈ మహత్యాలను మోషే చేత చేయించిన, కొన్ని ప్రత్యక్షంగా కనబరచిన "దేవుడు" ఎవరైతే వున్నారో... అని.. వీటిని గుర్తు చేస్తూ తన ప్రవచనాలు అందించారు. అందువల్ల ఈ సన్నివేశానికి చాలా ప్రాముఖ్యత వుంది.

7. యెహోవా ఆదేశంతో మోషే ఐ గుప్త దేశానికి వెళ్లి... తన ప్రయత్నాన్ని బానిస ప్రజలకు చెపుతాడు. సూచక క్రియలు చేస్తాడు. వారు మోషేని నమ్ముతారు. ఆ తరువాత మోషే... ఐ గుప్త రాజు ఫరో వద్దకు వెళ్తాడు. అక్కడ పాము - కర్ర సూచక క్రియలు చేస్తాడు. అయినా బానిసలకు స్వాతంత్రం ఇవ్వటానికి ఫరో అంగీకరించడు. ఆ విషయాలను తిరిగి మోషే దేవుడికి చెపుతాడు. యెహోవా దేవుడు మోషేకి మరిన్ని సూచక క్రియలు ఇచ్చి ఫరోని భయపెట్టేందుకు ఆదేశిస్తాడు. బానిసలుగా విడిపిస్తే... వారంతా తనను సేవించాలని మాట తీసుకుంటారు. మోషే తిరిగి ఐ గుప్త రాజు ఫరో వద్దకు వెళ్లి సూచక క్రియలను చేస్తాడు. (ఆ సూచక క్రియలు మరీ భయకరంగా, విచిత్రంగా వుంటాయి. పాత నిబందనలో ఆ వివరాలు చాలా పేజీలున్నాయి. ఆసక్తి వున్న వారు పాత నిబంధనలోని నిర్గమకాండం 5,6,7,8,9,10,11,12 అధ్యాయాలు చదువుకోగలరు) ఇలా భయకరమైన సూచక క్రియలు చేసిన తరువాత... రాజు ఫరోకు, మోషేకు మధ్య బానిసలను వదలటానికి చర్చలు జరుగుతాయి. అయితే మోషే ఓ కోరిక ఫరో చక్రవర్తిని కోరుతాడు. యెహోవా దేవుడికి బలి, హోమ అర్పణలు చేసేందుకు పశువులను అడుగుతాడు.(నిర్గమకాండం 10: 25) దాంతో కథ అడ్డం తిరుగుతుంది. ఫరో అంగీకరించడు. మళ్లీ ఐ గుప్త రాజ్యంపై రకరకాల వేదింపులకు (సూచక క్రియలకు) దేవుడు పూనుకుంటారు. ఐ గుప్త మంతా మహా ఘోష వినిపిస్తుంది. అంతటి "ఘోష ఇకపై వినపడదు" (నిర్గమకాండం 11: 6).

## పస్కాబలి పండుగ వెనుక కథ

8. ఈ క్రమంలో భయకరమైన సూచక క్రియకు యెహోవా దేవుడు... మోషే కలిసి ప్లాన్ చేస్తారు. ఆ ప్రభావం మోషే కాపాడాలనుకున్న బానిసలపై పడకుండా... వుండేందుకు గొర్రెల, మేకలు వంటి పశువుల రక్తాన్ని తమ ద్వారాలకు పూయాలని మోషే అదేశిస్తాడు. అలా రక్తం పూసిన ఇంటికి తప్ప మిగిలిన ఇళ్లపై యెహోవా దేవుడి ఆగ్రహం పడి వారు నాశనం అవుతారు. దీంతో మోషే ఫాలోయర్స్ ఆ రాత్రి తమ ఇంటి ద్వారానికి రక్తాన్ని పూస్తారు. ఆ రోజు రాత్రి దేవుడి ఘోరమైన సూచక క్రియలో ఫరో కుమారుడు చనిపోతాడు. దీంతో ఫరో బానిసలను వదలటానికి అంగీకరించేస్తాడు. ఇలా యెహోవా దేవుడు ఐ గుప్త దేశ ప్రజలను, పశువులను మాత్రం జుగుప్సాకరంగా సర్వ నాశనం చేసి... మోషే వెనుక వున్న బానిసలను విడిపించినందుకు గుర్తుగా పస్కా పండుగ చేసుకోవాలని యెహోవా దేవుడి ఆదేశంగా మోషే తన జనానికి ఆదేశిస్తాడు. పస్కా పండుగను ఏ నెలలో, ఏ రోజు, ఎలా చేసుకోవాలో, ఎన్ని మేకలను ఎలా బలి ఇవ్వాలి? బలి ఇచ్చిన దాన్ని ఎలా దేవుడికి హోమంలో ఎలా అర్పించాలి? మిగిలిన దాన్ని ఎలా తినాలి? పస్కా విందును, "పులియని రొట్టె" ను ఎవరు తినాలి? ఎవరు తినకూడదు? ఇలా అనేక నిబంధనలను సయితం చాలా వివరంగా మోషే చెపుతాడు. దీన్నే పులియని రొట్టేల పండువగా పిలుస్తారు. (నిర్గమకాండం 12: 1-51). (సంఖ్యా 28: 16-25), (ద్వితీ 16: 1-8), (లేవి 12: 14 -20)లలో కూడా పస్కా పండుగ వివరాలున్నాయి.

9. **విశ్లేషణ** : పస్కా పండుగ ఎలా చేసుకుంటారనే నిబంధన చాలా కీలకం. కొత్త నిబంధనను సరిగ్గా అర్థం చేసుకోవాలన్నా... ఖురాన్ ఆచారాలను అర్థం చేసుకోవాలన్నా... వీటిని గుర్తు పెట్టుకోవాలి. అలాగే "పులియని రొట్టె" కూడా.

## పాలు తేనెలు ప్రవహించే దేశానికి ప్రయాణం

10. ఐ గుప్త దేశం బానిసలుగా విముక్తి పొందిన తరువాత మోషే తన జనాన్ని దేవుడి ఇచ్చిన మాట ప్రకారం పాలు, తేనెలు ప్రవహించే దేశానికి నడిపించటం మొదలు పెడతాడు. ఈ నేపథ్యంలో ఎర్రసముద్రం (ఇప్పుడు దాన్ని నదిగా చెపుతున్నారు) దాటేందుకు యెహోవా దేవుడు సాయం చేస్తాడు. ఆ తరువాత సుమారు 40 సంవత్సరాలు పాలు తేనెలు ప్రవహించే దేశం కోసం మోషే బానిసలను తీసుకుని పోతూనే వుంటాడు.

## యుద్ధ దేవుడిగా యెహొవా

11. పాత నిబంధనలో మొదటి సారి యెహొవాను యుద్ధ శూరుడుగా స్తుతించటం నిర్గమకాండలో 15-3లో ప్రారంభిస్తారు. ఆ తరువాత పాత నిబంధన మొత్తం యెహొవా అంటే యుద్ధదేవుడుగానే భావిస్తారు.

## ఆకాశం నుంచి "మన్నా ఆహారం"

## సబ్బాత్ సెలవు దినం తప్పనిసరి ఆజ్ఞ

12. పాలు, తేనెల దేశం కోసం వలసపోతున్నపుడు జనానికి మోషేపైన కోపం వచ్చేస్తుంది. ఐ గుప్త దేశం వదిలి మోషే మాట నమ్మి రావటం వల్ల ఆహారం లేకుండా అవస్తలు పడుతున్నామని మోషేని జనం నిలదీస్తారు. దీంతో మళ్లీ మోషే, యెహొవా దేవుడిని ప్రార్థిస్తాడు. అప్పుడు ఆకాశం నుంచి మన్నా అనే తియ్యటి తేనె లాంటి గింజలు కురుస్తాయి. ఇలా కనాను దేశంకు వెళ్లే వరకు 40 సంవత్సరాలు మన్నా కురిసినట్టు రాశారు. ఇందుకు ప్రతిగా వారంలో ఒక రోజు తప్పకుండా ఏ చిన్న పని కూడా చేయకుండా... సెలవుగా వుండాలి. (నిర్గమకాండం 16: 1-36)
13. **విశ్లేషణ :** మన్నా ఆహారం గురించి కొత్త నిబంధనలోనూ, ఖురాన్ లేనూ చర్చ వుంది.

61

## బూర శబ్ధంతో... అగ్ని రూపంలో యెహొవా

14. పాలు తేనెలు ప్రవహించే దేశం కోసం జనాన్ని తీసుకుని వలస ప్రయాణం ప్రారంభించిన తరువాత మోషే అనేక న్యాయతీర్పులు తీరుస్తుంటాడు. ఆ ప్రయాణంలో మూడో నెలలో సినాయి పర్వతం వద్దకు చేరుకుంటారు. ఆ పర్వతం ఎక్కి దేవుడికోసం మోషే వెళ్తాడు. రెండు రోజులు శుద్ధిగా వుంటే తాను ప్రజలకు కూడా కనిస్తానని యెహొవా దేవుడు మోషేకి చెప్పి పంపుతాడు. మోషే చెప్పినట్టే జనం పరిశుద్ధమైన వస్త్రాలు (ఉచికినవి) ధరించి దీక్షతో వుంటారు. అయితే యెహొవా దేవుడు సీనాయి కొండను ఎవ్వరూ తాకకూడదని నిబంధన పెడతారు. జనం అలా మూడో రోజు ఎదురుచూస్తుండగా "బూర శబ్ధంతో" అగ్ని రూపంలో యెహొవా దేవుడు వస్తారు. మోషేను కొండపైకి పిలుస్తారు. (నిర్గమకాండం 19 అధ్యాయం)

## సీనాయి పర్వతంపై పది ఆజ్ఞలు

15. సీనాయి కొండపైన యెహొవా పది ఆజ్ఞలను ఇస్తారు. అవి...
ఆజ్ఞ:1) నేను తప్ప మరో దేవుడు నీకు వుండకూడదు.
ఆజ్ఞ:2) ఆకాశం, నీరు, భూమిలలో వుండే దేని పోలికనైనా... విగ్రహంగా నీవు చేసుకోకూడదు. దానికి పూజించకూడదు. సాగిలపడకూడదు.
ఆజ్ఞ:3) నా పేరును దుర్వినియోగ పరిస్తే..నిర్దోశిగా ఎంచడు.
ఆజ్ఞ:4) ఏడవ రోజు నీ దేవుడైన యెహొవాకు....
ఆరు రోజులు సృష్టి చేసి, ఏడవ రోజు విశ్రాంతి దినం (సబ్బాత్) కాబట్టి ఆ రోజు మాత్రమే పరిశుద్ధంగా వుంటూ దైవ నామం ఉచ్చరించాలి. పైగా ఐ గుప్తదేశం నుంచి రక్షించినందుకు గుర్తుగా కూడా నీ కుటుంబం, దాసులు, నీవు పెంచే జంతువులతో సహా సెలవు (శనివారం) రోజు ఎవ్వరూ ఏ పని చేయకూడదు.
ఆజ్ఞ:5) తల్లిని, తండ్రిని గౌరవించాలి.
ఆజ్ఞ:6) నరహత్య చేయకూడదు
ఆజ్ఞ:7)వ్యభిచరించకూడదు
ఆజ్ఞ:8) దొంగిలించకూడదు
ఆజ్ఞ:9) అబద్ధపు సాక్ష్యం చెప్పకూడదు
ఆజ్ఞ:10) పొరుగు వారి ఆస్తిని, భార్యను, దాసులను, జంతువులను దేన్ని ఆశించకూడదు.
(ఇదే ఆజ్ఞలను ద్వితియోపదేశకాండం 5వ అధ్యాయంలో 6 నుంచి 21 వరకు కూడా తెలిపారు)
16. **విశ్లేషణ : క్రైస్తవులు యజ్ఞాలు చేస్తున్నారా?**
ఎ) ఆకాశం, నీరు, భూమి కాకుండా... అగ్ని రూపంలో మాత్రమే యెహొవాను ఆరాధన చేయాలి. అంటే యజ్ఞాలు, బలి అర్పణలు మాత్రం చేయాలి.
బి) ఏసు ఈ ఆజ్ఞల విషయంలో ఎలా స్పందిచాడనేది చాలా ఆసక్తికరమైన విషయం.
సి) ఖురాన్ ఈ పది ఆజ్ఞల్లో ఒకటి అంగీకరించదు. ఆజ్ఞలను తొమ్మిది అని చెపుతుంది. ఆ ఒకటి ఏదీ? దాని వెనుక వున్న మర్మం హైదవమతానికి కూడా చాలా కీలకం. ఆ ఒక్కటి ఏమంటే... విగ్రహారాధన చేయటం. విగ్రహారాధనను ఖురాన్ అంగీకరిస్తుందా? ఈ విషయం మీకు ఆశ్చర్యంగా వుండవచ్చు. ఇదే గ్రంథంలోని ఖురాన్ గురించి వున్న భాగంలో ఆ ఒక్క ఆజ్ఞ విషయంలో ఖురాన్ ఏం చెప్పిందో తెలుసుకుందాం.
డి) పొరుగువాని భార్యను ఆశించకూడదు అని చెప్పినపుడు... పొరుగువాని భర్త ను కూడా అని ఎందుకు ఆజ్ఞ ఇవ్వలేదు?
ఇ) వ్యభిచారం గురించి ఏసు కీలకమైన వ్యాఖ్యా చేస్తారు. అది కొత్త నిబంధన గురించి చదువుకునేపుడు చూద్దాం.
ఎఫ్) అగ్ని రూపంలోని యెహొవా మాత్రమే ఒకే ఒక దేవుడు అనేది కీలక ఆజ్ఞ అయినపుడు
దేవుడయితే.. ఏసు ఎలా దేవుడవుతారు? మేరిమాత ఎలా దేవుడవుతారు?
జి) ఆరు సంవత్సరాలు పంట పండించి, ఏడవ సంవత్సరం పొలానికి కూడా సెలవు ఇవ్వాలి.(నిర్గమ23:10,11)

## పంటికి పన్ను - కంటికి కన్ను

17. మోషే ఇదే గ్రంథంలో శిక్షలను కూడా రాశాడు. తల్లిదండ్రులను అవమానించినా, దొంగతనం చేసినా, హత్య చేసినా మరణశిక్ష అని పేర్కొన్నారు. (నిర్గమ 21: 12-17) కీలకమైన విషయం... కంటికి కన్ను... పంటికి పన్ను... ప్రాణానికి.. ప్రాణం... దెబ్బకు దెబ్బ అనే అంశం (నిర్గవకాండం 21: 23-25) లో వుంది. సబ్బాతు (సెలవు) పాటించక పోయినా మరణ శిక్ష అని నిర్గమ 30:15లో పేర్కొన్నారు.
వలస వెళ్లిన పురుషులు యెహొవా సన్నిధికి సంవత్సరంలో మూడు సార్లు రావాలి. (నిర్గవ 23:17)
18 . **విశ్లేషణ** : కంటికి కన్ను సిద్ధాంతాన్ని కూడా ఏసు కొత్త నిబంధనలో ఖండిస్తారు. ఏం చెపుతారో అక్కడ తెలుసుకుందాం.

మళ్లీ ఖురాన్ ఇదే విషయంపై ఎలా స్పందిస్తుందో కూడా తెలుసుకుందాం.

## సీనాయి కొండపై 40 రోజులు

## మందస పూజలు ప్రారంభం

19. సీనాయి కొండపైన 40 రోజులు మోషే రాత్రి పగలు వుంటాడు. (నిర్గమ 24:18) వచ్చి బలి అర్పణలు ఎలా చేయాలనే విషయంలో కొన్ని సూచనలు చేస్తాడు. మందసం (పది ఆజ్ఞల శిలాఫలకం) ను అతి పరిశుద్ధ స్థలం (గర్భగృహంలో) పెట్టి... తెరవేసి... దాని బయట ప్రత్యక్ష గుడారం, కరుణాపీఠం, దానికి ముందు ఇత్తడి బలిపీఠం, బలి అర్పణలు స్వీకరించేందుకు గంగాళం, దీపస్థంభం, దీపతైలం, నైవేద్య బల్ల, ధూప వేదిక, మేఘ స్తంభం ఏర్పాటు చేసి యజ్ఞాలు.. ప్రత్యక్ష గుడార అర్పణలు, బలి అర్పణలు సుగందం ఎలా చేయాలో చాలా వివరంగా అధ్యాయాలు.. అధ్యాయాలు... మోషే నిర్దేశిస్తారు. అలాగే యాజకుడు ఎవరు? యాజకుడి కట్టు, అలంకరణ, ఎలా వుండాలో కూడా పేర్కొంటారు. ఇవ్వన్నీ తనకు యెహోవా చెప్పినట్టే మోషే వివరిస్తారు. (నిర్గమ 25-31 అధ్యాయం వరకు)

## పది ఆజ్ఞల శిలా ఫలకం పూజనీయం అయినపుడు సర్వవ్యాపి రూపంలో దేవుడిని ఎందుకు శిలగా పూజించకూడదు?



20 **విశ్లేషణ :**

ఎ) మందసం పది ఆజ్ఞలనే దేవుడిగా పెట్టుకుని పూజించటం విగ్రహారాధన కదా? దేవుడి ఆజ్ఞలే విగ్రహం అయినపుడు... పరలోకంలోని దేవుడిని, విశ్వవ్యాపి అయినా దేవుడిని ఎందుకు విగ్రహంగా పెట్టుకుని పూజించకూడదు?

బి) మోషే కొండపైకి వెళ్లి 40 రోజులు వున్నట్టిఏ... ఏసు కూడా కొండపైన ఇలాగే వున్నట్టు కొత్త నిబంధనలోనూ రాశారు.

## ప్రార్ధనమందిరంలో చేతులు కాళ్లు కడుక్కోవటం

21. మోషే తన ధర్మశాస్త్రంలోని నిర్గమ 30: 19లో ప్రార్ధనమందిరంలోకి వెళ్లేముందు చేతులను కాళ్లను కడుక్కోవాలి అని యెహోవా చెప్పినట్టు రాశారు.

22. **విశ్లేషణ** : ఇస్లాంలో మస్జీద్‌కు వెళ్లగానే పాటిస్తున్నది. మోషే చెప్పినవి ఎందుకు పాటిస్తున్నది ఖురాన్ లో తెలుసుకుందాం.

## బంగారు ఆవుదూడకు పూజలు - దేవుడి పేరుతో హత్యలు

23. మోషే పాలుతేనెలు ప్రవహించే దేశానికి తీసుకుపోతానని నీళ్ల పేరుతో ఐ గుప్తదేశం నుంచి తనతో వస్తున్న వారిని వలస తీసుకుపోతూనే వుంటారు. ఓ సారి మోషే కొండ ఎక్కి చాలా రోజులు రాడు. ఎవ్వరూ ఆ కొండ ఎక్కకూడదనేది నిబంధన. మోషే కన్పించకుండా పోవటంతో అక్కడి ప్రజలు మేము ఐ గుప్తదేశంలో అయినా వుండేవాళ్ల కదా! మమ్మల్ని ఎటూ కాని ప్రాంతానికి తెచ్చారు. ఇప్పుడు మేం ఏం చేయాలి అని మోషే అన్న అహరోను నిలదీస్తారు.

మోషే అన్న అహరో పాలు ఇస్తున్నది ఆవు కాబట్టి.... అందర్నీ బంగారు తెమ్మని చెప్పి, సేకరించి ఆ బంగారుతో బంగారుదూడను తయారుచేసి, అప్పటి వరకు పూజలు అందుకుంటున్న ఆజ్ఞల మందసం స్థానంలో బంగారుదూడను పెట్టి పూజింప జేస్తారు. బంగారు దూడకు పూజ చేసేది యెహోవా దేవుడికి తెలిసిపోతుంది. వెంటనే కొండపైన వున్న మోషే వద్ద బాధపడతాడు. "ఐ గుప్తదేశం నుంచి నీతో పాటు వచ్చి ఈ పని చేసేవారిని నేను కాల్చేసి, నిన్ను గొప్పవాడిని చేస్తాను. నువ్వు వారిని ఏం చేయవద్దు" అని మోషేకి చెపుతాడు.

మోషే యెహోవాను బతిమలాడుకుని... రెండు ఫలకాలతో కొండ దిగి కిందకు వస్తాడు. అవి దేవుడి చేతి రాతతో చెక్కిన ఆజ్ఞల ఫలకాలని చెపుతాడు. జనం బంగారుదూడ ముందు ఆనందంగా నాట్యం చేసేది చూసి మండిపడిపోయి... దేవుడి చేతి రాతతో చెక్కిన ఫలకాలను కిందవేసి పగలగొడతాడు. బంగారు దూడను అగ్గిలో వేసి కాల్చి ఆ బూడిదను నీళ్లలో కలిపి వారిచేత తాగిస్తాడు. మోషే వద్దకు ఆయన అన్న అహరో వచ్చి... నేను బంగారాన్ని సేకరించి అగ్గిలో వేస్తే... అగ్గిలో నుంచి బంగారు దూడ వచ్చింది అని చెపుతాడు.

దాంతో మోషే జనాన్ని పిలిచి యెహోవా వైపు వున్న వారు ఇటువైపు రండని పిలుస్తాడు. అలా వచ్చిన వారికి కత్తులు ఇచ్చి ఆవుదూడను బంగారంతో చేసుకుని పూజించిన వారిని చంపమని యెహోవా చెప్పాడని చెప్పి... చంపిస్తాడు. అలా ఆ రోజు మూడువేల మందిని మోషే దేవుడిపేరు చెప్పి చంపిస్తాడు. (నిర్గమకాండం 32వ అధ్యాయం)

24. **విశ్లేషణ :**

ఎ) ఈ దూడపూజకు ప్రతిరూపంగా ఖురాన్ రెండో అధ్యాయానికే "బకరా" అని పేరు పెట్టారు.

బి) మోషేకి ఇచ్చిన పది ఆజ్ఞల్లో యెహోవా తనను కాకుండా ఇతరులను పూజిస్తే వారి బిడ్డలను శిక్షిస్తానన్నారు. ఇక్కడ కూడా "నువ్వు ఏం చేయవద్దు. నేను కాల్చేస్తాను" అని యెహోవా దేవుడు చెప్పాడు.

సి) పది ఆజ్ఞల్లో దేవుడిపేరును దుర్వినియోగం చేసే వాడిని క్షమించనని కూడా చెప్పాడు. అలాంటపుడు దేవుడి పేరు చెప్పి మోషే అంత మందిని చంపటం కరెక్టా?

డి) దేవుడి పేరును దుర్వినియోగం చేసి... దేవుడు ఇచ్చిన శిలాఫలకాలను కిందవేసి విరగొట్టిన మోషేకు శిక్ష లేదా?

ఇ) దీనికంతటికీ కారణమైన మోషే అన్న అహరోను మోషే ఏమీ చేయలేదా?

ఎఫ్) **మోషేకి ఇచ్చిన పది ఆజ్ఞల విషయంలో ఖురాన్‌లో ఏమి వుంది? ఆజ్ఞల ఫలకం పగిలిందా? లేదా? దూడపూజ జరిగిందా? లేదా? ఇదే గ్రంథంలో ఖురాన్ గురించి వున్న పుస్తకంలో తెలుసుకుందాం.**

## నిద్రాహారాలు లేకుండా... 40రోజులు యెహోవాతో

## మళ్లీ పది ఆజ్ఞల ఫలకాలు

25. రెండోసారి యెహోవా దేవుడు శిలాఫలకాల కోసం మోషే సీనాయి కొండ ఎక్కుతాడు. అలా వెళ్లేపుడు మోషేతో పాటు ఎవ్వరూ రాకూడదని యెహోవా నిబంధన పెడతారు (నిర్గమ34 : 1-6)

అలా వెళ్లిన మోషే 40 రోజులు నిద్ర, ఆహారం మానివేసి యెహోవాతో పాటు ఆ సీనాయి కొండపైనే వుంటారు. కొండ దిగేపుడు మోషే ముఖం ప్రకాశిస్తుంటుంది. మోషేను, ఆయన అన్న అహరోను, ఇతరులు ఆహ్వానం పలుకుతారు. (నిర్గమ 34 : 28-31)

26. **విశ్లేషణ** : అప్పటికే చెప్పిన 10 ఆజ్ఞలే. వాటిని శిలాఫలకంపై రెండో సారి రాసి ఇచ్చేందుకు యెహోవా దేవుడికి 40 రోజులు అవసరమా?

## వారానికి ఒకసారి యజ్ఞబలి ఇవ్వకపోతే మరణదండన

27. యజ్ఞాలు చేయటం, బలి అర్పణలు చేయటం వారానికి ఒకసారి సబాత్ రోజు తప్పనిసరి. అలా చేయలేదంటే మరణదండనే. బలి అర్పణకు తేవాల్సిన చిట్టా చాలా పెద్దదిగా మోషే ప్రకటిస్తాడు. (నిర్గమ 35: 1-29).

రోషం గల యెహోవా ఎవరైనా ఇతర దేవుళ్లను పూజిస్తుంటే ఆ విగ్రహాలను పడగొట్టేయమని, బలి అర్పణలు తనకే ఇవ్వాలని మోషేకి చెపుతారు. (నిర్గమ34:13,14)



## వైభవంగా మందస మందిరం
## అభిషేక పూజలు ప్రారంభం

28. పది ఆజ్ఞల పెట్టే మందిరాన్ని, దాని ముందువుండే ప్రత్యక్షగుడారాన్ని మణులతో, మాణిక్యాలతో తయారు చేస్తారు. గతంలో కంటే గొప్పగా యెహోవా రాసి ఇచ్చిన ఆజ్ఞల ఫలకాన్ని గర్భాలయంలో పెట్టి, పరిమళ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించటాన్ని మొదలు పెడతారు. యజ్ఞ బలిఅర్పణల గుడారాన్ని తీర్చిదిద్దుతారు. సుగంధ దూపాలు, బంగారు దీపవృక్షం, బలిగంగాళం, ప్రధాన యాజకుడుగా వున్న తన అన్న అహరో ఆయన కుమారులు మందిరంలో వెళ్లేపుడు వారి ప్రక్షాళకోసం నీళ్ల గంగాళం, ఇలా ప్రతి అంశం చాలా వివరంగా వుంది. (నిర్గమ 36,37,38,39,40)

29. **విశ్లేషణ** : ఈ అభిషేకాలు కొత్త నిబంధన కాలంలో ఎలాంటి రూపు దిద్దుకుందో కొత్త నిబంధనలో చూడగలరు.

30. ఆహారం తినేపుడు మొదటి ముద్దను దేవుడికి అర్పించటం (సంఖ్యాకాండ 15:20)

## లేవీకాండం

లేవీఖాండంలో 27 అధ్యాయాలున్నాయి. ఇందులో ప్రధానంగా యజ్ఞాలు, బలులు, వాటి ప్రక్రియల గురించి వుంది. మోషేకి లభించిన 10 ఆజ్ఞలను ఓ పెట్టెలో పెట్టి... ఆ పెట్టెపై పశురక్తం చిందించి... పాప పరిహారం చేసుకునేవారు. అవసరాన్ని బట్టి బలి అర్పణ విధానాలు మారుతాయి.

**1. బలుల్లో రకాలు :**

ఎ) దహనబలులు: కోడెదూడ లేదా పొటేలును బలి ఇవాలి. పేదలైతే పావురం, గువ్వపిల్లను బలి ఇవ్వాలి. వీటిని పూర్తిగా కాల్చేయాలి. అనుకోకుండా చేసిన పాపపరిహార కోసం... లేవీ కాండంలో ఇలా వుంటే... అమావాస్య రోజు ప్రత్యేకదహనబలి తప్పనిసరి (సంఖ్యాకాండం 28:11)లో అదనంగా మరో దహనబలిని ప్రవేశ పెడతారు.

బి) **సమాధాన బలి అర్పణ**: దేవుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఇచ్చే బలి. దీన్ని సహపంక్తిలో తినేందుకు ఉపయోగించుకుంటారు. మందలోని జంతువులో ఆరోగ్యంగా వున్నదానికే బలిగా ఇవ్వాలి.

సి) ప్రాయశ్చిత బలులు : అనాలోచిత పాపాన్ని ప్రాయశ్చిత్తంగా ఇచ్చేది. మాలిన్యం నుంచి శుద్ధికరణ పొందేందుకు... పొట్టేలు, గొర్రెపిల్లను బలిగా ఇవ్వాల్సి వుంటుంది.

డి) పాప పరిహార బలులు : పాపాన్ని అంగీకరించి... క్షమాపణ కోరుతూ ఇచ్చే బలి. సమాజంలో వారి స్థాయిని బట్టి కోడెదూడ, మేక, మేకపోతు, గొర్రె, పావురం, గువ్వ, గోదుమపిండి ఇలా వీటిలో ఏది బలిగా ఇవ్వాలో యాజకుడు నిర్ణయిస్తాడు. పాపాన్ని బట్టి పాప పరిహారబలి ఇచ్చి, ప్రాయశ్చితం చేయాలి. అప్పుడే క్షమాపణ కలుగుతుంది. 19.22

ఇ) ఆజ్ఞలు మీరినపుడు ఇచ్చే బలులు : ఆడమేకను బలి ఇవ్వాలి

ఎఫ్) పానీయ అర్పణంగా హీను కొలతలో పావు భాగం ద్రాక్షరసం అర్పించాలి. (లేవి 23: 10)

2. దహనబలికి జంతువును ఎలా ఎంపిక చేయాలి
3. బలిపీఠానికి ఏ దిక్కులో జంతువును బలి ఇవ్వాలి
4. బలికి ముందు ఎలా ప్రార్థన చేయాలి
5. రక్తాన్ని బలిపీఠం వద్ద ఎలా చిలకరించాలి?
6. బలుల సమయంలో యాజకుడు ఎలాంటి దుస్తులు ధరించాలి. ఎలాంటి లోదుస్తులు ధరించాలి.
7. బలి ఇచ్చిన తరువాత ఆ జంతువు అవయవాలు, తల కొవ్వు, బలిపీఠంపైన యాజకుడు ఎలా పేర్చాలి?
8. పిండిని ఎలా యజ్ఞంలో వేయాలి? గోదుమ పిండితో నూనెను కలిపిన నైవేద్యాన్ని యజ్ఞంలో ఋువ సమర్పించాలి.
9. యెహోవాకు దహన బలుల ద్వారా, పిండి దహనం ద్వారా వచ్చే ఇష్టమైన ఇంపైన వాసనలను ఎలా అర్పించాలి?
10. బలిమాసం ఎలా తినాలి? ఎక్కడ తినాలి? ఎన్ని రోజుల్లో ఎవరెవరు తినాలి? బలిమాంసం ఎక్కడ వండాలి? ఎవరు తినకూడదు?
11. బలిలో కొంత భాగం ఎలా యెహోవాకు అర్పించాలి. ప్రథమ ఫలం యాజకుడి ద్వారా యెహోవాకు అర్పించాలి 23.10
12. వికలాంగులు, చర్మవ్యాధులు వున్న వారు బలి అర్పణలు ఇవ్వటానికి అనర్హులు
13. కుష్టు, పొడ వున్న రోగులకు బలిఅర్పణల స్వీకారానికి యాజకుడికి పలు సూచనలు.
14. **ఏఏ జంతువులు తినవచ్చు? ఏది తినకూడదు.**

ఎ) నెమరువేసేది తినవచ్చు అయితే దానికి ఒక డెక్క (చీలిన డెక్క లేనిది) వుండకూడదు. కుందేలు, ఒంటే.

బి) పంది నెమరు వేయదు కాబట్టి తినకూడదు.
సి) పొలుసులు లేని నీటి జీవులను తినకూడదు
డి) పాకే జీవులను తినకూడదు.
ఇ) కొవ్వు తినకూడదు. కొవ్వు తింటే శిక్ష.
ఎఫ్) రక్తంతో కూడింది తినకూడదు (19:26)
15. స్త్రీ ప్రసవం తీసుకోవాల్సిన జాగ్రత్తలు
16. స్త్రీలు, పురుషుల్లో స్రావాలు - వారికి నిబంధనలు మడి ఆచారాలు - అంటు ముట్టు తదితరాలపై సుదీర్ఘ వివరాలు.
17. స్త్రీ పురుష సంబంధాలు - వాటికి నిబంధనలు
**18. యాజకుడు ఎలా జీవించాలని సుదీర్ఘ వివరాల్లో కొన్ని...**
ఎ) యాజకుడు భర్త వదిలేసిన భార్యను వివాహం చేసుకోకూడదు.
బి) యాజకుడు మద్యం తీసుకోకూడదు.
సి) దేవుడి అభిషేక తైలం కిరీటంలో పెట్టుకున్న ప్రధాన యాజకుడి విధులు, ప్రవర్తన ఎలా వుండాలి?
డి) తలపైన అభిషేకతైలం వేయబడిన వాడి విధులు (29.10 నుంచి)

## రక్తం తింటే మరణశిక్ష

19. బలులు ఇవ్వకుండా... సాధారణంగా ఏదైనా జంతువును చంపితినేపుడు కూడా రక్తాన్ని ఒలికించి మట్టిలోకలపాలి. సమస్తదేహానికి రక్తం ప్రాణాధారం. రక్తం తింటే మరణశిక్ష (17:13,14)
20. దైవ దూషణకు మరణ శిక్ష. (24.10-16).
21. యజకుడి కుమార్తె జారత్వం చేసినా మరణ శిక్ష. ఆమెను అగ్నితో దహించాలి.(21:9)
దౌర్జన్యం చేసినా... తల్లిదండ్రులను కొట్టినా... దొంగతనం చేసినా... శపించినా.. ఎద్దువల్ల తెలిసి హాని జరిగినా మరణశిక్షే.

## నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి

22. కీడుకు ప్రతీకీడు చేయకూడదు. నీ ప్రజలపైన కోపంలేకుండ, నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి. (19:18)
23. పరదేశిని మీలో పుట్టినవారి వలే ప్రేమించాలి. ఐ గుప్తదేశంలో మీరు పరదేశీయులై వుంటిరి. (19:33,34)
24. పంట కోసేపుడు పొలం గట్టు వరకు పూర్తిగా కోసేయకూడదు. కోతలో రాలిన పరిగెను ఏరుకోకూడదు. బీదలకు, పరదేశీయులకు వాటిని విడిచి పెట్టాలి. (23:22)
25. ఏడో నెల పదో రోజు పాపపరిహార దినం ఉపవాసం చేసి మిమ్మల్ని మీరు వేదన పరుచుకోవాలి. (23.27). ఎక్కడ నివసిస్తున్నా... ఉపవాసం తప్పనిసరి (23.29,31)
26. ఏడో నెలలో వారం రోజులు పర్ణశాలల్లో నివసిస్తూ, హెూమాలు, యజ్ఞాలు చేస్తూ పర్ణశాల పండుగ చేసుకోవాలి. ఐ గుప్త దేశం నుంచి రక్షించినపుడు పర్ణశాలల్లోనే నివసించినందుకు గుర్తుగా ఈ పండుగ చేసుకోవాలి. (23.33-44)
27. న్యాయమైన త్రాసు, న్యాయమైన గుండ్లు, న్యాయమైన పడిలనే వినియోగించాలి (19:36)
28. మీ తల చుట్టు వున్న వెంట్రుకలు క్షౌరం చేయకూడదు (19:27)
29. మీ గడ్డం కొనలు కత్తిరించకూడదు (19:27)
30. వడ్డీ తీసుకోకూడదు. వడ్డీకోసం డబ్బులు ఇవ్వకూడదు (25:36,37)
31. **విశ్లేషణ:**: కొత్త నిబంధనలో ఏసు పాత నిబంధన మొత్తంలో "నిన్ను వలే నీ పొరుగువానిని ప్రేమించు" అనే ఒక్క వ్యాఖ్యామే ఆచరణీయం అంటారు. ఆ మాట ఈ లేవీయకాండంలో 19: 18లో వుంది.

## సంఖ్యాకాండము

1. మోషే తన అన్న అహరోను ప్రధాన యాజకుడిగా నియమించటం లేవీకాండంలో చదివాం. ఈ అధ్యాయంలో అహరోను కుమారుడికి సహాయ యాజకుడికి బాధ్యతను ఇస్తాడు మోషే. లేవీ గోత్రీకులకు పరిచారకుల బాధ్యత (3:6) అయితే వారికి 20 సంవత్సరాల వయసు నుంచి 50 సంవత్సరాల వయస్సు వరకే యాజకులుగా పని చేసే అవకాశం కల్పించారు(8: 24,25)
2. వీరు కాకుండా ఎవరైనా ఈ బాధ్యతకు వస్తే మరణశిక్షే (3:10) అన్యుడు వచ్చినా మరణశిక్షే (18:7)
3. కుష్టు రోగులను పాళ్యానికి వెలుపలకు తరిమేయాలని యెహెూవా ఆదేశం.
4. వివాహేతర సంబంధాల పట్ల దైవ ఆగ్రహం ఎలా వుంటుందనే వివరాలు (5:12-31)
5. "ఆమెన్' అనే పదం "అలాగే జరుగును" అనే అర్థంతో తైరుత్ (పాత నిబంధనలో) ఉపయోగించారు. (5:22)
6. నాజీర్ (నజరేతు కావటం) వ్రతం అంటే తమను తాము దేవుడికి ప్రత్యేకించుకునే నిబంధనలు (6 అధ్యాయం)

## తలనీలాలు సమర్పించటం

7. నాజీర్ వ్రతంలో దేవుడికి తలనీలాలు సమర్పించటం (6:9), సమాధాన బలిగా కూడా తలనీలాలు సమర్పించటం (6:18)లో వుంది.
8. మోషే బలి అర్పణలను ప్రారంభించిన తరువాత ఏం జరిగింది. భక్తుల స్పందన ఎలా వుందనే వివరాలను కూడా ఈ సంఖ్యాకాండంలో నోట్ చేశారు. పూజ సమయంలో బూరలు ఊదే విధానం (1:10). 7వ అధ్యాయంలో ఆలయానికి బంగారు దూపార్తులను సమర్పించటమే కాదు. ప్రతి ఇంట్లో కూడా బంగారు దూపార్తి కలిగి వున్నట్టు రాశారు. అలాగే వెండి ప్రోక్షణ పాత్ర, వెండి గిన్నె, బలికి ఇచ్చే పొటేళ్ల సంఖ్య, కోడెల సంఖ్య ఇలాంటివి రికార్డు చేశారు.
9. పాలు, తేనెల రాజ్యాన్ని వెతుక్కుంటూ పోయే క్రమంలో బలిఅర్పణలు, పూజాకైంకర్యాలు బాగా ఎక్కువగా జరిగినవి ఈ అధ్యాయంలో వున్నా... వలస సమయంలో బలులకు కాదు కదా.. తినటానికి కూడా మాంసం, నీళ్లు కూడా లేకుండా ప్రజలు ఇబ్బంది పడింది కూడా సంఖ్యాకాండంలోనూ, ద్వితీయోపదేశ కాండంలోనూ నమోదు చేశారు.

## తినటానికి మాంసం అడిగిన జనాన్ని చంపిన యెహెూవా

10. యెహోవా దేవుడికి నిత్యం బలులు ఇచ్చి... జంతు జీవాలు తగ్గిపోవటంతో... జనం వద్ద తినటానికి కూడా మాంసం వుండదు. దీంతో మోషే వద్ద సనుగుతారు. తమకు తినటానికి మాంసం కావాలంటారు. ఆయన యెహోవాను ప్రార్థిస్తారు. యెహోవా ''పూరేళ్లను'' పంపి మాంసం అడిగిన వారిని చంపుతాడు. (11:4-35)

11. వలస వేళ్లేముందు వేగులను పంపి, వేగులు తెచ్చే సమాచారాన్ని బట్టి ముందుకు కదిలే విద్యను నేర్చుకుంటారు. (13వ అధ్యాయం)

12. మోషే వలస వెళ్లేపుడు కూడా మందసం (10 ఆజ్ఞల శిలలను ఓ డోలీలో పెట్టుకుని మోసుకుంటూ (ఉత్సావాల ఊరేగింపులా) వెళ్లేవారు. ఎక్కడ బస చేస్తే అక్కడ గుడారం నిర్మించి యజ్ఞం, బలి పూజలు చేసేవారు. అలా వెళ్లేపుడు పగలు మేఘస్తంభం, అగ్ని స్తంభంలో యెహోవా వారితో పాటు నడుస్తున్నారని వారు నమ్మేవారు. (14:14)

13. భూమి అంతా యెహోవా మహిమతో నిండుకుని వుంది(14:21)

14. ఎవరైనా మోషేపై తిరుగుబాటు చేసే పరిస్థితి వస్తే... రాబోయే పాలు తేనెల దేశంలోకి అనర్హులను చేయమని దేవుడు చెప్పాడని మోషే చెపుతారు. పాలు తేనెలు ప్రవహించే దేశానికి చేరుకున్న తరువాత ఆ పట్టణంలోకి ప్రవేశించేందుకు  ఎవరు అర్హులు? ఎవరు అర్హులు కాదు అనే  వివరాలు (14వ అధ్యాయం). 40 సంవత్సరాలు కూడా నడిచిన తరువాత.. చివర అర్హతల నిర్ణయం వుండటం ఆశ్చర్యం కలిగించే అంశం.



## సర్వసమాజం ఒక మేక బలితో సరి

15. బలులు ఇవ్వటానికి జీవాలు లేక పోవటంతో సర్వసమాజానికి ఒక మేక బలితో సరి పెట్టడం (15: 32-36)

16. మోషే తీరును వ్యతిరేకిస్తూ తిరగబడిన కోరహు, దాతా, అబిరాముల కుటుంబాలతో సహా భూమిలో జీవసమాధి చేసిన మోషే(16వ అధ్యాయం) వీరు కాక తిరగబడిన 14,700 మందిని మోషే చెప్పటం వల్ల యెహోవా తెగులుతో చంపుతారు.

17. మోషే అన్న అహరోనుకు యాజకత్వం కట్టబెట్టడంతో పాళ్యంలో పెద్ద చర్చ జరుగుతుంది. దీంతో 12 గోత్రాలకు చెందిన వారి నుంచి ఒక్కోక్క కర్ర సేకరించి.. ఆ 12 కర్రలను యెహోవా సన్నిధిలో పెడతారు. అహరోను కర్ర మాత్రం మరుసటి రోజు చిగురించి వుంటుంది. దీంతో యాజకత్వాన్ని తిరిగి తన అన్న అహరోనుకు మోషే అప్పగిస్తారు.

## యాజకుడికి దశమభాగం

18. యోషే అన్న అహరోను తో కూడా యెహోవా మాట్లాడుతాడు. బలులుగా వచ్చే వాటిలో 10వ వంతు తీసుకోమని ఆయనకు దేవుడు చెపుతారు. అయితే మోషే అలా తీసుకునే 10వ వంతులో... 10వ వంతును యెహోవా సన్నిధిలో వుంచాలని మార్పుచేస్తారు.(18:21-32)

19. **విశ్లేషణ** : ఈ దశమభాగం చాలా కీలకమైంది. ఇప్పుడు కూడా క్రైస్తవమతంలో దశమభాగం రాజ్యమేలుతోంది. కొత్త నిబంధన ప్రకారం దశమభాగం ప్రస్తావన ఎలా వచ్చింది అక్కడ తెలుసుకుందాం. అయితే పాత నిబంధనలో ద్వితీయోపదేశకాండంలో మోషే ఈ దశమభాగం విషయంలో చాలా స్పష్టమైన ఆజ్ఞ ఇచ్చారు. రాబోయే ద్వితీయోపదేశ కాండంలో ఆ వివరాలు తెలుసుకున్న తరువాత ఇప్పుడు క్రైస్తవంలోని దశమభాగం గురించి చర్చించుకుందాం.

## శవాన్ని తాకితే ఏడు రోజులు అపవిత్రత

20. చనిపోయిన మనిషి శవాన్ని తాకితే.. ఏడు రోజులు అపవిత్రత

21. పాప పరిహార బలి ఇచ్చి... ఆ బస్మాన్ని నీటిలో కలిపి.. ఓ పవిత్రుడి ద్వారా శవాన్ని తాకిన మూడో రోజు లోపు సంప్రోక్షణ చేసుకుంటేనే ఆ తరువాత ఏడు రోజులకు పాళ్యంలోకి అనుమతి. లేదంటే లేదు. (19:11-21)

22. నీటికి కష్టం వచ్చేస్తుంది. దీంతో జనం సనుగుతారు. మోషే మళ్లీ యెహోవాకు చెపుతారు. యెహోవా మోషే చేతిలోని కర్రను బండకేసి కొట్టమంటారు. దాంతో నీరు వస్తుంది. జనం తాగుతారు.(20వ అధ్యాయం)

## అన్నం అడిగితే... పాములను పంపిన దేవుడు...

23. పాత నిబంధన చదువుతుంటే యెహోవా ఎంత క్రూరమైన దేవుడని పదే పదే అనిపిస్తుంది. బెదిరించి... చంపి... జనాన్ని తన దారికి తెచ్చుకున్నట్టు పదే పదే చర్చకు వస్తుంది. ఆ దుర్మార్గం ఎంత తీవ్రంగా వుందంటే.... తినటానికి తిండివుండదు. అన్నం కావాలని జనం అడుగుతారు. ఇది వరకు మాంసం అడిగితే... కృరంగా శిక్షించినట్టు ఇదే అధ్యాయంలో చదివాం. అన్నం అడిగిన వారిపైకి యోహోవా దేవుడు పాములను పంపుతాడు. (సంఖ్య 21: 5-10)

పాముకాటు నుంచి రక్షణకు.. తాపకరమైన కంచుపామును యెహోవా మందిరంలో ప్రతిష్టించమని యెహోవా చెపుతారు. మోషే ప్రతిష్టిస్తారు.

24. **విశ్లేషణ:** ఆదాం హవ్వల కథలో పాము నెత్తిన హవ్వకొడుతూ వుంటుందని యెహోవా దేవుడు శాపం ఇచ్చారు కదా! మళ్లీ ఈ పాము పూజలు గురించి యెహోవా ఎందుకు? చెప్పటం... తానొక్కడే దేవుడని, మరో రూపాన్ని సూర్యుడిని, చంద్రుడిని కూడా పూజించకూడదని చెప్పి... పాముకు భయపడి కంచుపామును ఆలయంలో ప్రతిష్టించుకోవటం ఎందుకు?

మోషే మహిమలు కనబరచే కట్టె విసిరి వ్యవహారంలో కూడా పాము వస్తుంది. పాము మనుషులకు తెలివి తెప్పించిందని... ఆదామును పాపిని చేసి... అదే పామును యెహోవా దేవుడు తన మహిమను కనబరుచుకోవాటానికి ఉపయోగించుకోవటం దేనికి?

## ఆ దుర్మార్గపు పాముతో... శిలువకు పోలిక

25. **విశ్లేషణ** : ఈ కంచుపాముకు ప్రతీకగా మరో తెగవారు... శిలువను ఉపయోగించారని... దాన్ని క్రైస్తవులు తమ చిహ్నంగా చేసుకున్నారనే భావన  వుంది. దాంతో పాటు మోషే చేతి కర్ర పాముగా మారిపోతూ వుంటుంది. దానికి ప్రతీకగా కూడా శిలువ అని కొత్త నిబంధనలో వుంది.

## పితురులతో చేరిన అహరోను...

26. మోషే అన్న అహరోను చనిపోతారు. ఆయన కుమారుడికి యాజకత్వం అప్పగిస్తారు. అహరోను తన పితురులతో చేరి.. అక్కడ చనిపోవును (లేవి కాండం 20: 22-26)

## మరణం తరువాత... ఏమవుతారు? "పెద్ద ఆట"

27. **విశ్లేషణ** : మరణం తరువాత ఏమవుతారు? ఈ విషయంలో పాత నిబంధనలో వున్న మాట ఇదే. **పితురులతో చేరుతారు** అని వుంది. అక్కడ చనిపోతారు అని వుంది. ఇది చాలా చాలా కీలకమైన విషయం. కొత్త నిబంధన... పాత నిబంధన... ఖురాన్ ల మధ్య ఈ విషయంలో చాలా **"పెద్ద ఆట"** మనకు కన్పిస్తుంది. దీని గురించి ఇదే గ్రంథంలోని కొత్త నిబంధన గురించి రాసిన పుస్తకంలో "తీర్పురోజులో నిజం ఎంత?" అనే అధ్యాయంలో తెలుసుకుందాం. 28. ఆస్తుల పంపక విధానం (26వ అధ్యాయం)

## పర్ణశాల పండుగ (వనభోజనాలు)

29. యెహెూవా దేవుడు ఐ గుప్తుల నుంచి కాపాడినందుకు గుర్తుగా ఏడవ నెల 15వ రోజు నుంచి ఏడు రోజులు పర్ణశాల పండుగ జరుపుకోవాలి.ఆ ఏడు రోజులు శెలవులు. (29:12)

ద్వితీయోపదేశకాండంలో(16:9)లో కూడా పర్ణశాల పండుగ విధానం గురించి వుంది.



## మొక్కుకు కుటుంబం మొత్తం బాధ్యతే...

30 కుటుంబంలో ఒకరు యెహెూవాకు మొక్కుబడులు మొక్కుకుని తీర్చకుంటే... ఆ మొక్కు తీర్చే బాధ్యత ఆ కుటుంబంలోని ఎవరెవరికి ఎలా ఎలా, ఎంతెంత వుంటుంది. (30వ అధ్యాయం)

31. యుద్ధం తరువాత నిబంధనలు (31వ అధ్యాయం)

## యుద్ధంలో మహిళ దొరికితే... ఏం చేయాలి?

32. యుద్ధంలో వివాహిత దొరికితే... చంపేయాలి. వివాహం కాని మహిళ దొరికితే మీ కోసం బతకనీయాలి.(31: 17,18)

సంఖ్యాకాండంలో ఇలా చెప్పిన మోషే...

ఇదే నిబంధన ను ద్వితీయోపదేశ కాండంలో మోషే మార్చేశాడు. ఒకవేళ చక్కని మహిళ దొరికితే... ఓ నెల రోజులు ఆమెకు ఏడ్చుకునేందుకు సమయం ఇచ్చి ఆ తరువాత ఆమెను పెళ్లి చేసుకోవచ్చని యెహెూవా చెప్పినట్టు ద్వితీయోపదేశ కాండం (21:10-14)లో మోషే చెప్పారు.

33. విశ్లేషణ : మోషే రాసిన అయిదు గ్రంథాల్లో కూడా మొదట వున్న రూల్స్‌కు... ఆ తరువాత రూల్స్‌కు కాసింత మార్పు చేసుకుంటున్న తీరు కన్పిస్తుంది. ద్వితీయోపదేశకాండలో ఈ తీరు పలు అంశాల్లో కన్పిస్తుంది.

## యుద్ధ హత్యలు - ఆశ్రయ పురాలు

34. యుద్ధంలో హత్య చేసిన వారు ఏడు రోజుల తరువాత పవిత్రీకరించుకుని, ఆ తరువాత ఊరిలోకి రావాలి. అంత వరకు ఊరి బయట ఆశ్రయ పురాల్లో వుండాలి.(31:19) ఇదే ఆశ్రయ పురాలను ద్వితీయోపదేశ కాండంలో మామూలు హత్యారోపణ ఎదుర్కొంటున్న వారికి తీర్పు వచ్చే వరకు ఆశ్రయపురంలో వుండేలా పేర్కొన్నారు.

35. **విశ్లేషణ:** భారతదేశంలో ఇదే ఆశ్రయపురాలు... వెలివాడలుగా వున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక చింతన గురించి ఇదే గ్రంథంలో ఆ వివరాలను "అంతరానితనం" గురించి ఇచ్చిన కథనంలో ఇచ్చాం. పరిశీలించగలరు.

36. స్వగోత్రంలోనే పెళ్లి - నిబంధన (36వ అధ్యాయం)

## ద్వితీయోపదేశ కాండం

1. పాలు ,తేనెల దేశంలోకి పోతామని మోషే చెపుతూ ఐ గుప్తుల దేశం నుంచి బానిసలను విముక్తులను చేసి తీసుకొస్తాడో... వలస ప్రయాణం 40 సంవత్సరాల 11 నెలలు పూర్తి చేసి ఓ స్థిరనివాసం ఏర్పరుచుకున్న తరువాత మోషే చేసిన బోధలు ఈ ద్వితియోపదేశకాండంలో వున్నాయి. (1:4)

2. అనేక యుద్ధాల్లో సాధించిన విజయాలను ఈ అధ్యాయంలో పేర్కొన్నారు. (3వ అధ్యాయం వరకు)

3. యుద్ధాల్లో విజయాలు... భూ పంపిణీ (3:12)

## జ్ఞానానికి అంతం ఎక్కడ?

## పరస్పర విరుద్ధమైన వాటిలో వేటిని అమలు చేయాలి?

4. నేను మీకు ఇచ్చిన ఆజ్ఞల్లో దేనిని కొత్తగా కలపకూడదు. దానిలో నుంచి దేనిని తీసివేయకూడదు.(4:2) ధర్మశాస్త్రంలోని వ్యాక్యాలన్నిటినీ అనుసరించి నడుచుకోవాలి.(32:46)

ఇదే ఆజ్ఞ అయితే బైబిల్ మోషే రాసిన అయిదు పుస్తకాలతో ఆగిపోవాలి. అయితే కేథోలిక్ బైబిల్ లో పాత నిబంధనలో 46 గ్రంథాలున్నాయి. అంటే... 41+27=68 పుస్తకాలను చేర్చారు. ఇది కరెక్టా? యెహెూవా ఆదేశం అమలైందా? ఎందుకు కాలేదు?

కొత్త నిబంధనలోని చివరి పుస్తకం ప్రకటన గ్రంథంలో కూడా ఇదే విధమైన మాటలను యోహాను చెపుతారు. ఎందుకు ఇలా రాశారనే దానిపై లోతైన పరిశీలన చాలా అవసరం.

## దేవుడంటే భయపడేలనే సిద్ధాంతంవైపు...

## మోషే చివరి పుస్తకం...

6. మోషే తన అయిదవ గ్రంథంలోకి వచ్చేటప్పటికీ మనుషులకు ఒకటి స్థిరపరచటానికి నిశ్చయించుకున్నారు. అదే దేవుడంటే భయపడటం. ఈ పుస్తకంలో పదే పదే దేవుడికి భయపడాలని చెప్పారు. (6:2,13,24), (8:6), (10:12,20), (11:25) ఇప్పటికే యెహెూవా జనానికి వేసిన శిక్షలతో జనం దేవుడంటే భయపడిపోయే పరిస్థితి. ఈ పుస్తకంలో నేరుగా భయబోధ ప్రారంభిస్తారు.

దేవుడంటే అవిదేయత వుంటే దేవుడి శాపాలు ఎంత తీవ్రంగా వుంటుందో సవివరంగా ద్వితీయోపదేశకాండంలో (28:15-68) వరకు చాలా వివరంగా ఇచ్చారు. ఆ శాపం తీవ్రతక ఒక

ఉధాహరణ (28:28) వెర్రితనం ఇవ్వటం ద్వారా, గుడ్డితనం ఇవ్వటం ద్వారా యెహోవ నిన్ను బాధించును.

7. **విశ్లేషణ:** ఖురాన్ కూడా భయబోధకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. ఖురాన్ ఎలా భయబోధ చేస్తుందో అక్కడ తెలుసుకుందాం.

8. వివాహానికి దైవ ఆచరణకు సంబంధం (7:3)

9. ఇతర మతాల విగ్రహాలను ధ్వంసం చేయటం (7:5)

10. యెహోవ తనను ద్వేషించేవాడిని బహిరంగంగా నశింపజేస్తాడు (7:9)

11. పది ఆజ్ఞల విషయం ఇప్పటికే నిర్గమకాండ పుస్తకం 25వ పేరగ్రాఫ్ వద్ద చర్చించాం. అదే అంశం ద్వితీయోపదేశంలో కొంత వివరణ మోషే ఇస్తారు. పది ఆజ్ఞల ఫలకం మొదట దేవుడు తన వేలితో రాశారు. దాన్ని నేను పగులగొట్టాను. మళ్లీ దేవుడు అదే విధమైన ఫలకాలను కొండపైకి నన్ను తెమ్మన్నారు. నేను తీసుకుపోయాను. యెహోవ దేవుడు మళ్లీ ఆ ఆజ్ఞలను రాశారు. బంగారు దూడను పూజించినపుడు యెహోవా అగ్రహాన్ని చల్లార్చేందుకు నేను ఎంతో కృషి చేశాను. నా సహోదరుడు అహరోనుపైన యెహోవా అగ్రహం రాకుండా బతిమలాడుకున్నాను. దేవుడు జనాన్ని నాశనం చేయకుండా కూడా బతిమలాడుకున్నాను. (9:10-29),(10:1-4)

## హృదయ సున్నతి ముఖ్యం



12. మోషే సున్నతి తప్పనిసరి నిబంధన మొదటి అధ్యాయాల్లో చెపితే... ద్వితీయోపదేశకాండానికి వచ్చేటప్పటికి సున్నతి లేని హృదయానికి సున్నతి చేసుకోండి అని చెపుతారు. (10:16)

## దేవుడిపేరుతో దశమభాగం యాజకులు తీసుకోవద్దు... భక్తులే నేరుగా పేదలకు పంచిపెట్టాలి... దేవుడికి లంచం వద్దు...

13. దేవుడి లక్షణాల విషయంలో మోషేలో కొంత మార్పు కన్పిస్తుంది. “మహాదేవుడు... భయకరమైన దేవుడు... లంచం పుచ్చుకొనని దేవుడు” (10:17) లంచం పుచ్చుకొనడు అనటమే కాదు... బలుల దశమభాగంలోనూ, మొదటి పంట... మొదలి ఫలితంలోని దశమ భాగం విషయంలో కూడా చాలా తేడా వున్న వ్యాఖ్యాలు మోషే చెప్పారు. దశమభాగం యాజకుడు తీసుకుని... అందులో 10 శాతం యెహోవా దేవుడికి సమర్పించాలని సంఖ్యాకాండలో చెప్పిన మోషే అందుకు భిన్నంగా.. దశమభాగం పరదేశీయులకు, తండ్రిలేని వారికి, విధవరాండ్రకు, భోజనం పెట్టడానికి ఉపయోగించుకోవాలి. (14:28), (26:12) అని చెప్పారు. ఇలా చేస్తే పేదరికం వుండదని (15:5)లో చెప్పారు. ఒకవేళ దేవుడికి ఇవ్వాలనిపిస్తే... యెహోవా దేవుడు నీకు అనుగ్రహించిన దీవెన మేరకు.. శక్తి మేరకు ఇవ్వాలి(16:17) దశమ భాగం కచ్చితంగా ఇవ్వాలని నిర్బంధం లేదు.

14. విశ్లేషణ : కొత్త నిబంధనలో దశమభాగం చర్చించేపుడు ఈ పాయింట్ చాలా కీలకం. కాబట్టి గుర్తు పెట్టుకోవాలి.

15. కష్టాల్లో వున్న పేదలకు ఆర్థికంగా కూడా ఆదుకోవాలి. దానం చేయాలి (15:8-11)

16. కంటికి యుక్తమైందంతా చేయకూడదు (12:8)

17. ఎక్కడబడితే... అక్కడ దహనబలులు చేయకూడదు. గోత్రీయులు ఏర్పరచుకున్న స్థలంలోనే దహనబలులు ఇవ్వాలి.(12:13)

18. ఈ పుస్తకం మొదట్లో దేవుడికి భయపడాలని చెప్పి... ఆ తరువాత ఇదే పుస్తకంలో రెండు చోట్ల.. పూర్వత్మతోనూ, పూర్ణ హృదయంతోనూ తనను ప్రేమిస్తున్నారా? లేదా? అని యెహోవా మిమ్మల్ని పరీక్షిస్తున్నారు అని అంటారు.

19.**విశ్లేషణ:** భయం, ప్రేమ రెండు ఒకచోట వుండటం అసాధ్యం.

20 . ఆరు సంవత్సరాలు దాస్యం చేసిన వారికి ఏడవ సంవత్సరం దాస్య విముక్తి కల్పించాలి. (15:12-18)

21. లంచం తీసుకోకూడదు (16:19)

22. న్యాయం తప్పి తీర్పు తీర్చకూడదు (16: 19)

23. సాక్షులకు నిబంధనలు (19:15-21)

24. సైనిక వృత్తి నిబంధనలు (20వ అధ్యాయం)

25. కుమారులకు సంబంధించిన చట్టాలు (21:15-21)

26. స్త్రీ - పురుషవేషం, పురుషుడు - స్త్రీ వేషం వేయకూడదు.

27. లైంగిక చట్టాం (22:13-20)

28. విడాకులు (24వ అధ్యాయం)

29. భర్త చనిపోతే పునర్వివాహం గురించి (25:5-11)

30. విశ్లేషణ : స్త్రీ పునర్వివాహం గురించి కొత్త నిబంధనలో ఏసు ఏం చెప్పారనేది కీలక విషయం.

## ఆధ్యాత్మిక ఆట ఎందుకు మొదలైంది?

31) **విశ్లేషణ:** 10 ఆజ్ఞల మందసానికి బలి అర్పణలు చేసి, పూజలు చేసినా... ఎందుకు వాటిని ఆచరణలోకి తేలేక పోయారు? ఆజ్ఞలను ఆచరించాలా? పూజించాలా?

ఆ ఆజ్ఞలను అమలు పరచటం స్వత: సిద్ధం కావాలా? మరణ శిక్షలు వంటి చట్టాలు అవసరమా?

చట్టాలు... భయం... లేకుండా కూడా ఆజ్ఞలను కొందరు ఎలా ఆచరిస్తున్నారు? కొందరు దేవుడు ఆజ్ఞలను పట్టించుకోని స్థితిలోకి ఎందుకు వెళ్లిపోయారు? రెండు రకాల వ్యక్తుల మధ్య వ్యత్యాసం ఏమి? అందరూ సహజస్థితి పొందటం ఎలా? ఇలాంటి తాత్విక చింతనకు... ఆచారాలకు మధ్య సంఘర్షణను సరైన రీతిలో అర్థం చేసుకోక పోవటంతో పాటు మరి కొన్ని కారణాల వల్లే ఆధ్యాత్మిక ఆట మొదలైంది.

## మోషే మృతి తరువాత...ఏమయ్యారు?

లేవీకాండం 31. అహరోను లాగే మోషే కూడా మృతి చెంది స్వజనుల వద్దకు చేరుకుంటారు.(32:50)

32. విశ్లేషణ : ఈ ప్రశ్న చాలా చాలా కీలకమైంది. కొత్త నిబంధన... ఖురాన్ లలో చాపకింద నీరులా ఈ ప్రశ్న ఎంత తీవ్రమైన ప్రకంపనలు సృష్టించిందో ముందు ముందు తెలుసుకుందాం.

# కొత్త నిబంధన గురించి...

పాత నిబంధన అర్థం చేసుకోక పోతే... కొత్త నిబంధన అర్థం కాదు. మత్తయి 15వ అధ్యాయంలో మీ శిష్యులు...చెయ్యి కడుక్కొని తినాలనే ఆచారాన్ని ఆచరించటం లేదు. ఎందుకని అని ఏసును ప్రశ్నిస్తారు.
అందుకు ఏసు ఏమంటారంటే...
ఏది అపవిత్రత?
హృదయశుద్ధిలేక పోవటం...
ఆజ్ఞలు వేరు... మనిషి సృష్టించుకున్న పద్ధతులు వేరు.
పద్ధతులను దైవ ఉపదేశాలనే విధంగా బోధించటం తగదు.
గుడ్డివాడు.. మరో గుడ్డివానికి సరైన దారి చూపటం లాంటిది అవుతుంది.. అని ఏసు చెపుతారు. ఇది కొత్త నిబంధనను పరిచయం చేసే ఈ అధ్యాయంలో ఎందుకు గుర్తు చేస్తున్నామంటే....
మతోన్మాదంతో వచ్చే గుడ్డితనం మరింత ప్రమాదకరమైంది.
"తాత్వికమతం", "వైదికమతం" అనే రెండు సిద్ధాంతాల మధ్య ఆధ్యాత్మిక ఆట రకరకాల వక్రీకరణలకు దారితీసిందో... అదే బైబిల్ లోని కొత్త నిబంధన విషయంలోనూ జరిగింది.
ఏసుతో వున్న వారు ఆయన బోధలను "వీలైనంత వరకు" ఆధ్యాత్మిక ఆట జోలికి వెళ్లకుండా అందించేందుకు యత్నించారు.
అయితే పౌల్, పేతురు వంటి వారు... తాము అందించాల్సిన బోధను అందిస్తూ పూర్తి స్థాయిలో ఆధ్యాత్మిక ఆటను తీవ్రంగానే ఆడారు. ఏం చేశారంటే...
1. మరో మతం (తౌరత్ - పాత నిబంధన) పాటిస్తున్న వారిని కించపరచటం..
2. ఏసు బోధించిన దాన్ని ఉన్నదున్నట్టు బోధించకుండా... అప్పటి అవసరాల దృష్ట్యా... కాస్త కలపటం...
3. నమ్మకాలతోనూ, ఆచారాలను పాటిస్తూ వున్న వారికి కొత్త నమ్మకాలను, ఆచారాలను చెప్పేందుకు ఏసు బోధలను తప్పుదారి పట్టించటానికి కూడా వెనుకాడలేదు.
4. ఒకరు తాము ఆచరిస్తున్న మతాన్ని కించ పరుస్తుంటే... అప్పటికే ఆ మతాన్ని ఆచరిస్తున్న వారి నుంచి ప్రతిఘటన వుంటుంది. ఆ ప్రతిఘటనకు తగ్గట్టు... వీరు తమ రచనల్లో అసాధారణ అంశాలను సయితం రాయటానికి వెనుకాడలేదు.
5. దాంతో పాటు అప్పట్లో జరిగిన ఆధ్యాత్మిక చర్చల్లో వచ్చిన అంశాలకు, సమాధానం ఇచ్చే ఉద్దేశంతో పరస్పర విరుద్ధమైన అంశాలను సయితం తమ సొంతరీతిలో లేఖనాలు రాసేశారు. సరైన రీతిలో క్రైస్తవ్యాన్ని అర్థం చేసుకోవటానికి అవి అడ్డంకిగా మారాయి.
"తాత్వికమతం"గా వుండాల్సిన కొత్త నిబంధన.. రకరకాల ఆచారాల మతంగా కొత్తగా రూపుదిద్దుకుంది.



## సాంప్రదాయాలతోనే పేచీ...

ఏసు బోధకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన మతంలో సాంప్రదాయాలలో బేధాభిప్రాయాలున్నాయి. అవి...
1. సెలవు (సబ్బాత్) ఏ రోజు? కొందరు శనివారం పాటిస్తున్నారు. మరికొందరు ఆదివారం సెలవు పాటిస్తున్నారు.
2. బైబిల్ లో ఎన్ని పుస్తకాలు అనే అంశంలో బేధాభిప్రాయం
3. సన్యాసం తీసుకోవాలా? లేదా?
4. ఆడవారు సన్యాసులు కావచ్చా? లేదా?
5. బూతాలను వదలగొట్టవచ్చా? లేదా? (స్వస్తత)
6. పాత నిబంధనలో పండుగలు చేయవచ్చా? లేదా?
7. ఏసు ఫోటోలు, విగ్రహాలను పెట్టుకోవచ్చా?
8. ఏసు తల్లి మరియను పూజించవచ్చా? లేదా?
9. భయపెట్టి దశమభాగం తీసుకోవచ్చా? లేదా?
10. పోప్ ను అంగీకరించాలా? లేదా?
11. చర్చిలో ప్రార్థనా సమయంలో జరిగే కర్మకాండలో తేడాలు.
12. ఏసు దేవుడా? కాదా?
13 దేవుడు ఎవరు? ఎలా ప్రార్థించాలి?
14. అలంకరణలో పాటించాల్సిన నిబంధనలు.
15. పాప క్షమాపణ చేసే అధికారం వుందా? లేదా?
16. కీర్తనలు పాడవచ్చా? లేదా?
17 వాయిద్యాలను వినియోగించాలా? లేదా?
18. ఎవరు... ఏ చర్చిలో ప్రార్థన చేయాలి?

## ఏసుబోధ చదివితే అన్యమతం అనుకోరు...

ఏసు బోధ...
పరలోకం గురించి ఏసు ఏం చెప్పారు? ఏసు చెప్పిన ఉపమానాలకు అర్థాలు... ఈ మూడు అంశాలను... "ఏసు బోధ" లో త్వరలో అందిస్తాం. ఏసు బోధ చదివితే ఏసు మతాన్ని ఎవరూ అన్యమతం అనుకోరు.
రాతలను మాత్రమే పట్టించుకోవద్దని చెప్పిన....
**2 కొరింథీయులకు 3:6**
**ఆయనే మమ్మును క్రొత్త నిబంధనకు, అనగా అక్షరమునకు కాదు గాని ఆత్మకే పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు. అక్షరము చంపునుగాని ఆత్మ జీవింపచేయును.**
దయచేసి దీన్ని గుర్తు పెట్టుకోమని విన్నపం...

## 12 గోత్రాలకు...
## ఎవరికి తగ్గట్టు వారికి...

ఏసు తన బోధను రాయలేదు. చెప్పారు.
ఆయనతో పాటు వున్నవారు...
ఏసు తమకు కన్పించాడని బోధ చేసిన వారు... ఏసు బోధను ఒకే విధంగా చెప్పకుండా.. మనుషుల గోత్రం... వర్గంకు తగ్గట్టు బోధను చెప్పారు.
ఆ రోజుల్లో సద్దూకయ్యులు, పరిసయ్యులు అని రెండు వర్గాలుగా జనం వున్నారు.

సద్దూకయ్యులు పునరుత్థానం లేదనీ, దేవదూతయైనా, ఆత్మయైనా లేదని చెపుతారు. కానీ పరిసయ్యులు రెండూ ఉన్నవని ఒప్పుకుంటారు. ఇలా పలు రకాల ఆధ్యాత్మిక చింతనలతో వున్న వారి కోసం పలు రకాలుగా ఏసు శిష్యులు బోధించారు.

**ముత్తయి** : ఏసు బోధను విశ్వాసులైన యూదుల కోసం.

**మార్కు** : రోమియుల కోసం

**లూకా...** : థియో ఫలాకు, యూదేతరులైన విశ్వాసులకు...

లూకా రాసిన అపోస్తులకు పుస్తకంలో ఎవరెవరు? ఏం బోధ చేశారు? తాను విన్నది... చూసింది లూకా రికార్డు చేశారు. ఇందులో పేతురు చేసిన బోధ కూడా వస్తుంది. అది లూకా బోధకాదు... పేతురు ఏం చెప్పాడో లూకా నోట్ చేశారు.

**యోహాను** : ఆయన ఎవరి కోసమని ప్రత్యేకించినట్టు కన్పించదు. యోహాను పుస్తకం చదువుతుంటే ఖురాన్ చదువుతున్నట్టు వుంటుంది.

## బేధాభిప్రాయాలకు.... పౌల్ బోధ....

ఏసు మతంలో ఇన్ని బేధాభిప్రాయాలు రావటానికి పౌల్ ప్రధాన కారణం. కొత్త నిబంధనలోని 27 పుస్తకాల్లో 14 పుస్తకాలను ఆయనే రాశారు. ఆయన ఎక్కడైనా ఒకేరకమైన బోధ చేయలేదు. అప్పట్లో అక్కడ వున్న 12 గోత్రాల ప్రజలకు.. వారి వారికి తగ్గట్టు... వారికి అర్థమయ్యేలా బోధను మార్చారు. ఇది కొత్త నిబంధనలో నమోదు కూడా అయ్యింది. ఆ వివరాలు...



1 కొరింథీయులకు

9 : 19 నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువమందిని సంపాదించుకొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని. (పౌల్)

9 : 20 యూదులను సంపాదించుకొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించుకొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. (పౌల్)

9 : 21 దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కాను గాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానివలెఉంటిని. (పౌల్)

9 : 22 బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్నివిధముల వాడనైయున్నాను. (పౌల్)

9 : 23 మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దానికొరకే సమస్తమును చేయుచున్నాను. (పౌల్)

**విశ్లేషణ:**

అప్పటికి ఆచారణలో వున్న అనాగరికమైన నమ్మకాలు... వాటి నుంచి...

తొందర తొందరగా మనుషులను మంచి మార్గంలో పెట్టాలనే తపన...

అందుకు ఇష్టానుసారంగా బోధ చేయటం వల్ల గందరగోళం...

## మరో మతాన్ని విమర్శించటం...

## కొత్త ఆచారాలను మొదలు పెట్టడం..

పరలోకంలోని దేవుడిని చేరే మార్గం ఇది. ఈ భువిలో దేవుడి ఆశీస్సులు పొంది... విజయం సాధించే మార్గం ఇది అని చెపితే సరిపోయేది...పౌల్ ఆధ్యాత్మికతలో రాజకీయాలను ప్రవేశ పెట్టారు. అంత వరకు ఆటగానే వుండేది. తిట్టడం. ఎత్తుగడలు వేయటం... ఈ క్రమంలో ఏసు బోధకు భిన్నంగా.. బోధ చేయటం. అందుకే ప్రపంచ అశాంతి.

# బైబిల్‌లో దేవుడు ఎవరు?

క్రైస్తవులు కూడా ఈ ప్రశ్నకు జవాబు చెప్పలేరు.
ఒక్కడే దేవుడు. అద్వితీయుడు. (రెండో దేవుడు లేడు)
బైబిల్ పాత నిబంధనలో దేవుడి పేరు యెహోవా.
కొత్త నిబంధనలో దేవుడి పేరు 'తండ్రి'
"మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా." ద్వితీయోపదేశకాండము 6:4.
"యెహోవా అను నామము ధరించిన నీవు మాత్రమే సర్వలోకములో మహోన్నతుడవు." కీర్తన 83:18.
**<u>తండ్రీ...,</u>** "**<u>అద్వితీయ</u>** సత్యదేవుడివైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము." యోహాను 17:1,3.
"**<u>దేవుడు</u> <u>ఒక్కడే</u>**." గలతీయులు 3:20.
ముస్లింలు అల్లాహ్(దేవుడు)ని రంగు, రూపం లేనివాడు అంటారు.
కాని క్రైస్తవులు యెహోవా(దేవుడు) మనిషి రూపంలో ఉంటాడు అంటారు.
అంటే వారు ఇది ఎలా చెబుతున్నారనగా దేవుడు ప్రథమ మనిషిని(ఆదం) ను తన రూపంలో తయారు చేశానని యెహోవా చెప్పాడు. అందువల్ల యెహోవా మనిషి రూపంలో ఉంటాడని క్రైస్తవులు అంటారు.
కాని వారు ఇలా ఎందుకంటున్నారంటే దేవుడు ఎవరికి కనిపించలేదు. ఎవరూ దేవుణి? చూడలేదు. అందువల్ల ముస్లింలు అల్లాహ్(దేవునికి) రంగు ,రూపం లేనివాడు అంటారు.
దేవుడిని ఉద్దేశిస్తూ 'అల్లా' పదాన్ని వాడుకోవటానికి క్రైస్తవులకు రాజ్యాంగబద్ధ హక్కుందని మలేషియా కోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ముస్లిమేతరులు అల్లా పదాన్ని వాడుకోవటం వల్ల సామరస్యాలు పెంపొందుతాయనీ కోర్టు అభిప్రాయపడింది. (ఈనాడు 2.1.2010)

**క్రైస్తవం - విగ్రహారాధన**

పాత నిబంధన ప్రకారం అయితే విగ్రహారాధన చేయకూడదు. అయితే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు విగ్రహారాధన చేస్తున్నారు. కాబట్టి **<u>క్రైస్తవులు</u> <u>మిగిలిన</u> <u>ఏ</u> <u>మతంలో</u> <u>విగ్రహారాధన</u> <u>గురించి</u> <u>అభ్యంతర</u> <u>పెట్టడం</u> <u>సబబు</u> <u>కాదు.</u>**

## మోషే చెప్పిన యజ్ఞం క్రైస్తవులు చేస్తున్నారా?

బైబిల్ పాత నిబంధనలో మోషే తనకు లభించిన 10 ఆజ్ఞల్లో విగ్రహారాధన చేయకూడదని చెప్పారు. అయితే ఎందుకు అలా చెప్పారు? విగ్రహారాధన చేయకుండా ఏం చేయాలని చెప్పారు? యజ్ఞాలు చేయాలి. అదీ ఒక ఒక్క దేవుడికి...
క్రైస్తవులు యజ్ఞాలు చేస్తున్నారా? బైబిల్ పాత నిబంధనలో యజ్ఞంతో పాటు... మోషే తనకు లభించిన 10 ఆజ్ఞలను ఓ మందసం (పల్లకి)లో పెట్టుకుని ఊరేగింపు చేస్తారు. అలాగే యజ్ఞశాలలు కట్టి యజ్ఞాలు చేసి, బలులు ఇచ్చారు.

## 10 ఆజ్ఞల శిలాఫలకం విగ్రహం కాదా ?

యజ్ఞశాలలోనే యెహోవా చెప్పిన 10 ఆజ్ఞల మందసాన్ని గర్భగృహంలో పెట్టి బలి ఆ ఆజ్ఞల మందసానికి ఇస్తారు. యాజకులు వంశపారంపర్యంగా పూజలు చేస్తారు.
దేవుడి 10 ఆజ్ఞలను మోషే యజ్ఞాలు చేశారు. ఆ 10 ఆజ్ఞల శిల విగ్రహం కాదా?
శిలాఫలకానికి యజ్ఞ పూజలు చేసినపుడు. ఒకే ఒక దేవుడి రూపాన్నే పూజ చేస్తే తప్పేమి ?

## మోషే కాలంలో ఆత్మతత్వం లేదు...

మోషే యజ్ఞాలు మాత్రమే చెయ్యాలి అని చెప్పినపుడు... తాత్విక చింతన లేదు. ఆత్మతత్వం లేదు. రెండింటిని సమన్వయం చేయాల్సిన పరిస్థితులు లేవు. (ఇదే గ్రంథంలోని బైబిల్ పుస్తకంలో పూర్తి వివరాలు చూడగలరు)

## క్రైస్తవులకు మోషే చెప్పిన యజ్ఞాలు భారతదేశంలో ఇంకా సజీవం

మోషే చెప్పిన యజ్ఞరూపంలోనూ, తాత్విక రూపంలోనూ ఆలయంలో ఈ చరాచర విశ్వాన్ని పంచేంద్రియాలకు కనబడని అగోచరస్థితిలో ఆవరించి వున్న దేవుడిని విగ్రహంగా భావిస్తూ భారతదేశంలో ఆలయాల్లో పూజలు చేస్తున్నారు.
దేవుడి ఆదేశం పూజనీయం అయినపుడు... దేవుడు ఎందుకు కాకూడదు?
మోషే చేసిన యజ్ఞం ఇంకా భారతదేశంలో సజీవంగా వుంది. యజ్ఞాలను మోషే అనుచరులు నేర్చుకోవాలన్నా... దర్శించాలన్నా భారతదేశంలోనే సాధ్యం.
పైగా బలిపీఠం, మేఘస్తంభం...లాంటివి పాత నిబంధనలో వున్నాయి. అవ్వన్నీ ఇప్పుడున్న క్రైస్తవంలో ఎక్కడ వుంది?

## హైందవం రెండు సిద్ధాంతాల్లోని దేవుడినీ అంగీకరిస్తుంది....

యజ్ఞరూపంలోనూ, అగోచర విశ్వవ్యాపిగానూ, మనిషి రూపంలోనూ అంగీకరిస్తుంది.

## తాత్విక దేవుడినే... ఏసు... తండ్రిగా కొలిచింది..

ఏసు ఎక్కడా పాత నిబంధనలోని యెహోవాను దేవుడిగా అంగీకరించలేదు. సిద్ధాంత వైరుధ్యం ఇందుకు కారణం. ఆయన 'తండ్రీ' అన్నారు. తాత్వికమతం దేవుడిగా భావిస్తున్న దేవుడినే ఏసు తండ్రి.. అని స్తుతించింది.

## తాత్విక చింతనలో ఆలయాలు...

భారతదేశంలో ఆలయాల్లో ఒకే ఒక దేవుడికే విష్ణువుగా - శివుడిగా రెండు వేరు వేరు పేర్లతో పూజలు చేస్తున్నారు. అదే దేవుడిని తాత్విక దృష్టితో " **పరమాత్మగా... పరిశుద్ధాత్మగా... విశ్వవ్యాపిగా** " దర్శిస్తున్నారు. ఇదే గ్రంథంలోని హిందుమత పుస్తకంలోని ఆలయాల అధ్యాయంలో తాత్వికమతం ఆలయాన్ని ఎలా చూస్తుందో పూర్తి వివరాలు వున్నాయి.  తాత్వికమత దేవుడినే పరలోకంలోని తండ్రిగా పేర్కొన్నారు. అలాంటపుడు.. భారతీయ ఆలయాల్లో విష్ణువును, ఈశ్వరుడిని ఏసు చెప్పిన తండ్రిగా దర్శించుకుంటే తప్పేమి?

## పరిద్ధాత్మ దూషణకు క్షమాపణ లేదు...

ముత్తయి 12: 31

మనిషి చేసే ప్రతి పాపానికి... మోసానికి క్షమాపణ వుంది కానీ... ఆత్మ విషయంలో దూషణకు క్షమాపణ లేదు.

ముత్తయి12:32

మనుష్య కుమారుని విరోధంగా మాట్లాడువాడికి పాప క్షమాపణ వుంది కానీ, **పరిశుద్ధాత్మకు విరోధంగా మాట్లాడిన వారికి ఈ యుగంలోనే కాదు.. రాబోయే యుగాల్లో కూడా క్షమాపణ లేదు.**

# బాప్తిస్మం ఎందుకు?

క్రైస్తవాన్ని చీలికలు పేలికలు చేసిన వాటిలో అత్యంత కీలకమైన అంశం.. బాప్తిస్మము. క్రైస్తవ మతం గురించి ఏమీ తెలియని వారు బాప్తిస్మం అంటే క్రైస్తవ మతంలో చేరే ఒక తంతు అనుకుంటారు. అంటే సంఘంలో సభ్యత్వం తీసుకోవటం. ఇది ఒకటే కాదు.. బాప్తిస్మం వెనుక చాలానే కారణాలున్నాయి.

(అపొ.కా 8:29). రక్షణ నిశ్చయతను కూడా మనం బోధించాలి,

(మార్కు 1:4) బాప్తిస్మమిచ్చే యోహాను "అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము, మారుమనస్సు విషయమై బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను."

(మార్కు 11:30) యోహాను బాప్తిస్మం అతడు స్వతంగా కల్పించింది కాదు. పరలోకం నుండి వచ్చినది.

(రోమీయులకు 2: 4) దేవుని అనుగ్రహము "మారు మనస్సు"

(అపొస్తలుల కార్యములు2: 38) పేతురుమీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు.

(1 పేతురు 3: 21) దానికి సాద ృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించు చున్నది. అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా "దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే".



అపొ. కా 22/16 బాప్తిస్మం పొంది నీ పాపాల్ని కడిగి వేసుకో

సంఘం సభ్యత్వం కోసం..

పిల్లలకు... సున్నతి స్థానంలో బాప్తిస్మం ఇస్తారు. (పిల్లలకు పుట్టిన ఎనిమిదవ దినాన సున్నతి చేసేవారు)

కొందరు సన్యాసం తీసుకోవటం బాప్తిస్యం అని కూడా చెపుతున్నారు.

(రోమా 6:4,5) "తండ్రి మహిమ" వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో అలాగే మనమూ పాతిపెట్టబడి... మరణం పొంది.. నూతన జీవంతో నడుచుకుని.. ఆయనతో ఐక్యతకు బాప్తిత్మం సాదృశ్యం. దీన్ని బట్టి బాప్తిస్మం తీసుకోవటం ఏసు శిలువ ఒకటే.

**విశ్లేషణ:** బాప్తిస్మం గురించి విశ్లేషించాలంటే... మొదట యోహాను వద్ద ఏసు బాప్మిస్మం తీసుకున్నారనే విషయం దృష్టిలో పెట్టుకోవాలి. ఏసు బాప్తిస్మం తీసుకోవటాన్ని గీటురాయిగా పెట్టుకునే విశ్లేషిద్దాం.

ఎ) **బాప్మిస్మం అంటే క్రైస్తవ మతంలో చేరటం** : యోహాను వద్ద ఏసు బాప్తిస్మం తీసుకున్నారు. కాబట్టి.. యోహాను మతంలో ఏసు చేరారా? అంటే క్రైస్తవమతం యోహానుది అవుతుంది. ఏసుది కాదు. కాబట్టి... మతంలో చేరటానికి బాప్తిస్మం అని ఇప్పుడు చెపుతున్నది మోసం అవుతుంది. లేదా యోహాను మతంలో చేర్చుకోవటం అవుతుంది.

బి) **రక్షణ** : ఏసు ఎవరి "రక్షణ" కోసం బాప్తిస్మం తీసుకున్నారు? దేవుడి రక్షణ. దేవుడి రక్షణ కోసం ఏసు తీసుకున్నట్టు అని బాప్తిస్మం తీసుకునే వారికి ఆ విషయం చెపుతున్నారా?

సి) పాపాలను కడిగేసుకోవటం : చెపుతున్నారా? ఏసు ఏ పాపాలను కడిగేసుకోవటానికి బాప్తిస్మం తీసుకున్నారు? పాపాలను కడిగేసుకోవటానికి బాప్తిస్మం అయితే ఏసు పాపాలను కడిగింది ఎవరు? దేవుడు. అవునా? కాదా? దేవుడికే పాపాలను కడుగుతారని ఏసు తన ఆచరణ ద్వారా నిరూపిస్తే... పాప క్షమాపణ పేరుతో ఏసును బలి ఇచ్చినట్టు ప్రచారం చేయటం తగునా? మోసం కాదా?

ఏసుకే పాప క్షమాపణ చేసిన దేవుడు.... ప్రార్థించే అందరికీ పాప క్షమాపణ చేస్తారు. ఈ విషయమే భగవద్గీతలోనూ, ఖురాన్ లోనూ కూడా చెప్పారు. భగవద్గీత ప్రత్యేక పుస్తకంగా ఇచ్చాం. అందులో ఆ విషయాలను చదువుకోగలరు. అలాగే ఇదే గ్రంథంలోని ఖురాన్ చదువుకునేపుడు పాప క్షమాపణ గురించి ఖురాన్ లో ఏం చెప్పారో తెలుసుకుందాం. అలాగే... పాపపరిహార బలి విషయం మరింత లోతుగా ఇదే గ్రంథంలో చర్చించాం. అక్కడ మిగిలిన వివరాలు చూడండి. ఇలాగే అన్ని అంశాలను విశ్లేషించుకోండి.

**బాప్తిస్మం తీసుకోవటం ఏసు శిలువ ఒకటే** : ఏసు శిలువ వేయక ముందే... బాప్తిస్మం తీసుకున్నారు కదా! దీన్ని బట్టి బాప్తిస్మం తీసుకోవటం ఏసు శిలువ ఎలా ఒకటే అవుతుంది?

## బాప్తిస్మం ఎప్పుడు?

**బాల్యంలో** : మనిషి పుట్టుకతో పాపి కాబట్టి బాల్యంలోనే బాప్తిస్మం ఇవ్వాలని ఒక వాదన వుంది. ఇలా బాల్యంలోనే బాప్తిస్మం ఇవ్వటాన్ని పెడా బాప్తిస్మం అంటారు.

**30 సంవత్సరాల వయస్సులో** : ఎందుకంటే ఏసు తన 30 ఏండ్ల వయస్సులో యోహాను వద్ద బాప్తిస్మం తీసుకున్నారు కాబట్టి... బాప్తిస్మం అప్పుడే తీసుకోవాలి అనే వాదన వుంది. దీన్నే కెడా బాప్తిస్మం అంటారు. ఇలా ఇవ్వటానికి మరో కారణం.. పెద్ద అయ్యాకే బాప్తిస్మం ఎందుకు అనే అంశంలో అనేక విషయాలు తెలుస్తాయి. నమ్మకం... పాప ప్రక్షాళన, మారుమనస్సు ఇలా... బాల్యంలో ఇలాంటివి తెలియదు కదా! ఇలా దీనిపై అనేక అనేక వాదనలున్నాయి.

**చనిపోయిన తరువాత** : బాప్తిస్మం తీసుకోకుండా ఎవరైనా చనిపోతే... అలాంటి వారికి చనిపోయిన తరువాత కూడా బాప్తిస్మం ఇచ్చే విధానం కొన్ని చర్చిల్లో వుంది. దీన్ని కొన్ని చర్చిలు చాలా చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తాయి. చనిపోయిన వారికి ఇచ్చే బాప్తిస్మంపై బైబిల్ లో ఎక్కడ వుందంటే...

(1 కొరింథీయులకు 15: 29) ఇట్లు కానియెడల మృతులకొరకై బాప్తిస్మము పొందు వారేమి చేతురు? మృతులేమాత్రమును లేపబడనియెడల మృతుల కొరకు వారు బాప్తిస్మము పొందనేల?

**విశ్లేషణ:** బాప్తిస్మాన్ని 'సున్నతి' తో పోల్చటం సబబా? అందొక బలిగా పాత నిబంధనలో చేసేవారు. ప్రతి వ్యక్తి తనను తాను బలి ఇచ్చుకోవటమా బాప్తిస్మం అంటే? పాత నిబంధనను తిట్టను తిట్టు తిట్టకుండా కొత్త నిబంధనలో తిట్టారు. ఆ వివరాలు ఇదే

గ్రంథంలో 10వ అధ్యాయంలో వివరంగా ఇచ్చాం చూడగలరు. అయితే పాత నిబంధనలోని బలి ఆచారంతో బాప్తిస్మాన్ని పోల్చాలని చూడటం కరెక్టా?

## బాప్తిస్మం ఎవరి 'నామం'తో ఇవ్వాలి?

1.తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామంలో (మత్తయి 28:19)
2.ఏసు నామంలో (అపొ.కా 8:16; 19:5)
3. దేవుడి నామంలో (అపొ.కా.10:18)
విశ్లేషణ : క్రైస్తవంలో విభేదాలకు ఎవరి పేరుతో బాప్తిస్మం ఇవ్వాలనేది అతి పెద్ద కారణం. ఈ మూడు విధానాలలో ఏది కరెక్ట్ అనే అంశంలో వందలాది సంవత్సరాలుగా ఒక కొలిక్కి రాలేదు.
ఏసు ఎవరి పేరుతో తీసుకున్నారు? తన పేరుతో తానే బాప్తిస్మం తీసుకున్నారా? యోహాను దేవుడిపేరుతోనే బాప్తిస్మం ఇచ్చారు. బాప్తిస్మం తీసుకున్న తరువాత ఏసును, దేవుడు తన ఇష్టమైన కుమారుడు అని కూడా చెప్పారని రాశారు. ఏసు ఆచరించింది ముఖ్యమా? ఆయన శిష్యులు రాసింది ముఖ్యమా?

## బాప్తిస్మం ఏ పదార్థం ఉపయోగించాలి? ఎలా ఇవ్వాలి?

నీరు మాత్రమే . (అపొ.కా. 8:36) (యోహాను 3:23)
1. నీరు పోయడం, (శుద్ధీకరణ)
2. చిలకరించడం. (ప్రతిష్ట)
3. నీటిలో ముంచడం (మరణం, పాతిపెట్టబడి)
కొలస్సీ 2:12, "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వాసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి"

## బాప్తిస్మం ఎక్కడ ఇవ్వాలి?

1. సాధారణంగా నదిలో. (మత్తయి 3:13-17) (యోహాను 3:22,23)
2. కొన్ని సార్లు నివాసంలో, స్పష్టంగా తెలియదు (అపొ.కా. 16:13-15. 16:33, 8:12,13)
**విశ్లేషణ:** దీనిపైన కూడా క్రైస్తవ సమాజంలో చాలా తీవ్రమైన చర్చ వుంది. నిజానికి... బాప్తిస్మం అనేది ఒక రోజు... కొన్ని క్షణాల వ్యవహారమా?

## బాప్తిస్మం ఎవరు ఇవ్వాలి?

ఈ విషయంలో ప్రొటెస్టెంట్ల తీరు వేరు.. కతోలిక చర్చి తీరు వేరు. కతోలిక చర్చి నిబంధనలు చాలా కచ్చితంగా వుంటాయి. చర్చి అనుమతి తీసుకున్న ఉన్నతమైన అధికారం వున్న వారే ఇవ్వాలి. ఇక ప్రొటెస్టెంట్ చర్చిలు ఎన్ని రకాలంటే లెక్క చెప్పలేము. వేలాది రకాలు. అన్ని రకాలుగా బాప్తిస్మం ఎవరు ఇవ్వలనేదాని గురించి చెపుతున్నారు.

## బాప్తిస్మంకు ఎవరు అర్హులు?

మారు మనస్సుకు తగిన ఫలితం ఫలించినవారికే యోహాను బాప్తిస్మం ఇచ్చాడు. (లూకా 3:8)
అవసరమైన ఫలాల పట్టిక : కనికరం, దయాళుత్వం, ప్రేమ, దాతృత్వం, నమ్మకత్వం, న్యాయం, విశ్వాసం, సాత్వికం, మంచితనం, ఆశానిగ్రహం (లూకా 3:8-14) వున్న వారికే బాప్తిస్మం ఇవ్వాలి.
సువార్త విని నమ్మినవారు. (మార్కు 16:16)
"అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి, లేచి బాప్తిస్మము పొందెను." (అపొ.కా. 9:18)
"మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును. బాప్తిస్మము పొందుడి." (అపొ.కా 2:38)
పశ్చాత్తాపానికి తగిన ఫలాలు ఫలించేవారు (లూకా 3:8)
పరిశుద్ధాత్మను పొందినవారు. (అపొ.కా. 10:47)
వాక్యం నేర్చుకున్నవారు. (మత్తయి 28:19,20)
మరణించి, ఇప్పుడు క్రీస్తు ఆధ్యాత్మిక జీవం ఉన్నవారు. (రోమా 6:1-13)
విశ్వాసులు కాని తల్లితండ్రులు పిల్లలకు ఈ బాప్తిస్మం ఇవ్వరు.
విశ్లేషణ: బాప్తిస్మం అర్హతలు చూస్తుంటే... అది ముందు చేసుకునే తంతా? మతంలో చాలా రోజులు వున్న తరువాత జరిపించుకునే తంతా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ఇప్పుడు ఇలాంటి అర్హతలను సాధించిన తరువాతే బాప్తిస్మం ఇస్తున్నారా? ఇలాంటి అర్హతలు పిల్లల్లో వుంటుందా?
చనిపోయిన వారికి కూడా బాప్తిస్మం ఇస్తే... వారిలో ఈ రకమైన వ్యక్తిత్వం వుందని బాప్తిస్మం ఇచ్చేవారికి తెలుసా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తాయి.

## తనకు బాప్తిస్మం ఇచ్చిన యోహాను అల్పుడా?

లూక 7 : 28 స్త్రీలు కనినవారిలో యోహానుకంటె గొప్పవాడెవడును లేడు. అయినను దేవుని రాజ్యములో "అల్పుడైనవాడు" అతనికంటె గొప్పవాడని మీతో చెప్పు చున్నాను.
**విశ్లేషణ:**
ఎ) ఇది ఏసు వ్యక్తిత్వాన్ని కించపరిచే మాటలు.
బి) ఒకవేళ నిజమే అయితే... అంత అల్పుడి వద్ద ఏసు ఎందుకు బాప్తిస్మం తీసుకున్నట్టు?
సి) ఇప్పుడు బాప్తిస్మం తీసుకునేవారు కూడా తాము బాప్తిస్మం తీసుకున్న వారిని గురించి ఇలాగే "వాడు అల్పుడు" అని మాట్లాడితే అంగీకారమా?
డి) దైవ సేవ చేస్తున్న యోహానును కూడా అప్పటి రాజులు బందించి తల నరికి చంపుతారు. అంత తీవ్రంగా ఏసుకంటే ముందు భగవంతుడి సేవ చేస్తున్న వ్యక్తిని ఏసు అంత మాట అనవచ్చా?
ఇ) యోహాను పుట్టక వెనుక కూడా ఏసు పుట్టుకకు వెనుక వున్నట్టే... ఆధ్యాత్మిక శక్తి కారణం అని కొత్త నిబంధనలోనే రాసి వుంది. అలాంటపుడు ఇలా "అల్పుడు" అనటం దైవ దూషణ కాదా? ఇది సబబా?
ఏసు చెప్పింది యోహానునా? యోహాను ఇస్తున్న బాప్తిస్మానా? ఓ

తంతులా దీన్ని అంత్యతకీలకం చేయటం ఏసు లక్ష్యమా?
ఏసు బాప్తిస్యం ఇచ్చారా? పౌల్ బాప్తిస్మం ఇచ్చారా?
కొత్త నిబంధనలో ఈ ప్రశ్నలకు వారు బాప్తిస్మం ఇవ్వలేదు అనే సమాధానాలు వస్తున్నాయి.
లూకా సువార్త
4: 3 అయినను యేసే బాప్తిస్మమియ్యలేదు గాని ఆయన శిష్యులిచ్చుచుండిరి.

## బాప్తిస్మం ఇవ్వని పౌల్

1 కొరింథీయులకు
1: 17 "బాప్తిస్మమిచ్చుటకు క్రీస్తు నన్ను పంపలేదు" గాని, క్రీస్తుయొక్క సిలువ వ్యర్థముకాకుండునట్లు, వాక్చాతుర్యము లేకుండ సువార్త ప్రకటించుటకే ఆయన నన్ను పంపెను. (పౌల్)

## గాడితప్పి... ఆచారాల దిశగా...

భారతదేశంలో వైదిక మతం.. తాత్వికమతం మధ్య సిద్ధాంతపరమైన వైరుధ్యం.. వైషమ్యాలు వుండేదో...
అలాగే పాత నిబంధన, కొత్త నిబంధనల మధ్య సైద్ధాంతిక వైరుధ్యాలున్నాయి.
ఆచారాల మతం అయిన మోషే యాగాల అనుయాయుల వల్లనో... ఎవరి వెన్ను పోటు వల్లనో... తాత్వికమతంగా వుండాల్సిన క్రైస్తవం బాప్తిస్మం అనే ఆచారం విషయంలో చీలికలు పేలికలు అయిపోయింది.

## కర్త... కర్మ... క్రియ.. అంతా దేవుడే

# దేవుడు చేస్తున్నదాన్ని చెప్పింది మాత్రమే... ఏసు

బైబిల్ లో ఏసుకాలంలో స్వస్తతలు జరుగుతాయి. అలాగే కొన్ని క్రియలు జరుగుతాయి. వీటిని ఎవరు చేశారు?

ఏసు చేశారా? దేవుడు చేశారా?

ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం బైబిల్‌లోనే వుంది.

**దేవుడు అద్భుతాలు చేస్తుంటే... ఏసుకు మాత్రమే అవి కన్పిస్తుంటాయి. దాంతో ఆయన వాటిని వెల్లడిస్తుంటారు.**

**దేవుడికి..... ఏసు విన్నవిస్తే...**

**దేవుడు... ఏసు తనకు విన్నవించిన వాటిని నెరవేరుస్తుంటారు. అలా దేవుడు అనుగ్రహించిన వాటిని ఏసు జనానికి వెల్లడిస్తుంటారు.**

ఇది చదువుతున్న వారికి ఆశ్చర్యంగా వుండవచ్చు. బైబిల్‌లోని ప్రవచనాలను యదాతథంగా మీకు అందిస్తూ వాటిని మీకు వివరించటమే ఈ అధ్యాయం లక్ష్యం.

### మోషే రాసిన ఆదికాండం అడుగుజాడల్లో...

### యోహాను... ప్రవచన పుస్తకం...

పాత నిబంధనలోని మొదటి అయిదు పుస్తకాలను మోషే రాశారు. మోషే యజ్ఞ, యాగాదులను ఇతర చట్టాలను తన అయిదు పుస్తకాల్లో వివరించారు. ఆయన రాసిన మొదటి పుస్తకం “ఆదికాండం”. **ఆదికాండం ఎలా మొదలవుతుందో... అలాగే యోహాను తన పుస్తకాన్ని కొత్త నిబంధనలో ప్రారంభించారు. అయితే కాస్త తేడా వుంటుంది.** మొదట యోహాను రాసింది చదువుకుని... ఆ తరువాత విశ్లేషణలో మోషే రాసిన ఆదికాండం ప్రారంభంలోని అంశాలను చదువుకుందాం.



నిబంధన. యోహాను 1: 1 ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను.

2 ఆయన ఆది యందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను,

3 కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు.

4 ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను.

5 ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను.

6 దేవునియొద్దనుండి పంపబడిన యొక మనుష్యుడు ఉండెను. అతని పేరు యోహాను.

7 అతని మూలముగా అందరు విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్య మిచ్చుటకు సాక్షిగా వచ్చెను.

8 అతడు ఆ వెలుగైయుండ లేదు గాని ఆ వెలుగునుగూర్చి సాక్ష్యమిచ్చుటకు అతడు వచ్చెను.

9 నిజమైన వెలుగు ఉండెను. అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది.

10 ఆయన లోకములో ఉండెను, లోక మాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు.

**విశ్లేషణ:**

ఈ మాటలు అందరూ ఏసు గురించి ఏసు శిష్యుడైన యోహాను రాసినవి అనుకుంటారు గానీ, ఈ పుస్తక రచయిత ఉద్దేశము ఈ అధ్యాయంలోనే... ముందు ముందు చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఇకపోతే.. ముందే అనుకున్నట్టు... **మోషే రాసిన ఆదికాండం మొదటి అధ్యాయంలోని మొదటి 10 మాటలు ఇప్పుడు చూద్దాం...**

ఆదికాండం 1: 1 ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.

2 భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను. దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను.

3 దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను.

4 వెలుగు మంచిదైనట్టు దేవుడుచూచెను. దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను.

5 దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను.

6 మరియు దేవుడు జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను.

7 దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరపగా ఆ ప్రకారమాయెను.

8 దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.

9 దేవుడు ఆకాశము క్రిందనున్న జలము లొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను.

10 దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను, అది మంచిదని దేవుడు చూచెను.

### నోరు ఇచ్చింది దేవుడు...

### దేవుడి మాటను అందించటం మాత్రమే... ఏసు పని..

యోహాను పుస్తకాన్ని అర్థం చేసుకోవాలంటే... పాతనిబంధనలోని నిర్గమకాండంలో దేవుడికి... మోషేకి మధ్య జరిగిన సంభాషణను అర్థం చేసుకోవాలి. ఇప్పుడు యెహోవా దేవుడికి... మోషేకి జరిగిన సంభాషణ చూద్దాం..

నిర్గమ 4: 11 యెహోవా: “మానవునకు నోరు ఇచ్చినవాడు ఎవడు? మూగ వానినే గాని చెవిటివానినే గాని దృష్టిగలవానినే గాని గ్రుడ్డి వానినేగాని పుట్టించినవాడెవడు?” యెహోవానైన నేనే గదా.

4: 12 కాబట్టి వెళ్లుము, నేను నీ నోటికి తోడైయుండి, నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను.

13 అందుకతడు అయ్యో ప్రభువా, నీవు పంప తలంచిన వానినే పంపుమనగా

14 ఆయన మోషేమీద కోపపడిలేవీయుడగు నీ అన్నయైన

అహరోను లేడా? అతడు బాగుగా మాటలాడగలడని నేనెరుగుదును, ఇదిగో అతడు నిన్ను ఎదుర్కొనవచ్చుచున్నాడు, అతడు నిన్ను చూచి తన హృదయమందు సంతోషించును.
4: 15 నీవు అతనితో మాటలాడి అతని నోటికి మాటలు అందించవలెను, "నేను నీ నోటికి అతని నోటికి తోడై యుండి", మీరు చేయ వలసినదానిని మీకు బోధించెదను.
నిర్గమ (7 : 1) కాగా యెహోవా మోషేతో ఇట్లనెను "ఇదిగో నిన్ను ఫరోకు దేవునిగా నియమించితిని. నీ అన్న అహరోను నీకు ప్రవక్తగా నుండును."
**విశ్లేషణ:** మోషే కాలంలోనూ "వాక్యం" వుంది. అది అతను నోటితో చెప్పటం ద్వారా వెలుగులోకి వచ్చింది గానీ.. అలా ఆయన (మోషే లేదా అహరో) చెప్పటానికి దేవుడు కారణం. సరిగ్గా ఇలాగే కొత్త నిబంధన కాలంలోనూ "వాక్యం" వుంది. అది అందరికి తెలియజేయటానికి ఓ వ్యక్తి కారణం. అయితే ఆ వ్యక్తికి (ఏసుకు) దేవుడు చెప్పారు. అలా దేవుడు 'వాక్యం'కు తోడై వున్నారు.

## పలికించెడివాడు....

యోహాను 1: 14 ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రి వలన కలిగిన జనితైక కుమారుని మహిమవలె మనము 'ఆయన' మహిమను కనుగొంటిమి.
**విశ్లేషణ:** ఇక్కడ వాక్యం... అంటే దేవుడి శబ్దం... ఇది ఎక్కడ వుంటుంది. దేవుడిలో ఎన్నో గుణాలుంటాయి. అందులో ఒకటి శబ్దం. దాన్ని పలికింది మాత్రమే ఏసు అని ఈ పుస్తక రచయిత (యోహాను) ఉద్దేశం. ఇక్కడ 'ఆయన' అంటే దేవుడు అని అర్థం. దేవుడి మహిమను మనం కనుగొన్నాము. ఇదే విషయం యోహాను పుస్తకంలో పుస్తకంలో ముందు ముందు మరింత స్పష్టంగా తెలియజేశారు.

## దేవుడిని ఏసు బయలు పరచెను...

యోహాను 1: 18 ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు. తండ్రి రొమ్మునయున్న జనితైక కుమారుడె ఆయనను బయలు పరచెను.
**విశ్లేషణ :**
దేవుడిని ఎవ్వరూ చూడలేదు. ఏసు ఆయన గురించి అందరికీ తెలియజేశారు. అని రచయిత (యోహాను) ఉద్దేశం.
అయితే ఇక్కడ మరో వివాదం కూడా వుంది.
"ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు." ఏసు మాత్రమే దేవుడిని చూశారంటే... పాత నిబంధనలో.. ఆదాము మొదలు... అబ్రాహాము, నోవాహు, మోషే ఇలా ఎంతో మంది 'దేవుడి'తో మాట్లాడారు కదా! వారిని అవమానించినట్టు కాదా? వారు ఎవరిని చూసినట్టు? దీని గురించి బైబిల్ కొత్త నిబంధనలోనే పరస్పర విరుద్ధమైన లేఖనాలున్నాయి. **పితురులు.. మోషే... ఎవరిని చూసిందనే అంశంపై కొత్త నిబంధనలోని లేఖనాల వివరాలను ఇదే గ్రంథంలో "పాత నిబంధన చనిపోయిందా?"** అనే అధ్యాయంలో చూద్దాం. అలాగే పితురులు **దేవుడిని చూడలేదని కొత్త నిబంధనలో పలు చోట్ల వున్న లేఖనాలపై ఖురాన్ ఏం చెపుతోందో** అక్కడ చూద్దాం.



## ద్రాక్షరసం అయిపోతే "మాట" మహిమతో నింపటం...

ఏసు చేసే మొదటి సూచక క్రియ గురించి యోహాను తన పుస్తకంలోని రెండో అధ్యాయం 1-11లో రాశారు. ద్రాక్షరసం అయిపోతుంది. ఏసు తల్లి ఆ విషయం చెపుతారు. ఏసు పని వారికి అక్కడే వున్న శుద్దీకరణ రాతి తొట్టెలోని నీటితో ద్రాక్షరసం బానలను నింపమంటే, నింపుతారు. వాటిని విందు ప్రధాని వద్దకు తీసుకుపోండని ఏసు "చెపుతారు". ద్రాక్షరసవమై పోయిన ఆ నీళ్ల రుచి అసలు ద్రాక్షరసం కంటే గొప్పగా వుంటుంది. అలా గలిలయలోని కానాలో, యేసు తన మొదటి సూచకక్రియను చేసి "తన" మహిమను బయలుపరుస్తారు.
**విశ్లేషణ:** ఇక్కడ "తన" అంటే దేవుడి మహిమ అని అర్థం. ఈ విషయం ముందు ముందు మరింత స్పష్టంగా అర్థం అవుతుంది.

## "మాట మహిమ"తో జ్వరాన్ని పోగొట్టడం

(యోహాను 4: 46) తాను నీళ్లు ద్రాక్షారసముగా చేసిన గలిలయలోని కానాకు ఆయన తిరిగి వచ్చెను. అప్పుడు కపెర్నహూములో ఒక ప్రధానికుమారుడు రోగియైయుండెను.
47 యేసు యూదయనుండి గలిలయకు వచ్చెనని అతడు విని ఆయనయొద్దకు వెళ్లి, తన కుమారుడు చావ సిద్ధమైయుండెను గనుక ఆయనవచ్చి అతని స్వస్థ పరచవలెనని వేడుకొనెను.
48 యేసుసూచక క్రియలను మహత్కార్యములను చూడకుంటే మీరెంతమాత్రము నమ్మరని అతనితో చెప్పెను.
49 అందుకా ప్రధానిప్రభువా, నా కుమారుడు చావక మునుపే రమ్మని ఆయనను వేడుకొనెను.
50 యేసు నీవు వెళ్లుము, నీ కుమారుడు బ్రదికియున్నాడని అతనితో **"చెప్పగా"** ఆ మనుష్యుడు యేసు తనతో **"చెప్పిన మాట నమ్మి"** వెళ్లి పోయెను.
51 అతడింక వెళ్లుచుండగా అతని దాసులు అతనికి ఎదురుగావచ్చి, అతని కుమారుడు బ్రదికి యున్నాడని తెలియజెప్పిరి.
52 ఏ గంటకు వాడు బాగు పడసాగెనని వారిని అడిగినప్పుడు వారు నిన్న ఒంటి గంటకు జ్వరము వానిని విడిచెనని అతనితో చెప్పిరి.
53 నీ కుమారుడు బ్రదికియున్నాడని యేసు తనతో **"చెప్పిన గంట"** అదే అని తండ్రి తెలిసికొనెను గనుక అతడును అతని యింటివారందరును
నమ్మిరి.
54 ఇది యేసు యూదయ నుండి గలిలయకు వచ్చి చేసిన రెండవ సూచకక్రియ.

## 38 సంవత్సరాల వ్యాధి దేవుడికి ఏసు చేసిన విన్నపంతో.. ఒక్క "మాట"తో మాయం

(యోహాను 5:4 కోనేటి మంటపములలో రోగులు, గ్రుడ్డివారు, కుంటివారు ఊచకాలుచేతులు గలవారు, గుంపులుగా

పడియుండిరి.
5 అక్కడ ముప్పది యెనిమిది ఏండ్లనుండి వ్యాధిగల యొక మనుష్యుడుండెను.
6 యేసు, వాడు పడియుండుట చూచి, వాడప్పటికి బహుకాలమునుండి ఆ స్థితిలోనున్నాడని యెరిగిస్వస్థపడ గోరుచున్నావా అని వాని నడుగగా
7 ఆ రోగి అయ్యా, నీళ్లు కదలింపబడి నప్పుడు నన్ను కోనేటిలోనికి దించుటకు నాకు ఎవడును లేడు గనుక నేను వచ్చునంతలో మరియొకడు నాకంటె ముందుగా దిగునని ఆయనకు ఉత్తరమిచ్చెను.
8 యేసు నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని వానితో **"చెప్పగా"**
9 వెంటనే వాడు స్వస్థతనొంది తన పరుపెత్తికొని నడిచెను.
చెప్పగా.. చెప్పగా.. అనే మాటల వెనుక వున్న దేవుడి విషయం ముందు ముందు మీకే స్పష్టం అవుతుంది.

## యూదులు అడిగితే....

## అంతా నా తండ్రి చేస్తున్నారని చెప్పిన ఏసు

యోహాను 5 :
విశ్రాంతి దినంరోజు ఇలా స్వస్థ పడి ఆ 38 సంవత్సరాల రోగి పరిగెడుతుంటారు. విశ్రాంతి రోజు అలా పరిగెత్తటం కూడా ఆరోజుల్లో తప్పు... అది మోషే ధర్మశాస్త్రం ప్రకారం రూల్. అందువల్ల యూదులు పరిగెత్తే వ్యక్తిని పట్టుకుని ఎందుకు పరిగెత్తున్నామంటే... నన్ను స్వస్థ పరిచిన వాడు నన్ను పరిగెత్తమన్నాడు అంటారు విశ్రాంతి రోజు ఎవరు నీకు స్వస్థత చేకూర్చింది అని అడుగుతారు. అందుకు ఆయన ఏసు అని చెపుతారు. యూదులు ఏసును హింసిస్తారు.
అందుకు ఏసు తన తండ్రి అయిన దేవుడికి విశ్రాంతి లేదు. అందువల్ల విశ్రాంతి లేదంటాడు. దీంతో యూదులు ఏసును చంపాలనుకుంటారు. అప్పుడు ఏసు ఏమంటారంటే....
**యోహాను 5: 19 తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు.**
యోహాను 5: 20 తండ్రి, కుమారుని ప్రేమించుచు, **తాను చేయువాటి నెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.** మరియు మీరు ఆశ్చర్య పడునట్లు వీటికంటె గొప్ప కార్యములను ఆయనకు అగపరచును.
**విశ్లేషణ:** దేవుడు చేసే క్రియలు ఏసుకు ఒక్కరికే కన్పిస్తోంది. వారి మధ్య ప్రేమ వల్ల ఈయన చెప్పింది నెరవేరునట్టు దేవుడు అనుగ్రహిస్తున్నాడు. దేవుడి క్రియ కన్పిస్తోంది కాబట్టి ఏసు ఏం జరగాలో చెపుతున్నారు... ఏం జరిగింది చెపుతున్నారు. ఏసు కేవలం మాట మాత్రమే... చేస్తున్నదంతా... దేవుడే.

## లాజరును బతికించటం ద్వారా..

## తనను దేవుడే పంపారని నమ్మేలా చేయమని ఏసు ప్రార్థన

యోహాను 11: 41 అంతట వారు ఆ రాయి తీసివేసిరి. **యేసు కన్నులు పైకెత్తి తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.**
**42 నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును** గాని **నీవు నన్ను పంపితివని చుట్టు నిలిచియున్న యీ జనసమూహము నమ్మునట్లు** వారి నిమిత్తమై యీ మాట చెప్పితిననెను.
43 ఆయన ఆలాగు చెప్పి లాజరూ, **బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా**
44 చనిపోయినవాడు, కాళ్లు చేతులు ప్రేత వస్త్రములతో కట్టబడినవాడై వెలుపలికి వచ్చెను. అతని ముఖమునకు రుమాలు కట్టియుండెను. అంతట యేసు మీరు అతని కట్లు విప్పిపోనియ్యుడని వారితో చెప్పెను.
45 కాబట్టి మరియయొద్దకు వచ్చి ఆయన చేసిన కార్య మును చూచిన యూదులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరికాని
46 వారిలో కొందరు పరిసయ్యుల యొద్దకు వెళ్లి యేసుచేసిన కార్యములను గూర్చి వారితో చెప్పిరి.
47 కాబట్టి ప్రధానయాజకులును పరిసయ్యులును మహా సభను సమకూర్చిమనమేమి చేయుచున్నాము? ఈ మనుష్యుడు అనేకమైన సూచక క్రియలు చేయుచున్నాడే.
**విశ్లేషణ:**
తాను చేసిన క్రియలకు... దేవుడిపైన వారికి వున్న విశ్వాసం కారణమని ఏసు పదే పదే చెప్పటం లూక (8:48, 7:50, 18:42) కన్పిస్తుంది.

## ఏసు చదువుకోలేదు.

## బోధ కూడా దేవుడు వినిపించిందే... ఏసు చెప్పారు...

బైబిల్‌లోని పాత నిబంధనలో మొదటి అయిదు గ్రంథాలను మోషే రాశారు. అప్పట్లోనే ఆయన రాసి రికార్డు చేయగలిగినప్పుడు... ఏసు తన బోధనలను ఎందుకు రాయలేదు? **ఏసు తన బోధలను శిష్యులకు మౌఖికంగా బోధించటంతో పాటు... గ్రంథస్తం చేసి వుంటే... తిరుగులేకుండా వుండేది. ఆయన ఎందుకు రాయలేదు? ఏసు చదువుకున్నారా? లేదా?** ముఖ్యంగా ఆయన సొంతూరు గలిలయలో చదువుకున్నారా? లేదా? ఈ ప్రశ్నకు.. యోహాను సువార్తలో అధ్యాయం 7: 15వ ప్రవచనంలో సమాధానం దొరుగుతోంది.
యోహాను 7: 14 సగము పండుగైనప్పుడు యేసు దేవాలయములోనికి వెళ్లి బోధించుచుండెను.
యోహాను 7: 15 యూదులు అందుకు ఆశ్చర్యపడి **చదువుకొనని ఇతనికి ఈ పాండిత్యమెట్లు వచ్చెనని చెప్పుకొనిరి.**
16 అందుకు యేసునేను చేయు **బోధ నాది కాదు నన్ను పంపినవానిదే.**
17 ఎవడైనను "ఆయన చిత్తము చొప్పున" చేయ నిశ్చయించు కొనినయెడల, ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నా యంతట నేనే బోధించు చున్నానో, వాడు తెలిసికొనును.
18 తనంతట తానే బోధించువాడు స్వకీయ మహిమను వెదకును గాని తన్ను పంపినవాని మహిమను వెదకువాడు సత్యవంతుడు, ఆయన యందు ఏ దుర్నీతియులేదు.

## బోధ దేవుడిదా? కాదా?

## గీటు రాయిని ప్రతిపాదించిన ఏసు

**విశ్లేషణ:** **"దేవుడు చిత్తం ప్రకారం జీవించాలని నిర్ణయించుకున్న వారికి..."** తన ద్వారా అందించబడుతున్న బోధ దేవుడు చెప్పిందా? కాదా? అని తెలిసిపోతుందని ఏసు స్పష్టం చేశారు.

## తండ్రి నేర్పిందే మాట్లాడుతున్నా : ఏసు

యోహాను 8: 26 నన్ను పంపినవాడు సత్యవంతుడు. నేను ఆయనయొద్ద వినిన సంగతులే లోకమునకు బోధించుచున్నానని చెప్పెను. 27 తండ్రిని గూర్చి తమతో ఆయన చెప్పెనని వారు గ్రహింపక పోయిరి. 28 కావున యేసు మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు, నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు.
29 నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు. ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను.
38 నేను నా తండ్రియొద్ద చూచిన సంగతులే బోధించుచున్నాను.
47 దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరని చెప్పెను.

## మాటలు... క్రియలు... అంతా తండ్రివే...

యోహాను 10 నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుటలేదు, తండ్రి నాయందు నివసించుచు తన క్రియలుచేయు చున్నాడు.

**విశ్లేషణ:** ఏసు చెప్పిన మాటలు కూడా చివరకు ఏసువి కాదు.. అది కూడా తండ్రివే.. ఏసు భూమిపై చేసిన క్రియలన్నీ తండ్రి ఏసు లోపల వుండి చేశారు. తప్ప ఏసు చేసినవి కాదు. అని చెప్పటం ఈ రచయిత ఉద్దేశం.

ఏసును దేవుడిగా నమ్ముతున్న వారికి యోహానుపైన కోపం రావచ్చు. ఇలా ఎందుకు చెప్పాడని అనిపించవచ్చు. అయితే ఇదే క్రియలను ముత్తయి... లూక... మార్కు ఎలా అర్థం చేసుకున్నారో "ఏసు బూత వైద్యుడా" అనే అధ్యాయంలో ఇచ్చాం... అది చదివితే... యోహానుపైన గౌరవం పెరుగుతుంది.

**- ముత్తయి, మార్కు, లూక ఏసు క్రియలను ఎలా అర్థం చేసుకున్నారు. రాబోయే అధ్యాయంలో తెలుసుకుందాం.**

# ఏసు బూత వైద్యుడా?

## దయ్యాలను వదలగొట్టడం...ఏసు క్రియలా?

### కర్త.. కర్మ.. క్రియ... దేవుడు...

ఇప్పటి వరకు ఏసు రోగాలను నయం చేయటం వంటి క్రియలు... బోధలకు దేవుడు కారణమని చెప్పిన యోహాను లేఖనాలను చదివాం. అయితే కొత్త నిబంధనలో ముత్తయి, మార్కు, లూక కూడా పుస్తకాలు రాశారు.
వారు ఏసు చేసిన క్రియలను ఎలా అర్థం చేసుకున్నారు. ఏమని చెప్పారు? ఓ సారి చూద్దాం...

### ప్రార్థన చేసి... నూనె రాసి దయ్యాలను రోగాలను పోగొట్టారు : మార్కు

మార్కు 6: 13 అనేక దయ్యములు వెళ్లగొట్టుచు నూనె రాచి అనేకులగు రోగులను స్వస్థపరచుచునుండిరి.
మార్కు9:28 ఆయన ఇంటి లోనికి వెళ్లిన తరువాత ఆయన శిష్యులు మేమెందుకు ఆ దయ్యమును వెళ్లగొట్టలేక పోతిమని ఏకాంతమున ఆయన నడిగిరి.
మార్కు9: 29 అందుకాయన ప్రార్థనవలననే గాని మరి దేనివలననైనను ఈ విధమైనది వదలిపోవుట అసాధ్యమని వారితో చెప్పెను
**విశ్లేషణ:** ఏసు దెయ్యాలను వదలగొట్టేవారు అని మార్కు చెపుతున్నారు.
మేము ఎందుకు అలా చేయలేకున్నామని ఏసు శిష్యులు ఏసును అడిగితే.. ప్రార్థన వల్లే అని ఏసు చెప్పారు. అంటే యోహాను చెప్పిన దానితో లూక ఏకీభవిస్తున్నారు. దేవుడిని ప్రార్థించటం ద్వారా ఏసు క్రియలు చేశారు. అయితే దెయ్యాల వల్ల రోగాలు అని మార్కు నమ్ముతున్నట్టు కన్పిస్తోంది.

### ఏసు దయ్యాలను వదలగొట్టేవారు : ముత్తయి

ముత్తయి 9: 32-33 యేసును ఆయన శిష్యులును వెళ్లుచుండగా కొందరు, దయ్యము పట్టిన యొక మూగవాని ఆయన యొద్దకు తీసికొని వచ్చిరి.
ముత్తయి 9: 33 దయ్యము వెళ్లగొట్టబడిన తరువాత ఆ మూగవాడు మాటలాడగా జనసమూహములు ఆశ్చర్యపడి ఇశ్రాయేలులో ఈలాగు ఎన్నడును కనబడలేదని చెప్పు కొనిరి.

### దయ్యం పట్టిన మూగవాడు...

ముత్తయి 12: 22 అప్పుడు దయ్యముపట్టిన గ్రుడ్డివాడును మూగవాడునైన యొకడు ఆయన యొద్దకు తేబడెను. ఆయన వానిని స్వస్థ పరచినందున ఆ మూగవాడు మాటలాడు శక్తియు చూపును గలవాడాయెను.

### దయ్యాన్ని గద్దించటంతో... చాంద్రరోగం దూరం...

ముత్తయి 17: 14-18
14 వారు జనసమూహమునొద్దకు వచ్చినప్పుడు ఒకడు ఆయనయొద్దకు వచ్చి ఆయనయెదుట మోకాళ్లని
15 ప్రభువా, నా కుమారుని కరుణింపుము. వాడు చాంద్ర రోగియై మిక్కిలి బాధపడుచున్నాడుబీ ఏలాగనగా అగ్ని లోను నీళ్లలోను తరుచుగా పడుచున్నాడు.
16 నీ శిష్యుల యొద్దకు వానిని తీసికొని వచ్చితిని గాని వారు వానిని స్వస్థపరచలేకపోయిరని చెప్పెను.
17 అందుకు యేసువిశ్వాసములేని మూర్ఖతరమువారలారా, మీతో నేనెంత కాలము ఉందును. ఎంతవరకు మిమ్మును సహింతును? వానిని నాయొద్దకు తీసికొనిరండని చెప్పెను.
18 అంతట యేసు ఆ దయ్యమును గద్దింపగా అది వానిని వదలి పోయెను. ఆ గడియనుండి ఆ చిన్నవాడు స్వస్థత నొందెను.

### బలహీనంగా వుంటే దయ్యం కారణం

లూక 13:11,16
11 పదునెనిమిది ఏండ్లనుండి బలహీన పరచు దయ్యము పట్టిన యొక స్త్రీ అచ్చట నుండెను. ఆమె నడుము వంగిపోయి యెంత మాత్రమును చక్కగా నిలువబడలేకుండెను.
12 యేసు ఆమెను చూచి, రమ్మని పిలిచి అమ్మా, నీ బలహీనతనుండి విడుదల పొంది యున్నావని ఆమెతో చెప్పి
13 ఆమెమీద చేతులుంచ గానే ఆమె చక్కగా నిలువబడి దేవుని మహిమపరచెను.
16 ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతిదినమందు ఈ కట్లనుండి విడిపింప దగదా? అని అతనితో చెప్పెను.

### ఆసుపత్రులన్నీ దయ్యాల కేంద్రాలా?

రోగాలకు దయ్యాలు కారణమా? వాటిని వదలగొట్టడం వల్లే రోగాలు నయం అవుతాయా? ఇదే నిజమైతే... ప్రపంచ వ్యాప్తంగా వున్న ఆసుపత్రులన్నీ దయ్యాలు పట్టిన వారితో నిండిపోయి వున్నట్టా?

### రోగంతో చనిపోతే...
### ఆధ్యాత్మికంగా ఉన్నతి సాధించిన వారు కూడా...
### దయ్యం పట్టి చనిపోయినట్టేనా?

అన్ని మతాల్లో ఎంతో ఆధ్యాత్మిక ఉన్నత స్థితిలో వుండి ఏదో ఒక వ్యాధితో చనిపోతుంటారు. అధ్యాత్మికంగా... అత్యున్నతమైన పదవిలో వున్న వారు వ్యాధికి గురైతే.. వారికి కూడా దయ్యం పట్టి నట్టేనా? ఆధ్యాత్మికంగా వున్న వారు సయితం దయ్యాలు పడతాయా?

## ఫరోలో తెగులుకు దేవుడు కారణమా?

## దయ్యం కారణమా?

బైబిల్ పాత నిబంధనలో ఫరోలోని బానిసలను వదలగొట్టడానికి.. **మోషే చేసే ప్రార్థనలకు తెగుళ్లను.. వ్యాధులను కలిగిస్తారు. అలా కలిగించి రాజు నుంచి బానిసలను రక్షించింది... దేవుడా? దయ్యమా?** బైబిల్‌లో స్పష్టంగా యోహవా అని రాశారు.

ద్వితీయోపదేశకాండం 7: 15 యెహోవా నీయొద్దనుండి సర్వరోగములను తొలగించి, నీవెరిగియున్న ఐగుప్తు లోని కఠినమైన క్షయ వ్యాధులన్నిటిని నీకు దూరపరచి, నిన్ను ద్వేషించు వారందరిమీదికే వాటిని పంపించును. పాత నిబంధన కాలంలోనే దయ్యాల గోల లేదు.

కొత్త నిబంధన కాలంలో రోగాలకు దయ్యాలు కారణమనే నమ్మకాల వల్ల ఇలాంటి బోధలను ఏసు శిష్యులుగా చెప్పుకున్న వారు ప్రచారం చేశారు.

## ఏసు బూత వైద్యుడా?

## స్వస్తత సభలు ఏసును అవమానిస్తున్నాయా?

ఏసు క్రియలకు దేవుడు కారణమని చెప్పిన యోహాను గ్రంథం బాగుందా. మత్తయి.. లూక... మార్కులు రాసింది బాగుందా? పోనీ బైబిల్‌లో ప్రతి అక్షరం నిజమే అనుకుంటే...

ఏసు ఎవరు..? బూత వైద్యుడి...షాపులో కూడా దెయ్యాలను వదలగొడుతుంటారు. ఇలాంటివి దేశంలో చాలా వున్నాయి. **దయ్యాలను వదలగొట్టడం ద్వారా స్వస్తత కలిగించటం అంటే ఓ బూత వైద్యుడు.**

ఇప్పుడు స్వస్తత సభలు నిర్వహించి దయ్యాలను వదలగొట్టి... స్వస్తత చేస్తామని చెప్పటానికి బూతవైద్యానికి తేడా వుందా? తాత్వికమతం అంటే బూతవైద్యమా?

## క్రియలపైన ఆసక్తి తప్ప... బోధపైన లేదని ఏసు బాధ

కొత్త నిబంధనలో ఏసు ఒక చోట బాధపడతారు. తాను కనబరుస్తున్న క్రియలపైన ఆసక్తి వుంది తప్ప... బోధపైన లేదని... తాను వచ్చిన పని బోధ చేయటం...అందుకే సనాతన భారతీయ తాత్వికమతంలోదైవంతోఅనుబంధంఏర్పడిన వారు... మహిమలు.. సిద్ధులు ప్రదర్శించవద్దు అని చాలాకచ్చితంగా చెపుతారు. ఒకసారి ఇలాంటివిప్రదర్శిస్తే...వాటినే జనం కోరుకుంటూనే వుంటారు. ఏసువిషయంలోనూఅదే జరిగింది. పైగా వాటికి దయ్యం పట్టింది.

# ఏసు "గొర్రె పిల్ల"..!

ఏసు ఎవరు? ఈ ప్రశ్న చాలా కీలకమైంది. బైబిల్ కొత్త నిబంధనలో ఏసు తనకు తాను ఏం చెప్పారు? ఆయన్ను ఇతరులు ఎలా భావించారు? జనం ఎలా ఫీల్ అవుతున్నారు? ఇప్పుడు చూద్దాం...

యోహాను 1: 29 మరువాడు యోహాను యేసు తనయొద్దకు రాగా చూచి ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల.

ఏసును "గొర్రెపిల్ల" అని "పస్కా పశువు" అని...

"బలి ఇచ్చిన స్థితిలోని గొర్రెపిల్ల" అని...(అంటే తలలేని స్థితిలో) ఊహించలేని విధంగా బైబిల్ కొత్త నిబంధనలో ఏసు గురించి రాసి వున్నారు. ఏసుపైన ఏ మాత్రం ప్రేమ.. గౌరవం.. వున్నా... ఇలాంటి పిలుపులు... జీర్ణకావటం చాలా కష్టం...

## శంకరాచార్యుల్ని అలా అంటే అంగీకరిస్తారా?

భారతదేశంలోని వైదికులైనా.. తాత్వికులైనా తమ ఆధ్యాత్మిక ఉన్నతికి కారణమైన వారిని... అనుబంధం ఏర్పడిన వారినీ... జంతువుతో పోల్చి పిలవగలరా?

ఉధాహరణకు... శంకరాచార్యులు... మొదలు.. బాబాజీ, రమణ మహర్షి ఇలా ఎవరినైనా ఆధ్యాత్మిక గురువులను... ఏసును గొర్రెపిల్లతో పోల్చినట్టు... జంతువు పిల్లతో... పోలిస్తే... వారి అనుయాయులు తట్టుకోగలరా? అంగీకరించగలరా?

## మనిషిని చూడగానే "జంతువు" గుర్తుకొస్తుందా?

ఇంతకూ ఏసును దేవుడి గొర్రెపిల్ల అని ఎక్కడ అన్నారు? ఆయన యోహాను వద్ద బాప్తిస్మం తీసుకోవటానికి వెళ్లగానే... ఏసును చూడగానే యోహాను పిలిచిన పిలుపు అది.

యోహాను అలా పిలిచేటప్పటికి ఏసును శిక్షించాలనో... చంపాలనో ఎవరికీ అనిపించలేదు. ఆయన చనిపోలేదు. మొదటి పరిచయంలోనే యోహాను... ఏసును చూసి... దేవుడి గొర్రెపిల్ల అని పిలవటం సాధ్యమా? అలా ఎందుకు పిలవాలి? మనిషిని... మనిషిగా చూడలేని వ్యక్తి... మనిషిని జంతువులా చూసే వ్యక్తి... బాప్తిస్మం ద్వారా మనిషి నుంచి మారుమనస్సునో... పాప క్షమాపణనో ఎలా కోరుకోగలరు? కూడా అనుకోలేదు...

## ఏసును అలా పిలవటాన్ని దేవుడే అంగీకరించలేదు

చాలా కీలకమైన విషయం ఇది. యోహాను బాప్తిస్మం ఇవ్వగానే దేవుడు పై నుంచి ఏసును ఆయన "నా ప్రియ కుమారుడు" అన్నారు. అంటే దేవుడు ఏసును గొర్రెపిల్ల అని ఒప్పుకోనట్టే కదా? అప్పుడు ఏసును గొర్రెపిల్ల అని పిలవచ్చా? క్రైస్తవ పెద్దలు ఆలోచించుకోవాలి.

ఇక... ఏసు తనను తాను ఎలా పిలవటానికి అనుమతించారు. ఆ వివరాలు కొత్త నిబంధనలో ఎక్కడెక్కడ వుందో ఇప్పుడు చూద్దాం.

## దేవుడొక్కడే సత్పురుషుడు...

లూకా 18 : 18 ఒక అధికారి ఆయనను చూచి **సద్బోధకుడా,** నిత్య జీవమునకు వారసుడనగుటకు నేనేమి చేయవలెనని ఆయన నడిగెను.

19 అందుకు యేసు "నేను **సత్పురుషుడనని** యేల చెప్పుచున్నావు? **దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు.**"

(మార్కు 10: 18లో కూడా ఇదే మాటను ఏసు చెప్పారు.)

**విశ్లేషణ:**

దేవుడిపైన ఏసుకు ఎంత భక్తి, ప్రేమ... అందుకే.. తనను **సత్పురుషుడిగా పిలిచినా.. ఏసు అంగీకరించలేదు.** అంటే దేవుడి గుణాలు ఎంత అద్భుతంగా వుండాలి? **దేవుడి గుణాల విషయంలో ఖురాన్ ఏం చెపుతోందో** అక్కడ చూద్దాం.

## క్రీస్తు అనవద్దు.. అని ఏసు ఆజ్ఞ

ఏసు తనను క్రీస్తు అనవద్దని చెప్పిన మాటను ముత్తయి, లూకా ఇద్దరూ నమోదు చేశారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

లూకా 9:20,21

ఏసు నేను ఎవరని అనుకుంటున్నారని ప్రశ్నిస్తారు. అందుకు బాప్తిస్మం ఇచ్చే యోహాను అని, ఏలియా అని శిష్యులు చెపుతారు.

20 అందుకు ఆయన మీరైతే నేను ఎవరిని అని చెప్పుకొనుచున్నారని వారి నడుగగా పేతురు నీవు దేవుని క్రీస్తువనెను.

21 ఆయన ఇది ఎవనితోను చెప్పవద్దని వారికి ఖండితముగా ఆజ్ఞాపించారు.

**విశ్లేషణ:** పేతురుతో పాటు ఇతర శిష్యులకు కూడా ఏసు కచ్చితంగా ఆ విధంగా చెప్పవద్దు అని ఆజ్ఞాపిస్తారు. ఆజ్ఞ అంటే కచ్చితంగా అనుసరించాలి. అయితే పేతురు తాను రాసిన రెండు పుస్తకాల్లోనూ ఏసు ఆజ్ఞను ఉల్లంగించారు. మరింత వివాదమైన అంశాలను కూడా ఆయన ఏసు తరువాత ప్రచారం చేశారు.

## తనను క్రీస్తు అన్నందుకు...

## పేతురును సాతాన అని సంభోదించిన ఏసు

ముత్తయి 16: 23 లో ఏసు ఒక భావోద్వేగ సందర్భంలో " పేతురు వైపు తిరిగి సాతానా, నా వెనుకకు పొమ్ము. నీవు నాకు అభ్యంతర కారణమైయున్నావు. నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని **దేవుని సంగతులను తలంపక వున్నావని** పేతురుతో చెప్పెను.

విశ్లేషణ : పేతురు గురించి సాతానా అని ఏసు అనటం... అది నమోదు కావటం చాలా కీలకమైన విషయం.

## క్రీస్తుశకం అని రాయవచ్చా?

తనను క్రీస్తు అని అనవద్దు అని ఏసు చెప్పినట్టు లూకాలనే కాదు... ముత్తయి కూడా తన పుస్తకంలో రాశారు. ఆయన ఎక్కడ రాశారంటే..

మత్తయి 16:20
తాను క్రీస్తు అని ఎవరితోనూ చెప్పవద్దని ఆయన తన శిష్యులకు ఖండితంగా ఆజ్ఞాపించెను.
**విశ్లేషణ:** ఆజ్ఞను తప్పకుండా ఆచరించాలి కదా. ఏసు స్వయంగా క్రీస్తు అని చెప్పవద్దు అని చెప్పాక... ఎలా కొత్త నిబంధనలో క్రీస్తు అని రాస్తారు? క్రీస్తుశకం అని ఏ మతం వారైనా... ఎలా సంవత్సరాన్ని పిలుస్తారు. దీన్ని కచ్చితంగా సవరించుకోవాలి. ఏసుశకం అని పలకాలి.
క్రీస్తుకు... ఏసుకు తేడా తెలియకపోవచ్చు...
క్రీస్తు అంటే అభిషిక్తుడు అని అర్థం
అభిషిక్తుడు అంటే... రకరకాల అర్థాలున్నాయి. ఉన్నతమైంది. పవిత్రాత్మ చేత అభిషిక్తుడు కావటం.
ఏసు అంటే మరియ కుమారుడి పేరు...
**అభిషిక్తుడు అని కూడా ఏసు తనను తాను అంగీకరించలేదు అంటే దేవుడిపై ఆయనకు వున్న వినయం అర్థం చేసుకోవచ్చు.**

## క్రీస్తు అని చెప్పే మోసగాళ్లు వస్తారు జాగ్రత్త : ఏసు హెచ్చరిక

ఏసును క్రీస్తు అని చెప్పే మోసగాళ్లు వస్తారని హెచ్చరిక
మత్తయి 24: 4 యేసు వారితో ఇట్లనెనుఎవడును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి.
5 అనేకులు **నా పేరట వచ్చి నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోస పరచెదరు.**
11 అనేకులైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురిని మోసపరచెదరు.
**విశ్లేషణ:** ఏసు స్వయంగా **తాను క్రీస్తును కాను అని చెప్పటమేకాకుండా.. అలా చెప్పే అబద్ధ ప్రవక్తలు ఎవరైనా మోసం చేయటానికి వస్తే మోసపోవద్దు** అని కూడా హెచ్చరించారు. అయినా అలాంటి మోసగాళ్లు, వచ్చి ఏకంగా బైబిల్ లోనే ఏసు ను క్రీస్తు అని రాసేశారు.

## బోధకుడైనా... తండ్రి అయినా.. గురువు అయినా దేవుడే

మత్తయి (23:8-10)
8 మీరైతే బోధకులని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు, మీరందరు సహోదరులు.
9 మరియు **భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరుపెట్టవద్దు.** ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు.
10 మరియు **మీరు గురువులని పిలువబడవద్దు.** క్రీస్తుఒక్కడే మీ గురువు.
11 మీలో అందరికంటె గొప్పవాడు మీకు **పరిచారకుడై యుండవలెను.**

## చర్చిల్లో వుండే పరిచారకులను "ఫాదర్" అని పిలవటం తగునా?

**విశ్లేషణ:**: ఏసు తనను తాను క్రీస్తుగా అంగీకరించలేదు. ఇపుడు గురువుగా, తండ్రిగా, కనీసం బోధకుడిగా కూడా అంగీకరించలేదు. ఎవరినీ తండ్రి అని పిలవవద్దు అని ఏసు చెపితే.. **చర్చిల్లో వుండే పరిచారకులను "ఫాదర్" అని పిలవటం కరెక్టా? ఏసు చెప్పిన మేరకు తండ్రి (ఫాదర్) దేవుడు ఒక్కరే. కాబట్టి చర్చిల్లో కూడా ఫాదర్ అని పిలవటానికి వీలులేదు.**
ఇంకా లోతుగా చెప్పాలంటే బిడ్డ ఈ జన్మలో తండ్రిగా భావించే వ్యక్తిని కూడా తండ్రి అని పిలవకూడదు.
అందరికీ తండ్రి దేవుడని ఏసు చెపితే... ఏసును అద్వితీయ పుత్రుడు (దేవుడికి ఒకే పుత్రుడు. రెండో పుత్రుడు లేడు) అని చెప్పటం తగునా? ఏసు ఒక చోట తాను పరిచారకుడిగా వచ్చాను తప్ప, పరిచర్య చేసుకోవటానికి రాలేదు అని కూడా స్పష్టం చేశారు. అంటే ఏసు తనకు తాను ఒక పరిచారకుడిగా మాత్రమే అంగీకరించారు.

## మనుష్య కుమారుడు

మత్తయి 1: 1-17
ఏసు వంశావళి.. అబ్రహాము నుంచి దావీదు వరకు... దావీదు నుంచి మరియ భర్త యోసేపు వరకు...
**విశ్లేషణ:**
వంశావళి ఇవ్వటం ద్వారా మనుష్యకుమారుడు అని మత్తయి పదే పదే చెప్పారు.

## దేవుని కుమారుడు

రోమీయులకు 1:5 యేసుక్రీస్తు, శరీరమునుబట్టి దావీదు సంతానముగాను, మృతులలోనుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూ పింపబడెను.
మత్తయి 16:16 దేవుడి కుమారుడు అని పేర్కొన్నారు.
**విశ్లేషణ:** మృతుల నుండి లేచినందునే ఏసు దేవుని కుమారుడు. దీనిపై ఖురాన్ ఎలా స్పందిస్తుందో ఖురాన్ లో చూద్దాం.

## దేవుడి సేవకుడు

అపొ. కా 3: 26 దేవుడు తన సేవకుని పుట్టించి, మీలో ప్రతివానిని వాని దుష్టత్వమునుండి మళ్లించుటవలన మిమ్ము నాశీర్వదించుటకు ఆయనను మొదట మీయొద్దకు పంపెనని చెప్పెను. (పౌల్ చెప్పింది)

## ఏసు స్నేహితుడు

యోహాను 15:13 తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు.
15:14 నేను మీ కాజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు.
15:15 దాసుడు తన యజమానుడు చేయుదానిని ఎరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను, ఎందుకనగా నేను నా తండ్రివలన వినిన సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని.

## ఏసు తనను తాను దేవుడు అని చెపుకున్నారా?

ఇప్పటి వరకు మనం ఏసు ఎవరనే వివరాలను చదివాం. ఎక్కడా ఏసు దేవుడు అని లేదు. అయితే ఏసు భయపడినట్టే... తప్పుడు బోధకులు ఏసును ఏసు క్రీస్తును చేసి రాయటం వల్ల గందరగోళం ఏర్పడింది.

అందుకు వారి కారణాలు వారికి వున్నాయి. 2000 సంవత్సరాల క్రితం వున్న ఆచారాలను దూరం చేసేందుకు అలా పడరాని పాట్లు పడ్డారు.

ఏసు ఎవరు అనే అంశం మరింత స్పష్టంగా అర్థం కావటానికి కొన్ని సున్నితమైన అంశాలను ఇప్పుడు చర్చిందాం.

## దేవుడికి పోటీగా తయారైన వాడే సాతాను...

ఇస్లాములోనూ, క్రైస్తవ మతంలోనూ సాతానును నమ్ముతారు. అయితే రెండు మతాల్లో సాతాను గురించి వున్న కథలు భిన్నం. పాత నిబంధన కాలంలో సాతాను గురించి ఇంత తీవ్రమైన ప్రచారం లేదు. మోషే గ్రంథాల్లో అయితే అసలు సాతాను ప్రస్తావనే లేదు.

ఏది ఏమైనా... క్రైస్తవ మతంలో ఇప్పుడు సాతాను అంటే ఎవరు? ప్రచారంలో వున్న విషయం.. బలే ఆసక్తికరంగా వుంటుంది.

లూసిఫర్ అనే దేవదూత... దేవుడి కింద పని చేసేవాడు. భూమిలో ఆయన దేవుడి తరపున భక్తుల మంచి చెడ్డలు చూసేవాడు. అయితే కొంత కాలం, భక్తులకు దేవుడికి మధ్య పని చేసేసరికి వాడికి దేవుడి కంటే గొప్పవాడైపోవాలనే దుర్బుద్ధి పుడుతుంది.

83 దీంతో వాడిని దేవుడు పరలోకం నుంచి తరిమివేస్తాడు. దేవుడి తరపున పని చేసి, మనుషుల పూజలు అందుకున్న నేపథ్యంలో అలాగే మనషులను తనవైపుకు లాక్కోవాలని చూస్తుంటాడు. మొత్తంపైన దేవుడికి పోటీగా పూజలు అందుకోవాలని కోరిక పుట్టిన వాడు సాతాను. పాత నిబంధనలోని యెషయా 14:2,13-14, యెహెజ్కేలు 28:12-15 లలో లూసిఫర్‌కు సంబంధించిన అంశాలున్నాయి. సాతాను హిబ్రులో అర్థం వ్యతిరేకి, శత్రువు.

## దేవుడికి పోటీగా ఏసు తయారు కావచ్చా?

ఏసు తనకు తాను దేవుడు అని చెప్పుకోలేదు. అయినా కొత్త నిబంధనలో ఆయన్ను కొందరు దేవుడిగా... క్రీస్తుగా.. చెప్పారు. బాప్తిస్మం ఎవరిపేరుతో తీసుకోవాలనేది కూడా పెద్ద గొడవ. ఈ నేపథ్యంలో దేవుడికి పోటీగా ఏసు వున్నారా? లేరా? దేవుడికి పోటీగా తయారైన లూసిఫర్‌ను బైబిల్‌లో ఏమన్నారు? అదే పని ఇంక ఎవరైనా చేయవచ్చా? అలా పోటీగా తయారైతే బైబిల్‌లో వారిని ఏమనాలన్నారు? అలా దేవుడికి పోటీగా ప్రచారం చేసిన వారిని ఏమనాలి?

## ఏసు కుమారుడా? అద్వితీయ కుమారుడా?

ఏసు దేవుడు కుమారుడు అని బైబిల్‌ల్లో చాలా సార్లు పేర్కొన్నారు. అద్వితీయ కుమారుడు అని కూడా పేర్కొన్నారు. అద్వితీయ కుమారుడు అంటే దేవుడికి మరో కుమారుడు లేడు... ఏసు ఒక్కడే అని అర్థం. మళ్లీ... ఏసు... దేవుడూ ఒక్కరే అన్నారు. అద్వితీయ కుమారుడు అనే మాట వైషమ్యాలకు కారణమైంది. మొట్ట మొదటి మనిషి ఆదాం ఏమవుతారు? పాత నిబంధనలోని ప్రవక్తలు ఎందుకు దేవుడి కుమారులు కారు? ఇలాంటి సున్నితమైన అంశాలకు చాలా మంది మనోభావాలు ఆ రోజుల్లో దీని వల్ల దెబ్బతింది.

## 10 ఆజ్ఞలను బట్టి ఏసు దేవుడా?

బైబిల్ ల్లో మోషేకి యెహోవా ఇచ్చిన ఆజ్ఞలను క్రైస్తవులు, ముస్లీములూ కూడా చాలా విలువ ఇస్తారు. ఆ ఆజ్ఞల్లో యెహోవా ఇచ్చిన మొదటి ఆజ్ఞ... "నేను తప్ప మరో దేవుడు నీకు వుండకూడదు" అని... అలాంటపుడు.. మరో కొత్త దేవుడు ఎలా పుట్టుకొస్తారు. కొందరు మరియాను కూడా పూజిస్తారు. ఎలా?

ఆ ఆజ్ఞలు చెల్లనపుడు... బైబిల్ నుంచి పాత నిబంధనను తీసివేయవచ్చు కదా?

యెహోవాను మరచి ఇతర దేవుళ్లను పూజిస్తే నశించిపోతావు - ద్వితీయోపదేశ కాండం 8: 19

## ఏసు ఎవరిని ప్రార్థించారు? ఏసు దేవుడైతే అలా ప్రార్థనలు చేసేవారా?

కొత్త నిబంధనలో ఏసు తన ఆధ్యాత్మిక జీవితం ఎలా గడిపారో వివరాలున్నాయి. 2000 సంవత్సరాల క్రితం వున్న ఆచారాల మేరకు శనివారం రోజు మాత్రమే.. అంటే సబ్బాత్ రోజు మాత్రమే దేవుడికి ప్రార్థన చేయాలి. అయితే ఏసు రోజూ దేవుడికి ప్రార్థన చేసేవారు. తన బాల్యంలో ఒకే ఒకసారి తల్లిదండ్రులతో వచ్చి బలులు ఇచ్చే మందస పూజలు చేశారు. ఆ తరువాత బలుల పూజలు చేసినట్టు ఎక్కడా కొత్త నిబంధనలో లేదు. పెద్దయ్యాక... ఆయన నిత్యం కొండపైకి వెళ్లి.. (మోషే లాగే) ప్రార్థనలు చేసేవారు. రాత్రి వేళల్లో ప్రార్థనలు చేసేవారు. ఒక్కోసారి 40రోజులు ప్రార్థన చేసేవారు. వారానికి ఒకసారి ప్రార్థన అనే నిబంధనను ఏసు పాటించలేదు. నిత్యం ప్రార్థించారు. ఆయన ఎవరిని ప్రార్థించారు? ఆయనే దేవుడైతే... ఆయన ఇంకొకరిని ప్రార్థించాల్సిన అవసరం ఏముంటుంది?

ఏసు ఎవరు? అనే అంశంపై ఇప్పటి వరకు మనం చర్చించుకున్నాం. ఏసు తనకు తాను తాను ఎవరని చెప్పారనే అంశంతో ఈ అధ్యాయాన్ని మొదలు పెట్టి పలు అంశాలను చర్చించుకున్నాం. ఇప్పుడు.. "నిత్య జీవం" అనే అంశాన్ని గురించి బైబిల్ ఏం చెపుతోందో తెలుసుకుందాం.

## భారతీయ తాత్వికమతంలో అందరికీ నిత్య జీవం ...ఆత్మ నాశనం లేనిది..

# క్రైస్తవంలో... ఆత్మకు నిత్యజీవం కావాలంటే..

నిత్యజీవం.. అంటే భూమిపై చనిపోయిన తరువాత కూడా ఆత్మ వుండటం.. ఆత్మకు నాశనం లేకుండా వుండే స్థితి. భారతీయ తాత్విక చింతనను నేర్పే ఉపనిషత్తులు... భగవద్గీత ప్రకారం ఆత్మ నాశనం లేనిది.

నాస్తికులైనా... ఆస్తికులైనా... ఏ మతం... ఏ కులం.. పాపం... పుణ్యం... తో సంబంధం లేదు. స్త్రీ... పురుషుడు... నపుంశకుడు... ఇలా లింగబేధం లేదు... ఆత్మనిత్యం... ఆత్మను ప్రకృతి నాశనం చేయలేందు.

ఏ ఆత్మ ఎప్పుడు సృష్టించబడింది? ఎన్ని వేల సంవత్సరాలైంది? ఇంకా ఎన్ని వేల సంవత్సరాలు నిత్యజీవంలో వుంటుంది? ఇలాంటి అంశాలు.. దైవం చేతిలో మాత్రమే వుంటాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే... అందరికీ నిత్యజీవం.. నాశనం లేని ఆత్మ వుంటాయి.

ఇలాంటి నిత్య జీవం గురించి... ఏసు శిష్యులకు ఏమి అర్థమైంది... వారు ఏం ప్రచారం చేశారో ఇప్పుడు తెలుసుకుందాం.

### కొత్త నిబంధనలో

### ఏసును నిమ్మినవాడికే నిత్యజీవం: యోహాను

(యోహాను 3: 16) దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన జనైతిక కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

### ఏసు బోధపైనా...? ఏసు అనే వ్యక్తిపైనా?

**విశ్లేషణ** : ఏసుపై నమ్మకం వున్నవాడికి... మాత్రమే నిత్యజీవం అంటున్నారు. ఏసు బోధపైనా...? ఏసు అనే వ్యక్తిపైనా? ఏసు అనే వ్యక్తిని నమ్మని వారి ఆత్మలు ఏమైపోతాయి? (ఏసు ఎవరో ఇది వరకు అధ్యాయంలో చర్చించాం)

### మహిళలకు నిత్యజీవం లేదా?

పైన వచనంలో పురుషుడి ప్రస్తావన మాత్రమే వుంది. ఈ మాటనే అందరికీ వర్తింపజేసుకోవచ్చా? పురుషుడికి మాత్రమే నిత్యజీవమా? వివరణ లేదు. అంటే మహిళలు ఏసును నమ్మినా ఉపయోగం లేదా? నమ్మాల్సిన పని లేదా?

### దేవుడిని నమ్మిన అందరికీ నిత్యజీవం

యోహాను 5: 24 నా మాట విని నన్ను పంపిన వాని యందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చ యముగా చెప్పుచున్నాను.

### బోధను అనుసరించిన వారికి నిత్య జీవం

యోహాను 8: 51 ఒకడు నా **"మాట"** గైకొనిన యెడలవాడెన్నడును మరణము పొందడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని ఉత్తరమిచ్చెను.

### సత్ క్రియలు చేసిన వారికి నిత్యజీవం

రోమీయులకు 2: 7 సత్ క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి "నిత్యజీవము" నిచ్చును.

### వాక్యాన్ని తోసి పుచ్చిన వారు నిత్యజీవానికి అపాత్రులు

అపొ 13: 46 6 "అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి - దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట అవశ్యకమే. అయినను మీరు దానిని త్రోసివేసి మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచు కొనుచున్నారు, గనుక ఇదిగో మేము అన్యజనులయొద్దకు వెళ్లు చున్నాము."



### ఏసుకు దేవుడు చేసిన బోధే నిత్య జీవ ఆహారం రొట్టె - ద్రాక్షరసం తాగటం కాదు

ఏసు మతంలోని క్రైస్తవులు ఏసు శరీరంగా ప్రత్యేకమైన రొట్టెను, రక్తంగా ఆధ్యాత్మికంగా విక్రయించే ద్రాక్షరసాన్ని పుచ్చుకోవటం అనే సాంప్రదాయాన్ని పాటిస్తుంటారు. ఇది కరెక్టా? దీనికి సమాధానం యోహాను పుస్తకంలోని లేఖనాల్లో కన్పిస్తుంది.

26 యేసు "మీరు సూచనలను చూచుటవలన కాదు గాని రొట్టెలు భుజించి తృప్తి పొందుటవలననే నన్ను వెదకుచున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."

**విశ్లేషణ:** ఏసు ఏది ఊహించారో అదే జరిగిపోయింది. రొట్టే కాదు... అని ఆయన చాలా స్పష్టంగా మొదటే చెప్పేశారు.

27 క్షయమైన ఆహారముకొరకు కష్టపడకుడి గాని నిత్యజీవము కలుగ జేయు అక్షయమైన ఆహారము కొరకే కష్టపడుడి. మనుష్య కుమారుడు దానిని మీకిచ్చును, ఇందుకై తండ్రియైన దేవుడు ఆయనకు ముద్రవేసియున్నాడని చెప్పెను.

**విశ్లేషణ:** ఏసు ద్వారా దేవుడు ఇచ్చిన ఆహారం ఉపమానంగా చెప్పిన బోధలు, సాధారణంగా చెప్పిన బోధలే.

28 వారు మేము దేవుని క్రియలు జరిగించుటకు ఏమి చేయ వలెనని ఆయనను అడుగగా

29 యేసు ఆయన పంపిన వానియందు మీరు విశ్వాసముంచుటయే దేవుని క్రియయని వారితో చెప్పెను.

**విశ్లేషణ:** బోధను నమ్మటం. అది తండ్రి ఇచ్చిన బోధ అని నమ్మటం.

యోహాను 6:30 వారు అట్లయితే మేము చూచి నిన్ను విశ్వసించుటకు నీవు ఏ సూచక క్రియ చేయుచున్నావు? ఏమి

జరిగించుచున్నావు?
6:31 భుజించుటకు పరలోకమునుండి ఆయన ఆహారము వారికి అను గ్రహించెను అని వ్రాయబడినట్టు మన పితరులు అరణ్యములో మన్నాను భుజించిరని ఆయనతో చెప్పిరి.
6:32 కాబట్టి యేసు "పరలోకము నుండి వచ్చు ఆహారము మోషే మీకియ్యలేదు, నా తండ్రియే పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము మీకను గ్రహించుచున్నాడు. "
**విశ్లేషణ:** పరలోకం నుంచి ఏమి వచ్చింది... వాక్యం... యోహాను తన పుస్తకం ప్రారంభంలోనే ఈ విషయం రాశారు.
"మన్నా ఆహారం" అంటే పాత నిబంధనలో మోషేతో పాటు... వలస వెళ్లేపుడు... వారి ఆకలి తీర్చటానికి ఆకాశం నుంచి పడిన ఆహారం. అలాంటి సూచక క్రియ చేయమని ఏసును వారు అడుగుతారు.
అందుకు ఏసు... "నా తండ్రియే పరలోకము నుండి వచ్చు నిజమైన ఆహారము మీకను గ్రహించుచున్నాడు." అని తాను అందిస్తున్న బోధ విలువను తెలియజేశారు.
**ఏసు బోధను కాకుండా.. ఇక్కడ తయారు చేసుకున్న రొట్టె.. ద్రాక్షరసంలను పరలోక ఆహారంగా పుచ్చుకోవటం... కరెక్టా?** ఏసు మతం వారే ఆలోచించుకోవాలి.
6: 33 పరలోకమునుండి దిగి వచ్చి, లోకమునకు జీవము నిచ్చునది దేవుడనుగ్రహించు ఆహారమై యున్నదని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో చెప్పెను.
**విశ్లేషణ: దేవుడి అనుగ్రహంతో పరలోకం నుంచి దిగి వచ్చిన ఆహారం ఏది? ద్రాక్షరసం.. రొట్టేనా? "ఆది నుంచి వున్న వాక్యానికి ప్రతిరూపమైన ఏసు బోధనా?"** అనే సందిగ్దానికి ఏసు నుంచే సరైన స్పష్టత ఈ వాక్యంలో వుంది.
6:34 కావున వారు ప్రభువా, యీ ఆహారము ఎల్లప్పుడును మాకు అనుగ్రహించు మనిరి.
6:35 అందుకు యేసు వారితో ఇట్లనెను జీవాహారము నేనే. నాయొద్దకు వచ్చువాడు ఏమాత్రమును ఆకలిగొనడు,
6:36 నాయందు విశ్వాసముంచు వాడు ఎప్పుడును దప్పిగొనడు.
**విశ్లేషణ:** ఆయన జీవించి వున్నపుడు ఆయన వద్దకు వెళ్లిన వారికి దేవుని వాక్యం వినిపించేవారు. మనిషి జీవితం... మరణంతో ఆగిపోదు... ఆత్మ నిత్యజీవం... దానికి అంతులేదు... దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలా జీవించాలో నేర్పించి... తన వద్దకు వచ్చిన వారి ఆధ్యాత్మిక ఆకలి.. దప్పిక తీర్చి... అవి తన వద్దకు వచ్చిన వారికి వుండదని ఏసు స్పష్టం చేస్తున్నారు.
విశ్వగురువు ఆదేశంతో అందించబోయే "ఏసు బోధ"లో ఈ విషయాలు మరింత లోతుగా తెలుసుకుందాం. ఇదిలా వుంటే... పాత నిబంధనలో ఆత్మతత్వ గురించి లేక పోవటంతో... దాన్ని ఏసు శిష్యులని చెప్పుకున్న వారు... ఎలా రాజకీయం చేశారో " తీర్పు రోజు వెనుక రాజకీయం" అధ్యాయంలో చూద్దాం.

## జాతుల మధ్య పోరు కాదు...

# సిద్ధాంతాల మధ్య పోరు...

మనం ఈ గ్రంథంలో భారతీయ వైదికమతం.. తాత్వికమతం మధ్య జరిగిన సిద్ధాంతపరమైన పోరును చూశాం. ఇరు వర్గాలు ఇందులో భాగంగా ఏమి చేశాయో తెలుసుకున్నాం.

రెండు సిద్ధాంతాల మధ్య పోరు... భారతదేశంలో ప్రారంభమైంది. బుద్ధుడికి ముందు నుంచే వున్నా... ఆ పోరు... చిన్న చిన్నగా పశ్చిమదేశాల్లోకీ పాకింది. ఏసు రాకతో... ఆ పోరు చాలా తీవ్రస్థాయికి చేరుకుంది.

భారతీయ ఆధ్యాత్మికత అర్థం కానంత వరకు బైబిల్‌ను అర్థం చేసుకోవటం కష్టం.

ఇప్పటికి కూడా ఈ పోరును జాతుల మధ్య, గోత్రాల మధ్య పోరుగా భావిస్తున్నారు తప్ప... అది భారతదేశంలో మొదలైన సైద్ధాంతిక పోరు అని గ్రహించలేకున్నారు. దాని వల్లే అశాంతి నెలకొంది. ప్రపంచ శాంతి నెలకొనాలంటే... ఏం జరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవాలి.

భారతదేశంలో ఎలా యజ్ఞాలను, వాటి ఆచారాలను పాటించటం ద్వారా మాత్రమే దేవుడి అనుగ్రహం పొందాలనే సిద్ధాంతానికి, గుణాలను పెపొందించుకోవాలి... ఆత్మతత్వం గ్రహించాలనే తాత్విక చింతనకు మధ్య సైద్ధాంతిక పోరు జరిగిందో... అలాగే... పాత నిబంధన(ధర్మశాస్త్రం)లోని యజ్ఞాలకు... కొత్త నిబంధనలో ఏసు బోధకు మధ్య సైద్ధాంతిక పోరు జరిగింది. ఈ పోరు ఎంత తీవ్రంగా జరిగిదంటే..

### పాత నిబంధన చనిపోయిందా?

అయితే కొత్త నిబంధన (ఇంజిల్)లో..

ఎ) ధర్మశాస్త్రాన్ని కొత్త నిబంధన అవమానించిందా?

(పాత నిబంధన (ధర్మశాస్త్రం - తౌరత్) ముగిసింది అనటానికి చనిపోయింది అనే పదం ఉపయోగించటం.)

బి) ధర్మశాస్త్రం చచ్చిపోతే... దశమభాగం తీసకోవచ్చా?

సి) ధర్మశాస్త్రంలో దేవుడు యెహెూవా.. దేవుడా? దేవదూతా?

**డి) మోషే చేత క్రియలు చేయించిది... "క్రీస్తట"**

ఆదాంను, దావీదుల గురించి భిన్నమైన చర్చ చేయటం

డి) యెహెూవా దేవుడా? దేవదూతనా? ప్రశ్నించటం

ఇ) ఎలాంటి వారు ధర్మశాస్త్రాన్ని ఆచరిస్తారని చెప్పటం

ఎఫ్) పాత నిబంధనలోని పస్కా పండుగ మొదలు అన్ని ఆచారాలను ప్రశ్నించటం..

జి) ఏసును.. మోషే శిష్యులు మెస్సయ్యగా అంగీకరించక పోవటం...

ఇలా ధర్మశాస్త్రానికి... ఏసు బోధలకు మధ్య... ఏది దేవుడి వద్దకు చేరేందుకు సరైన దారి అనే అంశంలో వాద వివాదాలు నడిచాయి. అయితే చివరకు రెండింటి మధ్య కాస్త రాజీ ధోరణి కూడా కన్పిస్తుంది. ఈ మొత్తం వివరాలను ఈ అధ్యాయంతో తెలుసుకుంటాం.

మళ్లీ చెప్పేదేమంటే... ఇవ్వనీ తెలియజేసేది.. అప్పట్లో జాతుల మధ్య పోరు కాదు... సిద్ధాంతాల మధ్య పోరు అని... అయితే ఆచరణలో ఏసు శిష్యులు ఈ సిద్ధాంతాల మధ్య పోరును అర్థం చేసుకోలేక ఎలా తప్పుదారి పట్టిపోయారో "వేద బలికి ఏసు బలి" అనే అధ్యాయంలో తెలుసుకుందాం.

ఈ అధ్యాయంలో ధర్మశాస్త్రానికి, ఇంజిల్ కు మధ్య సైద్ధాంతిక పోరు ఎలా జరిగిందో ఒక్కో అంశం చూద్దాం.

### ధర్మశాస్త్రాన్ని కొత్త నిబంధన కొట్టివేయ రాలేదా?

(ముత్తయి 5:17) ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకే గాని కొట్టి వేయుటకు నేను రాలేదు.

**విశ్లేషణ:**

ధర్మశాస్త్రం అంటే పాత నిబంధన... మోషే మొదలు ఎంతో మంది ప్రవకర్తలు తమ తమ ఆధ్యాత్మిక అనుభవాలను అందులో పొందుపరిచారు. పాత నిబంధనలో మోషే రాసిన అయిదు గ్రంథాల్లో ఏమి వుందో రెండో అధ్యాయంలో ఇచ్చాం. మిగిలిన ప్రవకర్తల్లో ఎక్కువ మంది దాన్నే కొనసాగించారు. కొత్త నిబందనలో **"ధర్మశాస్త్రాన్ని గానీ, ప్రవక్తలను గానీ కొట్టి వేయుటకు రాలేదు అని వుంది.**

**అయితే కొత్త నిబంధనలో.. పాత నిబంధనపైన... అందులోని ప్రవక్తలపైన గౌరవం చూపిన దాఖలాలు చాలా తక్కువ. పై మాటలు ప్రక్షిప్తలానిపిస్తాయి"** ఒక్కో అంశం చూస్తే ఆ విషయం స్పష్టమవుతుంది. ఇక... ఖురాన్ లో కూడా ప్రవక్త సరిగ్గా ఇదే మాట చెపుతారు. ఖురాన్ ధర్మశాస్త్రాన్ని, పాత నిబంధన ప్రవక్తలను గౌరవించిందా? లేదా? ఖురాన్ గురించి ఈ గ్రంథంలో వున్న పుస్తకంలో తెలుసుకుందాం.

### ఐ గుప్త నుంచే ఏసు యాత్ర కూడా ప్రారంభం...!

ఏసు యూదయ దేశంలోని బేత్లెహేములో పుట్టిన తరువాత తూర్పు దేశపు జ్ఞానులు ఐ గుప్తరాజు హేరోదును కలిసి, ఏసు జననం గురించి... ఆయన భవిష్యత్తు రాజు కాబోతున్నాడని చెపుతారు.

మరియ భర్త యోసేపు... ఏసును, మరియను తీసుకుని ఐ గుప్త దేశానికి వెళ్లిపోతారు. హేరోదు మరణం తరువాత ఇశ్రాయేలు దేశానికి వెళ్లాలని భావించినా... యూదయదేశాన్ని హేరోదు కుమారుడు అర్కెలాయు పరిపాలిస్తున్నాడని తెలుసుకుంటారు. అక్కడకు వెళ్లటానికి భయపడి... గలిలయ ప్రాంతంలోని నజరేతను ఊరికి చేరుకుని అక్కడ కాపురం వుంటారు. (ముత్తయి 2: 1,13,15,20,22,23)

**విశ్లేషణ:** ముత్తయి తన మొదటి అధ్యాయంలోనే ఆధ్యాత్మిక ఆటను మొదలు పెట్టేశారు. అనేక సమస్యలకు సమాధానం

చెప్పాలని యత్నించారు. ఇందులో....
ఎ) మోషే జననంలో కూడా ఇలాగే చిన్న కుదుపు వుంటుంది. అదేమంటే... తమ వద్ద పని చేస్తున్న ఇశ్రాయేలు సంతతి పెరగకూడదని... ఐగుప్తురాజు ఫరో... హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పారవేయుడి, ప్రతి కుమార్తెను బ్రదుకనియ్యుడి అని తన జనులందరికి ఆజ్ఞాపించెను.(నిర్గమకాండము 1: 22)
(నిర్గమకాండము 2: 1-10) లేవి వంశస్థుల జంట వివాహము చేసికుని బిడ్డను కని మూడునెలలు దాస్తారు. ఆ తరువాత సాధ్యం కాదు. తరువాత ఆమె వాని దాచలేక వాని కొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టియేటి యొడ్డున జమ్ములో దానిని ఉంచగా, ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చెను. ఆమె నాచులోని ఆ పెట్టెను చూచి, మోషే అని పేరు పెట్టి.. పెంచుకునెను. అంటే మోషే జననం ఒక చోట. ఆయన పెరిగింది ఐగుప్తరాజు కుమార్తె వద్ద.
బి) మత్తయి రాసిన ప్రకారం **బాలుడుగా వున్న ఏసు బేత్లెహేములో పుట్టి.... ఐ గుప్తదేశం వెళ్లి... అక్కడ నుంచి తన యాత్రను ప్రారంభించి...** గలిలయకు వచ్చారు. **ఐ గుప్త దేశం అంటే మోషే బానిసలను విముక్తి కోసం పోరాడిన దేశం.. అక్కడకు ఏసు వెళ్లి... అక్కడ నుంచి గలిలయకు వచ్చినట్టు రాశారు.**
సి) ఇలా రాయటం వల్ల రెండింటికి సమాధానం చెప్పారు. **ఏసు కూడా మోషేలాగా ఐ గుప్తదేశం నుంచి వలస వచ్చారు.** (ఇదే పుస్తకంలోని పాత నిబంధనలో 40 సంవత్సరాల వలస గురించి వుంది. చూడగలరు)
87
డి) ఏసు జననం బేత్లెహేము... పెరిగింది... గలిలయ... అంటే సొంత ఊరు బేత్లెహేము అని చెప్పటం. గలిలయ కాదు.. ఇలా ఎందుకు చెప్పారనేందుకు... సమాధానం యోహాను సువార్తలో కన్పిస్తుంది. ఇ) "గలిలయ లో ప్రవక్తలు పుట్టరు" అనే ప్రచారం ఆ రోజుల్లో వున్నట్టు యోహాను తన సువార్తలో జనం చెప్పుకున్నట్టు రాశారు.(అపొ 28/22) దానికి సమాధానం కూడా మత్తయి రాశారు.

## ధర్మశాస్త్రం... దైవగ్రంథం కాదా?

ధర్మశాస్త్రం మధ్యవర్తుల చేత దేవదూతల ద్వారా ఇవ్వబడింది (గలతి 3:19)
**విశ్లేషణ:** ఈ మాట చాలా కీలకం. ధర్మశాస్త్రాన్ని దేవదూతలు ఇచ్చారు తప్ప... దేవుడు ఇవ్వలేదు అంటే కొత్త నిబంధనలోని ఏసు శిష్యుల దృష్టిలో అది దైవ గ్రంథమా? దైవ గ్రంథం కానపుడు... అందులోని సంప్రదాయాలను, బలి సిద్ధాంతాలను ఎలా అమలు చేస్తారు?

## ధర్మశాస్త్రం దైవ గ్రంథం కానపుడు
## కొత్త నిబంధన కూడా దైవ గ్రంథం కాదు..

మెస్సయ్య వస్తాడని మోషే మొదలు పలువురు ప్రవక్తలు పేర్కొన్న విషయాన్ని కొత్త నిబంధనలు వాడుకున్నారు. ఏసునే మెస్సయ్యగా ఎస్టాబ్లిష్ చేయటానికి చూస్తారు. ధర్మశాస్త్రంపై ఆధారపడిన కొత్త నిబంధన... ధర్మశాస్త్రాన్ని దైవ గ్రంథంగా అంగీకరించక పోతే... కొత్త నిబంధన ఎలా దైవ గ్రంథం అవుతుంది?

## 10ఆజ్ఞలను...ధర్మశాస్త్రాన్ని తీవ్రంగా విమర్శించటం...

2 కొరింథీయులకు
3 : 3 **రాతిపలక మీద గాని సిరాతో గాని వ్రాయబడక,** మెత్తని హృదయములు అను పలకలమీద జీవముగల దేవుని ఆత్మతో, మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు తేటపరచబడుచున్నారు. (పౌల్)
**విశ్లేషణ:** మోషే 10 ఆజ్ఞలకంటే ఏసు బోధ గొప్పదనే రీతిలో పౌల్ ప్రచారం.
3 : 7 **మరణ కారణమగు పరిచర్య, రాళ్లమీద చెక్కబడిన అక్షరములకు** సంబంధించినదైనను, మహిమతో కూడినదాయెను. అందుకే మోషే ముఖముమీద ప్రకాశించుచుండిన ఆ మహిమ తగ్గి పొవునదైనను, ఇశ్రాయేలీయులు అతని ముఖము తేరిచూడలేక పోయిరి. (పౌల్)
3 : 8 ఇట్లుండగా **ఆత్మసంబంధ మైన పరిచర్య యెంత మహిమగలదై** యుండును? (పౌల్)
9 **శిక్షా విధికి కారణమైన పరిచర్యయే** మహిమ కలిగినదైతే **నీతికి కారణమైన పరిచర్య** యెంతో అధికమైన మహిమ కల దగును. (పౌల్)
10 **అత్యధికమైన మహిమ దీనికుండుటవలన, ఇంతకు మునుపు మహిమ కలదిగా చేయబడినది యీ విషయములో మహిమలేనిదాయెను.** (పౌల్)
**విశ్లేషణ:** అత్యధిక మహిమ ఏసు బోధకు వుంది... అందువల్ల మోషే బోధ మహిమలేనిదైపోయింది.
11 **తగ్గిపోవునది** మహిమగలదై యుండినయెడల, **నిలుచునది** మరి యెక్కువ మహిమగలదై యుండును గదా. (పౌల్)
**విశ్లేషణ:** తగ్గిపోవునది ధర్మశాస్త్రంలోని ఆచారాలు, నిలుచునది ఆత్మబోధ
12 **తగ్గిపోవుచున్న మహిమయొక్క అంతమును ఇశ్రాయేలీయులు తేరిచూడకుండునట్లు మోషే తన ముఖము మీద ముసుకు వేసికొనెను.**
13 **మేమట్లు చేయక, యిట్టి నిరీక్షణ గలవారమై బహు ధైర్యముగా మాటలాడు చున్నాము.** (పౌల్)
14 మరియు వారి మనస్సులు కఠినములాయెను గనుక నేటివరకును పాతనిబంధన చదువబడునప్పుడు, అది **క్రీస్తునందు కొట్టివేయబడెనని** వారికి తేటపరచబడక, ఆ **ముసుకే నిలిచియున్నది.** (పౌల్)
15 నేటి వరకును మోషే గ్రంథము వారు చదువునప్పుడెల్ల ముసుకు వారి హ ృదయముల మీదనున్నది గాని (పౌల్)
16 వారి హ ృదయము ప్రభువువైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు ముసుకు తీసివేయబడును. (పౌల్)

## ధర్మశాస్త్రాన్ని అవమానించిన కోణంలో
## ఏసు బలి సిద్ధాంతాన్ని చూడాల్సి వుంటుంది....

**విశ్లేషణ:** ధర్మశాస్త్రాన్ని, మోషే పది ఆజ్ఞలను, మోషేని ఇంత

తీవ్రంగా అవమానించిన విషయం గుర్తు పెట్టుకోవాలి. రాబోయే అధ్యాయం... "ఏసు బలి" వద్ద ధర్మశాస్త్రాన్ని అవమానించిన కోణంలో నుంచి కూడా ఏసు బలి సిద్ధాంతాన్ని చూడాల్సి వుంటుంది.

## ధర్మ శాస్త్రం బాలశిక్షకుడు

గలతీ 4: 24.క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. (పౌల్)

25 అయితే విశ్వాసము వెల్లడియాయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము.(పౌల్)

## ధర్మశాస్త్రం బైబిల్ లో ఎందుకు వున్నట్టు?

విశ్లేషణ : ధర్మశాస్త్రం కింద వుండమూ అని ప్రకటించిన తరువాత... ఇక ధర్మశాస్త్రాన్ని ఇప్పటికీ బైబిల్లో ఎందుకు పెట్టుకున్నట్టు?

## ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును

రోమీయులకు 4: 15 ఏలయనగా ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును. ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమమును లేక పోవును. (పౌల్)

88

## ధర్మశాస్త్రాన్ని చూసి సిగ్గుపడుచున్నారా?

రోమీయులకు6: 21 అప్పటి "క్రియలవలన" మీకేమి ఫలము కలిగెను? వాటినిగురించి మీరిప్పుడు **సిగ్గుపడుచున్నారు** కారా? **వాటి అంతము మరణమే.** (పౌల్)

## ధర్మశాస్త్రం చీకటా?

ఎఫెసీయులకు

5:8 మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగైయున్నారు. (పౌల్)

## ధర్మశాస్త్రం పాపమా?

2. పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే

............

1 కొరింథీయులకు

15: 56 మరణపు ముల్లు పాపము. పాపమునకున్న బలము ధర్మశాస్త్రమే. (పౌల్)

## ధర్మశాస్త్రం మొదటి భర్త... ఏసుబోధ రెండో భర్త... మొదటి భర్త చనిపోతే...

## రెండో భర్తను పొందటం వ్యభిచారం కాదు...

రోమీయులకు7:1 సహోదరులారా, మనుష్యుడు బ్రదికినంతకాలమే ధర్మశాస్త్రమతనిమీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా? ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాటలాడు చున్నాను. (పౌల్)

2 భర్తగల స్త్రీ, భర్త బ్రదికియున్నంతవరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మశాస్త్రమునుండి ఆమె విడుదల పొందును. (పౌల్)

3 కాబట్టి భర్త బ్రదికియుండగా ఆమె వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణియన బడును గాని, భర్తచనిపోయినయెడల ఆమె ధర్మశాస్త్రము నుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుని వివా హము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును. (పౌల్)

4 కావున నా సహోదరులారా, మనము దేవునికొరకు ఫలమును ఫలించునట్లు మ ృతులలోనుండి లేపబడిన క్రీస్తు అనువేరొకని చేరుటకై మీరును ఆయన శరీరముద్వారా **ధర్మ శాస్త్రము విషయమై మృతులైతిరి.** (పౌల్)

## చచ్చిన ధర్మశాస్త్రం మొగుడి నుంచి ఎప్పటికీ దశమభాగం తీసుకోవచ్చా?

**విశ్లేషణ:**

జనానికి బోధ చేయటానికి ఏసు చెప్పిన ఉపమానాలకు... పౌలు చెప్పిన ఉపమానాలకు ఎంత తేడా? ధర్మశాస్త్రం అనుసరిస్తున్న వారిని... తమవైపుకు తిప్పుకోవటానికి ఏసు శిష్యులు ఇష్టానుసారం బోధ చేసి... గందరగోళం చేసేశారు. పైన పేర్కొన్న అంశాలను ఇప్పుడు విశ్లేషిద్దాం.

ఎ) చాలా మందికి తెలియని విషయం క్రైస్తవ మతం ఓ కుటీర పరిశ్రమలాంటిది. **కేవలం దశమభాగం కోసమే కొందరు ప్రార్థనమందిరాలు పెట్టేవారున్నారు.**

బి) వారం మొత్తం ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటే... ఆదివారం మాత్రం షాపు ఓపెన్ చేసి... **వీలైనంత త్వరగా ప్రార్థన పూర్తిచేస్తామని ప్రచారం చేసుకుని... దశమభాగం వసూలు చేసుకుంటున్నారు. ఏసు వారానికి ఒకసారి ప్రార్థనను అంగీకరించారా?** తమ స్వార్థమే ప్రధానం.

సి) దశమభాగం అంటే ఏమిటో అర్థం కాకపోతే... ఇదే గ్రంథంలో పాత నిబంధన గురించి వున్న అధ్యాయంలో చదవండి. బలులు ఇచ్చినపుడు ఆ జంతువులో పదిశాతం భాగం.. యాజకుడికి ఇవ్వాలి.

డి) బలవంతంగా మతం మార్చిడి చేసి... **మతం మారిన తరువాత నెలలో వారికి వచ్చే ఆదాయంలో తమకు 10శాతం కట్టాలని లేదంటే పాపం చుట్టుకుంటుందని, ఏసు తీర్పురోజు కాపాడడని భయపెట్టి... సామాన్యుల నుంచి పెద్ద పెద్ద వారి వరకు కొంతమంది దశమభాగం వసూలు చేసుకుంటున్నారు.**

ఇ) తీర్పు రోజు పేరుతో జరుగుతున్న ఈ వసూళ్ల నేపథ్యంలో... **"తీర్పు రోజు ఎంత నిజం?"** అధ్యాయంలో దాని వెనక వున్న ఆధ్యాత్మిక రాజకీయాన్ని ఇచ్చాం చూడగలరు.

ఎఫ్) ఒకరు ఒక చర్చిని పెడితే... ఆయన దాన్ని తమ వారసులకు అప్పగిస్తున్నారు. చర్చి పెట్టడం వంశపారం పర్య దశమభాగ వ్యాపారం అయిపోతోంది.

## ధర్మశాస్త్రానికి "డెత్ సర్టిఫికెట్" ఇచ్చిన పౌల్

జి) ధర్మశాస్త్రం చచ్చిపోయింది... అని పౌల్ డెత్ సర్టిఫికెట్ ఇచ్చేసిన తరువాత... కొత్త మొగుడు వచ్చాడు. అయితే చచ్చిన పాత మొగుడి (ధర్మశాస్త్రం) నుంచి మాత్రం దశమభాగం కావాలా? ఏసు అందరి పాపాలకు బలి అయ్యాడని చెపుతున్నారు. పాపానికి బలి ఇవ్వాలనే సిద్ధాంతం ధర్మశాస్త్రంలో నుంచే కదా చెపుతున్నారు. **ఇంతకూ ఏసుబలి సిద్ధాంతం ఎంత వరకు సరైనదో... "వేద బలికి...ఏసుబలి"** అనే అధ్యాయంలో వివరంగా చర్చించాం చూడగలరు.

## ధర్మ శాస్త్రం పైన ఎందుకు అంతా కోపం...

ఇంతకూ ధర్మశాస్త్రం (పాత నిబంధన) పైన ఎందుకు అంతకోపం... అంతగా దిగజార్చి ఎందుకు బోధించారు? ఇందుకు కూడా సమాధానం కొత్త నిబంధనలో క్లుప్తంగా కన్పిస్తుంది.

(మత్తయి 15:3-6)

15:3 అందుకాయనమీరును మీపారం **పర్యాచారము నిమిత్తమై** దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్ర మించుచున్నారు?

4 తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను.

5 మీరైతే ఒకడు తన తండ్రినైనను తల్లినైనను చూచి నావలన నీకేది ప్రయోజనమగునో అది దేవార్పితమని చెప్పిన యెడల అతడు తన తండ్రినైనను తల్లినైనను ఘనపరచనక్కరలేదని చెప్పుచున్నారు.

6 మీరు **మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు.**

**విశ్లేషణ:** మోషే అందించిన 10 ఆజ్ఞల్లో తల్లిదండ్రులను గౌరవించుకోవటం ఒకటి. అయితే బలులు వంటి ఆచారాలను నిష్టంగా ఆచరించే వారు... 10 ఆజ్ఞల్లోని తల్లిదండ్రుల సంరక్షణ విషయంలో చూపిస్తున్న అశ్రద్ధ విషయం ఏసు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంతేకాదు... ఇంకా ఆ రోజుల్లో ధర్మశాస్త్ర ఆచరణలో కీలక పాత్ర పోషించేవారి దురాగతాలు సయితం ఇలా వున్నాయి...

## శాస్త్రులను గూర్చి జాగ్రత్తపడుడి.

లూకా 20: 45,46, ప్రజలందరు వినుచుండగా ఆయన ఇట్లనెను **"<u>శాస్త్రులను గూర్చి జాగ్రత్తపడుడి. వారు నిలువుటంగీలు ధరించు కొని తిరుగ గోరుచు సంతవీధులలో వందనములను, సమాజ మందిరములలో అగ్రపీఠములను, విందులలో అగ్ర స్థానములను కోరుదురు."</u>**

లూకా 20: 47 వారు **"<u>విధవరాండ్ర యిండ్లను దిగమింగుచు, మాయవేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు. వారు మరి విశేషముగా శిక్ష పొందుదురు"</u>** అని తన శిష్యులతో చెప్పెను.

## పెరిగిపోయిన... జ్ఞానసూన్యత్వం...

లూకా : 11- 52 అయ్యో, ధర్మశాస్త్రోపదేశకులారా, మీరు జ్ఞానమను తాళపుచెవిని ఎత్తికొని పోతిరి. మీరును లోపల ప్రవేశింపరు, ప్రవేశించువారిని అడ్డగింతురని చెప్పెను.



## ధర్మశాస్త్రాన్ని ఎవరెవరు ఆచరిస్తున్నారంటే...:

1 తిమోతికి 1:9 ధర్మశాస్త్రము ధర్మవిరోధులకును అవిధేయులకును భక్తి హీనులకును పాపిష్టులకును అపవిత్రులకును మతదూష కులకును పితృహంతకులకును మాత ృహంతకులకును నర హంతకులకును వ్యభిచారులకును పురుషసంయోగులకును మనుష్య చోరులకును అబద్ధికులకును అప్రమాణికులకును, (పౌల్)

(గలతీ 4:23) ధర్మశాస్త్రానికి ఖైదీలు -

(గలతీ 3:23) ధర్మశాస్త్రం మనిషిని చెరలో వుంచింది

(1 తిమోతి 1:8-14) అవిశ్వాసినిమిత్తం ధర్మశాస్త్రం ఇంకా అమలు

## యెహోవా దేవుడా? దేవ దూతనా?

ధర్మశాస్త్రానికి... కొత్త నిబంధనకు మధ్య వైరుధ్యం.. దేవుళ్ల వరకు కూడా వెళ్లింది. ధర్మశాస్త్రంలోని ప్రవక్తలకు కన్పించింది... దేవుడా? దేవదూతనా? ఆయన చనిపోయిన వారికి కూడా దేవుడా? ఈ భూమిపైన వున్నవారికి మాత్రమే దేవుడా? ఇలా చర్చోపచర్చలు కొత్త నిబంధనలో వుంది. ఇప్పుడు ఆ వివరాలను చూద్దాం...

మత్తయి సువార్త 22. 31 మృతుల పునరుత్థానమును గూర్చి "నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనై యున్నా నని" దేవుడు మీతో చెప్పినమాట మీరు చదువలేదా?

32 ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడు కాడని వారితో చెప్పెను.

..................

లూకా 20: 37 పొదనుగురించిన భాగములో ప్రభువు అబ్రాహాము దేవుడనియు ఇస్సాకు దేవుడనియు యాకోబు దేవుడనియు చెప్పుచు,

లూకా 20: 38 మృతులు లేతురని మోషే సూచించెను. ఆయన సజీవులకే దేవుడు కాని మృతులకు దేవుడు కాడు. ఆయన దృష్టికి అందరును జీవించుచున్నారని వారికి ఉత్తరమిచ్చెను.

లూకా 20: 39 తరువాత వారాయనను మరేమియు అడుగ తెగింపలేదు గనుక శాస్త్రులలో కొందరు బోధకుడా,

లూకా 20: 40 నీవు యుక్తముగా చెప్పితివనిరి.

**యెహోవా పరలోక దేవుడు కాదట**

**విశ్లేషణ:** పరలోకంలో వున్న దేవుడు ధర్మశాస్త్రంలోని యెహోవా దేవుడు కాదట.

## మోషే చేత క్రియలు చేయించిది... "క్రీస్తట"

1 కొరింథీయులకు

10 : 1 సహోదరులారా, యీ సంగతి మీకు తెలియ కుండుట నాకిష్టములేదు. అదేదనగా, మన పితరులందరు మేఘము క్రింద నుండిరి. వారందరును సముద్రములో నడచిపోయిరి. (పౌల్)

2 అందరును మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తిస్మము పొందిరి. (పౌల్)

3 అందరు ఆత్మ సంబంధమైన ఒకే ఆహారమును భుజించిరి. (పౌల్)

4 అందరు ఆత్మ సంబంధమైన ఒకే పానీయమును పానము చేసిరి. ఏల యనగా తమ్మును వెంబడించిన ఆత్మసంబంధమైన

బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే. (పౌల్)
**విశ్లేషణ:** ముత్తయి, లూకాలు ఏం చెప్పారు? ధర్మశాస్త్రంలోని దేవుడు పరలోక దేవుడు కాదు అని. అయితే పౌల్ ఏం చెపుతున్నాడు...
ఎ) మోషే 40 సంవత్సరాల ప్రయాణంలో ఎక్కడ బస చేసినా... మేఘం రూపంలో యెహోవా వుంటారు. యెహోవా కదలగానే వారూ కదులుతారు. అలా మోషేకి మేఘ రూపంలో తోడుగా వున్నదీ... క్రీస్తట.
బి) ఐ గుప్తులు తరుముకొస్తుంటే మోషే బృందాన్ని సముద్రాన్ని దాటించింది క్రీస్తట.
సి) ఆ మేఘం కింద వారు బాప్తిస్మం కూడా తీసేసుకున్నారట.
డి) మున్నా ఆహారం... దప్పికకు బండకింద నీరు కూడా క్రీస్తట.
ఏసు తనకు తాను క్రీస్తుగా అంగీకరించలేదు. ఏసు ఎవరులో ఆ విషయం చర్చిచాం. అయితే ఏసును క్రీస్తుగా కూడా ప్రచారం చేశారు. కాబట్టి...
**ఏసు... దయాదాక్షిణ్యాలతోనే మోషే 40 సంవత్సరాలు పాలు, తేనెల దేశానికి తీసుకుపోయాడట.**
ఇది మోషే శిష్యులకు అంగీకారంగా వుంటుందా?
ఇలాంటి బోధతో మోషేని గౌరవించినట్టా? **"ధర్మశాస్త్రాన్ని గానీ, ప్రవక్తలను గానీ కొట్టి వేయుటకు రాలేదు"** అని చెప్పిన ముత్తయి రాసిన మాటలకు అర్థం ఇదేనా?
**దేవుడిని అవమానించటం క్షమించరానిదని ఏసు స్పష్టంగా చెప్పారు. అయినా ఏసు శిష్యులు యహోవాను ఇలా కించపరచటంతో ఖురాన్‌లో పాత నిబంధన అనుయాయులు ఏం చేశారు?** ఖురాన్ లో ఈ అంశాన్ని చర్చిద్దాం.

## ధర్మశాస్త్రాన్ని దేవదూతలు ఇచ్చివుంటే... మోషే క్రియలను క్రీస్తు చేసి వుంటే... ఏసు ఏమవుతారు? దేవదూతనా?

కొత్తనిబంధనలో పాత నిబంధనలోని మోషే క్రియలను చేయించింది పౌల్ ప్రకారం క్రీస్తు... ధర్మశాస్త్రాన్ని ఇచ్చింది దేవదూతలు...
ఇలా ఈ రెండు అంశాలను చెప్పటం ద్వారా కొత్త నిబంధనలో అప్పటికి ఆయా గోత్రాల వారికి వేరు వేరుగా చెప్పి వుండవచ్చు. వాటిని ఒకేచోట చేర్చి చదివితే ఏమి అర్థం వస్తుంది? ఇప్పుడు చూద్దాం.
అపొ
7: 29 మోషే ఆ మాట విని పారిపోయి మిద్యాను దేశములో పరదేశియైయుండి, అక్కడ ఇద్దరు కుమారులను కనెను.
7: 30 నలువది ఏండ్లయిన పిమ్మట సీనాయి పర్వతారణ్యమందు ఒక పొదలోని **అగ్నిజ్వాలలో ఒక దేవదూత అతనికి కన్పించెను.**
7: 31 మోషే చూచి ఆ దర్శనము నకు ఆశ్చర్యపడి దాని నిదానించి చూచుటకు దగ్గరకు రాగా
7: 32 నేను <u>నీ పితరుల దేవుడను, అబ్రాహాము ఇస్సాకు యాకోబుల దేవుడను అని ప్రభువు వాక్కు వినబడెను</u> గనుక మోషే వణకి, నిదానించి చూచుటకు తెగింప లేదు.
7: 33 అందుకు ప్రభువునీ చెప్పులు విడువుము. నీవు నిలిచియున్నచోటు పరిశుద్ధభూమి.
7: 34 ఐగుప్తులో నున్న నా ప్రజల దురవస్థను నేను నిదానించి చూచితిని. వారి మూలుగు వింటినిబీ వారిని విడిపించుటకు దిగివచ్చి యున్నాను. రమ్ము, నేనిప్పుడు నిన్ను ఐగుప్తునకు పంపుదునని అతనితో చెప్పెను.
7: 35 అధికారినిగాను తీర్పరినిగాను నిన్ను నియమించినవాడెవడని వారు నిరాకరించిన యీ మోషేను **అతనికి పొదలో కనబడిన దేవదూత** ద్వారా దేవుడు అధికారిని గాను విమోచకునిగాను నియమించి పంపెను
7: 36 ఇతడు ఐగుప్తులోను ఎఱ్ఱసముద్రములోను నలువది ఏండ్లు అరణ్యములోను మహత్కార్యములను సూచక క్రియలను చేసి వారిని తోడుకొని వచ్చెను.
**విశ్లేషణ:** పాత నిబంధనలో మోషే చేసిన క్రియలన్నీ దేవుడు ద్వారా చేసింది కాదు. దేవదూత వల్ల అని పౌల్ ప్రచారం చేసినట్టు... లూకా తన గ్రంథంలో నమోదు చేశారు.
1 కొరంథిలో చెప్పింది.
అపోస్తుల కార్యాముల్లో చెప్పింది రెండు కలిపితే ఏమవుతుంది? ఏసు దేవదూత అవుతారు. అవునా? కాదా?
ఆధ్యాత్మిక అంశాల్లో రాజకీయాలు చేసి... ఆటలు ఆడితే ఇలాగే వుంటుంది.
7: 37 **నావంటి యొక ప్రవక్తను దేవుడు మీ సహోదరు లలో మీకు పుట్టించును** అని ఇశ్రాయేలీయులతో చెప్పిన మోషే యితడే.
7: 38 సీనాయి పర్వతముమీద **తనతో మాటలాడిన దేవదూతతోను** మన పితరులతోను అరణ్యములోని సంఘమందు ఉండి మనకిచ్చుటకు జీవవాక్యములను తీసికొనినవాడితడే.
7: 53 **దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును** మీరు పొందితిరిగాని దానిని గైకొనలేదని చెప్పెను.
7: 54 వారీ మాటలు విని కోపముతో మండిపడి అతనిని చూచి పండ్లుకొరికిరి.
**విశ్లేషణ:** ఎ) మోషేకి కన్పించింది దేవదూత (7:30) ఇలా చెప్పటం ధర్మశాస్త్రాన్ని అవమానించటమే. ఏసు కూడా ఈ మాట చెప్పలేదు. పేతురు ఇలా ప్రచారం చేశాడు. ఇలాంటి వాటికి ఖురాన్ ఎలా స్పందించిందో ఖురాన్ లో చూద్దాం.
బి) మోషేను అవమానించటమే కాదు.. **అతని పితురులందరికీ కన్పించింది ఈ దేవదూతే...** (7: 32) ఆ దేవదూతనే వారి దేవుడుగా పేతురు చెప్పాడు. అంటే **పితురులను కూడా పేతురు అవమానించాడు.** <u>(పేతురును సాతాను అని ఏసు పిలిచింది గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం వుంది)</u> వారికి కూడా దేవుడి గురించి తెలియదు... దేవదూతనే వారు పూజించారు అని చెప్పటం... అదీ అవమానించటమే... (పైన ఇచ్చిన 7: 29-37 వరకు రెండు, మూడు సార్లు చదవండి)
సి) **<u>పేతురు బట్టి... బైబిల్ పాత నిబంధనలో వున్న యెహోవా ఎవరు? దేవదూత. 10 ఆజ్ఞలు ఇచ్చింది (7:38) ఎవరు? వారు యజ్ఞాలు చేసింది.... భక్తి శ్రద్ధలతో పూజలు చేసింది... ఆచారంగా బలులు ఇచ్చింది ఎవరికి? మీరు పూజించింది దేవదూతను మాత్రమే అని అప్పట్లో... వున్న వారికి చెపితే వారు ఎలా రీయాక్ట్ అయివుంటారు? పోనీ ఇప్పుడైనా... పాత నిబంధనను కొత్త నిబంధనకు జత చేసి ముద్రించి... కొత్త నిబంధనలో పాత నిబంధనలోని యెహోవాను ఇలా అవమానించటం తగునా?</u> అదే**

పేరును దేవుడిగా కొనసాగించగలరా? ఖురాన్ లో ఈ సమస్యలను ఎలా పరిష్కరించారు? ఏం చేశారు? ఖురాన్ లో చదువుకుందాం.

డి) మోషేను ఇంత అవమానించి కూడా ఆయన చెప్పిన మాటను మాత్రం తమకు అనుకూలంగా వాడుకోవటానికి వెనుకాడలేదు. "నావంటి" ఓ ప్రవక్తను దేవుడు పుట్టిస్తాడు. అని చెప్పిన మాటను మాత్రం చెప్పుకుంటారు. **మోషే వాళ్ల దేవుడిగా భావించింది ఓ దేవదూతను అయితే... "నా వంటి వాడిని దేవుడు పుట్టించును" అనే దగ్గర మాత్రం "దేవుడు" అంటే దేవదూత కాదు...** పరలోకంలోని ఏకైక దేవుడు అని అర్థం చేసుకోవాలా?

ఇ) మోషే చేత క్రియలు చేయించింది క్రీస్తు అని కొరింథీయులకు రాసిన పుస్తకంలో 1 కొరింథీయులకు (10 : 1 -4) పౌల్ అంటారు. పేతురు ధర్మశాస్త్రంలో పితురులకు, మోషికి కన్పించింది దేవదూత అంటారు. ఈ రెండు నిజం అయితే.. క్రీస్తు అనే శబ్దానికి అర్థం ఏమి? దేవదూత అనే కదా?

ఎఫ్) ఇక్కడ "నావంటి యొక ప్రవక్త" అనే (7:37) మాట కూడా కీలకం. మోషేకి ఇద్దరు పిల్లలు పుట్టినట్టు...(7: 29)లో చెప్పారు. ఏసుకు కూడా ఇలాగే పిల్లలు పుట్టారా? "నావంటి" అంటే అన్ని విధాలా మోషేలాంటి అని అర్థం వస్తుంది కదా! ఆధ్యాత్మికంగా ఆటలు... రాజకీయాలు చేస్తే ఎలా వుంటుందో కొత్త నిబంధనలోని పేతురు అపొస్తుల కార్యాలు చూస్తే అర్థం అవుతుంది. ఏసు బోధకు భిన్నంగా... ఇలాంటి రాతలు రాయటం వల్లే సమస్యలు.

జి ) మనం త్వరలో అందించనున్న "ఏసు బోధలు" పుస్తకం చదివితే... ఇలాంటి రాజకీయాలు... ఆధ్యాత్మిక ఆటలు ఆడిన పేతురులాంటి వారిని కూడా క్షమించేస్తారు.

## మోషేని అవమానించటం

హెబ్రీయులకు

3: 2 దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా ఉండినట్టు, ఈయనకూడ తన్ను నియమించిన వానికి నమ్మకముగా ఉండెను.

3: 3 ప్రతి యిల్లును ఎవడైన ఒకనిచేత కట్టబడును. సమస్తమును కట్టినవాడు దేవుడే. ఇంటికంటె దానిని కట్టిన వాడెక్కువ ఘనతపొందినట్టు,

## ఈయన మోషేకంటె ఎక్కువ మహిమకు అర్హుడు

(పౌల్)

3: 4 ఈయన మోషేకంటె ఎక్కువ మహిమకు అర్హుడుగా ఎంచబడెను. (పౌల్)

3: 5 ముందు చెప్పబోవు సంగతులకు సాక్ష్యార్థముగా మోషే పరిచారకుడైయుండి దేవుని యిల్లంతటిలో నమ్మకముగా ఉండెను. (పౌల్)

## ధర్మశాస్త్ర విరుద్ధంగా ఏసు శిష్యులు

ధర్మశాస్త్రాన్ని ఏసు శిష్యులు వ్యతిరేకించటం రహస్యం కాదు. అలా వ్యతిరేకించినపుడు ఎలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయనే విషయాలను కూడా బైబిల్ కొత్త నిబంధనలో లూకా నమోదు చేశారు.

## ఉన్నది ఉన్నట్లు బోధించిన అపోల్లు బోధలు ఏవి?

లూకా తన అపొస్తుల కార్యాముల్లో ఓ విషయం చెప్పారు. అపోల్లో ఉన్నది, ఉన్నట్లు భోధిస్తు వచ్చాడు. (అపో 18/24,25) అని. దురదృష్టవసాత్తు అపోల్లో పుస్తకం బైబిల్ కొత్త నిబంధనలో లేదు. కొత్త నిబంధనల్లో చేర్చకుండా తొలగించిన పుస్తకాల్లో కూడా ఆయన బోధలు లభించటం లేదు. అప్పట్లో పౌల్ శిష్యులు... అపోల్లు శిష్యులుగా కూడా విడిపోయినట్టు కూడా కొత్త నిబంధనలో నమోదైంది. లూకా ధర్మశాస్త్ర విరుద్ధంగా ప్రచారం చేసిన పేతూరు, పౌల్‌ల గురించి నమోదు చేసిన వివరాలను చూద్దాం.

## పౌల్ పీడవంటివాడు... కలహాలు రేపేవాడు..

అపో.కా - 24/5 ఈ మనుష్యుడు పీడవంటివాడును, భూలోకమందున్న యూదులందర్నీ కలహానికి రేపేవాడును, నజరేయుల మతభేదానికి నాయకుడై వున్నట్టు మేము కనుగొన్నాం (పౌలు గురించి)

అపో.కా 28/22 ఈ మత శాక గురించి అంతట విరోధంగా మాట్లాడుతున్నారని మాత్రం తెలుసు.

అపో.కా 18/13 వీడు (పౌలు) ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా దేవుని ఆరాధించటానికి జనుల్ని ప్రేరేపిస్తున్నాడు.

అపో.కా 21/22 మోషేని విడిచిపెట్టాలని నేను(పౌలు) బోధిస్తున్నానని వీరు నీగురించి వర్తమానం విన్నారు.

అపో.కా 21/28 ధర్మశాస్త్రానికి ఈ స్థలానికి విరోదంగా అందరికీ అంతట బోధిస్తున్నవాడు వీడే (పౌలు)

## ధర్మశాస్త్రం విరుద్ధంగా పేతురు బోధనలు

అపో 6/13,14 ధర్మశాస్త్రానికి విరుద్ధంగా మాట్లాడుతూ <u>మోషే మనకిచ్చిన ఆచారాన్ని మారుస్తున్నారు.</u> పేతురు బృందంపై ఫిర్యాదు.

## ధర్మశాస్త్రం బలహీనమైనది... నిష్ప్రయోజనమైంది...

హెబ్రీయులకు

7: 18 ఆ ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు గనుక ముందియ్యబడిన ఆజ్ఞ బలహీనమైనందునను నిష్ప్రయోజన మైనందునను అది నివారణ చేయబడియున్నది. (పౌల్)

**విశ్లేషణ:** ధర్మశాస్త్రం బలహీనమైంది... నిష్ప్రయోజనమైందని చెప్పారు.

## దేవుడి బిడ్డలు ఎవరు?

బైబిల్ కొత్త నిబంధనలో దేవుడి బిడ్డలనేది పెద్ద వివాదాస్పదమైన అంశం. కొన్ని చోట్ల **ఏసు మాత్రమే అద్వితీయ కుమారుడు (భూమి పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు దేవుడికి మరో కుమారుడు లేడు) అని రాశారు.** అయితే యోహాను తన పుస్తకంలో...

యోహాను 1: 12 తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.
విశ్లేషణ: దేవుడిని (ఏసును కాదు) అంగీకరించిన వారందరూ ఆయన బిడ్డలే. **దేవుడి బిడ్డల విషయంలో ఖురాన్ ఏం చెపుతుందో.. ఖురాన్ లో ఇదే అంశం చర్చకు వచ్చినపుడు తెలుసుకుందాం.**

## మోషే జేష్ఠ పుత్రుడు : ధర్మశాస్త్రం

నిర్గమ 4: 22 అప్పుడు నీవు ఫరోతో ఇశ్రాయేలు నా కుమారుడు, నా జ్యేష్ఠపుత్రుడు.
**విశ్లేషణ:** మోషే దేవుడి జ్యేష్ఠ పుత్రుడు అయితే ఏసు మరో కుమారుడా?

## సమాధానపరచువారు దేవుని కుమారులు : మత్తయి

మత్తయి సువార్త 5. 9 సమాధానపరచువారు ధన్యులు. వారు దేవుని కుమారులనబడుదురు.

## అందరికీ తండ్రి ఒక్కడే : మత్తయి

మత్తయి సువార్త 23. 9 మరియు భూమిమీద ఎవనికైనను తండ్రి అని పేరుపెట్టవద్దు. ఒక్కడే మీ తండ్రి. ఆయన పరలోకమందున్నాడు.

## ఆదాం దేవుడి కుమారుడు

లూక 3: 38 ఆదాము దేవునికి కుమారుడు.

## ఈయన నా ప్రియ కుమారుడు : ఏసు బాప్తిస్మం తరువాత...

మత్తయి 3: 16.17)
బాప్తిస్మం పొందిన తరువాత ఓ పావురం వచ్చి వాలుతుంది. అలాగే "ఈయన నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేను ఆనందించుచున్నాను." అనే శబ్ధం ఆకాశం నుంచి వినిపిస్తుంది.
విశ్లేషణ :
1. ప్రియ కుమారుడు అన్నారు తప్ప.. అద్వితీయ కుమారుడు అనలేదు.
2. యోహాను ఇచ్చిన బాప్తిస్మం తరువాతే ఏసు కుమారుడా? అంతకు ముందు కాదా?
**3.** దేవుడి బిడ్డలు ఎవరు? ఏసు ఒక్కడే బిడ్డనా? కొద్దిమందా? చాలా మందా? అందరూనా?

## ఆదాము వల్లే అందరికీ పాపం మొదలా!

రోమీయులకు 5:12 ఇట్లుండగా **ఒక మనుష్యుని** ద్వారా పాపమును **పాపము ద్వారా మరణము**ను లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. (పౌల్)

రోమీయులకు 5: 14 అయినను ఆదాముచేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారి మీద కూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమే ఏలెను. ఆదాము రాబోవువానికి గురుతై యుండెను, (పౌల్)
రోమీయులకు 5: 16 మరియు పాపము చేసిన యొకనివలన శిక్షావిధి కలిగినట్టు ఆ దానము కలుగ లేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధమూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను. కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను. (పౌల్)
రోమీయులకు 5: 18 కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణ మాయెను. (పౌల్)
రోమీయులకు 5: 19 ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడు దురు. (పౌల్)
విశ్లేషణ :
బైబిల్ కొత్త నిబంధనలో పాత నిబంధనను అవమానించటంతోపాటు... తమ ఇష్టానుసారం కొత్త అర్ధాలను కూడా చెప్పారు. తమకు అనుకూలంగా ఆదాంను ఉపయోగించుకోవటానికి కూడా వెనుకాడలేదు.

## ఏసు సబ్బాతును అంగీకరించకపోతే...
## ఆదాంను అంగీకరించనట్టే కదా!
## ఆదాం పాపం అందరికీ ఎలా వస్తుంది?

ఇందుకు ఏసు ఆచరించిన పద్ధతులను సయితం లెక్కచేయలేదు. ఏసు సబ్బాతును అంగీకరించలేదు. అంటే పాత నిబంధనలో ఆరు రోజుల్లో సృష్టి... ఒక రోజు దేవుడికి సెలవును అంగీకరించలేదు. అంటే ఆదాము సృష్టి కూడా ప్రశ్నార్ధమే అయ్యింది.
అయితే ఆదాం దేవుడి ఆదేశాన్ని అనుసరించక చేసిన పాపము అందరికీ వర్తిస్తుందని పాత నిబంధన ఆదికాండంలో వున్న అంశాన్ని ఇక్కడ పౌలు వినియోగించుకున్నారు. ఆదాం అనే ఒకే ఒక వ్యక్తి పాపం అందరికీ వర్తిస్తున్నపుడు... ఒక వ్యక్తి... అందరి పాపాలను తొలగించటానికి కారణం కాకూడదా? అనేది పౌల్ బోధ.
అయితే **ఖురాన్ లో** ఆదాంను దేవుడు అప్పుడే క్షమించేశారు. ఆ తరువాత భూమికి పంపారు. అంటే ఆదాం చేసిన పాపం అందరికీ వర్తించదు. ఇంకా ఖురాన్ లో దీనిపై ఏముందో... ఖురాన్ గురించి ఈ గ్రంథంలో రాసిన అంశాలపుడు తెలుసుకుందాం.
దేవుడు ఆదాంను క్షమించిన తరువాత పౌల్ చేసిన ఈ బోధ చెల్లుపాటు కాదు.

## ఏసు ధర్మ శాస్త్రాన్ని ఆచరించారా?

ధర్మశాస్త్రాన్ని (పాత నిబంధనను), అందులోని దేవుడిని ఏసు

శిష్యులు ఇంతలా అవమానించారు. మరి ఏసు ధర్మశాస్త్రాన్ని ఆచరించారా? అందులోని 10 ఆజ్ఞలను గురించి ఏసు స్పష్టంగా ఏం చెప్పారు? దేవుడికి విశ్రాంతి దినం వుందని అంగీకరించారా? ఇలాంటి విషయాలు ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.

## విశ్రాంతి దినాన్ని అంగీకరించని ఏసు

మోషే రాసిన ఆదికాండంలో ఆరు రోజులు సృష్టి జరిగి ఏడవ రోజు విశ్రాంతి తీసుకోవాలని.. దాన్నే సబ్బాత్ అని అంటారు. ఆ రోజు ఏ పని చేసినా మరణశిక్ష విధించినట్టు ధర్మశాస్త్రంలో రాశారు. అంత కచ్చితంగా విశ్రాంతి దినాన్ని పాటించేవారు. అయితే ఏసు విశ్రాంతి దినాన్ని పాటించిన ఆనవాళ్లు కన్పించదు.

మత్తయి 12: 1 ఒక విశ్రాంతిదినమున ఆయన పంటచేలలోబడి వెళ్లు చుండగా, ఆయన శిష్యులు వెన్నులు త్రుంచి, చేతులతో నలుపుకొని, తినుచుండిరి.

2 అప్పుడు పరిసయ్యులలో కొందరువిశ్రాంతిదినమున చేయదగనిది మీరెందుకు చేయుచున్నారని వారినడుగగా

3 యేసు వారితో ఇట్ల నెనుతానును తనతో కూడ ఉన్నవారును ఆకలిగొని నప్పుడు దావీదు ఏమిచేసెనో అదియైనను మీరు చదువ లేదా?

4 అతడు దేవుని మందిరములో ప్రవేశించి, యాజ కులు తప్ప మరి ఎవరును తినకూడని సముఖపు రొట్టెలు తీసికొని తిని, తనతో కూడ ఉన్నవారికిని ఇచ్చెను గదా అనెను.

5 కాగామనుష్యకుమారుడు విశ్రాంతిదినమున కును యజమానుడని వారితో చెప్పెను.

6 మరియొక విశ్రాంతిదినమున ఆయన సమాజమందిరము లోనికి వెళ్లి బోధించుచున్నప్పుడు, అక్కడ ఊచ కుడి చెయ్యిగలవాడొకడుండెను.

7 శాస్త్రులును పరిసయ్యులును ఆయనమీద నేరము మోపవలెనని, విశ్రాంతిదినమున స్వస్థ పరచునేమో అని ఆయనను కనిపెట్టుచుండిరిబీ

8 అయితే ఆయన వారి ఆలోచన లెరిగి, ఊచచెయ్యిగలవానితోనీవు లేచి మధ్యను నిలువుమని చెప్పగా, వాడు లేచి నిలి చెను.

9 అప్పుడు యేసువిశ్రాంతిదినమున మేలుచేయుట ధర్మమా కీడుచేయుట ధర్మమా? ప్రాణరక్షణ ధర్మమా ప్రాణ హత్య ధర్మమా? అని మిమ్ము నడుగుచున్నానని వారితో చెప్పి

10 వారినందరిని చుట్టు కలయజూచినీ చెయ్యి చాపుమని వానితో చెప్పెను. వాడాలాగు చేయగానే వాని చెయ్యి బాగుపడెను.

మత్తయి 12: 11 అప్పుడు వారు వెర్రి కోప ముతో నిండుకొని, యేసును ఏమి చేయుదమా అని యొకనితోనొకడు మాటలాడుకొనిరి.

## సున్నతి చేస్తున్నపుడు స్వస్థత చేస్తే తప్పేమన్న ఏసు

యోహాను 7: 22 మోషే మీకు సున్నతి సంస్కారమును నియమించెను, ఈ సంస్కారము మోషేవలన కలిగినది కాదు, పితరులవలననే కలిగినది. అయినను విశ్రాంతిదినమున మీరు మనుష్యునికి సున్నతి చేయుచున్నారు.

23 మోషే ధర్మ శాస్త్రము మీరకుండునట్లు ఒక మనుష్యుడు విశ్రాంతి దినమున సున్నతిపొందును గదా. ఇట్లుండగా నేను విశ్రాంతి దినమున ఒక మనుష్యుని పూర్ణ స్వస్థతగల వానిగా చేసినందుకు మీరు నామీద ఆగ్రహపడు చున్నారేమి?

లూకా : 14: 5 మీలో ఎవని గాడిదయైనను ఎద్దయినను గుంటలో పడినయెడల విశ్రాంతిదినమున దానిని పైకి తీయడా? అని వారి నడి గెను.

విశ్లేషణ : <u>సబ్బాతును అంగీకరించక పోతే... సృష్టి ఆరు రోజుల్లో జరిగిందనే విషయాన్ని అంగీకరించనట్టే... ఆదాం పాపం అందరికీ వర్తించనట్టే అని ఇది వరకే తెలుసుకున్నాం.</u>

## పస్కాను నిబంధనలను అంగీకరించని ఏసు

పస్కా పండుగ మోషే ప్రతిపాదించారు. ఐ గుప్తదేశం నుంచి యెహోవా దేవుడు, బానిసలను విముక్తులను చేసినందుకు కృతజ్ఞతగా చేసుకునే పండుగా... దానికి మోషే స్పష్టంగా నిబంధనలను ఏర్పాటు చేశారు. ఆ రూల్స్ కొన్ని...

ఎ) పస్కాబలిని అన్యుడు తినకూడదు.

బి) ఇంట్లోనే తినాలి. బయట తినకూడదు.

సి) ఆలయంలో యెహోవా సన్నిధిలో తప్పనిసరి.

డి) మొదటి రోజు పసువును, మిగిలిన ఆరు రోజులు పొంగని రొట్టే తినాలి.

ఈ) 7వ రోజు పని చేయకూడదు.

ఎఫ్) మందసంతో పాటు వుండే యెహోవా ఆలయానికి తప్పకుండా వెళ్లాలి.

జి) వట్టి చేతులతో యెహోవా సన్నధికి వెళ్లకూడదు.

హెచ్) బలి పశువును నిప్పుపై కాల్చాలి. ఇలా పలు రూల్స్ వున్నాయి.

## చేపలు... రొట్టెలు... బహిరంగ ప్రదేశంలో పస్కా

విడిది గదిలో తినటం. పస్కా నిబంధనలను పూర్తిగా పట్టించుకోకపోవటం. మైదానంలో తినటం.. పశువును బలి ఇవ్వకుండా రెండు చేపలను తెచ్చుకోవటం... పస్కా దిక్కారం దిగువచూద్దాం.

యోహాను 6:4 అప్పుడు పస్కా అను యూదుల పండుగ సమీపించెను.

5 కాబట్టి యేసు కన్నులెత్తి బహు జనులు తనయొద్దకు వచ్చుట చూచివీరు భుజించుటకు ఎక్కడనుండి రొట్టెలు కొని తెప్పింతుమని ఫిలిప్పు నడిగెను గాని

6 యేమి చేయనై యుండెనో తానే యెరిగియుండి అతనిని పరీక్షించుటకు ఆలాగడిగెను.

7 అందుకు ఫిలిప్పువారిలో ప్రతివాడును కొంచెము కొంచెము పుచ్చుకొనుటకైనను రెండువందల దేనారముల రొట్టెలు చాలవని ఆయనతో చెప్పెను.

8 ఆయన శిష్యులలో ఒకడు, అనగా సీమోను పేతురు సహోదరుడైన అంద్రెయ

9 ఇక్కడ ఉన్న యొక చిన్న వానియొద్ద అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నవి గాని, యింత మందికి ఇవి ఏమాత్రమని ఆయనతో అనగా

10 యేసు జనులను కూర్చుండబెట్టుడని చెప్పెను. ఆ చోట చాల

పచ్చికయుండెను గనుక లెక్కకు ఇంచుమించు అయిదువేలమంది పురుషులు కూర్చుండిరి.
11 యేసు ఆ రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి కూర్చున్నవారికి వడ్డించెను. ఆలాగున చేపలుకూడ వారికిష్టమైనంత మట్టుకు వడ్డించెను.
12 వారు త ృప్తిగా తినిన తరువాత ఏమియు నష్టపడకుండ మిగిలిన ముక్కలు పోగుచేయుడని తన శిష్యులతో చెప్పెను.
13 కాబట్టి వారు భుజించిన తరువాత వారి యొద్ద మిగిలిన అయిదు యవల రొట్టెల ముక్కలు పోగుచేసి పండ్రెండు గంపలు నింపిరి.
14 ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అని చెప్పుకొనిరి.

## నేను పస్కా రొట్టె తినను... మీరు తింటే... నా శరీరాన్ని తిననట్టు...: ఏసు ఏసుగా రొట్టెను... రక్తంగా ద్రాక్ష రసం తాగవచ్చా?

లూకా 22: 7 పస్కాపశువును వధింపవలసిన పులియని రొట్టెల దినమురాగా
8 యేసు పేతురును యోహానును చూచిమీరు వెళ్లి మనము భుజించుటకై పస్కాను మనకొరకు సిద్ధపరచుడని వారిని పంపెను.
9 వారుమేమెక్కడ సిద్ధపరచగోరుచున్నావని ఆయనను అడుగగా
10 ఆయనఇదిగో మీరు పట్టణములో ప్రవేశించునప్పుడు నీళ్లకుండ మోసికొనిపోవుచున్న యొకడు మీకు ఎదురుగా వచ్చునుబీ అతడు ప్రవేశించు ఇంటిలోనికి అతని వెంట వెళ్లి
11 నేను నా శిష్యులతో కూడ పస్కాను భుజించుటకు విడిది గది యెక్కడనని బోధకుడు నిన్నడుగుచున్నాడని యింటి యజమానునితో చెప్పుడి.
12 అతడు సామగ్రిగల యొక గొప్ప మేడగది మీకు చూపించును. అక్కడ సిద్ధ పరచుడని వారితో చెప్పెను.
13 వారు వెళ్లి ఆయన తమతో చెప్పినట్టు కనుగొని పస్కాను సిద్ధపరచిరి.
14 ఆ గడియ వచ్చినప్పుడు ఆయనయు ఆయనతోకూడ అపొస్తలులును పంక్తిని కూర్చుండిరి.
15 అప్పుడాయన నేను శ్రమపడకమునుపు మీతోకూడ ఈ పస్కాను భుజింపవలెనని మిక్కిలి ఆశపడితిని.
16 అది దేవుని రాజ్య ములో నెరవేరువరకు ఇక ఎన్నడును దాని భుజింపనని మీతో చెప్పుచున్నానని వారితో చెప్పి
17 ఆయన గిన్నె ఎత్తికొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించిమీరు దీనిని తీసి కొని మీలో పంచుకొనుడి.
18 ఇకమీదట దేవుని రాజ్యము వచ్చువరకు నేను ద్రాక్షారసము త్రాగనని మీతో చెప్పు చున్నాననెను.
19 పిమ్మట ఆయన యొక రొట్టె పట్టుకొని క ృతజ్ఞతాస్తు తులు చెల్లించి దాని విరిచి, వారి కిచ్చిఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకు దీనిని చేయుడని చెప్పెను.
**విశ్లేషణ:** పస్కా పండుగ నేను చేసుకోను. ఇదే నేను తినే ఆఖరు రొట్టె.. ద్రాక్షరసం... ఇక తాగను. మీరు తింటే... తాగితే... నా శరీరాన్ని తాగినట్టు... తిన్నట్టు... అని చెపితే... ఏమని అర్థం పల్లెల్లో కూడా "నన్ను పీక్కు తిన్నంత ఒట్టు" అంటారు. ఏదైనా ఇతరులు చేయకూడదంటే...
ఇక్కడ ఏసు కూడా అదే చెప్పారు.
అయితే ఆ రొట్టె... ద్రాక్షరసాన్ని తినటానికి... తాగటానికి బాప్తిస్మం అవసరమని కండిషన్ పెట్టి మరీ కొత్త ఆచారాన్ని అమలు చేస్తున్నారు.
ఇదే విషయం... మరింత క్లారిటీగా.. యోహాను 6: 30-32లో ప్రస్తావించారు. ఆ వివరాలను ఇదే గ్రంథంలోని "కర్త... కర్మ... క్రియ.. అంతా దేవుడే" అనే అధ్యాయంలో చూడగలరు.

## ధర్మశాస్త్రంలోని హింసా విధానాలను అంగీకరించని ఏసు

ఏసు ధర్మశాస్త్రం మొత్తాన్ని వ్యతిరేకించినట్టు కన్పించదు. సిద్ధాంతపరమైన వ్యతిరేకత మాత్రం కన్పిస్తుంది. బలులను వ్యతిరేకించినట్టే.. హింసను కూడా వ్యతిరేకించారు.
మత్తయి 5:38 కంటికి కన్ను, పంటికి పల్లు అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా.
మత్తయి 5: 39 నేను మీతో చెప్పునదేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడిచెంపమీద కొట్టువాని వైపునకు ఎడమచెంపకూడ త్రిప్పుము.
విశ్లేషణ :
**పాత నిబంధన (ధర్మశాస్త్రం) లో పంటికి పన్ను అని రాసివున్నదానిపై** ఏసు ఇలాస్పందించారు. అయితే మోషే కూడా తన చివరి గ్రంథంలో తన సిద్ధాంతాన్ని మార్చుకుని, శాంతిని కోరుకున్న దోరణి కన్పిస్తోంది.

## ధర్మశాస్త్రం మొత్తంలో రెండు ఆజ్ఞలకు పూర్ణ ఆమోదం

మత్తయి 20: 36 బోధకుడా, ధర్మ శాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను.
మత్తయి 20: 37 అందు కాయన పూర్వహృదయముతోను నీ పూర్వఆత్మతోను నీ పూర్వ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునదియే.
మత్తయి 20: 38 ఇది ముఖ్య మైనదియు మొదటిదియునైన ఆజ్ఞ.
మత్తయి 20: 39 నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే.

## బలులను వ్యతిరేకించిన యెషయా మాటను సమర్థించిన ఏసు

మార్కు 7: 7 వారు, మానవులు కల్పించిన పద్ధతులు దేవోప దేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు అని వ్రాయబడినట్టు వేషధారులైన మిమ్మును గూర్చి యెషయా ప్రవచించినది సరియే.

**విశ్లేషణ:**
ధర్మశాస్త్రంలోని ప్రవక్తల్లో కొద్ది మంది పేర్లు మాత్రమే ఏసు పలుకుతారు. అందులో యెషయా, హోషేయలు ముఖ్యులు. ఏసుకు 700 సంవత్సరాల క్రితం యెషయా ప్రవక్త. ఆయన ధర్మశాస్త్రంలోని బలులను వ్యతిరేకించారు. ఆయన్ను కూడా హత్య చేశారు. ఆయన ఏం చెప్పారంటే...

(యెషయా 1: 4) పాపిష్ఠి జనమా, దోషభరితమైన ప్రజలారా, దుష్టసంతానమా, చెరుపుచేయు పిల్లలారా, మీకు శ్రమ. వారు యెహోవాను విసర్జించి యున్నారు ఇశ్రాయేలుయొక్క **పరిశుద్ధదేవుని** దూషింతురు ఆయనను విడిచి తొలగిపోయి యున్నారు.

11 యెహోవా సెలవిచ్చిన మాట ఇదే **విస్తారమైన మీ బలులు నాకేల? దహనబలులగు పొట్టేళ్లను బాగుగా మేపిన దూడల క్రొవ్వును నాకు వెక్కస మాయెను కోడెల రక్తమందైనను గొఱ్ఱపిల్లల రక్తమందైనను మేక పోతుల రక్తమందైనను నాకిష్టములేదు.**

13 మీ **నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము దాని నికను తేకుడి** అమావాస్యయు విశ్రాంతిదినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి పాపులగుంపుకూడిన ఉత్సవసమాజమును నేనోర్వ జాలను.

18 యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు రండి. మన వివాదము తీర్చుకొందము. **మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను, అవి హిమము వలె తెల్లబడును.** కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లని వగును.

## హోషేయ ద్వారా దేవుడు ఏం చెప్పారంటే...

హోషేయ 6 : 6 నేను బలిని కోరను గాని కనికరమునే కోరుచున్నాను, దహనబలులకంటె దేవునిగూర్చిన జ్ఞానము నాకిష్టమైనది.

ధర్మశాస్త్రంలో బలులను వ్యతిరేకించిన హోషేయ, యెషయాల పేర్లను ఏసు ప్రస్తావించారంటే ఏమని అర్థం.

## బలులు వద్దన్న ఏసునే బలి ఇచ్చేస్తున్నారు...

పాప పరిహారానికి కూడా యెషయా కొన్ని ప్రతిపాదనలు చేస్తారు. మొత్తంపైన బలులను వ్యతిరేకించటానికి ఏసు యెషయాను గుర్తు చేసుకున్నారని మార్కు రాశారు. దీని బట్టి కూడా ఏసు బలులను వ్యతిరేకించారు.

పైగా యెహోవానే పరిశుద్ధ దేవుడిగా కూడా ప్రతిపాదించారు. యెహోవాను పేతురులాంటి వారు దేవదూత అని అవమానించటం తగునా?

బలులను వ్యతిరేకించిన ఏసునే.. ఏకంగా బలి అర్పణలు ఇచ్చేయటం తగునా... **"వేద బలికి ఏసు బలి"** అధ్యాయంలో ఈ అంశాన్ని గురించి క్షుణంగా తెలుసుకుందాం.

భారతీయ ఆధ్యాత్మికరంగంలో వైదిక మతానికి, తాత్విక మతానికి ఎలాగైతే.. స్పర్థ వుందో అలాగే... బైబిల్‌లోనూ పాత నిబంధనకు... కొత్త నిబంధనకు మధ్య సైద్ధాంతికపరమైన స్పర్థ వుంది.

# వేద బలికి... ఏసు బలి...

## బలి ఇచ్చిన కోడి.. మళ్లీ బతికి వస్తే... బలి ఇచ్చినట్టా...? ఇవ్వనట్టా?

### మత్స్యవతారంతో... తాత్వికమతాన్ని అవమానించినా... గుర్తించనట్టే...!
### ఏసు బలి వెనుక అవమానాన్ని గుర్తించలేని తనం...

భారతదేశంలో... వైష్ణవం అంటే తాత్వికమతం.
మత్స్య అవతారాన్ని వైష్ణవులు అంగీకరిస్తే... తమ తాత్వికమతాన్ని అవమానించటాన్ని వారు అంగీకరించినట్టే. ఇదే గ్రంథంలో హిందుమతంలో ఇచ్చిన అవతారాల వెనుక వున్న ఆంతర్యాల అధ్యాయం చూడండి.
అలాగే... రామావతారం ద్వారా కూడా వైష్ణవాన్ని (తాత్విక మతాన్ని) అవమానించారు. యజ్ఞాలకు కాపలా వున్నట్టు... సీతను ఎత్తుకుపోవటం వంటివి వక్రీకరణే. అరణ్యవాసం కూడా... అయితే రాముడు గుణాల ముందు ఈ కుట్రలు పని చేయటం లేదు. సిద్ధాంతపరమైన బేధం కారణంగా రామాయణాన్ని వక్రీకరించారు. భారతదేశంలో రక్తపాతం జరగలేదు. ఒకరి దేవుడిని అవమానిస్తూ మరొకరు పుస్తకాలు రాశారు. అయినా దాన్ని గుర్తించలేని పరిస్థితిలో భారతదేశంలోని తాత్వికమతస్తులు వున్నారు.
సరిగ్గా అదే పరిస్థితి క్రైస్తవమతంలోనూ నెలకొని వుంది.
క్రైస్తవ మతంలోనూ రెండు సిద్ధాంతాల మధ్య వైరుధ్యం వుంది.
ఆచారాలను పాటించటం కాదు... గుణాలను పెంచుకోవాలని ఉపనిషత్తుల్లో.. తాత్విక మతం చెప్పిందో...
అలాగే క్రైస్తవంలో కూడా పాత నిబంధనలోని ఆచారాలను పక్కన పెట్టి... గుణాలను పెంచుకోవాలని... అప్పుడే... పరలోకంలోని దేవుడిని చేసుకోగలరని ఏసు తన బోధలో చెప్పారు.
తాత్విక బోధ మతాన్ని ఏసు ప్రతిపాదిస్తే...
దాన్ని పాత నిబంధనలోని ఆచారాల మతంగా మార్చేశారు. పోనీ వున్నదున్నట్టు అయినా ఆచారాలు పాటించారా? అంటే అదీలేదు. బలులను వ్యతిరేకించిన ఏసునే ఏకంగా బలి ఇచ్చేశారు.
ఇది కొంత ఆశ్చర్యంగా వుండవచ్చు. ఒక్కో అంశం ఇప్పుడు చర్చిద్దాం. అప్పుడు ఎవరికైనా ఈ విషయం స్పష్టమవుతుంది.

### మోషే చేతిలోని పాము... ఏసు అంటే అంగీకారమా? నిత్య జీవానికి బలా? బోధనా?

యోహాను 3: 14
14 అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో,
15 ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక ఆయన ద్వారా <u>**నిత్యజీవము పొందునట్లు**</u> మనుష్యకుమారుడు ఎత్తబడవలెను. (ఇత్తడి సర్పం)
**విశ్లేషణ:** ఇదే పుస్తకంలో నిత్యజీవం పై రాసిన అధ్యాయం చదివితే.. నిత్య జీవంకు ఏసు ఏం ప్రతిపాదించారో అవగాహన వస్తుంది. దానికి బలి అవసరమా? కాదా? స్పష్టం అవుతుంది.
అది ఓ వైపు వుంచితే... యోషేచేతిలో పాముతో ఏసును పోల్చారు ఇది సమ్మతమా?

### హోమ భస్మంగా ఏసు బలి...
### వారానికి ఒకరోజు వెళ్లేది ఏసును బలి ఇవ్వటానికా?

హెబ్రీయులకు 9 : 13 ఏలయనగా మేకలయొక్కయు, ఎడ్లయొక్కయు రక్తమును, మైలపడిన వారిమీద ఆవుదూడ బూడిదె చల్లుటయు, శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపర చినయెడల,
14 నిత్యుడగు ఆత్మద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించు కొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.
కొత్త నిబంధనలోని హెబ్రీయులకులో 9వ అధ్యాయం 13 పాయింట్ లో పేర్కొన్న మేకలు.. ఎద్దుల రక్తం... మైలపడిన వారిపైన ఆవుదూడ బూడిద చల్లటం... అలా శరీర శుద్ధి పొందటం... ఎక్కడ వుంది? అని చూస్తే... పాత నిబంధనలోని సంఖ్యాకాండంలో అధ్యాయం 19: 1 నుంచి 9 వరకు ఇలా వుంది...
1 యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెల విచ్చెను
2 యెహోవా ఆజ్ఞాపించిన ధర్మశాస్త్ర విధి యేదనగా, ఇశ్రాయేలీయులు కళంకములేనిదియు మచ్చ లేనిదియు ఎప్పుడును కాడి మోయ నిదియునైన యెఱ్ఱని పెయ్యను నీయొద్దకు తీసికొని రావలెనని వారితో చెప్పుము.
3 మీరు యాజకుడైన ఎలియాజరుకు దానిని అప్పగింపవలెను. ఒకడు పాళెము వెలుపలికి దాని తోలు కొనిపోయి అతని యెదుట దానిని వధింపవలెను.
4 యాజకుడైన ఎలియాజరు దాని రక్తములోనిది కొంచెము వ్రేలితో తీసి ప్రత్యక్షపు గుడారము ఎదుట ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెనుబీ
5 అతని కన్నుల ఎదుట ఒకడు ఆ పెయ్యను, దహింపవలెను. దాని చర్మమును మాంసమును రక్తమును పేడయును దహింప వలెను.
6 మరియు ఆ యాజకుడు దేవదారు కర్రను హిస్సోపును రక్త వర్ణపు నూలును తీసికొని, ఆ పెయ్యను కాల్చుచున్న అగ్నిలో వాటిని వేయవలెను.
7 అప్పుడు ఆ యాజకుడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో శిర స్నానము చేసిన తరువాత పాళెములో ప్రవేశించి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును.
8 దాని దహించిన వాడు నీళ్లతో తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో శిరస్స్నానము చేసి సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును.

9 మరియు పవిత్రుడైన యొకడు ఆ పెయ్య యొక్క భస్మమును పోగుచేసి పాళెము వెలుపలను పవిత్ర స్థలమందు ఉంచవలెను. పాపపరిహార జలముగా ఇశ్రా యేలీయుల సమాజమునకు దాని భద్రముచేయవలెనుబీ అది పాపపరిహారార్థ బలి.

## వారంలో ఒక రోజు ఏసు దహనబలి..
## నెలలో జీతం నుంచి దశమభాగం స్వీకారం...
## ఇలా ఏసును అవమానించవచ్చా?

పాత నిబంధనలో చెప్పినట్టు మేకను బలి ఇచ్చినట్టు...
పాప పరిహారం కోసం ఏసును వారంలో ఒక రోజు వెళ్లి బలి అర్పణలు చేసి వస్తే.. దాన్ని దహనబలి అంటారు.
ఇంతకంటే ఏసును అవమానించటం మరొకటి వుంటుందా?
ఏసును ఇలా వారం వారం బలి ఇచ్చినందుకు
దశమభాగం పుచ్చుకుంటారా?
ఏసును ప్రతివారం బలి ఇచ్చి పాపపరిహార బలిగా సమర్పించి...
అలా బలిసమర్పణ చేసినందుకు.. పాత నిబంధనలో ఎలాగైతే...
అప్పటి యాజకులు దశమభాగం జంతువు శరీరంలో భాగం తీసుకుంటున్నారో... అలా ఒక వ్యక్తి జీతంలో 10 శాతం నెలకు తీసుకుంటున్నారు. దీన్నే దశమభాగం అంటున్నారు.
ఏసును బలి చేసి... దశమభాగాన్ని తీసుకోవటం ఎంత దారుణం.. ఎంత అవమానం. ఏసును ఎంత అవమానించినట్టు. ఏసును ఇలా అవమానించవచ్చా? తెలిసి అవమానిస్తున్నారా? తెలియక అవమానిస్తున్నారా?



## పాప క్షమాపణ బాప్తిస్మం వల్లనా?
## ఏసును బలి ఇస్తేనా?

ఏసును బలిని నిత్యజీవం కోసమేకాదు... పాప పరిహారం కోసం కూడా అని కొత్త నిబంధనలోని ప్రవచనాల్లో రాశారు. పాప పరిహార బలి ఏసు అని ఎక్కడెక్కడ రాశారో క్లుప్తంగా తెలుసుకునే యత్నం చేద్దాం... వాటిని ఇప్పుడు చూద్దాం...
క్రీస్తు తన ప్రాయశ్చిత్తం, పునరుత్థానం మూలంగా ఆయనే పాపానికి ప్రాయశ్చిత్తం. యోహాను 1:29, " ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల".
1 యోహాను 3:5, " పాపములను తీసివేయుటకు ఆయన ప్రత్యక్షమయ్యెనని మీకు తెలుసును. ఆయనలో పాపమేమియు లేదు"
పాపానికి పరిహారం క్రీస్తు రక్తం ద్వారా పాపక్షమాపణ. ఎఫెసీ 1:7, "ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము మన అపరాధములకు క్షమాపణ కలుగుచున్నది."
1యోహాను 1:7, ".... ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును. పాపం చేయనివాడు లేడు, కనుక మనకందరికీ రక్షకుడు అవసరం,
రోమీయులకు 5 : 8 అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను.
5 : 9 కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింప బడుదుము.
5 : 10 ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణముద్వారా మనము దేవునితో సమాధాన పరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడు దుము.

## బాప్తిస్మానికి చెప్పిన కారణాల్లో పాప క్షమాపణ...

**విశ్లేషణ:**
ఏసుకు బాప్తిస్మం ఎందుకు? ఇప్పటికే చదువుకున్నాం. బాప్తిస్మం పాప పరిహారం కోసం అని వుంది. పాపాల్ని కడిగేసుకోవటానికి అని కూడా వుంది. అలాంటపుడు పాప పరిహారం కోసం ఏసును బలి ఇవ్వాలని ఎందుకు ప్రచారం చేశారు? ఓ సారి దిగువ ప్రవచనాలు చూడండి.
(మార్కు 1:4) బాప్తిస్మమిచ్చే యోహాను "అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము, మారుమనస్సు విషయమై బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను."
అపొ. కా 22/16 బాప్తిస్మం పొంది నీ పాపాల్ని కడిగి వేసుకో
పి) పాపాలను కడిగేసుకోవటం : చెపుతున్నారా? ఏసు ఏ పాపాలను కడిగేసుకోవటానికి బాప్తిస్మం తీసుకున్నారు? పాపాలను కడిగేసుకోవటానికి బాప్తిస్మం అయితే ఏసు పాపాలను కడిగింది ఎవరు? దేవుడు. అవునా? కాదా? దేవుడికే పాపాలను కడుగుతారని ఏసు తన ఆచరణ ద్వారా నిరూపిస్తే... పాప క్షమాపణ పేరుతో ఏసును బలి ఇచ్చినట్టు ప్రచారం చేయటం తగునా? మోసం కాదా?

## పాప విమోచనకు మారుమనస్సా? ఏసు బలా?

అపొస్తలుల కార్యములు3: 19
20 మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ "పాపములు తుడిచివేయబడు నిమిత్తమును" మారుమనస్సు నొంది తిరుగుడి

## ఎవరో పాపానికి మీ బిడ్డను బలి ఇస్తారా?

4 దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను.
విశ్లేషణ : ఎవరో పాపానికి ఏసుకు శిక్ష వేయటం ఏంటి? ఏసుపైన ప్రేమ వుంటే దీన్ని అంగీకరిస్తారా? ఒక జంతువు బదులు మరో జంతువు బలి ఇవ్వకూడదన్నపుడు ఈ బలులేంది?

## ఒక జంతువుకు బదులు
## ఇంకో జంతువు బలి ఇవ్వకూడదు...

1 కొరింథీయులకు
5:7 మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్తముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను

## ఒక మనిషి పాపానికి ఇంకో మనిషిని బలి ఇవ్వవచ్చా?

**విశ్లేషణ:** పాత నిబంధనలో మోషే రాసిన పుస్తకాల్లో బలి ఎలా ఇవ్వాలో చాలా వివరంగా వుంది. అందులో కొన్ని లేఖానాలు ఇలా వున్నాయి.

లేవీయకాండము 27
9 యెహోవాకు అర్పణముగా అర్పించు పశువులలో ప్రతిదానిని యెహోవాకు ప్రతిష్ఠితముగా ఎంచవలెను.
10 అట్టిదానిని మార్చకూడదు. చెడ్డదానికి ప్రతిగా మంచిదానినైనను మంచిదానికి ప్రతిగా చెడ్డదానినైనను, ఒకదానికి ప్రతిగా వేరొకదానిని ఇయ్యకూడదు.
ఇలా వున్నపుడు ఒక మనిషి చేసిన పాపానికి మరో మనిషిని ఎలా బలి ఇస్తాము? బలి సిద్ధాంతానికి కూడా ఇది వ్యతిరేకం కదా?

## బలి ఇస్తే దెయ్యాలకు ఇచ్చినట్టు... పౌల్
## ఏసును బలి ఇచ్చింది కూడా దెయ్యాలకేనా?

పాత నిబంధనలో పాప పరిహార బలి గురించి మనం చదువుకున్నాం. ఏసును పాప పరిహార బలిగా చెప్పారు. అయితే పౌల్ తన బోధలో... ఓ కీలకమైన విషయం చెప్పారు. పాత నిబంధన మేరకు బలి ఇస్తే... అది దెయ్యాలకు బలి ఇచ్చినట్టు అని... బలి ఇచ్చిన వాటిని తినవద్దని చెప్పారు. అలాంటపుడు ఏసు బలి ఇస్తే... అది కూడా దెయ్యాలకు ఇచ్చినట్టే కదా!
1 కొరింథీయులకు
10 : 20 లేదు గాని, అన్యజను లర్పించు బలులు దేవునికి కాదు దయ్యములకే అర్పించు చున్నారని చెప్పుచున్నాను. మీరు దయ్యములతో పాలి వారవుట నాకిష్టము లేదు. (పౌల్)
28 అయితే ఎవడైనను మీతో ఇది బలి అర్పింపబడినదని చెప్పినయెడల అట్లు తెలిపినవాని నిమిత్తమును మనస్సాక్షి నిమిత్తమును తినకుడి. (పౌల్)

## దశమభాగం తీసుకోవటం బలి అర్పితం కాదా?
## అది తీసుకోవచ్చా?

పౌల్ బలి ఇచ్చిన దాన్ని తినటానికి తీసుకోవద్దు అని చెప్పారు. ఇప్పుడు ఏసును బలి ఇచ్చి.. ప్రతి నెల దశమభాగం తీసుకోవటం... బలి ఇచ్చిన తరువాత బలి కోసం తీసుకున్నట్టు కదా! అలా తీసుకోవచ్చా?

## ఏసు రక్తం వల్ల క్షమాపణ
## ఏసును ఉరివేస్తే రక్తం ఎలా వస్తుంది?

ఎఫెసీయులకు
1: 7 దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమో చనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. (పౌల్)
**విశ్లేషణ:**
ఇక్కడ ఈ అంశం రాయటం ఇష్టం లేదు. అయినా ఏసు బోధను అనుసరించాల్సిన మతం.. ఆచారాలకు ప్రాధాన్యతనిస్తూ ఏసును అవమానిస్తున్నారు కాబట్టి అనివార్యంగా ఈ విషయాన్ని చెప్పాల్సి వస్తోంది. ఏసు మరణం ఎలా జరిగింది? శిలువపైన అని అందరూ అనుకుంటారు. అయితే బైబిల్‌లో ఏసును ఉరి వేసినట్టు రాసి వుంది. అప్పుడు పైన చెప్పినట్టు ఏసు రక్తంతో అపరాధాలకు క్షమాపణ ఎలా సాధ్యం? ఉరి అని ఎక్కడెక్కడ రాసి వుందో దిగువ చూడండి.
అపో-2 .... 5/3 మీరు మానుపై వేలాడ జేసి చంపిన ఏసును మన పితురుల దేవుడు లేపాడు.
అపొ 10: 39 ఆయన యూదుల దేశమందును యెరూషలేమునందును చేసిన వాటికన్నిటికిని మేము సాక్షులము. ఆయనను వారు మ్రానున వ్రేలాడదీసి చంపిరి.
40 దేవుడాయనను మూడవ దినమున లేపి
41 ప్రజలకందరికి కాక దేవునిచేత ముందుగా ఏర్పరచబడిన సాక్షులకే, అనగా ఆయన మృతులలోనుండి లేచిన తరువాత ఆయనతో కూడ అన్నపానములు పుచ్చుకొనిన మాకే, ఆయన ప్రత్యక్షముగా కనబడునట్లు అనుగ్రహించెను.
అపొ 13: 29 వారు ఆయనను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేర్చిన తరువాత ఆయనను మ్రానుమీదనుండి దింపి సమాధిలో పెట్టిరి.
13: 30 అయితే దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెను.
13: 31 ఆయన గలిలయనుండి యెరూషలేమునకు తనతోకూడ వచ్చిన వారికి అనేకదినములు కనబడెనుబీ వారిప్పుడు ప్రజల యెదుట ఆయనకు సాక్షులై యున్నారు.

## క్షమించటం ద్వారా పాపవిముక్తి...
## ఊది క్షమించే శక్తిని అప్పగించిన ఏసు...

యోహాను 19 : 19 ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసి కొనియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచిమీకు సమాధానము కలుగునుగాక అని వారితో చెప్పెను.
యోహాను 19 : 20 ఆయన ఆలాగు చెప్పి వారికి తన చేతులను ప్రక్కను చూపగా శిష్యులు ప్రభువును చూచి సంతోషించిరి.
యోహాను 19 : 21 అప్పుడు యేసుమరల మీకు సమాధానము కలుగును గాక, తండ్రి నన్ను పంపినప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని వారితో చెప్పెను.
యోహాను 19 : 22 ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది పరిశుద్ధాత్మను పొందుడి.
యోహాను 19 : 23 మీరు ఎవరి పాపములు క్షమింతురో అవి వారికి క్షమింపబడును. ఎవరి పాపములు మీరు నిలిచియుండ నిత్తురో అవి నిలిచియుండునని వారితో చెప్పెను.
**విశ్లేషణ :**
పాపవిముక్తి ఎలా అని చెప్పారు? క్షమించటం ద్వారా... పాప క్షమాపణ శక్తిని ఏసు కొందరికి ఊది ఇచ్చేసి వెళ్లిపోయారు. పాప క్షమాపణ పని ఇక ఎవరి వద్ద వుంది? మనం త్వరలో రాయబోయే "ఏసుబోధ"ను చదివితే స్పష్టంగా అర్థం అవుతుంది.

## బలి ఇచ్చిన కోడి.. మళ్లీ బతికి వస్తే...
## బలి ఇచ్చినట్టా...? ఇవ్వనట్టా?

ఒకరికి కోడి ఉచితంగా లభించింది. ఓ గుడి వద్ద ఆ కోడిని బలి ఇవ్వటానికి వెళ్లారు. కోడి కోసే వ్యక్తికి ఇచ్చారు. కోడిని కోశాను అన్నాడు. అయితే కోడి మళ్లీ బతికి... కంటి ముందు శరీరంతో పాటు తిరుగుతూ ఆహారం తినింది. రెక్కలు టప టప కొట్టి కూతవేసింది. ఇలా చాలా చేసింది. మీరు చెప్పండి... కోడిని బలి

ఇచ్చినట్టా?
కోడిని బలి ఇచ్చినట్టు... ఎవరైనా ఫీల్ అవుతారా? బలి ఇస్తే... అది శరీరంతో లేవకూడదు. శరీరంతో లేస్తే బలి ఇవ్వనట్టే.... అవునా? కదా?

## కోడి కోసిన వాడికి ప్రతి నెల సంపాదనలో పదిశాతం ఇవ్వాలా?

కోడి కోసిన వ్యక్తి... కోడిని కోశాను కాబట్టి... ప్రతి నెల వచ్చే జీతం నుంచి 10 శాతం చార్జీ చెల్లించమని అడిగితే... చెల్లిస్తారా? కోడి చనిపోలేదు కాబట్టి.. బలి ఇవ్వనట్టే కదా! మరి ఎందుకు కోసినందుకు నెల నెల 10 శాతం సంపాదనలో భాగం ఇవ్వాలి? అలా అడగటం.... ఇవ్వకపోతే... బలి ఇచ్చిన ఫలతం దక్కదని భయపెట్టి డబ్బులు గుంజుకోవటం తప్పాకాదా? పాపమా కాదా? ఎందుకంటే 10 ఆజ్ఞల్లో పక్కవాడి సొమ్మును గుంజుకోవద్దనేది ఒక ఆజ్ఞ. కాబట్టి దశమభాగం ఇవ్వాల్సిన పని లేదు.

## శరీరంతో 40 రోజులు వున్న ఏసు

ఏసును శిక్షించిన తరువాత... ఆయన మళ్లీ ఏం చేశారు? ఎవరెవరికి కన్పించారు. ఎలా కన్పించారు. ఏం చేశారు? ఇవ్వన్నీ చదివితే బలి సిద్ధాంతం ఎంత సహేతుకం కాదో స్పష్టం అవుతుంది.

లూకా 24:
33 ఆ గడియలోనే వారు లేచి, యెరూషలేమునకు తిరిగి వెళ్లగా, పదు నొకొండుగురు శిష్యులును వారితో కూడ ఉన్నవారును కూడివచ్చి
34 ప్రభువు నిజముగా లేచి సీమోనునకు కనబడెనని చెప్పుకొనుచుండిరి. వారిది విని
35 త్రోవలో జరిగిన సంగతులును, ఆయన రొట్టె విరుచుటవలన తమ కేలాగు తెలియబడెనో అదియు తెలియజేసిరి.
36 వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచి మీకు సమాధానమవుగాకని వారితో అనెను.
37 అయితే వారు దిగులుపడి భయాక్రాంతులై, భూతము తమకు కనబడెనని తలంచిరి.
38 అప్పుడాయనమీరెందుకు కలవరపడుచున్నారు? మీ హృద యములలో సందేహములు పుట్టనేల?
39 నేనే ఆయనను అనుటకు నా చేతులను నా పాదములను చూడుడి. నన్ను పట్టి చూడుడి, నా కున్నట్టుగా మీరు చూచుచున్న యెముకలును మాంస మును భూతమున కుండవని చెప్పి
40 తన చేతులను పాదము లను వారికి చూపెను.
41 అయితే వారు సంతోషముచేత ఇంకను నమ్మక ఆశ్చర్యపడుచుండగా ఆయనఇక్కడ మీయొద్ద ఏమైన ఆహారము కలదా అని వారినడిగెను.
42 వారు కాల్చిన చేప ముక్కను ఆయన కిచ్చిరి.
43 ఆయన దానిని తీసికొని వారియెదుట భుజించెను.

## తిరిగి లేచిన తరువాత ఎన్ని రోజులు జీవించి వున్నారు....? 40 రోజులు

అపొస్తు కార్యములు 1: 3 ఆయన శ్రమపడిన తరువాత నలువది దినములవరకు వారి కగపడుచు, దేవుని రాజ్యవిషయములనుగూర్చి బోధించుచు, అనేక ప్రమాణములను చూపి వారికి తన్నుతాను సజీవునిగా కనుపరచుకొనెను.

## ఏసు ఇంకా ఏమేమి చేశారంటే..

ఎ) ఊది కొందరికి పాప క్షమాపణ శక్తి నిచ్చారు (లూకా 19:22,23)
బి) యేసు వచ్చి ఆ రొట్టెను తీసికొని వారికి పంచిపెట్టెను. అలాగే చేపలనుకూడ పంచిపెట్టెను. (లూకా 21:13)

## పాప విముక్తికి ఉన్నతమైన వ్యక్తిని బలి ఇస్తే.. పాపం పెరుగుతుందా? తగ్గుతుందా?

పాప పరిహారం కోసం ఎవరైనా గుడి వద్ద దున్నపోతునో... కోడినో కొయ్యాలనుకున్నారు. అలా జంతువులను బలి ఇవ్వటమే ప్రశ్నకు గురవుతోంది. అయితే దేవుడితో మాట్లాడే వ్యక్తి... దేవుడి మాటలు వినబడే వ్యక్తిని... బలి ఇస్తే.. అప్పుడు పాపం పెరుగుతుందా? తగ్గుతుందా? కచ్చితంగా పెరుగుతుంది. ఇందులో సందేహం లేదు.
క్రైస్తవమతంలో "దశమభాగం" పిచ్చిలో పడి ఈ పనే చేస్తున్నారు. ద్వితీయోపదేశకాండ చివరిలో మోషే దశమభాగం తీసుకోవటాన్ని వ్యతిరేకించారు. ఇదే గ్రంథంలో పాత నిబంధన గురించి రాసిన అధ్యాయంలో వుంది చూడగలరు. పైగా అలా తీసుకున్న దశమభాగం బలిని పేదలకు ఇవ్వమని చెప్పారు. ఇప్పుడు కొందరు కోట్లు గడించేందుకు... తమ ఆస్తులు పెంచుకునేందుకు వినియోగించుకుంటున్నారు. తమ సౌక్యం కోసం... ఏసును బలి చేయటం కరెక్టా?

## ప్రవక్తల బలి క్షేమకరమా?

మత్తయి సువార్త 23.35 నీతిమంతు డైన హేబెలు రక్తము మొదలుకొని బలిపీఠమునకును, దేవాలయమునకును మధ్య మీరు చంపిన బరకీయ కుమారుడగు జెకర్యా రక్తమువరకు భూమిమీద చిందింపబడిన నీతి మంతుల రక్తమంతయు మీ మీదికి వచ్చును.
**విశ్లేషణ:** నీతిమంతుల రక్తం ఏం చేస్తుందో కూడా ఏసు చెప్పారు. అలాంటిపుడు ఏసు రక్తంతోనే ఆటలాడుకోవటం సబబా? ఏమవుతుంది?

## ఏసును బలి ఇవ్వటం ఏసుకు అంగీకారమా?

1. పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోనూ నీ పూర్ణ మనస్సుతోనూ నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునదియే.
2. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ధర్మశాస్త్రంలోని ప్రవక్తలకు ఆదారమై వుందని ఏసు చెప్పారు. ఆయన అంగీకరించిది ఇది. అలాంటి ఏసు బలులను సమర్థించారా?

3. మోషే చనిపోయాక ఏమయ్యారు? అనే అధ్యాయంలో ఏసు ఎలా జీవించారో వివరాలున్నాయి.

## సబ్బాత్ ను అంగీకరించని ఏసును..
## ప్రతి ఆదివారం బలి ఇవ్వటం కరెక్టా?

3. ఎ) ఆయన సబ్బాతును అంగీకరించలేదు. ఇప్పుడు కొందరు ఆదివారం, మరి కొందరు శనివారం పాటిస్తున్న ఆచారం... దాని వెనుక వివాదం కూడా అర్థరహితం. ఏసు తరువాత చాలా సంవత్సరాలకు రోమన్ చక్రవర్తి ప్రవేశ పెట్టిందే ఆదివారం ఆచారం. ఏసు అంగీకరించింది కాదు. ఏసు వారానికి ఒక రోజు దేవుడికి ప్రార్థన చేయటాన్ని అంగీకరించలేదు. ఆయన ఆచరించింది ఏమిటో చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ఆదివారం సెలవునూ అంగీకరించలేదు. పాత నిబంధనలో శనివారం ఆచారం వుండేది. ఆ రోజు వెళ్లి బలి ఇచ్చేవారు. ఏసు సబ్బాతును అంగీకరించలేదు అంటేనే... ఆ రోజు ఇచ్చే బలిని కూడా అంగీకరించనట్టే. అయితే ఆదివారం ఆదివారం వెళ్లి మనిషులు తమ పాప పరిహారం కోసం ఏసును బలి ఇవ్వటం కరెక్టా?

3. బి) పస్కా పండుగకు మోషే పెట్టిన నిబంధనలను ఏసు పాటించలేదు. ఎక్కడ నిర్వహించాలో అక్కడ నిర్వహించలేదు.

## ఏసు ఇచ్చిన చేప.. మోషే చెప్పిన బలికి అర్థమా?

3. సి) పస్కా కోసం ఏసు చేపలను ఇచ్చారు. చేప బలికి అర్థమా? చేప నీటిలో జీవిస్తుంది. మేక భూమిపైన నివసిస్తుంది. మనిషికి పాపాలకు ప్రాయశ్చితంగా పాత నిబంధనలో మేక అనే జీవాన్ని బలి ఇచ్చేవారు. ఏసు పస్కా ఆహారంగా మేక మాంసం ఇవ్వలేదు. మేకను పస్కా రూల్ ప్రకారం ఇస్తే ఎలా చేసి ఇవ్వాలి? అలా ఏసు పస్కా ఆహారం ఇచ్చారా? చేపను ఇచ్చారు. అంటే ఏమని అర్థం? ఏసు బలిని అంగీకరించలేదు.

3. డి) పస్కా పండుగకు ఏసు వస్తారా? రారా? అనే చర్చ కూడా వుంది. పస్కాను పాటించకపోవటం అంటే... బలిని అంగీకరించక పోవటం అని అర్థం

## హొషేయ, యెషయా గురించి
## ఏసు ఎందుకు చెప్పారు?

4. బలులను వ్యతిరేకించిన హొషేయ, యెషయా అనే ఇద్దరు పాత నిబంధన ప్రవక్తలను ఏసు తన బోధలో కోట్ చేశారు. దీన్ని బట్టి కూడా ఏసు బలిని అంగీకరించలేదు అని అర్థం అవుతోంది.

5. ధర్మశాస్త్రాన్ని, మోషేని కూడా కొత్త నిబంధనలో తీవ్రంగానే విమర్శ చేశారు. ఆ వివరాలను కూడా ఈ పుస్తకంలోని **"ధర్మశాస్త్రం చనిపోయిందా?"** అనే అధ్యాయంలో ఇప్పటికే చదువుకున్నాం. ఈ నేపథ్యంలో మోషే ప్రతిపాదించిన బలికి.. ఏసును బలి ఇవ్వటం... తద్వారా లబ్ధి పొందాలనుకోవటం ఏసును తీవ్రంగా అవమానించటమే అవుతుంది.

6. ఏసు శిష్యులుగా చెప్పుకునే వారు... వక్రీకరించి... కుట్ర పన్ని... బలి ఆచారాలు... సంప్రదాయాలను ఇలా ఏసును అవమానిస్తూ చొప్పించారు. అది కుట్రలో భాగం.

## ఏసును రోజూ చంపుతున్న సొంత మనుషులు..

ఈ ప్రపంచలోనే ఏ ఆధ్యాత్మిక ఉన్నతస్థితి సాధించిన వ్యక్తికి జరగని అన్యాయం ఏసుకు జరుగుతోంది. ఏసును శిక్షించాలా? వద్దా? అనే సంసయంతో శిక్ష విధించిన విధానం బైబిల్‌లో కన్పిస్తుంది.

అయితే ఏసు తమ వాడుగా చెప్పుకునే వారు ప్రతివారం ఏసును మళ్ళీ మళ్లీ బలి ఇస్తూనే వున్నారు. కొందరు రోజూ కూడా ఇలాంటి దుశ్చర్యకు పూనుకుంటూనే వున్నారు. 2000 సంవత్సరాలుగా ఈ తంతు ఓ ఆటలా సాగుతోంది. ఏసుపైన ప్రేమ వుంటే ఏసు బోధను ఆచరించటం చేయాలి. అంతే తప్ప ఇలా రోజూ బలి ఇవ్వటం దారుణం.

విశ్వగురువు ఆదేశంతో... అనుమతితో... "ఏసు బోధ"ను అందిస్తున్నాం. తప్పకుండా ఆధ్యాత్మిక స్పష్టతను కలిగిస్తుంది. ఇక ఈ గ్రంథంలో బైబిల్ గురించిన అధ్యాయాల్లో "తీర్పురోజు వెనుక వున్న రాజకీయం" గురించి తెలుసుకుందాం.

# మోషే చనిపోయాక ఏమయ్యారు?

## ప్రళయం... "తీర్పు రోజు" వెనుక రాజకీయం ఇదే...

యజ్ఞాలు చేసిన మోషే కూడా తీర్పు రోజు ఏసు ముందుకు రావాలి...

క్రైస్తవంలో ఆధ్యాత్మిక ఆటస్థాయి దాటి... ఆధ్యాత్మిక రాజకీయ స్థాయికి చేరిన అంశం. తీర్పు రోజు. ఇంతటి పదాలను ఉపయోగించక తప్పక పోవటం వల్లే " ఆధ్యాత్మిక రాజకీయం" అనే పదాన్ని శీర్షికలోనూ పరిచయం చేయాల్సి వచ్చింది.

ఏమా రాజకీయం..?

మనిషి పరిణామ క్రమంలో ఎన్నో అంశాలను నేర్చుకుంటూ వచ్చాడు. అలాగే ఆధ్యాత్మిక ప్రగతి కూడా. ఆయా కాలాల్లో ప్రవక్తలు చేసినమార్గ నిర్దేశాన్ని జనం నమ్మారు. తరువాత వచ్చిన వారు మరింత ముందుకు తీసుకెళ్లారు.

అంతమాత్రానా ఆదిమ మానవుల ఆధ్యాత్మిక చింతనను కించపరచటం.. వారిని వారి ఆత్మలను సయితం బానిసలుగా భావించవచ్చా?

### మనిషికి ఆది నుంచి ఆత్మ వుందా...? ఏసుతోనే... ఆత్మను దేవుడు సృష్టించాడా?

వేలాది సంవత్సరాల క్రితం... మనిషికి ఆత్మ వుందని తెలియదు. ఇప్పటికీ ఆత్మను నమ్మనివారున్నారు. అంగీకరించని వారున్నారు. ఆత్మ వుందని ఆదికాలంలోని వారికి తెలియదు...



అయితే మనిషిలో ఆత్మవుందని తెలుసుకున్న మనిషి సృష్టికి... ఆత్మ గురించి తెలియక అమాయకంగా వున్న ఆదిమమానవుడి సృష్టికి దేవుడు ఏమైనా తేడా చూపించి వుంటారా?

కచ్చితంగా లేదు. ఆదిలోనూ ఆత్మ మనిషిలో వుంది.

ఇప్పుడూ వుంది. తెలుసుకోవటం మాత్రమే కాస్త ఆలశ్యమైంది.

అవునా? కాదా?

ఆత్మ వుందని తెలుసున్న తరువాత ఆత్మను దేవుడు సృష్టించారా? ఆత్మ వుంది కాబట్టి తెలుసుకున్నారా?

ఏసుకు పుట్టుకతో ఆత్మ వుందా? ఆత్మ గురించి తెలుసుకున్న తరువాత ఏసుకు ఆత్మ వచ్చిందా?

### పాత నిబంధనలోని ప్రవక్తలకు ఆత్మలు లేవా?

ఇదంతా ఎందుకంటే... క్రైస్తవులు తమ పాత నిబంధనలోని ప్రవక్తలను సయితం అవమానించారు. పాత నిబంధనలోని ఆదాయం మొదలుకుని... మోషే .... దావీదు... వరకు అందరినీ వారు కొత్త నిబంధనలో అవమానించారు. ఎలా అవమానించారంటే.. వారి చావులపుడు ఏం రాసి వుందో ఆ రాతలను పట్టుకుని వారెవ్వరూ పరలోకంకు పోలేదు... అని వాదిస్తున్నారు. పాత నిబంధనలో ప్రవక్తల మరణం గురించి ఏం రాసి వుందంటే...

### లాజరు చేత "మోషే"ని అవమానించటం..

19 "ధనవంతుడొకుండెను. అతడు ఊదారంగు బట్టలను సన్నపు నారవస్త్రములును ధరించుకొని ప్రతిదినము బహుగా సుఖపడుచుండువాడు.

**విశ్లేషణ : వస్త్రపు రంగు చెప్పటం ద్వారా పాత నిబంధనలోని ఆచారాలను పాటించేవాడు ఆ దనవంతుడు అని చెపుతున్నారు.**

20 "లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై, ధనవంతుని యింటి వాకిట పడియుండి,"

21 అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొన గోరెను. అంతేకాకకుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను.

22 ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతల చేత అబ్రాహాము రొమ్మున ఆనుకొనుటకు కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను.

**విశ్లేషణ : లాజరు అబ్రాహాము వద్దకు... దనవంతుడు భూమిలో పాతి పెట్టబడ్డారు.**

23 అప్పుడతడు పాతాళములో బాధపడుచు కన్నులెత్తి దూరము నుండి అబ్రాహామును అతని రొమ్మున అనుకొని యున్న లాజరును చూచి-

24 "తండ్రివైన అబ్రాహామా, నా యందు కనికరపడి తన వ్రేలి కొనను నీళ్ళలో ముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము. నేను ఈ అగ్ని జ్వాలలో యాతన పడుచున్నానని కేకలు వేసి చెప్పెను."

25 "అందుకు అబ్రాహాము- కుమారుడా, నీవు నీ జీవిత కాలమందు నీ కిష్టమైన సుఖము అనుభవించితివి. ఆలాగుననే లాజరు కష్టము ననుభవించెనని జ్ఞాపకము చేసుకొనుము. ఇప్పుడైతే వాడిక్కడ నెమ్మది పొందుచున్నాడు, నీవు యాతన పడుచున్నావు"

26 "అంతేకాక ఇక్కడ నుండి మీ యొద్దకు దాటగోరువారు దాటి పోజాల కుండునట్లును అక్కడవారు మా యొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధము ఉంచబడియున్నదని చెప్పెను."

**విశ్లేషణ : దనవంతుడు పాపాగ్నిలో వుండి... గొంతు తడి చేసుకోవటానికి లాజరు వేలిని అడిగాడు... అబ్రాహాము వీలుకాదు. అడ్డుగా అగాధం వుందన్నారు.**

27 "అప్పుడతడు తండ్రీ, ఆలాగైతే నాకు అయిదుగురు సహోదరులున్నారు."

28 వారును ఈ వేదన కరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వానిని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను.

**విశ్లేషణ : తనలా తన అయిదు మంది తమ్ముళ్లు పాతాళంలో పడకుండా... లాజరును తన తండ్రి ఇంటికి పంపి... ఈ నిజాన్ని లాజరు చేత తన తండ్రికి.. తమ్ముళ్లకు తెలియజేయమని అబ్రాహామును, పాతాళంలోని దనవంతుడు కోరుతున్నాడు.**

29 "అందుకు అబ్రాహాము - వారియొద్ద మోషేయు ప్రవక్తలును ఉన్నారు. వారి మాటలు వినవలెనని అతనితో చెప్పగా,"

**విశ్లేషణ:** దనవంతుడి తండ్రి ఇంట్లోని తమ్ముళ్ల వద్ద మోషే, ఇతర పాత నిబంధన ప్రవక్తలు వున్నారు. అని అబ్రాహాలు చెప్పారు.

మోషే వారి ఇంట్లో ఎలా వుంటారు?

లాజరును ఏసు దేవుడి వద్ద కన్నీరు కార్చి... నువ్వు నన్ను పంపినట్టు ఈ జనం నమ్మాలంటే లాజరును బతికించమని ఏసు కోరితే... దేవుడు బతికించినట్టు యోహాను 11: 35-41లో రాశారు. అంటే ఏసు కాలానికి చెందిన లాజరు చనిపోవటం అంటే.. అప్పటికి వేలాది సంవత్సరాల క్రితమే.. మోషే లేదు కదా! అలాంటి మోషే.. దనవంతుడి ఇంట్లో ఎలా వుంటారు? వారి మాటలు వినమని అబ్రాహాము చెపుతారు.

30 "అతడు (దనవంతుడు) "తండ్రివైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు, మృతులలో నుండి ఒకడు వారి యొద్దకు వెళ్ళినయెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను."

31 అందుకతడు - మోషేయు ప్రవక్తలును చెప్పిన మాటలు వారు వినని యెడల మృతులలో నుండి ఒకడు లేచినను వారు నమ్మరు" అని అతనితో చెప్పెననెను.

**విశ్లేషణ : ఇక్కడ రెండు విషయాలు స్పష్టమవుతోంది.**

ఎ) మారు మనస్సు అంటే.. ఆత్మ వుందని... పరలోకం వుందనే భావన

**బి) లాజరు చనిపోయి బతికి... వారి ఇంటికి వెళ్లి... చెపితే నమ్ముతారు. వారి ఇంటి వద్దే కదా... లాజరు వుండేవారు. ఆయన చనిపోయింది వారికి తెలుసు కాబట్టి.. తిరిగి వెళ్తే చనిపోయిన వాడు తిరిగి వెళ్లినట్టు వారు గ్రహిస్తారు.**

**సి) మోషే...పాత నిబంధన ప్రవక్తలు ఆత్మ గురించి... పరలోకం గురించి చెపితే తప్పు... తన అయిదుగురు సహోదరులు... చనిపోయి లేచిన లాజరు వెళ్లి చెప్పినా.. నమ్మరు.**

**డి) అంటే మోషే... పాత ప్రవక్తలను ఫాలో అయ్యేవారికి... ఆత్మ వుందని... పరలోకం వుందని తెలియదు అని యోహాను తన ఈ ప్రవచనాల ద్వారా చెప్పారు.**

**ఈ రాతలు కూడా దైవ గ్రంథమేనా?**

**మోషేని అవమానించటానికి... పాత నిబంధన ప్రవక్తలను అవమానించటానికి యోహాను ఇంత రాయటం అవసరమా? ఇదంతా నిజమా? ఇలాంటి వచనాలు చదివినపుడు బైబిల్ నిజంగానే దైవ గ్రంథమా? అనే సందేహం ఎవరికైనా వస్తుంది.**

## ఆదామును అవమానించిన పౌల్

పాత నిబంధనలోని కీలకమైన మొదటి అయిదు గ్రంథాలు రాసిన మోషేను ఇలా కించపరచటమే కాదు... ఏకంగా ఆదాంను కూడా కించపరచటానికి కూడా ఏసు శిష్యులని చెప్పుకున్న వారు వెనుకాడలేదు.

1 కొరింథీయులకు

15: 45 ఇందు విషయమై ఆదామను మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింప చేయు ఆత్మ ఆయెను. (పౌల్)

46 ఆత్మసంబంధమైనది మొదట కలిగినది కాదు, ప్రకృతిసంబంధమైనదే మొదట కలిగినది. తరువాత ఆత్మసంబంధమైనది. (పౌల్)

**విశ్లేషణ :**

మోషే రాసిన ఆదాముకు ఆత్మలేదట.. కేవలం ప్రకృతి సంబంధమైనదట. చివరి ఆదాము ఏసు అట. ఏసు ఆత్మసంబంధమైనవాడట. ఇంకా పోను పోను ఆదామును పౌల్ మరింత అవమానిస్తాడు. చూడండి...

47 మొదటి మనుష్యుడు భూసంబంధియై మట్టినుండి పుట్టిన వాడు, రెండవ మనుష్యుడు పరలోకమునుండి వచ్చినవాడు. (పౌల్)

**విశ్లేషణ:**

ఆదాము మట్టినుంచి పుట్టాడట. ఏసు పరలోకం నుంచి వచ్చాడట.

48 మట్టినుండి పుట్టినవాడెట్టివాడో మట్టినుండి పుట్టినవారును అట్టివారే, పరలోకసంబంధి యెట్టివాడో పరలోకసంబంధులును అట్టి వారే. (పౌల్)

మట్టి నుంచి పుట్టిన ఆదాము లాంటి వారే... ఆదాముకు చెందిన సంతతి వారు..

పరలోకం నుంచి పుట్టిన ఏసు.. ఎలాంటి వారో... ఆయనకు చెందిన వారు... అలాంటి వారేనట. **ఇలా ఆదామును అవమానించినందుకు ఖురాన్ ఎలా స్పందించిందో అక్కడ చూద్దాం.**

## ఏసు వద్దకు మోషే... ఏలియా

మత్తయి (17:1-9)లో ఒక విషయం వుంది. మార్కు.. లూకాలు కూడా అదే విషయం తమ గ్రంథాల్లో రాశారు. తద్వారా వీరు ముగ్గురూ ఆధ్యాత్మిక ఆటకు తెరలేపారు.

అదేమంటే... ఏసు... ఓ ఎత్తైన కొండపైకి పేతురు, యాకోబు... ఏసు శిష్యుడు యోహానులతో వెళ్లారు.

మోషే.. ఏలియాలు... అక్కడ ఏసు వద్దకు వస్తారు.

అదే సమయంలో ఆకాశం నుంచి మోషే.. ఏలియాల సమక్షంలో... "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేను ఆనందిస్తున్నాను. ఈయన **"మాట' వినుడు"** అని ఒక శబ్దం మేఘం నుంచి పుట్టెను.

## దావీదు కుళ్లిపోయాడట...
## దేవుడు లేపిన వాడు... కుళ్లుపట్టలేదట...

మోషేను... ఆదామును ఎలా అవమానించారో చూశాం...

ఇప్పుడు పాత నిబంధనలో కీలకమైన ప్రవక్త.. దావీదును ఎలా ఏసు శిష్యులు తమ రాతలతో అవమానించారో చూద్దాం..

అపొ 13:36 దావీదు దేవుని సంకల్పము చొప్పున తన తరము వారికి సేవచేసి నిద్రించి..

అపొ 13: 37 తన పితరుల యొద్దకు చేర్చబడి కుళ్లిపోయెను గాని దేవుడు లేపినవాడు కుళ్లుపట్టలేదు.

దీనిపై ఖురాన్ ఎలా స్పందిస్తుందో అక్కడ చూద్దాం.

## పాత నిబంధన ప్రవక్తలు పరలోకం పోయారా?

ప్రవక్తల పుట్టుకను అవమానించింది ఇప్పటి వరకు చూశాం. ఇప్పుడు వారి మరణాలు... వారి పరలోక యాత్రలో ఎలాంటి అవమానాలు జరిగాయో చూద్దాం. నిజానికి పాత నిబంధనలో అప్పటి ప్రవక్తల మరణాన్ని ఎలా నమోదు చేశారో చూసి... ఆ తరువాత ఈ విషయం తెలుసుకుందాం.

## అబ్రహాం ఎక్కడకు వెళ్లారని రాశారు?

అబ్రాహాము వృద్ధాప్యంతో చనిపోయి, తన పితురుల వద్దకు చేర్చబడతారు. (ఆదికాండం 25.8)

## మోషే మృతి తరువాత...ఏమయ్యారు?

లేవీకాండం 31. అహరోను లాగే మోషే కూడా మృతి చెంది స్వజనుల వద్దకు చేరుకుంటారు.(32:50)

## పితురులతో చేరిన అహరోను...

మోషే అన్న అహరోను చనిపోతారు. ఆయన కుమారుడికి యాజకత్వం అప్పగిస్తారు. అహరోను తన పితురులతో చేరి.. అక్కడ చనిపోవును (లేవి కాండం 20: 22-26)

## యాకోబు... యేసేపు....

యేసేపు మృగంభారీనపడి మరణించాడని భావించి.. యాకోబు పడిన ఆవేదన... అతని కుమారు లందరును అతని కుమార్తె లందరును అతనిని ఓదార్చుటకు యత్నము చేసిరి. అయితే అతడు ఓదార్పు పొందనొల్లకనేను అంగలార్చుచు మ ృతుల లోకమునకు నా కుమారుని యొద్దకు (ఆదికాండము 37: 35)

పాత నిబంధనలో అబ్రాహామును కూడా పూడ్చిపెట్టినట్టేరాశారు. అలాగే అందరు ప్రవక్తలదీ నమోదు చేశారు.



## దావీదు పరలోకం పోయారా?

పొస్తలుల కార్యములు2 : 34 దావీదు పరలోకమునకు ఎక్కి పోలేదు.

## ఏసు మాత్రమే పరలోకానికి...

అపొ.కా 26/22 క్రీస్తు శ్రమపడి మృతుల పునరుత్థానం పొందేవారిలో మొదటివాడు. (అంటే గతంలో ఎవ్వరు పొందలేదు అని అర్థం)

1 కొరంథీయులకు 15 :20 ఇప్పుడైతే నిద్రించినవారిలో'' ప్రథమఫలముగా'' క్రీస్తు మ ృతులలోనుండి లేపబడియున్నాడు. (పౌల్)

## పాత ప్రవక్తలను అవమానించటానికే...
## తీర్పు రోజు రాజకీయం...

ఏసు శిష్యులు పాత ప్రవక్తలను అవమానించటమే కాదు.. వారి జననం.. మరణం... చివరకు వారు పరలోకంలోకి వెళ్లాంటే ఏసు పాదాలపై పడాలని తమ గ్రంథంలో రాసిపెట్టుకున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం...

## భూమి క్రింద ఉన్నవారు కూడా ఏసు ముందు మోకాళ్లపైన నిలబడాలని రాసుకోవాలనే... తీర్పు రోజు నిజం కాదు..

ఫిలిప్పీయులకు

2:9,10,11 అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, **భూమి క్రింద ఉన్నవారిలో గాని,** ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామ మునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను. (పౌల్)

విశ్లేషణ : వారి లక్ష్యం భూమి కింద వున్నవారే.. భూమి కింద వున్నవారు అంటే.. ఎవరు? ఆదాము నుంచి యాకోబు.. మోషే... అహరో... ఇలా అందరూ ఏసుకు ముందు వరకు వున్న ప్రవక్తలందరూ.. ఏసు ముందు మోకాళ్లపైన నిలబడి పరలోకానికి పంపమని ప్రార్థించాలి. ఇది దీని వెనుక వున్న అర్థం. అంతే తప్ప తీర్పురోజు నిజంగా ఎప్పుడో వస్తుందని కాదు..

## మృతులకు కూడా న్యాయాధిపతి అంటే మోషేకు కూడానా?

అపొ.కా 10: 42 ఇదియుగాక దేవుడు సజీవులకును **మృతులకును న్యాయాధిపతినిగా నియమించిన వాడు ఈయనే** అని ప్రజలకు ప్రకటించి ద ృఢసాక్ష్యమియ్యవలెనని మాకు ఆజ్ఞాపించెను.

## తీర్పు రోజు.. రెండవ రాకడ ఎన్ని లక్షల సంవత్సరాల తరువాత...?

ఏసు కంటే ముందు ప్రవక్తలుగా వుండి... చనిపోయిన వారు... పరలోకం పోవాలంటే... వారు... ఇంకా ఎన్ని సంవత్సరాల తరువాత.. ఏసు ముందు అలా మోకాళ్లపైన నిలబడాలి? ఇందుకు వారు తమ గ్రంథాల్లో రాసుకున్నవి ఏమంటే..

క్రీస్తు వచ్చినపుడు బతికించబడుతారు- 1కొరంథి 15:20-26

ఆయన కోసం పని చేసిన శరీరాలు మట్టిలో చెడిపోకుండా భద్రపరచబడతాయి. 1 థెస్సీ 4:13-17

ఎప్పుడో ఒక రోజు (అది ఎన్ని లక్షల సంవత్సరాలు అవుతుందో తెలియదు) దొంగలాగ ఏసు వస్తారు. అదే ఆయన రెండవ రాకడ తీర్పులు చెపుతారట.

## ఎందుకు ఏసుపై ఆదారపడాలి?

1 కొరంథీయులకు 15 :22 ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. (పౌల్)

1 కొరంథీయులకు 15 :23 ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును. ప్రథమ ఫలము క్రీస్తు. తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రది కింపబడుదురు. (పౌల్)

1 కొరంథీయులకు 15 : 24 అటుతరువాత ఆయన సమస్తమైన ఆధి పత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము వచ్చును. (పౌల్)

1 కొరంథీయులకు 15 :25 ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదముల క్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. (పౌల్)

1 కొరంథీయులకు 15 : 26 కడపట నశింపజేయబడు శత్రువు

మరణము. (పౌల్)
అపొ 17: 31 "ఎందుకనగా, తాను నియమించిన మనుష్యుని చేత నీతిని అనుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మ ృతులలో నుండి ఆయనను లేపి యుండినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు."

## ఖురాన్‌లో తీర్పు రోజును ఎలా తిప్పి కొట్టారు?

పాత నిబంధనలో... పూర్వ ప్రవక్తలను ఇలా ఏసు ముందు వంగాలని అవమానించటంపై ఖురాన్ ఎలా స్పందించింది. ఈ రాజీకీయానికి ఎలా సమాధానం చెప్పింది? ఇదే గ్రంథంలోని ఖురాన్ పుస్తకంలో తెలుసుకుందాం.

## తీర్పు రోజు గురించి రాసిన పౌల్ ఏం కోరుకున్నాడు...
## త్వరలో వెళ్లి కలుసుకోవాలనుకున్నాడు....

ఏసుకు ప్రత్యక్షంగా శిష్యుడు కాక పోయినా... పౌల్ కొత్త నిబంధనలో సగానికి పైగా పుస్తకాలు రాశాడు. ఏమంటే తన చేత ఏసు ఈ పనులు చేయిస్తున్నాడని చెప్పారు. ధర్మశాస్త్రాన్ని తీవ్రంగా విమర్శ చేయటం.. పాత ప్రవక్తలను అవమానించటం... ఇలా ఎన్నో దుందుడుకు పనులు చేసి ప్రపంచ అశాంతికి భీజం వేసిన పౌల్ అనే సౌల్ చివరి రోజుల్లో ఏంకోరుకున్నారంటే...
ఫిలిప్పీయులకు 1 : 22 అయినను శరీరముతో నేను జీవించుటయే నాకున్న పనికి ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు తోచలేదు. 23 ఈ రెంటి మధ్యను ఇరుకునబడియున్నాను. <u>నేను వెడలిపోయి క్రీస్తుతోకూడ నుండవలెనని నాకు ఆశయున్నది, అదినాకు మరి మేలు.</u>

## తీర్పురోజు నిజం అయ్యి...
## ఖురాన్... బైబిల్ చెప్పింది ఊహిస్తే...
## పరలోకంలో పరిస్థితి ఎలా వుంటుంది?

ఒకవేళ తీర్పు రోజు నిజమనే అనుకుందాం..
క్రైస్తవుల లెక్క ప్రకారం... భూమి పుట్టినప్పటి నుంచి ఈ క్షణం వరకు మరణించిన వారందరూ ఇంకా ఒక్కరు కూడా పరలోకానికి పోలేదు. ఇప్పుడు పరలోకంలో దేవుడు... ఏసు... ఆయన పరివార దేవతలు, ఖురాన్‌లో చెప్పింది కూడా కలుపుకుంటే... అందమైన కన్నులున్న కోట్ల కోట్ల మంది సుందరాంగిణులు (చనిపోయిన ప్రతి ఒక్కరికి మధువు సప్లై చేయలానికి వుంటారని రాసి వుంది కాబట్టి) పరలోకంలో వున్నారు. కోట్ల కోట్ల మంది ఎందుకంటే భూమి పుట్టినప్పటి నుంచి చనిపోయిన వారిని లెక్కలు వేస్తే... బైబిల్‌లెక్క ప్రకారం ఏసుకు ముందు 52 వ తరంలో ఆదాం జన్మించారు.
ఏసు తరువాత మరో 38 తరాలు. అంటే వంద తరాలకు ఆదాం నుంచి 100 తరాలకు వరకు మాత్రం ఎంత మంది పుట్టి, ఎంత మంది చనిపోయి వుంటారో లెక్కవేస్తే... 30,223 కోట్ల కోట్ల మంది... వంద తరాలకే అంత మంది... ఇక లక్ష సంవత్సరాలైనా ప్రళయం రాదనుకో...అప్పుడు ఎంత మంది చనిపోయి వుంటారు లెక్కవేస్తే...ఆ సంఖ్య అందరికీ చెప్పలేము
అంత మంది సుందరాంగిణులు పరలోకంలో అక్కడ వుండాలి. కాబట్టి... ఏ రోజైనా తీర్పు రోజు వస్తుందని ఎప్పటికప్పుడు సుందరాంగిణులు అక్కడ సిద్ధం అవుతూ వుండాలి. పరలోకంలో సుందరాంగిణులు... చనిపోయిన ఆత్మలు భూమిపైన... రోజు రోజుకు పెరిగి.. పెరిగి... పెరిగి పోతూనే వుండాలా? తీర్పు రోజే రాలేదంటే... అప్పుడు?

## ఏసు మాత్రం పరలోకం ముందుగా వెళ్లిపోవచ్చా?

తనను నమ్ముకున్న వారికోసం ఏసు మరణించారు అని చెపుతారు. బాగానే వుంది. కాసేపు నిజమని అనుకుందాం.
బలి గురించి కూడా చర్చించాం. సహజంగా... ఆధ్యాత్మిక గురువులు తాము ఆచరించిన మార్గం చెప్పి పోతారు. ఇతరులకు మార్గ దర్శకంగా వుండాలి. ఆ మార్గం పాటించి.. వారూ పరమాత్ముని చేరుకోవాలి. కొందరు గురువులు.. దగ్గరుండి.. ఎన్ని జన్మలైనా మార్గదర్శనం చేస్తూ వుంటారు.ఏసు వీటికి భిన్నంగా భూమిలో తన వారిని వదిలేసి... తాను మాత్రంపైకి వెళ్లి కూర్చుంటే... స్వార్థం కాదా? ఏసు అలా చేస్తారా? ఏసు బోధ చేసినందుకు అర్థం వుందా? <u>ఏసు బోధను సరిగ్గా అర్థం చేసుకోక పోవటం వల్లే ఈ అపార్థాలన్నీ... సంవత్సరాల తరువాత రాబోయే ప్రశ్నకు ఇప్పుడే సమాధానం చెప్పటం విశ్వగురువు గారి లక్ష్యం.</u>

## బలి ఎన్ని లక్షల సంవత్సరాలకు ఫలితం ఇస్తుంది?

(బలి సిద్ధాంతం తప్పు అని... ఏసును అవమానించటం అని "వేద బలికి... ఏసు బలి"లో సవివరంగా చర్చించాం) అయినా... కేవలం ఓ చర్చలో భాగంగా ఏసును పాప పరిహారబలి అనుకుందాం... తీర్పు రోజును కూడా నమ్ముతాం..
ఏసును పాప పరిహార బలిగా అర్పిస్తే... ఇప్పటికే వేలాది సంవత్సరాలుగా ప్రతి ఆదివారం కోట్లది మంది ఏసును అలా బలి ఇస్తూనే వున్నారు. చనిపోయారు. ఇలా చనిపోయిన వారు... ఇకపైన చనిపో బోయేవారు... ఎప్పుడు పరలోకం చేరుకుంటారు? పవిత్రమైన బలి ఎప్పుడు ఫలితం ఇస్తుందో కూడా తెలియదు. అవునా? కాదా? పరలోకానికి తీసుకువెళ్లేందుకు... ఎన్ని లక్షల సంవత్సరాలు పడుతుందో కూడా తెలియని బలి ఎందుకు? అలాంటి బలిని అంగీకరించాలా? బోధను సరిగ్గా అర్థం చేసుకోవాలా? తీర్పు రోజు.. ఏసు రెండవ రాకడ అబద్ధం.. ఏసు బోధలను అర్థం చేసుకుని ఆచరించటం మాత్రమే ఏసుకు నిజంగా ఇచ్చే గౌరవం. పూర్వపు ప్రవక్తలను అవమానించాలని ఆ రోజుల్లో రాసిన తీర్పురోజు గురించి ఇంకా ప్రచారం చేస్తే... మరి కొన్ని వేల సంవత్సరాల తరువాత కూడా ఇప్పుడు ప్రచారం చేస్తున్న విధంగా భూమి నాశనం అయిపోయి... తీర్పు రోజు రాదు. అప్పుడు పరిస్థితి ఏమిటి? క్రైస్తవ మత పెద్దలు ఆలోచించుకోవాలి.

## తీర్పు రోజు గురించి భగవద్గీత ఏం చెప్పింది?

తీర్పు రోజు గురించి, మరణం తరువాత జీవితం గురించి భగవద్గీత ఏం చెప్పింది? ప్రత్యేక గ్రంథంగా భగవద్గీతను ఇచ్చాం. అందులో చూడగలరు.

# ఏసు శిష్యుల మధ్య పరస్పర ప్రేమ లేదా?

పూర్వకాలం ఇప్పట్లోలా ఏమి చెప్పదలుచుకున్నది చెప్పటానికి టెక్నాలజీ లేదు. ఏ గురువుకైనా శిష్యులు ఎలాంటి వారు అనే దాన్ని బట్టి ఆ గురువు బోధ సరైన రీతిలో చేరుతుంది. (ఏసు తనకు తాను గురువుగా కూడా అంగీకరించలేదు). ఏసు ఎదుర్కొన్న పరిస్థితిని అర్థం చేసుకోవటానికి ఆయన శిష్యులు ఎలాంటి వారో... చూద్దాం... బైబిల్ కొత్త నిబంధనలో సమాధానం లభిస్తోంది. ఒక్కో అంశం చూద్దాం.

యోహాను 13: 34 మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించి నట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను.

యోహాను 13: 35 మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైనయెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.

**విశ్లేషణ: ఏసు కొత్త ఆజ్ఞ ఇవ్వటం అంటే... ఏసు శిష్యుల మధ్య పరస్పర ప్రేమ అప్పటికే లేదని అర్థం అవుతోంది.**

## పరస్పర ప్రేమే కాదు. ఏసు పట్ల కూడా ప్రేమలేదు

యోహాను 13: 33 పిల్లలారా, యింక కొంతకాలము మీతో కూడ ఉందును, మీరు నన్ను వెదకుదురు, నేనెక్కడికి వెళ్లుదునో అక్కడికి మీరు రాలేరని నేను యూదులతో చెప్పినప్రకారము ఇప్పుడు మీతోను చెప్పుచున్నాను.

యోహాను 13: 36 సీమోను, పేతురు ప్రభువా, నీవెక్కడికి వెళ్లు చున్నావని ఆయనను అడుగగా యేసునేను వెళ్లు చున్నచోటికి నీవిప్పుడు నావెంట రాలేవుగాని, తరువాత వచ్చెదవని అతనితో చెప్పెను.

యోహాను 13: 37 అందుకు పేతురు ప్రభువా, నేనెందుకు ఇప్పుడు నీ వెంట రాలేను? నీ కొరకు నా ప్రాణముపెట్టుదునని ఆయనతో చెప్పగా

యోహాను 13: 38 యేసు **"నా కొరకు నీ ప్రాణము పెట్టుదువా? 'ఆయనను ఎరుగనని నీవు ముమ్మారు చెప్పకముందు కోడికూయదని' నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను."**

విశ్లేషణ : ఏసు శిష్యులకు పరస్పరం ప్రేమ లేక పోవటమే కాదు. ఏసు పట్ల కూడా ప్రేమ లేదు అని అర్థం అవుతోంది.

## పరలోకంలో మీకు స్థానం చూసుకువస్తానంటే..
## "తండ్రి" ని చూపించు చాలన్న పిలిప్పు

యోహాను 14 : 2 నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను.

యోహాను 14 : 3 నేను వెళ్లి మీకు స్థలము సిద్ధ పరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును.

8 అప్పుడు ఫిలిప్పు ప్రభువా, తండ్రిని మాకు కనబరచుము, మాకంతే చాలునని ఆయనతో చెప్పగా

**విశ్లేషణ:**

ఎ) పైలోకంలోకి తీసుకుపోతాను, అక్కడ నివాసం ఇస్తాను అని చెప్పినా... అదంతా వద్దు తండ్రిని చూసే మార్గం చెప్పు అనే ఏసు శిష్యులు ఏసును కోరారు. బోధను ఆచరించటం... ఆ ప్రభావంతో తండ్రికి దగ్గర కావటం... ఎలాగో నేర్పే క్రమంలో ఏసు బయటవారితో సమస్యలు ఎదుర్కోవటమే కాదు.. తాను ఎంచుకున్న శిష్యుల నుంచి కూడా సంపూర్ణ సహకారం పొందిన దాఖలాలు కన్పించటం లేదు.

## ఏసు వుండగానే...
## శిష్యుల మధ్య తరువాత ఎవరనే ప్రశ్న...

లూకా 22 : 22 నిర్ణయింపబడిన ప్రకారము మనుష్యకుమారుడు పోవు చున్నాడుగాని ఆయన ఎవరిచేత అప్పగింపబడుచున్నాడో ఆ మనుష్యునికి శ్రమయని చెప్పెను.

లూకా 22 : 23 వారు ఈ పనిని చేయబోవువాడెవరో అని తమలోతాము అడుగుకొనసాగిరి.

లూకా 22 : 24 తమలో ఎవడు గొప్పవాడుగా ఎంచబడునో అను వివాదము వారిలో పుట్టగా

లూకా 22 : 25 ఆయన వారితో ఇట్లనెను అన్యజనములలో రాజులు వారిమీద ప్రభుత్వము చేయుదురు. వారిమీద అధికారము చేయువారు ఉపకారులనబడుదురు.

లూకా 22 : 26 మీరైతే ఆలాగు ఉండరాదు. మీలో గొప్పవాడు చిన్నవానివలెను, అధిపతి పరిచారకుని వలెను ఉండవలెను.

27 గొప్పవాడెవడు? భోజనపంక్తిని కూర్చుండువాడా పరిచర్యచేయువాడా? పంక్తినికూర్చుండు వాడే గదా? అయినను నేను మీ మధ్య పరిచర్య చేయు వానివలె ఉన్నాను.

28 నా శోధనలలో నాతో కూడ నిలిచి యున్నవారు మీరే.

విశ్లేషణ : ఏసు వెళ్లిపోతాను అంటే ఆయన శిష్యుల మధ్య ఆ తరువాత ఎవరు గొప్పవారు? అనే చర్చ కన్పిస్తోంది. **ఇదే చర్చ ఈ గురువుకు.. శిష్యుడికి మధ్య జరిగినా వారు తట్టుకోగలరా? కానీ ఏసు.. చాలా ఓపికగా... వారికి సరైన దారి చెప్పే యత్నం చేశారు. ఇదే ఏసు వ్యక్తిత్వం... బోధ ఆచరణకు గీటురాయి.**

## శిష్యులకు తీర్పులు తీర్చే బాధ్యత

మోషే తన వద్దకు సమస్యలతో వచ్చే వారికి తీర్పులు తీర్చారు. కొంతకాలానికి న్యాయనిపుణులను నియమించారు.

ఏసు తాను తీర్పులు తీర్చటానికి రాలేదని స్పష్టంగా చెప్పారు. బోధపైన, జీవిత ఆచరణపైనే దృష్టి పెట్టారు. అయితే తన శిష్యులకు మాత్రం... తీర్పుల బాధ్యత ఇచ్చారు.

29 గనుక నాతండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా నా రాజ్యములో నా బల్లయొద్ద అన్నపానములు పుచ్చుకొని,

30 సింహాసనముల మీద కూర్చుండి ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి మీరు తీర్పుతీర్చుటకై, నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను.

## ఏసు మతం తీసుకున్న వారి నుంచి ఆస్తులు లాక్కున్న పేతురు

అపోస్తులుల కార్యములను లూకా అనే వైద్యుడు రాశారు. ఆయన అప్పట్లో ఏం జరిగిందో తన పుస్తకంలో నోట్ చేశారు. అందులో.. (అపో. కా 4/37నుంచి 5/11 వరకు)

పొలాలు అమ్మి డబ్బు మొత్తం పేతురు పాదాలు వద్ద పోయాలి, కొంత పోసినందుకు అననీయ,సప్పీర దంపతులు ప్రాణాలు పోతాయి.

పేతురు వారి ఆస్తులు అమ్మి పాదాలపై పోయించుకోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం...

అపోస్తలుల కార్యములు 4 : 34 "భూములైనను, ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టుచుండిరి."

35 వారు ప్రతి వానికి వానివాని అక్కర కొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువ లేకపోయెను.

36 కుప్రలో పుట్టిన లేవీయుడగు యోసేపు అను ఒకుండెను. అతనికి అపొస్తలులు హెచ్చరిక పుత్రుడు అనగా ఆదరణ పుత్రుడు అను అర్థమిచ్చు బర్నబా అను పేరు పెట్టియుండిరి.

37 "ఇతడు భూమిగలవాడైయుండి దానిని అమ్మి, దాని వెల తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను."

అపొస్తలుల కార్యములు 5 : 1 అననీయ అను ఒక మనుష్యుడు తన భార్యయైన సప్పీరాతో ఏకమై పొలమమ్మెను.

2 భార్య యెరుకనే వాడు దాని వెలలో కొంత దాచుకొని కొంత తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టెను.

3 "అప్పుడు పేతురు - అననీయా, నీ భూమి వెలలో కొంత దాచుకొని పరిశుద్ధాత్మను మోసపుచ్చుటకు సాతాను ఎందుకు నీ హృదయమును ప్రేరేపించెను?"

4 "అది నీ యొద్దనున్నప్పుడు నీదే కదా? అమ్మిన పిమ్మట అది నీ వశమైయుండలేదా? ఎందుకు ఈ సంగతి నీ హృదయములో ఉద్దేశించుకొన్నావు? నీవు మనుష్యులతో కాదు, దేవునితోనే అబద్ధమాడితివని వానితో చెప్పెను."

5 అననీయ ఈ మాటలు వినుచునే పడి ప్రాణము విడువగా వినిన వారికందరికిని మిగుల భయము కలిగెను.

6 అప్పుడు పడుచు వారు లేచి వానిని బట్టతో చుట్టి మోసికొనిపోయి పాతిపెట్టిరి.

7 ఇంచుమించు మూడుగంటల సేపటికి వాని భార్య జరిగినది ఎరుగక లోపలికి వచ్చెను.

8 అప్పుడు పేతురు - మీరు ఆ భూమిని ఇంతకే అమ్మితిరా? నాతో చెప్పుమని ఆమెను అడిగెను. అందుకామె - అవును - ఇంతకే అని చెప్పెను.

9 "అందుకు పేతురు - ప్రభువు యొక్క ఆత్మను శోధించుటకు మీరెందుకు ఏకీభవించితిరి? ఇదిగో నీ పెనిమిటిని పాతిపెట్టిన వారి పాదములు వాకిటనే యున్నవి, వారు నిన్నును మోసుకొని పోవుదురని ఆమెతో చెప్పెను."

10 వెంటనే ఆమె అతని పాదములయొద్ద పడి ప్రాణము విడిచెను. ఆ పడుచువారు లోపలికి వచ్చి ఆమె చనిపోయినది చూచి ఆమెను మోసికొని పోయి అమె పెనిమిటి యొద్ద పాతిపెట్టిరి.

11 సంఘమంతటికిని ఈ సంగతులు వినిన వారికిని మిగుల భయము కలిగెను.

## ఉన్నదున్నట్టు బోధించిన అపొల్లో బోధలు ఎక్కడ?

బైబిల్‌లో సగానికి పైగా పౌల్ రాసిందే. ఇతను నేరుగా ఏసు శిష్యుడు కాదు. అయితే పౌల్ కు దీటుగా ఏసు బోధను ప్రచారం చేసిన అపొల్లో గురించి లూకా తన అపొస్తు కార్యాములులో నోట్ చేశారు. ఆ వివరాలు.

అపొ.కా 18 : 24 <u>అలెక్సంధ్రియ వాడైన అపొల్లో</u> అను నొక యూదుడు ఎఫెసునకు వచ్చెను. అతడు విద్వాంసుడును లేఖనములయందు ప్రవీణుడునై యుండెను.

అపొ.కా 18 : 25 "అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది, <u>తన ఆత్మ యందు తీవ్ర పడి యోహాను బాప్తిస్మము మాత్రమే తెలిసికొనిన వాడైనను, యేసుని గూర్చిన సంగతులు వివరముగా ఉన్నది ఉన్నట్లు... బోధించుచు</u> సమాజమందిరములలో ధైర్యముగా మాటలాడనారంభించెను."

బైబిల్ ను క్రోడీకరించినపుడు అపొల్లో బోధలను ఎందుకు బైబిల్‌లో స్థానం కల్పించలేదు? పౌల్‌వాడు... అపొల్లువాడుగా కూడా ఆ రోజుల్లో.. జనంలో చీలిక కూడా వచ్చినట్టు లూకా నమోదు చేశారు. అలాంటి అపొల్లో బోధలు బైబిల్‌లో లేక పోవటం గమనించదగ్గ విషయం.

10. యూదా పాత్రపై భిన్న వాదనలు

## ఏసు తినిపించిన రొట్టె తిని "సైతాన్" బారీన పడిన యూదా

కొత్త నిబంధనలో ఏసును అప్పగించిన యూదా పాత్రపైన తీవ్రమైన చర్చ వుంది. యూదా ఎందుకు అలా చేస్తారు? ఆ తరువాత ఆయన ఏమవుతారు? వంటి అంశాలపై బైబిల్‌లోనే భిన్నంగా ఆయన శిష్యులు రాశారు. ముత్తయి, లూకా, మార్కు ఈ ముగ్గరు యూదా డబ్బుల కోసం ఆశపడి యూదా ఆ పని చేశాడని రాస్తే యోహాను మాత్రం అందుకు పూర్తి భిన్నంగా రాశారు. ఆ వివరాలు దిగువ ఇస్తున్నాం. అంటే ఏసు ముఖ్య శిష్యుల్లోని భిన్నత్వాన్ని పరిశీలించటమే... ఇక్కడ మనకు కీలకమైన అంశం.

యోహాను 13 : 21 యేసు ఈ మాటలు పలికిన తరువాత ఆత్మలో కలవరపడి - "మీలో ఒకడు నన్ను అప్పగించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని రూఢిగా చెప్పెను.

యోహాను 13 : 22 "ఆయన ఎవరిని గూర్చి యీలాగు చెప్పెనో అని శిష్యులు సందేహపడుచు ఒకరితట్టు ఒకరు చూచుకొనుచుండగా,"

23 ఆయన శిష్యులలో యేసు ప్రేమించిన యొకడు యేసు రొమ్మున ఆనుకొనుచుండెను.

24 గనుక ఎవరిని గూర్చి ఆయన చెప్పెనో అది తమకు చెప్పుమని సీమోను పేతురు అతనికి సైగచేసెను.

25 "అతడు యేసు రొమ్మున ఆనుకొనుచు - ప్రభువా, వాడెవడని ఆయనను అడిగెను."

26 "అందుకు యేసు - నేనొక ముక్క ముంచి ఎవని కిచ్చెదనో వాడే అని చెప్పి, ఒక ముక్క ముంచి సీమోను కుమారుడగు

ఇస్కరియోతు యూదాకిచ్చెను."
27 "వాడు ఆ ముక్క పుచ్చుకొనగానే సాతాను వానిలో ప్రవేశించెను. యేసు- "నీవు చేయుచున్నది త్వరగా చేయుము" అని వానితో చెప్పగా,"
28 ఆయన ఎందునిమిత్తము అతనితో అలాగు చెప్పెనో అది భోజనమునకు కూర్చుండిన వారిలో ఎవనికిని తెలియలేదు.
యోహాను 13 : 29 "డబ్బు సంచి యూదా యొద్ద ఉండెను గనుక పండుగకు తమకు కావలసిన వాటిని కొనుమని యైనను, బీదలకేమైన ఇమ్మనియైనను యేసు వానితో చెప్పినట్లు కొందరనుకొనిరి."

**విశ్లేషణ:**

ఎ) రొమ్ముపైన ఆనుకుని వున్నది యూదానేనా?

బి) ఏసు ఇచ్చిన రొట్టే తినిన కారణం సైతాను యూదాలో దూరి ఏసును పట్టి ఇచ్చేలా చేసింది తప్ప. అందుకు యూదా కారణం కాదు.

సి) పైగా సైతాను దూరిన తరువాత నువ్వు చేయాలనుకుంటున్నది త్వరగా చెయ్యి అని ఏసు తొందర పెట్టెను.

డి) యూదా వద్ద వున్నది ఎవరో అతన్ని అవినీతి పరుడిని చేసి, ఏసును పట్టి ఇవ్వటానికి ఇచ్చిన డబ్బు కాదు. పండుగ ఖర్చులు.. పేదలకు ఇవ్వటానికి ఏసు ఇచ్చినది అని చెప్పటం ఈ పుస్తక రచయిత ఉద్దేశం.

ఇ) ఏసు మరణానికి యూదులు కారణం కాదు. ఏసు ఇచ్చిన రొట్టే అని యోహాను స్పష్ట పరుస్తున్నాడు.

## దేవాలయాన్ని కాదు... ఏసు తన శరీరాన్ని లేపుతానన్నది...

ఏసు మరణానికి ప్రధాన అభియోగం... ఏసు దేవాలయాన్ని పడగొట్టి... మూడు రోజుల్లో లేపుతానని అన్నారని కదా... అయితే ఆ విషయంలో యోహాను భిన్నమైన వాదనను తన పుస్తకంలో నమోదు చేశారు.

2: 19 యేసు ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదునని వారితో చెప్పెను.

2: 20 యూదులు ఈ దేవాలయము నలువదియారు సంవత్సరములు కట్టిరే నీవు మూడు దినములలో దానిని లేపుదువా అనిరి.

2: 21 అయితే ఆయన తన శరీరమను దేవాలయమునుగూర్చి యీ మాట చెప్పెను.

2: 22 ఆయన మృతులలోనుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, లేఖనమును యేసు చెప్పిన మాటను నమ్మిరి.

**విశ్లేషణ:** ఏసు తన శరీరాన్ని పడగొట్టినా.. మూడు రోజుల్లో తిరిగి లేపుతాను అని చెప్పారని ఈ పుస్తక రచయిత అభిప్రాయం. అయితే ఏసు దేవాలయాన్ని కూలుస్తానన్నాడని ఏసు భక్తులు భావించి.. ఏసు వెళ్లిపోయాక... చాలా సంవత్సరాలకు... నిజంగానే ఆ తరువాత జెరుసులేంలోని మోషే సంకల్పంతో నిర్మించిన పెద్ద ఆలయాన్ని కూలగొట్టేశారు. ఇప్పటికీ ఆ ఆలయం శిథిలస్థితిలో వుంది. ఇలా ఏసు శిష్యుల అంశంలో కొన్ని అంశాలను మనం తెలుసుకున్నాం. ఇప్పుడు కొత్త నిబంధనలోని విష్వక్సేనుల వారి గురించి "బైబిల్‌లో విశ్వగురువు గారి ప్రస్తావన" ను తెలుసుకుందాం.

# బైబిల్‌లో విష్వక్సేనుల వారి ప్రస్తావన

## లోకానికి కనిపించని సత్యస్వరూపి ద్వారా జ్ఞానబోధ

యోహాను 14: 16 నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపి యగు ఆత్మను మీకనుగ్రహించును.

17 లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు. మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడ నివసించును, మీలో ఉండును.

యోహాను 14: 26 ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.

యోహాను 14: 30 ఇకను మీతో విస్తరించి మాటలాడను. ఈ లోకాధికారి వచ్చుచున్నాడు. నాతో వానికి సంబంధమేమియులేదు.

యోహాను 15: 26 తండ్రియొద్దనుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును.

16:7 అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుటవలన మీకు ప్రయోజనకరము. నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు. నేను వెళ్ళినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును.

16:8 ఆయన వచ్చి, పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొనజేయును.

16:9 లోకులు నాయందు విశ్వాస ముంచలేదు గనుక పాపమును గూర్చియు,

16:10 నేనుతండ్రి యొద్దకు వెళ్లుటవలన మీరిక నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు,

16:11 ఈ లోకాధికారి తీర్పు పొంది యున్నాడు గనుక తీర్పును గూర్చియు ఒప్పుకొన జేయును.

16:12 నేను మీతో చెప్పవలసినవి ఇంకను అనేక సంగతులు కలవు గాని యిప్పుడు మీరు వాటిని సహింప లేరు.

16:13 అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యము లోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును.

16 : 14 ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును.

16 15 తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని.

### మళ్లీ మరో ఆధ్యాత్మిక ఆట ఆడటానికి కాదు ఈ పుస్తకం....

జి) వేదాల్లోని దేవుడిని పురాణాల రాతలతో కించపరిచారు. ఇంద్రుడి స్థాయిని దిగజార్చి ఇలా తప్పుడు కథలు రాశారు. ఆచారాలు ప్రధానమని చెప్పే "వైదిక మతం"పైన ప్రజల్లో ఏహ్య భావం కలగాలనే ఇలా వక్రీకరణలు జరిగాయి. పురాణాల్లో "వైదికం"కు "తాత్విక మతానికి" కూడా ఇలాగే పురాణాల రూపంలో యుద్ధం జరిగింది. రాతలు రాసుకున్నారు. ఒకరి దేవుళ్లను ఒకరు అవమానించుకుని రాసుకున్న రాతలు నిజం కాదు. వక్రీకరణలు. ఇది చెప్పటానికే బైబిల్ లో కూడా ఇలాగే రాతల యుద్ధం జరిగింది అని చెపుతున్నాం.

అంతేతప్ప బైబిల్ ను అవమానించి... మళ్లీ మరో ఆధ్యాత్మిక ఆట ఆడటానికి కాదు. ఆధ్యాత్మిక రాజకీయాలు... ఆటలన్నీ ముగిసిపోవాలి.

అందరూ ఏసులా భగవంతుడికి దగ్గరకావాలి. అందుకు ఏసు బోధను సవ్యంగా అర్థం చేసుకోవాలి. మనం అందించబోయే "ఏసు బోధ" గ్రంథం క్రైస్తవులకు ఎంతో ఉపయుక్తం అవుతుంది.

### బైబిల్ లోనూ... పురాణాల్లోనూ ప్రతి అక్షరం నిజమా?

హెచ్) బైబిల్ లోని ఈ రాతలనూ...

సనాతనమతంలోని రాతలనూ కూడా ఆధ్యాత్మిక ఆటలో భాగంగానే భావించాలి తప్ప... పురాణాల్లోనూ, బైబిల్ లోనూ వున్న ప్రతి అక్షరం నిజమని నమ్మకూడదు.

బ్రహ్మోత్సవ ఉపనిషత్తు

# ఖురాన్ - విషయసూచిక


1. ఖురాన్‌లోనూ నమోదైన తాత్వికం... యజ్ఞబలి.. మధ్య పోరు... 109

2. పాత నిబంధనలో యెహోవానే అల్లా...
- దేవుడి పేరు స్థిరీకరణ 111

3. బైబిల్‌లో మోషే 10 ఆజ్ఞలు... ఖురాన్‌లో ఎందుకు తగ్గాయి...?
- ఖురాన్‌లో మోషే ఆజ్ఞలు 9 113

4. ఏసు గురించి...ఆరు కీలక ప్రశ్నలు... 119

5. పాప క్షమాపణ దేవుడికే సాధ్యం... మధ్యవర్తి వల్ల కాదు 124

6. చంద్రుడు... సూర్యుడు ఏకమైన రోజే... తీర్పు రోజు.భూమిలో చనిపోయిన మొదటి మనిషి నుంచి... చనిపోయే అఖరి మనిషి వరకు ... మనుషులందరూ ఆ ఒకే ఒక్క రోజే... ఏసులా...సశరీరంగా... పైకి... అప్పటి వరకు... చనిపోయిన వారందరూ భూమిపైనే... 126

7. సశరీరంతో ... శాశ్వత స్వర్గంలో... 128

8. మీ.. మా... ఆరాధ్య దేవుడు ఒక్కడే ... జీహాద్ ఎవరిపైన...? 131

9. ప్రవక్తపైన ఖురాన్ లేఖకులకు ప్రేమ వుందా? 135

10. ప్రవక్త కల్కి అవతారమా? 139

ఖురాన్‌లోనూ నమోదైన

# తాత్వికం... యజ్ఞం.. మధ్య పోరు...

పాత నిబంధన గ్రంథంలో ఎదురైన అనేక ప్రశ్నలకు... విమర్శలకు ఖురాన్ సమాధానం చెప్పింది. అవి ఏవంటే...

1. బైబిల్‌లోని మోషే ధర్మశాస్త్రం దైవ గ్రంథమా? కాదా?
2. తాత్విక మార్గం కరెక్టా? యజ్ఞమార్గం కరెక్టా?
3. ఆ రోజుల్లో ఈ సిద్ధాంతాల మధ్య చీలిక వున్నదా? లేదా?
4. పరలోకం ఒకటి వుంది. అని నమ్మని వాళ్లు ఆరోజుల్లో వున్నారా? లేదా?
5. వారంలో ఒక రోజు దైవం కోసం సబ్బాత్ (సెలవు) పాటించాలా? సబ్బాతు పాటించాల్సిన అవసరం లేదా? అనే వాదం వుందా?
6. ఏసు గురించి వివాదం వుందా? లేదా? ఇలాంటి ప్రశ్నలు ఆ రోజుల్లో వున్నాయా? లేదా? ఈ అధ్యాయంలో తెలుసుకుంటాం.

## పాత నిబంధన దైవ గ్రంథమే...

ఖురాన్ 6:91

మరియు వారు: ''అల్లాహ్, ఏ మానవుని పైననూ ఏమీ అవతరింపజేయ లేదు.'' అని పలికినప్పుడు, వారు (అవిశ్వాసులు) అల్లాహ్ను గురించి తగు రీతిలో అంచనా వేయలేదు. వారితో ఇలా అను: ''అయితే! **మానవులకు జ్యోతి మరియు మార్గదర్శిని అయిన గ్రంథాన్ని, మూసాపై ఎవరు అవతరింపజేశారు? దానిని మీరు (యూదులు) విడిపత్రాలుగా చేసి (దానిలోని కొంత భాగాన్ని) చూపుతున్నారు మరియు చాలా భాగాన్ని దాస్తున్నారు.** మరియు దాని నుండి మీకూ మరియు మీ తండ్రితాతలకూ తెలియని విషయాల జ్ఞానం ఇవ్వబడింది కదా?'' ఇంకా ఇలా అను: ''అల్లాహ్యే (దానిని అవతరింపజేశాడు).'' ఆ పిదప వారిని, వారి పనికిమాలిన వివాదంలో పడి ఆడుకోనివ్వు!



## రెండు సిద్ధాంతాల పరస్పర స్పర్థ గురించి...

వైదికమతానికి... తాత్వికమతానికి వున్న సిద్ధాంతపరమైన స్పర్థ ఖురాన్‌లో నమోదు చేశారు.

ఖురాన్ 3:19

నిశ్చయంగా, అల్లాహ్కు సమ్మతమైన ధర్మం కేవలం అల్లాహ్కు విధేయులవటం (ఇస్లాం) మాత్రమే. కాని ***పూర్వ గ్రంథప్రజలు పరస్పర ఈర్ష్యతో, వారికి జ్ఞానం లభించిన తరువాతనే భేదాభిప్రాయాలకు లోనయ్యారు.*** మరియు ఎవరైతే అల్లాహ్ సూచనలను తిరస్కరిస్తారో! వారునిశ్చయంగా, అల్లాహ్ లెక్కతీసుకోవటంలో అతిశీఘ్రుడు (అనితెలుసుకోవాలి).

## రెండు వర్గాలుగా చీలిపోయారు...

ఖురాన్ 4:88 (ఓవిశ్వాసులారా!) మీకేమయింది, కపట విశ్వాసుల విషయంలో మీరు **రెండు వర్గాలుగా చీలిపోయారు.** అల్లాహ్ వారి కర్మల ఫలితంగా, వారిని వారి పూర్వ (అవిశ్వాస) స్థితికి మరలించాడు. ఏమీ? అల్లాహ్ మార్గభ్రష్టులుగా చేసిన వారికి మీరు సన్మార్గం చూపదలచారా? వాస్తవానికి, అల్లాహ్ మార్గభ్రష్టత్వంలో పడవేసిన వానికి నీవు మార్గం చూపలేవు.

## పాత నిబంధనను నమ్మితే పీడిస్తారా?

ఖురాన్ 5:59

వారితో ఇలా అను: ''ఓ గ్రంథప్రజలారా! ఏమీ? మేము అల్లాహ్ను మరియు ఆయన మాపై అవతరింప జేసిన మరియు మాకు పూర్వం అవతరింపజేసిన (గ్రంథాలను) విశ్వసించామనే, మీరు మమ్మల్ని పీడిస్తున్నారా? మరియు నిశ్చయంగా, మీలో చాలా మంది అవిధేయులు (దుష్టులు) ఉన్నారు!''

## మోషే వైదిక గ్రంథంపై అభిప్రాయ బేధాలు....

ఖురాన్ 11:110 మరియు వాస్తవంగా, మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. పిదప అందులో అభిప్రాయభేదాలు వచ్చాయి. నీ ప్రభువు మాట (ఆజ్ఞ) ముందుగానే నిర్ణయించబడి ఉండకుంటే, వారి తీర్పు ఎప్పుడో జరిగి ఉండేది. మరియు నిశ్చయంగా, వారు దీనిని గురించి సంశయంలో, సందేహంలో పడి వున్నారు.

ఖురాన్ 41:45 వాస్తవానికి మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము, కాని దాని విషయంలో కూడా భేదాభిప్రాయాలు వచ్చాయి. ఒకవేళ నీ ప్రభువు నుండి, మొదటి నుంచే నిర్ణయం తీసుకోబడి ఉండకపోతే, వారి మధ్య ఎప్పుడో తీర్పు జరిగి వుండేది. మరియు నిశ్చయంగా, వారు దానిని గురించి ఆందోళన కలిగించే సందేహానికి గురిఅయ్యారు.

## పరలోకాన్ని అంగీకరించని మనుషులు...

ఏసు తరువాత 600 సంవత్సరాల తరువాత కూడా పరలోకాన్ని అంగీకరించని వారున్నారని ఖురాన్‌లో నమోదు చేశారు.

ఖురాన్ 16:60

ఎవరైతే పరలోకాన్ని విశ్వసించరో వారే దుష్టులుగా పరిగణింపబడేవారు. మరియు అల్లాహ్ మాత్రమే సర్వోన్నతుడిగా పరిగణింపబడేవాడు. మరియు ఆయన సర్వశక్తిమంతుడు, మహావివేకవంతుడు.

ఖురాన్ 17:10 మరియు నిశ్చయంగా, పరలోకాన్ని విశ్వసించని వారికి మేము బాధాకరమైన శిక్షను సిద్ధపరచి ఉంచామని (తెలియజేస్తుంది).

ఖురాన్ 17:45 మరియు నీవు ఖురాన్ను పఠించేటప్పుడు నీకూ మరియు పరలోక జీవితాన్ని విశ్వసించని వారికీ, మధ్య కనబడని తెర వేసి ఉన్నాము.

ఖురాన్ 30:7 వారికి ఇహలోక జీవితపు బాహ్యారూపం మాత్రమే తెలుసు మరియు వారు పరలోకాన్ని గురించి ఏమరు పాటులో పడి ఉన్నారు.

## సబ్బాత్ పాటించటంలో బేధాభిప్రాయాలు...

ఏసు వారానికి ఒక రోజు సెలవును అంగీకరించలేదు. ఆరు రోజుల సృష్టిని అంగీకరించలేదు. అంటే సబ్బాతును అంగీకరించలేదు. అది ఖురాన్‌లో నమోదైంది. దీనిపై నిర్ణయాన్ని దేవుడికే వదిలేశారు. అలా ప్రవక్త ఈ విషయంలో ఏసు అభిప్రాయాన్ని గౌరవించారు.

ఖురాన్ 16:124

వాస్తవానికి, శనివారశాసనం (సబ్త్) విషయంలో అభిప్రాయ భేదాలు కలిగి ఉన్నవారికే అది విధించబడింది. మరియు నిశ్చయంగా, నీ ప్రభువు! పునరుత్థాన దినమున వారి మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను గురించి తీర్పు చేస్తాడు.

## ఏసు విషయంలోనూ విభేదాలు...

ఖురాన్ 19:37 తరువాత విభిన్న (క్రైస్తవ) వర్గాలవారు ('ఈసానుగురించి) పరస్పర అభిప్రాయ భేదాలు నెలకొల్పుకున్నారు. కావున ఈ సత్య తిరస్కారులకు ఆ మహాదినపు దర్శనం వినాశాత్మకంగా ఉంటుంది.

ఖురాన్ 19:67 ఏమీ? మునుపు, అతడి ఉనికే లేనప్పుడు, మేము అతనిని స ృష్టించిన విషయం అతనికి జ్ఞాపకం రావటంలేదా?

## ఏది సరైన మార్గమో దేవుడు నిర్ణయిస్తారు...

ఖురాన్ 3:55 (జ్ఞాపకంచేసుకోండి) అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: ''ఓ 'ఈసా! నేను నిన్ను తీసుకుంటాను మరియు నిన్ను నావైపునకు ఎత్తుకుంటాను మరియు సత్యతిరస్కారుల నుండి నిన్ను శుద్ధపరుస్తాను మరియు నిన్ను అనుసరించిన వారిని, పునరుత్థాన దినం వరకు సత్య తిరస్కారులకు పై చేయిగా ఉండేటట్లు చేస్తాను. చివరకు మీరంతా నా వద్దకే మరలి రావలసి ఉంది. అప్పుడు నేను **<u>మీ మధ్య తలెత్తిన విభేదాలను గురించి తీర్పు చేస్తాను.</u>**

ఖురాన్ 5:14

''మేము క్రైస్తవులము.'' అని అనే వారి నుంచి కూడా మేము ద ృఢమైన ప్రమాణం తీసుకున్నాము. కాని వారు తమకు ఇవ్వబడిన బోధనలలో అధికభాగాన్ని ''మరచిపోయారు''. కావున **<u>తీర్పుదినం వరకు వారి మధ్య విరోధాన్ని మరియు ద్వేషాన్ని కల్గించాము.</u>** మరియు త్వరలోనే అల్లాహ్ వారు చేస్తూ వచ్చిన కర్మలను గురించి వారికి తెలియజేస్తాడు.

## భేదాభిప్రాయాలను గురించి దేవుడే తీర్పు చెపుతారు...

ఖురాన్ 39:46 ఇలా అను: ''ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికి మూలాధారుడా! అగోచర గోచరాలను ఎరిగినవాడా! నీవే నీ దాసుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను గురించి తీర్పు చేసేవాడవు.''

# పాత నిబంధనలో యెహోవానే అల్లా...

## – దేవుడి పేరు స్థిరీకరణ

ఏ మతానికైనా దేవుడి పేరు... దేవుడి గుణాలు ముఖ్యం. బైబిల్ లోని పాత నిబంధనను ధర్మశాస్త్రం అని కూడా అంటారు. ధర్మశాస్త్రాన్ని అనుసరిస్తున్న వారికి, ఏసు ప్రతిపాదించిన తాత్విక మతం... పరలోకం... ఆత్మ చింతన వంటి వాటి వల్ల కొన్ని సవరణలు అవసరమైంది.

బైబిల్ ధర్మశాస్త్రంలో పరలోక చింతన లేదు. ఆత్మచింతన లేదు. ఆ రెండిటినీ తీసుకుంటూ... దేవుడి పేరును కూడా యెహోవాకు బదులు అల్లాగా ఎలా మార్పు చేశారు. అప్పటికే దేవుడిపేరుతోనూ, ఆ సంప్రదాయాలు... నమ్మకాలను... మనుసులను గాయపరచకుండా.. పాత ప్రవక్తలను గౌరవిస్తూ ఈ బాధ్యతను ఎలా పూర్తి చేశారో ఈ అధ్యాయం తెలియచేస్తుంది. దాంతో పాటు దేవుడి పేరుతో పాటు.. ఆయన గుణాలను సయితం ఖురాన్ లో నమోదు చేశారు. ఖురాన్‌లో పేర్కొన్న దేవుడి గుణాలు అటు యజ్ఞధర్మంలోనివి... ఇటు తాత్విక మతం చెప్పిన గుణాలు రెండూ వున్నాయి. ఆ వివరాలను ఈ అధ్యాయం తెలియజేస్తుంది.

పాత నిబంధనలో మోషేకి కన్పించింది దేవుడా? కాదా? అనే చర్చను ఏసు శిష్యులు లేవనెత్తారు. పైగా జుహోవా... యహోవా ఇలా పలు రకాలైన దేవుడు పేర్లు ఆ రోజుల్లో వున్నాయి. అన్ని దేవుడిపేర్లను ఏకీకరించి... అల్లా అని ఖురాన్‌లో దేవుడి పేరును స్థిరీకరించారు.

బైబిల్ పాత నిబంధనలో చెప్పిన దేవుడి పేరునే అల్లాగా పిలుస్తున్నారు అని ఎలా చెప్పగలాం?

### పాత నిబంధన ప్రవక్తల చేత ఖురాన్ లో "అల్లా" స్మరణ

పాత నిబంధనలోని యహోవా చేసిన అనేక మహత్యాలను ఖురాన్‌లో గుర్తు చేస్తూ ఇదిగో ఆ మహిమను చేసింది.. అల్లానే అని చెప్పారు. ఎలా చెప్పారో ఇప్పుడు చూద్దాం.

### మోషే చేత "అల్లా" స్మరణ

7:140
(మూసా ఇంకా) ఇలాఅన్నాడు: "ఏమీ? నేను అల్లాహ్నువదలి మరొక ఆరాధ్యదైవాన్నిమీకొరకు అన్వేషించాలా? వాస్తవానికి ఆయనే (మీకాలపు) సర్వలోకాలవారిపై మీకు ఘనతను ప్రసాదించాడు కదా!"

### పాత నిబంధన 'నూహ్' చేత 'అల్లా' స్మరణ

ప్రళయం వచ్చినపుడు ఓడలో అన్ని జంటలను నూహ్ తీసుకువెళ్లారు. ఆ అంశం గుర్తు చేస్తూ... నూహ్ మాటల్లో 'అల్లా' ఆ మహిమ చేసినట్టు : 10.74నుంచి 90, అలాగే 11.36 నుంచి 105 పేర్కొన్నారు.

పాత ప్రవక్తలను గౌరవిస్తూ వారి చేత దేవుడిని ఉన్నతీకరించుకోవటం.

యాకూబ్ గురించి రాస్తూ... అల్లా పేరు 12.4 - 111, 14.5 - 9, 15.50 లలో వస్తుంది. ఇంకా...

### పాత నిబంధనలో యహోవా... ఖురాన్ లో అల్లా..

పాత నిబంధనలో యెహోవా అని పిలుస్తున్న దేవుడినే "అల్లా"గా స్మరిస్తున్నట్టు... ఖురాన్ లో స్పష్టంగా కనిపిస్తుంది. ఓ కోర్టు కూడా దీన్నే ధృవ పరుస్తూ తీర్పు కూడా ఇచ్చింది.

### మోషేకి అగ్నిలా కన్పించింది...

20:11
అతను దాని దగ్గరకు చేరినప్పుడు ఇలా పిలువబడ్డాడు: **"ఓ మూసా!**

20:12
"నిశ్చయంగా, నేనే నీ ప్రభువును, కావున నీవు నీచెప్పులను విడువు.వాస్తవానికి, నీవు పవిత్రమైన 'తువా లోయలోఉన్నావు.

20:13
"మరియు నేను నిన్ను (ప్రవక్తగా) ఎన్నుకున్నాను.నేను నీపై అవతరింపజేసే దివ్యజ్ఞానాన్ని (వహీని) జాగ్రత్తగావిను.

20:14
"నిశ్చయంగా, **నేనే అల్లాహ్ను!** నేను తప్ప మరొక ఆరాధ్యుడు లేడు, కావున నన్నే ఆరాధించు మరియు నన్ను స్మరించడానికి నమాజ్ను స్థాపించు.

20:46
**(అల్లాహ్) సెలవిచ్చాడు:** "మీరిద్దరు భయపడకండి, నిశ్చయంగా, మీరిద్దరితో పాటు నేనూ ఉన్నాను. నేను అంతా వింటూ ఉంటాను మరియు అంతాచూస్తూ ఉంటాను.

27:7
(జ్ఞాపకంచేసుకోండి!) **మూసా** తన ఇంటివారితో: "నిశ్చయంగా నాకు ఒకఅగ్ని కనిపిస్తోంది. నేను దాని నుండి మీ వద్దకు ఏదైనా వార్తను తీసుకువస్తాను లేదా మీరు కాచుకోవడానికి మండే కొరివినైనా తీసుకువస్తాను." అనిఅన్నాడు.

27:8
కాని అతడు అక్కడికి చేరినప్పుడు ఒక ధ్వని ఇలా వినిపించింది: "ఈ అగ్నిలో ఉన్నవానికీ మరియు దాని పరిసరాలలో ఉన్న వానికీ శుభాలు కలుగుగాక! సర్వలోకాలకు ప్రభువైన **అల్లాహ్** సర్వలోపాలకు అతీతుడు.

27:9
"ఓ **మూసా!** నిశ్చయంగా ఆయన, **"అల్లాహ్"ను** నేనే! సర్వ శక్తిమంతుడను, మహా వివేకవంతుడను.

## మీ దేవుడు... మా దేవుడు ఒక్కరే...

29:46
మరియు నీవు గ్రంథ ప్రజలతో దుర్మార్గాన్ని అవలంబించిన వారితో తప్ప కేవలం ఉత్తమమైన రీతిలోనే వాదించు. మరియు వారితో ఇలా అను: "మేము మా కొరకు అవతరింప జేయబడిన దానిని మరియు మీ కొరకు అవతరింప జేయబడిన దానిని విశ్వసించాము. మరియు <u>మా ఆరాధ్య దేవుడు మరియు మీ ఆరాధ్య దేవుడు ఒక్కడే</u> (అల్లాహ్).మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము."

## ఖురాన్‌లో దేవుడి వర్ణన.. గుణాలు...

ఇదే గ్రంథంలో భారతదేశంలోని వైదిక.. తాత్త్విక మతాలను పరిచయం చేస్తూ కూడా దేవుడి వర్ణన... గుణాలను ఆయా మతాలు ఏమని చెప్పాయో ఇచ్చాం. ఇప్పుడు ఖురాన్‌లో దేవుడి వర్ణన ఏమని వుందో చూద్దాం..

3:2
ఆయన సజీవుడు (నిత్యుడు), విశ్వవ్యవస్థకు ఆధారభూతుడు.

4:40
ఎవరికీ రవ్వంత (పరమాణువంత) అన్యాయం కూడా చేయడు.

5:42 న్యాయ బద్ధులైన వారిని ప్రేమిస్తాడు.

8:63 నిశ్చయంగా ఆయన సర్వశక్తి సంపన్నుడు, మహా వివేచనాపరుడు.

29:69 సజ్జనులకు తోడుగాఉంటాడు.

33:1 సర్వజ్ఞుడు, మహావివేచనాపరుడు.

34:1 సర్వస్తోత్రాలకు అర్హుడు. ఆకాశాలలో మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. మరియు పరలోకంలో కూడా సర్వస్తోత్రాలకు అర్హుడు ఆయనే! మరియు ఆయన మహావివేకవంతుడు, సర్వం తెలిసినవాడు.

40:68
జీవితాన్ని ఇచ్చేవాడు మరియు మరణింపజేసేవాడు ఆయనే! ఆయన ఏదైనా చేయాలనుకున్నప్పుడు, కేవలం దానితో: "అయిపో!" అని అంటాడు, అంతే అది అయిపోతుంది.

49:9
నిశ్చయంగా, నిష్పక్ష పాతంగా వ్యవహరించే వారిని ప్రేమిస్తాడు.

51:58 ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత, మహా బలవంతుడు, స్థైర్యం గలవాడు.

4:134 ఇహలోక మరియు పరలోక ఫలితాలున్నాయి. మరియు సర్వం వినేవాడు, సర్వం చూసేవాడు.

2:117 ఆయనే ఆకాశాలనూ మరియు భూమినీ ఏ నమూనా లేకుండా ఆరంభించిన (స ృష్టించిన) వాడు. మరియు ఆయన ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు దానిని కేవలం: "అయిపో!" అని ఆజ్ఞాపిస్తాడు. అంతే అది అయిపోతుంది.

2:115 మరియు తూర్పు పడమరలు ఆయనకే చెందినవి. మీరు (మీ ముఖాలను) ఏ దిక్కుకు త్రిప్పినా మీకు ఆయన ముఖమే లభిస్తుంది. నిశ్చయంగా, ఆయన సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

2:257 ఆయన విశ్వసించిన వారి సంరక్షకుడు, ఆయన వారిని చీకటి నుండి తీసి వెలుగులోకి తెస్తాడు.

2:258 జీవన్మరణాలు ఎవరి ఆధీనంలో ఉన్నాయో! ఆయనే నా ప్రభువు."

3:18 ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడు. ఆయనే న్యాయ పరిరక్షకుడు. ఆయన తప్ప మరొక ఆరాధ్యనీయుడు లేడు! ఆయన సర్వశక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

6:115 ఆయన సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

8:24 ఆయన మానవునికి మరియు అతని హృదయ ఆకాంక్షలకు మధ్య ఉన్నాడనీ మరియు నిశ్చయంగా, మీరంతా ఆయన వద్దనే సమీకరించబడతారని తెలుసుకోండి.

10:56
ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు మరియు ఆయన వైపునకే మీరంతా మరలింపబడతారు.

10:67
ఆయనే మీ కొరకు రాత్రిని విశ్రాంతి పొందటానికి మరియు పగటిని ప్రకాశవంతంగా చేశాడు.

10:107ఆయనే క్షమాశీలుడు, అపార కరుణా ప్రదాత.

13:9 ఆయన అగోచర మరియు గోచర విషయాలన్నింటినీ ఎరిగినవాడు. మహనీయుడు, సర్వోన్నతుడు.

14:38
ఓమా ప్రభూ! నిశ్చయంగా, మేము దాచే దంతా మరియు వ్యక్త పరచేదంతా నీకు తెలుసు. మరియు భూమిలో గానీ, ఆకాశంలో గానీ ఆయన నుండి దాగి ఉన్నది ఏదీ లేదు.

19:65 "ఆకాశాలకూ, భూమికీ మరియు వాటి మధ్యనున్న సమస్తానికీ ఆయనే ప్రభువు, కావున మీరు ఆయననే ఆరాధించండి మరియు ఆయన ఆరాధన లోనే స్థిరంగా వుండండి. ఆయనతో సమానమైన స్థాయిగలవానిని ఎవడినైనా మీరెరుగుదురా?"

20:6
ఆకాశాలలోనూ మరియు భూమిలోనూ మరియు ఆ రెండింటి మధ్యనూ, ఇంకా నేల క్రిందనూ ఉన్న, సమస్తమూ ఆయనకు చెందినదే.

36:38
మరియు సూర్యుడు తన నిర్ణీత పరిధిలో, నిర్ణీత కాలంలో పయనిస్తూ ఉంటాడు. ఇది ఆ సర్వశక్తిమంతుని, సర్వజ్ఞుని నియమావళి.

38:65
ఆయన తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు! ఆయన అద్వితీయుడు తన సృష్టి మీద సంపూర్ణ అధికారంగలవాడు.

41:54 ఆయన ప్రతిదానిని ఆవరించి ఉన్నాడు.

42:19 ఆయన మహాబలవంతుడు, సర్వ శక్తి సంపన్నుడు.

50:16 మేము మానవుడి కంఠ రక్తనాళం కంటే కూడా అతి దగ్గరగా ఉన్నాము.

## బైబిల్‌లో మోషే 10 ఆజ్ఞలు... ఖురాన్‌లో ఎందుకు తగ్గాయి...?

# ఖురాన్‌లో మోషే ఆజ్ఞలు 9

ఇంతకు ముందు వివాదాలు వున్నాయా? లేదా? అనే అంశం తెలిసింది. ఈ అధ్యాయంలో ఆయా వివాదాల పరిష్కారం ఎలా జరిగింది. ఖురాన్ ఆయా అంశాలపై ఏం చెప్పిందో తెలుస్తుంది. బైబిల్‌లోని పాత నిబంధన (ధర్మశాస్త్రాన్ని) లో మొదటి అయిదు పుస్తకాలు రాసిన మోషేకి ఖురాన్ చాలా విలువ ఇచ్చింది. ధర్మశాస్త్రంలో వున్న ఇతర ప్రవక్తలకు, ఏసుకు కూడా విలువ ఇచ్చినట్టు ప్రకటించింది.

ముఖ్యంగా మొట్ట మొదటి మనిషిగా ధర్మశాస్త్రం చెప్పిన ఆదాం విషయంలో పౌల్ లేవనెత్తిన అనేక ప్రశ్నలకు ఖురాన్ సమాధానం చెప్పింది.. ధర్మశాస్త్రంలో ఆవుదూడ పూజ చేయటం వల్ల ఏర్పడిన వివాదం. అలాగే 10 ఆజ్ఞల ఫలకాన్ని మోషే కింద వేశాడా? లేదా? వేసినపుడు అది పగిలిందా? లేదా?

ఆ తరువాత దేవుడు ఆవుదూడలకు పూజ చేసిన వారికి శిక్ష వేసినట్టు బైబిల్‌లోని పాత నిబంధనలో వుంది. అయితే అలా జరిగిందా? లేదా?

సబ్బాతు పాటించకుంటే మరణశిక్ష కూడా విధించినట్టు బైబిల్ పాత నిబంధనలో వుంది. అలా జరిగిందా? లేదా?

మోషే చెప్పిన 10 ఆజ్ఞలు... ఖురాన్‌లో 9 ఆజ్ఞలు ఎందుకు అయ్యింది? ఇలా ఒక ఆజ్ఞ తగ్గించానికి ఇస్లాంలోని విగ్రహారాధనకు వున్న అనుబంధం వంటి అనేక అంశాలను ఈ అధ్యాయం తెలియజేస్తుంది.

### ధర్మశాస్త్రంలో ప్రవక్తలకు దేవుడే మార్గం చూపారు...

బైబిల్ పాత నిబంధనలో వున్న ఎంతో మంది ప్రవక్తలను పేరు పేరున ఖురాన్‌లో గౌరవం ఇచ్చారు. వారందరికీ దేవుడే మార్గం చూపారని, కొత్త నిబంధనకు ఖురాన్‌లో సమాధానం చెప్పారు.

6:84

మరియు మేము అతనికి (ఇబ్రాహీమ్కు) ఇస్'హాఖ్ మరియు య'అఖూబ్లను ప్రసాదించాము. ప్రతి ఒక్కరికీ సన్మార్గం చూపాము. అంతకు పూర్వం నూ'హ్కు సన్మార్గం చూపాము. మరియు అతని సంతతిలోని వారైన దావూద్, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా మరియు హారూన్లకు మేము (సన్మార్గం చూపాము). మరియు ఈ విధంగా మేము సజ్జనులకు తగిన ప్రతిఫలమిస్తాము.

6:85

మరియు 'జకరియ్యా, య'హ్యా, 'ఈసా మరియు ఇల్యాస్లకు కూడా (సన్మార్గం చూపాము). వారిలో ప్రతి ఒక్కరూ సద్వర్తనులే!

6:86

మరియు ఇస్మా'యీల్, అల్-యస'అ, యూనుస్ మరియు లూ'త్లకు కూడా (సన్మార్గం చూపాము). ప్రతి ఒక్కరికీ (వారి కాలపు) సర్వలోకాల వాసులపై ఘనతను ప్రసాదించాము.

### పాత ప్రవక్తలందరి సందేశాలను విశ్వసించటం...

పాత నిబంధనలోని ప్రవక్తలు అందించిన సందేశాలను విశ్వసిస్తున్నట్టు ఖురాన్‌లో ప్రవక్త ప్రకటించారు.

2:136

(ఓ ముస్లింలారా!) మీరు ఇలా అనండి: "మేము అల్లాహ్ ను మరియు ఆయన మా కొరకు అవతరింపజేసిన సందేశాలను మరియు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్ మరియు అతని సంతతి వారికి ఇవ్వబడిన వాటినీ మరియు మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్త లందరికీ వారి ప్రభువు తరఫునుండి ఇవ్వబడిన వాటినీ (సందేశాలను) విశ్వసిస్తాము. వారిలో ఏ ఒక్కరి పట్లా మేము భేదభావం చూపము. మేము ఆయనకు విధేయులం (ముస్లింలం) అయ్యాము."

### మోషేకి ఇచ్చింది దైవ గ్రంథం

ఖురాన్ లో అత్యధిక సార్లు వచ్చే పేరు మూసా (మోషే) బైబిల్ పాత నిబంధనలోని మొదటి అయిదు గ్రంథాలను ఈయనే రాశారు. బలులు ఇవ్వటం, యాగాలు చేయటం (ఇదే గ్రంథంలోని బైబిల్ పాత నిబంధనలో చూడండి). ఆ గ్రంథాన్ని దేవుడే ఇచ్చాడు అని ఖురాన్ లో ప్రవక్త పేర్కొన్నారు. కొత్త నిబంధనలో మోషే ధర్మశాస్త్రం గురించి పౌల్, పేతురు లాంటి వారు ఏం చెప్పారో ఇదే గ్రంథంలోని బైబిల్ పుస్తకంలో చూడవచ్చు.

6:154

తరువాత మేము మూసాకు సజ్జనులపై మా అనుగ్రహాన్ని పూర్తి చేయటానికి, ప్రతి విషయాన్ని వివరించటానికి మరియు మార్గ దర్శకత్వం మరియు కరుణను చూపటానికి మరియు వారు తమ ప్రభువును దర్శించవలసి ఉన్న దానిని విశ్వసించటానికి గ్రంథాన్ని ప్రసాదించాము.

28:43

మరియు వాస్తవానికి పూర్వతరాల వారిని నాశనంచేసిన తరువాత మేము మానవులకు జ్ఞానవృద్ధి చేయటానికి మరియు వారికి మార్గదర్శకత్వంగా కారుణ్యంగా ఉండటానికి, మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము. బహుశా వారు హితబోధ నేర్చుకుంటారని!

40:23

మరియు వాస్తవంగా, మేము మూసాను మా సూచనలతో (ఆయాత్లతో) మరియు స్పష్టమైన అధికారంతో పంపి ఉన్నాము.

### దావూద్‌కు జబూర్ గ్రంథం

4:163

(ఓ ప్రవక్తా!) నిశ్చయంగా, మేము నూ'హ్కు మరియు అతని తర్వాత వచ్చిన ప్రవక్తలకు సందేశం (వ'హీ) పంపినట్లు, నీకు కూడా

సందేశం పంపాము. మరియు మేము ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్,య'అఖూబ్లకు మరియు అతని సంతతి వారికి మరియు 'ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్మరి యుసులైమాన్లకు కూడా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము. మరియు మేము దావూద్కు 'జబూర్గ్రంథాన్ని ప్రసాదించాము.

## ఏసు ఇంజీల్ దైవ గ్రంథమే...

5:46

మరియు మేము వారి (ఆ ప్రవక్తల) అడుగుజాడలను (ఆసా'రిహిమ్) అనుసరించేవాడు మరియు తౌరాత్లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవపరచే వాడయిన, మర్యమ్ కుమారుడు 'ఈసా (ఏసు)ను పంపాము. మేము అతనికి ఇంజీల్ గ్రంథాన్ని ప్రసాదించాము. అందులో మార్గదర్శకత్వం మరియు జ్యోతి ఉన్నాయి మరియు అది తౌరాత్లో మిగిలి ఉన్న సత్యాన్ని ధృవీకరిస్తుంది మరియు దైవభీతి గలవారికి మార్గదర్శకత్వం మరియు హితోపదేశం కూడా!

## మోషే తల్లిపాలే తాగాడు...

ఖురాన్ బైబిల్ పాత నిబంధనలోని మోషేపై అత్యంత శ్రద్ధ తీసుకుంది. ఆయన ఒక దగ్గర పుట్టి... మరో చోట పెరుగుతారు. ఈ నేపథ్యంలో మోషే బాల్యంలో తల్లిపాలే తాగారనే ప్రవక్త పేర్కొన్నారు.

28:12

మరియు మేము అతనిని (ఇతరుల) పాలు త్రాగకుండా మొదటనే నిషేధించి ఉన్నాము. (అతని సోదరి) వారితో అన్నది: "మీ కొరకు అతనిని, (పాలిచ్చి) పోషించగల ఒక కుటుంబం వారిని నేను మీకు చూపనా? మరియు వారు అతనిని మంచిగా చూసుకొనే వారై ఉంటారు."

28:15

మరియు (ఒక రోజు) నగరవాసులు ఏమరుపాటులో ఉన్నప్పుడు, అతను నగరంలోకి ప్రవేశించాడు, అతను అక్కడ ఇద్దరు వ్యక్తులు పోట్లాడుకోవడం చూశాడు, వారిలో ఒకడు అతని జాతికి చెందినవాడు, మరొకడు విరోధిజాతికి చెందినవాడు. అతని జాతికి చెందిన వాడు, విరోధి జాతి వానికి వ్యతిరేకంగా సహాయపడమని అతనిని (మూసాను) అర్థించాడు. మూసా అతడిని ఒక గుద్దుగుద్దాడు. అది అతడిని అంత మొందించింది. (అప్పుడు) అతను (మూసా) అన్నాడు: "ఇది షై'తాన్ పనే! నిశ్చయంగా, అతడు శత్రువు మరియు స్పష్టంగా దారి తప్పించేవాడు."

## మోషేని క్షమించిన దేవుడు

28:16

(మూసా) ఇలా ప్రార్థించాడు: "ఓ నా ప్రభూ! నాకు నేను అన్యాయం చేసుకున్నాను. కావున నన్ను క్షమించు!" (అల్లాహ్) అతనిని క్షమించాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

## మోషే ధర్మశాస్త్రంపై గౌరవం.. ప్రేమ... ఆరు రోజుల సృష్టి సమర్ధన ...

సృష్టి ఆరు రోజుల్లో జరిగిన తరువాత దేవుడు ఒక రోజు విశ్రాంతి తీసుకున్నారు. అనేది బైబిల్ పాత నిబంధనలోని మాట. అయితే కొత్త నిబంధనలో ఏసు సబ్బాతును ఆచరించక... ఆరు రోజుల సృష్టి సిద్ధాంతాన్ని అంగీకరించరు. మోషే ధర్మశాస్త్రంపై గౌరవంతో... ఖురాన్ ఆరు రోజుల సృష్టిని అంగీకరిస్తుంది.

## అబ్రహాం కుమారుడి బలి వయస్సుపై ఖురాన్...

బైబిల్ మోషే ధర్మశాస్త్రంలో అబ్రహాం మరీ చిన్న బిడ్డను బలి ఇచ్చే యత్నం చేస్తారు. దేవుడు ప్రత్యక్షమై... జంతు బలి సంప్రదాయం మొదలవుతుంది. అయితే ఖురాన్‌లో...

37:102

ఆబాలుడు అతనికి తోడుగా **శ్రమ చేయగల వయస్సుకు చేరుకున్నపుడు,** అతను (ఇబ్రాహీమ్) అన్నాడు: "ఓనాకుమారా! వాస్తవానికి నేను నిన్ను బలి (జ'బ్'హ) చేస్తున్నట్లుగా కలలోచూశాను, ఇక నీసలహా ఏమిటో చెప్పు!" అతను (ఇస్మా'యీల్) అన్నాడు: "ఓనాన్నా! నీకు ఇవ్వబడిన ఆజ్ఞను నెరవేర్చు. అల్లాహ్కోరితే నీవు నన్ను సహనశీలునిగా పొందగలవు!"

37:103

ఆతరువాత **వారిద్దరూ ఆయన (అల్లాహ్) ఆజ్ఞను నెరవేర్చటానికి సిద్ధపడ్డారు**. మరియు అతను (ఇబ్రాహీమ్) అతనిని (ఇస్మా'యీల్ను) నుదుటిపై బోర్లాపరుండబెట్టాడు.

37:104

మరియు మేము అతనిని పిలుస్తూ ఇలా అన్నాము: "ఓఇబ్రాహీమ్!

37:105

"వాస్తవంగా, నీవు కలను నిజం చేసిచూపించావు!" నిశ్చయంగా, మేము సజ్జనులకు ఇలాంటి ప్రతిఫలమిస్తాము.

37:106

నిశ్చయంగా, ఇదొకస్పష్టమైన (కఠిన) పరీక్ష.

37:107

మరియు మేము అతనికి (ఇస్మా'యీల్కు) బదులుగా ఒకగొప్ప బలిని పరిహారంగా ఇచ్చాము.

## కయిన్... రక్తం కాదు.. ప్రాణం.. ధర్మశాస్త్ర ఉన్నతీకరణ

పాత నిబంధన ఆదికాండం 4:10లో ఆదాం కుమారులు హెబెలును చంపిన మరో కుమారుడు కయీను కథలో "రక్తాన్నే" మనిషికి మూలం అనుకునేవారు. ఆత్మ భావన లేదు. కొత్త నిబంధనలో ఈ అంశం చర్చకు వస్తుంది. దానికి ఖురాన్ (5:27)లో యథార్థకథను వినిపించు అంటూ... వారిద్దరి మధ్య దేవుడికి బలి ఇవ్వటంతో వివాదం ఏర్పడి.. హాబిల్ను... కయీనూ (5:30) చంపుతాడు. (5:32)లో ఇస్రా'యీల్ సంతతి వారికి ఈ ఉత్తరువు ఇస్తూ "నిశ్చయంగా ఒక వ్యక్తి (హత్యకు) బదులుగా

గానీ లేదా భూమిలో కల్లోలం వ్యాపింపజేసి నందుకు గానీ, గాక ఎవడైనా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతడు సర్వ మానవజాతిని చంపినట్లే. మరియు ఎవడైనా ఒక మానవుని "ప్రాణాన్ని" కాపాడితే, అతడు సర్వ మానవజాతి "ప్రాణాలను" కాపాడినట్లే!" అని పేర్కొన్నారు. తద్వారా పాత నిబంధన కాలంలో కూడా ప్రాణం గురించి అవగాహన వున్నట్టు పాత నిబంధనను ఉన్నతీకరించారు.

## మొట్ట మొదటి మనిషికి గౌరవం దక్కాల్సిందే... ఒకటే కథ... అనేక సమాధానాలు...

మోషే ధర్మశాస్త్రంలోని ఆదాం కథకు... ఖురాన్‌లోని ఆదాం కథకు చాలా తేడా వుంటుంది. అదాం అంటే మోషే రాసిన ధర్మశాస్త్రంలో మొదటి మనిషి పేరు.

పౌల్ తన లేఖల్లో... ఆదాంను సయితం అవమానిస్తారు. దానికి ప్రవక్త ఖురాన్ లో జవాబు ఇస్తారు. ఖురాన్ లో చాలా చోట్ల ఆదాం కథ గురించి వస్తుంది. ఒక్కో చోట ఒక్కో అంశం వస్తుంది. మోషే ధర్మశాస్త్రంలో ఆదాం గురించి ఏమని వుందో ఇదే గ్రంథంలోని బైబిల్ పుస్తకంలో చూడగలరు. ఖురాన్‌లో ఏమని వుందంటే...

1. ఆదాంను స్వర్గంలోనే దేవుడు తన ఆత్మను ఊది, తాను తలచిన సర్వశ్రేష్ఠమైన ఆకారంలో రూపొందించారు. భూమిలో కాదు. (7:11) (38:72)(82:8)(95:4)

2. **మోగేమట్టి,** రూపాంతరం చెందిన జిగట బురదతో మానవుణ్ణి రూపొందించారు. (15:26)

3. ఆదాంను సృష్టించిన తరువాత ఆయనకు దేవదూతలందరినీ సాష్టాంగ నమస్కారం చేయమంటారు. ఇబ్లీస్ అనే దేవదూత చేయడు. దాంతో దేవుడు ఇబ్లీస్‌ను షైతాన్ అయిపోమంటారు.

4. తమకు నమస్కారం చేయని ఇబ్లీస్ మాయలో పడి ఆ తరువాత ఆదాం వాళ్లు పండుతింటారు.

5. దేవుడు వారిపై కోపంతో మీరు ఒకరికి ఒకరు శత్రువులుగా వుండండి అని ఆ ఆదాం జంటను అంటారు.

6. పరలోకం నుంచి ఆ జంట భూమిపైకి వస్తారు.

7. దేవుడి దాసులను తప్ప ఇతరులను షైతాన్ తప్పుదోవపట్టించినా షైతాన్‌ను చివరకు క్షమిస్తానని దేవుడు మాట ఇస్తారు.

8. దైవ దిక్కారం చేసిన ఆదాం ప్రాయశ్చితం కోరుకోవటంతో.. దేవుడు పాప క్షమాపణ చేస్తారు. (20:122)

## ఆదాం సృష్టి గురించి ప్రవక్త...

38:69

ఓ ము'హమ్మద్! ఇలాఅను: "ఉన్నతస్థానాలలో ఉన్న ముఖ్యుల (దేవదూతల) మధ్య (ఆదమ్ సృష్టి గురించి) ఒకప్పుడు జరిగిన వివాదం గురించి నాకు తెలియదు.

38:70

"కాని అది నాకు దివ్యజ్ఞానం (వ'హీ) ద్వారానే తెలుపబడింది. వాస్తవానికి, నేనుస్పష్టంగా హెచ్చరిక చేసేవాణి? మాత్రమే!"



## ఆదాంను నమస్కరించనివాడే షైతాన్... దేవుడిని పక్కన పెట్టుకుని మనిషికి సాష్టాంగమా?

ఖురాన్‌లోని ఆదాం కథలో లాజిక్ వెతకటానికి వీలులేదు. భావోద్వేగమే అక్కడ ప్రధానం. దేవుడు పక్కన వుండగా... దేవదూత మనిషికి సాష్టాంగనమస్కారం చేయటం 'షిర్క్' కదా. అదే కదా ఇబ్లీస్ చెప్పింది. అయినా... సరే... సృష్టిలో మొట్టమొదటి మనిషిగా వచ్చిన వారిని గౌరవించని వారు ఎవరైనా సరే.. వారు షైతాన్.

ఎ) సృష్టిలో మొదటి మనిషి... ఆయన పేరు ఏమైన కావచ్చు. ఆయన ఎప్పుడైనా పుట్టివుండవచ్చు. దేవుడు సృష్టించింది ఒకర్నో... కొందర్నో తరువాత సంగతి. మొదటి మనిషి లేకుండా ఇప్పుడు మనిషి లేడు. ఆ మొదటి మనిషికి గౌరవించాలి. అది మనసు.

బి) ఏసుకు దేవదూతలు నమస్కారం చేసినట్టు... ఒకరు కలలో కన్పించింది బైబిల్‌లో రాస్తారు. ఆ గౌరవం మొదటి మనిషికి కదా ఇవ్వాలి. ఇంకా ఈ ఆదాం వెనుక వున్న మార్మిక విషయాలు ఏమంటే...

## ఆదాం పరలోకం నుంచి భూమికి...

నేరుగా పరలోకం నుంచే ఆదాం జంట వచ్చింది. కాబట్టి వారు అందరి కంటే దివ్యులు.

## ఎవరూ అద్వితీయ పుత్రుడు కాదు..

ఆదాంకు తల్లిలేదు. దేవుడు సృష్టించారు. అప్పుడు ఆదాం కూడా దేవుడి కుమారుడే కదా! కొత్త నిబంధనలో ఏసును అద్వితీయ కుమారుడు అని ఎలా అంటారు. అద్వితీయ అంటే మరో కుమారుడు లేడు అని. ఆదాం ఎవరు? దేవుడి బిడ్డే కదా. ఏసు అద్వితీయ కుమారుడు ఎలా అవుతారు?

## ఆదం పాపమే క్షమించబడితే... ఆదాం పాపంలో అందరికీ భాగం ఎందుకు వుంటుంది?

కొత్త నిబంధనలో ఓ చోట పౌల్.. ఆదాం చేసిన పాపంలో అందరికీ భాగం వున్నపుడు... ఏసు మరణం వల్ల అందరికీ పాపాలు పోతాయి. ఒకరి వల్ల పాపాలు వస్తే... ఒకరి వల్ల పాపాలు పోతాయి అంటారు. ఆదాం ఆజ్ఞ ఉల్లంగన పాపాన్ని దేవుడు పరలోకంలోనే క్షమించేశారు. ఇక ఆదాం పాపంలో అందరికీ భాగం ఎలా వస్తుంది?

## మ్రోగేమట్టి వెనుక మర్మం...

ఆదియందు వాక్యం వుండేను అనే మాటను బట్టి..
ఈ మ్రోగే మట్టి...
వాక్యం అంటే శబ్దం..
శబ్దం చేసే మట్టి నుంచే ఆదాం కూడా వచ్చారు.
ఆదాం కూడా ఆదిలోని వాక్యంతో సమానమే.
ఆయనే కాదు... అందరూ... మ్రోగ్గే మట్టి నుంచే...

## ధర్మశాస్త్రంలో కూడా... పరలోక చింతన

ధర్మశాస్త్రంలో పరలోక చింతన లేదు.. ఆత్మచింతన లేదు అనేది అప్పట్లో కీలక వాదన. అయితే..

87:17

కాని పరలోక జీవితమే మేలైనది మరియు చిరకాలముండేది.

87:18

నిశ్చయంగా, ఈవిషయం పూర్వ గ్రంథాలలో (వ్రాయబడి) ఉంది.

87:19

ఇబ్రాహీమ్ మరియు మూసాలపై (అవతరింపజేయబడిన) గ్రంథాలలో.

## పరలోకం నుంచే మన్నా ఆహారం...

మోషే తన 40 సంవత్సరాల వలస ప్రయాణంలో కరువులో జనానికి మన్నాహారం దేవుడిని అడిగి ఇప్పిస్తాడు. ఈ మన్నాహారంపై పాత నిబంధన (ధర్మశాస్త్రంలోనూ), కొత్త నిబంధనల్లో చర్చ వుంది. ఖురాన్‌లో ఏమి వుందంటే...

2:57

మరియు మేము మీపై మేఘాల ఛాయను కల్పించాము మరియు మన్న మరియు సల్వాలను మీ కొరకు ఆహారంగా దించాము: "మేము మీకు ప్రసాదించిన శుద్ధమయిన వస్తువులను తినండి." అని అన్నాము. (కాని వారు మా ఆజ్ఞలను ఉల్లంఘించారు), అయినా వారు మాకు అపకారమేమీ చేయలేదు, పైగా వారు తమకు తామే అపకారం చేసుకన్నారు.

7:160

మరియు మేము వారిని పన్నెండు తెగలుగా (వర్గాలుగా) విభజించాము. మరియు మూసా జాతివారు అతనిని నీటి కొరకు అడిగినపుడు. మేము అతనిని: "నీ చేతికర్రతో రాయిపైకొట్టు!"అని ఆజ్ఞాపించాము. అపుడు దానినుండి పన్నెండు ఊటలు ప్రవహించసాగాయి. అపుడు ప్రతి తెగవారు, తాము నీళ్ళు తీసుకునే స్థలాన్ని తెలుసుకున్నారు. మరియు మేము వారిపై మేఘాల ఛాయను కల్పించాము. మరియు వారి కొరకు మన్న మరియు సల్వాలను దింపాము: "మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి." అని అన్నాము. మరియు వారు మాకు అన్యాయం చేయలేదు, కాని తమకు తామే అన్యాయం చేసుకున్నారు.

## పౌల్... పేతురుల బోధల వల్లే...

ఏసు బోధను సవ్యంగా అర్థం చేసుకోకుండా... పౌల్... పేతురులో... 12 గోత్రాల వారికి... ఒక్కొక్కరికి ఒక్కోరకంగా ఇష్టానుసారం బోధించటం వల్లే చాలా సమస్యలు వచ్చాయి.

## పశువుల రక్తం దేవుడికి చేరదు..
## మీ భయభక్తులే ముఖ్యం : బలి గురించి ప్రవక్త

మోషే ధర్మశాస్త్రంపై గౌరవంతోనే ప్రవక్త బలిని కొంత అంగీకరించారు. అయితే ఆయన బలుల గురించి కీలకమైన మాట చెప్పారు.

22:37

వాటి మాంసంగానీ, వాటి రక్తంగానీ అల్లాహ్కు చేరవు! కానీ మీ భయభక్తులే ఆయనకు చేరుతాయి. మీకు సన్మార్గం చూపినందుకు, మీరు అల్లాహ్‌ను కొనియాడటానికి, ఈవిధంగా ఆయన వాటినిమీకు వశపరిచాడు. సజ్జనులకు శుభవార్తను వినిపించు! (3/4)

## దైవ కృరత్వాన్ని అంగీకరించని ఖురాన్

బైబిల్ ధర్మశాస్త్రం చదువుతుంటే యెహోవా దేవుడు ఇంత కృరుడా అనిపిస్తుంది. అయితే ఖురాన్ లో బైబిల్‌లోని ధర్మశాస్త్రంలో చూపించే దైవ కృరత్వాన్ని అంగీకరించదు.

బైబిల్ ధర్మశాస్త్రంలో మోషే 40 రోజులు సినాయి కొండపైన దైవ ఆరాధనకు వెళ్తే.. ఆయన్ను వెంబడించిన జనం ఆవుదూడను బొమ్మ చేసుకుని పూజించినట్టు వుంది.

బైబిల్‌లో ఈ సంఘటన తరువాత యెహోవా చాలా క్రూరంగా వందలాది మందిని చంపేస్తారు. ఇద్దరిని సజీవ సమాధి చేస్తారు.

ఈ మొత్తంలో కీలక పాత్ర పోషించిన మోషే ...అన్న హారన్‌ను మాత్రం మోషేగానీ, యెహోవా దేవుడు గానీ ఏమీ అనరు. అయితే ఖురాన్‌లో ఇదే విషయంపై దేవుడు అందర్నీ క్షమించేస్తారు. ఆ వివరాలు...

7:145

మరియు మేము అతనికొరకు, ఫలకాల మీద ప్రతి విధమైన ఉపదేశాన్ని ప్రతి వ్యవహారానికి సంబంధించిన వివరాలను వ్రాసి ఇచ్చి, అతనితో(మూసాతో) అన్నాము: "వీటిని గట్టిగా పట్టుకో! మరియు వీటి ఉత్తమ ఉపదేశాలను అనుసరించమని నీ జాతివారిని ఆజ్ఞాపించు. త్వరలోనే నేను అవిధేయుల (ఫాసిఖూన్ల) నివాసాన్ని మీకు చూపుతాను."

7:148

మరియు మూసా జాతివారు, అతను పోయిన పిదప తమ ఆభరణాలతో ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారుచేశారు. దానిలో నుండి (ఆవు అరుపు వంటి) ధ్వని వచ్చేది. ఏమీ? అది వారితో మాట్లాడజాలదని మరియు వారికి ఏవిధమైన మార్గదర్శకత్వం చేయజాలదని వారికి తెలియదా? అయినా వారు దానిని (దైవంగా) చేసుకొని పరమ దుర్మార్గులయ్యారు.

7:149

మరియు వారు మార్గం తప్పారని తెలుసుకున్నప్పుడు పశ్చాత్తాపంతో మొత్తుకుంటూ అనేవారు: "మా ప్రభువు మమ్మల్ని **కరుణించి, మమ్మల్ని క్షమించకపోతే** మేము తప్పక నాశనం అయ్యేవారమే!"

7:150

మరియు మూసా తన జాతివారి వద్దకు తిరిగివచ్చి క్రోధంతో విచారంతో అన్నాడు: "నేను వెళ్ళిన పిదప మీరు ఆచరించింది ఎంతచెడ్డది! ఏమీ? మీ ప్రభువు ఆజ్ఞ (రాకముందే) తొందరపడి (ఆయన ఆరాధనను వదిలారా)?" తరువాత ఫలకాలను పడవేసి, **తన సోదరుని తల వెంట్రుకలను పట్టుకొని తనవైపునకు లాగాడు.** (హారూన్) అన్నాడు: "నా సోదరుడా (తల్లి కుమారుడా)! వాస్తవానికి ఈ ప్రజలు బలహీనునిగా చూసి నన్ను చంపేవారే, కావున నీవు (మన) శత్రువులకు, నన్ను చూసి సంతోషించే అవకాశం ఇవ్వకు

మరియు నన్ను దుర్మార్గులలో లెక్కించకు!"
7:151
(మూసా) అన్నాడు: "ఓ నా ప్రభూ! నన్నూ మరియు నా సోదరుణ్ణి? క్షమించు. మరియు మా ఇద్దరినీ నీ కారుణ్యంలోకి చేర్చుకో. మరియు నీవే కరుణించేవారిలో అందరి కంటే అధికంగా కరుణించేవాడవు!"
7:152
ఆవుదూడను (దైవంగా) చేసుకున్న వారు తప్పకుండా తమ ప్రభువు ఆగ్రహానికి గురి అవుతారు మరియు వారు ఇహలోక జీవితంలో అవమానం పాలవుతారు. మరియు అసత్యాలు కల్పించే వారిని మేము ఇదే విధంగా శిక్షిస్తాము.
7:153
మరియు ఎవరు దుష్కార్యాలు చేసిన పిదప, పశ్చాత్తాపపడతారో మరియు విశ్వసిస్తారో! అలాంటివారు నిశ్చయంగా, ఆ తరువాత నీ ప్రభువును క్షమించేవాడుగా, కరుణించేవాడుగా పొందుతారు.
7:154
మరియు **<u>మూసా కోపం చల్లారిన తరువాత ఆ ఫలకాలను ఎత్తుకున్నాడు.</u>** మరియు తమ ప్రభువుకు భయపడేవారికి, వాటి వ్రాతలలో మార్గదర్శకత్వం మరియు కారుణ్యం ఉన్నాయి.
7:155
మరియు మేము నిర్ణయించిన గడువు కొరకు, మూసా తనజాతి వారిలో నుండి డెభై మందిని ఎన్నుకున్నాడు. ఆ పిదప వారిని భూకంపం ఆవరించగా (మూసా) ఇలా ప్రార్థించాడు: "ఓ నా
117 ప్రభూ! నీవు కోరితే, వీరిని మరియు నన్ను కూడా ఇంతకు పూర్వమే సంహరించి ఉండేవాడవు. ఏమీ? మాలో కొందరు **మూఢులు చేసినపనికి నీవు మమ్మల్ని నశింపజేస్తావా? ఇదంతా నీ పరీక్షయే!** దీని ద్వారా నీవు కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తావు మరియు నీవు కోరిన వారికి మార్గదర్శకత్వం చేస్తావు. మా సంరక్షకుడవు నీవే, కావున మమ్మల్ని క్షమించు, మమ్మల్ని కరుణించు. మరియు క్షమించే వారందరిలో నీవే అత్యుత్తముడవు! (3/8)
20:96
(సామిరీ) అన్నాడు: "వారు చూడని దానిని నేను చూశాను. ఆ తరువాత నేను సందేశహరుని (జిబ్రీల్) పాదగుర్తుల నుండి ఒక పిడికెడు (మట్టి) తీసుకొని దాని (ఆవుదూడ విగ్రహం) మీద వేశాను మరియు నా ఆత్మ నన్ను ఈ విధంగా ప్రేరేపించింది."
20:97
(మూసా) అన్నాడు: "సరే వెళ్ళిపో! నిశ్చయంగా, నీ శిక్ష ఏమిటంటే, నీవు జీవితాంతం 'నన్ను ముట్టవద్దు' (లా మిసాస) అని, అంటూ ఉంటావు. మరియు నిశ్చయంగా, నీకు (వచ్చే జీవితంలో శిక్ష) నిర్ణయించబడి ఉంది, దాని నుండి నీవు తప్పించుకోలేవు. ఇక నీవు, భక్తుడవైన నీ ఆరాధ్యదైవాన్ని చూడు! మేము దానిని నిశ్చయంగా, కాల్చుతాము తరువాత దానిని భస్మంచేసి సముద్రంలో విసిరివేస్తాము."
20:99
(ఓ ము'హమ్మద్!) ఈ విధంగా మేము పూర్వం జరిగిన గాథలను నీకు వినిపిస్తున్నాము. మరియు వాస్తవంగా మేము, మా తరఫునుండి నీకు హితోప దేశాన్ని (ఈ ఖుర్ఆన్ను) ప్రసాదించాము.

## సబ్బాతు పాటించకుంటే మరణం కాదు..
## కోతులు కండాని శాపం మాత్రమే...

<u>బైబిల్</u>లో సబ్బాతు పాటించకుంటే చాలా తీవ్రమైన నేరంగా ధర్మశాస్త్రంలో వున్నట్టు పేర్కొన్నారు. ఏసు కూడా సబ్బాతు పాటించక పోవటం వల్ల అనే ఇబ్బందులు పడ్డారు అని వుంది. అయితే సబ్బాతు పాటించకపోతే.. ఏమి అని ఖురాన్ చెపుతోందంటే...
2:65
మరియు శనివారం (సబ్త్) శాసనం ఉల్లంఘించిన మీ వారి గాథ మీకు బాగా తెలుసు. మేము వారిని: "నీచులైన కోతులు కండి!" అని అన్నాము.
7:166
కాని నిషేధించబడిన వాటినే వారు హద్దులు మీరి చేసినప్పుడు మేము వారితో: "మీరు నీచమైన కోతులుగా మారండి." అని అన్నాము.
50:38
మరియు వాస్తవంగా! మేము ఆకాశాలను మరియు భూమిని మరియు వాటి మధ్యనున్న సమస్తాన్ని ఆరు దినములలో (అయ్యామ్లలో) సృష్టించాము. కాని మాకు ఎలాంటి అలసట కలుగలేదు.
62:9
ఓ విశ్వాసులారా! శుక్రవారం (జుము 'అహ్) రోజు నమా'జ్ కొరకు పిలుపు ఇవ్వబడి నప్పుడు, మీరు మీ వ్యాపారాలను విడిచి అల్లాహ్ స్మరణ వైపునకు పరుగెత్తండి. మీరు తెలుసుకోగలిగితే, ఇది మీకు ఎంతో ఉత్తమమైనది!

## మోషేకి ఇచ్చిన ఆజ్ఞలు తొమ్మిదే...
## కాబాలోని విగ్రహారాధన కోసమే ఒకటి తగ్గింపు...

<u>బైబిల్</u>లోని ధర్మశాస్త్రంలో మోషేకి ఇచ్చిన ఆజ్ఞలు 10 అని అందరికీ తెలుసు. అయితే ఖురాన్ తొమ్మిది ఆజ్ఞలనే చెపుతుంది.
17:101
మరియు మేము వాస్తవానికి, మూసాకు స్పష్టమైన **తొమ్మిది** అద్భుత సూచనలను ప్రసాదించాము. ఇస్రాయీ'ల్ సంతతివారిని అడుగు, అతను (మూసా) వారి వద్దకు వచ్చినపుడు ఫిర్'ఔన్ అతనితో అన్నాడు: "ఓ మూసా! నిశ్చయంగా, నీవు మంత్రజాలానికి గురి అయ్యావని నేను భావిస్తున్నాను."

## ఇబ్రహీం నిలబడిన చోటు నమాజ్కోసం..
## భగవంతుడి గృహం.. ప్రదక్షిణ కోసం...

2:125
మరియు ఈ (క'అబహ్) గృహాన్ని మేము మానవులకు తరచుగా సందర్శించే కేంద్రం (పుణ్యస్థలం)గా మరియు శాంతి నిలయంగా చేసి **<u>ఇబ్రాహీమ్ నిలబడిన చోటును మీరు నమా'జ్ చేసే స్థలంగా</u>** చేసుకోండన్న విషయాన్ని (జ్ఞాపకంచేసుకోండి).
మరియు మేము ఇబ్రాహీమ్ మరియు ఇస్మా'యీల్ లకు: **<u>"నా ఈ గృహాన్ని ప్రదక్షిణ చేసేవారి కొరకూ, ఏకాంత ధ్యానం ('ఏతికాఫ్)</u>**

**పాటించేవారి కొరకూ, వంగే (రుకూ'ఉ చేసే) వారికొరకూ మరియు సజ్దాలు చేసే వారి కొరకూ పరిశుభ్రంగా ఉంచండి."** అని నిర్దేశించాము.

2:127

మరియు (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీమ్ మరియు ఇస్మా'యీల్ ఈ గృహపు (క'అబహ్) పునాదులను ఎత్తేటపుడు (ఈ విధంగా ప్రార్థించారు): "ఓ మా ప్రభూ! మా **ఈ సేవను స్వీకరించు. నిశ్చయంగా, నీవు మాత్రమే సర్వంవినేవాడవు, సర్వజ్ఞుడవు.**"

2:144

(ఓ ప్రవక్తా!) వాస్తవానికి మేము, నీవు పలుమార్లు నీ ముఖాన్ని **ఆకాశం వైపునకు ఎత్తడం చూశాము.** కావున మేము నిన్ను నీవు కోరిన ఖిబ్లావైపునకు త్రిప్పుతున్నాము. కావున నీవు **మస్జిద్ అల్-'హరామ్ వైపునకు నీ ముఖాన్ని త్రిప్పుకో!** ఇకపై మీరంతా ఎక్కడ ఉన్నా సరే (నమా'జ్ చేసేటప్పుడు), మీ ముఖాలను ఆ వైపునకే త్రిప్పుకోండి. మరియు నిశ్చయంగా, గ్రంథం గలవారికి ఇది తమ ప్రభువు తరపునుండి వచ్చిన సత్యమని బాగా తెలుసు. మరియు అల్లాహ్ వారి కర్మల గురించి నిర్లక్ష్యంగా లేడు.

## విగ్రహారాధనను స్వయంగా ఖడించని ప్రవక్త

విగ్రహారాధన చేయకూడదు అనే నిబంధనను ప్రవక్త ఎక్కడా స్వయంగా చెప్పలేదు. విగ్రహారాధనను "షిర్క్"గా పేర్కొనలేదు. పైగా పెద్ద విగ్రహాన్ని (21:58) మాత్రం అంగీకరించారు. విగ్రహారాధనను గురించి చెప్పిన ప్రతిమాట ఇబ్రాహీంది మాత్రమే...

14:35

మరియు ఇబ్రాహీమ్ ఇలా ప్రార్థించిన విషయం (జ్ఞాపకంచేసుకోండి): "ఓనాప్రభూ! ఈనగరాన్ని (మక్కాను) శాంతినిలయంగా ఉంచు! మరియు నన్నూ నాసంతానాన్నీ విగ్రహారాధన నుండి తప్పించు!

21:56

(ఇబ్రాహీమ్) అన్నాడు: "అలాకాదు! భూమ్యాకాశాల ప్రభువేమీ ప్రభువు! ఆయనే వాటన్నింటినీ స ృజించాడు.మరియు నేను ఈవిషయం గురించి మీముందు సాక్ష్యమిస్తున్నాను.

21:57

"మరియు నేను అల్లాహ్పై ప్రమాణం చేసి చెబుతున్నాను.మీరు వెళ్ళిపోయిన తరువాత మీవిగ్రహాలకు విరుద్ధంగా తప్పక యుక్తి పన్నుతాను."

## దైవ గృహం.. క'అబహ్

21:58

తరువాత అతను ఒక పెద్దదానిని (విగ్రహాన్ని) తప్ప అన్నింటినీ ముక్కలు ముక్కలుగా చేశాడు. బహుశా వారుదానివైపునకు మరలుతారని!

22:26

మరియు మేము ఇబ్రాహీమ్కు ఈ గృహం (క'అబహ్) యొక్క స్థలాన్ని నిర్దేశించి (చూపుతూ) అతనితో: "ఎవ్వరినీ నాకు సాటిగా (భాగస్వాములుగా) కల్పించకు. మరియు **నా గృహాన్ని, ప్రదక్షిణ ('తవాఫ్) చేసేవారి కొరకు నమా'జ్చేసేవారి కొరకు, వంగే (రుకూ'ఉ) మరియు సాష్టాంగం (సజ్దా) చేసేవారి కొరకు, పరిశుభ్రంగాఉంచు.**" అనిఅన్నాము.

106:3

కావున వారు ఈ **ఆలయ (క'అబహ్) ప్రభువు (అల్లాహ్)ను** మాత్రమే ఆరాధించాలి!

## ఇస్లాం వైదికమా? తాత్వికమా? ప్రవక్త ఆత్మతత్వం గురించి ఏం చెప్పారు?

17: 85

వారు నిన్ను ఆత్మ(రూ'హ్)ను గురించి ప్రశ్నిస్తున్నారు. వారితో ఇలా అను: **"ఆత్మ! నా ప్రభువు ఆజ్ఞతో వస్తుంది. మరియు (దానికి గురించి) మీకు ఇవ్వబడిన జ్ఞానం అతి స్వల్పమైనది"**

## మోషే కోసమే స్వర్గం అర్హతలు...

ఖురాన్ను బాగా అధ్యయనం చేస్తే ఆ రోజుల్లో మోషే పైన వున్న అభిమానం అర్థం అవుతుంది. స్వర్గంకు ఏర్పరచిన నిబంధనలను గమనిస్తే.. మోషే ఆచరించిన వాటిపైనే దృష్టి పెట్టారు.
మోషే గెలవాలి. ఆయన స్వర్గానికి వెళ్తారనో... వెళ్లారనో చెప్పాలనే తపన, గౌరవం కన్పిస్తోంది. మోషే అనుయాయులకు... ఏసు అనుయాయులకు మధ్య వున్న స్పర్థ ఇందుకు కారణం. సనాతన ధర్మంలో సిద్ధాంతపరమైన చర్చలు జరిగింది. అక్కడ వ్యక్తుల పరంగా జరిగింది.

# ఏసు గురించి...ఆరు కీలక ప్రశ్నలు...

ఏసుకు సంబంధించిన ఆరు అంశాలు కీలకమైనవి.
1. ఏసు దేవుడా? కాదా?
2. ఏసు అద్వితీయ కుమారుడా?
3. ఏసు పునరుత్థానం
4. తీర్పు రోజు... ఏసు సిఫార్సు చేస్తేనే పరలోకంలోకి అనుమతా?
5. ఏసు శిలువ
6. పాప పరిహారం వీటి గురించి ఖురాన్ ఏం చెప్పిందో ఈ అధ్యాయంలో తెలుసుకుంటాం.

## ఆరు ప్రశ్నలకు ఖురాన్ ఏం చెప్పింది?

బైబిల్‌లో ధర్మశాస్త్రాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తే...
ఖురాన్ ధర్మశాస్త్రాన్ని పూర్తిగా తనది చేసుకుంది. అందులోని ప్రవక్తల బోధలను... వారి గ్రంథాలను సయితం దైవ ప్రసాదం అని చెప్పింది.
ఖురాన్ ధర్మశాస్త్రాన్ని ఉన్నతీకరించటంతో పాటు... కొత్త నిబంధనలోని కీలకమైన ఆ ఆరు అంశాలను కూడా చర్చించింది.

## 1. సృష్టి కర్తకు సమానులా?



41:9
వారితో ఇలా అను: "ఏమీ? మీరు, భూమిని రెండు రోజులలో సృష్టించిన ఆయన (అల్లాహ్)ను తిరస్కరించి, ఇతరులను ఆయనకు సమానులుగా నిలబెడతారా? సర్వలోకాలకు పోషకుడు ఆయనే కదా?"
10:34 వారిని అడుగు: "మీరు అల్లాహ్కుసాటిగా కల్పించుకున్నవారిలో సృష్టిని మొదటిసారి ఆరంభించేవాడు, తరువాత దానిని తిరిగి ఉనికిలోకితెచ్చేవాడు ఎవడైనాఉన్నాడా?" ఇలా అను: "సృష్టిఆరంభించేవాడు, దానిని తిరిగి ఉనికిలోకి తెచ్చేవాడూ కేవలం అల్లాహ్మాత్రమే! అయితే మీరు ఎందుకు మోసగింపబడుతున్నారు (సత్యం నుండి మరలింపబడుతున్నారు)?"

## దేవుడు.... ముగ్గురిలో ఒకడా?

5:73 "నిశ్చయంగా, అల్లాహ్ ముగ్గురిలో మూడవవాడు!" అని అనేవారు వాస్తవానికి సత్య- తిరస్కారులే. మరియు ఒకే ఒక్క ఆరాధ్యదేవుడు (అల్లాహ్) తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. మరియు వారు తమ ఈ మాటలను మానుకోకపోతే, వారిలో సత్య తిరస్కారులైన వారికి బాధాకరమైన శిక్ష పడుతుంది.

## దేవుడికి భాగస్వాములా?

10:66
నిశ్చయంగా, ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. ఆయన్ను కాదని ఆయనకు భాగస్వాములను కల్పించివారిని ప్రార్థించేవారు, ఎవరిని అనుసరిస్తున్నారు? వారు అనుసరిస్తున్నది కేవలం తమ భ్రమలనే. మరియు వారు కేవలం ఊహాగానాలు మాత్రమే చేస్తున్నారు.
28:68
మరియు నీ ప్రభువు తాను కోరిన దానిని సృష్టిస్తాడు మరియు ఎన్నుకుంటాడు. మరియు ఎన్నుకునే హక్కు వారికి ఏమాత్రం లేదు. అల్లాహ్సర్వ లోపాలకు అతీతుడు, వారు సాటి కల్పించే భాగస్వాముల కంటే మహోన్నతుడు.

## దైవ ఆశీస్సులతో పుట్టిన బిడ్డ దైవమా?

7:189
ఆయనే, మిమ్మల్ని ఒకేవ్యక్తి నుండి సృష్టించాడు మరియు అతని నుండియే జీవితసౌఖ్యం పొందటానికి అతని భార్యను ('జౌజను) పుట్టించాడు. అతను ఆమెను కలుసుకున్నపుడు, ఆమె ఒక తేలికైన భారాన్ని ధరించి దానిని మోస్తూ తిరుగుతూ ఉంటుంది. పిదప ఆమె గర్భభారం అధికమైనప్పుడు, వారు ఉభయులూ కలిసి వారి ప్రభువైన అల్లాహ్ను ఇలా వేడుకుంటారు: "నీవు మాకు మంచి బిడ్డను ప్రసాదిస్తే మేము తప్పక నీకు క ృతజ్ఞతలు తెలిపేవారమవుతాము!"
7:190
ఆయన వారికి ఒక మంచి బిడ్డను ప్రసాదించిన పిదప వారు, ఆయన ప్రసాదించిన దాని విషయంలో ఆయనకు సాటి (భాగస్వాములను) కల్పించ సాగుతారు. కాని వారు కల్పించే భాగస్వాముల కంటే అల్లాహ్ మహోన్నతుడు.

## దేన్ని సృష్టించలేని వారు సృష్టికర్త అయిపోతారా?

7:191
ఏమీ? దేనినీ కూడ సృష్టించలేని మరియు (స్వయంగా) తామే సృష్టించబడిన వారిని, వారు ఆయనకు సాటిగా (భాగ స్వాములుగా) కల్పిస్తారా?

## తమకే సాయం చేసుకోలేని వారు... దైవమా?

7:192
మరియు వారు, వారికి ఎలాంటి సహాయం చేయలేరు. మరియు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు.

## సృష్టికర్తకు సాటి కల్పిస్తే మహాపాపం....

4:48
నిశ్చయంగా, అల్లాహ్తనకు భాగస్వామిని (సాటిని) కల్పించటాన్ని ఏ మాత్రమూ క్షమించడు. మరియు అది తప్పదేనిని (ఏపాపాన్ని) అయినా, ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు. మరియు

అల్లాహ్కు భాగస్వాములను కల్పించినవాడే, వాస్తవానికి మహాపాపం చేసినవాడు!

## దైవం నుంచి వచ్చిన ఆత్మమాత్రమే...

4:171
ఓ గ్రంథప్రజలారా! మీరు మీధర్మ విషయంలో హద్దుమీరి ప్రవర్తించకండి. మరియు అల్లాహ్ను గురించి సత్యం తప్ప వేరేమాట పలుకకండి. నిశ్చయంగా మర్యమ్కుమారుడైన 'ఈసామసీ'హ్ (ఏసుక్రీస్తు), అల్లాహ్యొక్క సందేశహరుడు మరియు ఆయన (అల్లాహ్) మర్యమ్వైపునకు పంపిన, ఆయన (అల్లాహ్) యొక్క ఆజ్ఞ (కలిమ) మరియు ఆయన (అల్లాహ్) తరపు నుండి వచ్చిన ఒక ఆత్మ (రూ'హ్). కావున మీరు అల్లాహ్ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మరియు (ఆరాధ్యదైవాలు): ''ముగ్గురు!'' అనిఅనకండి. అది మానుకోండి, మీకేమేలైనది! నిశ్చయంగా, అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవం. ఆయనకు కొడుకు ఉన్నాడనే విషయానికి ఆయన అతీతుడు. ఆకాశాలలో ఉన్నదంతా మరియు భూమిలో ఉన్నదంతా ఆయనకే చెందుతుంది. మరియు కార్యకర్తగా అల్లాహ్యేమేచాలు.

## తాను దైవ దాసుడనే ఏసు చెప్పారు...

4:172
తాను, అల్లాహ్కుదాసుడననే విషయాన్ని మసీ'హ్ (క్రీస్తు) ఎన్నడూ ఉపేక్షించలేదు. మరియు ఆయనకు (అల్లాహ్కు) సన్నిహితంగా ఉండే దేవదూతలు కూడాను. మరియు ఎవరు ఆయన (అల్లాహ్) దాస్యాన్ని ఉపేక్షించి, గర్వం ప్రదర్శిస్తారో వారందరినీ ఆయన తన ముందు సమావేశపరుస్తాడు.

## ప్రవక్త మాత్రమే...

5:75
మర్యము కుమారుడు మసీ'హ్ (క్రీస్తు) కేవలం ఒక ప్రవక్త మాత్రమే.
7:163
మరియు సముద్ర తీరము నందున్న ఆ నగర (వాసులను) గురించి వారిని అడుగు. వారు శనివారపు (సబ్త్) ధర్మాన్ని ఉల్లంఘించేవారు! ఆ శనివారం (సబ్త్) రోజుననే చేపలు వారి ముందుకు ఎగిరెగిరి నీటిపైకి వచ్చేవి. మరియు శనివారపు (సబ్త్) ధర్మం పాటించనిరోజు (చేపలు) వచ్చేవికావు. వారి అవిధేయతకు కారణంగా మేమువారిని ఈ విధంగా పరీక్షకు గురి చేశాము.
7:197
"మరియు ఆయనను విడిచి మీరు వేడుకునే వారు మీకు ఏవిధమైన సహాయం చేయలేరు. మరియు వారు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు.
7:191
ఏమీ? దేనినీ కూడ సృష్టించలేని మరియు (స్వయంగా) తామే సృష్టించబడిన వారిని, వారు ఆయనకు సాటిగా (భాగస్వాములుగా) కల్పిస్తారా



7:192
మరియు వారు, వారికి ఎలాంటి సహాయం చేయలేరు. మరియు తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు.
9:116
నిశ్చయంగా, భూమ్యాకాశాల సామ్రాజ్యాధిపత్యం అల్లాహ్కే చెందుతుంది. ఆయనే జీవన్మరణాలను ఇచ్చేవాడు. మరియు అల్లాహ్ తప్ప మీకు వేరే రక్షకుడుగా నీ సహాయకుడు గానీ ఎవ్వడూ లేడు.
16:17
సృష్టించేవాడూ, అసలు ఏమీ సృష్టించలేని వాడూ సమానులా? ఇది మీరెందుకు గమనించరు?
22:73
ఓ మానవులారా! ఒక ఉదాహరణం ఇవ్వబడుతోంది, దానిని శ్రద్ధగావినండి! నిశ్చయంగా, మీరు అల్లాహ్ను వదలి ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, వారంతా కలిసి ఒక్క ఈగను కూడా సృష్టించలేరు. మరియు ఒకవేళ, ఆ ఈగ వారి నుండి ఏమైనా లాక్కొని పోయినా, వారు దానిని, దాని (ఆఈగ) నుండి విడిపించుకోనూ లేరు. ఎంత బలహీనులు, ఈ అర్థించేవారు మరియు అర్థించబడేవారు.
23:91
అల్లాహ్ ఎవ్వరినీ కూడా తనకు సంతానంగా చేసుకోలేదు మరియు ఆయనతో పాటు మరొక ఆరాధ్యదేవుడు లేడు. అలా అయితే ప్రతిదేవుడు తన సృష్టితో వేరైపోయేవాడు మరియు వారు ఒకరిపై నొకరు ప్రాబల్యం పొందగోరేవారు. అల్లాహ్! వారు కల్పించే వాటికి అతీతుడు.
25:58
కావున ఎన్నడూ మరణించని, ఆ సజీవుని (నిత్యుని) పైననే ఆధారపడి ఉండు మరియు ఆయన స్తోత్రంతో పాటు ఆయన పవిత్రతను కొనియాడు. తన దాసుల పాపాలను ఎరుగుటకు ఆయనే చాలు.
29:41
అల్లాహ్ను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్న వారి ఉపమానాన్ని సాలెపురుగు నిర్మించే ఇంటితో పోల్చవచ్చు. నిశ్చయంగా, అన్నిటికంటే బలహీనమైన ఇల్లు సాలెపురుగు ఇల్లే! వారిది తెలుసుకుంటే ఎంతబాగుండేది!

## దేవుడి దాసుడు... దేవుడు ఒకటేనా?

30:28
ఆయన, స్వయంగా మీకే చెందిన ఒక ఉపమానాన్ని మీకు తెలుపుతున్నాడు. ఏమీ? మేము మీకు జీవనోపాధిగా సమకూర్చిన దానిలో మీ బానిసలు మీతో పాటు సరిసమానులుగా, భాగస్వాములు కాగలరా? మీరు పరస్పరం ఒకరిపట్లనొకరు భీతికలిగి ఉన్నట్లు వారిపట్ల కూడా భీతికలిగి ఉంటారా? ఈ విధంగా మేము బుద్ధిమంతులకు మా సూచనలను వివరిస్తూ ఉంటాము.

## 2. దేవుడికి కుమారులే లేరు

112:3
"ఆయనకు సంతానం లేదు (బిడ్డలను కనడు) మరియు ఆయన

కూడా ఎవరి సంతానమూ (ఎవరికీ జన్మించినవాడునూ) కాడు.
2:116
మరియు వారు: "అల్లాహ్ ఒక కుమారుణి? కలిగి ఉన్నాడు (కన్నాడు)." అని అంటారు. ఆయన సర్వలోపాలకు అతీతుడు. వాస్తవానికి భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయనకు చెందినవే. అవన్నీ ఆయనకు విధేయులై ఉన్నాయి.
5:18
మరియు యూదులు మరియు క్రైస్తవులు ఇలా అంటారు: "మేము అల్లాహ్ సంతానం మరియు ఆయనకు ప్రియమైన వారము." (వారితో)ఇలా అను: "అయితే, ఆయన మీ పాపాలకు మిమ్మల్ని ఎందుకు శిక్షిస్తున్నాడు? అలాకాదు, మీరు కూడ ఆయన పుట్టించిన మానవులలో ఒకరు మాత్రమే! ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు మరియు తాను కోరిన వారిని శిక్షిస్తాడు. మరియు ఆకాశాలలో, భూమిలో మరియు వాటి మధ్య ఉన్న సమస్తం మీద సామ్రాజ్యాధి పత్యం అల్లాహ్దే. మరియు ఆయన వైపునకే (అందరికీ) మరలి పోవలసి ఉంది."
6:100
మరియు వారు, ఆయన (అల్లాహ్) సృష్టించిన జిన్నాతులను, అల్లాహ్కు సాటిగా (భాగస్వాములుగా) కల్పిస్తున్నారు. మూఢత్వంతో ఆయనకు కుమారులు, కుమార్తెలు ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఆయన సర్వలోపాలకు అతీతుడు, వారి ఈ కల్పనలకు మహోన్నతుడు.
9:30

మరియు యూదులు 'ఉజైర్ అల్లాహ్ కుమారుడని అంటారు. మరియు క్రైస్తవులు మసీ'హ్ (క్రీస్తు) అల్లాహ్ కుమారుడని. ఇవి వారు తమ నోటితో అనే మాటలే. ఇంతకు పూర్వపు సత్య-తిరస్కారులు పలికిన మాటలనే వారు అనుకరిస్తున్నారు. అల్లాహ్ వారిని నశింప జేయు గాక! వారెంత మోసగింపబడు తున్నారు (సత్యం నుండి మరలింప బడుతున్నారు)!
18:4
ఇంకా ఇది: "అల్లాహ్కు సంతాన ముంది!" అని, అనే వారిని హెచ్చరిస్తుంది.
19:88-92
వారిలా అన్నారు: "అనంత కరుణా మయునికి కొడుకున్నాడు." వాస్తవానికి, మీరు ఎంత పాపిష్ట కరమైన విషయాన్ని కల్పించారు. దాని వలన ఆకాశాలు ప్రేలిపోవచ్చు! భూమి చీలిపోవచ్చు! మరియు పర్వతాలు ధ్వంసమై పోవచ్చు! ఎందుకంటే వారు అనంత కరుణా మయునికి కొడుకున్నాడని ఆరోపించారు. ఎవరినైనా కొడుకుగా చేసుకోవటం అనంత కరుణామయునికి తగినది కాదు.
21:26
వారంటున్నారు: "అనంత కరుణా మయునికి సంతానముంది!" అని. ఆయన సర్వలోపాలకు అతీతుడు, (అల్లాహ్ సంతానంగా పరిగణించబడే) వారు కేవలం గౌరవనీయులైన (ఆయన) దాసులు మాత్రమే!
43:81
వారితో ఇలా అను: "ఒకవేళ ఆ కరుణామయునికి కుమారుడే ఉంటే, అందరికంటే ముందు నేనే అతనిని ఆరాధించేవాడిని."

## ఏసు దాసుడు మాత్రమే...

43:59
అతను ('ఈసా) కేవలం ఒక దాసుడు మాత్రమే. మేము అతనిని అనుగ్రహించాము. మరియు మేము అతనిని ఇస్రా'యీల్ సంతతి వారికి ఒక నిదర్శనంగా చేశాము.

## 3. ఏసుకు లాగే... అందరికీ ఇద్దరు దూతలు...

ఏసు చరిత్రలో దైవదూతలు పాత్ర వుంటుంది. ఆయన్ను దేవదూతలు తీసుకుపోతారని వుంది. ధర్మశాస్త్రాన్ని అవమానించిన వారికి జరిగే ప్రతి గౌరవం.. ధర్మశాస్త్రాన్ని అనుసరించే వారికి కూడా వుండాలి. దేవుడు అందరికీ సమానమైన గౌరవమే ఇస్తాడనే విధంగా...

6:61
ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారం (ప్రాబల్యం) గలవాడు. మరియు ఆయన మీపై కనిపెట్టుకొని ఉండే వారిని పంపుతాడు. చివరకు మీలో ఒకరికి చావు సమయం వచ్చినపుడు, మేము పంపిన దూతలు అతనిని మరణింపజేస్తారు మరియు వారెప్పుడూ అశ్రద్ధ చూపరు.

13:11
ప్రతివాని ముందూ వెనుకా ఆయన నియమించిన, ఒకరి వెంట ఒకరు వచ్చే కావలివారు (దైవదూతలు) ఉన్నారు. వారు అల్లాహ్ ఆజ్ఞానుసారం అతనిని (మనిషిని) కాపాడుతూ ఉంటారు. నిశ్చయంగా, ఒక జాతి వారు తమస్థితిని తాము మార్చుకోనంత వరకు, అల్లాహ్ వారి స్థితిని మార్చడు. అల్లాహ్ ఒక జాతివారికి కీడు చేయదలిస్తే దానిని ఎవ్వరూ తొలగించ లేరు. మరియు వారికి ఆయన తప్ప మరొక స్నేహితుడు (ఆదుకునేవాడు) లేడు.

## 4. దేవుడి వద్ద మధ్యవర్తుల సిఫార్సులు చెల్లవు...

ఏ రోజు మనిషి భూమి నుంచి పరలోక ద్వారం వద్ద చేరుతాడో... ఆ రోజు మనిషి చేసిన తప్పులను... పాపాలను... క్షమించేది దేవుడు మాత్రమే... మధ్యవర్తుల మాట అక్కడ చెల్లుబాటు కాదు...
43:86
మరియు వారు ఆయనను వదలి, ఎవరినైతే ప్రార్థిస్తున్నారో, వారికి సిఫారసు చేసే అధికారం లేదు. కేవలం సత్యానికి సాక్ష్యమిచ్చేవారు మరియు (అల్లాహ్ ఒక్కడే! అని) తెలిసి ఉన్నవారు తప్ప!
2:166
అప్పుడు (ఆరోజు) వారు (ఆ సాటిగా కల్పించబడినవారు) తమను అనుసరించినవారితో తమకు ఎలాంటి సంబంధం లేదంటారు. మరియు వారంతా తమ శిక్షను చూసుకుంటారు.మరియు వారి మధ్య ఉన్న సంబంధాలన్నీ తెగిపోతాయి.
2:167

మరియు ఆ అనుసరించినవారు అంటారు: ''మాకు ప్రపంచ జీవితంలోకి మళ్ళీ తిరిగిపోయే అవకాశం లభిస్తే వీరు ఈరోజు మమ్మల్ని త్యజించినట్లు మేము కూడా వీరిని త్యజిస్తాము!'' ఈవిధంగా (ప్రపంచంలో) వారుచేసిన కర్మలను అల్లాహ్ వారికి చూపించినప్పుడు, అదివారికి ఎంతో బాధాకరంగా ఉంటుంది. కానివారు నరకాగ్ని నుండి ఏవిధంగానూ బయటపడలేరు.

2:254

ఓవిశ్వాసులారా! ఏ బేరంగానీ, స్నేహంగానీ, సిఫారసుగానీ పనికిరానిదినం రాకముందే, మేము మీకు ప్రసాదించిన జీవనోపాధినుండి (మామార్గంలో) ఖర్చుపెట్టండి. మరియు సత్యతిరస్కారులు, వారే! దుర్మార్గులు.

3:192

''ఓ మా ప్రభూ! నీవు ఎవడిని నరకాగ్నిలో పడవేస్తావో వాస్తవంగా వానిని నీవు అవమానపరిచావు. మరియు దుర్మార్గులకు ''సహాయకులు'' ఎవ్వరూ ఉండరు.

## దేవుడికి భాగస్వామిని కల్పించటం మహాపాపం

4:48

నిశ్చయంగా, అల్లాహ్తనకు భాగస్వామిని (సాటిని) కల్పించటాన్ని ఏ మాత్రమూ క్షమించడు. మరియు అది తప్ప దేనిని (ఏ పాపాన్ని) అయినా, ఆయన తాను కోరినవారిని క్షమిస్తాడు. మరియు అల్లాహ్కు భాగస్వాములను కల్పించినవాడే, వాస్తవానికి మహాపాపం చేసినవాడు!

4:109

అవును,మీరే!వారి(ఈఅపరాధుల)పక్షమున ఇహలోకజీవితంలోనైతే వాదించారు. అయితే! తీర్పు దినమున వారి పక్షమున అల్లాహ్తో ఎవడు వాదించగలడు? లేదా వారికి ఎవడు రక్షకుడు కాగలడు?

6:94

మీరు అల్లాహ్కుసాటిగా (భాగస్వాములుగా) కల్పించిన మీ సిఫారసు దారులను, మేము మీతోపాటు చూడటం లేదే! వాస్తవంగా ఇప్పుడు మీ మధ్య ఉన్న సంబంధాలన్నీ తెగిపోయాయి మరియు మీ భ్రమలన్నీ మిమ్మల్ని త్యజించాయి.

28:62

మరియు (జ్ఞాపకముంచుకోండి!) ఆరోజుఆయన (అల్లాహ్) వారిని పిలిచి ఇలాప్రశ్నిస్తాడు: ''మీరు నా భాగస్వాములని నొక్కిచెప్పినవారు (భావించినవారు) ఇప్పుడు ఎక్కడున్నారు?''

28:63

ఎవరికైతేఆ మాట (శిక్ష) వర్తిస్తుందో, వారిలా విన్నవించుకుంటారు: ''ఓ మా ప్రభూ! మేము దారి తప్పించినవారు వీరే! మేము దారితప్పిన విధంగానే వీరినికూడా దారితప్పించాము. వీరితో మాకెలాంటి సంబంధంలేదని నీముందు ప్రకటిస్తున్నాము. అసలు వీరు మమ్మల్ని ఆరాధించనేలేదు.''

28:64

మరియు వారితో ఇలా అనబడుతుంది: ''మీరు సాటికల్పించిన మీభాగస్వాములను పిలువండి!'' అప్పుడువారు, వారిని (భాగస్వాములను) పిలుస్తారు, కానివారు, వారికి సమాధానమివ్వరు. మరియు వారు శిక్షను చూసి (అనుకుంటారు): ''ఒకవేళ వాస్తవానికి తాము సన్మార్గాన్ని అవలంబించి వుంటే ఎంతబాగుండేది!'' అని.

29:12

మరియు సత్యతిరస్కారులు, విశ్వాసులతో: ''మీరు మా మార్గాన్ని అనుసరించండి. మేము మీపాపాలను భరిస్తాము.'' అని అంటారు. వాస్తవానికి వారి పాపాలలో నుండి దేనిని కూడా వారు భరించరు. నిశ్చయంగా, వారు అసత్యవాదులు.

31:33

ఓమానవులారా! మీప్రభువు నందే భయభక్తులు కలిగి ఉండండి, మరియు ఆ దినానికి భయపడండి, (ఏనాడైతే) తండ్రి తనకుమారునికి నష్టపరిహారం చెల్లించలేడో మరియు ఏకుమారుడు కూడా తనతండ్రికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేడో! నిశ్చయంగా, అల్లాహ్వాగ్దానం సత్యం! కావున ఈ ప్రాపంచిక జీవితం మిమ్మల్ని మోసానికి గురిచేయనివ్వకూడదు. మరియు ఆ వంచకుణి? (షైతానును) మిమ్మల్ని అల్లాహ్విషయంలో వంచనకు గురిచేయనివ్వకూడదు సుమా!

44:41

ఆ దినమున ఏ స్నేహితుడు కూడా మరొక స్నేహితునికి ఏ మాత్రం ఉపయోగపడడు. మరియు వారికి ఎలాంటి సహాయమూ లభించదు.

## 5. ఏసు శిలువ గురించి

3:54

మరియు వారు (ఇస్రాయీల్ సంతతిలోని అవిశ్వాసులు, ఈసాకు విరుద్ధంగా) కుట్రలు చేశారు. మరియు అల్లాహ్ (వారి కుట్రలకు విరుద్ధంగా) పన్నాగాలు పన్నాడు. ఎత్తులు వేయటంలో అల్లాహ్ అత్యుత్తముడు!

3:55

(జ్ఞాపకం చేసుకోండి) అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు: ''ఓ 'ఈసా! నేను నిన్ను తీసుకుంటాను మరియు నిన్ను నా వైపునకు ఎత్తుకుంటాను మరియు సత్య తిరస్కారుల నుండి నిన్ను శుద్ధపరుస్తాను మరియు నిన్ను అనుసరించినవారిని, పునరుత్థాన దినం వరకు సత్య తిరస్కారు లకు పైచేయిగా ఉండేటట్లు చేస్తాను. చివరకు మీరంతా నా వద్దకే మరలి రావలసి ఉంది. అప్పుడు నేను మీ మధ్య తలెత్తిన విభేదాలను గురించి తీర్పుచేస్తాను.

4:157

మరియువారు:''నిశ్చయంగా, మేముఅల్లాహ్యొక్కసందేశహరుడు, మర్యము కుమారుడైన, 'ఈసామసీహ్ను (ఏసును) చంపాము.'' అని అన్నందుకు. మరియు వారు అతనిని చంపనూ లేదు మరియు శిలువపైఎక్కించనూలేదు, కాని, వారు భ్రమకు గురిచేయబడ్డారు. నిశ్చయంగా, ఈ విషయాన్ని గురించి అభిప్రాయ భేదం ఉన్నవారు దీనిని గురించి సంశయగ్రస్తులై ఉన్నారు. ఈ విషయం గురించి వారికి నిశ్చితజ్ఞానం లేదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. నిశ్చయంగా, వారు అతనిని చంపలేదు.

4:158

వాస్తవానికి, అల్లాహ్అతనిని ('ఈసాను) తన వైపునకు

ఎత్తుకున్నాడు. మరియు అల్లాహ్సర్వశక్తిసంపన్నుడు, మహావివేకవంతుడు.

## 6. ఏసు పాప పరిహారం...

బైబిల్‌లో పాప పరిహారం కీలకమైన అంశం. ఏసు బలి అర్పణం వల్ల పాప పరిహారం పొందుతారని పౌల్ చెప్పారు. ఇదే అంశంపై ఖురాన్ ఏం చెపుతోందో రాబోయే అధ్యాయంలో తెలుసుకుందాం.

పాప క్షమాపణ

# దేవుడికే సాధ్యం... మధ్యవర్తివల్ల కాదు...

<u>పాపం చేస్తే... ఏం చేయాలి? మతంలో దేవుడు ఎంత కీలకమో... పాపం చేస్తే పరిహారం కూడా అంతేకీలకం. ఒక్కో మతం ఈ విషయంలో ఒక్కో రకంగా స్పందించింది. ఖురాన్ పాప పరిహారం గురించి ఏం చెప్పిందో ఈ అధ్యాయం తెలియజేస్తుంది.</u>

మోషే ధర్మశాస్త్రంలో పాపక్షమాపణకు వివిధ మార్గాలు చెప్పారు. అయితే బైబిల్‌లో ఏసు శిష్యుడని చెప్పుకునే పౌల్ తన లేఖనాల్లో.. పాప క్షమాపణ ఏసు వల్లనే అని రాశారు. ఆ సత్పురుషున్ని "బలి" అర్పణ ఇచ్చేశారు. ఒక సత్పురుషుని బలి ఇవ్వటానికి మనసు అంగీకరించని వారి పరిస్థితి ఏమవ్వాలి? పోనీ ధర్మశాస్త్రంలో చెప్పిన విధానాలు పాటిస్తామంటే... ధర్మశాస్త్రం చెల్లదన్నారు. పాప క్షమాపణకు ఏం మార్గం...

## సత్పురుషున్ని "బలి" ఇవ్వటం కంటే గుప్తదానాలు మేలు...

2:271
మీరు బహిరంగంగా దానాలు చేయటం మంచిదే! కాని, గుప్తంగా నిరుపేదలకు ఇస్తే! అది మీకు అంతకంటే మేలైనది. మరియు ఆయన మీ ఎన్నో పాపాలను (దీనివల్ల) రద్దుచేస్తాడు. మరియు మీరు చేసేదంతా అల్లాహ్కు బాగాతెలుసు. (1/4)

2:262
ఎవరైతే, అల్లాహ్మార్గంలో తమ ధనాన్ని వ్యయంచేసి, ఆతరువాత తాము చేసిన ఉపకారాన్ని చెప్పుకుంటూ మరియు వారిని బాధిస్తూ ఉండరో, అలాంటి వారిప్రతిఫలం, వారిప్రభువువద్దఉంది. మరియు వారికి ఎలాంటి భయమూ ఉండదు మరియు వారు దుఃఖపడరు కూడా! (1/8)

## వేకువ జామున పాప క్షమాపణ కోరటం...

3:16
ఎవరైతే: ''ఓమాప్రభూ! మేము నిశ్చయంగా విశ్వసించాము, కావున మాతప్పులను క్షమించు మరియు నరకాగ్ని నుండి మమ్మల్ని తప్పించు.'' అనిపలుకుతారో!

3:17
(అలాంటివారే!)సహనశీలురు, సత్యవంతులు మరియు వినయ విధేయతలు గలవారు, దానపరులు మరియు వేకువ జామున తమ పాపాలకు క్షమాపణ వేడుకునేవారు.

## పశ్చాత్తాపపడటం...

4:17
నిశ్చయంగా పశ్చాత్తాపాన్ని అంగీకరించటం అల్లాహ్కే చెందినది.ఎవరైతే అజ్ఞానంవల్ల పాపంచేసి, వెనువెంటనే పశ్చాత్తాప పడతారో! అలాంటివారి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహావివేచనాపరుడు.

## పాపాలకు దూరంగా వుండటం...

4:31
ఒకవేళ మీకు నిషేధించబడినటు వంటి మహాపాపాలకు మీరుదూరంగా ఉంటే, మేము మీ చిన్నచిన్నదోషాలను మన్నించి, మిమ్మల్ని గౌరవస్థానాల్లోకి ప్రవేశింపజేస్తాము.

6:120
మరియు పాపాన్ని బహిరంగంగాగానీ, రహస్యంగాగానీ చేయటాన్ని మానుకోండి. నిశ్చయంగా, పాపం అర్జించిన వారు తాము చేసిన దుష్కృత్యాలకు తగిన ప్రతిఫలం పొందగలరు.

## దేవుడంటే భయంతో వుంటే.. పాపాలకు దూరం...

8:29
ఓవిశ్వాసులారా! మీరు అల్లాహ్యందు భయభక్తులు కలిగిఉంటే, ఆయన మీకు (మంచి-చెడులనుగుర్తించే) విచక్షణాశక్తిని ప్రసాదించి, మీనుండి మీపాపాలను తొలగించి, మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్దాతృత్వంలో సర్వోత్తముడు.

## ప్రతికారం తీర్చుకోకుండా క్షమిస్తే... అదే పాప పరిహారం...

5:45
మరియు ఆగ్రంథం (తౌరాత్)లో వారికి మేము: ''ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పన్నుకు బదులు పన్ను మరియు గాయాలకు బదులుగా సరిసమానమైన ప్రతీకారం వ్రాశాము.'' కాని ఎవరైనా **<u>దానిని క్షమిస్తే, అది అతనికి పాపపరిహారం (కఫారా)!</u>** మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చేయరో అలాంటివారు! వారే దుర్మార్గులు.

## సత్పురుషుని ప్రార్థనతో పాప విమోచన...

9:103
(కావునఓప్రవక్తా!)నీవు వారిసంపదల నుండి దానం (సదఖహ్) తీసుకొని, దానితో వారి పాపవిమోచనం చెయ్యి మరియు వారిని సంస్కరించు .మరియు వారికొరకు (అల్లాహ్ను) ప్రార్థించు.మరియు నిశ్చయంగా, నీప్రార్థనలు వారికి మనశ్శాంతిని కలిగిస్తాయి.అల్లాహ్సర్వంవినేవాడు, సర్వజ్ఞుడు

## సహనంతో సత్కార్యాలతో...

11:11
కాని ఎవరైతే సహనం వహించి, సత్కార్యాలు చేస్తూ ఉంటారో,

అలాంటి వారికి క్షమాపణ మరియు గొప్ప ప్రతిఫలం ఉంటాయి.

**దేవుడిపై విశ్వాసంతో సత్కార్యాలు..**

20:82

ఎవడైతే పశ్చాత్తాపపడి విశ్వసించి మరియు సత్కార్యాలు చేసి సన్మార్గంలో ఉంటాడో, అలాంటివాని పట్ల నేను క్షమాశీలుడను."

25:70

కాని, ఇకఎవరైతే (తాముచేసినపాపాలకు) పశ్చాత్తాపపడి, విశ్వసించి సత్కార్యాలుచేస్తారో! అలాంటి వారిపాపాలను అల్లాహ్పుణ్యాలుగామార్చుతాడు. మరియు అల్లాహ్క్షమా శీలుడు, అపారకరుణాప్రదాత.

చంద్రుడు... సూర్యుడు ఏకమైన రోజే తీర్పురోజు...

భూమిలో చనిపోయిన మొదటి మనిషి నుంచి... చనిపోయే అఖరి మనిషి వరకు ... మనుషులందరూ ఆ ఒక్కరోజే...

# ఏసులా... సశరీరంగా... పైకి... అప్పటి వరకు... చనిపోయిన వారందరూ భూమిపైనే...

ఆ వ్యక్తి ఎలాగైతే సశరీరంగా పైలోకానికి వెళ్లారో... అలాగే... భూమిలో పుట్టిన ప్రతి వ్యక్తి.. తీర్పురోజు సశరీరంతో పైకి వెళ్తారు. ఆ వ్యక్తికి... ఏ వ్యక్తీ తక్కువ కాదు. ఏ వ్యక్తికంటే ఆ వ్యక్తి గొప్పకాదు.. అని చెప్పటానికి పాత నిబంధనను అనుసరించిన వారూ ఆ రోజుల్లో వెనకాడలేదు. ముఖ్యంగా పాత నిబంధనలోని ప్రవక్తలను అమర్యాద చేస్తూ రాయటం... పాత నిబంధనను ఆ వ్యక్తి శిష్యులు కించపరచటం వల్లే ఆ నిర్ణయం.

1. <u>భూమిలో పుట్టిన ఆదాం పుత్రులు మొదలు తీర్పురోజు భూమిపై జీవించి వున్నవారూ... అప్పటికే చనిపోయిన వారూ ఇకపైన పుట్టబోయేవారు..అందరూ ఇలా కోట్ల కోట్ల మంది... భూమి... చంద్రుడు... సూర్యుడు... ఏకమై బద్దలైపోయినపుడు... పరలోకంకు వెళ్తారు.</u>
2. <u>ఆ రోజు ప్రతి ఒక్కరూ సశరీరంతో పరలోకానికి ఎలా వెళ్తారని ఖురాన్ చెప్పిందో ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.</u>
3. <u>పాత ప్రవక్తలు ఇప్పటికే పరలోకం చేరుకున్నారా? లేదా?</u>
4. <u>తీర్పు రోజు వర్ణన ఏమి?</u>
5. <u>తీర్పు రోజు ఎప్పుడు వస్తుంది? అనే ప్రశ్నలకు ఖురాన్ ఏం చెప్పిందో కూడా ఈ అధ్యాయం తెలుపుతుంది. అలాగే</u>
6. <u>తీర్పు రోజు గురించి ఖురాన్ చెపుతున్నదానికి, ప్రవక్త జీవిత చరిత్రలోనని అంశాలు ఎలా విరుద్ధం అవుతున్నదో కూడా ఈ అధ్యాయం తెలియజేస్తుంది.</u>

ఖురాన్ చెప్పిన ప్రకారం... ఆదం తరువాత నుంచి ఎంత మంది మనుషులు పుట్టారో.. వారందరూ చనిపోయినప్పటికీ ఇప్పటికీ భూమిలోనే వున్నారు. ఇంకా కోట్ల కోట్ల మంది.. పరలోకానికి వెళ్లలేదు. తీర్పు రోజు ఎప్పుడు వస్తే.. అప్పుడు... అందరూ సశరీరంతో పరమాత్మవైపు వెళ్తారు.

## పాత ప్రవక్తలేమయ్యారు?

పాత నిబంధనలోని ప్రవక్తలు పరలోకం వెళ్లారా? లేదా? ఇది అత్యంత కీలకమైన ప్రశ్న. ఆధ్యాత్మిక చరిత్రనే మార్చిన ప్రశ్న. దీని గురించి ఖురాన్‌లో ఏముంది అంటే...

2:130

మరియు ఇబ్రాహీమ్మతం నుండి విముఖుడయ్యే వాడెవడు, తనను తాను అవివేకిగా చేసుకొనువాడు తప్ప? వాస్తవానికి మేము అతనిని (ఇబ్రాహీమ్ను) ఈ లోకంలో ఎన్నుకున్నాము. మరియు **<u>నిశ్చయంగా, అతను పరలోకంలో సద్వర్తనులతో పాటు ఉంటాడు.</u>**

29:27

మరియు మేము అతనికి (ఇబ్రాహీమ్కు) ఇస్'హాఖ్మరియు య'అఖూబ్లను ప్రసాదించి, అతని సంతతిలో ప్రవక్తపదవినీ మరియు గ్రంథాన్ని ఉంచి, ప్రపంచంలో అతనికి, అతని ప్రతిఫలాన్ని ఇచ్చాము. మరియు **<u>పరలోకంలో అతడు నిశ్చయంగా, సద్వర్తనులతో పాటు ఉంటాడు.</u>**

## తీర్పు రోజు వర్ణన

14:48 ఈభూమి మరొకభూమిగా మరియు ఆకాశాలు (వేరేఆకాశాలుగా) మారేరోజు

17:58 పునరుత్థాన దినానికి ముందు మేము నాశనంచేయని, లేదా కఠిన శిక్షకు గురిచేయని, నగరమనేది ఉండదు. ఈ విషయం గ్రంథంలో వ్రాయబడి వుంది.

20:105 మరియు వారు నిన్ను పర్వతాలను గురించి అడుగుతున్నారు. వారితో అను: ''నా ప్రభువు వాటిని ధూళిగా మార్చి ఎగుర వేస్తాడు.

20:106 ''ఆ తరువాత దానిని (భూమిని) చదునైన మైదానంగా చేసివేస్తాడు.

20:107 ''నీవు దానిలో ఎలాంటి పల్లం గానీ, మిట్ట గానీ చూడలేవు.''

21:104 (జ్ఞాపముంచుకోండి)! ఆ రోజు మేము ఆకాశాన్ని, చిట్టాకాగితాలను (ఖాతా గ్రంథాలను) చుట్టి నట్టు చుట్టివేస్తాము. మేము ఏ విధంగా సృష్టిని మ్మొదట ఆరంభించామో! ఆదేవిధంగా దానిని మరల ఉనికిలోకి తెస్తాము. ఇది (మాపై బాధ్యతగా) ఉన్న మా వాగ్దనం. మేము దానిని తప్పక పూర్తి చేస్తాము.

22:1 ఓ మానవులారా! మీ ప్రభువునందు భయభక్తులు కలిగి ఉండండి! నిశ్చయంగా, ఆ అంతిమ ఘడియ యొక్క భూకంపం ఎంతో భయంకరమైనది.

39:67 పునరుత్థాన దినమున భూమి అంతా ఆయన పిడికిలిలో ఉంటుంది. మరియు ఆకాశాలన్నీ చుట్టబడి ఆయన కుడిచేతిలో ఉంటాయి.

54:1ఆ ఘడియ దగ్గరకు వచ్చింది మరియు చంద్రుడు పూర్తిగా చీలిపోయాడు.

(56:4-6) భూమి తీవ్రకంపనంతో కంపించినపుడు. మరియు పర్వతాలు పొడిగా మార్చబడినపుడు. అప్పుడు వాటి దుమ్ము నలువైపులా నిండిపోయినపుడు.

(69:14,16) భూమి మరియు పర్వతాలు పైకి ఎత్తబడి ఒక పెద్ద దెబ్బతో తుత్తునియలుగా చేయబడతాయో! ఆ రోజున ఆకాశం బ్రద్దలై పోతుంది మరియు దాని వ్యవస్థ సడలి పోతుంది.

(70:8, 9) ఆ రోజు ఆకాశం మరిగే సీసంవలే (నూనె వలే) అయిపోతుంది. మరియు కొండలు ఏకిన ఉన్నివలె అయిపోతాయి.

(70:15, 16) కాని అలా కానేరదు! నిశ్చయంగా, ఆ మండే అగ్నిజ్వాల (అతని కొరకు వేచి ఉంటుంది)! అది అతని చర్మాన్ని పూర్తిగా వలచి కాల్చివేస్తుంది.

75:7 కళ్ళు మిరుమిట్లుగొన్నప్పుడు.

75:8 మరియు చంద్రునికి గ్రహణం పట్టి నప్పుడు.

75:9 మరియు సూర్యచంద్రులు కలిపివేయ బడినప్పుడు.

79:6 ఆరోజు (మొదటి) బాకా ధ్వని భూగోళాన్ని తీవ్రంగా కంపింపజేస్తుంది.

79:7 దాని తర్వాత రెండవ సారి బాకా ఊదబడుతుంది, (అప్పుడు అందరూ పునరుత్థరింపబడతారు).
89:21 అలాకాదు, భూమి, దంచి పిండిపిండిగా చేయబడినపుడు.
101:5 మరియు పర్వతాలు రంగురంగుల ఏకిన దూదివలే అయిపోతాయి.
101:11 అదొక భగభగమండే అగ్ని (గుండం).

## తీర్పు రోజు ఎప్పుడు వస్తుంది?

తీర్పు రోజు వర్ణన చూశాం. ఆ రోజు ఎప్పుడు వస్తుంది? ఈ ప్రశ్నకు ఖురాన్ లో ఏముందో ఇప్పుడు చూద్దాం.

## సమీపంలోనే...

''అయితే! అది ఎప్పుడు సంభవిస్తుంది?'' వారితో అను: ''బహుశా ఆ సమయం సమీపంలోనే ఉండవచ్చు!''(17:51)

## ఆ ఘడియ సమీపంలోనే వుండవచ్చు...

**33:63** ప్రజలు నిన్ను అంతిమ ఘడియ (పునరుత్థానం) ను గురించి అడుగుతున్నారు. వారితో ఇలా అను: "దాని జ్ఞానం కేవలం అల్లాహ్కే ఉంది." మరియు నీకెలా తెలియగలదు? బహుశా, ఆఘడియ సమీపంలోనే ఉండవచ్చు!
**53:57** రానున్న ఘడియ (పునరుత్థాన దినం) సమీపంలోనే వుంది.
**70:6** వాస్తవానికి, వారు (ప్రజలు) అది (ఆ దినం) దూరంగా ఉందని అనుకుంటున్నారు.
**70:7** కాని మాకది అతి దగ్గరలో కనిపిస్తోంది.

## చిహ్నాలు వచ్చేశాయి...

47:18
ఏమీ? ఇప్పుడు వారు అంతిమ ఘడియ అకస్మాత్తుగా రావాలని ఎదురు చూస్తున్నారా? వాస్తవానికి, దానిచిహ్నాలు కూడా వచ్చేశాయి. అది వచ్చిపడితే, ఇక వారికి హితోపదేశం స్వీకరించే అవకాశం ఎక్కడ ఉంటుంది?

## కోట్ల కోట్ల మంది... ఒకే రోజు సశరీరంతో పరలోకానికి...

17:49
మరియు వారు ఇలా అంటారు: "ఏమీ? మేము ఎముకలుగా మరియు దుమ్ముగా (పొడిగా) మారిపోయిన తరువాత కూడా తిరిగి క్రొత్త సృష్టిగా లేపబడతామా?"
17:50
వారితో అను: ''మీరు రాళ్ళుగా గానీ, లేదా ఇనుముగా గానీ మారిపోయి ఉండినా సరే!''
17:51 ''లేదా, తిరిగి స ృష్టింపబడటానికి అసాధ్య మైనదని మీ హ ృదయాలు భావించే దానిగా ఉన్నా సరే! (తిరిగి లేపబడతారు).'' వారు మళ్ళీ ఇలా అడుగుతారు: "మమ్మల్ని తిరిగి బ్రతికించి లేపగల వాడుఎవడు?" వారితో అను: "ఆయనే, మిమ్మల్ని మొదటి సారి పుట్టించిన వాడు!" వారు ఎగతాళిగా తలలు ఊపుతూ అంటారు: ''అయితే! అది ఎప్పుడు సంభవిస్తుంది?'' వారితో అను: "బహుశా ఆ సమయం సమీపంలోనే ఉండవచ్చు!".

## ఎప్పుడో... దేవుడికి మాత్రమే తెలుసు

7:187 (ఓప్రవక్తా!) వారు నిన్ను ఆ అంతిమఘడియను గురించి: ''అది ఎప్పుడు రానున్నది?'' అని అడుగుతున్నారు. వారితో ఇలా అను: "నిస్సందేహంగా, దాని జ్ఞానం నాప్రభువుకు మాత్రమే ఉంది. కేవలం ఆయన స్వయంగా దానిని, దానిసమయంలో తెలియజేస్తాడు.
అది భూమ్యాకాశాలకు ఎంతో దుర్భరమైనదిగా ఉంటుంది. అది మీపై అకస్మాత్తుగానే వచ్చిపడుతుంది.''
దానిని గురించి నీకు బాగా తెలిసి ఉన్నట్లు భావించి, వారు నిన్ను దానిని గురించి అడుగుతున్నారు.
నీవు ఇలా సమాధానం ఇవ్వు: ''నిస్సందేహంగా, దాని జ్ఞానం అల్లాహ్కు మాత్రమే ఉంది. కాని చాలామంది ఇదితెలుసుకోలేరు.''
67:26 వారితో ఇలా అను: "నిశ్చయంగా, దాని జ్ఞానం కేవలం అల్లాహ్కే ఉంది. మరియు నేను స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!"

## తీర్పు రోజు ప్రతినిత్యం అంటున్న ప్రవక్త జీవిత చరిత్ర...

ఖురాన్లో తీర్పు రోజు ఎప్పటికో... సూర్యుడు... చంద్రుడు ఏకమైపోయినపుడు.. అని చెపుతుంటే...
ప్రవక్త జీవిత చరిత్ర మాత్రం అందుకు భిన్నమైన సందేశం ఇస్తోంది. ప్రవక్త పరలోకానికి వెళ్లిన అనుభూతిని ఆయన జీవిత చరిత్రలో నమోదు చేశారు. అందులో మోషే... ప్రవక్తతో మాట్లాడుతారు. తన శిష్యులు పరలోకానికి తక్కువగా వస్తున్నారని బాధపడతారు.
అలాగే అప్పటికే నరకంలో కొందరు వున్నట్టు కూడా ప్రవక్త చూస్తారు. అంటే తీర్పు రోజు.. నిజమా? ప్రవక్త పరలోక అనుభూతి నిజమా?

## ఏసు బోధలా... ప్రవక్త బోధ కూడా వక్రీకరణ...

ప్రవక్త బోధలను సరిగ్గా రికార్డు చేయలేదు. ఆయన చెప్పని విషయాలను మోషే అనుయాములు రాసేశారు. ఏసుకు ఎల్లాగైతే... మోషే అనుయాయుల వల్ల మోసం జరిగిందో... ప్రవక్తకు కూడా అలాగే జరిగింది. అయితే ప్రవక్త ఒక జాగ్రత్త తీసుకున్నారు.
తన బోధలో పరస్పర విరుద్ధం లేదు. అలా వుంటే తనది కాదు అని గ్రహించేలా ఖురాన్ 4:82లో పేర్కొన్నారు.
ఖురాన్లో 4:82 చాలా కీలకమైంది. అందులో ఏముందంటే...
**ఏమీ? వారు ఖుర్ఆన్నుగురించి ఆలోచించరా? ఒకవేళ ఇది అల్లాహ్ తరపు నుండి గాక ఇతరుల తరపు నుండి వచ్చి వుంటే అందులో ఎన్నో "పరస్పరవిరుద్ధమైన" విషయాలను చూసేవారు కదా!**

## ఏసు అంటే ప్రవక్తకు ఎంతో గౌరవం...

<u>మరో కీలక విషయం :</u> ఏసుపైన ప్రవక్తకు ఎంతో గౌరవం వుంది. ఖురాన్లో ఏసును అక్కడక్కడ అవమానించినట్టు రాసింది కూడా మోషే అనుయాయుల పనే తప్ప ప్రవక్తది కాదు.

# సశరీరంతో... శాశ్వత స్వర్గంలో...

3:15
ఇలాచెప్పు: ''ఏమీ? వాటికంటే ఉత్తమమైనవాటిని నేను మీకు తెలుపనా? దైవభీతిగలవారికి, వారిప్రభువు వద్ద స్వర్గవనాలుంటాయి. వాటి క్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూఉంటాయి, అక్కడ వారు **శాశ్వతంగా** ఉంటారు మరియు వారికి అక్కడ పవిత్ర సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు మరియు వారికి అల్లాప్రసన్నత లభిస్తుంది." మరియు అల్లాహ్ తనదాసులను కనిపెట్టుకొని ఉంటాడు.
3:198
కాని ఎవరైతే తమ ప్రభువు నందు భయభక్తులు కలిగిఉంటారో, వారికి క్రిందకాలువలు ప్రవహించే స్వర్గవనాలుంటాయి.అందులో వారుఅల్లాహ్ ఆతిథ్యం పొందుతూ **శాశ్వతంగా** ఉంటారు.మరియు పుణ్యాత్ములకు (ధర్మనిష'పరులకు) అల్లాహ్దగ్గర ఉన్నదే ఎంతో శ్రేష'మైనది!
4:57
మరియు ఎవరైతే విశ్వసించి సత్కార్యాలు చేస్తారో, వారిని మేము క్రిందకాలువలు ప్రవహించేవనాలలో ప్రవేశింపజేస్తాము. వారందులో, **శాశ్వతంగా** కలకాలం ఉంటారు.అందువారికి పవిత్ర సహవాసులు (అ'జ్వాజ్) ఉంటారు. మరియు మేమువారిని దట్టమైననీడలలో ప్రవేశింపజేస్తాము.
36:56
వారు మరియు వారి సహవాసులు (అ'జ్వాజ్), చల్లని నీడలలో, ఆనుడు ఆసనాల మీదహాయిగా కూర్చొనిఉంటారు.

## మధు పాత్రలు...

37:45
వారిమధ్య ప్రవహించే చెలమల నుండి, పానీయపు (మధు) పాత్రలు త్రిప్పబడుతుంటాయి.
37:46
అదితెల్లగా (మెరిసిపోతూ) త్రాగేవారికి ఎంతో రుచికరమైనదిగా ఉంటుంది.
37:47
దానివల్లవారికి ఎలాంటిబాధా కలుగదు మరియు వారు తమతెలివినీ పోగొట్టుకోరు.
69:24
(వారితో ఇలా అనబడుతుంది): "గడిచి పోయిన దినాలలో మీరు చేసి పంపిన కర్మలకు ప్రతిఫలంగా, ఇప్పుడు మీరు హాయిగా తినండి మరియు త్రాగండి!"
76:15
మరియు వారిమధ్య వెండి పాత్రలు మరియు గాజుగ్లాసులు త్రిప్పబడుతూ ఉంటాయి.
76:16
ఆ గాజుగ్లాసులు స్పటికంవలే తెల్లనైన వెండితో చేయబడి ఉంటాయి. అవి నియమబద్ధంగా నింపబడి ఉంటాయి.
76:17
మరియు వారికి సొంటి కలిపిన మధు పాత్రలు త్రాగటానికి ఇవ్వబడతాయి.
76:18
అది స్వర్గంలోని సల్సబీల్ అనే పేరుగల ఒక ఊట!
76:19
మరియు వారి మధ్య శాశ్వతంగా, యవ్వనులుగా ఉండే బాలురు తిరుగుతూ ఉంటారు. మరియు నీవు వారిని చూస్తే, వారిని వెదజల్లిన ముత్యాలుగా భావిస్తావు.
76:20
మరియు నీవు అక్కడ (స్వర్గంలో) చూస్తే, ఎక్కడ చూసినా ఆనందమే పొందుతావు. మరియు ఒక మహత్తర సామ్రాజ్య వైభవం కనిపిస్తుంది.
76:21
వారి ఒంటి మీద సన్నని ఆకుపచ్చని శ్రేష'మైన పట్టు వస్త్రాలు మరియు బంగారు జలతారు అల్లిన దుస్తులుంటాయి. మరియు వారికి వెండి కంకణాలు తొడిగించబడతాయి మరియు వారి ప్రభువు వారికి నిర్మలమైన పానీయాన్ని త్రాగటానికి ప్రసాదిస్తాడు.

## దాచబడిన గ్రుడ్లవలె కోమలమైన స్త్రీలు...

37:48 - వారిదగ్గర, శీలవతులైన తమచూపులను నిగ్రహించుకునే, అందమైన కళ్ళుగల స్త్రీలుఉంటారు.
37:49 వారు దాచబడిన గ్రుడ్లవలే (కోమలంగా) ఉంటారు.
38:50 శాశ్వతమైన స్వర్గవనాలు, వాటిద్వారాలు వారికొరకు తెరువబడి ఉంటాయి.
38:51 అందులోవారు దిండ్లను ఆనుకొని కూర్చొని అందులోవారు అనేక ఫలాలను మరియు పానీయాలను అడుగుతూఉంటారు.

## సమ వయస్కులైన స్త్రీలు

38:52
మరియు వారిదగ్గర సమవయస్కులు మరియు తమచూపులను వారికొరకే ప్రత్యేకించుకొనే శీలవతులైన స్త్రీలుఉంటారు.

## స్వర్గంలో పెళ్లి...

44:54
ఇలా ఉంటుంది వారి స్థితి! మరియు మేము వారిని అందమైన, ప్రకాశవంతమైన కళ్ళుగల వారితో (హూర్లతో) వివాహం చేయిస్తాము.

## ఈడూ జోడూ గల సుందర కన్యలు

78:(32-34)
ఉద్యానవనాలూ, ద్రాక్ష తోటలూ! మరియు ఈడూజోడూగల

(యవ్వన) సుందర కన్యలు. మరియు నిండిపొర్లే (మధు) పాత్ర.

## పెద్ద పెద్ద కన్నులు గల సుందరీమణులు

52:20

వారు వరుసగా వేయబడిన ఆసనాల మీద, దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు మేము అందమైన పెద్ద పెద్ద కన్నులుగల సుందరీమణులతో వారి వివాహం చేయిస్తాము.

## పుష్కలంగా మాంసం - మధువు

## సేవకు ముత్యాలాంటి బాలురు

52:22

మరియు మేము వారికి, వారు కోరే ఫలాలను మరియు మాంసాన్ని పుష్కలంగా ప్రసాదిస్తాము.

52:23

అందులో (ఆ స్వర్గంలో) వారు ఒకరి కొకరు (మధు) పాత్ర మార్చుకుంటూ ఉంటారు. దాన్ని (త్రాగటం) వల్ల వారు వ్యర్థపు మాటలు మాట్లాడరు మరియు పాపాలు చేయరు.

52:24

మరియు దాచబడిన ముత్యాల వంటి బాలురు, వారి సేవ కొరకు వారి చుట్టు ప్రక్కలలో తిరుగుతూ ఉంటారు.

## మందు... ఇష్టపడే పక్షి మాంసం

## దాచబడిన ముత్యాల్లాంటి సుందరాంగులు

129

56:(15 - 23)

(బంగారు) జలతారు అల్లిన ఆసనాల మీద, ఒకరికొకరు ఎదురెదురుగా, వాటిమీద దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. వారి చుట్టుప్రక్కలలో చిరంజీవులైన (నిత్యబాల్యంగల) బాలురు (సేవకులు) తిరుగుతూ ఉంటారు. (మధువు) ప్రవహించే చెలమల నుండి నింపిన పాత్రలు, గిన్నెలు మరియు కప్పులతో! దాని వలన వారికి తలనొప్పిగానీ లేక మత్తుగానీ కలుగదు. మరియు వారు కోరే పండ్లు, ఫలాలు ఉంటాయి. మరియు వారు ఇష్టపడే పక్షుల మాంసం. మరియు అందమైన కన్నులగల సుందరాంగులు ('హూరున్) దాచబడిన ముత్యాలవలే! (56:23)

## దృష్టిని ఎప్పుడూ కిందకు వంచి వుండే

## కెంపుల్లాంటి... నిర్మల కన్యలు

55:54

వారు జరీపని అస్తరుగల పట్టు తివాచీల మీద ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు ఆ రెండు స్వర్గవనాల ఫలాలు దగ్గరగా అందు బాటులో ఉంటాయి.

55:56

అందులో తమ దృష్టి ఎల్లపుడూ క్రిందికి వంచి ఉంచే నిర్మల కన్యలుంటారు. వారిని ఇంతకు పూర్వం ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతు గానీ తాకిఉండడు.

55:58

వారు కెంపులను (మాణిక్యాలను) మరియు పగడాలను పోలి ఉంటారు.

55: (60 - 68)

సత్కార్యానికి మంచి ప్రతిఫలం తప్ప మరేమైనా ఉంటుందా? మరియు ఆ రెండేకాక ఇంకా రెండు స్వర్గవనాలుంటాయి. అవి దట్టంగా ముదురుపచ్చగా ఉంటాయి. ఆ రెండు తోటలలో పొంగిప్రవహించే రెండు చెలమలుంటాయి. ఆ రెండింటిలో ఫలాలు, ఖర్జూరాలు మరియు దానిమ్మలు ఉంటాయి.

55:70

వాటిలో గుణవంతులు, సౌందర్యవతులైన స్త్రీలు ఉంటారు.

55:72

నిర్మలమైన, శీలవతులైన స్త్రీలు (హూర్) డేరాలలో ఉంటారు.

55:74

ఆ స్త్రీలను ఇంతకుముందు ఏ మానవుడు కాని, ఏ జిన్నాతు కాని తాకి ఉండడు.

56:35

నిశ్చయంగా, మేము వారిని ప్రత్యేక సృష్టిగా సృష్టించాము.

56:36

మరియు వారిని (నిర్మలమైన) కన్యలుగా చేశాము.

56:37

వారు ప్రేమించే వారుగానూ, సమ వయస్సుగల వారుగానూ (ఉంటారు)

## శాశ్వత నరకం

(56:41-56) ఇకపోతే ఎడమ పక్షంవారు: ఎడమ పక్షంవారి (దుర్భర స్థితి) గురించి ఎలా చెప్పేది?! వారు తీవ్రమైన సెగలలో, సలసలా కాగే నీళ్లలో (చిక్కుకుని) ఉంటారు. ఇంకా నల్లని పొగల నీడలలో... అది చల్లగానూ ఉండదు. ఆహ్లాదకరంగానూ ఉండదు. (అవును మరి!) అంతకుముందు వారంతా సుఖ విలాసాలలో తేలియాడిన వారే. ఇంకా వారు, మహాపరాధాలపై హఠం చేసేవారు. పైగా వారిలా అనేవారు: "ఏమిటి, మేము మరణించి, మట్టిగా, ఎముకలుగా అయిపోయాక, మళ్లీ సజీవులుగా లేపబడతామా?! "(మాతో పాటు) మా పూర్వీకులైన తాతముత్తాతలు కూడానా?!" (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: పూర్వీకులు, తరువాతి వారూ అందరూ, ఒకరోజు తప్పకుండా నిర్ధారిత సమయాన సమీకరించబడతారు.

"మరి మీరు - ఓ మార్గభ్రష్టులారా! ధిక్కార జనులారా! మీరు జెముడు వృక్షాలను తింటారు. వాటితోనే మీరు మీ కడుపులు నింపుకోవలసి ఉంటుంది. మరి ఆపైన మీరు సలసల కాగే నీరు త్రాగబోతున్నారు... దప్పికగొన్న ఒంటెలు త్రాగినట్లు తాగుతారు. తీర్పుదినాన వారికి లభించే (మొదటి) "ఆతిథ్యం" ఇదే!"

అబద్ధమని కొట్టిపారేసిందే రేపు కళ్లముందు కనిపిస్తుంది (55:43-45)

పరలోకంలో అల్లాహ్ తరపున ఇలా ప్రకటించబడుతుంది:

నేరస్థులు అబద్ధమని కొట్టిపారేసిన నరకం ఇదే. వారు దీనికి (నరకానికి) -సలసలా కాగే నీళ్లకు మధ్య తచ్చాడుతూ ఉంటారు.

నరకం ఏ పాపాత్ముణ్ణి వదిలిపెట్టదు, దేన్నీ మిగల్చదు (74:27-29)

(ఓ మనిషీ!) ఆ నరకాగ్ని ఎటువంటిదో నీకేం తెలుసు? అది (ఏ పాపాత్ముణ్ణీ) మిగల్చదు, (దేనినీ కాలకుండా) వదలిపెట్టదు. (మనుషుల) చర్మాన్ని మాడ్చివేస్తుంది.

పారిపోయేవారిని నరకం కేకేసి పిలుస్తుంది (70:15-17)

నిశ్చయంగా నరకం జ్వలించే అగ్ని. అది తలలోని చర్మాన్ని, మాంసాన్ని సయితం దహించి వేస్తుంది. నీవు త్రిప్పుకుని పోయే, విముఖత చూపే ప్రతి ఒక్కరినీ అది కేకేసి పిలుస్తుంది.

నరకం పొంచి కూర్చుంది (78:21-22)

నిశ్చయంగా నరకం పొంచి వున్నది. తలబిరుసుల నివాస స్థలమదే.

నరకానికి ఏడు ద్వారాలు (15:44)

దానికి (నరకానికి) ఏడు ద్వారాలు ఉంటాయి. ఒక్కో ద్వారం వారిలోని ఒక్కో వర్గం కోసం కేటాయించబడింది.

మీ.. మా... ఆరాధ్య దేవుడు ఒక్కడే

# జీహాద్ ఎవరిపైన...?

జీహాద్ అంటే పవిత్రయుద్ధం. బాంబుదాడులు, హింస, ఉగ్రవాదం అని కూడా అంటారు. అయితే జీహాద్ పేరుతో ఉగ్రవాదాన్ని ముస్లీములే వ్యతిరేకిస్తున్నారు. ఖురాన్‌లో పరస్పరం పిలుచుకునే సలాం అంటే.. శాంతి అని అర్థం. ఖురాన్ శాంతిని ప్రభోదించే సురాలు ఏమేమి వున్నాయో ఈ అధ్యాయం తెలుపుతుంది. అలాగే ఖురాన్‌లోని అతి ముఖ్యమైన సురా 4:82లో ఏమి వుందో కూడా ఈ అధ్యాయం పరిచయం చేస్తుంది.

ఖురాన్‌లో 4:82 చాలా కీలకమైంది. అందులో ఏముందంటే...

**ఏమీ? వారు ఖుర్‌ఆన్నుగురించి ఆలోచించరా? ఒకవేళ ఇది అల్లాహ్ తరపు నుండి గాక ఇతరుల తరపు నుండి వచ్చి వుంటే అందులో ఎన్నో "పరస్పరవిరుద్ధమైన" విషయాలను చూసేవారు కదా!**

ప్రవక్త ఖురాన్ ద్వారా తాను అందించిన బోధ వక్రీకరణకు గురికాకూడదని ఎంతో జాగ్రత్తగా ఈ విషయాన్ని చెప్పారు.

### 4: 82 ఓ గీటురాయి...
### వందలాదిగా పరస్పర విరుద్ధాలు...

ఆయన ద్వారా తాను ఏం చెప్పానో... ఏ రోజుకైనా తెలుసుకునేలా ఓ గీటురాయిని ఏర్పాటు చేశారు. పరస్పర విరుద్ధమైనవి... వందలాదిగా వున్నాయి. ఖురాన్‌లో పరస్పర విరుద్ధం వుంటే... అప్రమత్తం అవటానికి.. 4:82 ఉపయుక్తం అవుతుంది. ఇలా ఎందుకంటే...

### ప్రవక్త మౌఖికంగా బోధించారు...
### వంద సంవత్సరాల తరువాత గ్రంథస్తం...

ప్రవక్త తన బోధను ప్రారంభించి... 23 సంవత్సరాలు వాక్ రూపంలో చెప్పారు. ఆయన కన్ను మూసిన తరువాత ప్రవక్త చెప్పినవాటిని గ్రంథస్తం చేశారు.

ఇలా గ్రంథస్తం చేసేపుడు... మోషే అనుయాయుల ప్రభావం ఖురాన్‌పై పడింది. పరస్పర విరుద్ధ అంశాలకే అదే కారణం. పాత నిబంధనలోని జీహాద్ క్రూరత్వాన్ని జొప్పించారు.

### మోషే అనుయాయులకు
### ప్రవక్తపై ప్రేమ లేదా..?

పాత నిబంధనలో ఆవుదూడను పూజించినపుడు... దేవుడు క్రూరంగా చంపేసినట్టు... మోషే ఇద్దరిని జీవసమాధి చేసినట్టు వుంది. ఇలాంటి క్రూరత్వాన్ని ప్రవక్త ఖండించారు. ధర్మశాస్త్రానికి చెడ్డపేరు రాకుండా.. కాపాడారు. అపుడు అలా జరగలేదని... దేవుడు క్షమించారని చెప్పారు. అలాంటి ప్రవక్త జీహాద్ చేయమని చెప్పారని రాస్తే నమ్మవచ్చా?

ఖురాన్‌లో పని కట్టుకుని పరస్పర విరుద్ధ అంశాలను జొప్పించారు. వాటి పట్ల అప్రమత్తత అవసరం.

ప్రవక్త జీహాద్ గురించి చెప్పి వుంటే...

దిగువ ఇవ్వబోయే అంశాలు చెప్పేవారా?

అలా చెప్పివుంటే... ఖురాన్‌లో పరస్పర విరుద్ధం వున్నట్టు కాదా? దిగువ తెలుసుకోబోయే అంశాల్లో మరింత స్పష్టంగా అర్థం అవుతుంది.

### అందరి నీడ దేవుడికి
### సాష్టంగం చేస్తుంటే ఎవరిపైకి జీహాద్...

దిగువ ఇచ్చిన మూడు ఆయత్ లను చూడండి. ఇష్టం వున్నా లేకున్నా.. నాస్తికుడైనా... ఆస్తికుడైనా... మనిషైనా... జంతువైనా... పర్వతాలైనా... నక్షత్రాలైనా... అన్ని దేవుడికి నమస్కారం చేస్తున్నాయి. వాటి నీడలు సాష్టాంగం చేస్తున్నాయి. దేవుడికి ఎవరు ఏ పేరైనా పెట్టుకోని... వారి నీడ ఆ పరమాత్మకే కదా నమస్తే చేస్తోంది. అలాంటపుడు జీహాద్ చేస్తున్నది ఎవరిపైన? ఇది దైవసమ్మతం కాదు.

3:83

భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఇష్టం ఉన్నా, ఇష్టం లేకున్నా ఆయనకే విధేయులై ఉన్నాయి!

13:15

భూమ్యాకాశాలలో ఉన్న ప్రతివస్తువు ఇష్టంగానో అయిష్టంగానో అల్లాహ్కు సాష్టాంగం(సజ్దా) చేస్తూ ఉంటుంది. మరియు వాటి **నీడలు కూడా ఉదయం మరియు సాయంత్రం (సాష్టాంగంచేస్తూఉంటాయి).**

55:6

మరియు నక్షత్రాలు మరియు వృక్షాలు అన్నీ ఆయనకు సాష్టాంగం (సజ్దా) చేస్తూ ఉంటాయి.

62:1

ఆకాశాలలో నున్నవి మరియు భూమిలో నున్నవి, సమస్తమూ విశ్వసార్వ భౌముడు, పరమ పవిత్రుడు, సర్వశక్తి మంతుడు, మహా వివేకవంతుడు అయిన అల్లాహ్ పవిత్రతను కొనియాడుతూ ఉంటాయి.

### ఒకరిని చంపితే...
### సర్వమానవజాతిని చంపినట్టే...

5:32

ఎవడైనా ఒక వ్యక్తిని (అన్యాయంగా) చంపితే, అతడు సర్వ మానవజాతిని చంపినట్లే. మరియు ఎవడైనా ఒక మానవుని "ప్రాణాన్ని" కాపాడితే, అతడు సర్వ మానవజాతి "ప్రాణాలను" కాపాడినట్లే!"

## అందరు ప్రవక్తలూ ఒక్కటే...
## ఎవరిపైన బేధ భావం లేదు...

3:84

(ఓప్రవక్తా!) ఇలా అను: ''మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మరియు మాపై అవతరింపజేయబడిన దానిని మరియు
ఇబ్రాహీమ్,
ఇస్మా'యీల్,
ఇస్'హాఖ్, స
య'అఖూబ్లపై
మరియు అతనిసంతానంపై అవతరింపజేయబడిన వాటినికూడా (విశ్వసించాము). ఇంకా
మూసా,
'ఈసా
మరియు ఇతర ప్రవక్తలపై వారి ప్రభువు తరపునుండి (అవతరింప జేయబడిన వాటిని కూడా విశ్వసించాము).
మేము వారి మధ్య ఎలాంటి విచక్షణ చేయము. మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము.''

2:136

(ఓ ముస్లింలారా!) మీరు ఇలా అనండి: "మేము అల్లాహ్ ను మరియు ఆయన మా కొరకు అవతరింపజేసిన సందేశాలను మరియు ఇబ్రాహీమ్, ఇస్మా'యీల్, ఇస్'హాఖ్, య'అఖూబ్ మరియు అతని సంతతి వారికి ఇవ్వబడిన వాటినీ మరియు మూసా, 'ఈసా మరియు ఇతర ప్రవక్త లందరికీ వారి ప్రభువు తరపునుండి ఇవ్వబడిన వాటినీ (సందేశాలను) విశ్వసిస్తాము. వారిలో ఏ ఒక్కరి పట్ల మేము భేదభావం చూపము. మేము ఆయనకు విధేయులం (ముస్లింలం) అయ్యాము

**మీ ఆరాధ్య దేవుడు ఒక్కడే జీహాద్ దేనికి...**

ప్రవక్తల పట్ల బేధభావం లేనపుడు...
మోషే అయినా... ఏసు అయినా ఒకే భావనే. వారి బోధలను సరిగ్గా అర్థం చేసుకోక పోతే... ఏం చేయాలి. ఉత్తమమైన రీతిలో వాదించాలి తప్ప.. జీహాద్ పేరుతో మారణహోమం కాదు కదా చేయాల్సింది.

29:46

మరియు నీవు గ్రంథ ప్రజలతో దుర్మార్గాన్ని అవలంబించిన వారితో తప్ప కేవలం **ఉత్తమమైన రీతిలోనే వాదించు**. మరియు వారితో ఇలా అను: "మేము మా కొరకు అవతరింప జేయబడిన దానిని మరియు మీ కొరకు అవతరింప జేయబడిన దానిని విశ్వసించాము. మరియు **మా ఆరాధ్య దేవుడు మరియు మీ ఆరాధ్య దేవుడు ఒక్కడే** (అల్లాహ్).మరియు మేము ఆయనకే విధేయులమై (ముస్లింలమై) ఉన్నాము.''

## స్వర్గవాసం కోసం పోటీ పడటం అంటే
## జీహాద్ కాదు కదా!

3:133

మీ ప్రభువు క్షమాభిక్ష కొరకు మరియు స్వర్గవాసం కొరకు **ఒకరితో నొకరు పోటీపడండి.**

## దేవుడే ఒక్కో సంఘానికి వేరు వేరు మార్గాలిస్తే
## వాటిపై జీహాద్ దైవ దిక్కారం కాదా?

5:48

మీలో **ప్రతి ఒక్క సంఘానికి ఒక ధర్మశాసనాన్ని మరియు ఒక జీవన మార్గాన్ని నియమించి ఉన్నాము.** ఒకవేళ అల్లాహ్ తలుచుకుంటే, మిమ్మల్ని అంతా ఒకే ఒక సంఘంగా రూపొందించి ఉండేవాడు. కాని మీకు ఇచ్చిన దానితో (ధర్మంతో) మిమ్మల్ని పరీక్షించటానికి (ఇలాచేశాడు). కావున మీరు **మంచి పనులు చేయటంలో ఒకరితోనొకరు పోటీపడండి.**

4:141

అల్లాహ్! ఎన్నటికీ **సత్య-తిరస్కారులకు... విశ్వాసులపై (విజయంపొందే) మార్గంచూపడు.**

## దేవుడి వల్లే... ఎవరి ఆచారాలు వారికి ఆకర్షనీయం

6:108

మరియు అల్లాహ్ను వదలి వారు ప్రార్థిస్తున్న ఇతరులను (వారి దైవాలను) **మీరు దూషించకండి**. ఎందుకంటే, వారు ద్వేషంతో, అజ్ఞానంతో అల్లాహ్ ను దూషించవచ్చు! ఈ విధంగా మేము ప్రతి జాతికి, **వారి కర్మలు (ఆచారాలు) వారికి ఆకర్షణీయంగా కనబడేటట్లు చేశాము**. తరువాత వారి ప్రభువు వైపునకు వారి మరలింపు ఉంటుంది. అప్పుడు వారికి వారి చేష్టలు తెలుపబడతాయి.

6:137

మరియు ఇదేవిధంగా చాలామంది బహు దైవారాధకులకు (ముష్రికీన్లకు) తమ సంతాన హత్యను వారు (అల్లాహ్ కు సాటికల్పించిన) **భాగస్వాములు సరైనదిగా కనిపించేటట్లు చేశారు.** ఇది వారి వినాశనానికి గురి చేయటానికి మరియు వారి ధర్మం వారికి సంశయాస్పదమైనదిగా చేయటానికి! **అల్లాహ్ కోరితే వారు అలా చేసి ఉండేవారు కాదు. కావున నీవు వారిని వారి కల్పనలోనే వదలిపెట్టు.**

## ఒకే ధర్మంలోనూ బేధాలు...
## దేవుడికోసం... పోటా పోటీగా... ధర్మాలు..

ఎంత చక్కగా చెప్పారు. ఇస్లాం ఒకటిగా వుందా?
ఇస్లాంలో ఒకే దేవుడినే నమ్ముతున్నారు. అయితే ఎన్ని రకాల సంప్రదాయాలుగా విడిపోయారు.
ఎందుకు? దేవుడికి చేరువకావటానికి పోటీపడటానికే కదా!
అందర్నీ ఒకే సంఘంగా దేవుడే చేయనపుడు...
అన్ని ధర్మాలు దైవ నిర్ణయం అయినపుడు...
ఎవరిపైన జీహాద్...

11:118

నీ ప్రభువు సంకల్పిస్తే, సర్వమానవులను (ఒకేధర్మాన్ని అవలంబించే) ఒకే ఒక్క సంఘంగా చేసేవాడు.
అయినా వారు అభిప్రాయ భేదాలు లేకుండా ఉండలేకపోయేవారు

15:96
ఎవరైతే అల్లాహ్తో పాటు ఇతర దైవాలను కూడా (ఆరాధనకు) నియమించుకుంటున్నారో, వారు త్వరలోనే (సత్యాన్ని) తెలుసుకుంటారు.

## దేవుడు మార్గభ్రష్టత్వంలో పడేస్తే... వారిపై జీహాద్ చేయవచ్చా?

4:143
ఎవడినైతే **అల్లాహ్ మార్గ భ్రష్టత్వంలో పడవేస్తాడో** అలాంటి వాడికి నీవు (సరైన) మార్గం చూపలేవు.

16:37
ఇక (ఓ ముహమ్మద్!) నీవు వారిని సన్మార్గానికి తేవాలని ఎంతకోరుకున్నా! నిశ్చయంగా, అల్లాహ్ మార్గభ్రష్టతకు గురి చేసిన వానికి సన్మార్గం చూపడు. వారికి సహాయపడేవారు ఎవ్వరూ ఉండరు.

16:93
ఒకవేళ అల్లాహ్ కోరితే మిమ్మల్ని అందరినీ ఒకే సమాజంగా చేసి ఉండేవాడు. కాని ఆయన తాను కోరిన వారిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడు. మరియు తాను కోరినవారికి సన్మార్గం చూపుతాడు. మరియు నిశ్చయంగా, మీరు చేస్తున్న కర్మలను గురించి మీరు తప్పక ప్రశ్నించబడతారు.

133

## ప్రతీకారం కూడా దేవుడే తీర్చుకునేపుడు మనుషుల జీహాద్ అవసరమా?

30:47
మరియు వాస్తవానికి మేము నీకు పూర్వంకూడా, సందేశహరులను తమ తమ జాతి వారి వద్దకు పంపాము. వారు, వారి వద్దకు స్పష్టమైన సూచనలను తీసుకొని వచ్చారు. ఆ తరువాత కూడా నేరం చేసిన వారికి తగిన ప్రతీకారం చేశాము. మరియు విశ్వాసులకు సహాయం చేయటం మా కర్తవ్యం.

42:6
మరియు ఎవరైతే ఆయనను వదలి ఇతరులను తమ సంరక్షకులుగా చేసుకుంటారో, వారిని అల్లాహ్ కనిపెట్టుకొని ఉన్నాడు. మరియు నీవు వారికి బాధ్యుడవు కావు.

## ఏ ధర్మంలో ఎవరుండాలనే ఎంపిక దేవుడిదైతే.. ఆ ధర్మంలో పుట్టినవారిపై జీహాద్ చేయవచ్చా?

35:32
ఆ తరువాత మేము ఈ గ్రంథానికి, మా దాసులలో నుండి మేము ఎన్నుకున్న వారిని వారసులుగా చేశాము. వారిలో కొందరు తమకు తాము అన్యాయం చేసుకున్నవారున్నారు, మరికొందరు మధ్యస్థంగా ఉండేవారున్నారు, ఇంకా కొందరు అల్లాహ్సెలవుతో సత్కార్యాలలో ముందు ఉండేవారూ ఉన్నారు. ఇదే ఆ గొప్ప అనుగ్రహం.

## కరుణను బోధించటమే ధర్మం.. జీహాద్ చేయటం కాదు..

90:17
మరియు విశ్వసించి, సహనాన్ని బోధించేవారిలో! మరియు కరుణను ఒకరి కొకరు బోధించుకునేవారిలో చేరిపోవడం. ఇలాంటివారే కుడిపక్షం వారు.

## ధర్మవిషయంలో బలవంతం లేదని చెప్పినపుడు... జీహాద్ చేసి ఏం సాధించాలని?

2:256
ధర్మం విషయంలో బలవంతం లేదు.

## దాసుల మధ్య బేధాలకు తీర్పు దేవుడే చెపుతారు..

ఖురాన్ 39:46
ఇలా అను: "ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికి మూలాధారుడా! అగోచర గోచరాలను ఎరిగినవాడా! నీవే నీ దాసుల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను గురించి తీర్పు చేసేవాడవు."

## ప్రతికారం తీర్చుకోకుండా క్షమిస్తే... అదే పాప పరిహారం...

5:45
మరియు ఆగ్రంథం (తౌరాత్)లోవారికి మేము: "ప్రాణానికి బదులు ప్రాణం, కన్నుకు బదులు కన్ను, ముక్కుకు బదులు ముక్కు, చెవికి బదులు చెవి, పన్నుకు బదులు పన్నుమరియు గాయాలకు బదులుగా సరిసమానమైన ప్రతీకారం వ్రాశాము." కాని ఎవరైనాదానిని క్షమిస్తే, అది అతనికి పాపపరిహారం (కఫారా)! మరియు ఎవరు అల్లాహ్ అవతరింపజేసిన శాసనం ప్రకారం తీర్పు చేయరో అలాంటివారు! వారే దుర్మార్గులు.

## హిందుమతంలో ఒకే దేవుడు... రెండు సిద్ధాంతాలు... జీహాద్ అవసరమా?

భారతదేశంలోని హిందుమతంలో వైదికం.. తాత్విక సిద్ధాంతాలు రెండూ, రెండు విధానాలతో దేవుడిని కొలిచాయి. ఇప్పుడు ఆలయ సంప్రదాయాలతో ఒకటయ్యాయి. పూర్తి వివరాలను ఇదే గ్రంథంలో హిందుమతం గురించి ఇచ్చిన పుస్తకంలో ఆలయాల అధ్యాయంలో ఇచ్చాం.

## మోషే మాట ఇస్లాంలోనూ వేదమే కదా! హిందు ఆలయాలు అన్యం ఎలా అవుతుంది?

ఖురాన్లో మోషే పైన అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటిస్తారు. ఆయన ఆచరించిన సంప్రదాయాలు ఇప్పటికే ఇస్లాంలో శిరోధార్యంగా స్వీకరించారు. హిందుమతంలో కూడా ఆచరణలో

వున్న యజ్ఞం... మోషే చెప్పిన దానికి భిన్నం కాదు.
మోషేని ఇస్లాం గౌరవించినపుడు... భారతీయవేదాన్ని కూడా గౌరవించాలికదా!
వేదం ఇస్లాంకు అన్యమతం ఎలా అవుతుంది?
హిందు ఆలయంలో వైదిక దృష్టితోనూ, తాత్త్విక దృష్టితోనూ రెండు మార్గాల్లోనూ పూజిస్తున్నారు. అలాంటపుడు ముస్లీములకు... హిందు ఆలయాలు ఎలా అన్యం అవుతుంది? ఇస్లాం హిందువులకు ఎలా అన్యం అవుతుంది? ఆలయాలపై జీహాద్ ఎలా చేస్తారు?

## ప్రవక్త విగ్రహారాధననూ అంగీకరించారు కదా!

ఖురాన్ లో హెూసే పది ఆజ్ఞల్లో ఒకటి తగ్గించి.. ఖురాన్ 17:101లో తొమ్మిదినే అంగీకరంచారు. మోషే విగ్రహారాధన వద్దనేదాన్ని ప్రవక్త సవరించారు. అలాగే ఖురాన్ 21:58 క'అబహ్‌లో పెద్ద విగ్రహాన్ని అంగీకరించారు. పూర్తి వివరాలు ఇదే పుస్తకంలో మూడో అధ్యాయంలో చూడగలరు.
ఒకే దేవుడిని రెండు సిద్ధాంతాలతో ఆలయంలో దర్శిస్తుంటే... జీహాద్ ఎలా చేస్తారు? దైవదోషం, దిక్కారం కాదా?

## క్రైస్తవంలో ఏకంగా ఏసునే బలి ఇచ్చేశారు...

## వారిపై జీహాద్ అవసరమా?

అబ్రహాం... మోషే చెప్పిన బలి సిద్ధాంతానికి
తాత్త్విక సిద్ధాంతం చెప్పిన ఏసుకు మధ్య ధర్మబేధం వుంది.
అయితే కొత్త నిబంధనలో ఏకంగా ఏసునే...
అబ్రహాం చెప్పినట్లో... మోషే చెప్పినట్లో బలి ఇచ్చేశారు. ఒకటి కాదు... రెండు కాదు... ఇప్పటికి వేలాది సంవత్సరాలుగా బలి ఇస్తూనే వున్నారు.
తమ పాపాలను పోగొట్టుకోవటానికి ఇప్పటికీ ఏసును ఏ దేవుడికి బలి ఇస్తున్నారు?
సిద్ధాంతపరంగా ఏసు చెప్పిన తాత్త్వికమతానికి భిన్నంగా నడుచుకుంటున్నారు. దాంతో ధర్మశాస్త్ర బలి సిద్ధాంతం ముందు ఓడిపోయింది. ఇంకా క్రైస్తవంపై జీహాద్ అవసరమా? (ఆ రోజుల్లో మోషే అనుయాయులు జీహాద్ గురించి రాసినా... )

## పాత ప్రవక్తలనూ క్రైస్తవులు గౌరవిస్తున్నారు... వారిపై జీహాద్ చేయవచ్చా?

ఖురాన్ రాసేపుడు ఎలా వున్నా... ఇప్పుడున్న క్రైస్తవులు పాత ప్రవక్తలనూ అంగీకరించి, గౌరవించి... ధర్మశాస్త్రంలోని కీర్తనలు పాడుతున్నారు.
ధర్మశాస్త్రం తమది అని వాదనల్లో కూడా పాల్గొంటున్నారు. వారిపై జీహాద్ అవసరమా?

## ప్రవక్తపైన ఖురాన్ లేఖకులకు

# ప్రేమ వుందా?

ఖురాన్ ను బాగా అధ్యయనం చేసిన తరువాత అర్థమైన విషయం.. ప్రవక్తపైన ఇప్పుడున్న ముస్లీములకు వున్న ప్రేమ, గౌరవం... ఖురాన్‌ను లిఖితపూర్వకం చేసిన వారిలో కన్పించటం లేదు.

ఏసు విషయంలో కూడా ఇలాగే జరిగింది.

మోషే గురించి ఎలా రాశారు? ప్రవక్త గురించి ఖురాన్‌లో ఏం రాశారో చదివితే బాధకలుగుతుంది. ప్రవక్తకు ఖురాన్‌లో జరిగిన అవమానం ఏమిటో ఈ అధ్యాయం తెలుపుతుంది.

### ఖురాన్‌ను ప్రవక్త చెప్పారు...
### ఆయన స్వయంగా రాయలేదు.

ఆయన 23 సంవత్సరాలు మౌఖికంగా తనకు వచ్చిన సందేశాలను ఆయన చెప్పారు. వాటిని ఆయన కన్నుమూసిన వంద సంవత్సరాల తరువాత లిఖితపూర్వకం చేశారు.

ఖురాన్‌లో ప్రవక్తను గౌరవించిన వారూ కన్పిస్తున్నారు. అగౌరవ పరిచిన వారూ కన్పిస్తున్నారు. అగౌరవ పరచిన వారి గురించి తెలుసుకోవటం చాలా ముఖ్యం...

### హెచ్చరించే వారెవ్వరూ రాని జాతివారికి..

32:3

ఏమీ? వారు (అవిశ్వాసులు): **"ఇతనే (ము'హమ్మదే) దీనినికల్పించాడు." అని అంటున్నారా?** అలాకాదు! వాస్తవానికి ఇది నీ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం. **నీకు పూర్వం హెచ్చరించే వారెవ్వరూ రాని జాతివారికి నీవు హెచ్చరిక చేయటానికి,** బహుశావారు మార్గదర్శకత్వం పొందు తారేమోనని!

**విశ్లేషణ :** ధర్మశాస్త్రం... ఏసు కొత్త నిబంధన ఈ మధ్యంలో ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు. వీరెవ్వరూ రాని జాతి ఎలా సాధ్యం?

### ఈ భయం దేనికి...

9:64

తమ హృదయాలలో ఉన్న (రహస్యాలను) స్పష్టంగా తెలియజేసేటటు వంటి సూరహ్ **వారికి విరుద్ధంగా అవతరింప జేయబడుతుందేమో**నని, ఈ **కపటవిశ్వాసులు భయపడుతున్నారు.** వారితో అను: ''మీరు ఎగతాళి చెయ్యండి, మీరు (బయటపడుతుందని) భయపడుతున్న విషయాన్ని, అల్లాహ్ తప్పక బయట పెడ్తాడు.''

### పచ్చి మాంత్రికుడు..
### ఈ మాట ఖురాన్‌లో అవసరమా?

10:2

''ఏమీ?మానవులను హెచ్చరించటానికి మరియు విశ్వసించినవారికి నిశ్చయంగా, తమ ప్రభువు వద్ద, వారు చేసి పంపిన మంచిపనులకు తగినస్థానం ఉంది.'' అనే శుభవార్త వినిపించటానికి, మేమువారిలోని ఒకమనిషి (ము'హమ్మద్) పై మాసందేశాన్నిఅవతరింపజేయటం ప్రజలకు ఆశ్చర్యకరమైన విషయంగాఉందా? (ఎందుకంటే) సత్య-తిరస్కారులు ఇలాఅన్నారు: **"నిశ్చయంగా ఇతను పచ్చిమాంత్రికుడు!"**

34:43

మరియు వారికి మాస్పష్టమైన సూచన (ఆయాత్) లను వినిపింపజేసినప్పుడు వారు: "ఈవ్యక్తి కేవలం మీతండ్రితాతలు ఆరాధించేవాటి నుండి మిమ్మల్ని నిరోధిస్తున్నాడు." అనిఅంటారు. వారింకా ఇలా అంటారు: "ఇది (ఈఖుర్ఆన్) కేవలం **కల్పించబడిన బూటకం మాత్రమే."** మరియుసత్య-తిరస్కారులు, సత్యంవారి ముందుకు వచ్చినప్పుడు: "ఇది **కేవలం స్పష్టమైన మంత్రజాలం మాత్రమే!"** అనిఅంటారు.

61:6

మరియు మర్యమ్ కుమారుడు 'ఈసా (తన జాతివారితో) ఇలా అన్నది (జ్ఞాపకం చేసుకోండి): "ఓ ఇస్రా'యీల్ సంతతి వారలారా! నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుణి?, నాకు పూర్వం, వచ్చి ఉన్న తౌరాత్ గ్రంథాన్ని ధ ృవపరుస్తున్నాను. మరియు నా తరువాత అ'హ్మద్ అనే సందేశహరుడు రాబోతున్నాడు, అనే శుభ వార్తను ఇస్తున్నాను." తరువాత అతను (అ'హ్మద్) వారి వద్దకు, స్పష్టమైన సూచనలు తీసుకొని వచ్చినపుడు వారు ఇలా అన్నారు: **"ఇది కేవలం స్పష్టమైన మంత్ర జాలమే!"**

74:24

అప్పుడు అతడు ఇలా అన్నాడు: "ఇది పూర్వం నుండి వస్తూవున్న **ఒక మంత్రజాలం మాత్రమే!**

### మానవ వాక్కు మాత్రమే...

74:25

"ఇది కేవలం ఒక మానవ వాక్కు మాత్రమే!"

### ఈ వ్యంగ్యం ఖురాన్‌లో అవసరమా?

9:124

మరియు ఒక సూరహ్ అవతరింప జేయబడినప్పుడల్లా వారి (కపటవిశ్వాసుల) లో కొందరు: **"ఇది మీలో ఎవరి విశ్వాసాన్ని అధికం చేసింది?" అని అడుగుతారు.** కాని వాస్తవానికి అది విశ్వసించిన వారందరి విశ్వాసాన్ని అధికం చేస్తుంది. మరియు వారుదానితో సంతోషపడతారు.

9:127

మరియు **ఏదైనా సూరహ్ అవతరించినపుడల్లా వారు ఒకరినొకరు చూసుకుంటూ (అంటారు): "ఎవడైనా మిమ్మల్ని చూస్తున్నాడా?"** ఆ

తరువాత అక్కడి నుండి మెల్లగా జారుకుంటారు. అల్లాహ్ వారి హృదయాలను (సన్మార్గంనుండి) మళ్ళించాడు. ఎందుకంటే నిశ్చయముగా, వారు అర్థంచేసుకోలేని జనులు.

10:20
మరియు వారంటున్నారు: **"అతనిపై, అతని ప్రభువు తరఫు నుండి ఏదైనా (అద్భుత) సంకేతం ఎందుకు అవతరింపజేయబడలేదు?"** నీవిలా జవాబివ్వు: ''నిశ్చయంగా అగోచర విషయజ్ఞానం కేవలం అల్లాహ్కే చెందుతుంది, కావున వేచి ఉండండి! నిశ్చయంగా, నేను కూడా మీతోబాటు వేచి ఉంటాను.''

## ప్రవక్తపై "పిచ్చి" ద్వేషంతోనే...

7:184
ఏమీ? తమ సహచరుడు **పిచ్చి పట్టినవాడు కాదనివారు గమనించలేదా?** అతను కేవలం స్పష్టమైన హెచ్చరిక చేసేవాడు మాత్రమే!
15:6
మరియు (సత్యతిరస్కారులు) అంటారు: ''ఓహితబోధ (ఖుర్ఆన్) అవతరింపజేయబడినవాడా (ము'హమ్మద్)! నిశ్చయంగా నీవు **పిచ్చివాడవు.**
23:70
లేక: **"అతనికి పిచ్చిపట్టింది!"** అనిఅంటున్నారా? వాసవానికి, అతను వారి వద్దకు సత్యాన్నితెచ్చాడు. కాని చాలా మంది సత్యాన్ని అసహ్యించుకుంటున్నారు.
34:8
"అతను **అల్లాహ్పై అబద్ధం కల్పించాడో లేక! అతనికి పిచ్చిపట్టిందో** తెలియటం లేదు!'' అలాకాదు, ఎవరైతే పరలోకాన్ని నమ్మరో వారు శిక్షకు గురిఅవుతారు. మరియు వారు మార్గ-భ్రష్టత్వంలో చాలాదూరం వెళ్ళిపోయారు.
34:46
(ఓము'హమ్మద్!)వారితో ఇలాఅను: "వాస్తవానికి, నేను మీకు ఒకవిషయం బోధిస్తాను: 'మీరుఅల్లాహ్ కొరకు ఇద్దరిద్దరిగా, ఒక్కొక్కరిగా నిలవండి. తరువాత బాగా ఆలోచించండి!' మీతో పాటు ఉన్న **ఈ వ్యక్తికి (ప్రవక్తకు) పిచ్చిపట్టలేదు.** అతనుకేవలం, మీపై ఒక ఘోరశిక్ష రాకముందే, దానిని గురించి మిమ్మల్ని హెచ్చరించేవాడు మాత్రమే!"
37:36
మరియు వారు ఇలా అనేవారు: "ఏమిటి? మేము **ఒక పిచ్చికవి** కొరకు మా ఆరాధ్య దైవాలను త్యజించాలా?''
44:14
అప్పుడు వారు అతని నుండి మరలి పోయారు మరియు ఇలా అన్నారు: "ఇతను ఇతరుల నుండి నేర్చుకున్నాడు, **ఇతనొక పిచ్చి వాడు!"**
52:29
కావున (ఓ ప్రవక్తా!) నీవు హితోపదేశం చేస్తూవుండు. నీ ప్రభువు అనుగ్రహం వల్ల **నీవు జ్యోతిష్యుడవు కావు మరియు పిచ్చివాడవూ కావు.**
68:2
నీ ప్రభువు అనుగ్రహం వలన **నీవు (ఓ ము'హమ్మద్) పిచ్చివాడవు కావు!**
68:51
మరియు ఈ సత్యతిరస్కారులు, ఈ సందేశాన్ని (ఖుర్ఆన్ను) విన్నప్పుడు, తమ చూపులతో నీ కాళ్ళు ఊడగొడతారా అన్నట్లు (నిన్ను జారించి పడవేసేటట్లు) నిన్ను చూస్తున్నారు. మరియు వారు నిన్ను **(ఓ ముహమ్మద్!): "నిశ్చయంగా ఇతడు పిచ్చివాడు!"** అని అంటున్నారు.
81:22
మరియు (ఓ ప్రజలారా!) **మీ సహచరుడు పిచ్చివాడు కాడు!**

## ప్రవక్తను దు:ఖింపజేసేలా మాట్లాడేవారా?

10:65
మరియు (ఓము'హమ్మద్!) వారిమాటలు నిన్ను **దు:ఖింప జేయకూడదు.** నిశ్చయంగా, శక్తి (గౌరవం) అంతా అల్లాహ్కే చెందుతుంది. ఆయనే సర్వంవినేవాడు, సర్వజ్ఞుడు.
6:50
(ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: ''నా వద్ద అల్లాహ్ కోశాగారాలు ఉన్నాయని గానీ, లేదా నాకు అగోచరజ్ఞానమున్నదని గానీ, నేను మీతో అనడంలేదు. లేదా నేను దేవదూతనని కూడా అనడంలేదు. కాని నేను కేవలం నాపై అవతరింప జేయబడిన దివ్యజ్ఞానాన్ని (వ'హీని) మాత్రమే అనుసరిస్తున్నాను.'' వారిని ఇలా అడుగు: ''ఏమీ? అంధుడూ మరియు దృష్టిగల వాడు సమానులా? అయితే మీరెందుకు ఆలోచించరు?''

11:31
"మరియు నావద్ద అల్లాహ్ నిధులు ఉన్నాయని గానీ మరియు **నాకు అగోచర జ్ఞానమున్నదని గానీ నేను మీతో అనటం లేదు.** మరియు నేను దైవదూతనని కూడా అనటంలేదు. మరియు మీరు **హీనంగా చూసేవారికి అల్లాహ్ మేలు చేయలేడని కూడా అనటంలేదు.** వారి మనస్సులలో ఉన్నది అల్లాహ్కు బాగాతెలుసు. అలా అయితే! నిశ్చయంగా, నేను దుర్మార్గులలో చేరినవాడనే!'
'

14:11
నిశ్చయంగా, మేము మీ వంటి మానవులం మాత్రమే! కాని అల్లాహ్తనదాసులలో తాను కోరినవారిని అనుగ్రహిస్తాడు.మరియు అల్లాహ్ అనుమతిస్తేనే తప్ప **మీ కొరకు ప్రమాణం తీసుకురావటమనేది మా వశంలో లేదు.** మరియు విశ్వాసులు కేవలం అల్లాహ్మీదనే దృఢ నమ్మకం ఉంచుకోవాలి.

17:93
''లేదా నీ కొరకు స్వర్గగృహం ఏర్పడనంత వరకు. లేదా నీవు ఆకాశంలోకి ఎక్కిపోయినా నీవు, మేము చదువగలిగే ఒక గ్రంథాన్ని అవతరింప జేయనంత వరకు. నీవు ఆకాశంలోకి ఎక్కటాన్ని మేము నమ్మము.'' వారితో అను: ''నా ప్రభువు సర్వలోపాలకు అతీతుడు, నేను కేవలం సందేశహరుని గాపంపబడిన మానవుడను మాత్రమే?''

## పైన అగోచర జ్ఞానం లేదని చెప్పించి...
## దిగువన ప్రవక్తే కల్పించాడు అని రాస్తే...

11:35
ఏమీ? వారు: **"అతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు."** అని అంటున్నారా? వారితో ఇలా అను: "నేను దీనిని కల్పిస్తే దానిపాపం నాపై ఉంటుంది మరియు మీరు చేసే పాపాలతో నాకు ఎలాంటి సంబంధం లేదు."

68:15
ఒకవేళ వాడికి మా సూచనలు (ఆయాత్) వినిపిస్తే, అందుకు వాడు: "**ఇవి పూర్వకాలపు కట్టుకథలే!**" అని అంటాడు.

## అద్భుత సంకేతం అవతరింప జేయబడలేదు
## ఈ మాట అవసరమా?

13:7
మరియు సత్యతిరస్కారులు అంటున్నారు: "అతనిపై అతని ప్రభువు తరపు నుండి ఏదైనా ఒక **అద్భుత సంకేతం ఎందుకు అవతరింప జేయబడలేదు?"** వాస్తవానికి నీవు కేవలం హెచ్చరిక చేసేవాడవు మాత్రమే! మరియు ప్రతి జాతికి ఒక మార్గదర్శకుడు వచ్చిఉన్నాడు.

25:41
(ఓ ము'హమ్మద్!)వారు నిన్ను చూసినపుడల్లా నిన్ను పరిహాసానికి గురిచేస్తూ ఇలా అంటారు: **"ఏమీ? ఇతనినేనా, అల్లాహ్ తన సందేశహరునిగా చేసి పంపింది?**

28:48
ఆ తర్వాత మా తరఫు నుండి వారి వద్దకు సత్యం వచ్చినపుడు, వారిలా అన్నారు: **"మూసాకు ఇవ్వబడినటు వంటిది, ఇతనికి ఎందుకు ఇవ్వబడలేదు!"** ఏమీ? దీనికి పూర్వం మూసాకు ఇవ్వబడిన దానిని వారు తిరస్కరించలేదా? వారన్నారు: **"రెండూ మాయాజాలాలే! అవి ఒకదానికొకటి సహాయపడుతున్నాయి."** ఇంకా ఇలా అన్నారు: "నిశ్చయంగా, మేము వీటన్నింటినీ తిరస్కరిస్తున్నాము."

28:49
(ఓ ప్రవక్తా!)వారితో ఇలా అను: "మీరు నిజాయితీపరులే అయితే, అల్లాహ్దగ్గర నుండి ఈ రెండింటి కంటే ఉత్తమమైన మార్గం చూపే ఒక గ్రంథాన్ని తీసుకురండి. దానిని నేనుఅనుసరిస్తాను."

## ప్రవక్త కన్ను మూసిన తరువాత
## రాసినపుడు ఇవి అవసరమా?

మోషే ధర్మశాస్త్రం బైబిల్ పాత నిబంధనగా వుంది. అందులో మోషే తనకంటే ముందున్న నూహ్ వంటి ప్రవక్తలను వ్యక్తిగతంగా ఇలా కించపరచలేదు.
అయితే ఖురాన్‌కు కారణమైన ప్రవక్త గురించి...
ఖురాన్‌ను అక్షర బద్ధం చేసిన వారు... ప్రవక్త కన్ను మూసిన తరువాత సరైన ప్రేమను కనబరచారా?



## ఆయనే ఖురాన్‌ను రాసివుంటే...
## దేన్నీ వ్యాఖ్యానం చేయకూడదు...

ఆయన వున్నపుడు... ఆయనే స్వయంగా ఖురాన్‌ను రాసుకుని వుంటే ఎవరూ దేనిపైనా ఏ మాత్రం వ్యాఖ్యానం చేయటానికి వీలులేదు.
<u>ప్రవక్త</u> <u>చదవలేరు.</u> <u>రాయలేరు</u> <u>అని</u> <u>29:48,</u> <u>7:157లో</u> <u>పేర్కొన్నారు.</u>
అందుకే ... ఆయన జీవించి వుండగా... 23 సంవత్సరాల బోధన జీవితంలో ఆయన చెప్పింది... విని... ఆ తరువాత గ్రంథస్తం చేసేపుడు... ఇలాంటి అంశాలు రాయటం అంటే దాని వెనుక వున్న ఉద్దేశం కీలకం.

## కవితలనే అంగీకరించని ప్రవక్త...
## బహు భార్యత్వాన్ని అంగీకరిస్తారా?

వ్యక్తిగత జీవితం గురించి కూడా ఖురాన్‌లో రాశారు. బహు వివాహాల (33:50) వంటి వివాదాస్పద అంశాల గురించి రాశారు. అవి నిజమా? అనే సందేహం కలుగుతుంది. అబద్ధం కూడా కావచ్చు కదా! ఎందుకంటే...
1. ఇంత ద్వేషం ప్రవక్తపై పెట్టుకున్న వారు ప్రవక్త గురించి రాశారు.
2. దేవుడి నుంచి దృష్టి మరల్చే వ్యాపకాలు వుండకూడదని... కవితలు వంటి వాటిని... రాయటం, చదవటం... కూడా ప్రవక్త అంగీకరించలేదు.
3. కవితలే వద్దని చెప్పిన ప్రవక్త.. ఎక్కువ మంది భార్యలను అంగీకరిస్తారా?
4. దేవుడిపైన చింతన ఎక్కువ మంది భార్యల వల్ల దూరం కాదా? ఈ పరిస్థితుల్లో ఖురాన్‌లోని ప్రతి అక్షరం కచ్చితంగా నిజం అని ఎలా నమ్మేది? 2:170లో గుడ్డిగా అనుకరించటాన్ని కూడా ప్రవక్త అంగీకరించలేదు.

## ప్రవక్త రక్తనాళం కోసేసేవారా?

69: 44 నుంచి 49 వరకు వున్నవి... దేవుడు గానీ, విశ్వగురువు గానీ ప్రవక్తతో చెప్పిన మాటలా? కాదు. ఎందుకంటే ఈ మాటలు గ్రంథస్తం అయ్యేపుడు ప్రవక్త భౌతికంగా లేరు.
ప్రవక్త చెప్పిన మాటలను అక్షరబద్ధం చేసే బాధ్యతలో వున్నారంటేనే... ఆయనపైన నమ్మకం వుంటేనే ఆ బాధ్యతలో వుండి వుండాలి. పరిష్కర్తలు ఇలా రాయవచ్చా?

69:44
ఒకవేళ ఇతను (ఈ ప్రవక్త), మా (అల్లాహ్ను) గురించి ఏదైనా అబద్ధపు మాట కల్పించి ఉంటే!

69:45
మేము అతని కుడిచేతిని పట్టుకునేవారం.

69:46
తరువాత అతని (మెడ) రక్తనాళాన్ని కోసే వారం.

69:47
అప్పుడు మీలో నుండి ఏ ఒక్కడు కూడా అతనిని (మాశిక్షనుండి) కాపాడలేకపోయేవాడు.

69:48
మరియు నిశ్చయంగా, ఇది (ఈ ఖుర్‌ఆన్) దైవభీతి గలవారికొక హితోపదేశం. .

69:49
మరియు నిశ్చయంగా మీలో కొందరు దీనిని (ఈ ఖుర్‌ఆన్ను) అసత్యమని అనేవారు ఉన్నారని మాకు బాగా తెలుసు.

## వినయంగా అందరినీ అంగీకరించిన ప్రవక్త ఇలాంటి ఒక సూర తీసుకురండి అంటారా? పరస్పర విరుద్ధం.. కాదా?

దిగువ వున్న రెండు సురాలు పరస్పర విరుద్ధంగా వున్నట్టే.. అనేకం వున్నాయి.

41:43
(ఓ ము'హమ్మద్!) వాస్తవానికి, **నీకు చెప్పబడినదానిలో పూర్వం గతించిన ప్రవక్తలకు చెప్పబడనిది ఏదీ లేదు**. నిశ్చయంగా, నీ ప్రభువు మాత్రమే క్షమాశీలుడు మరియు బాధాకరమైన శిక్ష విధించేవాడు కూడాను!

10:38
అయినా వారు: **"అతనే (ము'హమ్మదే) దీనిని కల్పించాడు."** అని అంటున్నారా? వారితోఅను: ''మీరుసత్యవంతులే అయితే అల్లాహ్ను విడిచి మీరు పిలువగలిగేవారి నందరినీ (మీసహాయానికి) పిలుచుకొని **దీనివంటి ఒక్కసూరహ్నైనా (రచించి) తీసుకురండి!**''

## "పరస్పర విరుద్ధమే" గీటురాయి... ప్రవక్త విషయంలోనూ కుట్ర...

ఇదంతా ఎందుకంటే... ప్రవక్తను కూడా ఆ రోజుల్లో ఆయనకు వచ్చిన వహీని వున్నంది వున్నట్టు చెప్పటానికి... వాటిని అలాగే అక్షర బద్ధం చేయటానికి... మధ్య ఇబ్బందులను తెలియజేసేందుకే...
పైగా...
**ఖురాన్ 4:82**
**ఏమీ? వారు ఖుర్‌ఆన్నుగురించి ఆలోచించరా? ఒకవేళ ఇది అల్లాహ్ తరపు నుండి గాక ఇతరుల తరపు నుండి వచ్చి వుంటే అందులో ఎన్నో "పరస్పరవిరుద్ధమైన" విషయాలను చూసేవారు కదా!**
ప్రవక్త చెప్పిన ఈ గీటురాయి మాటను రాసినపుడు... గ్రంథంలో పరస్పర విరుద్దమైన విషయాలు వున్నాయా? లేవా? చూడాల్సిన బాధ్యత రాసిన వారిపైన వుందా? లేదా?
4: 82 లో చెప్పిన అంశాన్ని పట్టించుకోకుండా పరస్పర విరుద్దమైన అంశాలు ఖురాన్‌లో రాశారంటే... ఏమని అర్థం? **పరస్పర విరుద్దమైనవి ఖురాన్‌లో వందలాదిగా వున్నాయి. ప్రవక్త విషయంలో కూడా ఇలా ఆధ్యాత్మిక కుట్ర జరిగింది.**

## నిజంగా ప్రవక్త ఏం చెప్పారు? అంటే...

దానికి కూడా
ఖురాన్ 4: 82నే గీటురాయి. ఆ సూత్రానికి కట్టుబడిలేనివి ప్రవక్తకు విశ్వగురువు నుంచి వచ్చిన వహీకాదు. అంతేతప్ప దాన్ని అడ్డం పెట్టుకుని ఖురాన్‌ను దైవగ్రంథం కాదు అని అనటానికి వీలులేదు.

# ప్రవక్త కల్కి అవతారమా?

చాలా సంవత్సరాలుగా... అంతర్జాతీయ ఇస్లాం బోధకుడు జాకీర్ నాయక్ ఓ విషయం చెపుతున్నారు. భారతీయ వేద, పురాణాల్లో కల్కి గురించి చెప్పింది...
ప్రవక్త గురించే అని చెపుతున్నారు. దాని గురించి చర్చించటానికి బహిరంగ సవాలు విసురుతున్నారు. చర్చకు సిద్ధం అంటున్నారు.

## వక్రీకరణకు గురైన పురాణాలతో మరో కొత్త దేవుడు అవసరమా?

వైదికం... తాత్వికం స్పర్థంతో పాటు.... విదేశీపాలనలో పురాణాల్లో వక్రీకరణలు చాలా జరిగాయి.
మార్పులు చేర్పులు చేశారు. దేవుళ్లను కించపరిచి రాశారు. ఎవరికి అనుకూలమైన రాజ్యం వుంటే వారికి తగ్గట్టు రాసుకున్నారు.

అల్లా ఉపనిషత్తు కూడా వుంది. ఈ నేపథ్యంలో **జాకీర్ నాయక్ <u>ఒక కొత్త దేవుడిని భారతదేశంలో ప్రవేశపెట్టాలని చూడటం సబబా?</u>** ఈ కోణంలో ఈ అంశాన్ని చూద్దాం.

## ప్రవక్త తనను తాను ఏమని చెప్పారు?

ఖురాన్‌లో ఎక్కడ ప్రవక్త తనను తాను దైవమని చెప్పలేదు. కనీసం దైవదూత అని కూడా చెప్పలేదు. తాను సాధారణ మనిషి అని పదే పదే చెప్పారు.
(ఖురాన్ 7:188, 11:31 14:11, 17:93, 18:110)



## ప్రవక్త మాటకు జాకీర్ నాయక్ విలువ ఇవ్వకపోవటం ధర్మమా?

స్వయంగా ప్రవక్త తాను మనిషిని... మనిషిని... అని పదే పదే చెప్పారు. స్వయంగా ఆయన చెప్పిన మాటకు విలువ ఇవ్వక పోవటం ఖురాన్ ప్రకారం సమ్మతమా? తాను మనిషిని అని పదే పదే చెప్పిన మనిషిని... దేవుడిని చేస్తే... పరమాత్మకు... మనిషికి మధ్య మరో భాగస్వామిని దేవుడిని చేసినట్టు అవుతుంది.

## జాకీర్ నాయక్ ఇలా చెప్పటం... ఖురాన్ ప్రకారం "షిర్క్" అవుతుంది..

మదర్ థెరస్సా స్వర్గానికి పోతారా? అని జాకీర్ నాయక్‌ను అడిగితే... ఆయన చెప్పిన సమాధానం. ఆధ్యాత్మిక జీవితంలో అన్ని సబ్జెక్టులు పాస్ అయితేనే... స్వర్గానికి పోతారు అని ఆయన చెపుతూ... మదర్ థెరస్సా స్వర్గానికి పోరు అని తేల్చారు.
ప్రవక్తను కల్కిగా చెప్పటం దేవుడికి భాగస్వామిని చేయటం అవునా? కాదా? సురా 4:48 ఏం చెపుతోందంటే...

**ఖురాన్ 4:48**

**నిశ్చయంగా, అల్లాహ్‌నకు భాగస్వామిని (సాటిని) కల్పించటాన్ని ఏ మాత్రమూ క్షమించడు. మరియు అది తప్ప దేనిని (ఏ పాపాన్ని) అయినా, ఆయన తాను కోరినవారిని క్షమిస్తాడు. మరియు అల్లాహ్కు భాగస్వాములను కల్పించినవాడే, వాస్తవానికి మహాపాపం చేసినవాడు!**

తీర్పులు ఇస్తే... దైవమాయ ఇలాగే వుంటుంది. ఒక ఆధ్యాత్మిక సత్యం చెప్పాలి. దేవుడు కూడా మనిషిని శిక్షించరు. ఎవరికి వారు తీర్పు చెప్పుకుంటారు.